# ఆధునిక చైనా, జపాన్ చరిత్ర

## (1840–1964)

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0466

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
1996

CM-0466
31-3-97

## రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య కె. సుబ్రమణ్యం

డా: కె.యస్. కామేశ్వరరావు
డా: వి. రామకృష్ణారెడ్డి
శ్రీమతి టి. లక్ష్మీకుమారి
శ్రీ కె. మల్లికార్జునరావు

B.R.A.O.U. LIBRARY
Acc. No. C.M. 0466
Date 31.3.97
Call No. 900

ముఖచిత్రం
చంద్ర

డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

తృతీయ ముద్రణ 1987
చతుర్థ ముద్రణ 1988.
మొదటి పరిష్కృత (revised) ముద్రణ 1992
పంచమ ముద్రణ 1993, 1994, 1995, 1996

కాపీరైటు © 1984 డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలుచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం. పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
రోడ్ నెం. 46, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033.

ముద్రణ : సాయిశ్రీ ప్రింటర్స్, అమీర్ పేట, హైదరాబాదు - 16, ఫోన్ : 290222.

BRAOU

# పరిచయం

ఇటీవలి కాలంలో చైనా, జపాన్ దేశాల చరిత్రాధ్యయనం చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆధునిక రాజ్యాల కుటుంబంలో ఈ రెండు దేశాలు విశేష ప్రాముఖ్యతనొందాయి. ప్రపంచంలోని అనేక ప్రస్తుత సమస్యల అవగాహనకు, ఈ రెండు ఆసియా దేశాల ఆధునిక చారిత్రాధ్యయనం ఉపకరిస్తుంది. ఇది, మన పొరుగు రాజ్యాల అవగాహనకు కూడా తోడ్పడుతుంది. భారతదేశంవలె, ఈ దేశాలు సంపన్న, ప్రాచీన సంస్కృతులతో అలరారుటయే కాక, భిన్న కాలాలలో విదేశీ ఆధిపత్యం లేక ప్రభావానికి గురైనాయి. కాబట్టి ఆ దేశాల చరిత్ర అధ్యయనం అత్యంత ఆసక్తిదాయకం.

చైనా ప్రజల భౌగోళిక, సామాజిక, మరియు సాంస్కృతిక పూర్వరంగం, (back ground) ఆధునిక యుగానికి ముందు రాజ్య పరిస్థితి, 19వ శతాబ్ది ప్రథమార్థ భాగంలో పాశ్చాత్య వాణిజ్య ప్రభావానికి గురికావడానికి గురించిన చర్చతో ఈ సంపుటి మొదలవుతుంది. విదేశీ దురాక్రమణకు వ్యతిరేకంగా చైనా అసఫల ప్రతిఘటన, ఆధునికీకరణ, మరియు సంస్కరణకై అంతరంగిక ప్రయత్నాలు, జాతీయవాద, గణతంత్ర శక్తుల ఆవిర్భావం, తర్వాత పరిశీలించబడ్డాయి. రెండు ప్రపంచ యుద్ధాలలో చైనా పాల్గొనడం, కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి, అంతర్యుద్ధం, ప్రజా గణరాజ్య (People's Republic) ఏర్పాటు, దాని విజయాలు, చైనాకు సంబంధించిన తర్వాతి ప్రముఖ పరిణామాలు. అదే పద్ధతిలో, జపాన్ ప్రజల భౌగోళిక, సామాజిక, మరియు సాంస్కృతిక పూర్వరంగం, (Back ground) మధ్య మరియు భూస్వామ్య యుగంలో రాజ్య పరిస్థితి, విదేశీ రాయబారాల ఆగమనం, మేజీ పునః సంస్థాపన (Restroration), మరియు ఆధునికీకరణ, జపాన్ ఒక సామ్రాజ్యవాద శక్తిగా అభివృద్ధి చెందుట, రెండు ప్రపంచ యుద్ధాలలో దాని యొక్క పాత్ర, సమీక్షించబడ్డాయి. యుద్ధానంతర జపాన్ పునర్నిర్మాణం కూడా పరిశీలించబడింది. సూక్ష్మంగా, క్రీ.శ. 1840 నుండి 1964 వరకు గల సుదీర్ఘ ఆధునిక చైనా, జపాన్ చరిత్రను ఈ పుస్తకం సమీక్షిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళిక అనుగుణంగా, ఈ పుస్తకం తయారుచేశారు. ఇది బి.ఏ. మూడవ సంవత్సరం విద్యార్థుల కొరకు తయారైంది. పాఠ్యప్రణాళిక కొన్ని ఖండాలుగా, ఖండాలు భాగాలుగా విభజించబడింది. పుస్తకంలోని భాగాలన్నింటినీ, అనుభవం వున్న అధ్యాపకులు రాశారు. దూరంగా వుండి చదివే సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులను దృష్టిలో వుంచుకొని పాఠ్యరచన జరిగింది. విద్యార్థులు తమ అవగాహనను పరీక్షించుకోవడానికి వీలుగా, ప్రతి పాఠంలో 'మీ అవగాహనను పరీక్షించుకోండి' అనే శీర్షిక క్రింద కొన్ని ప్రశ్నలు వున్నాయి. ఆ ప్రశ్నలకు పుస్తకంలోనే విద్యార్థులు జవాబులు రాయాలి. ఆ ప్రశ్నలకు జవాబులు పాఠం చివర వున్నాయి. ప్రతి భాగంలోని ముఖ్య అంశాలు, 'సంగ్రహంగా' అనే శీర్షిక క్రింద వున్నాయి. పాఠంలోని ముఖ్య అంశాలు గుర్తుంచుకోవడానికి ఆ శీర్షిక ఉపయోగపడుతుంది. ప్రతి పాఠం చివర, పరీక్షా నమూనా ప్రశ్నలు, చదవదగిన పుస్తకాల పట్టిక కూడా వున్నాయి.

పుస్తకం చివర విశ్వవిద్యాలయ, అభ్యాసాలు (Assigments) పరీక్షా నమూనా ప్రశ్న పత్రం కూడా ప్రచురించాము. అభ్యాసాలకు విద్యార్థులు, సూచించిన విధంగా జవాబులు రాయాలి.

నూతన పద్ధతిలో, విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగపడాలి అనే ఉద్దేశ్యంతో తయారుచేసిన ఈ పుస్తకం, విద్యార్థులందరికీ ఉపయోగపడుతుందని, దీని సహాయంతో విద్యార్థులు పాఠ్య పుస్తకాలను సులభంగా అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాం.

BRAOU

BRAOU

# విషయసూచిక


| | పేజి నం. |
|---|---|
| ఖండం – I ఆధునిక చైనా- పూర్వరంగం | |
| భాగం – 1 : భౌగోళిక లక్షణాలు– ప్రజలు, సంఘం, సంస్కృతి | 1 |
| భాగం – 2 : మంచూ పాలనా ముఖ్య లక్షణాలు | 11 |
| ఖండం – II పాశ్చాత్యులతో చైనా సంబంధాలు వాటి పరిణామాలు | |
| భాగం – 3 : పాశ్చాత్య వ్యాపారులు | 21 |
| భాగం – 4 : నల్లమందు యుద్ధాలు– కారణాలు, ఫలితాలు | 28 |
| భాగం – 5 : తైపింగ్ తిరుగుబాటు | 39 |
| భాగం – 6 : ఆధునికరణకు ప్రయత్నాలు | 49 |
| భాగం – 7 : చైనా– జపాన్ యుద్ధం | 57 |
| భాగం – 8 : సదుపాయాలు, ప్రభావ మండలాలు | 66 |
| ఖండం – III చైనాలో జాతీయత | 75 |
| భాగం – 9 : వంద రోజుల సంస్కరణ | 77 |
| భాగం – 10 : బాక్సర్ తిరుగుబాటు | 84 |
| భాగం – 11 : 1911 చైనా విప్లవం | 92 |
| ఖండం – IV చైనా రిపబ్లిక్, 1911– 1948 | 101 |
| భాగం – 12 : సన్‌యట్‌సేన్ త్రివిధ ప్రజా సూత్రాలు | 103 |
| భాగం – 13 : చైనా రిపబ్లిక్, తొలి సమస్యలు | 114 |
| ఖండం – V కమ్యూనిస్ట్ చైనా | 123 |
| భాగం – 14 : మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా– 21 కోర్కెలు | 125 |
| భాగం – 15 : మే 4 ఉద్యమం– చైనా కమ్యూనిస్ట్ పార్టీ | 132 |
| భాగం – 16 : కొమింగ్‌టాంగ్– కమ్యూనిస్టుల ఘర్షణ | 140 |
| భాగం – 17 : అంతర్యుద్ధం, చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలు | 151 |
| ఖండం – VI ఆధునిక జపాన్– పూర్వరంగం | 163 |
| భాగం – 18 : భౌగోళిక లక్షణాలు, ప్రజలు, టోకుగావా షోగునేట్ | 165 |
| భాగం – 19 : విదేశీ రాయబారాలు– టోకుగావా షోగునేట్ క్షీణత | 177 |
| ఖండం – VII మేజీ యుగం | 185 |
| భాగం – 20 : రాజరిక పునరుద్ధరణ, మేజీ రాజ్యాంగం | 187 |
| భాగం – 21 : మేజీ యుగంలో సామాజిక, ఆర్థిక, సైనిక ప్రగతి | 198 |
| భాగం – 22 : చైనా– జపాన్ యుద్ధానంతర కాలంలో పరిస్థితులు | 207 |
| భాగం – 23 : రష్యా– జపాన్ యుద్ధం | 219 |
| భాగం – 24 : జపాన్– మొదటి ప్రపంచ యుద్ధం | 228 |
| ఖండం – VIII రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో జపాన్ | 235 |
| భాగం – 25 : పారిశ్రామిక విస్తరణ– సైనిక వాదం | 237 |
| భాగం – 26 : చైనాతో సంఘర్షణ, మంచూరియాపై దాడి | 247 |
| భాగం – 27 : రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ | 257 |
| ఖండం – IX యుద్ధానంతర జపాన్ | 267 |
| భాగం – 28 : అమెరికా ఆక్రమణ – యుద్ధానంతర పునర్నిర్మాణం | 269 |


BRAOU

BRAOU

# ఖండం - I ఆధునిక చైనా - పూర్వరంగం

ఈ ఖండంలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగంలో చైనా భౌగోళిక లక్షణాలు, ఆ దేశ ప్రజలు, సమాజం, సంస్కృతి గురించి వివరించడం జరిగింది. రెండవ భాగం మంచూ పరిపాలన ముఖ్య లక్షణాల గురించి

భాగం 1 : చైనా భౌగోళిక లక్షణాలు, ప్రజలు, సంఘం, సంస్కృతి.

భాగం 2 : మంచూ పాలన ముఖ్య లక్షణాలు.

BRAOU

BRAOU

# భాగం-1: భౌగోళిక లక్షణాలు-ప్రజలు, సంఘం, సంస్కృతి

విషయక్రమం


1.0 లక్ష్యాలు.
1.1 పరిచయం
1.2 భౌగోళిక లక్షణాలు.
  1.2.1 చైనా దాని ఆధారిత ప్రాంతాలు
  1.2.2 నదులు పర్వతాలు
  1.2.3 శీతోష్ణ స్థితి
  1.2.4 ఖనిజ సంపద
1.3 చైనా ప్రజల పుట్టుపూర్వోత్తరాలు
1.4 రాజ్యం
1.5 కుటుంబ ప్రాధాన్యత
1.6 పూర్వాధునిక యుగ చైనాలో వృత్తివర్గాలు
1.7 ఆర్థిక జీవనం
  1.7.1 రైతులు
  1.7.2 వృత్తి పనివారు
  1.7.3 శ్రేణుల పద్ధతి
  1.7.4 వర్తక వాణిజ్యాలు
1.8 విద్య, సాహిత్యం మరియు శాస్త్రం
1.9 కళ మరియు వాస్తుకళ
1.10 చైనాలో మతాలు
  1.10.1 కన్‌ఫ్యూషియస్ మతం
  1.10.2 టావో మతం
  1.10.3 మెన్షియస్-(నియోయే కన్‌ఫ్యూషియస్ మతం)
  1.10.4 బౌద్ధ మతం
1.11 చైనా ప్రజల ముఖ్యలక్షణాలు
1.12 సంగ్రహంగా
1.13 మీ అవగాహన పరిక్షించుకోండి-జవాబులు
1.14 పరిక్ష నమూనా ప్రశ్నలు
1.15 ఉపయుక్త గ్రంధాలు


## 1.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. చైనా భౌతిక లక్షణాలను వివరించగలగాలి
2. చైనా ముఖ్య సాంస్కృతిక లక్షణాలను విశ్లేషించ గలగాలి
3. 19 వ శతాబ్దారంభం నాటి, ఆర్థిక సంస్థలను వర్ణించగలగాలి

BRAOU

## 1.1 పరిచయం

ఈ పాఠంలో చైనా దేశ భౌగోళిక లక్షణాలను, 19 వ శతాబ్దారంభం నాటి చైనా దేశ ప్రజల ఆర్థిక, సాంస్కృతిక జీవన ముఖ్యలక్షణాలు వర్ణించబడ్డాయి.

## 1.2 భౌగోళిక లక్షణాలు

పరిమాణంలోను, జనాభాలోను, తూర్పు ఆశియాలో చైనా చాల పెద్దదేశం. ఈ దేశానికి తూర్పున పసిఫిక్ మహాసముద్రం, పశ్చిమాన రష్యా, టర్కిస్థాన్‌లు, ఉత్తరాన గోబీ ఎడారి మరియు మంచుతో కప్పబడిన తండ్రాప్రాంతం, మరియు దక్షిణాన భారతదేశం, ఇండో-చైనా ఎల్లలుగా ఉన్నాయి.

చైనాదేశపు చరిత్రపై భౌగోళిక ప్రభావం చాల ఎక్కువ. ఎవరితోనూ సంపర్కం లేని ఒక ప్రత్యేకమైన నాగరికతా ఏర్పాటుకు తోడ్పడింది. నాల్గునుండి ఐదువేల సంవత్సరాల క్రిందట, ఈ నాగరికతయొక్క ముఖ్యలక్షణాలు ఉత్తరానయున్న 'హ్వాంగ్-హో నది' దాని ముఖ్య ఉపనది అయిన 'వై' నదీ ఒడ్డున అభివృద్ధిచెందాయి. ఇది ప్రాచీన సుమేర్, ఈజిప్ట్ నాగరికతలతో సమానమైంది.

### 1.2.1 చైనా దాని ఆధారిత ప్రాంతాలు

పాశ్చాత్యదేశాలు చైనాలో అడుగుపెట్టేనాటికి, చైనా సామ్రాజ్యంలో 1) గ్రేట్‌వాల్‌కు దక్షిణంగా, 18 రాష్ట్రాలుతో కూడియున్న చైనా భూభాగం; 2) మూడు రాష్ట్రాలుగా విభజింపబడిన మంచూరియా; 3) ఆధారిత రాష్ట్రాలైన టిబెట్, మంగోలియా మరియు సింకియాంగ్; 4) సామంత రాజ్యాలైన కొరియా మరియు అనామ్ (ప్రస్తుత వియత్నాం) ఉన్నాయి. సామంత రాజ్యాలు కాక, ఆధారిత ప్రాంతాలతో కలిసి, చైనా 4,277,170 చ. మైళ్ళ విస్తీర్ణంగల ఒక చక్కని భూభాగం.

BRAOU

### 1.2.2 భౌగోళిక ఉపవిభాగాలు

చైనాలో ఉన్న రెండు భౌగోళిక ఉపవిభాగాలు, యాంగ్‌ట్జునదికి ఉత్తర, దక్షిణాలుగా వున్నప్రాంతాలు. గోబీ ఎడారి దేశాన్ని రెండు భాగాలుగా విభజిస్తూంది. ఉత్తరభాగం, ఔటర్ మంగోలియా (ప్రస్తుత మంగోలియా) చైనా విప్లవంనుండి ఇది సోవియట్ యూనియన్ వైపు మొగ్గుతూ, ఏక స్వతంత్రదేశంగా తన ప్రత్యేకతను నిలుపుకుంది. మంగోలియా దక్షిణభాగం, చైనా భూభాగంలో కలిపివేయబడి, ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలుగా విభజింపబడింది.

### 1.2.3 నదులు, పర్వతాలు

నదులు చైనాను మూడు స్పష్టమైన భాగాలుగా విభజిస్తాయి. ఉత్తర చైనాలో "చైనా దుఃఖదాయిని అనబడే 'హ్వాంగ్‌హో' నది(నీటిరంగువల్ల దీనిని "పచ్చనది" అనిపిలిచే వారు) తరచుగా వరదతో ముంచెత్తి ప్రవహిస్తుంది. పచ్చనదికి దక్షిణాన యాంగ్‌ట్జు నదితో సారవంతం చేయబడిన విశాల మధ్యభాగం ఉంది. చైనాలో ఈ నది గొప్ప జలమార్గంగా వుంటూ, దేశాన్ని ఉత్తర, దక్షిణాలుగా విభజిస్తూంది. ఇంకా దక్షిణాన, సింకి సంస్కృతి యాంగ్‌నది, మరియు దాని ఉపనదులు ప్రవహించే మైదానం కలదు. చైనా ప్రజల జీవనంలో ఈ నదులు ముఖ్య పాత్రను వహించాయి. ఇవి రవాణా సౌకర్యాలను ప్రధానంగా చేకూర్చాయి.

దేశంలో నాల్గు ముఖ్యమయిన పర్వత శ్రేణులున్నాయి. పడమర నైరుతి దిశవరకు టియన్‌షన్, క్వాన్‌లున్. హింగాన్ మరియు హిమాలయపర్వతాలు వ్యాపించి దేశాన్ని కొన్ని భౌగోళిక ప్రాంతాలుగా

విభజిస్తాయి. దేశఖనిజ సంపదకు ఇవి ఆధారాలు. పడమటి పర్వతపంక్తులు, పశ్చిమ ప్రాంతాలు మరియు చైనా మధ్య అడ్డుగా వున్నాయి. అఘనిస్తాన్ రాష్ట్రాన్ని పర్వత శ్రేణులు మిగతా చైనానుండి వేరుచేసి, దేశంలో దానిని ఒక సామ్రాజ్యంగా చేసాయి. కాని, పర్వతాలు, గుట్టలు, నదులు, ఎడార్లు, భౌగోళికంగా అడ్డంకులైనా, దేశంలో రాకపోకలకు, రాజకీయ ఐక్యతకు అవరోధాలు కాలేదు.

### 1.2.4 శీతోష్ణస్థితి

ఈ స్థూల విభాగాల పరిధిలో, భిన్న శీతోష్ణస్థితి మరియు వృక్షసంపద కలదు. ఉత్తరదేశంలో శీతోష్ణస్థితి వేసవిలో మిక్కిలి వేడిగాను, శీతాకాలంలో మిక్కిలి చలిగాను, ఉంటుంది. మధ్య చైనాలో శీతాకాలంలో చలి తక్కువగాను, వేసవిలో వేడిగాను ఉంటుంది.

చైనాదేశ శీతోష్ణస్థితి ముఖ్యమైన వరి, ప్రత్తి, చెరకు, తేయాకు, గోధుమ, బార్లి, జొన్న మరియు ఇతర ధాన్యపు పంటలు పండించడానికి వీలు కల్గించింది. ఆహార ఉత్పత్తిలో చైనా స్వయంసమృద్ధిని సాధించడానికి దోహదం చేసింది. సమశీతోష్ణస్థితి దేశంలో ఎక్కువభాగం వ్యాపించి ఉండటంచేత, నాగరికతా, సంస్కృతుల అభివృద్ధికి చైనాదేశ శీతోష్ణస్థితి అనుకూలంగా ఉండింది.

### 1.2.5 ఖనిజ సంపద

చైనాలో ఖనిజ సంపద పుష్కలం. బొగ్గు, ఇనుము, రాగి, తగరం, సీసం మరియు వెండి, విరివిగా లభ్యమౌతాయి. బంగారం, కొబాల్టు, జింకు, పొటాష్ మరియు సల్ఫర్ తగినంతగా లభించవు. ఆధునిక యుగానికి ముందు ప్రజల అవసరాల్ని, అవి సంపూర్తిగా తీర్చాయి. చైనా ఒక అణుశక్తి దేశంగా ఆవిర్భవించడానికి దోహదం చేసిన, యురేనియంతో కూడిన విలువైన ఖనిజాలున్నాయి. నూనె కొరకు జరిగిన విస్తృత అన్వేషణ వల్ల, చైనా నూనె ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించినట్లు చెప్పబడుతూంది.

---


## 1.3 చైనా ప్రజల పుట్టుపూర్వోత్తరాలు

---

చైనీయుల జాతి పుట్టుక గురించి చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. చైనీయుల పూర్వీకులు కాస్పియన్ సముద్ర దక్షిణప్రాంత నివాసులని, క్రీ. పూ. 3 వ శతాబ్దంలో వారు అక్కడనుండి తూర్పుకు వలస వెళ్ళారని, కొందరి అభిప్రాయం, పచ్చనదీలోయలో నివసించే నాగరిక వాసులు, పశ్చిమంనుండి వలస వచ్చారని మరికొందరి అభిప్రాయం. అండర్సన్, ఆర్న్, గార్డెన్‌చైల్డ్ మరియు ఫ్రాంక్‌ఫర్ట్ లాంటి పురావస్తు మరియు మానవ శాస్త్రజ్ఞులు, చరిత్ర పూర్వయుగ చైనా ప్రజలు మరియు పాశ్చాత్య ప్రజల మధ్య, పోలికలున్నాయన్నారు. బాబిలోనియా వారి తొలి నివాస స్థానమని, మరియు ప్రాచీన సుమేర్ నాగరిక తెగలలో వారు ఒక తెగ అని మరికొందరి అభిప్రాయం.

చైనీయులు తొలుత మధ్య ఆసియానుండి వచ్చి, పచ్చనదీ లోయలోని ఆదిమవాసుల్ని సుదూర దక్షిణానికి తరిమేసి, అక్కడ స్థిరపడ్డారని ఎక్కువమంది అభిప్రాయం. తెగల వలస ఆగిపోయిన తర్వాత, సమ్మేళనా ప్రక్రియ మొదలయింది. చైనా నైరుతి ప్రాంతంలో మియావో ప్రజలలాంటి తొలి నివాసితులున్నారు. ఆగ్నేయాసియావైపు తరిమివేయబడ్డ ఇతరులు, ఇండో- చైనా, సయామ్ మరియు మలేషియాలలో నివాసమేర్పరచుకొన్నారు. మంచూల విజయం నాటికి చైనాలో భౌతిక సమ్మేళనం కంటే సాంస్కృతిక సమ్మేళనం ఎక్కువగా కనిపిస్తుంది.

అనేకమంది పండితుల ప్రకారం, చైనీయులు మంగోల్ జాతికి చెందినవారని భావించబడుతూంది. చైనాలోని ప్రస్తుత జనాభాలో 94 శాతం, 'హన్' జాతికి చెందిన వారున్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు ముఖ్యమైన వర్గాలవారున్నారు. వారు హన్‌లు, మంగోల్‌లు, మంచూలు, టిబెటన్లు మరియు ముసల్మాన్‌లు.




PHYSICAL FEATURES OF CHINA IN 1800 A.D.

BRAOU

## 1.4 రాజ్యం

ప్రాచీన చైనా రాజ్యం ఒక కుటుంబం లాగా ఉండేది. దీనిని 'క్యుయోషియా' (Kuo-Chia) అనేవారు. కుటుంబానికి చక్రవర్తి తండ్రి. ఆనాడు నిరంకుశ రాజరికం ఉండింది. రాజ్యాన్ని 'దైవ లోక సామ్రాజ్యం' (Celestial Empire) అని, చక్రవర్తిని 'దైవలోక చక్రవర్తి' (Celestial Emperor) అని పిలిచేవారు. చక్రవర్తికి పరిపాలనలో ఉన్నతమండలి, ఆర్గురు మంత్రులు, సెన్సార్ బోర్డు, గవర్నర్ జనరల్ మరియు గవర్నర్లు సహాయపడెడివారు.

## 1.5 కుటుంబ ప్రాధాన్యత

సామాజికంగా, చైనా వ్యక్తికంటే కుటుంబప్రాతిపదికపైనే, వ్యవస్థాపితమైంది. ఉమ్మడికుటుంబంలో ముత్తాత, తాత, తండ్రులు, వారికొడుకులుండేవారు. వారంతా అందరికంటే పెద్దవాడి అధికారం క్రింద ఉండేవారు. వ్యక్తికి నలభై లేక యాభై సంవత్సరాలొచ్చినా, కుటుంబానికి యజమాని అయ్యేవాడు కాదు. ఈ పైతృక కుటుంబవ్యవస్థలో, వ్యక్తికి తాను కోరుకున్నట్లుగా వివాహ మాడడానికి కాని, ఒంటరిగా ఉండడానికి కాని, స్వేచ్ఛ వుండేది కాదు. కాని, వంశం కొనసాగడానికోసం, వ్యక్తి వివాహం మాత్రం చిన్న వయస్సులో చేసేవారు. కుటుంబం పేరు కొనసాగించడానికి కొడుకులను కనడం, వ్యక్తి ముఖ్య విధుల్లో ఒకటి. ఉమ్మడి కుటుంబ విధానం, కొన్ని సమయాలలో అంతఃకలహాలకు దారితీసేదిది.

మగపిల్లవాడు పుడితే ఆహ్వానించేవారు. ఆడపిల్ల పుడితే ఇష్టపడేవారు కాదు. వివాహానంతరం ఆడపిల్లలు, తమ పుట్టింటివారితో సంబంధాలు త్రెంచుకుని, తమ అదృష్ట, దురదృష్టాలను భర్తతో ముడిపెట్టుకొనేవారు. విడాకులివ్వడం అరుదుగా జరిగేదిది. పూర్వీకులను ఆరాధించే మతాచారం, కుటుంబ ప్రాధాన్యత వల్లనే వచ్చింది.

## 1.6 పూర్వాధునికయుగ చైనాలో వృత్తివర్గాలు

చైనా ప్రజలు ఐదు వర్గాలుగా విభజింపబడ్డారు. సాంఘిక కొలతబద్దలో పండితులు అధికోన్నతులు, రెండో ముఖ్యమయిన వర్గానికి చెందిన వారు రైతులు, సంఘంలో వీరి సంఖ్య అత్యధికం. వారు దేశ స్వయంసమృద్ధి సాధనకు తోడ్పడ్డారు. మూడో వర్గానికి చెందినవారు, వృత్తి కళాకారులు, వర్తక, వణిజులు నాల్గో వర్గంవారు. సేవకులు మరియు సైనికులు, సాంఘిక కొలబద్దలో అట్టడుగునుండేవారు.

## 1.7 ఆర్థిక జీవితం

దేశ ఆర్థిక జీవితం పూర్తిగా, వ్యవసాయదార్లు, వృత్తిపనివారు మరియు వర్తకులు చేత నిర్వహించబడి, వారి అజమాయిషీలో ఉండేది.

### 1.7.1 రైతులు

చైనాలో 80% ప్రజలు వ్యవసాయం చేసెడివారు. వీరు గ్రామాల్లో నివసించేవారు. గ్రామాలు ఒకటి, రెండు కుటుంబాల పేర్లననుసరించి, సాధారణంగా నామకరణం చేయుబడేవి. గ్రామీణ జీవనానికి దేవాలయం కేంద్రంగా ఉండేది. వారానికొకసారి, దేవాలయ ప్రాంగణాల్లో సంతలు జరుగుతుండేవి. ఒక సంతనుండి మరో సంతకి సంచరించే వర్తకుల నుండి కావలసినవస్తువులు పొందుటకై, తమ మిగులు ఉత్పత్తుల మారకానికి గ్రామీణులు, ఈ సంతలకి వచ్చేవారు. ప్రజల ముఖ్య వినోదమైన రంగ స్థల ప్రదర్శనలకు కూడా, దేవాలయాలు కేంద్రాలుగా ఉండేవి. గ్రామ తగాదాలను పరిష్కరించడానికి, "శాంతికాముకులు" (Peace talkers) కూడా దేవాలయాల్లో సమావేశమయ్యేవారు.

BRAOU

### 1.7.2 వృత్తి పనివారు

వ్యవసాయదారుని తరువాత వృత్తిపనివారల వర్గం ప్రధానమైంది వీరు రెండువర్గాలుగా విభజింపబడ్డారు-యజమానులు, పనివారు. ఇంటినే దుకాణంగా చేసుకోవటంతో మొత్తం పనంతా ఈ చిన్న సంస్థలోనే జరిగేది. భాగస్వామ్య ప్రాతిపదికమీద పెద్ద సంస్థలను నిర్వహించేవారు. సంస్థయొక్క విధులను నిర్వహించుటల్లో, భాగస్వాములు ఉమ్మడిగా వ్యక్తిగతంగా బాధ్యులు, చైనా పౌరుని మాట నోటు పత్ర (bond) మంతటి విలువైందన్న నానుడి ఉండేది.

### 1.7.3 శ్రేణుల వ్యవస్థ

చైనాలో వర్తక శ్రేణులుండేవి. శ్రేణి వ్యవస్థలో ఒక అధ్యక్షుడు, కార్యనిర్వాహక కమిటీ, మరియు ఒక కార్యదర్శి వుండేవారు. కార్యదర్శి వర్తక శ్రేణిలో నిజమైన పాలకుడు. శ్రేణి ధరలను అదుపు చేసేది, వస్తువుల నాణ్యతను మరియు కార్మిక వేతనాలను నిర్ణయించేది. శ్రేణుల సమావేశాలకు హాల్స్ (Halls) ఉండేవి. శ్రేణులు మరియు శ్రేణి సభ్యుల మధ్య తగాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తి సంఘాలుండేవి. ఒక్కొక్క సారి, జిల్లా మేజిస్ట్రేట్ జోక్యంతో ఇవి పరిష్కరింపబడేవి.

### 1.7.4 వర్తక వాణిజ్యాలు

వృత్తి పనివారిలాగా, వర్తకులలో శ్రేణులుండేవి. స్థానిక వ్యాపారి తన కర్మాగారం వెనక భాగాన

ఉత్పత్తి చేసిన వస్తువులను, సంస్థ ముందు భాగాన ఉన్న దుకాణంలో అమ్మేవాడు. స్థానికంగా ఉన్న వర్తకులంతా కలిసి, ఒక శ్రేణిగా ఏర్పడేవారు. వారంతా ఒకరినొకరు కలుసుకోవడానికి, మరియు ఉద్యోగులతో మంచి సంబంధాలు ఏర్పరచుకోడానికి, ఈ వ్యవస్థ తోడ్పడేది.

ఈ విధంగా, దేశ ఆర్థిక జీవనమంతా ఎక్కువగా స్వంత అజమాయిషీలో ఉండేది; పల్లెలలో రైతులు, మరియు పనివారు. వర్తకులు మరియు వ్యాపారస్తులు, కార్యకలాపాలను నిర్వహించారు. నూలు వడకు మరియు నేత పనివారల శ్రేణులు, బ్యాంకర్ల శ్రేణి, సిల్క్ శ్రేణి, స్వర్ణకారుల శ్రేణి, మొదలగునవి ఉండేవి.

నవీనయుగానికి ముందు చైనాలో రాకపోకల సౌకర్యాలు తక్కువగా ఉన్నా, దేశీయ వర్తకం వృద్ధి చెందింది. దూర ప్రాంతాలనుండి సముద్రంవరకు వస్తువులరవాణాకు కొన్ని నదులు బాగా ఉపయోగ పడ్డాయి. యాంగ్ట్సీ, దాని ఉపనదులు, పేరుగాంచిన మధ్య ప్రాంతంలో వర్తకం వృద్ధి చెందడానికి సహాయపడ్డాయి. పశ్చిమనది దక్షిణ ప్రాంతాని కుపకరించగా, తూర్పు మరియు పశ్చిమప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు పెంపొందుటకై పచ్చనది తోడ్పడింది.

ఉత్తరభాగంలో కాలువలు రవాణా సాధనాలుగా వుపయోగించబడ్డాయి. పెకింగ్ నుండి హాంగ్‌చౌ వరకు గల పెద్ద కాలువ, ఉత్తర దక్షిణాల మధ్య మార్గంగా ఉండేది. ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి సరుకుల రవాణాకై, చిన్న కాలువలు చాలా ఉండేవి.

అప్పుడు మంచి రోడ్డు మార్గాలు లేవు తక్కువ దురాలకు గాడిదబండ్లనుకూడా వాడేవారు. దక్షిణ ప్రాంతంలో మనుష్యుల ద్వారా సరుకులను చేరవేసేవారు.

## 1.8 విద్య సాహిత్యం మరియు శాస్త్రం

విద్య, సాహిత్యాలు మంచి ప్రోత్సాహాన్ని పొందాయి. చక్రవర్తులు గ్రంథాలయాలను, విశ్వవిద్యాలయాలను స్థాపించారు. చున్‌గుం విశ్వవిద్యాలయంలో 30,000 మంది విద్యార్థులుండేవారు. ఆధునిక యుగానికి ముందు, చైనాలో విద్యావిధానం ప్రాచీనభావాల్ని వల్లెవేసే పద్ధతిలోను, విద్యార్థులను పరీక్షలకు తయారుచేసే లక్ష్యంతోను ఉండేది. ఆనాటి పరీక్షలు ప్రాచీన కావ్యాలు మరియు సాహిత్యంపై ఆధారపడి ఉండేది. ఈ విద్యావిధానం దేశ సంస్కృతి కొనసాగింపును, సాఘిక స్థిరత్వాన్ని కాపాడింది. ప్రజాసేవలో సమర్థులైనవారు పాల్గొనేటట్టు ఆకర్షించింది. కాని, ఈ విధానం క్రొత్త భావాలను ఆచారాలను ఆహ్వానించలేకపోయింది.

BRAOU

హన్‌రాజుల కాలంలో మాహోచియాంగ్, ఓడ్ (ode) లు ప్రఖ్యాతిచెందిన చరిత్రకారులు. వారికాలంలోనే షౌవెన్ (Shou-Wen) నిఘంటువు తయారు చేయబడింది. సాహిత్యరంగంలో టుంగ్‌కాలం స్వర్ణయుగంగా పేరుబడింది. చక్రవర్తులు కవులను పోషించారు. లిపొ (Li-Po) కీట్స్‌తో పోల్చబడినాడు. టు-పు (Tu-Phu) మరియు పొ-చు-ఇ (Po-Chu-Yi), ప్రఖ్యాతి పొందిన కవులు. ఈ యుగంలో 2300 కవులు, సుమారు 48,900 పద్యాల్ని వ్రాశారని చెప్పబడుతూంది. సుంగ్ వంశ కాలంలో, మహాకావ్యాల స్థానంలో కల్పిత సాహిత్యం వెలువడింది. షు-హస్ (Shui-Hus), సంకావో (Sankao) మరియు సి-యు-చి (Hsi-yu- chi). ఈ యుగంనాటి ముఖ్యమైన భావకవులు. వాంగ్-యంగ్-మింగ్ (Wang-yang- Ming), మతపరమైన రచయిత.

ఆధునిక యుగానికి ముందు అన్ని శాస్త్ర శాఖల్లో అకుంఠితమైన ప్రగతిని సాధించింది. నీటి గడియారాలు, సూర్యగడియారాలను కనుగొన్నారు. భూకంపాలను కొలిచే ఒక ప్రత్యేక సాధనాన్ని కనుగొన్నారు. సూర్య, చంద్రగ్రహణాలను తెలిపే సిద్ధాంతాలు వెలువడ్డాయి. వైద్యరంగంలో కూడా కొంత పరిశోధన జరిగింది. కొన్ని రకాల జ్వరాలకు మందులు కనుగొన్నారు. షుమారు వెయ్యిమొ

క్కల జాతుల్ని చైనీయులు తెలుసుకోగల్గారు. ప్రాచీనయుగంనుండి పింగాణీ, గాజు వాడకం, వారికి తెలుసు. కాగితపు పరిశ్రమలున్నాయి. మందుగుండును మొదట వాడింది చైనీయులే.

### I. మీ అవగాహన పరిక్షించుకోండి

1. చైనా యందలి రెండు ముఖ్యనదులను పేర్కొనండి?
2. చైనా ప్రజల సాంఘిక జీవనానికి ముఖ్యమైన ప్రాతిపదిక ఏది?

## 1.9 కళ మరియు వాస్తుకళ

చైనీయులు అందమైన రాజభవనాలు, విగ్రహాలు, మరియు దేవాలయాలను నిర్మించారు. సమాధి శిల్పకళ మరియు శిల్పాలను చెక్కే కళకు మంచి ప్రోత్సాహం ఉండింది. పరిపూర్ణ అందానికి అనాటి పక్షి (Phoenix) చిత్రాలు ప్రఖ్యాతి గాంచాయి. దేవుడు మరియు దేవతల విగ్రహాలు ఆకర్షణీయమైన రీతిలో తయారయ్యాయి. కమ్మరి పనితనానికి, అందమైన చేతివ్రాతకు కూడా ఆదరణ ఉండింది. టాంగ్ వంశకాలంలో ఫాన్‌కాన్స్ (FanKauns) గొప్ప చిత్రకారుడు. మంగోల్‌ల కాలంలో యుద్ధచిత్రాల స్థానంలో ప్రశాంతతను కనబరచే చిత్రలేఖనానికి ఆదరణ లభించింది. సంగీతం, నాటకం, జానపదనృత్యం ప్రజలకి వినోదాన్నిచ్చేవి.

## 1.10 ప్రాచీన చైనాలో మతాలు

ప్రాచీన చైనా చరిత్రను "దార్శనికుల యుగం" (Age of Philosophers) గా పిలిచేవారు. క్రీ.పూ. శతాబ్దం ప్రపంచ చరిత్రలో సంస్కర్తల యుగం. సంఘాన్ని, కలుషితం చేస్తున్న అనాటి మూఢవిశ్వాసాలను, సాంఘిక, మత దురాచారాలను సంస్కర్తలు ఎలుగెత్తి ఖండించారు. సామూహిక సమాజ శ్రేయస్సుకోసం కన్‌ఫ్యూషియస్, లావోత్సె, మెన్షియస్ మరియు టాంగ్‌త్సె, ఆ కాలంలో ముందుకు వచ్చి, తమ భావాలను చాటి చెప్పారు. ప్రజలంతా వారిని గౌరవపూర్వకంగా ఆదరించారు.

చైనీయులు మొదట, ప్రకృతిని ప్రేమించి ఆదరించేవారు. పూర్వీకులను గౌరవించేవారు. మరో ప్రపంచ ఉనికిని వారు నమ్మేవారు. పునర్జన్మపై వారికి నమ్మకం ఉంది. కాని, ఈ సిద్ధాంతాలు ప్రజలను సంతృప్తిపరచలేకపోయాయి. క్రీ.పూ. ఏడు, నాలుగు శతాబ్దాల మధ్య, మానవ జీవిత సమస్యలు, విధి మరియు గమ్యస్థానాలమీద చైనీయులకు ఎన్నో ఆలోచనలుండేవి. స్వేచ్ఛా ఆలోచనల కాలంగాను, మరియు అభ్యాసన (learning) యుగంగాను, దీనిని వర్ణించారు.

### 1.10.1 కన్‌ఫ్యూషియస్

కుంగ్-ఫు-త్సు (Kung-fu-Tzu, ఉపాధ్యాయుడైన కుంగ్) సంస్కరించబడి కన్‌ఫ్యూషియస్ అయినాడు. క్రీ.పూ. 550లో 'లు' రాష్ట్రంలో అతడు జన్మించాడు. స్వయం శిక్షితమైన వ్యక్తి. 'లు' న్యాయస్థానంలో పనిచేసేవాడు. మంచి ప్రభుత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో, అతడు దేశమంతా పర్యటించాడు. పదిహేడు సంవత్సరాలు వయసులో అతడు మహాపండితుడనిపించుకున్నాడు. క్రీ.పూ. 480 లో తాను మరణించేనాటికి, షుమారు 3000 మంది విద్యార్థులకు విద్యాబోధన చేశాడు.

కన్‌ఫ్యూషియస్ నాలుగు గ్రంథాలు, ఐదు మహాకావ్యాలను వ్రాశాడు. 'The Record of Rights', 'Book of Changes', 'The Book of History', 'The Book of Poetry', 'Spring and Autumn', 'The Book of Mencius' and 'Middle Path' - అతడు వ్రాసిన కొన్ని ప్రశస్తమైన గ్రంథాలు - అనాటి రాజకీయ, సాంఘిక సమస్యలమీద ఈ గ్రంథాలు ప్రామాణికమైన పలుకులుగా ఉండేవి.

BRAOU

కన్‌ఫ్యూషియస్ పూర్వాచార పరాయణుడు. సాంప్రదాయవాది. సాంప్రదాయబద్ధ కర్మలు, పండుగలు జరుపుకోవడంవల్ల, నీతిబాహ్యాన్ని అరికట్టి, సాంఘిక స్థిరత్వాన్ని కొనసాగించవచ్చునంటాడు. నిజమయిన కుటుంబ సంబంధాలకు అతడు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చాడు.

భగవంతుని ఆశీస్సులతో చక్రవర్తి దేశాన్ని పాలిస్తాడని కన్‌ఫ్యూషియస్ సిద్ధాంతం. తండ్రి, కొడుకుల మధ్య సంబంధం లాంటిదే, పాలకుడు, ప్రజలమధ్య సంబంధం అనీ, రాజ్యం కూడా ఒక పెద్ద కుటుంబం లాంటిదేనని, అతడి సిద్ధాంతం. పాలకులకు అత్యున్నతమైన నీతి, నడవడికలుండాలన్నాడు. దుష్టులైన రాజులను తొలగించడానికి, ప్రజలకు తిరుగుబాటు చేసే హక్కు ఉందన్నాడు. ఈ విధంగా కన్‌ఫ్యూషియస్ యొక్క సాంఘిక రాజకీయ వ్యవస్థలో, కుటుంబం, రాజ్యం, ఒక విశాల సంస్థగా కలుపబడ్డాయి.

సాంస్కృతికంగా ఏక జాతీయులను చేయుటమే కాక, కొన్ని శతాబ్దాల పర్యంతం, చైనా సమైక్య ప్రజాజీవన పురోభివృద్ధికి కన్‌ఫ్యూషియస్ సిద్ధాంతాలు తోడ్పడ్డాయి. ఇవి సాంఘిక స్థిరత్వాన్ని కలిగించి, ప్రజల తెలివితేటలను అభివృద్ధి చేసి, ఎలాంటి దండయాత్రలనైనా ఎదుర్కొనే శక్తిని, బైటవారిని మచ్చిక చేసుకునే శక్తిని కలిగించాయి.

### 1.10.2 టావో మతం

టావో మత నిర్మాత, 'లావొత్సె', క్రీ.పూ. 604లో హూనాన్ రాష్ట్రంలో పుట్టాడు. అతడు వ్రాసిన గ్రంథం 'టావొతె కింగ్' (Tao Te King) (The Way of life), టావో మతానికి బైబిల్ లాంటిది, (టావో అంటే మార్గం లేక, సార్వజనిక న్యాయం - The Way of Universal Law). అతడు సహజ జ్ఞాన విధానానికి ప్రాముఖ్యతనిచ్చాడు. కర్మలను, చట్టాలను తిరస్కరించాడు. భౌతిక, నైతిక బంధాలనుండి విముక్తి పొందిన మనిషి, పరబ్రహ్మంలో ఏకమౌతాడు. సౌశీల్యం, దయ, వినయం, అహింసల ద్వారా, నిజమైన మతాన్ని అవలంబించ వచ్చునని అంటాడు, టావొత్సె.

చైనా కళలను, సాహిత్యాన్ని, సాంఘిక అలవాట్లను, మానవత్వపు విలువలను, టావో మతం ఎక్కువ ప్రభావితం చేసింది.

చాంగ్‌త్సె (Chang-Tse), టావో యొక్క సమర్థుడైన శిష్యుడు. అతడు నిగూఢమైన విషయాన్ని, చమత్కారమైన హాస్యాలతో తెలియజెప్పిన మహాపండితుడు. స్వంత ఆస్థిని కలిగియుండటాన్ని అతడు ఖండించాడు. ఒక ఆత్మనుండి మరొక ఆత్మను చేరుకోడానికి మధ్య ఉన్నదే మరణం అని, ప్రేమ, దయ దుఃఖాన్ని అంతం చేస్తాయంటాడు చాంగ్‌త్సె.

కన్‌ఫ్యూషియస్ మరణించిన కొద్దికాలానికే, 'లు' రాష్ట్రంలో మావొత్సె అనే తత్వవేత్త వెలిశాడు. అతడు విశ్వజనిక ప్రేమను, యుద్ధ వ్యతిరేకతను బోధించాడు. మూర్తీభవించిన ప్రేమలో పరబ్రహ్మ విశ్వాన్ని పాలిస్తున్నాడని అతడు చెప్పేవాడు. యుద్ధం యొక్క దుష్టత్వాన్ని, మనిషి స్వార్థాన్ని అతడు ఖండించాడు. "మనిషి పందిని దొంగిలించడాన్ని ఖండిస్తారు. కాని, దండయాత్రలు చేసి సామ్రాజ్యాన్ని అనుభవించిన నాయకుడిని అభివృద్ధికి నమూనా" అని, వ్యంగంగా అనేవాడు మావొత్సె.

### 1.10.3 మెన్షియస్ (నియోకన్‌ఫ్యూషియస్ మతం)

కన్‌ఫ్యూషియస్ తరువాత ఒక శతాబ్దానికి, క్రీ.పూ. 375-28 ల మధ్య మెన్షియస్ పుట్టాడు. అతడు కూడా 'లు' రాష్ట్రానికి చెందినవాడు. అతడు 'నియో కన్‌ఫ్యూషియస్' మతాన్ని సిద్ధాంతీకరించాడు. అతడు విప్లవవాది. నైతిక, రాజకీయ విధానాలను తీవ్రంగా అనుసరించాడు. మంచిరాజనేవాడు యుద్ధం చేయవలసింది, మరొక దేశంతోకాదు అందరికీ శత్రువైన పేదరికానికి వ్యతిరేకంగా యుద్ధం చేయాలి. నిరక్షరాస్యత, అజ్ఞానం పేదరికం, సాంఘిక దురాచారాలకు కారణమంటాడు. రాజు ప్రజలను సంస్కరించేముందు తనను తాను సంస్కరించుకోవాలి. దుష్టప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయవచ్చునన్నాడు. ప్రజలకు శత్రువైన అలాంటి రాజును తొలగించాలన్నాడు.

BRAOU

చైనా చరిత్రలో సామ్రాజ్యాలను తొలగించడానికి ప్రయత్నించిన ఎన్నో విప్లవాలు చెలరేగడానికి, మెన్షియస్ విప్లవాత్మక సిద్ధాంతాల ప్రభావమే కారణం.

### 1.10.4 బౌద్ధమతం

హాన్ చక్రవర్తుల ఉత్తరార్థయుగంలో, బౌద్ధమతంలోని రెండు శాఖలైన హీనయాన, మహాయాన మతాలు, చైనాలో ప్రవేశించాయి. ఇవి దేశంలో ప్రవేశించేనాటికి, బుద్ధుడు భగవంతుడుగా పరిగణింపబడిన ఒక నీడ ఆకారంగా రూపొందాడు. స్వర్గం మోక్షం అనేవి, ముఖ్య ఆకర్షణీయ సూత్రాలుగా తయారయ్యాయి. బౌద్ధమతం ఆత్మకు సేద తీర్చినంతగా, కన్‌ఫ్యూషియస్, లావొత్సె సిద్ధాంతాలు చేయలేకపోయాయి. ప్రజల జీవన మార్గంలో, కర్మ ముఖ్యపాత్రను నిర్వర్తిస్తుంది.

ఉత్తర చైనాలో విదేశ రాజవంశాలు బౌద్ధమతాన్ని పోషించాయి. అది రాజమతంగా తయారయింది. అరవైమంది భారతదేశ మత ప్రచారకులు బౌద్ధమతాన్ని చైనాలో ప్రచారం చేశారు. బౌద్ధమతాల నిర్మాణానికి చంగన్, లోయాంగ్ రాజ్యాల పాలకులు అనుమతి నివ్వడమేకాక, వాటికి ఉదారంగా విరాళాలు ఇచ్చారు.

భారతదేశంతో చైనా దగ్గర సంబంధాలను ఏర్పరుచుకోవడానికి, బౌద్ధమతం చాలా తోడ్పడింది. వారి ఆలోచన, ఆధ్యాత్మిక దృక్పథాలు విశాలం కావడానికి దోహదం చేసింది. భారతదేశం "పశ్చిమ పవిత్రభూమి" (Pure Land of the West) అని చైనీయులు భావించేవారు.

బౌద్ధమతం ఆవిర్భవించిన దేశాన్ని చూడాలనే కాంక్షతో, ఎంతోమంది చైనీయ బౌద్ధమతస్థులకు భారతదేశంలో ప్రవేశించే భూమార్గాలను, ఉత్తరచైనా పాలకులు తెరిపించారు. వారిలో ఫాహియాన్, ఇత్సింగ్, వాంగ్ హ్యుయన్‌త్సె మరియు హ్యుయాన్‌త్సాంగ్, ముఖ్యమైనవారు.

చైనా కళలను బౌద్ధమతం చాలా ప్రభావితం చేసింది. యున్‌కుంగ్, లుంగ్‌మెన్‌లోని గుహాలయాలలో, గాంధారశిల్ప కళారీతుల ప్రభావం కనిపిస్తుంది.

## 1.11 చైనా ప్రజల ముఖ్య స్వాభావిక లక్షణాలు

చైనా ప్రజలలో భిన్నత్వం ఉంది. వాడుక భాషలో భేదం ఉన్నా, ఆచార సాంప్రదాయాల్లో సారూప్యం లేకపోయినా, ఆహారపు అలవాట్లలో తేడాలున్నా, ప్రజలలో స్థానికపరమైన ఆప్యాయత కనిపిస్తుంది. కన్‌ఫ్యూషియస్ సిద్ధాంతాల పరిధిలో, ప్రజలు పూర్వాచార పరాయణులు, ఆదర్శవాదులు.

ఒక రాజకీయ పరిధిలో, సుదీర్ఘమైన సాంస్కృతిక జీవనమే వారిని కలిపే బంధం. వారి నాగరికత సాధించిన విజయాలే, వారి గర్వానికి కారణం. తన సంస్కృతి, కళలు, వృత్తులను, తన చుట్టూ ఉన్న ప్రదేశాలలో విరజిమ్మి, చైనా "మధ్య సామ్రాజ్యం" గా పిలవబడింది. మానవ జాతికి తగిన అత్యున్నతమైన సంస్కృతి తమదని, చైనీయుల ఉద్దేశం. తమ నాగరికతను తలచుకొని గర్వపడే అలాంటి ప్రజలు, ఇతర నాగరికతలలో శ్రద్ధను చూపుతారనుకోవడానికి వీలులేదు.

చైనీయుల వ్రాత లిపి, అంతర్జాతీయ భాషా సమస్యను పరిష్కరించిందని అంటాడు, లిన్‌యుటాంగ్, అందుకని చైనాలో ఆలోచనల రవాణాకి ఎలాంటి అంతరాయాలు లేవు.

చైనా చరిత్రను మూడు కాలాలుగా 1912లో మంచూల పతనం వరకు ప్రాచీన చరిత్రగాను, 1912 నుంచి 1949 వరకు గణతంత్ర చైనా చరిత్రగాను, 1949 నుండి కమ్యూనిస్టు చైనా చరిత్రగాను విభజించవచ్చు.

## 1.12 మీ అవగాహన పరీక్షించుకోండి

1. కన్‌ఫ్యూషియస్ ఏ దేశానికి చెందినవాడు?
2. చైనీ ప్రజలు తమ రాజ్యాన్ని "మధ్య సామ్రాజ్యం" అని ఎందుకంటారు?

## 1.13 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. చైనా తూర్పు ఆసియాలో గల దేశాల్లో చాలా పెద్దదేశం, మరియు ప్రపంచ జనాభాలో మొదటి స్థానాన్ని పొందియున్నది. ఇచటి నదులు పర్వతాలు దాని రాజకీయ ఐక్యతకు అవరోధాలు కాలేదు.
2. చైనీయుల చరిత్ర సుదీర్ఘమైనది. వారి సంస్కృతి కూడా ప్రాచీనమైనది.
3. చైనీయుల సంఘము, వ్యక్తిపై కాకుండా కుటుంబాన్ని ప్రాతిపదికగా కలిగియుండింది.
4. రైతులు, వృత్తిపనివారు, సంఘంలో ప్రధానవర్గాలుగా ఉండేవారు.
5. కన్‌ఫ్యూషియనిజం, టావోజం, బౌద్ధమతం, చైనా దేశమందలి ప్రధానమైన మతాలు.

## 1.14 పరీక్ష - నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి?**

1. చైనాదేశపు భౌగోళిక లక్షణాలను క్లుప్తంగా వర్ణించండి?
2. పూర్వాధునిక చైనాయందలి ముఖ్యమైన వృత్తి వర్గాలను గూర్చి రాయండి?
3. చైనాదేశమందలి, క్రీ.పూ. 6 వ శతాబ్దంనాటి ముఖ్యమైన దార్శనిక వర్గాలను వివరించండి?
4. పూర్వాధునిక చైనాయందలి వ్యాపార వాణిజ్యాలను వర్ణించండి?
5. పూర్వాధునిక చైనాయందలి సాంస్కృతిక రంగాల్లో సాధించిన ప్రగతిని రాయుము.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి?**

1. పూర్వాధునిక చైనా సాధించిన వైజ్ఞానిక ప్రగతి ఎట్టిది?
2. పూర్వాధునిక చైనాయందలి కళలు, మరియు వాస్తుకళలను వర్ణించండి?
3. మెన్షియస్‌ను గూర్చి మీకేమి తెలియును?
4. పూర్వాధునిక చైనా ప్రజల ముఖ్యలక్షణాలను రాయండి?

## 1.15 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Ahmad L.L. | : | *A Comprehensive History of the Far East* |
| 2. Chattarjee | : | *Modern China - Short History* |
| 3. Claude & Buss | : | *The Far East* |
| 4. Clyde & Beers | : | *The Far East* |
| 5. Crafts & Buchanan | : | *The Far east* |
| 6. Latourette | : | *History of the Far East* |
| 7. Panikkar K.M. | : | *Asia & Western Domiannce* |
| 8. Sivkumar & Jain S. | : | *History of Modern China* |
| 9. Vinacke H.M. | : | *History of the Far East in Modern Times* |


– శ్రీమతి లక్ష్మీ తులసి

# భాగం - 2: మంచూ పాలనాముఖ్యలక్షణాలు

## విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 మంచూల పరిపాలనకు పూర్వం

- 2.2-1 'షంగ్' వంశం (క్రీ.పూ. 422 - క్రీ.పూ. 207)
- 2.2-2 "చౌ" వంశ (క్రీ.పూ. 422 - క్రీ.పూ. 250)
- 2.2-3 'చిన్' వంశం (క్రీ.పూ. 256 - క్రీ.పూ. 207)
- 2.2.-4 'హన్.' వంశం (క్రీ.పూ. 207 - క్రీ.శ. 9 మరియు క్రీ.శ. 23 నుండి క్రీ.శ. 220 వరకు)
- 2.2-5 'టాంగ్' వంశం. (క్రీ.శ. 618 - 907)
- 2.2-6 సుంగ్ వంశం (క్రీ.శ. 960 - క్రీ.శ. 1279)
- 2.2.-7 మంగోల్ (యువాన్) వంశం (క్రీ.శ. 1267 - క్రీ.శ. 1368)
- 2.2.-8 'మింగ్' వంశం (క్రీ.శ 1368 - క్రీ.శ. 1644)

2.3 మంచూల పాలనా ప్రారంభం

2.4. పరిపాలనా పద్ధతి.

- 2.4-1 సామ్రాజ్యం
- 2.4-2 చక్రవర్తి
- 2.4-3 గూఢచార వ్యవస్థ
- 2.4-4 ఉద్యోగ స్వామ్యం
- 2.4-5 రాష్ట్రప్రభుత్వం
- 2.4-6 రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు
- 2.4-8 ఆదాయం
- 2.4-8 సైన్యం

2.5 క్రైస్తవమిషనరీల కార్యకలాపాలు

2.6 పాశ్చాత్యులతో మొదటి వాణిజ్య సంబంధాలు

2.7 సంగ్రహంగా

2.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

2.9 పరీక్షనమూనా ప్రశ్నలు

2.10 ఉపయుక్తగ్రంధాలు


BRAOU

## 2.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల, మీరు

1. క్రీ.శ. 1912 వరకు చైనా చరిత్రయందలి ముఖ్యఘట్టాలను క్లుప్తంగా వివరించాలి.
2. మంచూ పరిపాలన పద్ధతియందలి ముఖ్యాంశాలను వివరించగలగాలి.
3. క్రీ.శ. 1842 వరకు చైనా దేశానికి పాశ్చాత్యదేశాలతో గల సంబంధాలను క్లుప్తంగా వివరించగలగాలి.

## 2.2 మంచూల పరిపాలనకు పూర్వం

చైనా నాగరికత 7000 సంవత్సరాల ప్రాచీనమైందని చరిత్రకారుల అభిప్రాయం. ప్రాచీన చైనా చరిత్రను ట్రీచ్ మూడు యుగాలుగా క్రీ.పూ. 2852 నుండి 206 వరకు రాజ్య విస్తరణ యుగంగాను, క్రీ.పూ. 206 నుండి క్రీ.శ. 1644 వరకు టార్టార్లతో సంఘర్షణ యుగంగాను, తరవాత ఆధునిక యుగంగాను విభజించాడు.

ప్రాచీన చైనా సమాజం భూస్వామ్య వ్యవస్థపై ఆధారపడి ఉంది. మొత్తంచైనా అంతా షుమారు 5000 మంది భూస్వాముల స్వాధీనంలో ఉండేది. ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన స్థావరం, సైన్యం ఉండేవి. వారు ఒకరితో ఒకరు కలహించుకోవడం మొదలయిన తరువాత, విస్తరణకు యుగం ప్రారంభమైంది. క్రమక్రమంగా స్వతంత్ర భూస్వాముల సంఖ్య తగ్గుతూ, బలవంతులైన రాజుల పాలనకు స్థానం ఏర్పడింది.

చైనా ప్రాచీన చరిత్ర ఏడువేల సంవత్సరాల క్రిందటిది కనుక, ప్రచీన చైనా చరిత్ర నిర్మాణం ఊహాలపై జరిగింది. అందువల్ల ప్రాచీన చరిత్ర తెలుసుకోవడం కష్టం.

షావొ, యున్, మరియు యావ్ లాంటి ఉత్తమశ్రేణికి చెందిన పౌరాణిక చక్రవర్తులను, చైనీయులు పొగిడారు. చరిత్రకారులు చైనాచరిత్రను వంశానుక్రమంలో వ్రాశారు. క్రీ.పూ. 2852 సంవత్సరాల క్రిందటే, లిసి రాజు శక్తివంతుడు. అతని కాలంలో వివాహాలు మరియు విద్యకు సంబంధించిన నిబంధనలు ఏర్పాటు చేయబడ్డాయి. పశు సంరక్షణ, సంగీతం వృద్ధి చెందాయి. షెన్ నుంగ్ ఆ కాలంనాటి మరొక ముఖ్యమయిన చక్రవర్తి. క్రీ.పూ. 3వ శతాబ్దంలో నాంగ్ టి పచ్చచక్రవర్తి, నదీ పడవలను బండ్ల రవాణాలను, దుక్కొచిని, విల్లు అంబుల్ని మరియు శవపేటికను ప్రవేశపెట్టాడు. క్రీ.పూ. 2వ శతాబ్దంలో పాలించిన చక్రవర్తులలో షున్ ముఖ్యమయినాడు. అతడు చాలా సంస్కరణలను రూపొందించాడు. విద్యార్థులకు దేహదండనా శిక్షలను తొలగించాడు. ప్రాచీన చైనాను పాలించిన రాజవంశాలలో ఈ క్రిందివి ముఖ్యమైయినవి.

### 2.2-1 షంగ్ వంశం: (క్రీ.పూ. 1523-1027)

ఈ వంశపాలనతో, చైనా నిజమయిన చరిత్ర పారంభమౌతుంది. ఆ రోజులలో లిపి వాడుకలోనికి వచ్చిందని ఖచ్చితమైన రుజువుంది. ఈ వంశంవారు షుమారు 500 సంవత్సరాలు పచ్చనదీలోయలో పాలించారు. 28 మంది చక్రవర్తులలో ఉఇ చాల ముఖ్యమయినవాడు. ఆఖరి చక్రవర్తి చౌసిన్ కాలంలో, సామ్రాజ్యం షాన్‌తుంగ్ వరకు విస్తరింపబడింది.

BRAOU

## 2.2-2 చౌ వంశం: (క్రీ.పూ. 1122-250)

ఆఖరి షంగ్ చక్రవర్తి చౌసిన్‌ను తొలగించి, ఉవాంగ్, చౌ వంశాన్ని స్థాపించాడు. ఈ వంశంలో 37 మంది చక్రవర్తులు షుమారు 800 సంవత్సరాలు "వై" నదీ లోయలో పరిపాలించారు. వారి క్రొత్త రాజధాని, లోయాంగ్. వీరు టార్‌టార్ సంతతికి చెందినవారని అభిప్రాయం. వీరి పాలనాకాలంలో, చైనా త్వరితగతిన అభివృద్ధి చెందింది. స్వర్గపూజ, పూర్వీకులను కొలిచే ఆచారం, చక్రవర్తి తండ్రిలాంటి వాడనే నమ్మకం, ఈనాటివే. కన్‌ఫ్యూషియస్ మరియు అనేక ఇతర తత్త్వవేత్తలు ఈ యుగంలోనే నివసించారు.

## 2.2-3 చిన్ వంశం: (క్రీ.పూ. 256-207)

క్రీ.పూ. 3వ శతాబ్దంలో చినవంశం అధికారంలోకి వచ్చింది. ట్సిన్‌షి ఈ వంశ స్థాపకుడు. షిహవాంగ్‌టి చక్రవర్తి శక్తివంతుడు. ఎంతోమంది భూస్వాములను అణచి, హూణులను ఓడించాడు. వీరి ప్రమాదాన్ని అరికట్టడానికి, అతడు 2800 మైళ్ళ పొడవు 20 అడుగుల వెడల్పుగల ఒక పెద్ద గోడ (Great Wall of China) ను చైనాచుట్టూ నిర్మించాడు. దానిని నిర్మించడానికి పది సంవత్సరాలు పట్టింది. ఈజిప్ట్ పిరమిడ్లు ఈ గోడ ముందు వెలవెలపోతాయంటాడు వోల్టేర్.

మంచి పాలనా యంత్రాంగంపై, వర్తక వాణిజ్యంమీద ఇతడు ఎక్కువ శ్రద్ధ చూపాడు. విద్య, కళలను పోషించాడు, భూస్వాముల హింసలనుండి, విదేశీయుల దండయాత్రలనుండి చైనాను రక్షించి, ఎక్కువ భూభాగాన్ని తన పాలనలోకి తీసుకొచ్చాడు. క్రీ.పూ. 201లో షిహవాంగ్‌టి మరణంతో, చిన్ వంశం పతనమయింది.. ఇలాంటి సంక్షోభం మధ్య, రైతు నాయకుడు, బందిపోటు అయిన లిన్‌పెంగ్ శక్తివంతుడై, రాజ్యాన్ని అపహరించాడు.

## 2.2-4 హాన్ వంశం: (క్రీ.పూ. 207 - క్రీ.శ. 9, క్రీ.శ. 23-220)

చైనా చరిత్రలో 400 సంవత్సరాలు పాలించిన హాన్ వంశ కాలాన్ని - తొలి హాన్ కాలం, హాన్ వంశకాలం మరియు తరువాతి హాన్‌కాలంగా విభజించవచ్చును. లిన్‌పెంగ్ ఈ వంశస్థాపకుడు. లోయాంగ్ క్రొత్త రాజధాని. ఇతడు కన్‌ఫ్యూషియస్ మతవాది.ప్రజా సంక్షేమమే ఇతడి ధ్యేయం. దేశాలకి ఒక ప్రవర్తనా నియమావళిని తయారుచేయించాడు.

ఉ-టి చైనా ను విదేశీయుల బారినుండి కాపాడిన మరొక శక్తివంతుడైన చక్రవర్తి. ఇతడు మంచూరియా, కొరియా, అనామ్, ఇండోచైనా, టర్కిస్థాన్‌లను జయించాడు. తన సామ్రాజ్యాన్ని 13 రాష్ట్రాలుగా విభజించాడు. బానిసత్వాన్ని తొలగించాడు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేశాడు. విద్య సాహిత్యాన్ని పోషించి, షుమారు 10,000 పుస్తకాలుగల గ్రంధాలయాన్ని నిర్మించాడు. వాంగ్‌మెంగ్, ఈ వంశంలో మరొక ముఖ్యమైన చక్రవర్తి.

హాన్‌ల కాలంలో చైనా సాంస్కృతిక ప్రగతిని సాధించింది. విద్య సాహిత్యం ప్రోత్సహించబడినాయి. వైద్య, శాస్త్రాలు ముందంజవేసాయి. వర్తకం వృద్ధిచెందింది. అనాడు 'టావో' మతం దేశంలో ఉండింది.

## 2.2-5 టాంగ్ వంశం: (క్రీ.శ. 618-907)

షుమారు 800 సంవత్సరాలు పాలించిన టాంగ్ వంశకాలం, చైనా చరిత్రలో సువర్ణయుగం. "కొన్ని వందల సంవత్సరాలు చైనా టాంగ్ వంశస్థుల క్రింద, అత్యున్నత నాగరిక, సంపన్న మరియు సంఘటిత సామ్రాజ్యంగా వెలసింది." ఈ యుగాన్ని, రెండో సాంస్కృతిక పునరుజ్జీవన కాలంగా

BRAOU

వివరించారు. టాంగ్ వంశపాలనా కాలంలో, చైనా తన రాజకీయ, సాంస్కృతిక ప్రభావాన్ని అన్ని దిక్కులా ప్రసరింపజేసి, నిజమయిన మధ్య సామ్రాజ్యంగా రూపొందింది.

టాంగ్ వంశ నిర్మాత, తైయువాన్, తైసుంగ్, చైనా సరిహద్దులను, మధ్య ఆసియా, కొరియా, జపాన్‌వరకు విస్తరింపజేసాడు. టర్కిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లు, అతని సామ్రాజ్యంలో భాగాలే. ఈ వంశ పురాణీ, ఉహా, సువాన్‌సుంగ్ మరొక చక్రవర్తి.

## 2.2-6 సుంగ్ వంశం (క్రీ.శ. 960-1279)

తైసు రాజు, ఈ వంశ స్థాపకుడు. సుంగ్ వంశ కాలం రాజకీయంగా బలహీనమయినప్పటికీ, సాంస్కృతిక ప్రగతికి పేరు పడింది. మత తాత్విక రంగంలో నియో కన్‌ఫ్యూషియన్ మతం ప్రవేశించింది, సాహిత్యం, చిత్రలేఖనం అభివృద్ధిచెందాయి, పాన్‌కాన్స్, ఈ కాలంనాటి ప్రఖ్యాత చిత్రకారుడు.

## 2.2-7 మంగోల్ (యువాన్) వంశం (క్రీ.శ. 1267-1368)

మంగోల్ వంశ స్థాపకుడైన చంగిజ్ ఖాన్, బహుక్రూరుడు. అమూర్ నది లోయల్లో, గోబి ఎడారి ఉత్తర ప్రాంతాల్లో నివసించిన ఒక జాతి, మంగోల్‌లు. వారు చాల ధైర్యవంతులు. ఒకచోట నివసించేవారు కారు. 'ఖాన్' అనే బిరుదుతో వారు పాలించారు.

చంగిజ్‌ఖాన్ నాన్‌కింగ్‌ను ముట్టడించి, టర్కి వారిని ఓడించి, టైగ్రిస్, యూఫ్రటీస్ నదుల వరకు రాజ్యాన్ని విస్తరింపజేశాడు. కియు (Kiew) అతని రాజధాని.

## 2.2-8 మింగ్ వంశం (క్రీ.శ. 1368-1644)

చు-యువాన్-చంగ్, మింగ్ వంశ స్థాపకుడు. హ్యాతి, చెంగ్‌ను, ఇత్సుంగ్ ముఖ్యమయిన చక్రవర్తులు. ఆఖరి చక్రవర్తి త్సుంగ్, సైన్యాన్ని అదుపుచేయలేకపోవటం వల్ల 1644లో మంచూలు అతడిని పదవీచ్యుతుడిని చేశారు.

ఈ యుగంలో సముద్ర సాహసకృత్యాలు జరిగాయి. క్రైస్తవ మిషనరీలు దేశంలో ప్రవేశించారు. జపానీయులతో సంఘర్షణ జరిగింది. రాజభవనాలలో కొజ్జాల ప్రభావం పెరిగింది.

## 2.3 మంచూల పాలనా ప్రారంభం

చైనాలో మంచూ వంశం క్రీ.శ. 1583-1912 వరకు సుమారు 300 సంవత్సరాలు పాలించింది. డా. సన్-యట్-సేన్ ఆఖరి మంచూ చక్రవర్తిని పదవీచ్యుతిడిని చేసేంతవరకు, మంచూలు చైనా సింహాసనంపై ఉన్నారు. మంచూ శక ప్రారంభమే చైనా ఆధునిక చరిత్ర ప్రారంభం. ఈ కాలంలోనే, నల్లమందు యుద్ధాలు, తైపింగ్ విప్లవం, విదేశీయుల చైనా వ్యవహారాల్లో శ్రద్ధ చూపడం జరిగాయి. మిషనరీలు క్రైస్తవ మత ప్రచారం చేయడం ప్రారంభించారు. మంచూ శకమీవిధంగా, ఉబ్బడి కార్యక్రమాల యుగంగా వుండింది.

మంచూలు మొదట మంచూరియాలో నివసించేవారు. వారి పూర్వీకులు, చియన్-చౌ పరిపాలకుల క్రింద ఉండేవారు. మింగ్ వంశ పతనం తరువాత, చియన్-చౌ పాలకులు కూడా పతనమయ్యారు. అప్పుడు, మంచూరియా అంతా మంచూల అధీనంలోనికి వచ్చింది. 1619లో మింగ్‌లను పూర్తిగా ఓడించి, మంచూల క్రమక్రంగా లియానో కాలువ, జైల్, చహార్, సుయువాన్ మరియు మింగ్, షియాలను ఆక్రమించుకొన్నారు. 1842 నాటికి, మొత్తం చైనా అంతా వారి స్వాధీనంలోనికి వచ్చింది.

B R A O U

మంచూ పాలకులు తమ అధికారాన్ని సుస్థిరం చేసుకొన్నా, వారు దేశంలో ఎన్నో విప్లవాలను ఎదుర్కోవలసి వచ్చింది. 1820-1912 వరకు పాలించిన వారివి, 'తరువాతి మంచూ' అంటారు. సియన్-ఫెగ్ కాలంలో, బాణాల యుద్ధం (Arrow War) ప్రారంభమయింది. 1816-1908 మధ్య శక్తివంతురాలు. ఆశావరురాలైన త్సు-సి (Tsu-Hsi) రాణి పాలించింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. చైనాలో "పెద్దగోడ (Great Wall) ను ఎవరు నిర్మించిరి?
2. ఏ కాలంలో మంచూ వంశం చైనాను పాలించింది?

## 2.4 పరిపాలనా యంత్రాంగం

### 2.4.1 సామ్రాజ్యం

మంచూల కాలంలో చైనా సామ్రాజ్యం నాలుగు భాగాలుగా ఉండేది. మొదటి భాగంలో 18 రాష్ట్రాలు; మంచూరియా రెండో భాగంగాను, మూడో భాగంలో మంచూల సార్వభౌమాధికారాన్ని అంగీకరించిన టిబెట్, మంగోలియా, సింకియాంగ్ నాల్గో భాగంలో దక్షిణ ఆధారిత దేశాలైన కొరియా, అనాం, ఫార్మోసాలు, ఉండేవి. అవి చైనా పాలకులుకు శిస్తు చెల్లిస్తూ, వారి అధీనంలో ఉండేవి. చైనాకు, దాని ఆధారిత ప్రాంతాలకు మధ్య ఉన్న సంబంధాలను, ప్రస్తుత భావనలో, ప్రభువు, సామంతుల మధ్య ఉన్న సంబంధాలుగా వర్ణించలేము.

### 2.4.2 చక్రవర్తి

చైనా సామ్రాజ్యపు రాజకీయ వ్యవస్థకు "ప్రజాస్వామ్యంపై నిర్మితమయిన నిరంకుశత్వంగా" వర్ణించారు. సిద్ధాంతరీత్యా, చక్రవర్తికి నిరంకుశాధికారాలున్నాయి. అతడు రాజ్యానికి ఉన్న న్యాయ నిర్మాత, మూల న్యాయాధికారి కార్యానిర్వాహక, పరిపాలనా యంత్రాంగం అంతా, అతని స్వయంనిర్ణయాధికాల క్రింద నిర్వహించబడతాయి. చక్రవర్తి దైవదత్తమయిన, నిజమయిన అధికారాలను చెలాయిస్తాడు. తాను బాధ్యతవహించవలసిన పార్లమెంటుగాని, ఎన్నుకోబడిన ఎలాంటి సంస్థలుగాని లేవు. దేశాన్ని పాలించడానికి, స్వర్గం అతనికి అధికారం (mandate) మిచ్చిందంటారు. సిద్ధాంతరీత్యా, చక్రవర్తి చురుకైనవాడు; కాని, ఆచరణలో మాత్రం, అతడు స్తబ్ధుడు, అతడు నిరంకుశుడు కాదు. చక్రవర్తి ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడలేక పోతే, అతనికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే హక్కు, ప్రజలకు ఉంది. భగవంతుని ఆశీస్సులు పొందలేని చక్రవర్తి, ప్రజలచేత తొలగింపబడతాడని వారి విశ్వాసం.

ప్రాచీన చైనా రాజకీయ సంస్థల గురించి కన్‌ఫ్యూషియన్ ప్రాచీన కావ్యాల్లో ఉదాహరణగా కొన్ని వాక్యాలుఉన్నాయి. "ప్రజలు విన్నట్లు స్వర్గం వింటుంది. ప్రజలు చూస్తున్నట్లు, స్వర్గం చూస్తుంది." రాజ్యంలో సంస్థలకంటె ప్రజలు ముఖ్యం. చక్రవర్తికి అందరికంటె తక్కువ ప్రాముఖ్యత ఉంది."

చక్రవర్తి నిరంకుశాధికారమీద మరికొన్ని ఆంక్షలుండేవి. తన సార్వభౌమాధికార నిర్వహణలో, అతడు రాజవంశపు న్యాయశాస్త్రానికి, పూర్వీకుల రాజశాసనాలకు బద్ధుడై ఉండాలి. పరిపాలనా నిర్వహణలో చక్రవర్తికి రెండు సంస్థలు సహకరించేవి - ఉన్నత సచివాలయం మరియు ఉన్నత సమితి. ఆరు గురు సభ్యులుగల ఉన్నత సమితి ముఖ్యమైన సలహా సంఘంగా ఉండేది. ఒక్కొక్క పాలనాసంస్థకు, ఒక్కొక్కరు అధ్యక్షుడుగా ఉండేవారు. ఆరు పరిపాలనా బోర్డులు: 1) పౌర ఉద్యోగుల నియామకం,

Dr. BRAOU LIBRARY
Acc. No: CM 0466
Class No: 900
చరిత్ర



BRAOU

2) ఆదాయం, 3) కర్మలు, 4) యుద్ధం, 5) శిక్షలు, 6) ప్రజాసౌకర్యపు పనులను నిర్వహించేవి. చైనాలో పాశ్చాత్యులు బలవంతంగా దౌత్య, వాణిజ్య సంబంధాలకోసం అడుగుపెట్టిన తరవాత, విదేశీ సమస్యలకోసం ట్సుంగ్లీ ఎమెన్ (Tsungli yemen) అనే ఏడో బోర్డును ఏర్పరచాడు.

## 2.4-3 గూఢచారి వ్యవస్థ

కేంద్రప్రభుత్వపు అతిశక్తివంతమైన సంస్థలలో, గూఢచార వ్యవస్థ ఒకటి. దీనిని చక్రవర్తి యొక్క "కళ్ళు, చెవులు"గా వర్ణించారు. పైకింగ్‌లో 24 మంది గూఢచారులు, రాష్ట్రాలలో 54 మంది గూఢ చారులుండే వారు. స్వేచ్ఛగా విమర్శించడమే, గూఢచారుల విధి. పైన చక్రవర్తి మొదలు, దిగువ జిల్లా మేజిస్ట్రేట్ వరకు ఉన్న ప్రభుత్వోద్యోగులంతా, దీని విమర్శలనుండి తప్పించుకోలేకపోయేవారు.

రాష్ట్రగూఢచారులు, రాష్ట్రోద్యోగుల నడవడిక గురించి, రహస్యంగా చక్రవర్తికి నివేదించేవారు. తద్వారా, చక్రవర్తికి విశ్వాసపాత్రుడైన వారికి బహుమతులు, అవిధేయులైన వారిని శిక్షించడానికి అవకాశం ఏర్పడింది.

## 2.4-4 ఉద్యోగ స్వామ్యం

ప్రభుత్వం పరీక్షలలో నెగ్గి, అర్హులైన ఉద్యోగులను చక్రవర్తి నియమిస్తాడు. విద్యార్హతలు ఉద్యోగ నియామకానికి ప్రధానమైనవి. పుట్టుకనుబట్టి కాక, సమర్థతను బట్టి ఉన్నతోద్యోగాలిచ్చేవారు. పోటి పరీక్షల ఫలితాలనుబట్టి, నియామకాలుండేవి.

మరో ఉద్యోగానికి బదలీకాకముందు, ఉద్యోగిని, నియమించేవారు. అతని స్వంత ఊరిలో ఉద్యోగివి, నియమించేవారు కాదు. రాజ్యంనుండి రాష్ట్రాలు స్వతంత్రించే అవకాశం లేకుండ, ఈ నియామకాలు అడ్డగించాయి. ఉద్యోగులకు స్వయం నిర్ణయాధికారాలు ఎన్ని ఉన్నా, చక్రవర్తి అధికారం కొనసాగడానికి ఇది తోడ్పడింది.

కాని, ఆఖరి మంచూ చక్రవర్తులు, మూడు సంవత్సరాలకు ఒకసారి బదలీచేయాలనే సామాన్య సూత్రాన్ని పాటించకపోవడం, దురదృష్టకరం. అందువల్ల, వారి కాలంలో ఉద్యోగులు లంచగొండు లయ్యారు.

## 2.4-5 రాష్ట్రప్రభుత్వం

చైనాలో 1842కు ముందు రాజకీయ సమైక్యత ఉండేది. సామ్రాజ్యం రాష్ట్రాలుగా విభజింప బడింది. రాజకీయ పాలనాయంత్రాంగానికి రాష్ట్రం ఒక ఉపభాగం. సామ్రాజ్యంలో అవి పాక్షిక స్వయంపాలిత భాగాలుగా ఉండేవి. ఆ రోజులలో సరియైన రవాణా సౌకర్యాలు లేకపోవడమే దీనికి కారణం.

రాష్ట్రపాలకుడు గవర్నర్, లేక రాజ ప్రతినిధి. కొన్ని రాష్ట్రాలు కలిసి, రాజప్రాతినిధ్య ప్రాంతాలు (Vice royalties)గా ఉండేవి. గవర్నర్ రాజ ప్రతినిధికి, ఒక రకమయిన ఉన్నత సహాధికారి. రాజప్రతి నిధులు రాజవంశానికి చెందిన వారైనప్పటికి ఆయా ప్రాంతాలలో వారికి నిరంకుశాధికారాలున్నప్పటికి, చక్రవర్తిలాగా వారు కూడా కొన్ని సామాన్య నిబంధనలకు లోబడి పాలించేవారు. వారికి అధికారాలు, బాధ్యతలు ఎక్కువ. కాని, వారి అధికారాలు, కేంద్రంచేత నియమించబడి, పర్యవేక్షింపబడిన ఉద్యోగుల హద్దుల్లో ఉండేవి. ఈ కేంద్ర ఉద్యోగులు గవర్నర్లపై అదుపుగా ఉండేవారు. తరచు బదలీలుకూడా, వారి అవిధేయతను అణచివేస్తుండేవి.

B R A O U

## 2.4-6 రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు

విధి నిర్వహణలో గవర్నర్‌కు కోశాధికారి సహకరించేవాడు. ప్రభుత్వోద్యోగ వ్యవస్థలో అతడు నామ మాత్రపు అధికారి. రాష్ట్ర ఆదాయ, వ్యయ పద్దులను తయారుచేయడం, అతని ముఖ్యమైన భాధ్యత. న్యాయ నిర్వహరణకు న్యాయాధీశులుండేవారు. ఉప్పు ఉత్పత్తి, రవాణా, అమ్మకం ఒక సాల్ట్ కంట్రోలర్ అధీనంలో ఉండేవి. ధాన్యపు శిస్తులను వసూళ్ళు చేయడానికి, ఒక ధాన్యపు అధికారి (Grain Intendent) ఉండేవాడు.

రాష్ట్రాలు, ప్రిఫెక్చర్లు (Fui)గా విభజించబడగా, కొన్ని ప్రిఫెక్చెర్లు కలిసి సర్క్యూట్లు (tao) గా ఏర్పడినాయి. మొత్తం 18 రాష్ట్రాలలో 184 ప్రిఫెక్టర్లు, 95 సర్క్యూట్లు ఉండేవి. ప్రతి ప్రిఫెక్చెర్‌లో ఎన్నో జిల్లా (hsien) లుండేవి. ప్రతి జిల్లాలో అనేక గ్రామాలుండేవి. జిల్లా, రాజకీయ మరియు పరిపాలనాసంబంధమయినా ఒక అంగంగా ఉండేది.

సర్క్యూటు ఉద్యోగిని తావోతై (Tao-tai) అంటారు. ప్రిఫెక్ట్ కొంతమంది డిప్యూటీలలో, ప్రిఫెక్టరును తనిఖీ చేసేవాడు.

పాలనా యంత్రాగం ఉద్యోగస్వామ్యంలో ఆఖరివాడు సియన్ (Hsien) లేక జిల్లా మేజిస్టేట్. మొత్తం పాలనా వ్యవస్థలో అతడు ముఖ్యమైన ఉద్యోగి. అతడికి భిన్నమయిన విధులున్నాయి. అతడు పోలీస్ మేజిస్ట్రేట్, మరియు సివిల్, క్రిమినల్ న్యాయాధికారి. అతడే జైలు అధికారి; భూమి, మరియు ధాన్యపు శిస్తు వసూలు చేసే అధికారి; భూముల పట్టీ తయారుచేసే అధికారి, క్షామ నివారణోద్యోగి; నిర్మాణాల బోర్డు (Board of works)కు అతడు స్థానిక ప్రతినిధి; మరియు రాష్ట్ర కోశాధికారి. అతడు దేశ రాజకీయ వ్యవస్థకు ప్రజలకు మధ్య వారధిలాంటివాడు. ఒక్క మాటలో చెప్పాలంటే అతడు "తండ్రి, తల్లి అధికారి (Father and mother official)".

ప్రభుత్వోద్యోగులలో ఉన్న మంచి సంబంధాలు, ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా నడవడానికి తోడ్పడినాయి. బాధ్యతల నిర్వహణలో ఒక్కొక్కరు ఎలా ప్రాతినిధ్యం వహిస్తారో, పార్కర్ ఈ క్రింది ప్రకటనను ఉదహరించాడు. 'మేజిస్ట్రేట్ ప్రిఫెక్ట్ నుండి ఆజ్ఞలందుకుంటాడు; ప్రిఫెక్టు తావోతై నుండి తావోతై న్యాయాధీశుడు, కోశాధికార్ల నుండి; వారు గవర్నర్, రాజ ప్రతినిధులనుండి, వారు విదేశ వ్యవహారాల శాఖనుండి, అది గౌరవనీయులైన చక్రవర్తి నుండి ఆజ్ఞలను అందుకుంటారు.

చైనా ఉద్యోగులకు, వారికి, మరియు వారి కుటుంబీకులకు భవిష్యత్తులో సరిపడే ఎక్కువ జీతాలు లభించేవికావు. వారికి జీతాలతోపాటు, కొంత భత్యం ఉండేది.

## 2.4-7 ఆదాయం

వక్తిపై కేంద్రప్రభుత్వం ప్రత్యక్షంగా పన్నును విధించేదికాదు. రాష్ట్రాల సామర్థ్యాన్ని బట్టి, తనకు అవసరమయ్యే ఆదాయాన్ని, కేంద్ర రాష్ట్రాల మధ్య పంచేది. చివరకు వ్యక్తి చెల్లించవలసిన పన్నును నిర్ణయించి, వసూలుచేసేది, జిల్లా మేజిస్ట్రేటు మాత్రమే. భూమిపన్ను, ధాన్యపుపన్ను, ఉప్పుపన్ను, ఎగుమతి దిగుమతులుమీద పన్నుల ద్వారా, దేశానికి ఆదాయం వస్తుండేది. తక్కువ జీతాలవల్ల, ప్రభుత్వోద్యోగులలో లంచగొండి తనం ఎక్కువగా వుండేది. అసలు విధించిన పన్నుకంటే, రైతులనుండి రెండు, మూడు రెట్లు ఎక్కువపన్నును, వారు వసూలు చేసేవారు. రైతుయొక్క చెమట, రక్తం మీద వారు బ్రతికేవారు.

## 2.4-8 సైన్యం

చైనాలో చాలా పెద్ద దేశం కావటం వల్ల, విదేశీయుల దురాక్రమణ నుండి కాపాడడానికి, దేశంలో

శాంతి భద్రతలు రక్షించడానికి, పెద్ద సైన్యం ఉండేది. రాజధానిలో సైన్యం, శాంతి భద్రతలను కాపాడటమేకాక, రాజుకు అంగరక్షకులుగా కూడా వ్యవహరించేవారు. మంచూరియాలో నాలుగు లక్షల సైనికులుండేవారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటానికి, ప్రతి రాష్ట్రంలో ప్రత్యేకమైన స్వంత సైన్యం ఉండేది. రాష్ట్రాలలో మొత్తం, ఆరు లక్షల సైనికులుండేవారు.

పందొమ్మిదో శతాబ్దపు మొదటి భాగంలో, ఐరోపా దేశాలలో జరిగిన శాస్త్రీయ పరిశోధనల లాభాలను, చైనా సైన్యం పొందలేక పోవడం, దురదృష్టం. ఐరోపా వారి సైనిక శక్తిని ఎదుర్కోలేని చైనా సైన్యం, ఎన్నోసార్లు ఓడిపోవడమేకాక, ఎంతోనష్టానికి గురైంది.

## 2.5 క్రైస్తవ మిషనరీల కార్యకలాపాలు

మొదట, రోమన్ కాథలిక్ జీసెస్ సంఘాలు మత బోధకులుగా కాక, తత్వవేత్తలుగా, విజ్ఞానవేత్తలుగా చైనా దేశంలో అడుగుపెట్టారు. చైనా దేశ సాంప్రదాయాలను అనుగుణంగా తమ మత సిద్ధాంతాలను ఆచరిస్తూ, చైనాలో పాతుకుపోయారు. 1601 నాటికి మెట్టియోరిక్కి, కొంత మంది చైనా ఉద్యోగులను క్రైస్తవ మతంలోనికి మార్చారు. రాష్ట్రాలలో కూడా మతం మార్పిడి చాలా జరిగింది.

కాథలిక్ మిషనరీలు దేశంలో స్థిరపడిన తరవాత, క్రైస్తవులకు, విదేశీయులకు మధ్య సంఘర్షణ బయల్దేరాయి. కొంత మంది మతాధికారులు ప్రభుత్వోద్యోగులుగా నియమించబడిన కారణంగా, దేశంలో అంతరంగిక అలజడులు తలఎత్తాయి. దేశీయ క్రైస్తవులు, పూర్వీకుల ఆరాధనా సాంప్రదాయాన్ని కొనసాగించడం, ఎంతవరకు సమంజసమన్న వాదం చాల తీవ్రంగా తయారయ్యింది. చక్రవర్తి అధికారానికి ఈ క్రొత్త మతం ఒక ప్రమాదంగా తయారైంది. ఫలితంగా క్రైస్తవ ప్రచారాన్ని నిలుపుచేస్తూ, 1724లో ఒక శాసనం జారీ అయ్యింది.

కొంతమంది క్రైస్తవ మత ప్రచారకులు దేశంలో ఉండిపోయారు. క్రైస్తవ మతం పూర్తిగా తొలగింపబడలేదు. 1844లో ని నిషేధం తొలగింపబడిన తరవాత, కాథలిక్ మత ప్రచారకులు ప్రాధాన్యత మళ్ళీ పెరిగింది. వారి వద్ద నుండి విధేయత, మంచి నడవడిక వాగ్దానం తీసుకొన్న తరవాత, చక్రవర్తి ఉన్న పద్ధతిని మార్పు చేసాడు.

BRAOU

## 2.6 పాశ్చాత్యులతో తొలి వాణిజ్య సంబంధాలు

18వ శతాబ్దం మధ్యభాగం నుండి 1812 వరకు కాంటన్, మెకావోలుతప్ప, చైనా సామ్రాజ్యం విదేశీయుల రాకపోకలకు మూసివేయబడింది. మిగతా సామ్రాజ్యం అంతా "మ్లేచ్ఛుల"తో సంబంధాలు లేకుండా, బంధించబడింది. ప్రపంచములో చైనా సిల్క్, టీ, పింగాణీ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉండేది. చైనీయులు మాత్రం, బైట ప్రపంచంనుండి ఎలాంటి వస్తువులను దిగుమతి చేసుకొనేవారు కాదు. చైనాతో వర్తకానికి రోమన్లు కూడా శ్రద్ధచూపేవారు.

తరవాత వచ్చిన ఐరోపావారికి, ఇది కన్నుకుట్టినట్లయింది. 16వ శతాబ్దం మొదట్లో ఐరోపావర్తకులు చైనాలో అడుగుపెట్టారు. 18వ శతాబ్దం మధ్యభాగం నుండి, తూర్పుదేశాలపై పశ్చిమదేశాల ఒత్తిడి ప్రారంభమైంది. క్రమక్రమంగా, పాశ్చాత్య నాగరికతా శక్తికి, వారి సైనిక ఆధిక్యతకు చైనా సామ్రాజ్యం లొంగిపోవలసి వచ్చింది. మొదట, ఏమరుపాటుగానున్న చైనీయులు, ఐరోపా సముద్రయానికులను చిన్న చూపు చూసారు. భారతదేశానికి పట్టిన గతిని తెలుసుకొన్న చైనీయులు విదేశీయులులతో వాణిజ్య సంబంధాలను తగ్గించడమేగాక, వారిని మోచేయి దూరాన ఉంచారు.

పారిశ్రామిక విప్లవంద్వారా జరిగిన అధికోత్పత్తిని, దూరప్రాచ్యదేశాల వస్తువుల అవసరం వలన చైనాపై పాశ్చాత్యుల ఒత్తిడి పెరగసాగింది. దేశాల మధ్య ఉన్న వాణిజ్యపు అడ్డంకులను తొలగించాలని వారు పట్టుపట్టారు. వాణిజ్యపు హక్కుల సిద్ధాంత ప్రాధాన్యత పెరిగింది. ఆవిధంగా, విదేశీయులు చైనాలో ప్రవేశించారు. 1516లో సముద్రమార్గంగుండా చైనాలో అడుగు పెట్టిన మొదటి విదేశీయులు, పోర్చుగీసువారు. ఆ తరవాత, 1604లో డచ్‌వారు. 1637లో ఆంగ్లేయులు మరియు 1784లో అమెరికన్లు వచ్చారు.

చైనాతో స్థిరమైన వ్యాపారం చేయుడానికి, 1715లో ఈస్టుఇండియా కంపెనీ, కాంటన్‌లో ఒక శాశ్వతమైన ఫ్యాక్టరీని స్థాపించింది. ఫ్యాక్టరీ అంటే, విదేశంలో నివసించే వర్తకుల స్థావరం. అక్కడి నుండివారు వాణిజ్యాన్ని నిర్వహిస్తారు. కాంటన్‌లో మిక్కిలి లాభదాయకమైన వర్తకం వృద్ధిచెందింది.

చైనాను, బైట ప్రపంచంనుంచి వస్తువులను దిగుమతి చేసుకోవడంలో ఒక అడుగు ముందుకి వేయించడం, బ్రిటిష్‌వారి నల్లమందు వ్యాపారంతో ప్రారంభమైంది.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

II. 1. ఏ అధికారిని చైనాలో "తండ్రితల్లి" అధికారి అంటారు? (Father & Mother Official)

2. చైనా దేశానికి వచ్చిన మొదటి యూరోపియన్‌లు ఎవరు?

## 2.7 సంగ్రహంగా

1. చైనా చరిత్ర అతిప్రాచీనమై - సుమారు క్రీ.పూ. 2800 నాటిది - చైనా చరిత్రలో క్రీ.శ. 1644 నుండి, మంచూల పాలనతో, ఆధునిక యుగం మొదలైనట్లు తలంచబడింది.

2. మంచూల పాలనను ప్రజాస్వామ్య విధానంపై ఆధిపత్యం చేసే నిరంకుశత్వంగా వర్ణించారు - చైనాలో ఉద్యోగులను పోటీ పరీక్షల ఆధారంగా నియమించేవారు.

3. క్రైస్తవ మిషనరీలను క్రీ.శ. 1724, నుండి చైనాలో ప్రవేశించకుండా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత క్రీ.శ. 1844లో, ఈ ఆంక్షలను ఎత్తివేశారు.

4. క్రీ.శ. 1842 వరకు, చైనా సామ్రాజ్యం, క్యాంటిన్, మెకావోలో తప్ప, అన్య ప్రాంతాలను, విదేశీయులకై మూసి ఉంచింది.

## 2.8. మీ అవగాహనపరీక్షించుకోండి_జవాబులు

1. మంచూ వంశం భారతదేశాన్ని - 1644-1911 పాలించింది.

2. చైనాలో "పెద్దగోడ" (Great Wall) షిహువాంగ్‌టి కట్టించాడు.

II. 1. సియన్ (Hsien)

2. పోర్చుగీస్‌లు

BRAOU

## 2.9. పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి?**

1. చైనా భౌగోళిక లక్షణాలను క్లుప్తంగా వర్ణించుము.
2. ఆధునిక యుగానికి ముందున్న చైనాలోని ముఖ్య వృత్తివర్గాలగురించి వ్రాయుము
3. క్రీ.పూ. 6వ శతాబ్దిలో చైనాలోని కొన్ని ముఖ్యమయిన తాత్విక సిద్ధాంతాభిప్రాయాల గురించి క్లుప్తంగా పేర్కొనుము.
4. మంచూలకు ముందు పాలించిన వివిధ రాజవంశాల క్రింద ప్రాచీన చైనా పరిస్థితి ఎట్లుండెను?

**II. దిగువ ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి?**

1. చైనా ప్రజల పుట్టుపూర్వోత్తరాల గురించి నీకు తెలిసినదేమి?
2. ఆధునిక యుగానికి ముందు చైనా వాణిజ్య, వ్యాపారాల పరిస్థితిని వర్ణించుము.
3. ఆధునిక యుగానికి ముందు చైనాలో, విద్యా, సారస్వత రంగాలలో సంభవించిన అభివృద్ధిని గురించి వ్రాయుము.
4. ఆధునిక యుగానికి ముందు చైనాలో ఏర్పడిన శాస్త్రీయాభివృద్ధి ఎట్టిది?
5. ఆధునిక యుగానికి ముందు చైనాలోని కళ మరియు వాస్తుకళను వర్ణించుము
6. మెన్‌షియన్ (Neo-Confucianism) గురించి నీకు తెలిసిందేమిటి?

## 2.10. ఉపయుక్త. గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Ahmad L.L. | : | *A Comprehensive History of the Far East* |
| 2. Chattarjee | : | *Modern China - Short History* |
| 3. Claude & Buss | : | *The Far East* |
| 4. Clyde & Beers | : | *The Far East* |
| 5. Crafts & Buchanan | : | *The Far east* |
| 6. Latourette | : | *History of the Far East* |
| 7. Panikkar K.M. | : | *Asia & Western Domiannce* |
| 8. Sivkumar & Jain S. | : | *History of Modern China* |
| 9. Vinacke H.M. | : | *History of the Far East in Modern Times* |


— శ్రీమతి లక్ష్మీ తులసి

BRAOU

# ఖండం - II పాశ్చాతులతో చైనా సంబంధాలు వాటి పరిణామాలు

ఈ ఖండంలో 6 భాగాలున్నాయి. అవి 3 నుండి 8 భాగాల వరకు. వర్తకులుగా పాశ్చాత్యులు చైనాలో ప్రవేశించడం, పాశ్చాత్యులతో సంపర్కంవల్ల చైనాలో కలిగిన పరిణామాలు ఈ భాగాలల్లో విశ్లేషించడం జరిగింది. నల్లమందు యుద్ధాలు, తైపింగ్ తిరుగుబాటు, చైనా ఆధునీకరణకు ప్రయత్నాలు, చైనాలో సదుపాయాల కొరకు పాశ్చాత్యుల పెనుగులాట, చైనా – జపాన్ దేశాల మధ్య జరిగిన యుద్ధం, అన్నీ చైనాకు పాశ్చాత్య దేశాలతో సంబంధాలవల్ల కలిగిన ప్రత్యక్ష లేక పరోక్ష ఫలితాలు. వాటిని గురించి ఈ ఖండంలో వివరించారు.

భాగం 3 : పాశ్చాత్య వ్యాపారులు

భాగం 4 : నల్లమందు యుద్ధాలు కారణాలు, ఫలితాలు

భాగం 5 : తైపింగ్ తిరుగుబాటు

భాగం 6 : ఆధునీకరణకు ప్రయత్నాలు

భాగం 7 : చైనా జపాన్ యుద్ధం

భాగం 8 : సదుపాయాలు, ప్రభావమండలాలు

BRAOU

BRAOU

# భాగం 3: పాశ్చాత్య వ్యాపారులు

## విషయక్రమం


3.0. లక్ష్యాలు
3.1. పరిచయం.
3.2. చైనీయులకు, పాశ్చాత్యదేశాలకు మధ్యనున్న తొలి సంబంధాలు మరియు
- చైనాతో వ్యాపారంచేయడానికి పాశ్చాత్యులు ముందుకు రావడానికి కారణాలు.
3.3. పోర్చుగీసువారి రాక.
3.4. డచ్చివారి రాక.
3.5. బ్రిటిష్, ఫ్రెంచి, డేనిష్ అమెరికన్లరాక.
3.6. తొలి పాశ్చాత్య వ్యాపారుల పట్ల చైనా వైఖరి.
3.7. చైనాలో తొలి పాశ్చాత్య వ్యాపారుల స్వభావం.
3.8. కెంటన్, వ్యాపార పరిస్థితులు - కోహాంగ్
3.9. సంగ్రహంగా.
3.10. మీ అవగాహన పరీక్షించుకోండి.
3.11. పరీక్ష నమూనా ప్రశ్నలు.
3.12. ఉపయుక్తగ్రంధాలు.


## 3.0 లక్ష్యాలు

ఈపాఠం చదవడంవల్ల

1. పాశ్చాత్యులకు చైనాతో వ్యాపారసంబంధాలు పెట్టుకొనడానికి గల కారణాలను వివరించగలగాలి.
2. పోర్చుగీస్, డచ్చి, బ్రిటిష్, అమెరికన్లు చైనాలో ప్రవేశించిన తీరును వివరించగలగాలి.
3. తొలి పాశ్చాత్య వ్యాపారుల ఎడల చైనీయుల వైఖరిని వివరించగలగాలి.
4. తొలి పాశ్చాత్య వ్యాపార పరిస్థితులను స్వభావాన్ని వర్ణించగలగాలి.

## 3.1 పరిచయం

'పవిత్ర సామ్రాజ్యం' (Celestial Empire) లేక 'మధ్య రాజ్యం' (Middle Kingdom) మరియు దూర ప్రాచ్యంలో గ్రీస్, రోమ్‌గా పేరు గాంచిన చైనా, ఆసియాలోకెల్ల విశాల దేశమైంది. 4 వేల సంవత్సరాల (నమోదు చేయబడ్డ) చరిత్రగలదైనా, ప్రపంచ నాగరికతా పరిణామ క్రమంలో మొదటి దశలోనే సాంస్కృతికంగా, ఆర్థికంగా సుసంపన్నమై ఈ నాటికిని నిలిచి ఉంది. ఎడ్వర్డ్.హెచ్. స్కాఫర్ (Schafer) 'చైనా ప్రపంచానికి నేర్పటమేకాక, తాను కూడా ప్రపంచాన్నుండి నేర్చుకొన్నది'. అని అభిప్రాయపడుతూ 'యాంత్రిక గడియారాలను, మందుగుండు సామాగ్రిని, పింగాణీ వస్తువులతోబాటు కవిత్వంలో కూడా, ప్రపంచ నాగరికతకు శతాబ్దాలుగా విశేషాలను అందజేసిందని" అన్నాడు. అంతే కాక, "అతి ప్రాచీన కాలమునుండి చైనాకు, బయటి ప్రపంచానికి, బయటి ప్రపంచానికి, చైనాకు, 'వస్తు భావాల మారకం కలదని నిస్సంశయంగా చెప్పవచ్చునని' అభిప్రాయపడ్డాడు.

## 3.2 చైనీయులకు, పాశ్చాత్య దేశాలకు మధ్యనున్న తొలి సంబంధాలు మరియు చైనాతో వ్యాపారం చేయుటకు పాశ్చాత్యుల ముందుకు వచ్చుటకు కారణాలు

చైనాలో పాశ్చాత్య వ్యాపారపు చరిత్ర, ఒక సుదీర్ఘమైన, ఉత్తేజకరమైన కథ. చైనాను గురించి మొదటి సమాచారాన్ని ఐరోపా ఎప్పుడు సంపాదించిందో; ఖచ్చితంగా చెప్పలేం. క్రీ.పూ. 6,7, శతాబ్దాలలో, చైనా, ఐరోపాల మధ్య ప్రత్యక్ష పరిచయం వుండి వుండవచ్చునని పాల్. హెచ్. క్లైడ్ అభిప్రాయపడ్డాడు. క్రీ.శ. 6వ శతాబ్దంవరకు చైనా-రోమ్ మధ్య పట్టుబట్టల వ్యాపారం భూమార్గం మీదుగా బ్రహ్మాండంగా సాగింది. కాని, కాన్‌స్టాంట్‌నోపుల్‌లో అభివృద్ధి చెందిన పట్టుపరిశ్రమ, చైనా, రోమ్‌ల మధ్య సాగుతున్న వ్యాపారం నిలిచిపోవటానికికారణమయింది, చైనాలోని క్రైస్తవ మతం ఎప్పుడు ప్రవేశించిందో నిస్సందేహంగా చెప్పలేం. కాని, క్రీ.శ. 635 లోనే నెస్టోరియన్ మత ప్రచారకులు చైనాలోనికి అడుగుపెట్టారని మాత్రం చెప్పవచ్చు. చైనా చక్రవర్తులు 200 సంవత్సరాల పాటు, క్రైస్తవమత ప్రచారకులను సహనభావంతో చూశారు. క్రీ. శ. 960 నుండి క్రీ.శ. 1279 వరకు పరిపాలించిన శుంగ్ చక్రవర్తులు, పాశ్చాత్య వ్యాపారాన్ని కట్టుదిట్టంగా పెంపొందింపచేసి, చెప్పుకోదగ్గ ఆదాయాన్ని సంపాదించారు. శుంగ్ చక్రవర్తుల కాలంలో వ్యాపారం, ఫుకిన్‌లోని చువాల్‌చైలోను, క్వాంగ్‌టుంగ్‌లోని కాంటన్‌లోనూ జరుగుతూ ఉండేది. మళ్ళీ ఒకసారి 13వ శతాబ్దంలో, చైనాకు, ఐరోపాకు మధ్య ఉన్న వ్యాపార మార్గాలు తెరవబడ్డాయి. ఐరోపీయులు చైనాతో సంబంధ బాంధవ్యాలను పెంచుకొనడానికి, అనేక లక్ష్యాలు సహాయపడ్డాయి. "దూర ప్రాచ్యానికి, మధ్య ఆసియాలోనికి ఐరోపా దేశాలు తమ రాయబారులను పంపటానికి, తమకు ఆ దేశాలపైగల భక్తి, భయం, ఆ ప్రాంతాలలో దొరుకుతున్న వస్తువులను సంపాదించాలన్న కోరిక, ఉత్తేజాన్ని ఇచ్చాయి." అన్న క్లైడ్ అభిప్రాయంతో ఏకీభవించవచ్చును.

క్రీ.శ. 13, 14 శతాబ్దాలలో మంగోల్ సామ్రాజ్య రాజధానిలో ఐరోపీయుల మత, రాజకీయ, వ్యాపారాభిలాషలకు సంబంధించినవారు అడుగుపెట్టారు. కాని, క్రీ.శ. 1368లో మంగోల్‌ల పాలన అంతం కావడంతో, ఐరోపీయుల మత ప్రచారానికి, వ్యాపారాభివృద్ధికి దెబ్బతగిలింది. ఐరోపీయులు క్రీ.శ. 1291 నుండి తూర్పు దేశాలకు నూతన సముద్రమార్గాన్ని కనిపెట్టాలని కన్న కలలు నిజం కావటానికి, మరో రెండు వందల ఏండ్లు పట్టింది. క్రీ.శ. 15వ శతాబ్దపు చివరి దశాబ్దంలో నూతన సముద్ర మార్గాన్ని కనిపెట్టి, చైనాలోని దక్షిణ తీరప్రాంతంలో అడుగు పెట్టిన మొదటి విదేశీయులు పోర్చుగీసువారు.

## 3.3 పోర్చుగీస్ వారి రాక

ఆధునిక యుగంలో చైనాలోకి అడుగుపెట్టిన తొలి పాశ్చాత్యజాతి, పోర్చుగీసులు, క్రీ.శ. 1514లో వీరు మలక్కానుండి చైనాలోనికి అడుగుపెట్టారు. పోర్చుగీసు వారు తమ 18 ఓడలను సముద్రతీరంలో నిలిపి, భూమి మీదికి రాకుండానే తాము తెచ్చిన వస్తువులను అధికలాభాలకు అమ్మారు. దీనిని బట్టి, ఈ పోర్చుగీస్‌వారి మొదటి ప్రయత్నం అనధికారమైనదని, వ్యాపార సంబంధమైనదని చెప్పవచ్చును. క్రీ.శ. 1517లో థామస్ పైర్స్ సారధ్యంలో, అధికార పోర్చుగీస్ కమీషన్ చైనాలోనికి అడుగు పెట్టింది. కేంటన్‌లోనికి సగౌరవంగా ఆహ్వానింపగా, థామస్ పైర్స్ పెకింగ్ వెళ్ళడానికి అనుమతిని ఇవ్వబడింది. కాని, కొద్ది కాలంలోనే కేంటన్‌కు తిరిగి వెళ్ళిపొమ్మని అతడు ఆదేశింపబడుటయేకాక, కేంటన్‌లో బంధీ చేయబడ్డాడు. చైనీయులు కేంటన్‌లోని పోర్చుగీస్ వర్తకస్థావరం పైన క్రీ.శ. 1522లో దాడిచేసి, నాశనం చేశారు. పోర్చుగీస్‌లు "లప్పా" అనేచోట ఒక వర్తక స్థావరాన్ని ఏర్పా

టుచేసుకొని, కొద్దికాలంపాటు వర్తకం కొనసాగించారు. ఆ తరువాత పోర్చుగీస్ వర్తకుల్ని చైనీయులు నింగ్‌పో, అమాయ్‌లనుండి కూడా తరిమివేసారు. చైనాను కొల్లగొట్టటానికి, బలవంతంగా ఆక్రమించడానికి మాత్రమే వచ్చారని, శాంతియుతంగా వ్యాపారం చేసుకోవాలన్న కోరిక వారికి ఏమాత్రం లేదని చైనీయులలో నమ్మకం కలగటం వలన, పోర్చుగీస్‌వారిని బందీలుగాచేసి తరిమికొట్టారు. పోర్చుగీస్ వర్తకుడయిన సైమన్‌డి అంద్రోడ్‌యొక్క అహంకారపూరిత ప్రవర్తన, ఓడలను కొల్లగొట్టడం, చైనా అధికారులలో వైభావాన్ని బలపరిచింది క్లైడ్ అభిప్రాయపడినట్లుగా, పోర్చుగీస్ దౌత్యవ్యాపార వైఫల్యానికి బాధ్యత పోర్చుగీస్‌వారిదే అనుమాట సమంజసం. పోర్చుగీస్‌లు చైనీయుల అనాదరణకు గురైనప్పటికీ, తమ వ్యాపారాన్ని కొనసాగించి, క్రీ.శ. 1557 నాటికి మకోవోలో స్థిరనివాసాన్ని ఏర్పరచుకొన్నారు. చైనీయుల సంపూర్ణ భౌగోళిక, న్యాయ, ప్రభుత్వ ఆదాయాలకు సంబంధించిన ఆజ్ఞలకు లోబడి, పోర్చుగీస్ వ్యాపారులు జీవించారు. క్రీ.శ. 1849 వరకు ఆ విధంగా వుంటూ, అప్పటినుండి మకావో తమకు ప్రత్యేక అధికారాన్ని సంపాదించుటకు ప్రయత్నాలు ఆరంభించారు. క్రీ.శ. 1887లో లిస్బన్ ప్రోటోకాల్ (Protocol) మకావోను పోర్చుగీస్ భూభాగంగా గుర్తించింది.

చైనాలోని పోర్చుగీస్‌లు అడుగుపెట్టడంతో, రోమన్ కేథలిక్ మతప్రచారం తీవ్రతరమయింది. చైనీయులకు క్రైస్తవమతంలోనికి మార్చుటకు ప్రయత్నించిన మొదటి క్రైస్తవమత ప్రచారకుడు, ఫ్రాన్సిస్ జేవియర్. క్రీ.శ. 1582లో జెస్యూట్ శాఖకు చెందిన ఇటాలియన్ మత ప్రచారకుడైన మాంధ్యోరికే, భౌద్ధమత ప్రచారకుని వేషంలో చేరి తన ప్రతిభాపాండిత్యాలతో మెప్పించి, తన పలుకుబడిని పెంచుకున్నాడు. మాధ్యోరికే అడుగుపెట్టిన వందేళ్ళ తరువాత, కాంగ్‌సి చక్రవర్తి, రోమన్ మతాలయాలలో స్వేచ్ఛగా ప్రార్థనలు జరుపుకొనుటకు అనుమతినిచ్చాడు. అధికార ప్రాబల్యాన్ని సంపాదించినప్పటికి, క్రీ.శ. 1616 లోను, క్రీ.శ. 1664 లోను జెసూట్ మత ప్రచారకులు పెకింక్ నుండి వెళ్ళగొట్టబడి, మకావో లోను, కేంటన్‌లోను బలవంతంగా విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది.

## 3.4 డచ్చివారి రాక

క్రీ.శ. 17 వ శతాబ్దపు ఆరంభంలోను, క్రీ.శ. 1604 లోను క్రీ.శ. 1607 లోనూ, డచ్చివారు కెంటన్‌లో వ్యాపార ప్రవేశానికి ప్రయత్నం చేయుగా, చైనీయ పాలకులు తమ అనుమతిని నిరాకరించారు. డచ్చివారికి అనుమతి ఇవ్వకపోవడంలో, పోర్చుగీస్‌లు చైనీయులకు డచ్చివారి గురించి చెడుగా చెప్పి ప్రభావితం చేసివుంటారు. ఫలితంగా డచ్చివారు పోర్టుగీస్ వారిపై క్రీ.శ. 1 622లో దాడిచేసి, విజయం సాధించలేకపోయారు. డచ్చివారు తైవాన్‌కు దగ్గరగా వున్న పెస్కోల్ ద్వీపంలో స్థిరనివాసం ఏర్పరచుకొని, పోర్చుగీస్‌వారిపై దాడులను కొనసాగించారు. కాని క్రీ.శ. 1624 నాటికి, డచ్చివారు ఫార్మోసాకు తరిమికొట్టబడ్డారు. క్రీ.శ. 1662 నాటికి, మింగ్ వంశానికి చెంది, చక్రవర్తి పదవిని ఆశించిన చివరివాడు, డచ్చివారిని ఫార్మోసానుండి తరిమివేశాడు. డచ్చివారు మింగ్ పాలకులను కూలద్రోయుటకు మంచూలకు సహాయపడి, అమాయ్‌లో ఆంగ్లేయులతో బాటుగా వ్యాపారం చేయుటకు అనుమతి సంపాదించారు.

డచ్చివారు పెకింగ్‌లోని మంచూ పాలకులతో సంబంధ బాంధవ్యాలు కావాలని, వాణిజ్యపరమైన రాయితీలు కావాలని, క్రీ.శ. 1656. 1667, 1685, 1795 లలో అయిదు పర్యాయాలు రాయభారవర్గాలని పంపారు. క్రీ.శ. 1829 నుండి కేంటన్‌లో డచ్చివారు ఎట్టి ఆటంకం లేకుండా వ్యాపారాన్ని కొసాగించారు.

## 3.5 బ్రిటిష్, ఫ్రెంచ్, డేనిష్, అమెరికన్ల రాక

బ్రిటిష్ తూర్పు ఇండియా కంపెనీకి చెందిన మొదటి బ్రిటిష్ ఓడ, క్రీ.శ. 1635లో కేంట

న్‌కు బయటులదేరింది. కెప్టెన్‌జాన్ వేడెల్ నాయకత్వంలో, కార్టీన్ అసోసియేషన్ ఒక బ్రిటిష్ నౌకాదళాన్ని పంపింది. వేడెల్ క్రీ.శ. 1637లో మకావో చేరి, అక్కడినుండి కేంటన్‌కు వెళ్ళాడు. చైనీయులు మొదట్లో అతనికి అనుమతి నిరాకరించి, తరువాత మనస్సును మార్చుకొని, వ్యాపారం చేయడానికి అనుమతి ఇచ్చారు. క్రీ.శ. 1699 నుండి బ్రిటిష్ వారు తమ ఓడల్ని క్రమం తప్పకుండా కేంటన్‌ను పంపారు.

క్రీ.శ. 1698లో ఫ్రెంచి ఓడ, క్రీ.శ. 1731లో డేనిష్ ఓడ, క్రీ.శ. 1732లో స్వీడిష్ ఓడ, క్రీ.శ. 1753 లో రష్యన్ ఓడ, కేంటన్‌లోనికి మొదటిసారిగా అడుగు పెట్టినాయి. చైనాతో వ్యాపారపు పోటీలో చివరిగా అడుగు పెట్టినవారు, అమెరికన్లు మొదటి అమెరికన్ ఓడ అయిన "ఎంప్రెస్ ఆఫ్ చైనా" క్రీ.శ. 1784లో బయలుదేరింది.

---

**I. మీ అవగాహన పరిక్షించుకోండి.**

---

1. 16, 17వ శతాబ్దాల్లో, చైనాతో సంబంధాలు పెట్టుకోవడానికై ఐరోపియన్లను ఉద్వేగపరిచిన, ఉద్దేశ్యాలేవి.
2. చైనీయులను క్రైస్తవమతంలో చేర్చిన మొదటి క్రైస్తవ మిషనరీనాయకుడెవరు.

## 3.6 తొలి పాశ్చాత్య వ్యాపారుల విషయంలో చైనా వైఖరి

పోర్చుగీస్‌వారు చైనాలో అడుగుపెట్టేనాటికి, మింగ్ వంశం చైనాను పరిపాలిస్తోంది మింగ్ చక్రవర్తులు విదేశీయులతో, చైనాయొక్క సంప్రదాయబద్ధమైన ఫ్యూడల్ సంబంధాలనే కొనసాగించారు. తమ చక్రవర్తి అందరికి సార్వభౌముడు కనుక, విదేశీయపాలకులు కూడా తమ చక్రవర్తిని గౌరవంతో చూడాలని చైనీయులు తలంచేవారు. మింగ్‌లు తాము అత్యున్నతులమని నమ్మని, పాశ్చాత్యులను అనాగరికులుగా చూసారు. కనుక, విదేశీయులకు, స్థానిక చైనీయ ప్రజలకు మధ్య, సంబంధబాంధవ్యాలను పెంచుటకు వారు ఉత్సాహం చూపించలేదు. మింగ్ పాలకులు తమ శాసనాలను అమలు పరచడానికి ఇతర నౌకా వ్యాపార కేంద్రాలను మూసివేసి, క్యాంగ్‌చౌ వ్యాపార కేంద్రాన్ని మాత్రమే విదేశీయుల కొరకు తెరిచారు.

మింగ్ వంశాన్ని కూలద్రోసి, మంచూలు లేదా చింగ్ వరిశంవారు రాజ్యాధికారాల్ని చేపట్టారు. చింగ్ వంశపరిపాలనా కాలంలో మతపరమైన "రైట్స్ వివాదం", తల ఎత్తింది. క్రైస్తవమత ప్రచారానికి, చైనీయ సాంప్రదాయ మత సంబంధమైన ఆచారాలకు, కర్మలకు సంబంధించిన సహజీవన విషయమైనది ఈ వివాదం. జస్యూట్ తెగవారు చైనీయ మత సంప్రదాయ ఆచారాలతో సామరస్యాన్ని కలిగి వుండడానికి ప్రయత్నించారు. కాని, క్రీ.శ. 1630లో డొమినికల్స్, ప్రాన్సిస్కన్స్ అనే క్రైస్తవ తెగలవారు, ఈ సహజీవన విధానాన్ని వ్యతిరేకించారు. ఫలితంగా క్రైస్తవ మత వ్యాప్తికి, చైనా తలుపులు మూసివేయబడ్డాయి. క్రీ.శ. 1724 నాటికి, క్రైస్తవ మత ప్రచారానికి నిషేధిస్తూ శాసనం చేయుబడింది.

## 3.7 చైనాలో తొలి పాశ్చాత్య వ్యాపారుల స్వభావం

చైనీయులు ఐరోపీయ మార్కెట్లలో దొరికే వస్తువులయందు ఆసక్తి చూపక పోవడంచేత, పాశ్చాత్యుల తొలివ్యాపారం చైనీయ వస్తువులను సంపాదించుటకు మాత్రమే పరిమితమైంది. ఐరోపీయులు ప్రాణాలను తెగించి, ఎన్నో కష్టానష్టా లెదుర్కొని చైనీయ వస్తువులను సంపాదించుటకు ప్రయాణం



BRAOU

చేయుటంలో కారణం వుంది. చైనీయ పట్టు, పింగాణీ, తేయాకులకు ఐరోపా మార్కెట్లలో గొప్ప గిరాకి ఉంది. ఐరోపాలో చైనీయ వస్తువులకున్న గిరాకి ఫలితంగా ఎంతో లాభం చేకూరి, వ్యాపారం చైనాకు అనుకూలంగా ఉండేది. చైనీయులలో ఐరోపీయులు తమపై ఆధారపడ్డారన్న భావం బలంగా నాటుకొంది. చైనీయులు ఐరోపీయులకు తమ దేశంలో వ్యాపారం చేయుటం ఒక హక్కుగా గుర్తింపక, తాము ఐరోపీయులకు తమ దేశంలో వ్యాపారం చేయుటం ఒక హక్కుగా గుర్తింపక, తాము ఐరోపీయులకిచ్చిన ఒకప్రత్యేక సౌకర్యంగా మాత్రమే అంగీకరించారు. యూరోపియన్లలో వ్యాపారం లాభసాటిగా లేకపోతే, ఆపుచేసే హక్కు తమకే కలదన్న గాఢమైన నమ్మకం చైనీయులకు ఉండేది. మెల్లగా, కాలక్రమేణా, ఐరోపీయ వ్యాపారం చైనీయులకు అవసరమైన వస్తువుల దిగుమతికి దారితీసింది. 19వ శతాబ్దం మధ్యభాగం నాటికి, చైనీయులు నల్లమందుకు అలవాటు పడటంవల్ల, నల్లమందు దిగుమతి విపరీతంగా పెరిగింది. నల్లమందు దిగుమతి పెరగడంచేత, వ్యాపారం చైనీయులకు నష్టం కలిగించేదిగా మారి, ఐరోపీయులకు అనుకోని లాభాలను సాధించి పెట్టింది. ఈ పరిణామాన్ని చైనీయులు ప్రమాదపు హెచ్చరికగా గుర్తించి, నల్లమందు దిగుమతిని, వాడకాన్ని తగ్గించడానికి నిశ్చయించుకొన్నారు.

## 3.8 కేంటన్‌లో వ్యాపార పరిస్థితులు - కోహాంగ్

క్రీ.శ. 18వ శతాబ్దపు మధ్యభాగం నుండి, క్రీ.శ. 19 శతాబ్దపు మధ్య భాగం వరకు, విదేశీయులకు కేంటన్, మకావోలలో తప్ప మిగిలిన చైనా భూభాగమంతా మూసివేయబడింది. చైనా మొత్తంలో విదేశీయులు అన్ని రేపు పట్టణాలలో వ్యాపారం చేయువచ్చునని, క్రీ.శ. 1685 లో మంచూ పాలకులు శాసనం చేసినప్పటికీ, ఆ తరువాత విదేశీయుల వ్యాపారపు రేపు పట్టణాలను పరిమితం చేశారు. క్రీ.శ. 1757 వరకు, చైనీయులు పాశ్చాత్యవ్యాపారాన్ని, క్రైస్తవమత ప్రచారాన్ని అనాసక్తిగాను, చూచి చూడనట్లుగాను అనుమతించారే కాని, విదేశీయ వ్యాపారాన్ని అభివృద్ధి చేయుటానికి ఎట్టి చర్యల తీసుకోలేదు. క్రీ.శ. 1757లో మంచూ పాలకులు శాసనం ద్వారా, విదేశీయ వ్యాపారాన్ని కేంటన్ పట్టణానికి పరిమితం చేశారు. విదేశీయులను పెకింగ్‌కు దూరంగా ఉంచాలనే ఉద్దేశ్యంతోనే, క్రీ.శ. 1757లో ఈ శాసనాన్ని మంచూ వంశీయులు చేశారు. విదేశీయ వ్యాపారస్తులు సంవత్సరం పొడుగునా, కేంటన్‌లో నివసించటానికి అనుమతిని ఈయులేదు. విదేశీయ వ్యాపారస్తులు తమ కుటుంబాలతో మకావోలోనే నివసించాలని నిర్దేశించారు. కేంటన్ పట్టణానికి వెలుపల నది ఒడ్డున, విదేశీయ వర్తక స్థావరాన్ని ఏర్పటు చేసుకోవాలని ఆదేశించారు. విదేశీయులు నగరంలోనికి అడుగు పెట్టుటకు అవకాశం లేదన్నారు. విదేశీయులు తన ఫ్యాక్టరీ ఆవరణలో మాత్రమే తిరగాలని షరతులు పెట్టారు. కేంటన్‌లో విదేశీయ వ్యాపారాన్ని పర్యవేక్షించుటకు, గుత్తాధిపత్యం కలిగిన ఒక సంస్థను చైనీయులు స్థాపించారు. క్రీ.శ. 1702లో "రాజవ్యాపారి" (Emperor's Merchant) అన్న పేరుతో ఒక వ్యక్తిని, విదేశీ వ్యాపారాన్ని నిర్వహించుటకు పూర్తి అధికారంతో ఏర్పాటు చేసారు. ఈ విధానం సవ్యంగా పనిచేయకపోటంతో, ఎవరికీ సంతృప్తికరంగా లేకపోవుటచే, 13 మంది చైనీయ వర్తకులతో కూడిన 'కోహంగ్' అనే శ్రేణిని మరొక ఏర్పాటుగా చేసారు. క్రీ.శ. 1842 వరకు, 'కోహంగ్' అన్న వ్యవస్థ కొనసాగింది. ఈ విధానం ప్రకారం, ప్రతి విదేశీయ వర్తకుడు, ఒక హంగ్ వర్తకునికి జత పర్చబడ్డాడు. విదేశీయుడు వస్తువుల్ని అమ్మటం, కొనటం, 'కోహంగ్' వర్తకశ్రేణి ద్వారానే చేయాలి. చైనీయ అధికార వర్గానికి, విదేశీయ వ్యాపారస్థులకు మధ్యవర్తిగా 'కోహంగ్' వ్యవహరించింది. చైనీయ రాజప్రతినిధికి, రాష్ట్రపాలకునికి, న్యాయాధికారులకు, విదేశీయవ్యాపారస్థులకు కూడా, మధ్యవర్తిగా 'కోహంగ్' పనిచేసింది. చైనీయపాలకవర్గానికి ఉత్తరాల్ని పిటిషన్లను 'కోహంగ్' ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని అజమాయిషీ చేసింది. ఈ పైన పేర్కొన్న షరతులకు విదేశీయులు లోబడుటచే, 'కోహంగ్' ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని అజమాయిషీ చేసింది. ఈ పైన పేర్కొన్న షరతులకు విదేశీయులు లోబడుటచే, 'కోహంగ్' అంతులేని అధికారదర్పాన్ని చూపించి, దోపిడికి గుర్తయింది. విదేశీయులు కేంటన్‌లో తమపై విధించబడ్డ సాంఘిక అసమానతను అసహ్యిం

చుకొన్నప్పటికి, 'కోహాంగ్' గుత్తాధిపత్యాన్ని, దోపిడీని సహించి, వ్యాపారం కొనసాగించడానికి కారణం, చైనీయ వ్యాపారంలో విశేషమైన లాభాలను వదులుకోలేక పోవడమే.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. పాశ్చాత్యులపట్ల మింగ్ చక్రవర్తుల వైఖరి ఏ విధంగా ఉండేది.
2. కోహాంగ్, ముఖ్య విధులెవ్వి?

## 3.9 సంగ్రహంగా

1. మతవ్యాప్తిచేయాలని మరియు, వ్యాపారం ద్వారా ఆర్థిక పరమైన లాభాలను పొందాలనే ఉద్దేశ్యాలవల్ల పాశ్చాత్యులు, మధ్య యుగం, మరియు తొలి ఆధునిక యుగంలో చైనాతో సంబంధాలు పెట్టుకోవాలని కోరినారు.
2. చైనీయులు పాశ్చాత్యులను అనాగరికులుగా భావించడంవల్ల వారితో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలనే ఉత్సాహం చూపలేదు.
3. చైనాతో పాశ్చాత్య దేశాల వారి వ్యాపారం ఏకపక్షంగా సాగింది. చైనావారినుండి, తేయాకు, పింగాణీ, మొదలగు వస్తువులను ఐరోపావారు కొనడం మాత్రమే జరిగింది. చైనీయులకు ఐరోపా వర్తకులనుండి కొనవలసిన వస్తువులేవిలేవు.
4. 18 వ శతాబ్దినుండి, 19 వ శతాబ్దపు మధ్య వరకు, పాశ్చాత్య వర్తకము క్యాంటన్, మాకోలకు మాత్రమే పరిమితమైంది.

## 3.10 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. క్రైస్తవమతవ్యాప్తి మరియు వ్యాపారం ద్వారా ఆర్థికపరమైన లాభాలు పొందాలనే ముఖ్య ఉద్దేశ్యాలు, పాశ్చాత్యదేశాలవారిని 16, 17 శతాబ్దాల్లో చైనాతో సంబంధాలు పెట్టుకోవాలనే ఉద్వేగ పరిచాయి.
2. ఫ్రాంసిస్ జెవియర్.

II. 1 మింగ్ చక్రవర్తులు పాశ్చాత్యులను అనాగరికులుగా భావించారు. అందువల్ల వారు చైనీయుల, పాశ్చాత్యుల సంబంధాలను ప్రోత్సహించలేదు.

2. కోహాంగ్ చైనా అధికారులు మరియు విదేశీయ వ్యాపారస్తులకు మధ్యవర్తిగా వ్యవహరించడం దాని ముఖ్యవిధి.

## 3.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

1. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తుల్లో సమాధానాలు వ్రాయుండి?
   1. పశ్చిమదేశాలతో చైనీయుల తొలి సంబంధాలు వర్ణింపుము.

2. పశ్చిమదేశాలు చైనా మధ్యగల సంబంధాలు శతృత్వంగా ఎందుకు మారినవో వివరింపుము.
3. కేంటన్‌లో పాశ్చాత్యవ్యాపారుల పరిస్థితులను వివరించుము.
4. క్రీ.శ. 1856-60 నాటి రెండవ నల్లమందు యుద్ధ కారణాలను చర్చించండి.
5. టియుంట్‌సిన్ మరియు పెకింగ్ సంధుల అంశాలను ప్రాధాన్యతను వివరించండి.

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలను వ్రాయండి?

1. పోర్చుగీస్ వారు ఎట్లు, ఎందుకు చైనాకు వచ్చారో తెలుపండి.
2. పాశ్చాత్యుల తొలి వ్యాపార స్వభావాన్ని వర్ణించండి.
3. కేంటన్ వ్యాపారమనగా నేమో వివరించి, విదేశీయ వ్యాపారులపై విధింపబడిన ఆంక్షలను తెలుపండి.
4. 'కోహాంగ్' అనగానేమి? అది ఏ విధంగా విదేశీయులకు అసౌకర్యాన్ని కలిగించింది?

## 3.12. ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Edward Seheper H. | : | *Ancient China (Life time Books)* |
| 2. Gupta B.R.S. | : | *History of Modern China* |
| 3. Gray - Jack | : | *Rebellions and Revolutions China from the 1800 to the 1980* |
| 4. Immanual C.R. Hsu | : | *The Rise of Modern China* |
| 5. Paul H. Clyde | : | *The Far East* |
| 6. Paul H. Clyde and Burton F. Bears | : | *The Far East* |
| 7. Sina Kumar and Saroj Jain | : | *History of the Far East in Modern Times* |
| 8. Vnacke H.M. | : | *A History of the Far East in Modern Times* |


— కె.ఎస్. కామేశ్వర రావ్

BRAOU

# భాగం 4 : నల్లమందు యుద్ధాలు - కారణాలు - ఫలితాలు

4.0 లక్ష్యాలు
4.1 పరిచయం
4.2 మొదటి నల్లమందు యుద్ధం.

4.2-1 కారణాలు

4.2-1.2 చైనాలో విదేశీయ వ్యాపారులపై ఆంక్షలు.
4.2-1.3 కోహంగ్.
4.2-1.4 లేడి హ్యూస్ సంఘటన.
4.2-1.5 టెర్రనోవా వ్యవహారం
4.2-1.6 మెకార్టని రాయబారం. 4.2-1.7 నెపియర్ ఉదంతం.
4.2-1.8 తక్షణ కారణం.

4.2-2 యుద్ధగమనం
4.2-3 యుద్ధఫలితాలు

4.2-3.1 నాన్‌కింగ్ సంధి అంశాలు.
4.2-3.2 ఒప్పందం ప్రాధాన్యత.

4.2-3 రెండోనల్లమందు యుద్ధం 1856-60
4.3-1 కారణాలు
4.3-1 నల్లమందు కూలీ వ్యాపారం

4.3-1.2. విదేశీయులు ఎదుర్కొన్న ఇబ్బందులు
4.3-1.3. న్యాయ నిర్ణయపరిధి హక్కుల దుర్వినియోగం
4.3-1.4. ఒప్పందాల సవరణకై డిమాండ్
4.3-1.5. మత ప్రచారక కార్యక్రమాలు
4.3-1.6. తక్షణ కారణాలు

4.3-2 యుద్ధ క్రమం
4.3-3. టియంటియన్ ఒప్పందాలు
4.3-4. టియంటియన్ - పికింగ్ ఒప్పందాలు ప్రాధాన్యత.

4.5. సంగ్రహంగా
4.6. మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు.
4.7. పరీక్ష నమూనా ప్రశ్నలు.
4.8. ఉపయుక్త గ్రంథాలు.

## 4.0 లక్ష్యాలు

(1) రెండు నల్లమందు యుద్ధాల కారణాలను ఫలితాలను విశ్లేషించగలగాలి.

(2) ఈ యుద్ధాల ప్రాధాన్యతను అంచనావేయగలగాలి.

BRAOU

## 4.1 పరిచయం.

ఈ పాఠంలో బ్రిటన్, చైనాలమధ్య జరిగిన రెండు నల్లమందు యుద్ధాలు, వాటి కారణాలు, యుద్ధగతి, ఫలితాలు, ప్రాధాన్యతను అభివర్ణించారు. ఈ యుద్ధాలు చైనా ఆధునీకరణ చరిత్రకు రూపకల్పన చేశాయి -- అందువలన వీటికి ఎంతో చారిత్రిక ప్రాముఖ్యత ఉంది. మొదటి యుద్ధం 1840లో జరిగింది. బ్రిటిష్‌వారు చైనీయులపై బలప్రయోగం ద్వారా తమ స్వప్రయోజనాల పరిరక్షణకై పూనుకొవడంతో యుద్ధం ఆరంభమైంది - ఇది 1842లో నాన్‌కింగ్ సంధితో ముగిసింది. రెండవ యుద్ధం 1856లో మొదలై 1860లో టియన్సిన్ సంధితో ముగిసింది.

## 4.2 మొదటి నల్లమందు యుద్ధం

### 4.2-1 కారణాలు

#### 4.2-1.1 యుద్ధానికి దారితీసిన పరిస్థితులు

చైనీయులు మరియు ఆంగ్లేయుల మధ్య చిరకాలంగా పెరుగుతూ వస్తున్న వైఖరుల సంఘర్షణయే, మొదటి ఆంగ్లో-చైనా యుద్ధానికి, లేదా మొదటి నల్లమందు యుద్ధానికి తప్పనిసరి కారణం. మొదటి నల్లమందు యుద్ధంయొక్క పుట్టుపూర్వోత్తరాలు అర్థం చేసుకోవాలంటే, పరస్పర అపనమ్మకాన్ని, చైనాలోను బ్రిటిష్‌వారిలోను పెరిగిన పరస్పర అవిశ్వాస కారణాలను తప్పనిసరిగా గుర్తుచేసుకోవాలి.

#### 4.2-1.2 చైనాలో విదేశీయ వ్యాపారులపై ఆంక్షలు

కొన్ని వేల సంవత్సరాల నుండి తమ రాజ్యాన్ని (Celestial Empire) 'మధ్య రాజ్యం' (Middle Kingdom) అని 'పవిత్ర సామ్రాజ్యం' అని, చైనీయులు సగర్వంగా పిలుచుకొన్నారు. అంతేగాక, 'మధ్య రాజ్యం' చుట్టూ ఉన్న రాజ్యాలు, తమ పవిత్ర చక్రవర్తికి కప్పం చెల్లించాలని, గాఢంగా నమ్మారు. ఈ నమ్మకమే తాము ఉన్నతులమన్న విశ్వాసాన్ని, తమ సంస్కృతి, నాగరికతలు అత్యున్నతమైనవనే భావాన్ని, ఇతరులు తమకన్న తక్కువవారు అనే విశ్వాసాన్ని, చైనీయులలో బలంగా పెంచింది. చైనీయుల దృష్టిలో పాశ్చాత్యులు అనాగరికులు, చైనీయులు ఇట్టి వైఖరిని కలిగి యున్నప్పటికి, ఐరోపాలో గొప్ప గిరాకీకలపట్టు, పింగాణీ, తేయాకులను ఎలాగైనా చైనా నుండి సంపాదించాలన్న తీవ్రమైన కోరికతో, ఐరోపా వ్యాపారస్థులు ముందుకు వచ్చారు. పాశ్చాత్య వ్యాపారస్థులతో బాటు, పాశ్చాత్య మత ప్రచారకులు కూడా చైనాలో తమ మత ప్రచారానికి పూనుకున్నారు. పాశ్చాత్యులు నిజ ఆకాంక్షల గురించి చైనీయులలో తలెత్తిన అవిశ్వాసం, పాశ్చాత్యుల ఎడల చైనీయులు ముందు జాగ్రత్త చర్యలను చూపించే పరిస్థితికి దారితీసింది. క్రీ.శ. 1685 లో చింగ్ వంశం చైనా మొత్తంలో విదేశీయులు వ్యాపారం చేయవచ్చని శాసనాన్ని చేసినప్పటికి, తరవాత కాలంలో తమ నిర్ణయాన్ని మార్చుకొని, పాశ్చాత్యులు కేంటన్ నగరంనుండి మాత్రమే వ్యాపారం చేయాలని ఆంక్షలు విధించారు.

#### 4.2-1.3 కోహాంగ్

కేంటన్ నగరంలో చైనీయులు పాశ్చాత్యుల్ని, క్రీ.శ. 1702లో ఏర్పాటు చేయబడ్డ 'రాజవర్తకుని' అదుపాజ్ఞలకు లోబడి వ్యాపారం చేసుకోమని ఆదేశించారు. ఈ విధానం విఫలమైంది. రాజవర్తకుణ్ణి తొలగించి, 13 మంది సభ్యులతో కూడిన 'కోహాంగ్' అనే వర్తకశ్రేణికి, పాశ్చాత్య వ్యాపారాన్ని అదుపులో వుంచె అధికారాన్ని ఇచ్చారు. కోహాంగ్‌ను క్రీ.శ. 1771లో రద్దుచేసి, మరల శ్రీ.శ. 1782లో పునరుద్ధరించారు. కోహాంగ్ క్రీ.శ. 1842 వరకు అధికారంలో ఉంది.. ఆంగ్లేయ-చైనీయ అపోహలను, అవిశ్వాసాన్ని, కోహాంగ్ మరింత పెంచింది. ఈ పెరుగుతున్న అపోహలతోపాటుగా,

BRAOU

కేంటన్‌లో విదేశీయుల రాక పోకలపై, సాంఘిక సంబంధమైన ఆంక్షలు ప్రవేశపెట్టారు. చైనీయులు విదేశీయ వ్యాపారులపట్ల చూపిన విధానం, విదేశీయులలో అసంతృప్తిజ్వాలలను రేకెత్తించింది. చైనీయులు సమాన లక్షణంతో తమను కూడా చూడాలని ఆంగ్లేయులు భావించారు. కాని, విదేశీయుల కోర్కెను అంగీకరించేందుకు చైనా సిద్ధంగా లేదు. ఈ వాతావరణంలో 'లేడీ హ్యూస్' సంఘటన, చైనీయ-ఆంగ్లేయ సంబంధాలను దిగజార్చింది.

## 4.2-1.4 లేడీ హ్యూస్ సంఘటన

క్రీ.శ. 1784లో ఆంగ్లేయులు "లేడీ హ్యూస్" అనే ఓడకు చెందిన గన్నర్ (gunner) యాదృచ్ఛికంగా చైనీయుడొకణ్ణి చంపారు. చైనీయులు బ్రిటిష్ నౌకకు చెందిన ఆ నావికుణ్ణి తమకు అప్పగించమని ఒత్తిడి తీసుకువచ్చారు. అప్పగించబడ్డ ఆ నావికుణ్ణి నానా హింసలు పెట్టి చంపారు. చైనీయులు ఆంగ్లేయనావికుణ్ణి చంపిన విధానం న్యాయపరిధికి (Jurisdiction) చెందిన కొత్త సమస్యను బయటకు తీసుకువచ్చింది. చైనీయులు ఆంగ్ల నావికుడిపై చూపించిన విధానం చట్ట వ్యతిరేకమని ఆంగ్లేయులు వాదించగా, తమ భూభాగంపై 'లేడీ హ్యూస్' సంఘటన జరగటం వలన, తమ చట్ట ప్రకారం శిక్షించవచ్చునని చైనీయులు వాదించారు. ఈ లేడీహ్యూస్ సంఘటన, చైనీయులు మరియు ఆంగ్లేయులలో ఉద్రిక్తతను పెంచి, చైనీయ-ఆంగ్లేయ ఘర్షణకు దారితీసింది.

## 4.2-1.5 టెర్రనోవా వ్యవహారం

ఏమాత్రం ఒత్తిడికైనను క్షీణించడానికి సిద్ధంగా ఉన్న చైనీయ-ఆంగ్లేయ సంబంధాలలో ఉద్రిక్తను మరింత పెంచి, సంక్లిష్టం చేసింది టెర్రనోవా వ్యవహారం. టెర్రనోవా పుట్టుకతో ఇటాలియన్; కాని, బాల్టిమోర్‌కు చెందిన 'ఎమిలి' అనే అమెరికన్ ఓడలో ఉద్యోగి. క్రీ.శ. 1821 తో టెర్రనోవా ఒక చైనీయ స్త్రీని చంపాడని నిందించారు. టెర్రనోవాను అప్పగించకపోతే, అమెరికన్ వ్యాపారాన్ని నిలిపివేస్తామని చైనీయులు బెదిరించటంచేత, అమెరికన్లు ఊహించినట్లుగానే, చిత్రహింసకు గురిచేసి టెర్రనోవాను చంపేశారు. ఈ విధంగా చంపటం అమానుషమని, అనాగరికమని పాశ్చాత్యులు భావించారు. విదేశీయుడు తప్పచేస్తే, క్షమను చూపించవలసిన అవసరం లేదని చైనీయులు వాదించారు. ఈ విధంగా, టెర్రనోవా వ్యవహారం ఆంగ్లేయ-చైనా సంబంధాలను మరింతగా దిగజార్చింది. ఘర్షణ తప్పదేమో అన్న పరిస్థితి సృష్టించింది.

## 4.2-1.6 మెకార్ట్నీ రాయబారం

చైనా, బ్రిటన్ మధ్య వ్యాపార సంబంధాలు పెంపొందింపచేయటానికి, ఆంగ్లేయులు 'మెకార్ట్నీ రాయబారాన్ని' పెకింగ్‌కు పంపారు. క్రీ.శ. 1792-94 మధ్య కాలంలో, చైనాలో నున్న ఈ రాయబారం తన ప్రయత్నంలో విఫలమైంది. మెకార్ట్నీ చైనాలో తన ప్రయాణం చివరలో "చైనాను యూరోపియన్ స్థాయితో పోల్చి నిర్ణయం చేయటంకన్నా, భ్రమ ఏదీ ఉండదు" అన్న అభిప్రాయాన్ని వెల్లడి చేసాడు. క్రీ.శ. 1793లో మెకార్ట్నీ చైనాలో వర్తకం మెరుగుపరచడాని వేడుకోగా, చైనా అధికారులు తమ రాజ్యంలో దొరకని వస్తువు ఏదీ లేదని, అన్ని వస్తువులు విశేషంగా దొరుకుతాయని సమాధానం చెప్పారు. చైనీయుల సమాధానం, మెకార్ట్నీ రాయబార వైఫల్యం, చైనా బ్రిటన్‌ల మధ్య ఉన్న విభేదాలను మరింతగా పెంచి, నల్లమందు యుద్ధానికి దారి తీసింది.

## 4.2-1.7 నేపియర్ ఉదంతం

క్రీ.శ. 1834 నాటి నేపియర్ ఉదంతం చైనా, బ్రిటన్‌ల మధ్య నున్న అంతరాన్ని మరింతగా పెంచింది. చైనాలో బ్రిటిష్ వ్యాపార సంబంధమైన తొలి సూపరింటెండెంటుగా నేపియర్ నియమింపబడ్డాడు. ఆంగ్ల ప్రభుత్వం ఈతని రాకను చైనా రాజప్రతినిధికి ఉత్తరం ద్వారా తెలియపరచమని తెలిపింది. అయితే ఆంగ్లప్రభుత్వం, చైనీయుల అపోహలను పెంచేవిధంగా ప్రవర్తించవద్దని నేపియర్‌కు

చెప్పింది. అంతేగాక, పెకింగ్‌లోని రాజాస్థానంతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోవడం వాంఛనీయమని, ప్రధానమంత్రి పామర్‌స్టన్, నేపియర్‌కు సలహా ఇచ్చాడు. ఆంగ్లప్రభుత్వం ఆదేశించిన రీతిలో నేపియర్ తన రాకను రాజప్రతినిధికి తెలుపగా, ఆ విషయాన్ని గుర్తించడానికి చైనా రాజప్రతినిధి నిరాకరించాడు. విదేశీయ సంబంధాలకు అనుగుణమైన చైనీయుల ముఖ్య పద్ధతుల్ని నేపయర్ ఉల్లంఘించటం చేత, చైనా రాజప్రతినిధి నేపియర్ రాకను గుర్తింపకపోవటం సహజమే అని చెప్పవచ్చు. నేపియర్ జబ్బుపడి, కొద్దికాలంలో మరణించాడు నేపియర్ చనిపోయిన తరువాత 5 సంవత్సరాలపాటు రెండు ప్రభుత్వాలు లక్ష్యంలేని అనిశ్చయ విధానాన్ని కొనసాగించాయి.

క్రీ.శ. 1839 నాటికి చైనా, బ్రిటన్‌ల మధ్య సంబంధాలు బాగా బెడిసికొట్టి, ఏ చిన్న కారణమైనా, తీవ్రపరిణామాలకు దారితీసే పరిస్థితికి చేరుకొన్నాయి. నల్లమందు వివాదం రెండు పక్షాల నిజరూపాలను బయటపెట్టడానికి అవకాశమిచ్చింది. ఆంగ్లేయులు నల్లమందును చైనాలో ప్రవేశపెట్టటం, చైనీయులు నల్లమందుకు అలవాటు పడటం, పెరిగిపోతున్న నల్లమందువాడకం, చైనీయులు నైతిక, ఆరోగ్య పరిశుభ్రతలకు దెబ్బకొట్టడంవల్ల, చైనా అధికారులు ఆంగ్లేయుల నల్లమందు వ్యాపారానికి ఆక్షేపణ తెల్పారు. కాని ఆంగ్లేయులు, చైనీయులు ఆక్షేపణలను లెక్కచేయక, చైనీయ దృక్పథాన్ని అర్థంచేసుకొనుటకు ప్రయత్నించక, తమ దారిన తాము నల్లమందు వ్యాపారాన్ని కొనసాగించారు. ఈ తరుణంలో చైనా ప్రభుత్వం నల్లమందు ప్రమాదాన్ని నివారించడానికి, లిన్ త్సెను (Lin Tse Hsu) ను కమీషనర్‌గా నియమించింది. నిషేధించబడ్డ నల్లమందును చైనా ప్రభుత్వానికి ఇచ్చివేయమని లిన్ బలవంతం చేయటమేగాక, ఆంగ్లేయులనుండి 20 వేల పెట్టెల నల్లమందును బలవంతంగా తీసుకొన్నాడు. ఈ విధంగా సంపాదించిన నల్లమందును లిన్, సముద్రంలోనికి విసిరివేసాడు, లిన్ చర్య ఆంగ్ల వర్తకులలో కోపాన్ని రేకెత్తించింది. లిన్ అంతటితో తృప్తిపడక, భవిష్యత్తులో చైనాకు నల్లమందును తీసుకురామని లిఖితపూర్వకమైన ప్రకటన చేయమని, బ్రిటిష్, విదేశీయ వ్యాపారులను కోరాడు. లిన్ కోరికను విదేశీయ వ్యాపారులు నిరాకరించారు. బ్రిటిష్ వ్యాపారులు ఒక అడుగు ముందుకువేసి, తాము నష్టపోయిన నల్లమందును నష్టపరిహారాన్ని చెల్లించుటకు చైనా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసారు. ఈ పరిణామాల ఫలితంగా, విదేశీయ వ్యాపారులకు అవసరమైన ఆహారం, మంచినీరు, సేవకులు దొరకకుండా, విదేశీయ ఫ్యాక్టరీలపై లిన్ ఆంక్షలు విధించాడు. బ్రిటిష్ వ్యాపారులు తమ సూపరింటెండెంట్ ఆజ్ఞపై కేంటన్‌ను విడిచిపెట్టి, హాంకాంగ్‌లో తమ వ్యాపారపు స్థావరాన్ని ఏర్పాటుచేసుకున్నారు. అమెరికన్ వ్యాపారులు లిన్ సూచించిన మార్పులకు అంగీకరించి, తమ వ్యాపారాన్ని తిరిగ మొదలు పెట్టారు. వ్యాపారులు తమ తెలివి తేటలు నుపయోగించి, తమ వ్యాపారాన్ని అమెరికన్ల ద్వారా కొసాగించారు. ఈ విధంగా నల్లమందు నిషేధ వివాదం, తీవ్రమైన శత్రుత్వానికి దారితీసింది. క్రీ.శ. 1839 నవంబర్‌లో మొదటి యుద్ధచర్యలు ఆరంభమయ్యాయి. ఈ విధంగా చైనీయుల దృక్పథం ప్రకారం, నల్లమందు వివాదం ప్రధానమైన ఏకైక సమస్య. చైనాతో రాజకీయ సంబంధాలు పెంచుకోవటంతో పోల్చినప్పుడు, బ్రిటిష్ దృక్పథం ప్రకారం, నల్లమందు వ్యాపార నిషేధం అతి చిన్న సమస్య. "క్రీ.శ. 1839-42 మధ్య జరిగిన యుద్ధాన్ని, మొదటి ఆంగ్లో-చైనా యుద్ధం లేదా నల్లమందు యుద్ధం అని పిలవాలా అన్న సందేహానికి, ఖచ్చితమైన సమాధానం చెప్పటం కష్టం." అని, క్లైడ్ మరియు బీర్స్ అనే చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. చరిత్రకారుడు తనకు లభ్యమైన ఆదారాల సహాయంతోను, తన వైయక్తిక దృక్పథంతోను, ఈ యుద్ధాన్ని ఏమని పిలవాలో నిర్ణయించవచ్చు. నల్లమందు నిషేధం, ఆంగ్లేయ చైనీయ శతృత్వానికి తక్షణ కారణమే. కాని, చిరకాలంగా బ్రిటన్-చైనాల మధ్య భగ్గుమని మండిపోయే వాతావరణ రూపమైన పూర్వకారణం కూడా ఒకటుందని మనం గుర్తించుకోవాలి. ఈ యుద్ధానికి కారణం నల్లమందు కాదని, చైనా కొసాగిస్తున్న విధానానికి, పాశ్చాత్య దృక్పదానికి మధ్య జరిగిన సంఘర్షణ అని, క్లైడ్ మరియు బీర్స్ అన్న చరిత్రకారులు అభిప్రాయపడ్డారు.

### 4.2-1.8 తక్షణ కారణం

ఏ క్షణంలోనైనా గాలిబుడగలా పేలిపోవడానికి సిద్ధంగా ఉన్న బ్రిటన్-చైనా వ్యాపారస్తులమధ్య

BRAOU

తగాదాలకు అనుగుణంగా క్రీ.శ. 1839 జూలై 7వ తేదీన ఒక చిన్న ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో ఒక చైనా నావికుడు చనిపోయాడు. చైనా కమీషనర్ లిన్, చైనా నావికుని హత్యకు కారకుడైన ఆంగ్లేయుణ్ని తమకు అప్పచెప్పమని బ్రిటిష్ సూపరింటెండెంట్, ఇలియట్‌ను కోరాడు. మూక సంఘర్షణలో నిజమైన హంతకుణ్ని పట్టుకోవడం కష్టమని చెప్పి, ఇలియట్ చైనీయ కమీషనర్ కోర్కెను తిరస్కరించాడు. అప్పుడు లిన్, బ్రిటిష్‌వారిపై తీవ్రమైన చర్యతీసుకోవటంతో, వారు కేంటన్‌నుండి సుకావోకు పారిపోయారు. ఈ విధంగా మొదటి నల్లమందు యుద్ధం ఆరంభమైంది.

## 4.2-2 యుద్ధ గమనం

క్రీ.శ. 1840 ఫిబ్రవరి నెలలో బ్రిటిష్ ప్రభుత్వం చైనాపై బలప్రయోగం చేయుటానికి నిశ్చయించుకుంది బ్రిటిష్ ప్రభుత్వం, రియర్ అడ్మిరల్ ఇలియట్‌ను మొదటి కమీషనర్‌గాను, ప్లీనిపొటెన్షియరీగాను నియమించింది. క్రీ.శ. 1840 జూన్ నెలలో 16 యుద్ధనౌకలు హాంకాంగ్‌కు చేరి, తమ కోర్కెలు తీర్చమన్న బ్రిటిష్ వారికి మద్దతుగా, పేహో ముఖద్వారం వైపుకు ప్రయాణం సాగించాయి. క్రీ.శ.1841 మే నెలలో బ్రిటిష్ నావికులు కేంటన్‌పై దాడిచేసారు. కాని శక్తివంతమైన బ్రిటిష్ నౌకాదళశక్తి ముందు, చైనా నిలువలేకపోయింది. బ్రిటిష్ సైన్యం నగర కాపలా రక్షకదళంపై దాడిచేసి, యాంగ్‌ట్జె ముఖద్వారాన్ని దిగ్బంధం కావించింది. బ్రిటన్ విజయ ఫలితంగా, చైనా ప్రభుత్వం కమీషనర్ లిన్ ను తీసివేసి, చిషాన్ కు నాయకత్వం అప్పగించింది. రెండు రాజ్యాల మధ్య శాంతి స్థాపనకు సంబంధించిన రాయబారం జరిగింది. క్రీ.శ. 1841 జనవరిలో తాత్కాలికం, నిష్ఫలం అయిన ఒప్పందాన్ని ఇరుపక్షాలు కుదుర్చుకొన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం, హాంకాంగ్‌ను బ్రిటిష్ వారికి వదిలివేశారు; దౌత్య సమానత్వానికి అంగీకరించారు. బ్రిటిష్ వారికి నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించారు. బ్రిటన్‌తో వ్యాపారాన్ని తిరిగి సాగించటానికి చైనా అంగీకరించింది. కాని, ఈ ఒప్పందం ఇరుపక్షాలను ఏ మాత్రం సంతృప్తి పరచలేదు. అందుచేత మళ్ళీ క్రీ.శ 1841 ఆగస్టు నుండి క్రీ.శ. 1842 ఆగస్టు మధ్య కాలంలో యుద్ధం ఆరంభమైంది. బ్రిటిష్‌వారు ఇలియట్‌ను వెనుకకు రప్పించి, సర్ హెన్రీ పాటింజర్‌ను తమ ప్రతినిధిగా నియమించారు. ఇతడు ఉత్తర దిక్కుగా దండెత్తి, అమాయ్, తుంగై మరియు నింగ్పోలను ముట్టడించారు. భారతదేశం నుండి వచ్చిన సైనిక సహాయంతో, క్రీ.శ. 1842 మే నెలలో దండయాత్రలు కొనసాగించి, విన్‌సుంగ్, షాంఘై, చిన్‌కియాంగ్‌లను ఆక్రమించారు. క్రీ.శ. 1842 ఆగస్టులో నాన్‌కింక్ లొంగిపోవటంతో, ఇరుపక్షాలు నాన్‌కింగ్ ఒప్పందానికి అంగీకరించాయి.

## 4.2-3.1 యుద్ధ ఫలితాలు

మొదటి నల్లమందు యుద్ధంలో చైనా ఓటమి, చైనా సైన్య బలహీనతను బహిర్గతం చేసింది. ఈ యుద్ధం బ్రిటిష్ నౌకాదళ ఆధిక్యాన్ని స్పష్టం చేసింది. చైనా తన ఏకాంతవాస విధానికి స్వస్తిచెప్పి, తన సాంస్కృతిక అధిక్యాన్ని విస్మరించి, సమానత్వ హోదాలో ఐరోపా వ్యాపారులు చైనాలో అడుగు పెట్టేందుకు, ద్వారాలను తెరువవలసి వచ్చింది.

## 4.2-3.1 నాన్‌కింగ్ సంధి అంశాలు

ఆంగ్లో-చైనా యుద్ధ సమాప్తికి సంబంధించిన అంశాలు, లేక మొదటి నల్లమందు యుద్ధ సమాప్తికి సంబంధించిన అంశాలు, రెండు ఒప్పందాలలో ఉన్నాయి. అవి, క్రీ.శ. 1842 ఆగస్టు 29వ తేదీ నాటికి నాన్‌కింగ్ ఒప్పందం, క్రీ.శ. 1843 సంవత్సరం, అక్టోబర్ 8వ తేదీ నాటి బోగ్ ఒప్పందం.

1) చైనీయులు బ్రిటిష్ వ్యాపారస్థులకు ఐదు రేవు పట్టణాలను తెరవడానికి ఒప్పుకున్నారు. అవి, కేంటన్, అమాయ్, ఫూచౌ, నింగ్‌పో మరియు షాంఘై. ఈ రేవు పట్టణాల్లో వారు నివసించవచ్చు. వ్యాపారాన్ని చేసుకోవచ్చు.

2) ఐదు రేవు పట్టణాలలో బ్రిటిష్‌వారు కాన్సులర్ అధికారులను నియమించటానికి అంగీకారం కుదిరింది.

B R A O U

3) హాంకాంగ్‌ను శాశ్వతంగా బ్రిటన్‌కు వదిలివేయడానికి చైనా ఒప్పకుంది.

4) చైనా 'కోహాంగ్'ను రద్దుచేయడానికి అంగీకరించటమేకాక, ఎవరితో ఇష్టమైతే వారితో వ్యాపారం చేసికొనుటకు, బ్రిటిష్‌వారికి అనుమతి ఇవ్వబడింది.

5) యుద్ధ నష్టపరిహారం క్రింద, బ్రిటన్‌కు 21 లక్షల పౌండ్లు చెల్లించేందుకు చైనా అంగీకరించింది. ఆ మొత్తంలో 6 లక్షల పౌండ్లు సముద్రంలో విసిరివేయబడ్డ నల్లమందు నష్టపరిహారం క్రిందను, కోహాంగ్ వర్తకులు చెల్లించవలసిన అప్పుల నిమిత్తం 3 లక్షల పౌండ్లను, మిగిలిన 12 లక్షల పౌండ్లను యుద్ధఖర్చుకై ఇవ్వలడానికై తీర్మానించారు.


6) బ్రిటిష్ ముఖ్యప్రతినిధికి, ఉన్నత చైనా ఉద్యోగుల మధ్య, ఉత్తర ప్రత్యుత్తరాలను పిటిషన్ల రూపంలో కాక, 'కమ్యూనికేషన్'గా పరిగణించడానికి అంగీకరించారు.

7) ఎగుమతి, దిగుమతిపై ఒక విధమైన 5% సుంకాన్ని విధించడానికి చైనా అంగీకరించింది.

బోగ్ ఒప్పందం ప్రకారం, చైనా బ్రిటన్ క్రిమినల్ తగాదాల్లో న్యాయనిర్ణయపరిధికి ఒప్పుకోవడమే కాకుండా, బ్రిటన్‌ను ఎంతో ప్రీతిపాత్ర దేశంగా గుర్తించింది.

## 4.2-3.2 ఒప్పందం ప్రాధాన్యత

ఆధునిక చైనా చరిత్రలో నాన్‌కింగ్, బోగ్ ఒప్పందాలనకు ప్రత్యేకస్థానం వుంది. ఈ ఒప్పందాలు చైనా ద్వారాలను బయటి ప్రపంచంకోసం తెరవటమేకాక, పాశ్చాత్య దేశాలు చైనాతో అసమానత్వ




FOREIGN ENCROACHMENT ON CHINA

BRAOU

ఒప్పందాలను చేసుకొనుటకు ఆరంభం చేసాయి. 19 వ శతాబ్దపు అంతానికి, చైనాలో పాశ్చాత్య ఆర్థిక సామ్రాజ్యవాదం తారాస్థాయికి రావడానికి తగిన అనుకూల పరిస్థితులను, ఈ ఒప్పందాలే సృష్టించాయి. నాన్‌కింగ్, బోగ్ ఒప్పందాల అనంతరం, క్రీ.శ. 1844-47 ల మధ్య కాలంలో చైనా అమెరికా - ఫ్రాన్స్, స్వీడన్, నార్వేలతో ఒప్పందాలను కుదుర్చుకోవలసివచ్చింది. వినాకే అభిప్రాయపడినట్లుగా, ఈ ఒప్పందాలు 'చైనీయ పుచ్చకాయలును విదేశీయులు కోసికొనుట' అనే విధానానికి నాంది పలికాయి. చైనా తన ద్వారాలను తెరవవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. మొదటి నల్లమందు యుద్ధానికి తక్షణ కారణమేది.

2. నాన్‌కింగ్ సంధి తర్వాత ఏయే రేవులను బ్రిటిష్‌వారి వ్యాపారానికి తెరచారు.

## 4.3 రెండవ నల్లమందు యుద్ధం 1856-60

నాన్‌కింగ్ ఒప్పందం కాని, అనంతర ఒప్పందాలయిన వాంఘియా, వాంపువాలు పాశ్చాత్యులను పూర్తిగా సంతృప్తి పరచలేదు. పాశ్చాత్యులకు పై ఒప్పందాలవల్ల ఎన్నో సౌకర్యాలు లభించినప్పటికి, తృప్తిపడక ఇంకా అదనపు సౌకర్యాలు కావాలని కోరసాగారు. విదేశీయులు నల్లమందు వ్యాపారాన్ని కొనసాగించడం, దొంగరవాణ పట్ల, చైనీయకూలీల వ్యాపారంపట్ల, దక్షిణ చైనా సముద్రపు తీరంలో ఓడలను కొల్లగొట్టడం పట్ల, చైనీయులు అసంతృప్తులై ఉన్నారు. ఈ విధంగా పరస్పర విరుద్ధాలైన చైనీయ, ఆంగ్లేయ అభిలాషల ఫలితంగా, మరల ఇంకో యుద్ధం తప్పనిసరైంది.

### 4.3-1 కారణాలు

### 4.3-1.1 నల్లమందు, కూలి వ్యాపారం

రెండవ నల్లమందు యుద్ధానికి దారితీసిన కారణాల్లో మొదటిది, నిషేధించబడ్డ నల్లమందును బ్రిటిష్‌వారు దొంగతనంగా దిగుమతిచేసి, వ్యాపారం కొనసాగించడం. ఈ విషయం చైనీయులలో కలత రేపి, రెచ్చగొట్టింది. విదేశీయులు చైనీయులను కూలీలుగా ఇతర దేశాలకు పంపటం కూడా, చైనీయులకు కోపకారణమైంది.

B R A O U

### 4.3-1.1 విదేశీయులు ఎదుర్కొన్న ఇబ్బందులు

రెండవ నల్లమందు యుద్ధానికి మరొక కారణం. విదేశీయులు కేంటన్ వ్యాపారంలో ఎదుర్కొన్న ఇబ్బందులు. చైనీయులు విదేశీయులను అయిష్టంతో చూడగా, విదేశీయులు చైనీయులను అసహ్యించుకొన్నారు. ఈ కారణంచేత, ఇరుపక్షాలు అవకాశం కొరకు ఎదురుచూస్తున్నారు.

ఈ పై కారణాలకు తోడుగా, సుంకాలు వసూలు చేయడానికి ఏర్పాటు చేయబడ్డ "ఇనస్పెక్టరేట్ ఆఫ్ కస్టమ్స్" పై విదేశీయ అధికారుల అజమాయిషీ, చైనీయ, విదేశీయ వ్యాపారస్థుల మధ్య ఉన్న అసంతృప్తిని మరింతగా రెచ్చగొట్టింది.

### 4.3-1.2 న్యాయ నిర్ణయ పరిధి హక్కుల దుర్వినియోగం.

విదేశీయులు తాము సంపాదించుకొన్న న్యాయ నిర్ణయపరిధి హక్కును దుర్వినియోగం చేసి, నేరస్థులను రక్షిస్తున్నారన్న నమ్మకం, చైనీయులలో తీవ్ర అసంతృప్తికి దారితీసింది.

### 4.3-1.3 ఒప్పందాల సవరణకై డిమాండ్

ఈ పై అసంతృప్తులకు తోడుగా విదేశీయులు తమ ఒప్పందాలలోని అంశాలను సవరించాలని పట్టుబట్టడం, నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేయమని కోరడం, చైనాలోని సుదూర ప్రాంతాలకు కూడా స్వేచ్ఛగా విదేశీయులు తిరిగేందుకు హక్కు కావాలని కోరటం, కూలీ వ్యాపారాన్ని క్రమబద్ధ చేయమని పట్టుబట్టడం, పరిస్థితులను మరింతగా విషమింపజేసాయి.

### 4.3-1.5 మత ప్రచారక కార్యక్రమాలు

మత ప్రచార కార్యక్రమాలు, తగాదాలకు దారితీసాయి. స్థానికులు అప్పుడప్పుడు విదేశీయ మత ప్రచారకులపై దాడిచేసేవారు. ఈ దాడులు దౌత్య వివాదాలకు దారితీసాయి. అప్పుడప్పుడు విదేశీయులు చైనీయులపై తీసుకొన్న చర్యలు, చైనీయుల ఆత్మాభిమానాని దెబ్బకొట్టేవి. అబె చాప్‌డలైన్ అను ఫ్రెంచి మత ప్రచారకుని హత్య, చైనా-ఫ్రెంచి దేశాల మధ్య తీవ్రమైన తగాదాకు కారణమైంది.

### 4.3-1.6 తక్షణ కారణాలు

(a) లోర్చా-యూరో సంఘటన (b) అబే చాప్‌డలైన్ హత్య, లోర్చా-యూరో అనేది ఓడ పేరు. ఈ ఓడ నాయకుడు ఆంగ్లేయుడు; ఈ ఓడపైన ఎగిరే పతాకం ఆంగ్లేయులది. ఆ ఓడ నిషేధింప బడ్డ సరుకులకు దొంగరవాణా చేస్తుండగా, చైనీయులు పట్టుకొని, నావికులను బందీలుగాచేసి, జైలుకు పంపారు. బ్రిటిష్‌వారు లోర్చా-యూరో ఓడ సిబ్బందిని బందీలుగా చేయుటం ఓడను పట్టుకొనటం, తమ సార్వభౌమాధికారానికి అవమానంగా భావించి, బందీగా ఉన్న నావికులను విడుదల చేయమని కోరారు. కాని, చైనీయ రాజప్రతినిధి ఆంగ్లేయుల కోర్కెను తిరస్కరించాడు.

## 4.3-2 యుద్ధక్రమం

ఇందుకు కోపం తెచ్చుకొన్న బ్రిటిష్‌వారు, సైన్యాన్ని చైనాపై పంపారు. ఇదే కాలంలో ఫ్రెంచి జాతీయుడు, రోమన్ కేథలిక్ మతప్రచారకుడు అయిన అబే చాప్‌డలైన్, చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటంచేత, హత్య చేయుపడ్డాడు. వెంటనే ఫ్రెంచి ప్రభుత్వం తన అసమ్మతిని తెలిపి, నష్టపరిహారం చెల్లించమని పట్టుబట్టింది. నష్టపరిహారాన్ని పొందలేకపోయిన ఫ్రాన్స్. ఇంగ్లాండ్‌తో చేతులు కలిపింది. ఈ విధంగా సంయుక్త ఫ్రాన్స్-ఇంగ్లాండ్ సైన్యాలు క్రీ.శ. 1851 డిసెంబర్‌లో కేంటన్‌పై దాడి చేశాయి. చైనా రాజప్రతినిధి పట్టుబడి, భారతదేశానికి పంపబడగా, అక్కడ అతడు మరణించాడు. కెంటన్ నగరం ఫ్రాన్స్-ఇంగ్లాండ్‌ల సంయుక్త పాలన క్రిందకు వచ్చింది. ఈ విధంగా రెండో నల్లమందు యుద్ధం ముగిసి, చైనా టియంట్‌సిన్ సందులను కుదుర్చుకొన్నది.

## 4.3-3 ఫలితాలు

## 4.3-4 టియంట్ సిన్ ఒప్పందాలు

(1) ఒక బ్రిటిష్ రెసిడెంట్ మంత్రి పెకింగ్‌లో నివసించడానికి చైనా అంగీకరించింది. బ్రిటిష్ ప్రతినిధికి, తన సార్వభౌమాధికారానికి అపకీర్తిని తెచ్చే ఎటువంటి మర్యాదలు చేయకూడదని షరతును పెట్టగా, చైనా అంగీకరించింది. (2) బ్రిటిష్ వారు చైనాలోని అతి దూర ప్రాంతాల్లో కూడ, బ్రిటిష్ కాన్సల్ ఇచ్చిన పాస్‌పోర్టులపై స్థానిక చైనా అధికారులు సంతకం చేయగా, ఆ పాస్ పోర్టుల సహాయంతో ప్రయాణం చేయవచ్చని అంగీకరించారు (3) యూాంగ్‌టేనదిలో విదేశీయులను వ్యాపారం చేయడానికున్న హక్కును అంగీకరించి, అదనంగా చెపో, చింకియాంగ్, హన్‌కై, కుయాం చైహౌ, న్యూచౌవాంగ్, స్వాటౌ, వెంచౌ, మరియు నాన్‌కియన్ రేవు పట్టణాలను తెరచుటకు ఒప్పుకొన్నారు. (4) క్రైస్తవ మత ప్రచారకుల హక్కులను పరిరక్షించేందుకు అంగీకరించింది. (5)

బ్రిటీష్‌వారు నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేయుటంలో విజయం పొందారు.

టియంట్‌సిన్ సంధులు పెకింగ్‌లో చైనా పాలకులచే ఆమోదింపబడాలి. కాని చైనా ఈ విషయంలో ఎటువంటి శ్రద్ధను చూపించక, కాలయాపన చేసి, పెకింగ్‌లో కాకుండా కేంటన్‌లోని, షాంఘైలో కాని. టియంట్‌సిన్‌లో కాని ఆమోదింపబడేందుకు ఒప్పుకోమని వేడుకుంది. ఈ చైనా వేడుకోలును పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించలేదు. ఫలితంగా మరల చైనాకు-బ్రిటీష్, ఫ్రెంచ్‌వారికి మధ్య యుద్ధం ఆరంభమైంది. ఆంగ్లేయ ఫ్రెంచి సైన్యాలు మంచూ చక్రవర్తి సియన్ ఫెంగ్ (Hsienfeng) జేహోల్‌లో తలదాచుకోవలసి వచ్చింది. ఈ విషమ పరిస్థితిని తట్టుకోలేక, శాంతి స్థాపనకు కృషిచేసారు. క్రీ.శ. 1860 నాటి పెకింగ్ సంధులతో, రెండో నల్లమందు యుద్ధం ముగిసింది. చైనా మరో దారి లేక, అయిష్టంగా పశ్చిమ రాజ్యాలతో సమానత్వాన్ని అంగీకరించింది. పెకింగ్ సంధులు, టియంట్‌సిన్ సంధులకు ఆమోదాన్ని తెల్పింది. విదేశీయ రాయబారులు శాశ్వతంగా ఉండేందుకు చైనా అంగీకరించింది. అదనంగా, నష్టపరిహారం చెల్లించేందుకు చైనా ఒప్పుకుంది.

## 4.34 టియంట్‌సిన్, పెకింగ్ ఒప్పందాల ప్రాధాన్యత.

పరిపాలనా అసమర్థత, సైనిక బలహీనత మరియు తమకన్నా శక్తివంతమైన నౌకా, సైనికశక్తి కలిగిన విదేశీయ దాడులను త్రిప్పికొట్టగల శక్తిరాహిత్యం, చైనా విషయంలో రెండో నల్లమందు యుద్ధంలో బాహాటంగా వెల్లడైనాయి. ఈ సంధులు చైనా ఏకాంతవాసానికి శాశ్వతంగా స్వస్తి చెప్పి, సమానత్వ ప్రాతిపదికపై దౌత్య రాజకీయ సంబంధాలను పాశ్చాత్య రాజ్యాలతో చేసికొనడానికి కారణమయ్యాయి. ఈ సంధులు పరోక్ష ఫలితంగానే, చైనాలో జాతీయవాద శక్తులువిజృంభించి, సంస్కరణల ఆవశ్యకతను తెలిపి, క్రీ.శ. 1911-1912 విప్లవానికి కారణమైనాయి. చైనా చరిత్రలో నూతన అధ్యాయ ప్రారంభానికి, టియంట్‌సిన్, పెకింగ్ సంధులు పరోక్షంగా దోహదం చేసాయని చెప్పటంలో, ఎట్టి సందేహములేదు.

### IV మీ అవగాహన పరిక్షించుకోండి

1.“ లోర్చాఆరో” Lorcha Arrow అనగానేమి?

2.“ రెండవ నల్లమందుయుద్ధం తర్వాత చైనాతో నల్లమందు వ్యాపారం పూర్తిగా అంతరించిందా” వివరించుము?

## 4.5 సంగ్రహంగా

1.నల్లమందు యుద్ధాలు, చైనా మరియు బ్రిటీష్‌వారి వ్యాపార తదితర రంగాల్లోని పరస్పర విరుద్ధ విద్వేషవైఖరుల సహజ పరిణామాలుగా భావించాలి.

2.1840 లో ఆరంభమైన మొదటి నల్లమందు యుద్ధం, 1842 నాన్‌కింగ్ సంధితో అంతమైంది. నాన్‌కింగ్ సంధి, చైనా ఇతర పాశ్చాత్య దేశాలతో, చేసుకొన్న అసమానత్వ సందులలో మొదటిది. ఇది అసమానత్వ ఒప్పందాలకు పునాదివేసింది. ఇది పాశ్చాత్యసామ్రాజ్యవాదాన్ని చైనాలో ప్రవేశపెట్టింది.

3.పాశ్చాత్యులు, ఒప్పందాలను సవరించాలనే (డిమాండ్లు), విదేశీవర్తకులు న్యాయనిర్ణయ పరిధి హక్కులను దుర్వినియోగం చేయడం, వంటి అనేక ఇతర కారణాలు 1856 లో రెండో నల్లమందు యుద్ధానికి దారితీసాయి. లోర్చా-యారోసంఘటన-మరియు ఫ్రెంచిమిషనరీనాయకుడు అబెచాప్‌డ

B R A O U

లైన్ హత్య, రెండో నల్లమందు యుద్ధానికి తక్షణ కారణాలు.

4. ఈ యుద్ధంలో ఓడిన తర్వాత చైనా టియంటిసిన్ ఒప్పందం చేసుకుంది. పాశ్చాత్యులకు అనేక సౌకర్యాలు కలిగించడం జరిగింది. పికింగ్ (బెజింగ్) లో బ్రిటిష్ రెసిడెంట్ నియామకాన్ని చైనా అంగీరించింది. విదేశీయులు చైనాలో ఎచటికైనా పయనించె హక్కును పొందినారు. వారి వ్యాపారంపై గల ఆంక్షలన్ని తొలగించడం జరిగింది.

## 4.6 మీ అవగాహన పరీక్షించుకోండి — జవాబులు

1.1939 లో చైనా కమీషనర్ లిన్ బ్రిటిష్‌వారి నుండి నల్లమందును (జప్తి) చేయడం, మరియు బ్రిటిష్ వర్తకులను, నిర్భందించడం, ఈ యుద్ధానికి తక్షణ కారణం.

2.క్యాంటన్, అనాయ, ఫోచూ, నింగ్‌పో, మరియు షంఘైరేవులు.

II - 1 లోర్చా యారో బ్రిటిష్ వారి వ్యాపారనౌక.

2.లేదు. రెండవ నల్లమందు యుద్ధంతో ఈ వ్యాపారం ఆగలేదు. ఈ యుద్ధం తర్వాత నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం కూడా చేశారు.

## 4.7 పరీక్ష నమూనా ప్రశ్నలు.

### I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. పశ్చిమదేశాలతో చైనీయుల తొలి సంబంధాలను వర్ణింపుము.
2. పశ్చిమదేశాలు చైనా మధ్యగల సంబంధాలు శత్రుత్వంగా ఎందుకు మారినవో వివరింపుము?
3. కేంటన్‌లో పాశ్చాత్యవ్యాపారుల పరిస్థితులను వివరించుము.
4. మొదటి నల్లమందు యుద్ధానికి దారితీసిన కారణాలను క్లుప్తంగా వర్ణించండి.
5. మొదటి నల్లమందు యుద్ధగమనాన్ని మరియు ఫలితాలను చర్చించండి.
6. నాన్‌కింగ్ సంధి అంశాలను చర్చించి, దాని ప్రాధాన్యతను తెలుపండి.
7. క్రీ.శ. 1856-60 నాటి రెండవ నల్లమందు యుద్ధకారణాలను చర్చించండి.
8. టియంట్‌సిన్ మరియు పెకింగ్ సంధుల అంశాలను ప్రాధాన్యతను వివరించండి.

### II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలను వ్రాయండి.

1. పోర్చుగీస్ వారు ఎట్లు, ఎందుకు చైనాకు వచ్చారో తెలుపండి.
2. పాశ్చాత్యుల తొలి వ్యాపార స్వభావాన్ని వర్ణించండి.
3. కేంటన్ వ్యాపారమనగానేమో వివరించి, విదేశీయ వ్యాపారులపై విధింపబడిన ఆంక్షలను తెలుపండి.
4. 'కోహాంగ్' అనగానేమి? అది ఏ విధంగా విదేశీయులకు అసౌకర్యాన్ని కలిగించింది?
5. నాన్‌కింగ్ సంధి అంశాలను తెలుపండి.
6. టియంట్‌సిన్ సంధుల తర్వాత, రెండవ నల్లమందు యుద్ధం ఎందుకు కొనసాగింది?

BRAOU

## 4.8 ఉపయుక్త గ్రంథాలు

### సంప్రదించిన గ్రంథాలు


1. Edward Scheper H. : *Ancient China (Life time books, New York)*
2. Gupta R.S. : *History of Modern Chian*
3. Immanual C.Y. Hsu : *The Rise of Modern China*
4. Paul H. Clyde : *The Far East*
5. Paul H. Clyde & Burton F. Beers : *The Far East*
6. Sivkumar & Saroj Jain : *History of Far East in Modern Times*


-- కె.ఎస్. కామేశ్వర్‌రావ్

BRAOU

# భాగం 5 : తైపింగ్ తిరుగుబాటు


5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 19వ శతాబ్దపు మొదటి అర్ధభాగంలో చైనా పరిస్థితులు

5.3 తిరుగుబాటుకు కారణాలు

- 5.3.1 మంచూ చక్రవర్తుల అసమర్థత
- 5.3.2 పరిపాలనలో లంచగొండితనం
- 5.3.3 సాంఘిక - ఆర్థికకారణాలు
  - 5.3.3.1 పన్నుల భారం
  - 5.3.3.2 వరదలు - క్షామం
- 5.3.4 మొదటి ఆంగ్లో - చైనాయుద్ధం
- 5.3.5 సైనిక బలహీనత
- 5.3.6 రహస్య సంఘాలు
- 5.3.7 మతకారణం - హాంగ్-సు-చాన్
- 5.3.8 తక్షణ కారణం

5.4 తిరుగుబాటు క్రమం

5.5 తైపింగ్ సంస్కరణలు

5.6 విదేశీయుల వైఖరి

5.7 విఫలతకు కారణాలు

5.8 తిరుగుబాటు స్వభావం

5.9 ఉద్యమ ఫలితాలు

5.10 సంగ్రహంగా

5.11 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

5.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

5.13 ఉపయుక్తగ్రంథాలు


## 5.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1 తైపింగ్ తిరుగుబాటు కారణాలను విశ్లేషించగలగాలి.

2 తిరుగుబాటు జరిగిన క్రమం వివరించగలగాలి.

3 దాని విఫలతకు గల కారణాలను తెలపగలగాలి.

4 దాని ఫలితాలను విశ్లేషించగలగాలి. -

5 దాని ప్రాధాన్యతను అంచవా వేయుగలగాలి.

BRAOU

## 5.1 పరిచయం

తైపింగ్ తిరుగుబాటు, క్రీ.శ. 19వ శతాబ్దపు మధ్యభాగంలో జరిగింది. ఇది చైనా చరిత్రలో ప్రధానమైన ఘట్టం. దీనికి రాజకీయ, ఆర్థిక, సాంఘిక మత కారణాలున్నాయి. ఈ తిరుగుబాటు ఒక దశాబ్దం కన్నా ఎక్కువకాలం కొనసాగింది. ఇది చైనీయుల జీవితమందలి అన్ని రంగాలపై తన ప్రభావాన్ని కల్గించింది.

## 5.2 పందొమ్మిదో శతాబ్దం మొదటి భాగంలో చైనా పరిస్థితులు

పందొమ్మిదో శతాబ్దం మొదటిభాగంలో, పాశ్చాత్య రాజ్యాలతో సంబంధాల వలన దైవరాజ్యం (Celestial Empire) కలవరపెట్టే, ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. రెండు దశాబ్దాలలో జరిగిన రెండు యుద్ధాలు, చైనా ద్వారాలను బలవంతంగా తెరిచాయి. ఈ యుద్ధాలు మంచూ ప్రభుత్వాన్ని బలహీనపరచి, అవహేళన చేసి, చివరకు 1851-1864 మధ్య దాని పునాదులనే కదిలించి వేసిన, ఒక మహా తిరుగుబాటుకు దారితీసింది. 1850లో నల్లమందుయుద్ధం జరిగిన ఎనిమిదిసంవత్సరాలకు, ఇది ప్రారంభమైంది. మంచూ వంశాన్ని తొలగించడానికి, ఇది ఒక ప్రయత్నం.

1850 నాటికి ఐదు ఓడరేవుల్లోని విదేశీయులు మొదటి సంధి ఏర్పాటును అసమగ్రంగా భావించారు. నాన్‌కింగ్ ఒడంబడికను, సవరించాలని వారు పట్టుబట్టారు.

ప్రభుత్వ యంత్రాంగంలోని లంచగొండితనం వలన తల ఎత్తిన ఆర్థిక, సైనిక, సాంఘిక దురన్యాయాలు, ఈ తిరుగుబాటుకు మూలకారణాలు. పెరిగిపోతున్న జనాభావలన, ఆహార సమస్య కూడా ఈ తిరుగుబాటుకు మరొక ముఖ్యకారణం. 1800 నాటికి చైనాదేశ జనాభా మంచూ ప్రభుత్వం ఏర్పడేటప్పటి జనాభాకు, మూడురెట్లు అయింది. పెరుగుతున్న జనాభాతో సరిసమానంగా దేశంలో వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం పెరగలేదు. దానివలన, విపరీతమైన ఆహార కొరత ఏర్పడింది.

ప్రభుత్వంలో లంచగొండితనం, అసమర్థత పెరిగింది. పన్నులభారం పెరిగి, అధికారులు ప్రజలను పీడించసాగారు. భారం భరించరానిదిగా తయారైనప్పుడు, పశ్చిమ రాష్ట్రాలలో తెల్లతామర సంఘం (White lotus society), ఒకపెద్ద తిరుగుబాటును (1796-1803) లేవదీసింది. ఇది అతి క్రూరంగా అణచివేయబడింది. ఆ తర్వాత, ఎన్నో చిన్నచిన్న తిరుగుబాట్లకు ఇది దారితీసింది.

BRAOU

## 5.3 తిరుగుబాటుకు కారణాలు

ఈ తిరుగుబాటుకు అంతరంగ, బహిరంగ కారణాలున్నాయి.

### 5.3.1 మంచూ చక్రవర్తుల అసమర్థత

మంచూ పాలకులకు, చైనా ప్రజలకు మధ్య కొంత సహజమైన శత్రుత్వం ఉంది. ప్రజలు మంచూలను విదేశీయులుగా భావించారు. కడపటి మంచూ పాలకులు అసమర్థులు కావడం, అలజడికి మూలకారణమైంది. ప్రజాసంక్షేమం కోసం పాటుపడక, పాలకులు విలాస జీవితంలో మునిగిపోయారు. ఈ తిరుగుబాటు మొదలయ్యేనాటికి, సియన్‌ఫెంగ్ చక్రవర్తిగా ఉండేవాడు. అతడు అసమర్థుడే కాక, ప్రజాకార్యక్రమాలకు వెచ్చించడానికి ఇష్టపడేవాడు కాదు.

"మంచూలను వ్యతిరేకించి, మింగ్ వంశాన్ని పునఃస్థాపితం చేయండి" అనేది రహస్య సంఘాల నినాదం.

### 5.3.2 పరిపాలనలో లంచగొండితనం

మంచూ పాలనా విధానంలోని లంచగొండితనం. అసమర్థత, ఈ తిరుగుబాటుకు మరొక కారణం. "యథారాజా తథాప్రజా" అనే దానిలో వాస్తవం లేకపోలేదు. ఉన్నతోద్యోగాల్లో అసమర్థులైన వారిని నియమించారు. వారు ప్రజల పరిస్థితులను, చక్రవర్తికి ఉన్నది ఉన్నట్లుగా నివేదించేవారు కాదు. అక్రమ సంపాదనతో, కేంద్ర ఉద్యోగులు తమ జేబులు నింపుకొనేవారు. దేశం ప్రజలపట్ల విధుల నిర్వహణను నిర్లక్ష్యం చేసేవారు.

### 5.3.3 సాంఘిక, ఆర్థిక కారణాలు

పెరుగుతున్న జనాభా, ఆహారకొరతకు దారితీసింది. ఇది దిద తరగతి ప్రజలను, మరింత దెబ్బతీసింది. సంఘంలో ఉన్నవారికి వ్యతిరేకంగా, లేనివారు చేసిన తిరుగుబాటు ఇది. జనాభా పెరుగుతూంది. వ్యవసాయం కుంటుపడింది. ప్రజల జీవితం బాధలతో దుర్భరంగా ఉండేది. జాతీయ జీవనంలో, ఒక కొత్త సాంఘిక వ్యవస్థను ఏర్పరచాలని విప్లవకారుల కోరిక. మంచూ ఉద్యోగుల పట్ల వారు క్రూరంగా వ్యవహరించారు.

#### 5.3.3.1 పన్నుల భారం

దేశంలో ఆంతరంగిక అలజడులెన్నో ఉన్నాయి. రైతులపై భరించరాని పన్నులు విధించేవారు. నల్లమందు యుద్ధం తరువాత ఆంగ్లేయులకు చెల్లించవలసిన నష్టపరిహారం వలన, ప్రజలపై పన్నుల భారం మరింత పెరిగింది. ఉత్పత్తిలో మాత్రం పెరుగుదలలేదు. అప్పులు, పన్నులు చెల్లించడానికి, వారు తమ భూములను అమ్ముకోవలసివచ్చింది. భూములు లేని రైతులు బందిపోట్లుగా తయారయ్యారు. రాష్ట్రంలో వారు అతి చురుకుగా పనిచేశారు.

వ్యాపారులలో కూడా అసంతృప్తి ప్రబలింది. కారణం, అందమైన కొత్త వస్తువులను, అతి చౌకగా చైనా మార్కెట్లలో దిగుమతి చేసి, అమ్ముతున్న ఐరోపా వ్యాపారులతో వారు పోటీపడలేకపోయారు. చైనా వర్తకం కసాయివాడి అంగడిలాగా తయారయింది.

#### 5.3.3.2 వరదలు-క్షామం

దక్షిణచైనా వరదలు, కరువుతో పూర్తిగా దెబ్బతిన్నది. వరదలు, కరువు లేకుండా, ఏ ఒక్క సంవత్సరం వుండేదికాదు. విసుగెత్తిపోయిన గుంపు, దేశంలో అలజడులు సృష్టించడానికి ఎక్కువ సంఖ్యలో బందిపోట్లలో కలిసారు. "పాలకవర్గంలో లంచగొండితనం, జాతీయ ఆర్థిక వ్యవస్థలో స్తబ్దత, సాంఘిక సంబంధాలలో తారుమారు, జాతీయజీవన ప్రతిరంగంలో అస్తవ్యస్తత" వలన, దేశ యంత్రాంగం కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. 1840 సంవత్సరాలలో క్వాంటుంగ్, క్వాంగ్సీ రాష్ట్రాలలో చెలరేగిన దుర్భరక్షామాలు భయంకరమైన జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళినాయి.

### 5.3.4 మొదటి ఆంగ్లో-చైనా యుద్ధం

మొదటి ఆంగ్ల-చైనా యుద్ధంలో ఆంగ్లేయులను ఎదుర్కోడానికి దేశభక్తులైన ఐచ్ఛిక సైనికులను అప్పటికప్పుడు సైన్యంలో చేర్చుకొన్నారు. కాని, యుద్ధం తర్వాత, యుద్ధ ఆయుధాలను వారివద్దనుండి తీసుకోకుండానే వారిని తొలగించారు. ఉపాధి లేని ఈ సైనికులు వారి ఆయుధాలతో తిరుగుబాటులో చేరారు. నాన్‌కింగ్ సంధి దేశానికి జరిగిన అవమానానికి, అవహేళనకు, ఒక బాధాకరమైన గుర్తు. ప్రజలు దానికి బదులుగా కక్ష సాధించాలనుకొన్నారు.

BRAOU

### 5.3.5 సైనిక బలహీనత

మొత్తం సైనిక వ్యవస్థంతా ధ్వంసమైపోయింది. భూస్వాములు ఒక నికరమైన సైన్యాన్ని పోషించేవారు కాదు. తనిఖీ చేసే సమయానికి కూలీలను, శ్రామికులను, సైన్యంలో చేర్చేవారు. వారికి క్రమశిక్షణ, సరియైన ఆయుధధారణ లేక, లంచగొండులై, రహదారులలో ప్రజలను దోచుకొనేవారు. ఐరోపా వర్తకులను ఎదుర్కోవలసి వచ్చేటప్పటికీ, చైనా సైన్యంలోని బలహీనత విపరీతంగా బైటపడింది. వారు ఘోరంగా ఓడిపోయారు. ప్రభుత్వం పేరు ప్రతిష్టలు బాగా దిగజారాయి.

### 5.3.6 రహస్య సంఘాలు

ఓడ దొంగలను, గుండాలను ఎదుర్కొని, ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడలేకపోయింది. అప్పటికే పెరిగిపోతున్న రహస్య సంఘాలలో చేరడం మొదలుపెట్టారు. ఉత్తర దేశంనుండి వలసవచ్చిన హక్కా వర్గం, స్థానిక ప్రజలతో ఏకమై, అవినీతిపరులైన మంచూలను తొలగించాలని, ప్రయత్నించారు. రహస్య విప్లవ సంఘాలైన 'స్మాల్‌పాక్స్‌చు, (Small Pax Chu) వైట్ లోటస్ సొసైటి (White Lotus Society), మరియు హెవెన్ అండ్ అర్త్ సొసైటి (Heaven and Earth Society) ప్రజలలో తిరుగుబాటు భావాలను రేకెత్తించాయి.

### 5.3.7 మత కారణం - హొంగ్-సు-చువాన్

విప్లవ నాయకుడైన హంగ్-సు-చువాన్, హక్కా శాఖకు చెందినవాడు. అతడు కాంటన్ రాష్ట్రంలో ఒక రైతు కుటుంబంలో, చిన్నకుమారుడుగా పుట్టాడు. చాలా తెలివైనవాడు. హంగ్ చిన్నతనంలో స్థానిక పరీక్షలు పాసయ్యేవాడు. కాని, రాష్ట్ర పరీక్షలలో ఎప్పుడూ తప్పుతూండేవాడు. ఓటమి, అసంతృప్తులతోపాటు, అతనికి అస్వస్థత, కలలు, కాంటన్‌లోని అమెరికా బాప్టిస్టు క్రైస్తవమత ప్రచారకులతో, పరిచయాలు పెరిగాయి.

క్రైస్తవ మత ప్రచార ప్రభావానికి లోనై, అతడు "భగవదారాధకుల సంఘం" (Association of God Worshippers) అనే దానిని స్థాపించాడు. క్రమక్రమంగా ఈ సంఘం మంచూలను పదవీచ్యుతులను చేసే ఒక రాజకీయ సంస్థగా మారింది. హంగ్ 'స్వర్గరాజు' (Heavenly King) గా ప్రకటించుకొని, తైపింగ్ (Perfect Peace) నిశ్చలశాంతి పాలన స్థాపించడం తన ఉద్దేశం అనీ, ప్రకటించాడు. హొంగ్ అనుచరులను పొడవు వెంట్రుకల తిరుగుబాటుదార్లు అని పిలిచేవారు. భయంకరమైన రక్తపాత విధానాన్ని, వారు అవలంబించారు.

### 5.3.8 తక్షణ కారణం

అసంతృప్తి దేశమంతా ప్రబలి, తిరుగుబాటుకు రంగం సిద్ధం చేసింది. ఈ సమయంలో హొంగ్ అనుచరులైన బొగ్గు కార్మికులు, క్వాగ్సీలో ఒక సైనిక దళంతో, సంఘర్షణకు దిగారు. సైనికులు కార్మికుల వద్దనుండి విరాళాలు, బలవంతంగా వసూలు చేయడానికి ప్రయత్నించారు. ఈ సంఘటన దావానలంలా వ్యాపించి, తిరుగుబాటుతో దేశాన్ని చుట్టుముట్టింది.

## 5.4 తిరుగుబాటు క్రమం

తైపింగులు హాగ్‌యంగ్, ఉచంగ్, మరియు ఉహూరాష్ట్రాలను ముట్టడించి, నాన్‌కింగ్‌ను రాజధానిగా ప్రకటించారు. అక్కడినుండి వారు, వారి పరిపాలన సాగించారు. దానిని "గొప్పదైన ప్రశాంతత పొందిన దైవరాజ్యం" (Taiping Tien Kuo or Heavenly Kingdom of Great Peace) అని పిలిచేవారు. ఇంకా 17 రాష్ట్రాలను, వారు స్వాధీనపరుచుకున్నారు. హంగ్ తనను టియన్‌వాంగ్ (Tien

BRAOU

Wang or Messaiah King) గా పిలుచుకొని, తనకు లోబడి, పాలించే స్థానిక పాలకుల్ని, ఎంతోమందిని నియమించారు. మొదట్లో వారు మంచూ సైనికుల్ని తేలికగా ఓడించారు.

తిరుగుబాటుదార్లు టియన్‌ట్సిన్ - పెకింగ్‌లను చేరుకొన్నారు. కాని, త్సెంగ్-క్యూయో ఫాన్, లి- హుంగ్-చాంగ్‌ల బలమైన నాయకత్వంలో, వారు వెనక్కి తరిమివేయబడ్డారు. 1864 నాటికి తిరుగుబాటు అణచివేయబడింది.

## 5.5 తైపింగ్ సంస్కరణలు

తైపింగ్‌లు ఉత్తరదేశంలో విఫలమైనా, దక్షిణదేశంలో వారు వారి పరిస్థితిని, సంఘటితం చేసుకొన్నారు. పదకొండు సంవత్సరాలు, నాన్‌కింగ్ వారి రాజధానిగా ఉంది. ప్రాక్షిక కేంద్రరాజ్యంలో హుంగ్ ఒక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేశారు. తైపింగ్‌లు మత ప్రమేయమైన ఒక ప్రభుత్వాన్ని ఏర్పరిచారు. దానికి 'స్వర్గరాజు' ఒక ఆధ్యాత్మిక, ఐహిక పాలకుడు. వ్యవసాయ, ఆర్థిక, పరిపాలనా, సాంఘిక రంగాలలలో, వారు ఎన్నో నూతన సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించారు.

వారి సంస్కరణల లక్ష్యాలు మూడు-భూమి యాజమాన్యం ప్రజలదే. మిగులు ధనం, ఆహారం సరిసమానంగా పంచాలి. మరియు స్వయంపోషకమైన ఆర్థికవిధానం, వారి సామూహిక యాజమాన్య సూత్రాలు, మావో ఆధునిక చైనా భవన నిర్మాణానికి, పునాదిలాగ పనిచేశాయి. స్త్రీలకు సమానమయిన హక్కులివ్వబడ్డాయి. వ్యవసాయం చేసుకోడానికి, స్త్రీలకు భూమి ఇవ్వబడింది. ప్రభుత్వంలో వారికి ఉన్నతోద్యోగాలు ఇవ్వబడ్డాయి. పాదాలు బంధించడం, వేశ్యలను, వేశ్యావృత్తిని నిషేధించారు. సనాతన మూఢవిశ్వాసాలను తొలగించారు. "సామ్రాజ్యం భగవంతునిది. విదేశీయులైన మంచూలది కాదు. ప్రజలు వారి వస్త్రాలు, ఆహారం అంతా భగవంతునికి చెందుతుంది కాని, మంచూలది కాదు" అని హుంగ్ పదేపదే అనేవాడు.

## I. మీ అవగాహన పరీక్షించుకోండి


1. తిరుగుబాటుకు గల ముఖ్యమైన ఆర్థిక కారణాలకు పేర్కొనుము?
2. తైపింగ్ సంస్కరణల ముఖ్య లక్ష్యాలను వ్రాయుము?

## 5.6 విదేశీయుల వైఖరి

విదేశీయుల స్థావరాలకు సరిహద్దులో ఉన్న షాంఘైను 1853-54లో తిరుగుబాటుదార్లు ముట్టడించారు. దేశమంతా ప్రబలిన తైపింగ్ తిరుగుబాటు విదేశీయుల దృష్టిని ఆకర్షించకుండ ఉండలేకపోయింది. వారిలోని క్రైస్తవ దృక్పథం వలన, మొదట ప్రొటెస్టంట్‌లు తిరుగుబాటుదార్ల పట్ల సఖ్యతగా ఉండేవారు. కాని, రోమన్ కాథలిక్‌లు మాత్రం తైపింగ్ తిరుగుబాటును ఉపేక్షించారు. తమకు చైనా తలుపులు తెరవడానికి వచ్చిన, ఒక దైవిక సంకల్పమని, విదేశీయులు మొదట్లో తిరుగుబాటుకు తటస్థంగా ఉన్నారు. ఇది చైనాలో మంచూల పతనానికి, ఒక క్రైస్తవ గణతంత్రవ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందని, వారు భావించారు.

కాని తైపింగ్‌లు, ఎంత మంచూ వ్యతిరేకులో, అంత విదేశీ వ్యతిరేకులని, విదేశీయులు త్వరలోనే గుర్తించారు. హుంగ్ తన సైనిక అవసరాలకు ధనం ఇమ్మని, విదేశీయులను ఒత్తిడి చేసేవాడు. నాన్‌కింగ్ సంధి క్రింద, విదేశీయులకిచ్చిన హక్కులన్నీ తైపింగ్‌లు తిరస్కరించారు. తైపింగ్‌లకు యుద్ధసామగ్రి, మందుగుండు కొనడానికి తప్ప, వర్తకంపై శ్రద్ధలేదని, బ్రిటీష్ రాయబారి బ్రూస్,

BRAOU




THE TAIPING AND NIEN REBELLIONS

BRAOU

తనపై అధికారికి వ్రాశాడు. తైపింగ్‌ల భయం పెరగడంవల్ల, విదేశీయులు 1858 నాటికి తమ వర్తక వాణిజ్యం కాపాడుకోడానికి, తిరుగుబాటును అణచివేయాలన్న కారణంతో, మంచూలతో ఏకమయ్యారు.

తిరుగుబాటుదార్లకు వ్యతిరేకంగా, మంచూలతో ఒక కూటమి ఏర్పడింది. త్సెంగ్-క్యుయో-ఫాన్, లి-హంగ్-చాంగ్‌ల ఆధ్వర్యంలో "అజేయమయిన సైన్యం" (Ever Victorious Army) ఏర్పడింది. బ్రిటిష్, ఫ్రెంచి దేశాల ఉమ్మడి సైన్యం, విప్లవకారులను సర్వనాశనం చేసింది. స్వర్గరాజు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇంతటితో తిరుగుబాటు ముగిసింది.

## 5.7 విఫలతకు కారణాలు

తైపింగ్ తిరుగుబాటు విఫలమవడానికి, ఒక్క కారణమని చెప్పలేము.

తమ స్వర్గరాజ్యంలో తిరుగుబాటుదార్లు, కొన్ని విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశపెట్టడానికి ప్రయత్నించారు. కాని, వారు వారి సూత్రాలను సరిగా అమలుపరచలేకపోయారు. సనాతన కన్‌ఫ్యూషియస్ భావాలు, జాతీయత, సమానత్వంపై, సాంఘిక పునర్నిర్మాణం జరగాలన్న వారి తీవ్రప్రయత్నాలు, పాలకవర్గాన్ని, పలుకుబడిగల వర్గాన్ని వేరుచేశాయి.

హాంగ్ మరణించిన తరువాత, వారికి శక్తివంతుడైన నాయకుడులేడు. తిరుగుబాటుదార్లలో క్రమశిక్షణలేదు. యుద్ధవ్యూహం వారికి తెలియదు. ఫలితంగా, వారిలో అంతరంగిక స్పర్థలు బయల్దేరాయి. కేంద్ర సైన్యం, వారిలోని అంతర్గత భేదాలను అవకాశంగా తీసుకొన్నది. అంతేకాక, క్రమశిక్షణ, ఆయుధ సంపత్తిగల తన సైన్యంతో, త్సెంగ్-క్యుయో-ఫాన్ తిరుగుబాటును పూర్తిగా అణచివేశాడు. హూనాన్ సాహసికులు (Hunan Braves) అనే ఒక సైన్యం, తైపింగ్ దాడులను ఎదుర్కోవడంలో, ఉన్నతమయిన పాత్రను వహించింది.

కొత్తపాలనకూడా అంతే చెడ్డదని, ప్రజలు తక్కువ కాలంలోనే గుర్తించారు. చైనాలో అప్పటికే ఉన్న లంచగొండితనానికి, బంధుప్రీతికి ప్రాంతీయతత్వానికి, సాంప్రదాయబద్ధమయిన ఆచారాలకు, భావాలకు వారు కూడా బానిసలైపోయారు.

చైనాలో ఎక్కువమంది ప్రజలు, కన్‌ఫ్యూషియస్ మతాన్ని అనుసరించేవారు. క్రైస్తవమతం వారికి, ఐరోపావారి మతంగా ఉండేది. క్రైస్తవ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న మత సూత్రాలను, హాంగ్ ప్రచారం చేసేవాడు. ఇలాంటి మత సూత్రాలవలన, తైపింగ్ తిరుగుబాటు జాతీయ తిరుగుబాటు కాలేకపోయింది. తైపింగ్‌లలోని మతవిశ్వాసం వలన, చైనీయుల తిరుగుబాటుకు మద్దతునివ్వలేదు.

వర్తకులు తరువాతికాలంలో తిరుగుబాటుకు తమ మద్దతును విరమించుకొన్నారు. వారి లాభాలు తగ్గి, వెనుకటిలాగా పన్నులు చెల్లించవలసి వచ్చింది.

తైపింగ్ కార్యక్రమం విధ్వంసక పూర్వకమయింది. వారి క్రూరత్వం, చైనీయులను, విదేశీయులను దూరం చేసింది. ఇతర మత సంస్థలను, వారు ధ్వంసం చేసారు. విదేశీలను దోచ్యం చేసుకోవాలని నిర్ణయించుకొన్న తరువాత, తైపింగ్‌ల అదృష్టం పూర్తిగా మూసి వేయబడింది.

అసమర్థులైన మంచూలకు, విదేశీయులు మద్దతునిచ్చారు. వారి సైన్యం, ఆయుధాలతో, మంచూల తిరుగుబాటును అణచివేశారు. విదేశీయులు, మంచూల ఉమ్మడి శక్తిని తైపింగ్‌లు ఎదుర్కొని, నిలబడడానికి కష్టపడవలసివచ్చింది.

దేశం అంతా తిరుగుబాటులో పాల్గొలేదు. ముఖ్యంగా ఉత్తర రాష్ట్రాలు వేరుగా ఉండిపోయాయి. అంతేగాక, తైపింగ్‌లు దక్షిణానికి చెందినవారు. కనుక, ఉత్తరాది ప్రజలభాషను వారు అర్థం చేసుకోలేకపోయారు.

## 5.8 తిరుగుబాటు స్వభావం

తైపింగ్ తిరుగుబాటు స్వభావం గురించి, చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కేంద్రపరిపాలనా యంత్రాంగపు అవినీతికి, మంచూల పట్ల చైనీయులకున్న ద్వేషానికి, వ్యతిరేకంగా జరిగిన ఒక గ్రామీణ తిరుగుబాటు అని, ఉత్తరదేశ చరిత్రకారులు అన్నారు.

తరతరాలుగా దేశంలో పాతుకుపోయిన సనాతన సాంప్రదాయాలనుండి, వరద, కరువు, అధిక జనాభా, దుష్టపరిపాలన నుండి చైనా ప్రజలను విముక్తిచేసి, ప్రజాస్వామ్య అభివృద్ధి పథానికి తీసుకుపోడానికి వచ్చిన ఉద్యమం అని, కొందరు శ్లాఘించారు. తైపింగ్ విప్లవ స్వభావ, విజయాలు ఒక ప్రజాస్వామ్య ఉద్యమ ప్రాధాన్యతను చక్కగా చూపిస్తున్నవని M.N. రాయ్ అన్నాడు.

తైపింగ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలు, తరువాతి కాలంలో, కమ్యూనిస్టులు ప్రచారం

చేసిన వాటితో, పోలి ఉన్నాయి. కనుక, చైనా రాజకీయ, ఆర్థిక, సాంఘిక జీవనంలో ఉద్యమ ఫలితాలు సుదీర్ఘంగా నిలిచిపోయాయి. ఇది కోమిన్‌టాంగ్ స్థాపనకు దారితీసింది.

## 5.9 ఉద్యమ ఫలితాలు

ఉద్యమం విఫలమైనా, దాని ఫలితాలు దేశంలో చాలా సంవత్సరాల వరకు ముద్రను వేశాయి.

ఉద్యమం అణచివేయబడిన తరువాత కూడా దేశంలో ఎన్నో సంవత్సరాల వరకు ఆదాయపు వసూళ్ళు సర్వనాశనమయ్యాయి. పరిపాలనా యంత్రాంగాన్ని నడపడానికి కూడా ప్రభుత్వం 'లికిన్' అనే ఒక ప్రత్యేకమైన పన్నును వసూలు చేయవలసివచ్చింది. అప్పటికే పన్నులభారంలో ఉన్న ప్రజలలో ఇంకా అసంతృప్తి పెరిగింది.

దానికి బదులుగా ప్రభుత్వం, విదేశీ ప్రభుత్వాలనుండి అప్పుచేయడం మొదలుపెట్టింది. తరువాత, ఇది ఎన్నో రాజకీయ, ఆర్థిక సమస్యలకు దారితీసింది.

ఉద్యమ కాలంలో కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం అస్తవ్యస్తంగా తయారుకావటం వలన షాంఘైలో ప్రభుత్వం వాణిజ్య సుంకాలను వసూలు చేయలేకపోయింది. ఈ సుంకాలను వసూలు చేయడానికి 'ఇంపీరియల్ మారిటైమ్ కస్టమ్స్ సర్వీస్' అనే దానిని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఇది 1920 వరకు అమలులో ఉంది.

దేశంలో శాంతి భద్రతలను కాపాడాలనే ప్రధాన విధిని నెరవేర్చలేని కేంద్రప్రభుత్వ అసమర్థతను, ఈ తిరుగుబాటు బట్టబయలుచేసింది.

ఇలాంటి గడ్డురోజులు దేశాన్ని అస్తవ్యస్తంగా తయారుచేశాయి. పారిశ్రామిక ప్రగతి దెబ్బతిన్నది. వర్తక వాణిజ్యాలు కూడ క్షీణత చెందాయి.

దేశవ్యాప్తంగా జరిగిన ఇలాంటి ఉద్యమం, ఒక పాలనా విధానం ముగియటానికి ముందు సంభవిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం శాంతి భద్రతలను కాపాడలేకపోయింది. దొంగతనాలు, బందిపోట్లు, సర్వసామాన్యమయ్యాయి. దేశ సమైక్యతకు, ఇది ఒక తీవ్ర ప్రమాదంగా తయారయింది. ఈ తిరుగుబాటు, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. 20, 30 లక్షలమంది ప్రజలు, ఇందులో మరణించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది అతి విధ్వంసకమైంది. కాని ఇది ఒక లాభాన్నిచ్చింది. చైనా ఎప్పుడూ అనుభవించే జనాభా ఒత్తిడి సమస్య, రాబోయే రెండు, మూడు తరాలవరకు, లేకుండా పోయింది.

తైపింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, చైనా ప్రజల ఆలోచనలపై మంచి ప్రభావాన్ని చూపాయి. వాటిలో చాలా వాటిని, వారు అమలుపరచారు. కేంద్రప్రభుత్వం స్థానిక సైనిక బలాన్ని పెంచింది. సమైక్య కేంద్రసైనిక వ్యవస్థ స్థానంలో, వికేంద్రీకృత సైనిక వ్యవస్థను, క్రమక్రమంగా మంచూలు ప్రవేశపెట్టారు.

వికేంద్రీకృతమైన సైనిక వ్యవస్థలవలన, రాష్ట్రాలలో సైనికాధికారుల సంఖ్యను ఎక్కువచేయడం జరిగింది. ఇది మంచూల పతనానికి దారితీసింది.

అంతరంగికంగా, తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలోను, విదేశీదాడుల నుండి దేశాన్ని కాపాడటంలోను, మంచూల సమర్థతను ఈ ఉద్యమం బలహీనపరచింది.

ఈ ఉద్యమం దేశ ఆర్థికవ్యవస్థను, బాగా దెబ్బతీసింది. దక్షిణచైనాల నుండి ప్రజలు, వేరే ప్రాంతాలకు వలసపోయి, అవి నిర్మానుష్యమయ్యాయి. వర్తకం దెబ్బతిని, పట్టణాలు శిథిలమయ్యాయి. సాంస్కృతికంగా కూడా. దేశం దీనస్థితిలోనికి దిగజారింది. కళాత్మకమైన ఎన్నో కట్టడాలు, ఈ హోమంలో దగ్ధమైపోయాయి. అమూల్యమయిన దేవతావిగ్రహాలు, నాయక విగ్రహాలతో ఉన్న దేవాల

BRAOU

యాలు, ఎన్నో మట్టిపాలయ్యాయి. క్రైస్తవ ఆదర్శాలపేర, మూర్ఖత్వం బయటపడింది. చైనాలో క్రైస్తవ మతం విఫలమవడానికి, ఇది ఒక కారణం. క్రైస్తవమత విశ్వాసానికి, చైనీయులు శత్రువులుగానే ఉండిపోయారు. అరుదైన పుస్తకాలు, వ్రాతప్రతులున్న, ప్రఖ్యాతిగాంచిన మూడు చైనా గ్రంథాలయాలు, సర్వనాశనమయ్యాయి. సంస్కృతికి జ్ఞాపకాలైన, నాన్‌కింగ్‌లోని పింగాణి దేవాలయంలాంటి కట్టడాలు నేలమట్టమయ్యాయి. ఆ విధంగా తైపింగ్ తిరుగుబాటు, ఒక ఘోరమైన విధ్వంసక సంఘటనగా మిగిలిపోయింది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. తైపింగ్ తిరుగుబాటును గురించి విదేశీయుల వైఖరి ఏవిధంగా ఉండేది?
2. తైపింగ్ తిరుగుబాటు యొక్క ముఖ్య రాజకీయ ఫలితాలను పేర్కొనుము?

## 5.10 సంగ్రహంగా

1. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మతకారణాలవల్ల: క్రీ.శ. 1851 నుండి 1864 వరకు తైపింగ్ తిరుగుబాటు కొనసాగింది.
2. హాంగ్-సు-చువాన్, ఈ విప్లవానికి ముఖ్యమైన నాయకుడు. ఇతడు భగవతారాధకుల సంఘాన్ని స్థాపించాడు. హాంగ్- తనను స్వర్గరాజుగా ప్రకటించుకొని, నిశ్చలశాంతినిచ్చే దైవికపాలన "Heavenly Kingdom of great peace" ను ఏర్పాటు చేశాడు.
3. తైపింగ్ నాయకులు కొన్ని ఆర్థిక, సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికై ప్రయత్నించారు.
4. మొదట్లో విదేశీయులు, ఈ తిరుగుబాటుపట్ల తటస్థంగా వ్యవహరించారు. కాని ఆ తర్వాత వారు ప్రభుత్వంతో చేతులు కలిపి తిరుగుబాటును అణచడానికి తోడ్పడ్డారు.
5. తైపింగ్ విప్లవం వివిధ లక్షణాలు గలది. అది మత , ప్రజాస్వామ్య రాజకీయ ఆర్థిక స్వభావాలను గలిగియుండింది.
6. విప్లవాదులు స్థాపించిన గణరాజ్యం విఫలమైంది. అది సక్రమంగా వ్యవస్థీకరించ లేదు. ఇదిగాక విదేశీయులు విప్లవాన్ని అణచడానికి మంచూ ప్రభుత్వానికి తోడ్పడ్డారు.
7. ఈ విప్లవం మంచూ ప్రభుత్వాన్ని బలహీనపరచింది. అది విదేశీయులపై ఎక్కువ ఆధారపడటం అందువల్ల ఆస్తినష్టం అధికంగా జరిగింది. ఫలితంగా, సాంఘిక, రాజకీయ నాయుకులకు స్ఫూర్తి స్పందనలు లభించాయి.

BRAOU

## 5.11 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. అధిక జనాభావలన, ఆహారపదార్థాల కొరత ఏర్పడింది. పన్నులభారం ఎక్కువై, దేశీయ వ్యాపారులు విదేశీ వ్యాపారుల పోటీని తట్టుకోలేకపోయింది - వరదలు, క్షామాల వల్ల ఏర్పడిన దుస్థితి, తిరుగుబాటుకు గల ప్రధాన ఆర్థిక కారణాలు.
2. భూమియజమాన్యం రైతులకివ్వడం, స్వయం సమృద్ధి ఆర్థిక విధానాల సూచన, ఆర్థిక సమానత్వం, వ్యభిచారం, వంటి సాంఘిక దురాచారాలను తొలగించడం, తైపింగ్ సంస్కరణల యందలి మంచి అంశాలు.

II. 1. మొదట్లో విదేశీయులు, ఈ తిరుగుబాటుకు తటస్థంగా వ్యవహరించారు - కాని కొంత కాలంతర్వాత, తిరుగుబాటును అణచడానికి వారు ప్రభుత్వానికి చేయూతనిచ్చారు.

2. అరాచకత్వం, రాజకీయ అనిశ్చితస్థితి, దేశమందలి అనేకప్రాంతాల్లో విస్తృతంగా వ్యాపించింది. మంచూ ప్రభుత్వం నిస్సహాయమై విదేశీయులపై అధికంగా ఆధారపడాల్సివచ్చింది.

## 5.12 పరీక్ష నమూనాప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. తైపింగ్ తిరుగుబాటుకు దారితీసిన కారణాలను సంక్షిప్తంగా వివరించుము.
2. తైపింగ్ తిరుగుబాటు వైఫల్యానికి దారితీసిన కారణాలేవి?
3. తైపింగ్ తిరుగుబాటు ఫలితాలను తెలుపుము?
4. సైన్యం, నౌకాదళం, రవాణా మరియు పరిశ్రమలను ఆధునికీకరణం చేయుటకు, చైనీయులెట్టి ప్రయత్నాలు చేశారు?
5. బర్లింగేమ్ రాయబార పనిని, దాని ఫలితాలను విశ్లేషించుము?
6. చేఫూ ఒడంబడికకు దారితీసిన సంఘటనలు, అది తీసుకొచ్చిన ఏర్పాటును గురించి క్లుప్తంగా వ్రాయండి.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. 19వ శతాబ్ది ప్రథమార్థ భాగంలో చైనాలో నెలకొనిన పరిస్థితులను వర్ణించుము?
2. తైపింగ్ తిరుగుబాటుపట్ల విదేశీయుల దృక్పథమెట్టిది?
3. తైపింగ్ తిరుగుబాటు స్వభావాన్ని తెలుపుము?
4. మంచూ వంశపాలనా చరిత్రలో డొవాజర్ మహారాణి త్జు-సి నిర్వహించిన పాత్రను గురించి వ్రాయుము?
5. విద్యారంగంలో చేయబడిన ఆధునికీకరణ ప్రయత్నాలెట్టివి?
6. లీ-ఫోర్నియర్ ఒప్పంద మేర్పడటానికి దారితీసిన పరిస్థితులను తెలుపుము?

## 5.12 ఉపయుక్త గ్రంథాలు


1. Paul H. Clyde : *The Far East*
2. Paul H. Clyde & Burton F. Beers : *The Far East.*
3. Immanual C.Y. Hsu : *The Rise of Modern China*
4. Harold M. Vinacke : *A History of the Far East in Modern Times*
5. Sivkumar & Saroj Jain : *History of Far East in Modern Times*
6. Gupta R.S. : *History of Modern China*
7. Edward H. Scheper : *Ancient China (Life time books, New York)*


– శ్రీమతి లక్ష్మీతులసి

B R A O U

# భాగం - 6 : ఆధునికీకరణ ప్రయత్నాలు

విషయక్రమం

6.0 లక్ష్యాలు
6.1 పరిచయం
6.2 త్జుసి మహారాణి
6.3 ఆధునికీకరణ ప్రయత్నాలు
6.3.1 సైనిక - నౌకాదళాలు
6.3.2 విద్య
6.3.3 న్యాయం
6.3.4 పారిశ్రామికీకరణ
6.4 బర్లింగేమ్ రాయబారం
6.5 చేఫూ ఒడంబడిక
6.6 లీఫోర్నియర్ ఒడంబడిక
6.7 సంగ్రహంగా
6.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
6.9 పరీక్ష - నమూనా ప్రశ్నలు
6.10 ఉపయుక్త గ్రంథాలు

## 6.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. 19వ శతాబ్దపు ద్వితీయార్థభాగంలో చైనా ఆధునికీకరణకై చేసిన ప్రయత్నాలు వివరించాలి.
2. బర్లింగ్‌హాం రాయబారం ప్రాధాన్యతను అంచనా వేయాలి.
3. లీఫోర్నియర్, చేఫూ ఒడంబడికల ముఖ్యాంశాలను విశ్లేషించాలి.

## 6.1 పరిచయం

1864-1894 సంవత్సరాల మధ్యకాలంలో మధ్య చైనా దేశం ప్రశాంతంగా ఉంది. తైపింగ్ తిరుగుబాటు తరువాత దేశంలో స్థానికంగా కొన్ని ఉద్యమాలు జరిగాయి. ఆంగ్ల - చైనా యుద్ధ-కాలంలో చక్రవర్తి సియన్‌ఫేంగ్ జెహోల్‌కు పారిపోయి, 1861లో అక్కడ మరణించాడు. అతని ఉంపుడుకత్తె, యహేనల తరువాత పడమటి రాణి లేక, డొవాజర్ (భర్త ఆస్తిలో భాగం లేక హక్కు పొందిన స్త్రీ) రాణి త్జు-సి (TzuHsi) గా పిలువబడింది. ఆమెకు 15 సంవత్సరాల కొడుకుండేవాడు. అతనిని టుంగ్-చి అనే వంశనామంతో యువరాజుగా ప్రకటించింది. బాలుడైన చక్రవర్తి కాలంలో దేశవ్యవహారాలన్నీ నిర్వహించడానికి సుషున్ నాయకత్వంలో ఒక రాజప్రతినిధి సభను ఏర్పరచినప్ప-



B R A O U

టికీ, వాస్తవంగా సుమారు 30 సంవత్సరాలు త్జు-సి రాణి, ఆమె కొజ్జాలు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. చక్రవర్తి సోదరుడు కుంగ్, మొదట్లో యువరాజుకు సలహాదారుగా సేవచేశాడు.

## 6.2 త్జు-సి మహారాణి

చైనాలో మంచూ వంశ పరిపాలనాకాలంలో త్జు-సి ముఖ్యమైన పాత్ర నిర్వహించింది. ఆమె పాలనాకాలం చాలా సంఘటనాత్మకమైంది. పెద్దల అధికారానికి గౌరవానిచ్చే కన్‌ఫ్యూషియస్ నైతిక సూత్రాలపై ఆమె అధికారం ఆధారపడి ఉండింది. త్సెంగ్-క్యుయో-ఫాన్, లి-హంగ్-చాంగ్, త్సో-త్సుంగ్ లాంటి వ్యక్తులు ఆమె స్థానాన్ని అధికారాన్ని బలపరిచారు. సంస్కర్తల విజయాన్ని అడ్డగించి, పాతపద్ధతులను సంరక్షించింది. లిచిన్ సుంగ్ ఇలా వ్రాశాడు. "త్జు-సి హద్దులేని మనోవికారాలతో పాలించింది. 1860 తరువాత, తన ఇష్టమైన కొజ్జాలకు, ప్రభుత్వంలో పాల్గొనే అవకాశం ఇచ్చింది. మంచూల చింగ్ వంశపతనం వరకు, చక్రవర్తిని నామమాత్రపు అధికారిగా తయారుచేసింది. కేంద్ర-ప్రభుత్వపు నిజమైన అధికారాన్ని ఒక స్త్రీ, కొంతమంది కొజ్జాలు నిర్వహించారు".

విధి బలీయమైన ఆమె పరిపాలనా కాలంలో, దేశం ఎన్నో సంఘటనలను చవి చూసింది - పాశ్చాత్యులలో జగడాలు, వారిమధ్య వైరుధ్యం, తూర్పు ఆసియాలో రష్యా ఆకాంక్ష పెరుగుదల, జపానీయుల సామ్రాజ్యవాదం, పాత క్రమానికి వ్యతిరేకంగా చైనాలో ఎన్నో విప్లవాలు - వీటి అన్నిం-టికి చెక్కుచెదరకుండా 1908 వరకు ఆమె చైనాను ఏకధాటిగా పాలించింది. ఆమె సుదీర్ఘపాలనా కాలం పాత విధానాల స్వస్తికి, క్రొత్త విధానాల ఏర్పాటుకు మధ్య, సంఘర్షణలను చవిచూసింది.

క్రొత్త ప్రపంచంలోని పాశ్చాత్యదౌత్యనీతియందు, విద్యావేత్తలైన చైనీయులు తమ సంస్కృతిని రక్షించుకోడానికి, విదేశీయులతో సమాధానపడడానికి కూడా సిద్ధమయ్యారు. చైనాపై పాశ్చాత్య ప్రభావం - పాశ్చాత్య 'మ్లేచ్ఛుల' పై చైనీయుల ఆధిక్యవైఖరి. చైనాను ఎదుర్కోవడంలో పాశ్చాత్య సైనికశక్తి-ఈ రెండింటివలన చిక్కు సమస్యగా తయారయింది.

పాశ్చాత్య నాగరికతలోని ముఖ్యాంశాలను చైనీయులు ఆచరించడానికి సిద్ధమౌతున్నారని, మార్కో-పోలోనుండి బర్లింగేమ్‌వరకు పాశ్చాత్యులంతా అభిప్రాయపడ్డారు. 1834-1840 మధ్య తల ఎత్తిన కాంటన్ సమస్య, చైనా తన తెలివితేటలతో పాశ్చాత్యులకిచ్చిన సరియైన సమాధానం. ఇది పాశ్చా-త్యుల ప్రభావం వలన పొందిన లాభం అని చెప్పవీలుకాదు. ఎందుకంటే, చైనా సాంప్రదాయం స్వయం సమృద్ధమయింది.

పాశ్చాత్యుల ఆయుధాల కొనుగోలు అవసరమని, విదేశ సాంకేతిక సలహాలను పొందాలని, చైనా సాంకేతిక నిపుణులకు శిక్షణావశ్యకతను, 1839 లోనే కాంటన్ రాజప్రతినిధి, లిన్ తెలుసుకు-న్నాడు. మంచూ తెగవాడైన చి-ఇంగ్, సంప్రదింపుల ద్వారా సమాధానపడి, వాటిని పాటించాడు. ఇది పాశ్చాత్య విధానాలను అంగీకారంగా కాని, లేక చైనా విధానాలను సంస్కరించడంగా కాని, భావిం-చనవసరం లేదు.

## 6.3 ఆధునికీకరణ ప్రయత్నాలు

కొంతమంది కొత్తరకం ప్రభుత్వోద్యోగులు విదేశీయులతో స్నేహంగా ఉండేవారు. అదేకాలంలో 'మ్లేచ్ఛుల'ని, వారి మతాన్ని ద్వేషించారు.

ఆధునికీకరణకు చేసిన మొదటి ప్రయత్నం, కొత్త సంస్థలైన త్సుంగ్-యామెన్‌లోను, విదేశవ్యవ-హారాల సక్రమ నిర్వహణకోసం ఏర్పడిన కస్టమ్స్ సర్వీసును విస్తృత పరచడంలోను, కనిపిస్తుంది. అధిక పన్నుల భారంనుండి విముక్తిని పొందడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి.

పెకింగ్‌లోను, మరికొన్ని రాష్ట్రాలలోను, కయ్యానికి కాలుదువ్వే పాశ్చాత్యులతో సర్దుబాటు చేసు-కోగల్గే సమర్థులైన కొత్తనాయకులు బయల్దేరారు. ఇవి విప్లవానికి కాక, పునరుజ్జీవనానికీ ఆశ చూపించే సూచనలు, మంచి, మరియు సాంప్రదాయకమైన కన్‌ఫ్యూషియస్ భావాలను, పండిత ప్రభుత్వం ద్వారా పునరుద్ధరించటమనే, స్వశక్తిని బలపరచే సిద్ధాంతమిది. పునరుజ్జీవనంలో ఒక క్రొత్త సమాజాన్ని నిర్మించే కోరిక వారికిలేదు.

ఆధునికీకరణ ప్రేరణ ఇచ్చినవారిలో సూచౌపండితుడు, పెంగ్-క్యుఇ-పెన్ ప్రఖ్యాతి గడించినవాడు. ఇతడు ఆధునిక శాస్త్రీయ విజ్ఞానలోకమంతా, తనవేదనే భావన కలవాడు. అతనికి ఎంతోమంది విదేశీ-యులు తెలుసు. త్సెంగ్-క్యుయో-ఫాన్, లీ-హుంగ్-చాంగ్ లతో కలసి, షాంఘైలో పాశ్చాత్య భాషలు, శాస్త్రాలు నేర్చుకోడానికి ఒక పాఠశాలను తెరిచాడు. సాంకేతిక పరిధులలో, చైనా విజ్ఞానానికి అను-బంధంగా, పాశ్చాత్య భాషలను, శాస్త్రాలను నేర్చుకోవాలని అనేవాడు.

## 6.3.1 సైనిక, నౌకాదళాలు

ఫెంగ్-క్యుయో-ఫెన్ యొక్క పాశ్చాత్య "పరిజ్ఞానం" (Know how) అనే సిద్ధాంతాన్ని త్సెంగ్--క్యుయో-ఫాన్, లి-హుంగ్-చాంగ్‌లు పంచుకొని, పాశ్చాత్యుల ఆయుధాల ఉపయోగాన్ని ప్రోత్సహిం-చారు. కన్‌ఫ్యూషియస్ భావాలను కాదనలేదు. "ప్రేలుడు గుండ్లుగల తుపాకులు, ఆవిరి ఓడలు-అనే రెండు వస్తువులను చైనా కలిగి ఉంటే, పాశ్చాత్యులు తమను తాము సరిదిద్దుకొనేవారని", 1863లో లి-హుంగ్-చాంగ్ అన్నాడు. వారి ప్రయత్నాల ఫలితంగా, 1865-1888 సం.రాల మధ్య రక్షణ విభా-గాలు ప్రారంభించబడ్డాయి. టియన్‌ట్సిన్‌లో యంత్రకర్మాగారం, ఫూచౌలో ఓడరేవు, టియన్‌ట్సిన్‌లో నౌకా, సైనిక విద్యాశాలలు, ఆవిరిఓడ కంపెనీని, చైనా వర్తక సంస్థవారు స్థాపించారు. నౌకా పాఠశాలలనుండి నౌకాయుద్ధంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని, ఆధునిక ఆయుధాల ఉపయోగాన్ని గ్రహించడానికి, విద్యార్థులను ఐరోపా దేశాలను పంపారు. "యామెన్" (yamen) లేక నౌకాదళాన్ని, నౌకావిషయాలపై శ్రద్ధని పెంచడానికే, ప్రత్యేకంగా ఏర్పరిచారు. పాశ్చాత్యరీతులపై ఫూచౌ ఓడరే-వును నిర్మించిన శిల్పి, త్సొ-త్సుంగ్ పెంగ్.

## 6.3.2 విద్య

పాశ్చాత్యులలో సంపర్క ఫలితంగా చైనా విద్యారంగం కూడా సంస్కరించబడింది. సాంప్రదాయ బద్ధమైన విద్యావిధానానికి స్వస్తి చెప్పడం జరిగింది. టుంగ్-వెన్-కువాన్ (Tung-We-Kuan) అనే భాషాపాఠశాలను పెకింగ్‌లో తెరిచారు. విదేశభాషలు, ఖగోళశాస్త్రం, గణితశాస్త్రం, యంత్రాలు నడపడం (Engineering), నౌకాచేశారు. పాశ్చాత్యశక్తి యొక్క మూలరహస్యం శాస్త్రీయవిజ్ఞానమేనని, కుంగ్ రాజకుమారుని అభిప్రాయం. పాశ్చాత్య శాస్త్ర విజ్ఞానాన్ని అలవరుచుకోడానికి, చైనా విద్యా-ర్థులను పాశ్చాత్య దేశాలకు పంపారు. చైనా-పాశ్చాత్యదేశాలమధ్య అనువాదకుల శిక్షణకు పెకింగ్‌లో ఒక సంస్థ ఏర్పడింది. విద్యాబోధనకు, పాశ్చాత్య జాతీయులను నియమించారు. షాంఘై కాంటన్, ఫూచౌలలో, కొన్ని భాషాపాఠశాలలు తెరువబడ్డాయి. ఆ విధంగా చైనా స్వేచ్ఛ, సమానత్వభావాలు, దేశంలో ప్రవేశించాయి. 'మ్లేచ్ఛులు' నుండి నేర్చుకోండి, కాని వారిని నమ్మవద్దు అనేది, తావో సూత్రం.

## 6.3.3 న్యాయం

అంతర్జాతీయ న్యాయశాస్త్రాల పఠనానికి కూడా, చైనా కొన్ని ప్రయత్నాలు చేసింది. ఎందు-కంటే చైనా న్యాయశాస్త్రాలకంటే పాశ్చాత్య న్యాయశాస్త్రాలు ఉన్నతమైనవి, మంచివి అనే భావంతో కాకుండ, 'మ్లేచ్ఛుల'ను వారి చట్టాల పరిధిలోనే కలవరపెట్టడానికి, ఉపయోగపడతాయి.

B R A O U

### 6.3.4 పారిశ్రామికీకరణ

సరియైన పారిశ్రామికీకరణ ద్వారా, ఆయుధాలను తయారుచేసి, పాశ్చాత్య ఆయుధాల ఉపయోగాన్ని తగ్గించాలని, చైనా నాయకులు అభిప్రాయపడ్డారు. 1872లో చైనా వర్తక ఆవిరి ఓడల కంపెనీ (China Merchant Steam Navigation Company) స్థాపించబడింది. ఈ కంపెనీ టియన్‌ట్సిన్ దగ్గర బొగ్గుగనులను తెరచింది. బొగ్గు రవాణాకు, రైలుమార్గ నిర్మాణ ఆవశ్యకతను ఇది నొక్కి చెప్పింది.

1863-1890 మధ్య, ఎన్నో రకాలైన పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు ప్రణాళికలు వేయబడ్డాయి. సాంకేతిక పాఠశాలలు, ఆయుధశాలలు ఓడరేవులు, యంత్రకర్మాగారాలు, పాశ్చాత్యరీతిలో కోటల నిర్మాణం, బొగ్గు, ఇనుపగనులు, ఒక స్టీమ్ కంపెనీ, టాకూనుండి టియన్‌ట్సిన్ వరకు ఒక టెలిగ్రాఫ్ లైన్, నౌకాపాఠశాలలకు ప్రణాళిక, రైలురోడ్లు నిర్మాణం, ఓడరేవులవద్ద సరుకులు నిలువచేసే గదులు, నూలు మిల్లులు స్థాపించబడ్డాయి. కాని, మొత్తం మీద పారిశ్రామికీకరణ సత్ఫలితాలు లేక, మందకొడిగా జరిగింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. చైనా పాశ్చాత్యీకరణను సమర్థించిన చైనాప్రముఖ నాయకులెవ్వరు?
2. చైనా పారిశ్రామికీకరణకై చేసిన తొలియత్నాలను వివరించుము?

## 6.4 బర్లింగేమ్ రాయబారం, 1867

పాశ్చాత్యులతో చైనా సంబంధాలు 1860 తరువాత, కొంతవరకు మెరుగయ్యాయి. ఐరోపావారు కూడా, వారిలో వారు సహకార విధానాన్ని అవలంబించారు. అమెరికా ప్రతినిధి, ఆన్‌సన్ బర్లింగేమ్ దీనికి బాధ్యుడు. ఒడంబడిక దేశాల మధ్య సహకారం, చైనా సమగ్రతను రక్షించడమే కాక, వారి ఉద్దేశాలను కూడా నెరవేరుస్తుందని బర్లింగేమ్ అభిప్రాయం.

ఒడంబడిక అంశాలను సరిగా అమలుపరచడానికి, చైనాపై ఒత్తిడిచేసే ఒక సమైక్య దౌత్య కార్యక్రమమే సహకార విధానం. చైనా బలహీనతను వ్యక్తిగత లాభానికి ఉపయోగించకుండా, ఇది నిరోధిస్తుంది. దేశంలో అంతర్యుద్ధం వలన, చైనా వ్యవహారంలో కల్పించుకోలేని అమెరికాకు, ఇది లాభదాయకంగా ఉంది.

పాశ్చాత్య రాజ్యాలు పెకింగ్‌లో తమ దౌత్యవేత్తలను నిలిపినట్లుగానే, చైనా కూడా తన సమస్యలను నివేదించడానికి, విదేశాలకు తన ప్రతినిధులను పంపింది.

1867లో పెకింగ్‌లో బర్లింగేమ్ ఉద్యోగవిరమణ పొందిన తరువాత, పశ్చిమ దేశాలకు రాయబారానికి వెళ్ళవలసిందిగా, మంచూ ప్రభుత్వం అతనిని కోరింది. దాని ప్రకారం, బర్లింగేమ్ నాయకత్వంలో ఒక రాయబారవర్గం వివిధ దేశాలను సందర్శించింది.

బర్లింగేమ్ మొదట తన మాతృదేశమైన అమెరికాకు వెళ్ళి, రాజ్య కార్యదర్శి సెవార్డ్‌తో సంభాషణను జరిపాడు. ఫలితంగా చైనా-అమెరికా దేశాలమధ్య సెవార్డ్-బర్లింగేమ్ సంధి జరిగింది. ఈ సంధిలోని అంశాలు:

1. అమెరికా రేవులలో చైనా తన వాణిజ్య ప్రతినిధులను ఉంచవచ్చును.
2. చైనాలో ఇతర దేశాల పౌరులకు మత స్వేచ్ఛ ఇవ్వబడింది.
3. మత ప్రచారానికి స్వేచ్ఛ లభించింది.

B R A O U

4. ప్రాతినిధ్య దేశాలలో చైనీయులు, అమెరికావారు, ప్రయాణించడానికి, స్థిరపడడానికి సమానహక్కులు ఇవ్వబడ్డాయి.

5. చైనా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా కల్పించుకోదు.

6. అమెరికా పరిశ్రమలలో పనిచేయడానికి, చైనా శ్రామికులు వలస పోవడానికి అనుమతి ఇవ్వబడింది.

అమెరికానుండి బర్లింగేమ్ ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇంకా కొన్ని ఇతర ఐరోపాదేశాలను సందర్శించాడు. సెంట్‌పీటర్స్‌బర్గ్‌లో అతడు హఠాత్తుగా మరణించాడు. తన రాయబారం గురించి బర్లింగేమ్‌కు ఎక్కువ ఆశ ఉండేది. చైనా సమస్యకు అది కొంత మంచిని చేసింది. బ్రిటిష్ ప్రభుత్వం నుండి కూడా అతనికి హామీ లభించింది. పాశ్చాత్యులు అతనిని విమర్శించినా, చైనా సమగ్రతా సంరక్షకుడుగా చైనీయులు అతనిని పొగిడారు.

అమలులో సంధి విఫలమైంది. చైనా శ్రామికులు జీవనోపాధి కొరకు తండోపతండాలుగా అమెరికాకు వలసపోవడమే, దాని ప్రధాన కారణం. మొదట్లో తన పరిశ్రమలలో పనిచేయడానికి శ్రామికుల అవసరం ఎక్కువగా ఉండేది. అందుకని, అమెరికా వారిని ఆహ్వానించింది. మంచి కూలీ వర్తకం కూడా జరిగింది. అమానుష పరిస్థితులలో శ్రామికులను ఓడలలో ఎక్కించేవారు. క్రమక్రమంగా, అమెరికాలో చైనా శ్రామికుల సంఖ్య పెరగసాగింది. అమెరికాలో శ్రామికుల సంఖ్య పెరుగుతున్న కొలది, వారిపట్ల విముఖత కూడా పెరిగి, అంతటా వ్యాపించసాగింది. వారిని ముట్టడించడమే కాక, ఒక్కొక్కసారి వారిని హత్య చేయడం కూడా జరిగింది.

దానిని అరికట్టడానికి, అమెరికా ప్రభుత్వం తరువాత తప్పనిసరిగా చర్యతీసుకోవలసివచ్చింది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై చైనా శ్రామికుల భారం తగ్గించడానికి ప్రభుత్వం ఒక చట్టాన్ని జారీ చేసింది. ప్రతి నౌకలో చైనా శ్రామికుల సంఖ్యను 15 మందికి తగ్గించింది. తన దేశానికి వచ్చే శ్రామికుల తాకిడిని క్రమబద్ధం చేయడానికి అమెరికా ప్రభుత్వానికి అధికారాన్నిస్తూ, చైనా ఒక నూతన ఒప్పందాన్ని చేసుకొన్నది. ఆ విధంగా, ఒప్పందం స్వల్పకాలికమైనది.

జర్మనీ, ఫ్రాన్స్, రష్యా, అమెరికా దేశాలలో, చైనా తన రాయబారులను ఏర్పాటు చేసింది. చైనా దీర్ఘకాలిక ఏకాంతం ముగిసి, జాతీయ రాజ్యాల కుటుంబంలో ఒక క్రమబద్ధమైన సభ్యురాలైంది.

## 6.5 చెఫూ ఒడంబడిక: 1876

1864-94 మధ్య, చైనా పాశ్చాత్య దేశాలతో దౌత్యసంబంధాలు నెలకొల్పుకొన్నది. కాని, ఇంకా ఎక్కువ ప్రయోజనాలు సంపాదించడానికి, పాశ్చాత్యులు ఎప్పుడూ చైనాను తమ ఒత్తిడిక్రింద ఉంచారు. చైనాలో వర్తకానికి కొత్త ఓడరేవులను తెరపించాలని, విశాలమయిన ప్రత్యేక భూభాగపు హక్కులు సంపాదించాలని వారు ప్రయత్నించారు. వీలైతే, చైనా ఆధారిత ప్రాంతాలలో కొంతభాగాన్ని సంపాదించాలని వారి కోరిక. చైనో-విదేశాల మధ్య ఎడతెరిపిలేని సంఘర్షణలు, చైనాను బలవంతంగా ఒప్పించడానికి, దేశంలో ఎలాంటి దురదృష్టకర సంఘటనైనా, తమ లాభంకోసం ఉపయోగించుకోవడం మొదలుపెట్టారు. స్వర్గరాజ్యపు సరిహద్దులను చక్కబరచడం ప్రారంభమయింది.

1858 టియన్‌ట్సిన్ సంధులలోని మతసహన అంశం వలన, క్రైస్తవమత ప్రచారకులు చైనా సామ్రాజ్యంలో చట్టబద్ధమైన హోదాను సంపాదించారు. వికారం కలిగించే మత ప్రచారకుల కార్యకలాపాలు, చైనీయులను ఆగ్రహాన్ని కలిగించాయి. చైనా సాంఘిక మత జీవన మూల సూత్రాలతో పోరాడే క్రైస్తవ మతాన్ని వారు అనుమానించేవారు. ఈ అపనమ్మకం, మత ప్రచారకుల ప్రాణాల, ఆస్తుల ముట్టడికి దారితీసింది. కోపోద్రేక్తులై, కొందరు చైనా అల్లరిగుంపు ఒక రోమన్ అనాథ శరణాలయాన్ని ధ్వంసం చేసి, ఫ్రెంచి సలహాదారుతో సహా, కొంతమంది విదేశీయులను చంపేశారు.

చాలా కాలంనుండి, కొంతమంది విదేశవర్తకులు ఎగువబర్మా ద్వారా, చైనా పశ్చిమ రాష్ట్రాలకు భూమార్గంగుండా చేరుకునే అవకాశాలను, అన్వేషించడం మొదలుపెట్టారు. ఈ ప్రయత్నంలో ఇంగ్లండ్ చొరవ తీసుకొని, మొదటి ప్రతినిధి వర్గాన్ని పంపించింది. అది ఎగువ ఇర్రవాడి ప్రాంతానికి చేరుకున్నది. H.A. బ్రౌన్ అధ్వర్యంలో యూనాన్ ప్రాంతానికి రెండో దండయాత్ర నిర్వహించబడింది.

తరువాత, అగస్టస్ రేమండ్ మార్గరీ అధ్వర్యంలో, యూనాన్ ప్రాంతానికి సురక్షిత ప్రయాణపు విషయాలను తెలుసుకోవడానికి ఒక బృందం పంపబడింది. మార్గరీతో సహా ఈ ప్రతినిధి వర్గంలో మరి ఐదుగురు సభ్యులు, 1876లో చైనా ప్రభుత్వ ఎరుకలోనే, హత్య చేయబడ్డారు. ఈ హత్యకు ఎవరు బాధ్యులో చెప్పడం కష్టం.

ఈ దురదృష్టకర సంఘటన బ్రిటన్ స్వలాభంకోసం ఉపయోగించుకోవడానికి అవకాశమేర్పడింది. ఈ హత్య ఒక గొప్ప దౌత్యనేరమని, దానికి సరియైన సమాధానం, నష్టపరిహారం చెల్లించాలని, బ్రిటన్ డిమాండ్ చేసింది. బ్రిటీష్ ప్రతినిధితో ఉన ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలని, పెకింగ్‌లోని బ్రిటీష్ మంత్రి వేడ్ పట్టుబట్టాడు.

కోపోద్రేక్తులయిన బ్రిటీష్ సైన్యం, చైనాలో మరోసారి ప్రత్యక్షమైంది. బ్రిటన్‌తో పోరాడేకంటే, ఒక ఒప్పందానికి రావడం మంచిదని, చైనా ప్రభుత్వం ఆలోచించింది. సెప్టెంబర్ 13, 1876లో చేఫూ దగ్గర ఒక సంధి జరిగింది. ఈ సంధి ప్రకారం:

1. బ్రిటన్‌కు 2,00,000 టేల్స్ నష్టపరిహారంగా చైనా చెల్లించింది.
2. ఒక క్షమాపణ వర్గాన్ని లండన్‌కు పంపడానికి, చైనా అంగీకరించింది.
3. పెకింగ్ మరియు ఇతర ఒడంబడిక రేవులలో ఉన్న విదేశ ప్రతినిధులకు సరియైన ఆదరణ లభింపచేయడానికి, ఒక చట్టాన్ని రూపొందించాలి.
4. మరికొన్ని వర్తక సదుపాయాలతో, బ్రిటన్‌కు ఆరు కొత్త ఓడరేవులను తెరచింది.

ఈ సంధివలన, చైనా చాలా నష్టపోయింది. చైనాలో బ్రిటీష్ వారి పలుకుబడి పెరిగింది. ఆగ్నేయాషియాలో ఫ్రెంచివారి పురోగమనం బ్రిటీష్ వారిని కలవరపెట్టింది. భారతదేశ తూర్పు సరిహద్దుల్ని రక్షించడానికి, 1886లో చైనా సామంత రాజ్యమయిన బర్మాను బ్రిటన్ ఆక్రమించుకొన్నది. బ్రిటీష్‌వారి బర్మా ఆక్రమణను చైనా గుర్తించి, తన మరో ఆధారిత ప్రాంతాన్ని కోల్పోయింది.

BRAOU

## 6.6 లీ-ఫర్నియర్ ఒప్పందం, 1884

అనామ్ (వియత్నాం) 1427 నుండి చైనాలో అంతర్భాగంగా ఉన్న వలస రాజ్యం. కాని, ఫ్రాన్స్ అనామ్‌పై కన్నువేసింది. టియన్‌ట్సిన్ సంధి తరువాత, అనామ్, టాన్‌కింగ్, చైనా నైరుతి రాష్ట్రాలపై ఫ్రాన్స్ కోరిక పెరిగింది.

కాంబోడియాలో ఫ్రాన్స్ ఒక రక్షక స్థావరాన్ని ఏర్పాటుచేసి, కొచ్చిన్-చైనాలోని కొన్ని రాష్ట్రాలను తన పరం చేయమని ఫ్రాన్స్ అనామ్‌ను బలవంత పెట్టింది. ఆ విధంగా, ఫ్రాన్స్ కొచ్చిన్-చైనాలో పూర్తి సార్వభౌమధికారపు హక్కును, టాన్‌కింగ్ గుండా యూనాన్‌కు వాణిజ్యపు హక్కును, అతి ప్రాదేశిక హక్కులు (Extra-territorial rights) మరి ఇతర ప్రయోజనాలను అనామ్‌నుండి సంపాదించింది.

ఫ్రెంచివారి శీఘ్ర పురోగతిని చైనా ఇష్టపడలేదు. ఎర్రనది (Red River) మార్గాన్ని బంధించి, తన అధికారాన్ని మరోసారి సుస్థిరం చేసుకోవాలని, చైనా ప్రయత్నించింది. అనామ్, టాన్‌కింగ్, సరిహద్దులతో, చైనా-ఫ్రెంచి సైన్యాలమధ్య ఇది మరో పోరాటానికి దారితీసింది. ఫ్రాన్స్‌కు తాను సరియైన జోడికాదని చైనా తెలుసుకొని, సంప్రదింపులు ప్రారంభించింది.

ఫ్రెంచి సైన్యాధ్యక్షుడు ఫోర్నియర్‌తో, చైనా తరఫున లి-హంగ్-చాంగ్ ఒక సంధిపై సంతకం చేసాడు. లీ-ఫర్నియర్ ఒప్పందం, దేశ నైరుతి సరిహద్దుపై చైనా సార్వభౌమత్వాన్ని గుర్తించింది. ఫ్రాన్స్ ఆ ప్రాంతనుండి తన సైనిక ఉపసంహరణకు అంగీకరించింది. ప్రతిఫలంగా, ఆనామ్‌పై ఫ్రెంచివారి రక్షణను చైనా అంగీకరించింది.

ఫ్రాన్స్, చైనానుండి 250 మిలియన్ ఫ్రాంకులను, నష్టపరిహారంగా డిమాండ్ చేస్తే, చైనా దానిని తిరస్కరించినందువల్ల, ప్రకటితంకాని మరో యుద్ధానికి దారితీసింది. ఫ్రెంచి సైన్యాలు లాంగ్‌సన్‌వద్ద ఓడిపోవడం వల్ల, 1885లో టియన్‌ట్సిన్ సంధిపై ఫ్రాన్స్ సంతకం చేసింది. ఈ సంధి, లీ-ఫర్నియర్ ఒడంబడికను ధృవపరిచింది. నష్టపరిహారం రద్దుచేయబడింది. పెస్కడోర్స్ తిరిగి చైనాకు వచ్చింది.

II.1 బర్లింగ్‌హామ్ రాయబారపు ప్రాధాన్యతను రాయుము?

2. చెఫూ ఒడంబడిక వల్ల చైనా బ్రిటిష్ వారికిచ్చిన సామంత రాష్ట్రమేది?

## 6.7 సంగ్రహంగా

1. చైనా ఆధునీకరణ యత్నాల్లో మొదట్లో 19వ శతాబ్దపు మధ్య భాగంలో సైనిక, నౌకాదళ ఆధునికీకరణ, పాశ్చాత్య విద్యా, పాశ్చాత్య న్యాయ విధానాలతో బాటు పారిశ్రామికరణలను చేపట్టారు.
2. 1867 బర్లింగ్‌హాం రాయబారంవల్ల చైనా అమెరికాల మధ్య ఒడంబడిక జరిగింది. దీనివల్ల చైనా కూలీలు అమెరికాకు వలసవెళ్ళే అంగీకారం కుదిరింది. అమెరికన్లు చైనాలో మత ప్రచారం చేసుకునే స్వేచ్ఛను పొందారు.
3. 1876 చెఫూ ఒడంబడిక వల్ల చైనా బ్రిటన్‌కు చాలా ప్రాంతాలను ఇవ్వవలసి వచ్చింది. చైనా అధికమైన నష్టపరిహారం చెల్లించడంతోబాటు కొత్తగా 6 రేవులను బ్రిటిష్ వారికై తెరువవలసి వచ్చింది.
4. లిఫూనర్ ఒడంబడిక 1884లో చైనా-ఫ్రెంచివారి మధ్య జరిగింది. దీని ద్వారా చైనా అన్నా ఫ్రెంచివారి రక్షణ ప్రాంతంగా గుర్తించింది. ఫ్రెంచివారు చైనా దక్షిణ-పశ్చిమ సరిహద్దుల పై చైనా సర్వోన్నతాధికారాన్ని అంగీకరించారు.

BRAOU

## 6.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. ఫెంగ్-క్యుయొ-ఫెన్ మరియు సెంగ్‌య్యు-ఇసెన్, చైనా మేధావులు. పాశ్చాత్యీకరణను సమర్థించిన వారిలో ముఖ్యులు.

2. తొలి పారిశ్రామికీకరణ యత్నాల్లో చైనాకు కావలసిన ఆయుధాలను స్వదేశంలో ఉత్పత్తి చేయడం ముఖ్యమైందని భావించారు. 1872లో చైనాలో నివర్తకులు, (స్టీం నావిగేషన్ కంపెని) స్థాపించి పారిశ్రామికీకరణంలో ప్రధాన పాత్రనిర్వహించారు.

II. 1. బర్లింగ్‌హాం రాయబారం చైనాకు ఎంతో ప్రాముఖ్యమైంది - దీనివల్ల విదేశాలతో దౌత్యసంబంధాలేర్పడి, పరస్పర సహాయసహకారాలు లభించాయి - ఇది చైనా సమైక్యతను కాపాడింది.

2. బర్మా.

ఈ రెంటి మధ్య స్పర్ధలకు కారణం, కొరియా. కొరియా మూలంగా జరిగిన ఘర్షణ, యుద్ధానికి దారితీసింది. ఇది "మహాబలుడు-మరుగుజ్జు"కు మధ్య జరిగిన పోరాటం లాంటిది.

మొదటినుండి, చైనా శక్తివంతమైన దేశం. అది జపాన్‌ను చాలా తక్కువగా ఒక సామంత రాజ్యంగా చూస్తుండేది. కాని, 19వ శతాబ్దం రెండో దశలో, జపాన్ తన బలాన్ని సంఘటితం చేసుకోటం ప్రారంభించిన తర్వాత, పరిస్థితి తారుమారయింది. తన అంతరంగిక సమస్యలనుండి బైట పడిన తరువాత, జపాన్ చైనా వైపు పురోగమించడం మొదలుపెట్టింది. ఆత్మవిశ్వాసంగల జపాన్, పాశ్చాత్య దేశాలలాగా, చైనాలో విశేషాధికారాలు సంపాదించడానికి ప్రయత్నించింది. మేజి పునఃస్థాపన తరువాత, జపాన్ ఎన్నో సంస్కరణల ద్వారా, తన ఇంటిని చక్కబెట్టుకొని, పాశ్చాత్య పద్ధతులను నేర్చుకొని, వాటిని తన ప్రయోజనాలకు ఉపయోగించుకోవటం ప్రారంభించింది. చైనా సామ్రాజ్యం దీనికి విరుద్ధంగా, బాగా కుదించబడి, దేశం అలజడి పాలయింది. పాశ్చాత్య సాంకేతిక విజ్ఞానం, యుద్ధపద్ధతులు, చైనాకు సరిపడలేదు. సంపర్క విధానంవల్ల చైనా పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి బలైంది.

అయినా, చైనా జపాన్‌కు ప్రత్యేక ఆదరాభిమానాలు (most favoured nation treatment) ఇవ్వటం కాని, దేశంలో స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు ఇవ్వడానికిగాని, ఇష్టపడలేదు.

## 7.2 చైనా-జపాన్ దేశాల మధ్య మామూలు సంబంధాలు-లూషూ దీవులలో ఘర్షణ

మొదట్లో, జపాన్‌తో వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకోడానికి, చైనా ఇష్టపడలేదు. కాని, జపాన్, చైనాతో స్నేహపూర్వకమైన వాణిజ్యసంబంధాల ఏర్పాటుకోసం, ఒక రాయబారాన్ని పంపించింది. కొన్ని సంప్రదింపుల తరువాత, 1871లో టియన్‌ట్సిన్ వద్ద, ఒక సంధి జరిగింది. ఈ సంధి చైనా, జపాన్ రాజ్యాలకు పరస్పర అతి ప్రాదేశిక హక్కుల (Extra-territorial rights) నిచ్చింది. పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలపంథాలో, జపాన్‌కూడా కయ్యానికి కాలుదువ్వే పాత్ర వహించడంవల్ల, రెండు దేశాలమధ్య సంబంధాలు బెడిసికొట్టాయి.

చైనా-జపాన్ దేశాలమధ్య, మొదటిపోరాటం 1874లో లూషూ దీవుల మూలంగా, ప్రారంభమైంది. ఓడ ప్రమాదంలో, ఫార్మోసా తీరం చేరుకొన్న లూషూ వాసులు చంపబడ్డారు. జపాన్ లూషూ దీవులపై తన ఆధిపత్యాన్ని ప్రకటించుకొని, వారి మరణానికి ప్రతిఫలాన్ని, చైనా నుండి డిమాండ్ చేసింది. దీవులపై జపాన్ ఆధిపత్యానికి అసమ్మతి తెలుపుతూ, దీవులను తనకు స్వాధీనపరచమని, చైనా, జపాన్‌ను అడిగింది. అత్యాసతో జపాన్, చైనాపైకి తన సైన్యాన్ని పంపింది కాని, బ్రిటన్ సరియైన సమయంలో కల్పించుకోవడంవల్ల, వైరం తప్పింది. బ్రిటిష్ ప్రతినిధి సర్ థామస్ వేడ్ వివాదాన్ని పరిష్కరించడం వలన ఒక ఒప్పందం కుదిరింది. జపాన్‌కు కొంత నష్టపరిహారాన్ని చెల్లించడానికి, చైనా అంగీకరించింది. లూషూ దీవులు జపాన్‌వేనని, ఈ ఒప్పందం దృఢపరిచింది.

## 7.3 యుద్ధ కారణాలు

చైనా-జపాన్ దేశాలమధ్య పోరాటానికి అసలు కారణం, కొరియా.

కొరియా 'ఉదయపు ప్రశాంత భూమి' (Land of Morning Calm).

కొరియా ద్వీపకల్పం, భౌగోళికంగా చైనా-జపాన్ దేశాలమధ్య, ఉంది. మంచూరియా నుండి, యాలూనది కొరియాను, వేరుచేస్తుంది, కొరియా ఆగ్నేయభాగం జపాన్‌ను దగ్గరగా, సముద్రంలోనికి చొచ్చుకుని ఉంటుంది. ఇలాంటి భౌగోళిక పరిస్థితి వలన, పన్నెండు శతాబ్దాలుగా, కొరియా, చైనాతో

BRAOU

సంబంధాలు కలిగివుంది. ఆ విధంగా కొరియా చరిత్ర, తన పొరుగు దేశాలయిన చైనా-జపాన్‌లతో, ముడిపడిపోయింది.

కొరియాకు సుదీర్ఘమయిన, ప్రాచీన నాగరికత ఉంది. దీనిని 'రుషి రాజ్యం' (hermit kingdom) అని, పిలిచేవారు. తగాదాల ప్రపంచంలో, ఒక రుషిరాజ్యం, ఎంతోకాలం, తన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం సాధ్యంకాదు. చైనా సార్వభౌమాధికారాన్ని, కొరియా అంగీకరించి, దానికి కొంత కప్పం చెల్లించవలసి వచ్చింది.

## 7.3.2 జపాన్ ఉద్దేశాలు

కొరియాపై జపాన్ ఆసక్తికి, మూడు కారణాలున్నాయి. 1) ఉత్తర కొరియా సరిహద్దులో, వ్లాడివాస్టక్ వద్ద, రష్యా ఒక పెద్ద నౌకాశ్రయాన్ని నెలకొల్పింది. రష్యా తనను తటాలుగా ముట్టడించడానికి వీలుగా, కొరియాను ఉపయోగించుకుంటుందని, జపాన్ భయం. దానిని తప్పించుకోవాలని జపాన్, కొరియాపై ఆధిపత్యాన్ని కోరింది.

2) మేజి చక్రవర్తి పునరుద్ధరించబడిన తరువాత, జపాన్‌కు కాంక్ష పెరిగింది. ఒక సామ్రాజ్యవాద దేశం కావాలని, జపాన్ కోరిక. అది సామ్రాజ్యపు కలలు కన్నది. తమ సామ్రాజ్యవాద కాంక్షను నెరవేర్చుకోవడానికి, జపాన్ పాలకులు కొరియాపై పడ్డారు.

3) పెరిగిపోతున్న తన జనాభాను సర్దుబాటు చేయడానికి, జపాన్, కొరియాను ఒక సాధనం (Out let) గా పొందాలని, ఆలోచించింది. జపాన్ వస్తువులకు, కొరియాను ఒక మంచి మార్కెట్‌గా ఉపయోగించుకోవచ్చును. ఆ విధంగా కొరియాపై జపాన్‌కు ఆర్థికపరమయిన ఉద్దేశాలున్నాయి.

19 శతాబ్దం చివరి అర్థభాగంలో, కొరియాపై పెరిగిపోతున్న రష్యా ఆసక్తిని చూసి, జపాన్ కలవరపడింది. కొరియాలో తన సార్వభౌమాధికారాన్ని స్థాపించాలని, రష్యా కోరింది. ఆనస్ లోయలో రష్యా తన పరిస్థితిని సంఘటితం చేసుకోవడం, జపాన్‌ను మరింత కలవరపెట్టింది. ఆ విధంగా కొరియాపై, జపాన్, చైనా, రష్యా దేశాలకు ఆశలున్నాయి.

కొరియా స్వతంత్రంగా ఉంటే, జపాన్ పట్టించుకోదు. కాని, రష్యాలాంటి శక్తివంతమైన దేశాధిపత్యంలో కొరియా ఉంటే, అది జపాన్‌శాంతి, సమగ్రతలకు చాలా అపాయాన్ని కల్గిస్తుంది. అది 'జపాన్ గుండెలోకి గురిపెట్టబడిన తుపాకి' వలె ఉంటుంది.

తన అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోని చైనా నుండి, కొరియా క్రమక్రమంగా వేరు కాసాగింది. చైనాయొక్క నామమాత్రపు అజమాయిషీని, అవకాశంగా తీసుకొని, 1876లో జపాన్ కొరియాతో 'క్వింగా' సంధిని చేసుకొన్నది. ఈ సంధి ప్రకారం, కొరియాలో జపాన్ స్వేచ్ఛా రేవును, అతి ప్రాదేశిక హక్కులకు (Extra-territorial rights) సంపాదించింది. కొరియా, ఒక స్వతంత్ర సార్వభౌమాధికారం గల దేశంగా, ప్రత్యేకంగా ఉదహరించబడింది.

కొరియాపై జపాన్ కాంక్షను గుర్తించిన టియన్‌ట్సిన్ రాజప్రతినిది లీ-హంగ్-చాంగ్, జపాన్ కుట్రను ఎదుర్కోవడానికి, పాశ్చాత్యదేశాలతో ఒప్పందాలు చేసుకోవలసిందిగా, కొరియా రాజుకు సలహా ఇచ్చాడు. కొన్ని పాశ్చాత్య రాజ్యాలతో కొరియా చాలా ఒప్పందాలను చేసుకున్నది. ఈ కొత్త పరిణామం జపాన్‌కు ఇష్టంలేదు. తన ఉద్దేశం నెరవేర్చుకోవడానికి, కొరియాలో జపాన్ అలజడిని సృష్టించింది. తన ఆధిపత్యాన్ని గట్టిపరచుకోవడానికి, చైనా యువాన్-శైవి కొరియాకు పంపించింది. కొరియాలో జపాన్ వ్యతిరేకభావాన్ని వ్యాపింపజేయడంలో, అతడు కృతకృత్యుడయ్యాడు.

కోపోద్రేక్తులైన కొరియాలోని జపానీయులు, కొరియా అభివృద్ధివాదుల (Progressives)ను, తమ

BRAOU

ఉద్దేశాల ప్రచారానికి, పరికరాలుగా ఉపయోగించుకున్నారు. పాత వ్యవస్థకు నాయకుడైన లైఉన్ కున్, దీనిని ఎదుర్కొన్నాడు. చైనా, జపాన్ దేశాలు సాయుధ సంఘర్షణకు సిద్ధపడేటట్లుగా, పరిస్థితి విషమించింది. కాని చివరకు, కొరియా కోసం, అటు జపాన్ కాని, ఇటు చైనా కాని, యుద్ధానికి సిద్ధంగా లేవు.

### 7.3.3 లీ-ఇటో ఒడంబడిక

ప్రఖ్యాతి గాంచిన జపాన్ రాజనీతిజ్ఞుడు కౌంట్ (Count Ito) లీ-ఇటో ఒడంబడికపై సంతకం చేయడానికి, 1885 లో పెకింగ్ వెళ్ళాడు. ఈ ఒప్పందం ప్రకారం రెండు దేశాలు, నాలుగు నెలల లోపులో తమ సైన్యాలను, కొరియానుండి ఉపసంహరించుకోవడానికి, అంగీకరించాయి.

ఒకరినొకరు ముందుగా తెలియబర్చుకోకుండా, కొరియా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోరాదని కూడా, వారు అంగీకరించారు. ఈ ఒప్పందం, కొరియాపై చైనా అజమాయిషీని తగ్గించింది.

### 7.3.4 లాజరఫ్, ట్రాన్స్ సైబీరియా రైలు మార్గానికి రష్యా డిమాండ్

ఈ ఒప్పందం జరిగిన ఒక దశాబ్దానికి, చైనా జపాన్ దేశాల మధ్య సంబంధాలు ఇంకా తగ్గుతూ వచ్చాయి. యుద్ధమేఘాలు అల్లుకోవడం మొదలుపెట్టాయి.

తన సైనిక సహాయానికి ప్రతిఫలంగా, రష్యా కొరియా నుండి లాజరఫ్ రేవును డిమాండ్ చేసింది. ఇది రష్యాకు మంచులేని నౌకాయుద్ధానికి పునాదినిస్తుంది. రష్యా అప్పటికే ట్రాన్స్, సైబీరియా రైలు మార్గాన్ని నిర్మించింది. తన రక్షణను దెబ్బకొట్టేదిగా జపాన్ దీనంతటినీ భావించింది.

### 7.3.5 జపాన్ ఆర్థిక ఆసక్తి

కొరియా బియ్యాన్ని మిగులుగా పండించే దేశం. తన అవసరాలు పెరుగుతున్న దృష్ట్యా బియ్యం ఎగుమతిని నిషేధించింది. పెరుగుతున్న తన జనాభా ఆహారపు అవసరాలు తీర్చడానికి, జపాన్‌కు బియ్యం అవసరం. కొరియా 40% దిగుమతులపై అజమాయిషీ చేస్తూ, జపాన్ నౌకావాణిజ్యంపై, ఆసక్తిని పెంచుకొన్నది. అందువల్ల కొరియాను, తన ప్రత్యేకప్రతిపత్తి (Sphere of Interest) క్రిందకు తీసుకురావాలని కోరుకున్నది.

### I మీ అవగాహన పరీక్షించుకోండి

1. జపాన్ చైనాపై ఆధిపత్యాన్ని ఎందుకు కోరింది.
2. లీ-ఇటో ఒడంబడిక ముందు, చైనాజపాన్‌లు (ఉమ్మడిగా) అంగీకరించిన అంశాలెవ్వి?

### 7.3.6 చైనా, జపాన్‌లలో అంతరంగిక అలజడి

ఖండాంతర వ్యాప్తి అనే సిద్ధాంతం, మేజి పునరుద్ధరణ కార్యక్రమంలో ఒక భాగంగా ప్రచారం చేయబడింది. రాజకుమారుడు యుమాగతా, కౌంట్ ఇటో లాంటి నాయకులు, ఖండాంతర సాహసాలు చేపట్టకముందే, జపాన్ తన ఇంటిని బలపరుచుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.



BRAOU

రాజకీయ రంగంలో, ప్రధానమంత్రి అయిన కౌంట్ ఇటో ప్రతిష్టను కోల్పోయి, ప్రతిపక్ష పార్టీల దృష్టిని మరల్చడానికి, వీలైతే ఒక విదేశీ యుద్ధంలో పాల్గొనేటట్లు చేయడానికి ప్రయత్నించాడు.

అప్పటికే చాలా పోగొట్టుకున్న చైనా, కొరియాపై తన చట్టబద్ధమైన హక్కుల్ని వొదులుకోడానికి సిద్ధపడలేదు. దర్బార్‌లో తన హోదాను, పలుకుబడిని పెంచుకోవడానికి లీ- హంగ్-చాంగ్ కూడా యుద్ధం లేపే మొగ్గాడు. లీ-ఇటో ఒడంబడిక రెండు వైపుల వారిని సంతృప్తిపరచలేదు. దానిని కాలరాయడానికి యుద్ధం తప్పదు.

పాశ్చాత్య దేశాల మధ్య అధికార పెనుగులాట కారణంగా, కొరియాపై ఆజమాయిషీ పెంచు కోటానికి, జపాన్ హడావిడి పడింది.

### 7.3.7 తక్షణ కారణం - తోంఘక్ తిరుగుబాటు

కొరియాలో తలెత్తిన తోంఘక్ అనే ఒక తిరుగుబాటు, చైనా-జపాన్ యుద్ధానికి సన్నిహిత కారణం. ఇది యధాతధస్థితి స్వభావం ఉన్న, ఒక మత ఉద్యమం. తరవాత అది ఒక రాజకీయ మలుపుకు తిరిగింది. లంచగొండులైన ఉద్యోగులను కొల్లగొట్టాలని, అది డిమాండ్ చేసింది. ప్రధాన విప్లవకారుడైన కిమ్-ఒక్ కుయిన్. (Kim-Ok-Kuin) హత్య, అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇలాంటి రాజకీయ సంక్షోభం, కొరియా అంతరంగిక పరిస్థితులకేకాక, సరిహద్దు దేశాలకు కూడా అపాయం అని, జపాన్ భావించింది. పైగా, కొరియాలోని ఈ అలజడి జపాన్, చైనా దేశాలకంటె శక్తివంతమైన దేశాలను ప్రత్యక్ష జోక్యానికి ఆహ్వానించినట్లయింది.

హింసతో కూడిన ఈ తిరుగుబాటును కొరియా ప్రభుత్వం అణచివేయలేక చైనా సహాయాన్ని అర్థించింది. దాని అభ్యర్థన లీ-ఇటో ఒడంబడిక ప్రకారం, చైనా తన సైన్యాన్ని కొరియాకు పంపిం చింది. జపాన్ కూడా తన సైన్యాన్ని పంపింది. ఈ రెండు సైన్యాలు, కొరియాకు చేరుకోకముందే, తిరుగుబాటు అణచివేయబడింది. రెండు సైన్యాలను ఉపసంహరించుకోమని, కొరియా ప్రభుత్వం అడిగింది. ఉపసంహరించుకోడంలో వారు ఒక ఒప్పందానికి రాలేకపోయారు. కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టమని, జపాన్ కొరియా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసింది. కాని, ఇందుకు చైనాను మాత్రం ఒప్పించలేకపోయింది.

## 7.4 యుద్ధక్రమం - చైనా ఓటమి

జూలై 23న జపాన్ సైన్యం హఠాత్తుగా సియోల్‌లో ప్రవేశించింది. వారు రాజభవనంలో రాజుని బంధించి, దేశాన్నుండి చైనా సైన్యాన్ని తరిమివేయడానికి, జపాన్ సైన్యానికి అధికారం ఇవ్వమంటూ, ఒక ఒప్పందంపై సంతకం చేయమని, రాజును బలవంతపెట్టారు. ఆ విధంగా, చైనా-జపాన్ యుద్ధం ప్రారంభమైంది.

జపాన్ సియోల్‌ను ఆక్రమించింది. చైనా సైన్యాన్ని ప్యాంగ్ యాంగ్ యుద్ధంలో, ఓడించింది. యూలూనది మీదుగా, మంచూరియాకు రోడ్డుమార్గం తెరవబడింది. ఆర్థర్ రేవువద్ద చైనా నౌకస్థావ రాన్ని భూమార్గం, సముద్రమార్గాలగుండా ముట్టడించింది. చైనా నౌకాదళం సర్వనాశనం అయింది. భరించలేని అవమానంతో, నౌకాదళాధిపతి అడ్మిరల్ టింగ్ ఆత్మహత్య చేసుకున్నాడు.

యాంగ్‌ట్సె నదికి దక్షిణంగానున్న ప్రజలు, లీ-హంగ్-చాంగ్‌తో సహకరించలేదు. యుద్ధాన్ని, లీ యొక్క వ్యక్తిగత వ్యవహారంగా భావించారు. పోరులో పాల్గొనటానికి వారు నిరాకరించారు. విదేశీ జోక్యం కోసం, లీ ఎదురు చూసాడు. శాంతి స్థాపనలో తనతో చేతులు కలపవలసిందిగా, బ్రిటన్‌చేసిన

ప్రతిపాదనను, అమెరికా, జర్మనీ దేశాలు త్రోసిపుచ్చాయి. అంతర్గత చైనాపై జపాన్ దండయాత్ర చేసే సమయానికి, మంచూ ప్రభుత్వం శాంతిని కోరింది. దీని ప్రకారం, జపాన్‌తో శాంతి సంధిని చేసుకురమ్మని, లీ-హుంగ్-చాంగ్‌ని పంపించింది. యుద్ధాన్ని ముగించిన, షిమొనోసేకి సంధి ఏప్రిల్ 17, 1895న జరిగింది.

ఈ యుద్ధఫలితం మొత్తం ప్రపంచాన్ని ఆశ్చర్యపరచింది. చైనాకు అంతులేని జనశక్తి మరియు వనరులున్నాయి. కాని, అది జపాన్‌చేత ఘోరంగా ఓడించబడ్డది. జపాన్ యొక్క సుశిక్షిత సైన్యాలు, దాని ఆధునిక యుద్ధ ఆయుధాలు, భూమిమీద మరియు సముద్రంమీద దాని ధైర్యవంతమైన నాయకత్వం, మరియు దాని యుద్ధతంత్రం, అది చైనామీద అద్భుత విజయాన్ని పొందేటట్లు చేశాయి.

## 7.5 షిమొనోసేకి సంధి, 1895

కొరియాకు ఎదురుగా ఉన్న, జపాన్ ప్రవేశ ఓడరేవు పేరు, షిమొనోసేకి, విజయాన్ని పొందిన జపాన్, షరుతులు విధించి నాయకత్వ పాత్ర వహించింది. అందులో ముఖ్యమైన అంశాలు ఇవి:

1. కొరియా పూర్తి స్వాతంత్ర్యాన్ని చైనా గుర్తించింది.
2. చైనా, ఆర్థర్ రేవుతో సహా, దక్షిణ మంచూరియాలో, లియావోటుంగ్ ద్వీపకల్పం, పెస్కడోర్స్, ఫార్మోసాలను జపాన్‌కు అప్పగించింది.
3. చైనా భరించలేనంత యుద్ధనష్టపరిహారం. 200 మిలియన్ల టేల్స్‌ను, జపాన్‌కు చెల్లించాలి. ఈ నష్టపరిహారం చెల్లించేంత వరకు సీహైవై రాష్ట్రం జపాన్ ఆధీనంలో ఉంటుంది.
4. విదేశ వర్తకానికి, నాలుగు కొత్త ఓడరేవులను-షాస్సి, చుంగ్‌కింగ్ సూచౌ, హాంగ్‌చౌ-చైనా తెరచింది.
5. చైనా జపాన్ దేశాల మధ్య జరిగిన ముందటి సంధులన్నిటిని, ఈ సంధి రద్దుచేసింది.
6. జపాన్‌కు అతిప్రాదేశిక హక్కులు ఇవ్వడానికి, అత్యంత ఆదరాభిమానాలు గల దేశంగా భావించడానికి, చైనా అంగీకరించింది.
7. చైనా వాణిజ్యరేవులలో వర్తకం, పరిశ్రమలు కొనసాగించడానికి, జపాన్‌కు స్వేచ్ఛలభించింది.
8. చైనాలో ఉత్పత్తి అయిన జపాన్ వస్తువులపై, పన్నులు విరమించబడ్డాయి.
9. కస్టమ్స్ సుంకం చెల్లించిన పిదప, జపాన్ అన్ని రకాల యంత్రాలను స్వేచ్ఛగా చైనాకు పంపడానికి అంగీకారం కుదిరింది.

లియోటుంగ్ ద్వీపకల్పాన్ని జపాన్‌కు ఇచ్చివేయడం, సంధిలో ఒక అవమానకరమైన అంశం. ఇది "పెకింగ్‌వైపు గురిపెట్టబడిన పిస్టల్" వలె వుంది. ఇది మంచూరియాకు 200 మైళ్ళ దూరంలోనే ఉండి, పాలకవంశం యొక్క నివాసస్థానాన్ని భయపెట్టేటట్లుగా ఉంది. ఇది ఒక విదేశీ రాజ్యాన్ని పెకింగ్ దగ్గరకు చేర్చింది.

యుద్ధంలో నష్టపోయిన చైనా విభజన పేరుతో భయపెట్టింది. ఆ ద్వీపకల్పం జపాన్‌చేతిలో ఉండటం తూర్పు ఆసియాలో శాంతికి భంగం వాటిల్లుతుందన్న వాదనపై, అదనపు నష్టపరిహారం తీసుకొని, దానికి బదులు లియోవోటుంగ్‌ను చైనాకు ఇచ్చివేయవలసిందిగా, జపాన్‌ను ఫ్రాన్స్, జర్మనీ దేశాలు ఒత్తిడిచేశాయి. ఇది జపాన్‌కు ఎంతో ఆగ్రహాన్ని కల్గించింది.

BRAOU

## 7.6 యుద్ధ ఫలితాలు

చైనా-జపాన్ యుద్ధం, షిమొనోసేకి సంధి తూర్పు ఆసియా చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచాయి.

యుద్ధఫలితం, చైనా బలహీనతను బయటపెట్టింది. చైనా సమగ్రతను విచ్ఛిన్నం చేయటానికి దారితీసింది. ఇది మంచూ వంశపు పునాదులనే కదలించి వేసింది. పాలకులు అప్రతిష్ఠపాలై, చిన్నదేశమైన జపాన్‌నుండి కూడా చైనాను రక్షించలేకపోయారు.

యుద్ధం తర్వాత, తూర్పు ఆసియాలోని పొరుగు రాజ్యాలతో కూడా, చైనా సంబంధాలు పాశ్చాత్య సంధి సూత్రాలమీద, అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం నిర్దేశించబడ్డాయి.

సార్వభౌమ రాజ్యంగా స్వతంత్రతను నిలుపుకోవడానికి, దేశాన్ని బలపరచడానికి, పాశ్చాత్య పద్ధతులు, ఆధునాతన ఆయుధాలను ప్రవేశపెట్టాలని చైనీయులు చాలా తీవ్రంగా ఆలోచించారు.

కొరియా, పెస్కడోర్స్‌ను పోగొట్టుకోవడం, దైవరాజ్యపు అంచులను ఇంకా కుదించినట్లయింది.

ఈ విజయం జపాన్‌కు కొత్తశక్తిని, తిరుగులేని విశ్వాసాన్ని కల్గించింది. ఆధునిక యుద్ధపద్ధతులు, జాతి దృఢ నిశ్చయం, చైనాకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో జపాన్ విజయానికి మూలకారణం.

చైనా చెల్లించిన యుద్ధనష్టపరిహారాన్ని, జపాన్ తన సైనిక, నౌకాశక్తిని పెంచుకోవడానికి పూర్తిగా వినియోగించింది.

ఫలితంగా, రాబోయే కొద్ది సంవత్సరాలలో నౌకాశక్తిలో ఒక ప్రబలమైన దేశంగా తయారై, రష్యా యుద్ధనౌకలనే ఓడించింది.

యుద్ధనష్టపరిహారం, చైనా జాతి దివాళాను శీఘ్రతరం చేసింది. దాని అవసరాలకు విదేశీయుల నుండి ద్రవ్యాన్ని అడుక్కొనేటట్లు చేసింది.

ఈ సంధి, జపాన్ దౌత్యవేత్తలు, సైనికాధికారులమధ్య, ఒక తాజా పోరాటాన్ని లేవదీసింది. లియావోటుంగ్ ఆక్రమణ ద్వారా సైన్యం సంపాదించిన దానిని, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్య ఒత్తిడి వలన, జపాన్ దౌత్యవేత్తలు వాటిని తిరిగి అప్పగించవలసి వచ్చింది. ఈ విధంగా, ప్రభుత్వం దౌత్యరంగంలో ఓడిపోయింది. ఇది దేశంలో సైనిక నాయకులు తల ఎత్తడానికి దారితీసింది.

జపాన్ మొదటి విజయం, ఒక తూర్పుదేశమైన జపాన్, ఒక పశ్చిమ దేశమైన ఇంగ్లాండ్‌ల మధ్య మైత్రికి దారితీసింది.

రష్యా, ఫ్రాన్స్, జర్మనీ-త్రిరాజ్యాల జోక్యం వలన లియావోటుంగ్ ద్వీపకల్పాన్ని, రష్యాకు కోల్పోయిన తర్వాత, రష్యా, జపాన్ దేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

జపాన్ విజృంభణ, ఐరోపా దేశాల దురాక్రమణ చర్యలను అదుపు చేసింది. ఆసియాలో తమ అధికారాన్ని సవాలుచేసే ఒక కొత్త నక్షత్రం, తూర్పు రాజకీయ దిక్చక్రం మీద పొడచూపిందని, పాశ్చాత్య రాజ్యాలు తెలుసుకున్నాయి.

జపాన్ శక్తిని, పాశ్చాత్య రాజ్యాలు గుర్తించాయి. పది సంవత్సరాలలో జపాన్ బలమైన రష్యాను ఎదుర్కొన్నప్పుడు ఇది నిరూపించబడినది. జపాన్ జాతీయ, అంతర్జాతీయ పలుకుబడిని, ఈ యుద్ధం పెంచింది. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి శక్తివంతమైన ఐరోపా దేశాలతో సరిసమాన హోదాలో, జపాన్ పాల్గొనేటట్లు చేసింది. "జాతీయ రాజ్యాల సమాజంలో ఒక పయోజిన సభ్య

BRAOU

# భాగం - 8 : సదుపాయాలు, ప్రభావమండలాలు

విషయక్రమం


8.0 లక్ష్యాలు
8.1 పరిచయం
8.2 చైనా జపాన్ యుద్ధ ప్రభావం
8.3 సదుపాయాలకై పోరాటం
 8.3.1 రష్యాకు సదుపాయాలు
 8.3.2 ఫ్రాన్స్ కు సదుపాయాలు
 8.3.3 జర్మనీకి సదుపాయాలు
 8.3.4 బ్రిటన్‌కు సదుపాయాలు
 8.3.5 జపాన్‌కు సదుపాయాలు
 8.3.6 ఫలించని ఇటలీ ప్రయత్నం
8.4 ప్రభావ మండలాలు(Spheres of Influence)
8.5 అమెరికా సంయుక్త రాష్ట్రాలు
8.6 1899 తలుపుతెరచి ఉంచేవిధానం
8.7 హే ప్రతిపాదనలు
8.8 "తలుపు తెరిచి ఉంచే విధానం" ఫలితాలు
8.9 సంగ్రహంగా
8.10 మీ అవగాహన పరిక్షించుకోండి-జవాబులు
8.11 పరీక్ష నమూనా ప్రశ్నలు
8.12 ఉపయుక్త గ్రంథాలు


B R A O U

## 8.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1 "సదుపాయాలకై పోరాటం" అనే భావానికి అర్థం తెలిపి, ఈ యుద్ధాల ద్వారా చైనాలో ఐరోపారాజ్యాల వారు పొందిన సదుపాయాలను వివరించగలగాలి.

2 "తలుపు తెరిచి ఉంచేవిధానం" అంతర్యాలను దాని ఫలితాలను విశ్లేషించగలగాలి.

## 8.1 పరిచయం

ఈ పాఠంలో, పాశ్చాత్య దేశాలు అధిక సదుపాయాలు, ప్రభావ మండలాల (Spheres of ifluence) ను సంపాదించి, చైనాను ఏ విధంగా దోపిడీ చేశాయో, వివరించబడింది. తన ప్రయోజనాలను కాపాడుకొనే ప్రయత్నంలోను, చైనా సమగ్రతా, స్వాతంత్ర్యాలను కాపాడటం కోసం, అమెరికా సంయుక్త రాష్ట్రాలు "తలుపు తెరచి ఉంచే సిద్ధాంతం" (Doctrine of Open Door) ను ప్రకటించింది. ఆ సిద్ధాంతం కూడా దీనిలో వివరించబడింది.

3) తన ప్రభావ మండలాలలో, ఏ దేశం ఐనా, ఓడ రేవులపై రావలసిన బాకీలు, రైల్వే చార్జీల విషయంలో మిగతాదేశాలకు వ్యతిరేకంగా భేదం చూపరాదు.

4) సుంకాల వసూళ్ళలో చైనా ప్రభుత్వం భాధ్యతను ఇది నొక్కి చెప్పింది. తద్వారా, విదేశ వర్తకంపై చైనా అజమాయిషీ నిర్వహించబడాలి.

5) ఏ దేశ ప్రభావ మండలంలో ఉన్నా, ఓడరేవులలో ప్రవేశించిన అన్ని ఓడలపైనా చార్జీలు సమానంగా ఉండాలి. చాలా పాశ్చాత్యరాజ్యాలు, ఈ ప్రతిపాదనలను అంగీకరించాయి.

ఈ విధంగా చైనా భూభాగాల, పాలనా యంత్రాంగ సమగ్రతను, రక్షించడంలో, అమెరికా సహకరించింది. బాక్సర్ ఉద్యమ సమీపకాలంలో, చైనాపై విదేశీయుల ఒత్తిడిని తగ్గించడానికి, హె రెండో పత్రాన్ని జారీచేశాడు. ఈ పత్రంలో కూడా, చైనా భూభాగ సమగ్రతను సమర్ధించాడు.

## 8.8 తలుపు తెరచిఉంచే విధానం, ఫలితాలు, ప్రభావం

చైనా అంతటా వాణిజ్య శ్రద్ధ ఉన్న బ్రిటన్, తలుపు తెరచి ఉంచే విధానాన్ని ఆహ్వానించింది రష్యా తప్ప, అన్ని ఐరోపారాజ్యాలూ, ఈ విధానాన్ని అంగీకరించాయి. ఓడరేవుల సుంకాలు, రైలు చార్జీలసమానత్వాన్ని రష్యా అంగీకరించలేదు. ఈ విషయంలో అది నిశ్శబ్దంగా ఉండిపోయింది. పాశ్చాత్యసైనిక దురాక్రమణను, ఈ ప్రతిపాదన అదుపులో ఉంచింది. విదేశీయులు కొన్ని రహస్య పరమైన కారణాలవలన, ప్రతిపాదనల అంగీకారానికి హద్దు పెట్టినప్పటికి, చైనాలో తన ఆర్థికమైన శ్రద్ధల వలన, ఈ ప్రతిపాదనలను అన్ని దేశాలు అంగీకరించాలని, అమెరికా ప్రకటించింది. కొన్ని దేశాలు, వీటిని మనస్ఫూర్తిగా అమలు పరచలేదు. కొన్ని సమాధానాలు "స్పష్టంగా తప్పించుకొనే" టట్లున్నాయి.

ఈ విధాన ప్రకటనలో, అమెరికాకు, ఎలాంటి ఆదర్శంలేదు. అమెరికా వాణిజ్యఆసక్తుల చుట్టూ, ఈ సిద్ధాంతం పరిభ్రమించింది; కానీ, చైనా సమగ్రతా, స్వాతంత్ర్యాల పరిరక్షణకోసం కాదు. చైనాలో పాశ్చాత్య రాజ్యాల ప్రభావ మండలాలను కూడా అమెరికా వ్యతిరేకించలేదు. "హె సూత్రాలను విదేశీయుల అంగీకారం. మొదటి దశలో ఉన్న చైనా విభజన ఉద్యమ వృద్ధిని, తాత్కాలికంగా, అదుపు చేసింది.

చైనా హఠాత్ విభజనను, ఈ విధానం ఆపుచేసింది. కాని, దీని వలన చైనా, భౌతికంగా ఎలాంటి లాభం పొందలేదు. ఐరోపా దేశాలు పరస్పర సహకారంతో, చైనాను అంతర్జాతీయ దోపిడికి గురిచేయడం, తగ్గకుండా కొనసాగుతూనేఉంది. ఈ విధానాన్ని అంగీకరించినప్పటికీ, చాలా దేశాలు, కొత్త సదుపాయలకోసం ఒత్తిడిచేస్తూ, వారి డిమాండ్లను విస్తృత పరచుకోవడం కొనసాగిస్తూనే ఉన్నాయి. చైనా పరిస్థితి అంతులేని అగాధం లోనికి దిగజారిపోయింది.

19 వ శతాబ్దం మొదట్లో ఉన్నతదేశమైన చైనా, తాను 'మ్లేచ్ఛులు' గా పరిగణించే పాశ్చాత్య వర్తకులకు, షరతులను డిక్టేట్ చేసేది. కాని శతాబ్దం అంతం నాటికి ఐరోపావారి తమ ఆర్థిక సామ్రాజ్యవాద, చేత చైనాను కట్టిపడేసి, ఆ దేశ అదృష్ట, దురదృష్టాలను నిర్ణయించారు.

## II మీ అవగాహన పరిక్షించుకోండి

1) "తలుపు తెరిచిఉంచే విధానం" అనగానేమి?



BRAOU

2) "తలుపు తెరిచిఉంచే విధానం" చైనా కు ఏ విధంగా లాభించింది.?

## 8.9 సంగ్రహంగా

1. 1899 లో, సదుపాయాలకై జరిపిన పోరాటాల్లో పాశ్చాత్యరాజ్యాలు విజయాన్ని సాధించి, చైనా యందలి వివిధ ప్రాంతాల్లో, రాజకీయ ఆర్థిక సదుపాయాలను సాధించాయి. ప్రతి పాశ్చాత్య రాజ్యం చైనాలో తన ప్రభావ మండలాలను ఏర్పరుకొంది.

2. "తలుపు తెరిచిఉంచె విధానం" దీన్ని అమెరికా సంయుక్తరాష్ట్రాల సెక్రటరీ "హే" ఆరంభించారు. ఇది చైనా ప్రాదేశిక సమగ్రతను కాపాడడానికై నిర్దేశించబడింది. ఇది అమెరికా ఆర్థిక ప్రయోజనాలు కాపాడుటకై తోడ్పడింది.

3. "తలుపు తెరిచిఉంచె విధానం" చైనా దేశపు సమగ్రతను రక్షించి అది ముక్కలు చెక్కలు కాకుండా కాపాడింది. ఐతే దీని ప్రయోజనం చైనాకు ఏలాటి మేలు కలిగించలేదు. చైనాదేశాన్ని ఆర్థికంగా బలహీన పరిచి దాన్ని ఆర్థికంగా దోపిడి చేయుటానికి ఐరోపారాజ్యాల వారందరు కల సికట్టుగా ప్రవర్తించారు. ఈ విధానాన్ని అంగీకరించినప్పటికి చైనా లో వారు అవలంభించిన దోపిడి విధానం చైనా ను బలహీనపరిచింది.

## 8.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

1. "సదుపాయ మండలాలు" అనగా, పాశ్చాత్యులకు చైనాలో ప్రత్యేకసదుపాయాలు కలిగించిన ప్రాంతాలు-

2. "సదుపాయలకై పోరాటం" అనగా పాశ్చాత్యదేశాల వారు, రాజకీయ, ఆర్థికసదుపాయాలను కలిగించాలని చైనాపై ఒత్తిడి కలిగించడం-

3. "తలుపు తెరిచిఉంచు విధానం" అనగా ఐరోపారాజ్యాలవారందరికి, వ్యాపారవాణిజ్యాల్లోకి, సమానావకాశాలు సమానస్థాయిని కల్పించడం

4. "తలుపు తెరిచిఉంచు విధానం" వల్ల చైనా దేశపు ప్రాదేశిక సమైక్యత రక్షించబడింది. ఐరోపా దేశాలు చైనా భూభాగాన్ని తమలో తాము పంచుకోకుండా కాపాడటంజరిగింది. అందువల్ల ఈ విధానం చైనా దేశ సమగ్రతను రక్షించింది.

## 8.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయుండి.**

1. 1895 చైనా-జపాన్ యుద్ధానికి ముందు నెలకొనిన చైనా-జపాన్ సంభంధాలను చర్చించుము.
2. 1895 చైనా-జపాన్ యుద్ధ కారణాలను క్లుప్తంగా పేర్కొనుము.
3. 1995 చైనా-జపాన్ యుద్ధ ఫలితాలెవ్వి?
4. 'తలుపు తెరిచి వుంచే విధాన' (Open Door Policy) ఉద్దేశ్యాలను విశ్లేషించుము.

BRAOU

5. 'ప్రభావ మండలాల' (Spheres of influence) స్థాపన, చైనాపై వేసిన ప్రభావాన్ని వర్ణించండి.

6. 1899 'తలుపు తెరిచివుంచే విధాన' మరియు హే ప్రతిపాదనల అర్థాన్ని, లోతుపాతులను పరిశీలించండి.

**II. దిగువ ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. కొరియాపై జపాన్ ఎందుకు ఆసక్తిని చూపింది?
2. 1895 చైనా-జపాన్ యుద్ధ తక్షణ కారణం గురించి వ్రాయుము.
3. 1895 చైనా-జపాన్ యుద్ధ క్రమాన్ని (course) సమీక్షించిండి.
4. షిమోనొసేకి సంధి అంశాలను తెలుపుము.
5. 1895 తర్వాత ఏర్పడిన చైనా-రష్యా సంబంధాలను సమీక్షించండి.
6. 1895 తర్వాత చైనా-జర్మనీ మధ్యగల సంబంధాలను తెలుపండి.
7. 1895 షిమోనొసేకి సంధి తర్వాత, ఫ్రాన్స్ చైనా నుండి ఏ సదుపాయాలను పొందింది?
8. చైనా-జపాన్ యుద్ధం తర్వాత సంభవించిన, 'చైనాకోసం పెనుగులాట' (Scramble for China) నుండి బ్రిటన్ ఎట్లు లాభాన్ని పొందింది?

## 8.12 ఉపయుక్త గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Edward H. Scheper | : | *Ancient China (Life time books, New York)* |
| 2. | Gupta R.S | : | *History of Modern China* |
| 3. | Immanual C.Y. Hsu | : | *The Rise of Modern China* |
| 4. | Paul H. Clyde | : | *The Far East* |
| 5. | Paul H. Clyde & Burton F. Beers | : | *The Far East* |
| 6. | Sivkumar & Saroj Jain | : | *History of Far East in Modern Times* |
| 7. | Vinacke H.M | : | *A History of the Far East in Modern Times* |


BRAOU

– శ్రీమతి లక్ష్మీతులసి

BRAOU

# ఖండం-III చైనాలో జాతీయత

ఈ ఖండంలో 9,10,11 భాగాలున్నాయి. చైనాలో జాతీయ భావం ప్రజ్వరిల్లడం వల్ల ఆ దేశంలో వందరోజుల సంస్కరణలు, బాక్సర్ తిరుగుబాటు, చివరికి 1911 విప్లవం ఏర్పడ్డాయి. వాటిని గురించి ఈ ఖండంలో చర్చించారు.

భాగం 9 : వందరోజుల సంస్కరణ
భాగం 10 : బాక్సర్ తిరుగుబాటు
భాగం 11 : 1911 చైనా విప్లవం

B R A O U

Dr. BRAOU LIBRARY
Acc. No: CM-0466
Class No: 900
చరిత్ర

BRAOU

# భాగం 9 : వందరోజుల సంస్కరణ

9.0 లక్ష్యాలు
9.1 పరిచయం
9.2 ఆధునికీకరణ కారణాలు
9.3 సంస్కరణ నాయకులు
9.3.1 డా. సన్-యాట్-సేన్
9.3.2 కాంగ్-యు-వాయ
9.3.3 చాంగ్-చిన్-టుంగ్
9.4 సంస్కరణలలో క్వాంగ్-సు చక్రవర్తి శ్రద్ధ
9.5 సంస్కరణలు - విద్య - పరిపాలన - సైన్యసంబంధమైనవి
9.6 సంస్కరణోద్యమానికి వ్యతిరేకత
9.7 సంస్కరణోద్యమ విఫలతకు కారణాలు
9.8 ఉద్యమ ప్రాముఖ్యత
9.9 సంగ్రహంగా
9.10 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
9.11 పరీక్ష నమూనా ప్రశ్నలు
9.12 ఉపయుక్తగ్రంథాలు

## 9.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. వందరోజుల సంస్కరణోద్యమ, కారణాలను విశ్లేషించగలగాలి.
2. ఈ ఉద్యమనాయకులను గూర్చి వివరించగలగాలి.
3. వందరోజుల సంస్కరణోద్యమకాలంలో, జరిగిన సంస్కరణలను విమర్శనాత్మకంగా వివరించగలగాలి.
4. విప్లవ వైఫల్యకారణాలను విమర్శనాత్మకంగా వివరించగలగాలి.
5. సంస్కరణోద్యమ ప్రాముఖ్యతను అంచనా వేయగలగాలి.

## 9.1 పరిచయం

1898, కొందరు యువచైనా సంస్కర్తలు, దేశాన్ని విదేశీయుల దోపిడీ బారినుండి కాపాడి, దాని రాజకీయ సమగ్రతను రక్షించడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేశారు. ఈ సంస్కరణలు పాశ్చాత్య విద్యచే ప్రభావితమయినాయి. ఇవి చైనా సంస్కృతి, సంప్రదాయాలపై ఆధారితమై పాశ్చాత్య పద్ధతి యందలి ఉత్తమ విధానాలను అవలంబించాయి. నాటి యువచక్రవర్తి జెయు-చ్యాంన్ (క్వాంగిసు) సంస్కరణోద్యమాని బలపరిచాడు. తన సహాయాన్ని అందించాడు. పాఠంలో వందరోజులలో జరిగిన సంస్కరణలను వివరించడం జరిగింది. సంస్కరణల విఫలత, కారణాలు, మరియు సంస్కరణోద్యమ నాయకుల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.

## 9.2 ఆధునికీకరణకు కారణాలు

చైనా సమాజానికి, క్రైస్తవ మిషనరీలు కొత్త బలాన్ని, కొత్త భావాలను చేకూర్చారు. ఒక

దేశం మరో దేశానికి రాయబారులను, దౌత్యవేత్తలను పంపుకోవడం వలన, చైనా ఒంటరితనం సమాప్తమైంది. విదేశాలకు వెళ్ళిన విద్యార్థులు, విదేశ సంస్కృతిని నేర్చుకోవడం, మెచ్చుకోవడం ప్రారంభించారు.

ఛిన్నమైన, విషాదకరమైన జీవితాన్ని గడుపుతున్న చైనీయులు, విదేశవర్తకులు, చైనా ఓడరేవుల్లో, గడుపుతున్న విలాస జీవితాన్ని చూసి, ఆకర్షితులయ్యారు.

చైనా సైనికశక్తి పాశ్చాత్యదేశాల చేతిలో ఓడిపోవడం, చైనీయుల కండ్లను తెరిపించింది. ఐరోపా వారి యుద్ధరీతులు, ఆధునిక పరికరాలు వారిలో జ్ఞానోదయాన్ని కలిగించాయి.

అన్ని రంగాలలో ఆధునికీకరణ చెందవలసిన అవసరాన్ని, చైనా గుర్తించింది. సంస్కరణలను ప్రవేశపెడితేనే, ఆధునికీకరణకు వీలవుతుందని గ్రహించింది. 1895లో, జపాన్ చేతిలో చైనా ఓడిపోయిన తరువాత, ఆధునికీకరణ ఒత్తిడి ఇంకా ఎక్కువైంది. జపానీయులు, పాశ్చాత్యపద్ధతులను అలవరుచుకోవడమే, చైనాపై విజయం పొందడానికి ముఖ్యకారణమని, చైనీయుల నమ్మకం. ఇవన్నీ 1895లో సంస్కరణా ప్రయత్నానికి దారితీసాయి.

## 9.3 సంస్కరణ నాయకులు.

చైనా ప్రాచీన సంస్థలను ఆధునికీకరణ చేయవలసిన అవసరాన్ని, సాంప్రదాయబద్ధమైన ప్రభుత్వాన్ని పునర్నిర్మించాలని, చైనీయుల దృక్పథాన్ని మార్చాలని, విద్యావేత్తలైన చాలామంది చైనీయులు నొక్కి చెప్పారు.

### 9.3.1 డా. సన్-యాట్-సేన్

కాంటన్ తీవ్రవాది - డా. సన్-యట్-సేన్ పాశ్చాత్య రీతిలో విద్యావిధానాన్ని పెంపొందించాలని, భూమిని సరిగా సాగుచేయాలని, పారిశ్రామిక వస్తువులను సమర్థవంతంగా ఉత్పత్తి చేయాలని, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని, ఉద్బోధించాడు. ఈ సంస్కరణలను త్రోసిపుచ్చినప్పుడు, సన్ విప్లవం లేవదీయడానికి ప్రయత్నించి, విఫలుడై, దేశాన్ని విడిచి పారిపోవలసివచ్చింది.

### 9.3.2 కాంగ్-యు-వీ

సంస్కరణల నాయకులలో, మరొక ముఖ్యమైనవాడు, కాంగ్-యు-వి 'నవీనజ్ఞాని' (Modern Sage). ఇతడు 1858లో క్వాంగ్‌టుంగ్‌లో జన్మించాడు. దృఢమైన వ్యక్తిత్వం, నిస్సందేహమైన సామర్థ్యం కలవాడు. అతడు ఆధునాతన, సాంప్రదాయ మిళితమైన భావాలు కలవాడు. 'అమోఘ ఐక్యత' (Grand Union) అనే గ్రంథంలో, అతడు తీవ్రవాదాన్ని, విప్లవాత్మక భావాలను, చైనీయులను సాంప్రదాయ ఆలోచనా సరళిలో చెప్పాడు.

కాంగ్, మంచూలను విదేశీయులుగా భావించలేదు. రాజ్యాంగబద్ధ రాజరిక స్థాపన క్రమక్రమంగా జరగాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని, వెంటనే సంస్కరించాలని వాదించాడు. ప్రజలకు సరిపడే సంపదను, రక్షణను కల్పించడం, ప్రభుత్వ కార్యాలలో ప్రజలు పాల్గొనేటట్లు చేయడం, ఆధునిక ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

కాంగ్, అన్ని రంగాలలో సమగ్రమైన ఆధునికీకరణకు, పిలుపునిచ్చాడు. ప్రజానీకానికి సంస్కరణల అవసరాన్ని బోధించడానికి, పెకింగ్‌లో ఒక సంస్కరణ సంఘాన్ని స్థాపించాడు. అతడు పాశ్చాత్యీకరణకు పట్టుబట్టిన సాహసి. చక్రవర్తిని ప్రభావితుడిని చేసాడు. చక్రవర్తి క్వాంగ్-సు నిర్మాణాల శాఖకు

దిగువ కార్యదర్శి (Under Secretary) గా కాంగ్‌ను నియమించాడు. జూన్ 1898లో 'వందరోజుల సంస్కరణ' అనేది ప్రారంభమైంది. రాజకీయ విషయాలపై సంపుటాలుగా వ్రాసిన, సమర్థులైన, చైనా రచయితలలో మిక్కిలి ప్రసిద్ధుడైన లియాంగ్-చి-చావ్, కాంగ్ యొక్క ముఖ్య శిష్యుడు.

### 9.3.3 చాంగ్-చి-టుంగ్

"లెర్న్" (Learn) అనే గ్రంథాన్ని వ్రాసిన యాంగ్‌ట్జె రాజప్రతినిధి, చాంగ్-చి-తుంగ్ లాంటి అధికారులు, కొంతమంది ఉండేవారు. "మూలసూత్రాల పఠనమే చైనీయ చదువుల ఉద్దేశం, ఆచరణాత్మకమైన ఉపయోగమే, పాశ్చాత్య చదువుల ఉద్దేశం" అనేది ఆ గ్రంథంలోని ముఖ్యవిషయం.

మరొక రాజప్రతినిధి, ల్యు-కున్-ఇ, పాశ్చాత్య దేశాలను సందర్శించిన తరువాత, మంచూలకు వ్యతిరేకంగా వ్రాశాడు.

## 9.4 సంస్కరణలో చక్రవర్తి క్వాంగ్-సు శ్రద్ధ

చైనాలో, 1860లో, సియన్‌ఫెంగ్ చక్రవర్తి మరణానంతరం, త్సు-సి రాణి, అసలైన పరిపాలకురాలయింది. అధికారంలో కొనసాగడానికి అల్పవయస్కులను (minors) ఒకరి తరువాత ఒకరిని చైనా సింహాసనంపై కూర్చోపెట్టి, తానే రాజ్యపాలన కొనసాగించింది. 18 75లో, క్వాంగ్-సు అనే మరో పిన్నవయస్కుడిని సింహాసనంపై నిలిపింది.

1898లో క్వాంగ్-సు యుక్తవయస్కుడై, ప్రభుత్వ అజమాయిషీని తన చేతిలోనికి తీసుకొన్నాడు. త్సు-సి 'ముసలి బుద్ధ', వేసవి రాజభవనానికి, ఏకాంతవాసానికి వెళ్ళిపోయింది. కాని, రాజస్థానంలో నున్న ఉత్తరపార్టీ, ఆమె నాయకత్వంకోసం ఎదురు చూస్తూ, రాజప్రతినిధి (Regency) పదవిని చేబట్టమని, ఆమెను ఆహ్వానించారు.

చక్రవర్తి ప్రధానగురువు - వెంగ్ నాయకత్వంలో, దక్షిణాత్యులు చక్రవర్తిని సమర్థించారు. రాజదర్బారు, రాజధాని, కుట్రలకు, కుతంత్రాలకు ముఖ్యస్థావరమయ్యెను. వారిలో దక్షిణాత్యులు ముందంజ వేశారు. రాజకుమారుడు కుంగ్ మరణం, రెండు పార్టీలమీద ఒక పెద్ద నియంత్రణా ప్రభావాన్ని లేకుండా చేసింది.

## 9.5 సంస్కరణలు - విద్య, పరిపాలన, సైన్య సంబంధమైనవి

కాంగ్ భావాల వలన ప్రభావితుడైన యువచక్రవర్తి, సంస్కరణల కార్యక్రమాన్ని చేపట్టాడు. "పాశ్చాత్యులు మనకంటె తెలివైనవారు, వారు పరిపాలనా పద్ధతి ఫలితంగా, సంపదను, సౌఖ్యాన్ని, దీర్ఘాయువును పొందగల్గారని" చక్రవర్తి అన్నాడు. 1898 వేసవిలో, ఎన్నో శాసనాలను, జారీచేసి, 'వందరోజుల సంస్కరణ' కు ప్రారంభోత్సవం చేశాడు. జూన్ 24 నుండి సెప్టెంబర్ 9 మధ్యకాలంలో, కాంగ్-యు-నీ తయారుచేసిన శాసనాలను, ప్రవాహవేగంతో జారీచేసారు. సంస్కరణ శాసనాలు విద్య, పరిశ్రమ, సైన్యం, పరిపాలనకు సంబంధించినవి.

1) ఇందులో ఐదు శాసనాలు, ప్రాచీన విద్యావిధానానికి వ్యతిరేకంగా జారీ చేయబడ్డాయి.

2) అభివృద్ధి భావాలుగల యువకులకు, ప్రత్యేక స్థానాన్నిచ్చారు. పాశ్చాత్య విజ్ఞానాన్ని అలవరుచుకోడానికి, ఉన్నతోద్యోగులను విదేశాలకు వెళ్ళేందుకు ప్రోత్సహించారు.

3) పెకింగ్‌లో ఒక కేంద్ర విశ్వవిద్యాలయం, పెద్దపట్టణాలలో ఎన్నో కళాశాలలు, పాఠశాలలు, నెలకొల్పబడాలి.

4) పాశ్చాత్య సిద్ధాంతాల బోధనకు వివిధ ఐరోపా భాషలలోని పుస్తకాలను తర్జుమా చేయాలి.

5) పాత పరీక్షాపద్ధతిని, రద్దుచేశారు. ఆర్థికశాస్త్రం, ప్రకృతి శాస్త్రాలు, చరిత్ర, ఐదు పెద్దఖండాల సంస్థలు, ప్రభుత్వాల గురించి చదువుకోడానికి, ప్రోత్సహించారు. ఆ విధంగా రాజ్యసంబంధమైన పరీక్షా పద్ధతి పూర్తిగా మారిపోయింది.

6) పాశ్చాత్య సైనిక వ్యవస్థను, పరికరాలను ప్రవేశపెట్టాలి. నిర్బంధ సైనిక విధానం ద్వారా, జాతీయ సైన్యాన్ని నిర్మించాలి.

7) రాజపత్రాన్ని ప్రచురించి, దేశం అంతటా పంచడానికి నిర్ణయించారు.

8) కేంద్రం, రాష్ట్రాలు, దగ్గరకావడానికి, రాజధానిని దేశంలోని మిగతా ప్రాంతాలతో కలపడానికి, రవాణా సౌకర్యాలను కల్పించాలి.

9) న్యాయస్థానాలలో సంస్కరణలు, చట్టాల ప్రచురణాధికారాన్ని ప్రవేశపెట్టాలి.

10) ప్రభుత్వంలో అధికంగా ఉన్న ఉద్యోగస్థానాలను రద్దు చేయాలి.

11) రచయితలకు, కొత్తవిషయాలను కనుగొనేవారికి, ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం జరిగింది.

12) దేశంలో ప్రతి పౌరునకు, విజ్ఞాపన చేసుకునే హక్కు ఇవ్వబడింది.

13) ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా పునర్నిర్మించాలి. వ్యవసాయం, వాణిజ్యం లాంటి కొత్త శాఖలను నెలకొల్పాలి.

---

**I. మీ అవగాహన పరీక్షించుకోండి**

---

1. 1895లో చైనా, జపాన్‌తో ఓటమి పొందడం ఈ సంస్కరణోద్యమాన్ని ఏవిధంగా ప్రభావితం చేసింది.
2. రాజప్రతినిధి చాంగ్-చిన్-మంగ్ ముఖ్య ఆశయాలెవ్వి?

---

## 9.6 సంస్కరణోద్యమానికి వ్యతిరేకత

---

ఆగస్టు 30వ శాసనం, మంచూ పెద్దలకు ఉద్యోగావకాశాలను రద్దుచేసింది. ఇది వారి తీవ్రమైన నిరసనను రెచ్చగొట్టింది. ఆరు మంత్రిత్వశాఖలలో పనిచేసే ప్రభుత్వోద్యోగులను తొలగించడం, వారిని ప్రత్యక్షంగా దెబ్బకొట్టినట్లయింది. ఇది వారికి తిరుగులేని దెబ్బ. పాలకవర్గ ప్రయోజనాలను సంరక్షించుకోడానికి, జోక్యం చేసుకోవలసిందిగా, వారు త్సు-సి రాణికి, విన్నవించుకొన్నారు. ప్రత్యర్థుల తీవ్రతను కూడగట్టుకొనేంతవరకు, త్సు-సి రాణి వేచి చూస్తుంది.

వారి సంస్కరణలను పరిరక్షించుకోడానికి, సంస్కర్తలు, సైనికాధికారి జింగ్‌లుని, పంపి, ఆమెను నిర్బంధించడానికి ప్రయత్నించారు. అతడు రాణికి బంధువు సంస్కర్తలపై కఠిన చర్యలను తీసుకోవాలని, ఆమె నిర్ణయించుకొన్నది. కొరియాలో చైనా రాజప్రతినిధి-యువాన్-షికై యొక్క సహకారంతో, ఆమె చక్రవర్తిని నిర్బంధించింది. దీనితో, కేంద్రపరిపాలనా యంత్రాంగమంతా, రాణి ఆధీనంలోనికి వచ్చింది.



B R A O U

## 8.2 చైనా-జపాన్ యుద్ధ ప్రభావం

1894-95 చైనా-జపాన్ యుద్ధంలో ఓటమి, తూర్పు ఆసియాలో చైనా-జపాన్‌ల పరస్పర స్థానాలను, తలక్రిందులు చేసింది. యుద్ధానికి ముందు, పాశ్చాత్యరాజ్యాలు చైనా యొక్క వాస్తవ శక్తికంటే, బహిర్గతంకాని శక్తినే ఎక్కువగా గౌరవించేవి, యుద్ధం తరువాత, చైనా గౌరవం తగ్గింది.

షిమొనోసేకి సంధి ప్రకారం, చైనా జపాన్‌కు ఎక్కువ యుద్ధ నష్టపరిహారాన్ని చెల్లించాని. దేశం లోని లంచగొండితనం, దుష్పరిపాలన, ధనాగారాన్ని ఖాళీ చేసింది. తన విధులు నిర్వర్తించడానికి కూడా, చైనా విదేశాలనుండి రుణాలు చేయవలసి వచ్చింది.

పరిస్థితిని మరింత దిగజార్చి, చైనా ఆర్థిక వనరులపై విదేశీయుల అజమాయిషీని ఒక క్రొత్త పంథాలో ప్రారంభించింది.

తూర్పు ఆసియా చరిత్రలో, చైనా-జపాన్ యుద్ధం సుదీర్ఘమైన ఫలితాలు నిచ్చింది. 1. జపాన్ సామ్రాజ్యవాదానికి; 2. పాతపద్ధతులపై చైనా తిరుగుబాటుకు; 3. తూర్పు ఆసియాలో రష్యా దురాశకు; 4. పోటీకి బదులుగా సహకరించుకోవడానికి, పాశ్చాత్య దేశాలు చేసిన ప్రయత్నానికి, దారితీసింది.

## 8.3 సదుపాయాలకై పోరాటం

### 8.3.1 రష్యా సదుపాయాలు

చైనా అప్పు ఇవ్వడంవలన, రష్యా, ట్రాన్స్-సైబీరియా రైలుమార్గ నిర్మాణానికి, మరియు మంచూరియా మీదుగా చైనా-తూర్పు రైలు మార్గ నిర్మాణానికి, చైనా నుండి అనుమతిని సంపాదించింది. జపాన్‌కు యుద్ధ నష్టపరిహారం చెల్లించిన దానికి బదులుగా, రష్యా, జపాన్ బ్యాంకును స్థాపించడానికి, రష్యాకు చైనా అనుమతి నిచ్చింది. చైనాలో కొన్ని గనులు సదుపాయాలను కూడా సంపాదించింది. అమూర్ నదికి ఉత్తర ఒడ్డున ఉన్న భూభాగం, ఐగున్ సంధి ద్వారా, రష్యాకు లభించింది. 1860 నాటికి, "ఉస్సూరి" ఉత్తర భాగం దీనికి చేకూరింది. రష్యా వర్తకులకు మంగోల్ సరిహద్దులు తెరవబడ్డాయి. రష్యా, వ్లాడివోస్టక్ కోటను నిర్మించింది. ట్రాన్స్-సైబీరియా రైలు మార్గ పథకం. "చైనాలో శాంతియుతంగా చొచ్చుకొనే" విధాన ప్రారంభానికి గుర్తు.

BRAOU

### 8.3.2 ఫ్రాన్స్‌కు సదుపాయాలు

చైనా ఆర్థిక ఇబ్బందులను, రష్యా, ఫ్రాన్స్ దేశాలు రెండూ తమ స్వంత లాభానికి ఉపయోగించుకొన్నాయి. ఫ్రాన్స్ "సదుపాయాల పోరాటాన్ని" హఠాత్తుగా ప్రారంభించింది. ఫ్రాన్స్ ఆక్రమించిన టాన్‌కింగ్‌కు, చైనాకు మధ్య సరిహద్దులు, ఫ్రాన్స్‌కు సానుకూలంగా మార్చబడ్డాయి. ఫ్రెంచి ఇండో-చైనా నుండి యునాన్‌లోనికి, రైలు మార్గాల పొడిగింపుకు ఫ్రాన్స్‌కు హక్కు ఇవ్వబడింది. 99 సంవత్సరాల కౌలుకు, క్వాంగ్ చౌన్, సంపాదించింది. మరి ఏ ఇతర దేశానికి, హవాయ్‌ని, కౌలుకు ఇవ్వనని, చైనా అంగీకరించింది. యూనాన్, క్వాంగ్‌టుంగ్ బొగ్గు గనులను తన స్వప్రయోజనాల కుపయోగించుకోవడానికి హక్కును సంపాదించింది.

### 8.3.3 జర్మనీకి సదుపాయాలు

సదుపాయాల పోరాటాన్ని మొదట ఫ్రాన్స్ 1845 లో ప్రారంభించినప్పటికీ, దానిని రష్యా జర్మ

సీదేశాలు, చురుకుగా కొనసాగించాయి. రెండో విలియమ్ చక్రవర్తి క్రింద జర్మనీ, "సూర్యునిపై ఒక స్థానం" (a place in the Sun) కోసం డిమాండ్ చేసింది. చైనాలో అడుగుపెట్టాలని, ఆతృతపడింది. త్రిరాజ్య కూటమిలోని తన ఇద్దరు భాగస్తులు చైనాలో పురోగమించడం, జర్మనీని మరింత కలవరపెట్టింది.

షాంటుంగ్‌లో ఇద్దరు జర్మనీ మత ప్రచారకుల హత్య, చైనాలో జర్మనీ జోక్యానికి ఒక అవకాశాన్నిచ్చింది. నష్టపరిహారంగా, 99 సంవత్సరాలు ట్సింగ్ టావోను, కియాచౌ ఓడరేవును కౌలుకు పొంది, కౌలు ప్రాంతంలో పూర్తిఅధికారాన్ని సంపాదించింది. తటస్థ ప్రాంతాలలో, తన సైన్యం స్వేచ్ఛగా ప్రయాణించేసే హక్కును పొందింది. షాంటుంగ్‌లో రైలుమార్గ నిర్మాణపు హక్కు, షాంటుంగ్‌కు పదిమైళ్ళలోపు ఉన్న గనులు నుండి బొగ్గును తీసేందుకు అనుమతిలాంటి, వర్తక, ఆర్థికప్రయోజనాలను సంపాదించింది. ఉద్రేకపూరితమైన జర్మనీ అధికార విస్తరణ, చైనా సమగ్రతా, సార్వభౌమాధికారాలకు, అపాయాన్ని ఇంకా ఎక్కువ చేసింది.

### 8.3.4 బ్రిటన్‌కు సదుపాయాలు

ఆర్థర్ ఓడరేవు రష్యా ఆధీనంలో ఉన్నంతకాలం, వీహైవై రాష్ట్రాన్ని తనకు కౌలుకివ్వవలసిందిగా, ఇంగ్లాండు చైనాను డిమాండ్ చేసింది. హాంగ్‌కాంగ్‌కు ఎదురుగా ఉన్న ఎగువభూమిని చైనా ఇంగ్లాండ్‌కు కౌలుకిచ్చింది. యాంగ్‌ట్సె నదికి సరిహద్దులో నున్న భూభాగాలను, వేరే దేశానికి ఆధీనపరచనని, హామీ ఇచ్చింది. బర్మా సరిహద్దులను తిరిగి సరిదిద్దటానికి, అంగీకరించింది. చైనాలో బ్రిటిష్ వారి ఆధిక్యత కొనసాగేంతకాలం, నౌకావాణిజ్య సుంకాలకు (Meritime Customs) ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఒక ఆంగ్లేయుడని నియమించడానికి అంగీకరించింది.

### 8.3.5 జపాన్‌కు సదుపాయాలు

జపాన్ తన వంతుగా, ఫార్మోసాకు ఎదురుగా ఉన్న ఫకుయన్ రాష్ట్రాన్ని వేరే రాజ్యానికి ఆధీనపరచకుండా, ఒక అంగీకారంకోసం అడిగింది.

### 8.3.6 ఫలించని ఇటలీ ప్రయత్నం

చైనా పుచ్చకాయ ముక్కలు చేయడం, ఒక క్రొత్తదేశాన్ని రంగంలోకి దించింది. బలహీనమైన ఇటలీదేశం కూడా, 1899 లో, సన్‌మెన్ అఖాతంలో చైనా నౌకాశ్రయంపై హక్కును కోరింది. కాని చైనా దానిని తిరస్కరించింది.

పెకింగ్-హాన్‌కౌ రైలు మార్గ నిర్మాణానికి, బెల్జియం అవకాశాన్ని సంపాదించింది.

ఈ విధంగా, చైనాలో విదేశీయులు చొచ్చుకొని రావటం, కౌలుప్రాంతాలు సంపాదించటం, ఆధీనపరచని ప్రకటన వరకే పరిమితంకాలేదు. తమకు ఆర్థిక, ద్రవ్య, సైనికపరమైన ఆధిపత్యాన్నిచ్చే రైలుమార్గాల నిర్మాణంపై పెట్టుబడి పెట్టడానికి విదేశీయులలో పోటీ పెరిగింది.

## 8.4 ప్రభావ మండలాలు (Spheres of Influence)

చైనా దేశాన్ని "పుచ్చకాయను చెక్కేసినట్లు" చేయబోతుంటే, నిస్సహాయురాలైన చైనా ప్రభుత్వం బాధపడింది. దేశంలో కొంత భాగాన్ని ఆధీనపరచకూడదని, బలవంతంగా ఒప్పించబడ్డది. ఇది విదేశీయుల మధ్య చైనావిభజన కార్యక్రమానికి ప్రారంభం. ఆధీనపరచనున్న ప్రకటనల వలన, కౌలు ప్రాంతాల వలన, టాన్‌కింగ్-ఫ్రాన్స్‌కు; యాంగ్‌ట్సె లోయ-బ్రిటన్‌కు ఫకుయన్-జపానుకు; మంచూరియా, చైనా టర్కిస్తాన్‌లు, రష్యాకు; షాంటుంగ్-జర్మనీకి; దక్కాయి. మొదట్లో స్థిరనివాస ప్రాంతాలలాగా కాక,

ఈ కొలు ప్రాంతాలు వేరుగా, వలసలవలె ఉండేవి.

వేరుచేయబడిన ఈ ప్రత్యేక ప్రతిపత్తి ప్రాంతాలు, తర్వాత "ప్రభావ మండలాల" సిద్ధాంతానికి, దారితీసాయి. ఇది, విదేశీయుల మధ్య, దేశాన్ని విభజించుకోవడానికి వేయబడిన మొదటి అడుగే కాని, వేరుకాదు. వారివారి "ప్రభావ మండలాల" లో, ఆయా దేశాలు, ప్రత్యేక ఆర్థిక ఒనరులు, మరియు ఇతర సదుపాయాలు అనుభవించేవారు. ఆయా భూభాగాలలో వారు కొంత రాజకీయ అజమాయిషీనికూడా చలాయించేవారు. అలాంటి ఇచ్చితమైన హక్కుల స్థాపన "రక్షిత ప్రాంతాలు" (Protectorates) ఏర్పాటగుటకు దారితీసి, క్రమంగా అధికార విస్తరణ కావించాయి.

విపరీతమైన సదుపాయాలను సంపాదించిన ఐరోపా దేశాలు చైనా అతర్భాగాలపై దురాక్రమణలు జరిపారు. కాని, విదేశీ రాజ్యాలు ఒకసారి 'ప్రభావ మండలాల' ను నెలకొల్పుకొన్న తరువాత, వేరేవరు ఇతరులమండలాలలో సదుపాయాలకోసం పోటీపడకూడదని, వారు అంగీకారానికి వచ్చారు. తరవాతి దశలో, వారివారి ప్రయోజనాలను సంరక్షించుకోవడానికి, ఒకరికొకరు సహకరించుకొన్నారు. జెషువాన్, యూనాన్ లలో, ఫ్రాన్స్, బ్రిటన్‌లు అక్కడి సదుపాయాలను పంచుకోవడానికి అంగీకరించుకొన్నాయి. రైలుమార్గాలు, గనులవిషయంలో సదుపాయాలు. ఆర్థిక సామ్రాజ్య వాదాన్ని చైనా అంతర్భాగంలోనికి తీసుకు వెళ్ళింది. క్రైస్తవ మతప్రచారకుల కార్యకలాపాలు, సాంస్కృతికసామ్రాజ్యవాదాన్ని, నిరూపిస్తున్నాయి.

చైనా తన కోటలను పోగొట్టుకొన్నది. దానికి మంచి సైన్యంలేదు. దానివాణిజ్యాల, సుంకాల వసూళ్ళు, దాని ఆధీనంలో లేవు. పాశ్చాత్య ఆర్థిక సామ్రాజ్యవాద పరిధిలో, చైనా భయపెట్టబడింది. దాని ఆర్థిక స్థిరత్వానికి, అది విదేశీయులపై ఆధారపడవలసి వచ్చింది. ఈ విధంగా, ఆఫ్రికాలాగా, చైనా విభజనకు రంగం సిద్ధమైంది. "చైనా ఒక దేశం వలన కాదు. అన్ని దేశాలది" అని డా. సన్-ఎట్-సేన్ విలపించాడురు.

ఈ విధంగా చైనాను అనేక ప్రభావ మండలాలుగా విభజించ
ప్రక్రియను, వినాకె"చైనా పుచ్చకాయను కోయుటం (Cutting the Chinese melon) గా వర్ణించాడు. కాని, అప్పట్లో జరిగిన కొన్ని పరిణామాలవలన, చైనా విభజన జరగలేదు. అవి 1) తలుపు తెరచిఉంచే సిద్ధాంతం (Open Door Policy) 2) బాక్సర్ ఉద్యమం, 3) 1902 లో ఆంగ్ల-జపాన్ ఒప్పందం. ఇవి చైనాను, విభజననుండి కాపాడాయి. అంతేకాక, మహాసర్పం (dragon) లాంటి చైనా బలశక్యతను విదేశీయులు పూర్తిగా మర్చిపోలేకుండినారు.

BRAOU

## 8.5 అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రయోజనాలు

విదేశీయులు, చైనాను, తెరిచేనాటికి, కాంటన్ రేవులో బ్రిటన్ వెనక ఉంటూ, అమెరికా రెండో వాణిజ్యరాజ్యాంగా ఉండేది. అమెరికా, అంతర్యుద్ధం తరవాత, అంతరంగిక పురోభివృద్ధిమీద, శ్రద్ధ చూపింది. బైటి ప్రపంచ విషయాలకు, తన కాలాన్ని బలాన్ని వెచ్చించలేకపోయింది. తొంభై నాటికి, దేశం ఎక్కువ పారిశ్రామికాభివృద్ధిని సాధించిన తరువాత, విదేశీ మార్కెట్ల అవసరాన్ని అమెరికా గుర్తించింది.

స్పెయిన్‌తో యుద్ధంలో మునిగి ఉండటంవలన, చైనాలో సదుపాయాల కోసం పెనుగులాట జరిగేటప్పుడు, అమెరికా ఎలాంటి పాత్ర నిర్వహించలేకపోయింది. యుద్ధం తరవాత, చైనా వ్యవహారాలలో, ఎంతో శ్రద్ధను తీసుకోవటం మొదలు పెట్టింది. మిగతా ఐరోపా దేశాలలాగా, తామకూడా కొన్ని హక్కులను సంపాదించడానికి, ప్రయత్నించింది.

కాని, చైనాలో భూభాగాలను సంపాదించాలని, అమెరికాకు లేదు. ఐరోపా రాజ్యాలు చైనా విభజనకు శ్రద్ధ చూపుతున్నాయని, అమెరికా గ్రహించింది. అది, దానికి ఇష్టంలేదు. చైనా ప్రాదేశిక సమగ్రతను కాపాడటమే, అమెరికా విశాల లక్ష్యం.

ఫిలిప్పైన్స్‌ను ఆక్రమించుకొన్న తరవాత, అక్కడ అమెరికా సైన్యం ఉండటం వలన, చైనాలో అమెరికా చురుకైన పాత్రను నిర్వహించింది. సంపన్నమైన భూభాగాలన్నీ, ఐరోపావారు అప్పటికే స్వాధీనపరుచుకొన్నారు కనుక, అమెరికాకు ప్రభావ మండలాల స్థాపన ఇష్టంలేదు.

## 1. మీ అవగాహనను పరీక్షించుకోండి

1. "సదుపాయాలకై పోరాటం" అను భావానికి అర్థమేమి?
2. ప్రభావ మండలాలనగానేమి?

## 8.6 1899. తలుపు తెరిచి వుంచేవిధానం

మిగతా దేశాల ప్రయోజనాలను కించపరచకుండా, తన ప్రయోజనాలను సంరక్షించుకోవడానికి, ఇంకా సమాన అవకాశాలను అనుభవించడానికి, పటిష్టమైన పద్ధతులను వెదకాలని, అమెరికా అభిలషించింది.

అప్పటి రాజ్య కార్యదర్శి, జాన్‌హే 1899 లో 'హే సిద్ధాంతం' లేక 'తలుపుతెరచి ఉంచే విధానం' ను ప్రతిపాదించాడు. 'ప్రత్యేక ఆదరాభిమానదేశం' (most favoured nation) అనే అంశం నుండి, ఈ సిద్ధాంతం వెలువడింది. అప్పటినుండి, అమెరికా, బ్రిటన్ దేశాలు సమాన వాణిజ్య అవకాశాల కోసం పట్టుబట్టాయి.

మన్రో సిద్ధంతంలాగా, ఇది బ్రిటిష్ కార్యాలయంలో రూపకల్పన చేయబడింది. చానా కాలంవరకు, స్వేచ్ఛావ్యాపారం, ముఖ్యంగా చైనాలో అంటే బ్రిటన్‌కు ఇష్టముండేది. దేశంలో అధికారం కోసం పెనుగులాట ఉన్నప్పుడు, యాంగ్‌ట్సి లోయలో, తన అత్యున్నతాధిపత్యాన్ని సంరక్షించుకోవడంతప్ప, బ్రిటన్‌కు మరో గత్యంతరంలేదు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్‌వారి అధికారం బలహీనపడింది. ఐరోపావారు మిగతా దేశాలవారికి, చైనా తలుపులను మూసివేస్తున్నారు కనుక, చైనాను అన్ని దేశాలవారికి తెరిచి ఉంచేందుకు, అగ్రరాజ్యలను ప్రేరేపింపచేయడానికి, అమెరికాను నాయకత్వం వహించమని, ఇంగ్లండ్ కోరింది.

లండన్, పారిస్, బెర్లిన్, సెంట్‌పీటర్స్‌బర్గ్, టోకియో, రోమ్‌లలోని, తమ రాయబారులను, వారున్న దేశాల ప్రభుత్వాల నుండి, ఈ క్రింది అంశాల విషయంలో వివరణ, హామీని తీసుకోమని, హే పిలుపునిచ్చాడు.

## 8.7 హే ప్రాతిపదికలు

1) చైనాలో ప్రత్యేక ప్రతిపత్తి ప్రాంతాలు (spheres of interest), కౌలు ప్రాంతాలున్న ఐరోపా రాజ్యాలు, ఒడంబడిక రేవులలోగాని, స్థిరమైన ఆసక్తులు (vested interests) ఉన్న ప్రాంతాలలో గాని, జోక్యం చేసుకోరాదు.
2) ఒడంబడిక ప్రకారం, చైనా ఎగుమతి, దిగుమతి సుంకాలకు, వసూళ్ళను, అన్ని దేశాలు పూచీ ఇవ్వాలి.

సంస్కరణ శాసనాలన్నీ రద్దుచేయబడ్డాయి. యువచక్రవర్తి 1908లో, జైలులో మరణించాడు. కాంగ్-యు-వీ పారిపోయాడు. చాలామంది సంస్కర్తలు ఉరితీయబడ్డారు.

## 9.7 సంస్కరణోద్యమ విఫలతకు కారణం

సంస్కర్తలలో బలం, ఉత్సాహం ఉన్నప్పటికీ ఉద్యమం విఫలమైంది. దానికి ఈ క్రింది కారణా లున్నాయి.

ఈ సంధికాలంలో చైనాలో, నిపుణులైన రాజనీతిజ్ఞులు, ఉద్యోగులు కరువయ్యారు. సంస్కర్తలైన ఇద్దరు కాంగ్-యు-వీ కలలుకనే ఉత్సాహవంతుడు, చక్రవర్తి అనుభవంలేని బలహీనుడు. సంస్కరణ వ్యతిరేకులు, స్థలాన్ని కూడగట్టుకొట్టారని వారు గ్రహించలేకపోయారు. యువకుడైన చక్రవర్తిన్నకి ప్రపంచపు మనుష్యుల స్వభావం గురించి అవగాహన లేదు. తీవ్రవాదులైన అతని సలహాదారులు, ప్రభుత్వానికి కొత్తవారు.

సంస్కరణలను అమలుపరచడానికి తీసుకొన్న చర్యలను ప్రజలు అంగీకరించలేదు. క్వాంటుంగ్, పెకింగ్, కాంటన్ రాష్ట్రాల ప్రజలు మాత్రమే, వారికి మద్దతునిచ్చారు. సంస్కరణలకు ప్రజలను మానసికంగా సిద్ధపరచడంలో, సంస్కర్తలు విఫలమయ్యారు. సదాచారపరాయణులు, యథాతథస్థితువాదులైన రైతాంగం, ప్రజలు, కొత్తమార్పులను ఆహ్వానించలేదు.

ఉద్యమం, క్రిందివర్గంనుండి రావడానికి బదులు, పైవర్గం నుండి బయలుదేరింది. సంస్కరణలను మెచ్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. సంస్కరణలు మంచివికావని, ప్రతిఘటించేవారు. ప్రజలను ఒప్పించారు. విదేశీయుల ఉనికి, వారి ఇబ్బందికి మూలకారణమని వారు బోధించేవారు. 'విదేశీయులను తరిమివేయండి. కష్టాలన్నీ కడతేరతాయని' అనేది. వారి నినాదం.

అస్తవ్యస్తతకు భయపడి, వ్యాపారులు ఉద్యమాన్ని సమర్థించలేరు.

అధికపన్నుల భారంనుండి రైతులు విముక్తి పొందలేదు. కనుక, సంస్కర్తల పట్ల వారు సాను భూతిని చూపలేదు. వ్యవసాయదారులు కూడా సంస్కర్తలకో సహకరించలేదు. ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశించడానికి, అవసరమైన కొత్తవిజ్ఞానాన్ని సంపాదించడానికి, విద్యార్థులు సిద్ధంగాలేక కలవరపడ్డారు.

భూస్వాములపై, ఉన్నతవర్గంవారిపై, ఈ ఉద్యమం దెబ్బతీసింది. దేశంలో పాతుకుపోయిన సాంప్రదాయాలలో, మార్పులను వారు ఇష్టపడలేదు. భూస్వామ్య వర్గంనుండి నియమించబడిన ఉద్యోగుల ప్రయోజనాలను, ఈ సంస్కరణలు గాయపరిచాయి.

మంచూలు, రాజవంశంవారు, తమ హోదాలను కాపాడుకొనేందుకు, కలిసికట్టుగా రాణిని సమర్థించారు.

అన్నిటిని మించి, త్సు-సి రాణి అసాధారణ ధైర్యంతో తీసుకొన్న సత్వర, చురుకైన నిర్ణయాలు సంస్కర్తల సమూహాన్ని ఎత్తుకు పై ఎత్తులతో, ఎదుర్కొన్నాయి.

అలాంటి బలమైన, సంఘటితమైన వ్యతిరేకతకు, ఏ ఉద్యమమైనా, విఫలమౌతుంది. చైనాలో విదేశీయుల అతిక్రమణను అదుపు చేయడానికి, ఆధునిక పద్ధతులలో సంస్కరించి జాతిని శక్తివంతం చేయడానికి ఇది మొదటి ప్రయత్నం. చైనా తరువాతి చరిత్రలో, ఇంకా ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ఇది దారి చూపింది.

BRAOU

# భాగం 10 : బాక్సర్ తిరుగుబాటు

10.0 లక్ష్యాలు
10.1 పరిచయం
10.2 తిరుగుబాటుకు కారణాలు
10.2.1 విదేశీయ వ్యతిరేకతాభావం
10.2.2 సాంఘిక - ఆర్థిక కారణాలు
10.3 తిరుగుబాటు క్రమం
10.3.1 త్జు-సీ రాణి యుద్ధప్రకటన
10.3.2 విదేశీయ జోక్యం
10.4 బాక్సర్ ప్రోటోకాల్
10.5 విఫలతకు కారణాలు
10.6 ఫలితాలు
10.7 తిరుగుబాటు స్వభావం
10.8 సంగ్రహంగా
10.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
10.10 పరీక్ష నమూనా ప్రశ్నలు
10.11 ఉపయుక్తగ్రంథాలు

## 10.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1 బాక్సర్ తిరుగుబాటు కారణాలు తెలియజేయగలగాలి.
2 బాక్సర్ ప్రోటోకాల్ ముఖ్యాంశాలను విశ్లేషించగలగాలి.
3 తిరుగుబాటు వైఫల్యతను వివరించగాలి.
4 దాని స్వభావాన్ని వర్ణించగలగాలి.

BRAOU

## 10.1 పరిచయం

వందరోజుల సంస్కరణలను బహిష్కరించిన తరువాత, దేశ సమగ్రతను కాపాడటానికి, ఒక కొత్త ప్రయత్నం జరిగింది. దానినే 'బాక్సర్ ఉద్యమం' అంటారు. చైనానుండి విదేశీయులను తరిమివేయడమే, ఉద్యమ ముఖ్యోద్దేశం.

చైనాకు జరిగిన అవమానం, ఒడంబడిక రేవులలో విదేశీయుల తలబిరుసుతనం, ప్రయోజనాలకోసం పోటీ, కోపాన్ని రేకెత్తించే క్రైస్తవమత ప్రచారకుల కార్యకలాపాలు, అన్ని వర్గాలవారిలో విషాదాన్ని చిలికించాయి. 'విదేశీదయ్యాల'కు వ్యతిరేకంగా, రోజు రోజుకు దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి.

## 10.2 తిరుగుబాటు కారణాలు

బాక్సర్ తిరుగుబాటుకు, అంతరంగిక, బహిర్గత, కారణాలున్నాయి.

### 10.2.1 విదేశీయ వ్యతిరేకతా భావం

దేశంలో విదేశీ సంస్థలైన చైనా-రష్యా బ్యాంకు, క్రైస్తవ చర్చీలు, రైలు మార్గాలు విస్తృతమయ్యాయి. దేశంలో విదేశీయుల వలసలు పెరగడాన్ని, చైనీయులు వ్యతిరేకించారు. చైనాలో విదేశీవర్తకులకు, వారి స్వంతభవనాలు ఎన్నో ఉన్నాయి. కోటల్లాంటి ఆ భవనాలలో, వారు సుఖవంతమైన, విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుండేవారు. ఇది చైనీయులకు కన్నుకుట్టినట్లుగా ఉండేది. "విదేశీయులను నాశనం చేసి, దేశాన్ని రక్షించండి" అని అరచేవారు.

క్రైస్తవ మతప్రచారకులు దేశంలో ఉండడంకాని, స్థానిక ప్రజలను క్రైస్తవమతంలోకి మార్చడానికి వారు అవలంబిస్తున్న కార్యకలాపాలను చూసి, చైనీయులు గర్హించేవారు. క్రైస్తవమత మార్పిడీదార్లు; తాము అధికులమనీ, తమకు ప్రత్యేక సదుపాయాలు కావాలని కోరేవారు. దేశసాంప్రదాయాలను, అలవాట్లను ప్రక్కనపెట్టిన, క్రైస్తవమత ప్రచారకులు, దేశీయుల ద్వేషానికి గురయ్యారు. "వారి జీవితాలను, స్వేచ్ఛను, మతాన్ని గట్టిగా దెబ్బకొట్టిన విదేశీయులు, వారి మత మార్పిడిదార్లకు వ్యతిరేకంగానే" బాక్సర్ ఉద్యమం జరిగింది.

క్రైస్తమ మిషనరీలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, జాతివ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొని, దుర్మార్గపు పనులు సాగిస్తుండేవారు. వారు కల్పించిన జగడాన్నే, ఎవరైనా ప్రశ్నించినా, సవాలుచేసినా, ఆ తగాదాను, ఒక జాతీయసమస్యగా, తయారుచేసేవారు. ఒక మిషనరీ ప్రాణానికి బదులుగా, సదుపాయాలూ, నష్టపరిహారాలూ డిమాండ్ చేయడానికి, వారివారి ప్రభుత్వాలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేవి. ఇది చైనీయులకు భరించరానిదిగా తయారైంది.

మతాధికారులైతే, ఉద్యోగులతో వారి సంబంధాల విషయంలో న్యాయాధిపతి గౌరవాలను డిమాండ్ చేస్తూ, ఇంకొక అడుగు ముందుకు వేసేవారు. ఉద్యోగులలో, ఇది మరింత వైరాన్ని పెంచి, తెలిసి తెలియనివ్వకుండ, మత మార్పిడిదార్లను హింసిస్తూ, మతాధికార్లపై దాడి జరిపేవారు.

చైనా అంతర్భాగంలో క్రైస్తవులు, పిల్లల కండ్లని పీకించే అమానుష చర్యలకు పాల్పడేవారనే, ప్రచారం ఉండేది. అవి ఆధారాలులేని పుకార్లుమాత్రమే. కాని, అలాంటి పుకార్ల ప్రచారం, విదేశీయులపై ద్వేషం మరింత పెంచడానికి తోడయ్యింది.

క్రైస్తవ మిషనరీలపై దాడిచేసి, చైనీయులు వారిపై కక్షని వెళ్ళగ్రక్కేవారు. మరికొన్ని సదుపాయాలను, ప్రయోజనాలను సంపాదించాలని, విదేశీయులు వాటిని అవకాశంగా తీసుకొనేవారు. అది ద్వేషాన్ని ఇంకా పెంచేది.

పాశ్చాత్య దేశాలతో సంబంధ విధానానికి వ్యతిరేకంగా చేసిన పోరాటమే, బాక్సర్ ఉద్యమం. కయ్యానికి కాలుదువ్వే విదేశీయుల విధానానికి, అనుమానపు ఒడంబడిక హక్కులకోసం, ప్రయోజనాల కోసం, వారు చేసిన డిమాండ్లు, వారిపై కక్షకు మూలకారణం.

విదేశాలలో చైనీయులు అవమానానికి గురయ్యారు. చైనాలో విదేశీ వర్తకులు సుఖభోగాలు అనుభవిస్తుంటే, వారి దేశాలలో అలాంటి అనుభవాన్ని చైనీయుల కివ్వలేదు. అంతేకాక, దేశంలో జరిగిన, దుస్సంఘటనలకు క్షమాపణ చెప్తూ, చైనా, విదేశాలకు రాయబారాన్ని పంపాలి. అవమానపడిన చైనీయులు ఉద్యమకారులతో చేతులు కలిపారు.

దేశవిభజన ప్రయత్నానికి, చైనీయులు కలవరపడ్డారు. చైనాలో ఏ భూభాగంలోనైనా, కౌలు ప్రాంతాలుగా, ప్రత్యేక ప్రతిపత్తి ప్రాంతాలుగా, పాశ్చాత్యులకివ్వడం, చైనీయులు సహించలేకపోయారు. ఇది జాతీయ సమగ్రతకు గొడ్డలిపెట్టుగా వారు భావించారు.

BRAOU

అధికారం చెలాయించే ఐరోపా జాతి విధానకారణంగా, చైనా అధికారులు విదేశీయుల ప్రాణాలను, ఆస్తులను, ప్రజల ఉద్రేకాన్నుంచి కాపాడటానికి హామీ ఇవ్వలేకపోయేవారు. కియాచౌను జర్మనీవారు ఆక్రమించినప్పటికీ, మొత్తం జాతి అంతా విదేశీయులకు వ్యతిరేకంగా, అక్కడక్కడ చిందరవందరగా, ఏదో రకమైన హింసకు పాల్పడేవారు.

### 10.2.2 సాంఘిక, ఆర్థిక కారణాలు

ప్రజల సాంఘిక, మత, పారిశ్రామిక జీవితాన్ని మార్చడానికి తీవ్రతరమైన సంస్కరణలను ప్రవేశపెట్టడం, చైనీయులు హర్షించలేదు.

జపాన్‌కు యుద్ధ నష్టపరిహారం చెల్లించడానికి, ప్రజలపై విపరీతమైన పన్నులు విధించడం, ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది. నిరాశ చెందిన ప్రజలు, దోచుకోడానికి పాల్పడేవారు. బందిపోట్లు అరాచకాన్ని సృష్టించేవారు.

పంటలు పండకపోవటం, కరువుకాటకాలకు దారితీసింది. వరదలు ప్రజల అసంతృప్తిని, కష్టాలను, మరింత ఎక్కువ చేశాయి. ప్రకృతి వైపరీత్యాలు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసాయి.

చైనా, జపాన్ యుద్ధంలో దేశం ఘోరంగా ఓడిపోవడానికి కారణం, మంచూల బలహీనతకే ఆపాదించడం జరిగింది. సైనికశక్తి దెబ్బతిన్నది. మంచూల అసమర్థత, ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది.

బాక్సర్లు తెలిసీ, తెలియని గుడ్డి దేశభక్తితో ప్రేరేపితులయ్యారు. విదేశీయుల యంత్రాలను, పరిశోధనలను, "సహించరాని వారి కొత్త మతాన్ని, తాళలేనివారి ఆధిక్యధోరణి"ని తరిమివేసి, నాశనం చేయాలి. ఈ తిరుగుబాటు, భూస్వాముల పీడనవలన ఏర్పడిన దుర్భర దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని భరించలేని రైతుల వ్యతిరేకతకు ఫలితమని, M.N. రాయ్ అన్నారు.

## 10.3 తిరుగుబాటు క్రమం

BRAOU

బాక్సర్ తిరుగుబాటు హఠాత్తుగా సంభవించింది కాదు. దేశాన్ని పాశ్చాత్య ఘాతాలనుండి రక్షించడానికి, కొన్ని కొన్ని రహస్య సంఘాలేర్పడ్డాయి. 'Eight Diagram Society', 'I.H.O-chuan', 'Fists of Righteous Harmany' (న్యాయబద్ధమైన ఐకమత్యపు పిడికిళ్ళు) సంఘాలు ఇందులో ఉన్నాయి.

ఈ సంఘాలు జాతీయతా స్వభావాన్ని కలిగి, పోరాటానికి సిద్ధంగా ఉండేవి. వారు తమ పిడికిలిని మూసి ఉంచేవారు కనుక, ఆ సంఘసభ్యులను 'బాక్సర్లు' లేక ముష్టి యుద్ధం చేయువారని పిలిచేవారు. పూర్తి దేశభక్తి, ధైర్యసాహసాలు కలవాళ్ళు. పోరాడుతూ, మరణించడానికి వారు సిద్ధపడేవారు. ప్రసంగాలద్వారా, దేశమంతా కరపత్రాలు పంచడం ద్వారా, బాక్సర్లు వారి భావాలను ప్రజలలో ప్రచారం చేయుడంలో విజయాన్ని సాధించారు. ఆధునిక శతాబ్దంలో, "చైనాను అవమానం నుండి కాపాడటానికి, విదేశీయులను సముద్రం వరకు తరిమివేయుడానికి," ఈ సంఘాలలో చేరటానికి ప్రజలు ఇష్టపడేవారు.

మొదట్లో బాక్సర్లు మంచూ వ్యతిరేకులు. తరువాత వారు పాలక కుటుంబానికి వ్యతిరేకమైన విధానాన్ని మార్చుకొని, వారి కార్యక్రమాలను విదేశీయులకు వ్యతిరేకత వరకే పరిమితం చేసుకొన్నారు.

### 10.3.1 త్సు-సీ రాణి యుద్ధ ప్రకటన

సంస్కరణలను అణచివేసిన త్సు-సి రాణి, బాక్సర్ ఉద్యమానికి పరోక్షంగా మద్దతు నిచ్చింది.

సింహాసనంపట్ల ప్రజలలో పెరిగిపోతున్న అసంతృప్తిని, విదేశీయులకు వ్యతిరేకంగా మార్చడానికి, ఆమె చేసిన ప్రయత్నమే, దానికి కారణం. రెండోది. జపాన్ చేతిలో చైనా ఓటమి వలన, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లడం వలన, చైనాను శక్తివంతమైన దేశంగా తయారు చేయాలని ఆమె కోరిక.

ఉద్యమం, షాంటుంగ్‌లో ప్రారంభమై, చిహ్లి, షాన్సి, మంచూరియా, అంతర మంగోలియా లకు ప్రాకింది. త్సు-సీ మద్దతు, బాక్సర్లకు ధైర్యాన్నిచ్చి, వారి ప్రతిష్టను, బలాన్ని పెంచింది. "చింగ్ వంశాన్ని సంరక్షించి, విదేశీయులను నాశనం చేయండి", అనే నినాదాన్ని చేశారు. క్రైస్తవమత మార్పిడిదార్లను, విదేశ రాయబార కార్యాలయాలను, వారు ముట్టడించారు. వందలాది విదేశీయులను నిర్దయంగా చంపారు. జపాన్ రాయబార ఛాన్సలర్‌ను, జర్మనీ రాయబారిని పశుప్రాయంగా హత్య చేశారు. నలభై వేర స్వదేశీ క్రైస్తవులు "మండు వేసవి పిచ్చి ఉన్మాదానికి (Midsummer madness) గురై, నాశనమై ఉంటారు. వీరు రైలుమార్గాలు, టెలిఫోన్ లైన్లను, ధ్వంసం చేశారు. చర్చీలను తగులబెట్టారు.

జూన్ 21న, చైనా మహా సమితి, (Grand Council) "విదేశీ దయ్యాల"కు వ్యతిరేకంగా, సూత్ర ప్రాయంగా యుద్ధాన్ని ప్రకటించింది. దేశంలో అన్ని వేపులా, భయం నిండుకొన్నది. విప్లవకారులు ఒక విదేశీయుని తలను, ప్రజలముందు ప్రదర్శించారు. విదేశీ రాయబార కార్యాలయాలు, రష్యా-చైనా బ్యాంక్, మంటల్లో దగ్ధమయ్యాయి.

---

## I. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. బాక్సర్ తిరుగుబాటుదారులు పాశ్చాత్యులపట్ల ఎలాంటి వైఖరికలిగి ఉండేవారు?
2. త్సు-సీ రాణి బాక్సర్ తిరుగుబాటును ఎందుకు ప్రోత్సహించింది?

## 10.3.2 విదేశీయుల జోక్యం

పెరిగిపోతున్న బాక్సర్ల బలాన్ని చూసి, విదేశీయులు భీతి చెందారు. రహస్య సంఘాలన్నింటిని వెంటనే రద్దు చేయమని, వారు చక్రవర్తిని బలవంత పెట్టారు. ఆయన నుండి ప్రత్యుత్తరం సరిగా లేకపోవడం వలన, చైనాకు యుద్ధ నౌకలను పంపమని, మంత్రులు వారివారి ప్రభుత్వాలను కోరారు. ఆ విధంగా 18,000 సైనికులున్న ఏడు దేశాల అంతర్జాతీయ సైన్యం ఒకటి, ఏర్పడింది. జర్మనీ సైనికాధికారి, కౌంట్‌వాన్ వాల్డెర్‌సీ నాయకత్వంలో సైన్యం, టియన్‌ట్సిన్ నుండి పెకింగ్‌వేపు పురోగమించింది. పది రోజులలో పెకింగ్ గోడలమీద విదేశీయులు వారి జెండాలను నాటారు. అటూ, ఇటూ భయాన్ని కలిగించారు.

త్సు-సీ, క్వాంగ్-సు, మారువేషాలలో రాజధానినుండి పారిపోయారు. బాక్సర్లకు మద్దతునిచ్చే ముసుగులో, అంతర్జాతీయ సైన్యం, కక్షసాధింపు చర్యలు తీసుకొని, చైనాలో భయానక పాలనను నెలకొల్పింది.

మంచూలను ప్రతిష్టించడమా, లేక చైనాను విభజించుకోవడమా అనేది, ఇప్పుడు విదేశీయుల దయాదాక్షిణ్యాలకు వదలివేయబడింది.

విదేశీయులకు వ్యతిరేకంగా, బాక్సర్లకు మద్దతునిస్తూ, మంచూదర్బార్, యుద్ధాన్ని ప్రకటించినప్పటికీ, అది వారితో ఒకటిగా వ్యవహరించలేదు. నిజాయితీగా వారికి సహకరించలేదు. రాజవంశాన్ని సంరక్షించే ఉద్దేశంతో, జంగ్-లు, యువాన్-షి-కై లాంటి నాయకులు పట్టీనట్లుగా ఉండిపోయారు.

BRAOU

యుద్ధంలో దోచుకొన్న సంపదను పంచుకోవడంలో, పాశ్చాత్య రాజ్యాలు ఒక ఒప్పందానికి రాలేక పోయాయి. అందుకని వారు, మంచూలనే తిరిగి సింహాసనంపై అధిష్టింపజేయడానికి నిర్ణయించుకున్నారు.

## 10.4 బాక్సర్ ప్రోటోకాల్, 1901

చైనా ప్రభుత్వం, పాశ్చాత్య రాజ్యాలతో శాంతి సంప్రదింపులకు, లీ-హంగ్-చాంగ్‌ని పంపించింది. దీర్ఘనిర్మాణ కార్యక్రమానికి హామీ ఇస్తూ, రాణి ఒక శాసనాన్ని జారీచేసింది. ఆ విధంగా మంచూ పాలనాకాలం, మరి పదకొండు సంవత్సరాలు పొడిగించబడింది.

సెప్టెంబర్ 7, 1901 న, పదకొండు దేశాలతో ఒక ఒడంబడిక కుదిరింది. దీనిని, బాక్సర్ ప్రోటోకాల్ అంటారు. ఒడంబడికలోని ఈ క్రింది ముఖ్యాంశాలను, చైనా అంగీకరించింది.

1. మర్యాదపూర్వకంగా, అందరికీ క్షమాపణ చెప్పాలి.
2. 450 మిలియన్ల టేల్స్‌ను, యుద్ధనష్టపరిహారంగా చెల్లించాలి. దానికి హామీగా, సముద్రపు సుంకాలు, ఉప్పు పన్నును వసూలుచేసే అధికారం, పాశ్చాత్య రాజ్యాలకు ఇవ్వాలి.
3. జర్మనీకి, తన విచారాన్ని వ్యక్తం చేయాలి.
4. జపాన్‌కు, ప్రత్యేకమైన యుద్ధనష్టపరిహారాన్ని చెల్లించాలి.
5. బాక్సర్ ఉద్యమం చెలరేగిన నగరాలలో, ఐదు సంవత్సరాల వరకు, రాజ్యాంగ ఉద్యోగాలకు పోటీ పరీక్షలు జరపకుండ వుండుటతోబాటు, నాయకులను శిక్షించాలి.
6. రెండు సంవత్సరాలపాటు, యుద్ధసామగ్రిని తయారుచేయడం కాని, దిగుమతి చేసుకోవడాన్ని గాని నిషేధించాలి.
7. పెకింగ్‌లో శాశ్వత సైన్యాన్ని, రాయబార కార్యాలయాలను పరిరక్షించడానికి ఉంచాలి.
8. టాకూ కోటలను ధ్వంసం చేయాలి.
9. వాణిజ్య ఒప్పందాలను పునర్వ్యవస్థీకరించాలి.
10. ఐరోపావారి రక్షణకోసం, చైనాలో పాశ్చాత్య దౌత్య కార్యాలయ నిర్మాణానికి సహాయపడాలి.
11. టియన్‌ట్సిన్‌ను, విదేశీయుల అజమాయిషీలో ఉంచాలి. కస్టమ్స్ శాఖను విదేశీయుల పర్యవేక్షణలో ఉంచాలి.
12. పాశ్చాత్య పద్ధతులలో 'త్సుంగీ ఎమెన్' ను, పునర్నిర్మించాలి.
13. సముద్రానికి, రాజధానికి మధ్య ఉన్న కీలక ప్రాంతాలను, సైనిక ఆక్రమణలో ఉంచాలి.
14. చైనా, పాశ్చాత్య దేశాలమధ్య జరిగిన ఒడంబడికలో మార్పులు చేయాలి.
15. పరిశ్రమపై గనులపై ఉన్న విదేశీ పెట్టుబడులపై ఉండే నిషేధాన్ని తొలగించాలి.
16. విదేశీ సరుకులపై దేశీయ పన్నును తొలగించాలి.

రష్యా, చైనా మద్దతుదారుగా నటించి, పెకింగ్‌నుండి మిత్రరాజ్యాల సైన్య.అన్ని వెంటనే ఉపసంహరించమని, ప్రతిపాదించింది. జర్మనీ డిమాండ్లకు అభ్యంతరం చెప్పి, నష్టపరిహారపు అంశాలను, హేగ్ విచారణాసంఘం, నిర్ణయించాలని వాదించింది. కాని, తానే మంచూరియానుండి, తన సైన్యాన్ని ఉపసంహరించుకోడానికి, నిరాకరించింది.

BRAOU

## 10.5 విఫలతకు కారణాలు

ఉద్యమం, ఉత్తర చైనాకే పరిమితమైంది. దక్షిణ రాష్ట్రాలు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు, ఆజ్ఞలు, రాలేదనే కారణంతో ఉద్యమాన్ని, అలక్ష్యంచేసి, దూరంగా ఉండిపోయాయి. రాజప్రతినిధులు, తమ పాలనాయంత్రాలలో, శాంతి సంరక్షణార్థం, విదేశీ సలహాదార్లతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఆ విధంగా ఉద్యమం, జాతీయ తిరుగుబాటు లక్షణాన్ని సంతరించుకోలేదు.

జంగ్-లు, యువాన్-షి-కై లాంటి నాయకులు, సామ్రాజ్యవాదుల ఉమ్మడి సైన్యాన్ని బాక్సర్లు ఓడించలేరన్న అంచనాతో, వారిని సమర్థించలేదు. కనుక, ప్రజల విశ్వాసాన్ని, చూరగొనగల బలమైన నాయకత్వం, బాక్సర్ ఉద్యమానికి లేదు.

చైనా సైన్యంలో, నిర్మాణాత్మకమైన సమన్వయంలేదు. విదేశీ రాయబార కార్యాలయాలను ముట్టడించేటప్పుడు జంగ్-లు లాంటి సైనిక నాయకులు, ఫిరంగులు ఉపయోగించేరాదన్న స్వంత నిర్ణయాలు తీసుకొన్నారు. దేశ రక్షణకు ఇది ముప్పును తెచ్చింది.

త్సు-సీ రాణి ద్వంద్వ పాత్ర, ఈ ఉద్యమం విఫలమవడానికి ముఖ్య కారణం. ఆమె తటస్థ విధానాన్ని అవలంబిస్తూ, సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా, బాక్సర్లకు పూర్తి మద్దతునివ్వలేదు. బాక్సర్లకు రాజు మద్దతు లేదు.

బాక్సర్ ఉద్యమానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమం లేదు. మొదటిదశలో 'విదేశీ దయ్యాల'కు వ్యతిరేకంగా నినాదాలుచేసి, వారిని దేశంనుండి తరిమేయడానికి ప్రయత్నించారు. "చింగ్‌ను సమర్థించే, విదేశీయులను నాశనం చేయండి" అని, రెండో దశలో అవలంబించిన నినాదం వలన, ప్రజలనుండి వారికి మద్దతు దొరకలేదు. మంచూ దర్బార్‌తో ఏకమైనప్పటికీ, మూడో దశలో, బాక్సర్లు, అసమర్థులు, లంచగొండులైన ఉద్యోగ స్వామ్యంనుండి ప్రజలను రక్షించే పాత్రను నిర్వహించారు.

పాశ్చాత్యులలోని అత్యున్నత యుద్ధనైపుణ్యం, భయంకరమైన వారి ప్రతీకారచర్య, వారి భయానక పాలన, ఉద్యమాన్ని తక్కువ వ్యవధిలోనే అణచివేయగల్గాయి.

## 10.6 ఫలితాలు

"అన్ని బలహీనతలతోపాటు, నిర్మాణాత్మకమైన కార్యక్రమం లేకపోవడం, గుడ్డి మూఢావేశం, ప్రతీకారం ఉన్నప్పటికీ, బాక్సర్ ఉద్యమం, చైనాలో పెరుగుతున్న అశాంతికి, విదేశీయులు చొచ్చుకొని వచ్చుటపట్ల, వారి పీడనపట్ల నిరసనకు, వీటినెదిరించడానికైనా చైనా దృఢనిశ్చయానికి, ఒక స్పష్టమైన సంకేతం". చైనా రాజకీయ భవిష్యత్తుపై ఇది గాఢమైన ప్రభావాన్ని వేయుట జరిగింది.

1. శాంతి ఒప్పందంపై రాణి సంతకం చేయడానికి అంగీకరించడం, అవమానకరం. దానితో, ఆమె విదేశీయులకు మరికొన్ని సదుపాయాలను ఇవ్వవలసి వచ్చింది.
2. ఉద్యమం ప్రభుత్వ గౌరవాన్ని తగ్గించింది. శాంతి భద్రతల స్థితి తలెత్తింది. ప్రభుత్వం, దేశాన్ని బైటి కలహాలనుండి, అంతరంగిక అల్లర్లనుండి, కాపాడలేదని తెలుసుకొన్నారు.
3. రాజవంశానికి శక్తినివ్వడానికి బదులు, ప్రోటోకాల్, దానిని క్షీణింపజేసి 1911లో విప్లవ విజయానికి, తద్వారా గణతంత్ర వ్యవస్థాస్థాపనకు దారితీసింది.

BRAOU

4. బాక్సర్ అంశాంతివలన ఏర్పడిన పరిస్థితి, రష్యా తీవ్ర స్వార్థంతో మంచూరియాలో తన అజ మాయిషీని నెలకొల్పడానికి, అవకాశాన్నిచ్చింది. ఇది బ్రిటన్, జపాన్ దేశాలను కలవరపెట్టింది. తుదకు, ఇది ఆంగ్ల-జపాన్ ఒడంబడికకు, రష్యా జపాన్ యుద్ధానికి దారితీసింది.

5. పాశ్చాత్య దేశాలు, చైనాను ఒక స్వతంత్ర దేశంగాకాక, జయింపబడిన, అణగివుండే దేశంగా పరిగణించాయి. ఆ విధంగా దేశ పేరుప్రతిష్టలు దిగజారాయి.

6. దేశాన్ని విభజననుండి ఉద్యమం కాపాడింది. విదేశీ చొరవకు, పీడనకు వ్యతిరేకంగా, బాక్సర్ల ఆగ్రహా తీవ్రతవలన, విదేశీయులు దేశ విభజనను ఆపుచేయవలసి వచ్చింది. కనుక, హామీ పొందిన స్వాతంత్ర్యంతో, చైనా బైటపడింది.

7. ఉద్యమం విఫలం కావడంవలన, రాజవంశాన్ని సంరక్షించడానికి, చైనాను బలపరచడానికి, సాంప్ర దాయబద్ధమైన సంస్కరణల శకానికి, ఇది ప్రారంభోత్సవం చేసింది.

8. విదేశీయులకు చెల్లించవలసిన యుద్ధ నష్టపరిహారాలు, దేశంపై విపరీతమయిన భారాన్ని పెంచాయి. చైనా ఆర్థిక వనరులు చాలావరకు నాశనమయ్యాయి.

## 10.7 తిరుగుబాటు స్వభావం

బాక్సర్ ఉద్యమం ఒక ఉద్యమం మాత్రమే కాని, తిరుగుబాటు కాదని స్పష్టంగా తెలుస్తున్నది. కారణం-చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇది జరగలేదు. అంతేకాక, చైనాలో చట్టబద్ధ మయిన ప్రభుత్వం, బాక్సర్లకు మద్దతునిచ్చింది. తమ ప్రభుత్వసహకారంతో, బాక్సర్లు సామ్రాజ్యవాదుల మీద యుద్ధాన్ని ప్రకటించారు.

ఆ విధంగా, ఉద్యమమంతా విదేశీయులకు వ్యతిరేకంగా జరిగింది. విదేశీయులు చైనాలో చట్ట బద్ధమయిన అధికారులు కారు. మంచూ ప్రభుత్వం ఆ పదవిని అనుభవిస్తున్నది. కనుక, బాక్సర్లను 'తిరుగుబాటు దార్లు' అని, ఉద్యమాన్ని 'తిరుగుబాటు' (rebellion) అనీ, అనడానికి వీలులేదు. అది ఒక ఉద్యమం మాత్రమే.

BRAOU

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. బాక్సర్ ప్రోటోకాల్ ఎవరిమధ్య కుదిరింది - దాన్ని అంగీకరించినవారెవ్వరు?
2. బాక్సర్ ఉద్యమం తిరుగుబాటు కాదని ఎట్లు సమర్థించెదవు?

## 10.8 సంగ్రహంగా

1. విదేశీయులపట్ల వ్యతిరేకత, సాంఘిక, ఆర్థిక దుస్థితులవల్ల బాక్సర్ తిరుగుబాటు ఆరంభమైంది.
2. బాక్సర్ విప్లవసంఘం, సభ్యులు మూసిన పిడికిళ్ళను చిహ్నంగా కలిగియుండేవారు - అది 1900 సంవత్సరంలో ఆరంభమై, బాక్సర్ ప్రోటోకాల్ 1901 తో అంతమైంది.
3. బాక్సర్ తిరుగుబాటు విఫలతకు ముఖ్యకారణం, విదేశీయులు ఉన్నత సాంకేతిక విజ్ఞానంతో దీన్ని అణచడానికి పూనుకొనిరి.
4. బాక్సర్ తిరుగుబాటు అతి ముఖ్యమైన రాజకీయ, ఆర్థిక ఫలితాలను కలిగించెను. అనేక ప్రాంతాల్లో

అరాచకత వల్ల గందరగోళ స్థితి ఏర్పడెను. అది మంచూ ప్రభుత్వాన్ని బలహీనపరచెను. విదేశీయులద్వారా దేశం ముక్కలుముక్కలుగా చీలకుండా, చేయగలిగెను. దేశపు ఆర్థిక వనరులు చాలా వరకు నీరసించిపోయెను.

5. బాక్సర్ ఉద్యమం, నిజమైన పరిధిలో విప్లవం కాదు. అది విదేశీయులకు వ్యతిరేకంగా జరుపబడిందేకాని చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగలేదు. అందువల్ల అది విప్లవం కాదు.

## 10.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. బాక్సర్లు విదేశీయులను అసహ్యించుకొనేవారు. వారు విదేశీయులను చైనానుండి తరిమివేయాలనే కోరిక గలిగియుండేవారు.
2. త్సు-సీ రాణి తిరుగుబాటును, సమర్థించడానికి ముఖ్యకారణం తన రాజ్యపాలన వల్ల ప్రజల్లో పెరిగిపోయిన కోపాన్ని, విదేశీయులకు వ్యతిరేకంగా ఉపయోగించాలని కోరిక గలిగియుండింది.

II. 1. బాక్సర్ ప్రోటోకాల్ (ఒడంబడిక), చైనా మరియు (ii) విదేశాల మధ్య కుదిరింది.

2. బాక్సర్ ఉద్యమం విదేశీయులకు వ్యతిరేకంగా జరుగడం వల్ల అది తిరుగుబాటు కాదు. అది చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించబడలేదు.

## 10.10 పరీక్ష నమూనాప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. బాక్సర్ తిరుగుబాటుకు దోహదం చేసిన కారణాలను సమీక్షించుము.
2. బాక్సర్ ఒప్పందం యొక్క ముఖ్యాంశాలెవ్వి?
3. బాక్సర్ ఉద్యమ ఫలితాలను తెలుపుము?

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. బాక్సర్ తిరుగుబాటుకు దోహదం చేసిన సాంఘిక, ఆర్థిక కారణాలను విశ్లేషించుము?

B R A O U

## 10.11 ఉపయుక్త గ్రంథాలు


1. Chattarjee : *Modem China - Short History*
2. Claude & Buss : *The Far East.*
3. Clyde & Beers : *The Far East*
4. Crafts & Buchanan : *The Fat East*
5. Latourette : *History of the Far East*
6. Panikkar K.M. : *Asia & Western Dominance*
7. Siv Kumar & S. Jain : *History of Modem China*
8. Vinacke, H.M : *A History of the Far East in Moaem Times*


- శ్రీమతి లక్ష్మీతులసి

# భాగం 11 : 1911 చైనా విప్లవం

విషయక్రమం

11.0 లక్ష్యాలు
11.1 పరిచయం
11.2 విప్లవ ప్రాధాన్యత
11.3 కారణాలు

11.3.1 మంచూవంశ బలహీనత
11.3.2 త్సు-సీ-రాణి మరణం
11.3.3 అధిక జనాభా-ప్రకృతివైపరీత్యాలు
11.3.4 ఆర్థిక అసంతృప్తి-పన్నులభారం
11.3.5 పాశ్చాత్య భావాల ప్రభావం
11.3.6 అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు
11.3.7 మంచూసంస్కరణల వైఫల్యము
11.3.8 విప్లవ సంఘాలు
11.3.9 డా. సన్-యాట్-సెన్
11.3.10 సన్నిహితకారణం-రైలుమార్గాల జాతీయకరణ

11.4 విప్లవ క్రమం
11.5 సామ్రాజ్యవాదుల ప్రతీకారం
11.6 విప్లవ ఫలితాలు
11.7 విప్లవ స్వభావం
11.8 సంగ్రహంగా
11.9 మీ అవగాహన పరిక్షించుకోండి-జవాబులు
11.10 పరిక్ష నమూనా ప్రశ్నలు
11.11 ఉపయుక్త గ్రంధాలు
11.12 పదకోశం

## 11.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. 1911 విప్లవ కారణాలను వివరించగలగాలి.
2. ఈ విప్లవ కారణాలను తెలుసుకోగలగాలి.
3. విప్లవ ఫలితాలను విశ్లేషించగలగాలి.

## 11.1 పరిచయం

1911 చైనా విప్లవం, చైనా దేశ చరిత్రలో అతి ప్రధాన ఘట్టం-ఇది చైనాలో మంచూవంశ పాలనను అంతం చేయుటమేకాక ఆ దేశంలో రాచరికాన్ని కూడా తుడిచిపెట్టింది-1911 విప్లవం, తర్వాత అనేక సంవత్సరాలు దేశంలో అల్లకల్లోలం, అరాచకత్వం కొనసాగినప్పటికీ, అది చైనా పురోగతికి నూతన శకాన్ని ఆరంభించింది. ఈ పాఠంలో విప్లవ కారణాలు క్రమం, స్వభావం మరియు దాని ఫలితాలు చర్చించబడ్డాయి.

BRAOU

## 11.2 విప్లవ ప్రాధాన్యత

1911 నాటికి మంచూ వంశం, దేశానికి శక్తివంతమయిన నాయకత్వం వహించే స్థితిలో లేదు. అన్ని రకాలుగా, చైనా అపాయకరమైన పరిస్థితిలో ఉంది. దాని రాజకీయ బలహీనత బయటి ప్రపంచానికి బహిర్గతమై, సామ్రాజ్యవాదుల విధానాలచే పీడించబడింది. రాజవంశ అసమర్థత, లంచగొండితనం, ఎడతెరిపిలేని విపత్తులను కల్గించి, ప్రజల జీవనగతులను దిగజార్చింది. సంస్కరణలద్వారా దేశాన్ని అభివృద్ధిపరచాలనే ప్రయత్నాలు కూడా సఫలంకాలేదు. ప్రాచీన సాంప్రదాయాలను త్రోసిపుచ్చినప్పుడు, దేశం తిరుగుబాటు వేపుకు కొట్టుకుపోయింది.

## 11.3 కారణాలు

సంస్కరణోద్యమం, విప్లవంతో ముగిసింది. 1911 విప్లవం హఠాత్తుగా వచ్చింది కాదు. ఎంతో కాలంగా అనేక నిగూఢ లక్షణాలు, విప్లవ ఆవిర్భావానికి భూమికను సిద్ధంచేస్తూ వచ్చాయి.

### 11.3.1 మంచూ వంశ బలహీనత

మంచూ వంశం, శక్తిని పోగొట్టుకొని, అసమర్థురాలైంది. బలమైన నాయకత్వం లేదు. పాతుకుపోయిన లంచగొండితనం, అసమర్థత, వేశ్యాలోలత్వం, వారిని అప్రతిష్ఠపాలు చేసింది. విదేశీయుల ఆక్రమణను వారు ఎదుర్కోలేకపోవడంవలన. ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకొన్నారు. సంస్కరణ కార్యక్రమాలు కూడా ప్రజలను తృప్తిపరచలేకపోయాయి. ఎప్పుడైతే పాత పునాదులు కదిలించబడ్డాయో, దేశం తప్పనిసరిగా విప్లవం వేపుకు పయనించింది.

### 11.3.2 త్సు-సీ రాణి మరణం

1908 లో త్సు-సీ రాణి మరణం, మంచూల పతనావస్థను విషమింప చేసింది. త్సు-సీ, ఎన్నో తప్పులు చేసినప్పటికీ, ఆమె సమర్థురాలు. విప్లవ ప్రయత్నాలన్నిటిని ప్రక్కకు పెట్టి, వంశాన్ని పతన దశనుండి రక్షించింది. ఆమె మరణం తరవాత, స్వర్గాను గ్రహాన్ని పోగొట్టుకోవటం వలన, మంచూల పతనం తప్పనిసరి అయింది. ఆమె మరణం మంచూ వంశ పతనాన్ని, స్వల్పవ్యవధి - వ్యవహారంగా మార్చివేసింది.

### 11.3.3 అధిక జనాభా, ప్రకృతి వైపరీత్యాలు

అధిక జనాభా దేశ ప్రధాన సమస్యగా వుండింది. దేశంలో చెలరేగిన ప్రతి ఉద్యమానికి ఇది అంతర్గత కారణమైంది. ఆహార కొరత, బలహీనవర్గాలను పూర్తిగా ఆపదలో పడేసింది. ఒకవేపు ప్రభుత్వం ఉత్పత్తిని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, మరోవేపు వరదలు, కరువు, అంటు వ్యాధులు ఆహార సమస్యను జటిలంచేశాయి. ఇది ఎంత తీవ్రంగా ఉందంటే, 1910-11 లో ఆకలి భాధతో 30 లక్షల మంది ప్రజలు మరణించారు. ఇది "నలభై సంవత్సరాలలో కెల్ల అతి దుర్భరంగా పరిణమించింది."

జనాభా పెరుగుతున్న కొలది, బందిపోట్లు, ఓడదొంగల సంఖ్యకూడా పెరిగింది. జీవన సంఘర్షణ కారణంగా, ప్రజా శాంతికి భంగం వాటిల్లసాగింది. కోట్లాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రబలిన అసంతృప్తి ప్రజలను విప్లవం వేపుకు త్రోసింది. ఇలాంటి క్లిష్ట కాలంలో, మొండితేరిన నిర్లక్ష్య వైఖరి కనబడుతుంది.

B R A O U

## 11.3.4 ఆర్థిక అసంతృప్తి. పన్నుల భారం

సైన్యం, కొత్త రైలుమార్గాలు, కొత్త విద్యా పద్ధతులను ప్రవేశపట్టుటలాంటి సంస్కరణ, పునర్నిర్మాణ కార్యక్రమాలు, చైనా ధనాగారంపై అధిక భారాన్ని మోపాయి. జపాన్‌కు చెల్లించవలసిన విపరీతమయిన యుద్ధ నష్టపరిహారం, బాక్సర్ నష్టపరిహారం, దేశ ఆర్థిక పరిస్థితిని బలహీనపరిచింది. ఖర్చులను భరించడానికి ప్రభుత్వం, కొత్త పన్నులను విధించవలసి వచ్చింది. ఇది రాజవంశంపట్ల అసంతృప్తిని, మరింత పెంచింది.

## 11.3.5 పాశ్చాత్య భావాల ప్రభావం

ఆహార కొరత, నిరుద్యోగ సమస్య, ప్రజలను పాశ్చాత్య దేశాలకు వలస పోయేటట్లుచేసాయి. అక్కడ, వారు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే కొత్త భావాలను నేర్చుకొని, వాటిచే ప్రభావితులయ్యారు. వారు ప్రజలను మేలుకొల్పడానికి, తమ మాతృదేశంలో విప్లవాత్మక భావాల ప్రచారానికి ప్రయత్నించారు. ఈ భావాలను వారి మనస్సులలో నాటించడానికి, వారి విదేశ వనరులనుండి, ఉదారంగా విరాళాలిచ్చారు. పాశ్చాత్య రీతిలో తమ దేశం రూపుదిద్దుకోవాలని, వారు కోరుకున్నారు.

చైనా చరిత్రలో పాశ్చాత్య విద్యాప్రచారం ఒక మలుపు. విదేశాలనుండి తిరిగి వచ్చిన విద్యార్థులు, ప్రజాస్వామ్య భావాలను పెంచుకొని, తిరిగి వచ్చారు. విదేశ విద్య నభ్యసించిన విధ్యార్థులు, స్వదేశంలో ఉద్యోగాలు లేకపోవడంవలన, పూర్తిగా నిరాశపడ్డారు. కుళ్ళిపోయిన రాజకీయ, సాంఘిక పరిస్థితులు, విప్లవకారులతో కలవడానికి, దోహదం చేసాయి.

మంచూ పాలనకు వ్యతిరేకంగా, కొత్త సైన్యంయొక్క మద్దతును పొందటంలో, విప్లవకారులు సఫలీకృతులయ్యారు. ముఖ్యంగా హాన్‌కౌ, నాన్‌కింగ్‌లోని సైనికదళాలు ఈ ఉద్యమంవేపు ఆకర్షితులయ్యాయి.

## 11.3.6 అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు

దేశీయభాషలలో పత్రికల ప్రచురణ, పంపకం, సామాన్య ప్రజలలో విప్లవాత్మకమైన అభివృద్ధి భావాలను వ్యాపింపచేసాయి. 'ముద్రణకు నక్షత్రంలాంటివాడు' అని పిలువబడే లియాంగ్-చి-చావ్, "కాలానుగుణంగా సేవ చేయమని", "ఒక్క భావాన్నైనా ప్రచారంచేయమని" పత్రికా ప్రతినిధులకు సలహా ఇచ్చేవాడు. అదేరకంగా, తంతి, తపాలా, రైలు మార్గాలలాంటి రవాణా సౌకర్యాల అభివృద్ధ, విశాల చైనా సామ్రాజ్యమంతటా, విప్లవాత్మక సిద్ధాంతాల ప్రచారానికి ఎంతో తోడ్పడ్డాయి.

రైలు మార్గాలు అభివృద్ధ చెందటంవలన, ప్రజలు ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి, శీఘ్రంగా ప్రయాణం చేయడానికి వీలైంది.

## 11.3.7 మంచూసంస్కరణల వైఫల్యం

బలమైన కేంద్ర యంత్రాంగపు మద్దతులేకుండా అమలుపరచడం సాధ్యంకాదు. కనుక, 1898 సంస్కరణా ప్రయత్నాలన్నీ కాగితంపైనే, నిలిచిపోయాయి. 1908 లో చక్రవర్తి, రాణి, ఇద్దరి మరణం, సంస్కరణల కార్యక్రమంలో క్లిష్టపరిస్థితిని కలిగించిది. పిన్న వయస్కుడైన చక్రవర్తి దేశమంతటిని అజమాయిషీ చేయడానికి, ముందుచూపుతో కూడిన బలమైన నాయకత్వాన్ని సమకూర్చలేకపోయాడు.

ఇలాంటి పరిస్థితిలో, విప్లవకారులు క్రమక్రమంగా బలాన్ని పుంజుకొని, రాజవంశ వ్యతిరేక కార్యకలాపాలను ప్రారంభించారు. నాయకత్వం వహించి, ఉద్యమాన్ని అదుపుచేయలేని, మంచూల అసమర్థతే, చైనాలో సంస్కరణోద్యమ వైఫల్యానికి కారణమని చెప్పవచ్చు.

BRAOU

### 11.3.8 విప్లవ సంఘాలు

ఆర్థిక అస్తవ్యస్థత, జపాన్ యుద్ధాలలో జరిగిన అవమానం, విప్లవాత్మక భావాలను పెద్దఎత్తులో ప్రచారంచేయుడానికి, విప్లవకారులకు తోడ్పడ్డాయి. విప్లవకారులు టోకియోను కేంద్రంగా చేసుకొని, అక్కడినుండి తమతమ ప్రచారాన్ని కొనసాగించారు. ఆ విధంగా, సమాజంలో అన్ని వర్గాల వారికి, ప్రభుత్వంపట్ల విచారం ఉంది. ప్రతి చోట అరాచకం ప్రబలింది.

### 11.3.9 డా. సన్-యట్-సేన్

ఇలాంటి పరిస్థితిని అవకాశంగా తీసుకొని, డా. సన్-యట్-సేన్ నాయకత్వంలో, ఒక విప్లవపార్టీ- 'తుంగ్-మెంగ్-హ్యూ' చురుకుగా పనిచేయుడం ప్రారంభించింది. డా. సన్. అవిరామంగా కృషిచేసి, రాజవంశ వ్యతిరేక సిద్ధాంతాన్ని బహిరంగంగానే, ప్రచారం చేసాడు. చైనా ప్రజలకు జాతీయత, ప్రజా స్వామ్యాన్ని, సమాజన్యాయాన్ని అందించాలని, వారి వెనుక నిలబడ్డాడు, డా. సన్.

డా. సన్ భావాలను ప్రజలు అంగీరించారు. యువాన్-షి-కైకి, అత్యున్నత మైన అధ్యక్షపదవి ఇవ్వజూపి, తన వైపుకు త్రిప్పుకొన్నాడు. ఆ విధంగా డా. సన్ 1911 విప్లవానికి ప్రధాన శిల్పకారుడు.

### 11.3.10 సన్నిహితకారణం-రైలుమార్గాల జాతీయత

రైలుమార్గాలను జాతీయం చేయడానికి, ప్రభుత్వం చేసిన ప్రయత్నమే, విప్లవానికి సన్నిహితకారణం. పెకింగ్ ప్రభుత్వం రైలుమార్గాల నిర్మాణానికి, విదేశాలకు అధికారాన్నిచ్చింది. విదేశ బ్యాంకులకు కొన్ని రైలుమార్గాలను తాకట్టుపెట్టడానికి, మధ్య, దక్షిణచైనాలో ప్రైవేట్ రైలు నిర్మాణ హక్కులను జాతీయం చేశారు. అదే సమయంలో రైలుమార్గాల నిర్మాణంకోసం, కొంతమంది. చైనా పెట్టుబడిదార్లు కూడా కంపెనీలను, కార్పోరేషన్లను ఏర్పాటు చేశారు.

రాష్ట్ర గవర్నరు, పెట్టుబడిదార్లు, కేంద్ర ప్రభుత్వ రైలుమార్గ విధానాన్ని, గట్టిగా వ్యతిరేకించారు. విప్లవకారులు కూడా మద్దతునిచ్చారు. విదేశ ప్రభుత్వాలకు రైలుమార్గ నిర్మాణపు పనిని తాకట్టు పెట్టడాన్ని, తమ స్వయంప్రతిపత్తిని, అధికారాన్ని తగ్గించివేస్తాయుని, గవర్నర్లు దానికి పెద్దగా అభ్యంతరం చెప్పారు.

జషువాన్ రాష్ట్రంలో ప్రాంతీయ పెట్టుబడిదార్లు, చెంగ్టు-చున్‌కింగ్ రైలుమార్గ నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన, రైలుమార్గ సమస్యను ఇంకా క్లిష్టతరం చేసింది. ప్రదర్శకులమీద సైన్యం కాల్పులు జరపడంవలన, షుమారు 70 మంది విప్లవకారులు చనిపోయారు.

### 1. మీ అవగాహనను పరిక్షించుకోండి

1. 1911 విప్లవానికి ప్రధానమైన ఆర్థిక కారణాలెవ్వి?
2. 1911 విప్లవానికి ముఖ్యమైన నాయకులెవరు?

## 11.4 విప్లవ క్రమం

ప్రజల హక్కులను సంరక్షించడానికి, జషువాన్ రాష్ట్రంలో కొన్న సంఘాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు, వర్తకులు, కార్మికులు సమ్మెలు చేసారు. మొదట్లో కాంటన్ తిరుగుబాటు విఫలమైనప్పటికి, దానిలో 72 మంది విద్యార్థులు చనిపోయారు. అక్టోబర్ 10, 1911 న హాన్‌కౌ వద్ద జరిగిన సైనిక తిరుగుబాటుతో, దేశమంతటా విప్లవం ప్రారంభమైంది. సైనికులు 'టుంగ్- మెంగ్-హ్యూ' సూత్రాలచే ప్రభావితులయ్యారు. హాన్‌కౌ సంఘటన, ఒక రవ్వలాగా, విప్లవ మంటలను మండించింది.

విప్లవకారులకు, జపాన్‌లో శిక్షణపొందిన సైనికాధికారి కల్నల్ లీ-యువాన్-హుంగ్, నాయకత్వం వహించాడు. యాంగ్‌ట్సె నదికి దక్షిణాన, ఎగువ దిగువ ఉన్న రాష్ట్రాలలో విప్లవం దావానలంగా ప్రాకిపోయింది. ఒక్క నెలలోనే ఉత్తర రాష్ట్రాలు తప్ప, మిగతా అన్ని రాష్ట్రాలు మంచూ అధికారాన్ని తిరస్కరించాయి.

మొదటినుండి విప్లవకారులు, బాక్సర్ ఉద్యమం యొక్క విదేశీ వ్యతిరేక భావాలను దూరంగా ఉంచడానికి జాగ్రత్తపడ్డారు. నాయకత్వవిషయంలోను, ఎలాంటి ప్రభుత్వం ఏర్పడాలన్న దాంట్లోను, విప్లవకారులలో భేదాభిప్రాయాలున్నా, పెకింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఘర్షణ కొనసాగింది.

విజయం సాధించడానికి, విప్లవకారుల మార్గంలో ఎన్నో అవాంతరాలేర్పడ్డాయి. చక్రవర్తి సైన్యాన్ని ఎదుర్కోడానికి, సైన్యం చాలినంతగాలేదు. సైనికులకు జీతాలు చెల్లించడానికి, ఆహార సరఫరాకు, చాలినంత డబ్బులేదు. ఈలోగా కొంతమంది సైనికులు, ద్రోహబుద్ధితో తప్పుకోవడం మొదలు పెట్టారు. విదేశీ జోక్యానికి దూరంగా ఉంచడానికి, వారు గట్టి చర్యను తీసుకొన్నారు.

## 11.5 సామ్రాజ్యవాదుల ప్రతీకారం

విప్లవకారుల విజయం కారణంగా, మంచూలు కలవరపడ్డారు. రాజవంశాన్నే సంరక్షించడానికి, ఒక రకమైన పరిమిత రాజ్యాంగబద్ధ రాజరికాన్ని ప్రకటించారు. సైన్యాధిపతి యువాన్-షి-కైను వెనుకకు రప్పించి, జాతీయసభకు ప్రధానమంత్రిని చేసారు. నౌకదళాలకు ఉన్నతాధికారిగా చేసారు.

ఈ లోగా జనవరి 11, 1912 న, లీ, నాన్‌కింగ్ ను ముట్టడించి, చైనా నూతన రిపబ్లిక్‌కు రాజధానిగా ప్రకటించాడు. విప్లవ సైన్యంకంటె, చక్రవర్తి సైన్యం ఆధిక్యతలో ఉన్నా, మంచూల తరపున, యువాన్, సంప్రదింపులు ప్రారంభించాడు. పరిస్థితిని సరిగా అంచనావేసిన యువాన్, చైనాలో రాజరికం దిగజారిపోతున్నదని గ్రహించాడు. అందుకని అతడు, సింహాసనంపై తనను తాను నిలబెట్టుకోడానికి, ప్రయత్నించడం మొదలు పెట్టాడు.

## 11.6 విప్లవ ఫలితాలు

లీ-యు-వాన్ హుంగ్ చొరవతో, ప్రతినిధులు, నాన్‌కింగ్‌లో సమావేశమై, డా. సన్-యట్-సేన్‌ను తాత్కాలిక అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. మంచూలతో సంప్రదింపులు ప్రారంభించడానికి, విప్లవకారులు డా. సన్‌కు, అధికారాన్నిచ్చారు.

చైనా గట్టిమనిషి, ఆత్యాశకల యదార్థవాది అయిన యువాన్-షి-కై, మధ్యవ్యక్తి పాత్రను నిర్వర్తించాడు. అతడు ఆఖరి దశలో, సంప్రదింపులలో పాల్గొన్నాడు. ఒకవేపు అతడు విప్లవకారులతో ఏకమైన, తన పదవిని నిలబెట్టుకోవాలని, రెండోవేపు తాను చక్రవర్తి కోసం పాటుపడుతున్నట్లు, నటించాడు. అతడు గొప్ప అవకాశవాది. డా. సన్, స్వార్థత్యాగంతో ధైర్యాన్ని ప్రదర్శించి, దేశంలో అంతర్యుద్ధాన్ని తప్పించడానికి, రిపబ్లిక్ అధ్యక్ష పదవిని యువాన్‌కు ఇవ్వజూపాడు. తుదకు యువాన్, మంచూలను రాజ్యపరిత్యాగానికి సమ్మతింపచేసాడు.

ఫిబ్రవరి 12, 1912న, రాజ్య పరిత్యాగాన్ని ప్రకటిస్తూ, ఒక కేంద్ర శాసనం జారీ అయింది. చక్రవర్తి తన అధికారాన్ని నాన్‌కింగ్‌లో విప్లవ ప్రభుత్వానికి కాక, యువాన్-షి-కైకు బదిలీ చేశాడు.

### రాజ్య పరిత్యాగానికి షరతులు

1) ఒక విదేశీ చక్రవర్తికిచ్చిన, గౌరవం, రిపబ్లిక్ నుండి మంచూ చక్రవర్తికి లభిస్తుంది.

2) సంవత్సరానికి, నాలుగు మిలియన్ల టేల్స్‌ల వార్షిక ద్రవ్యం (annuity) లభిస్తుంది.

3) రాజభవనం, రక్షకదళాలను ఉంచుకోడానికి, అతనికి అనుమతి లభిస్తుంది.

4) చక్రవర్తి పూర్వీకుల దేవాలయాలను, సంరక్షించాలి. రివాజుగా నున్న మత పరమైన కర్మ కాండలను అతడు కొనసాగిస్తాడు.

5) మంచూల స్వంత ఆస్తి సంరక్షించబడుతుంది.

6) రాజవంశానికి చెందిన రాకుమారులు, వారసత్వపు బిరుదులను, వ్యక్తిగత ఆస్తులను అనుభ వించవచ్చును.

మంచూ రాజ్యపరిత్యాగం తరవాత, యువాన్-షి-కై కు స్థానాన్నివ్వడానికి, డా. సన్-యట్-సేన్, తన తాత్కాలిక అధ్యక్షపదవికి రాజీనామా చేసాడు. "ఆ విధంగా, విప్లవ ఫలితాలు యువాన్ చేతిలోకి వెళ్ళాయి."

విదేశీయులు రాజరికపు వెనక మద్దతుగా ఉన్నప్పటికీ, విప్లవ గడ్డుకాలంలో వారు జోక్యం చేసుకోలేదు. విప్లవకారులు కూడా, జోక్యం చేసుకోవడానికి వీలులేకుండుటకు, వారిని రెచ్చగొట్టకుండా, జాగ్రత్త వహించారు. యువాన్ ఆధ్వర్యంలో, పాశ్చాత్యులు తమ ప్రయోజనాలు రక్షింపబడతాయని ఆశించారు.

## 11.7 విప్లవ స్వభావం

మంచూలను వ్యతిరేకించుటయే, విప్లవస్వభావం, ఇది ప్రజలకు రాజ్యాంగాన్నిస్తూ, రాజవంశ పాలనకు స్వస్తిచెప్పింది. ఇది ప్రజాసార్వభౌమత్వాన్ని ప్రకటించింది.

ఇది విదేశీ వ్యతిరేకమైంది; ముఖ్యంగా, జాతీయవాదుల కృషిఫలితం. గత 250 సంవత్సరాలుగా, చైనా, అవమానానికి, పీడనకు, అలవాటు పడిపోయింది. ప్రపంచంలోని ఏ ప్రాంతంలోకూడా చైనీయులకు గౌరవంలేదు. శతాబ్దాల తరబడి సంభవించిన జాతి అవమానానికి, నిరసనగా వెలువడినదీ విప్లవం.

ఈ విప్లవం, సాంప్రదాయ వాదానికి వ్యతిరేకం. ఇది కన్‌ఫ్యూషియన్ మత ఆస్తిత్వాన్నే కదిలించివేసింది. దేశ సమస్యలకు కారణమయినటువంటి వెనుకబడినతనాన్ని సనాతనతను, చైనీయులు ఖండించారు. అంతర్జాతీయ దేశాలలో చైనాకు గౌరవస్థానం ఉండాలంటే, అది తప్పనిసరిగా ఆధునీకరణ చెందాలి. పాత వ్యవస్థ స్థానంలో, కొత్త వ్యవస్థను ఈ విప్లవం ప్రవేశ పెట్టింది.

విప్లవం పూర్తిగా విజయవంతం కాలేదు. విప్లవం, మంచూపాలనను అంతంచేసినప్పటికీ, చివరిదశలో అది మళ్ళీ రాజరికాన్ని అంగీకరించటం, విప్లవం యొక్క పెద్ద బలహీనత.

విప్లవకారుల ఆర్థిక పరిస్థితి సరిగాలేదు. విప్లవాన్ని సమర్థించని యువాన్‌ను, తమ అధ్యక్షునిగా అంగీకరించవలసి వచ్చింది. వారి హీనమయిన ఆర్థిక పరిస్థితి కారణంగా వారి కార్యక్రమాలను అమలు పరచలేక పోయారు. వారికి పాలనానుభవం కూడా లేదు.

రాజవంశాన్ని తేలికగా తొలగించినప్పటికీ, దశాబ్దాల తరబడి, అలజడి, సంక్షోభానికి, ఇది దారి తీసింది. రాష్ట్ర గవర్నర్ల, భూస్వాముల పీడన పెరిగిపోయింది.

ఈ విప్లవంతో, రెండువేల సంవత్సరాలుగా ఉన్నటువంటి కన్‌ఫ్యూషియస్ రాజరికాన్ని, చైనా త్రోసిపుచ్చింది. సాంప్రదాయపు అడ్డుగోడలను విప్లవం బ్రద్దలు చేయగా చివరకు చైనా, ఆధునిక ప్రపంచాన్ని అంగీకరించడానికి నిర్ణయించుకొన్నది.

BRAOU

## 11.9 మీ అవగాహన పరిక్షించుకోండి. జవాబులు.

I 1. అధికజనాభా ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక అసంతృప్తి ఎక్కువ పన్నుల భారం, దారిద్ర్యం, 1911 చైనా విప్లవానికి ముఖ్యమైన ఆర్థిక కారణాలు.

2. ఈ విప్లవానికి అతి ముఖ్యమైన నాయకుడు డా. సన్. యాచ్. సెన్.

## 11.8 సంగ్రహంగా

1. మంచూ ప్రభుత్వపు బలహీనత, పాశ్చాత్య భావాల ప్రభావం, విప్లవ సంఘాల చర్యలు, దేశమందలి ఆర్థిక దుస్థితి, 1911 విప్లవానికి ముఖ్యమైన కారణాలు.

2. ఈ విప్లవం, 10 అక్టోబర్, 1911, నాడు హాన్‌కోల్‌వద్ద సైన్యం తిరుగుబాటు చేయడంతో మొదలై, 12 ఫిబ్రవరి, 1911 నాడు మంచూ చక్రవర్తి రాజ్యపరిత్యాగంతో అంతమైంది.

3. ఈ విప్లవం చైనాలో మంచూ పరిపాలనను, మరియు రాచరికాన్ని అంతంచేసింది.

4. 1911 చైనా విప్లవం, జాతీయతా భావంతో ప్రేరేపణచెంది, మంచూ వ్యతిరేకత, విదేశీ వ్యతిరేకత స్వభావం కలిగియుండింది.

## 11.9 మీ అవగాహన పరిక్షించుకోండి - జవాబులు

II 1.డా. సన్. యాట్‌సెన్‌తాను సాధించిన విప్లవ ఫలాన్ని, యువాన్-షి-కాయ్‌కు, అప్పచెప్పాడు. ఈ విధంగా చేయడం, అతని త్యాగస్వభావ ఫలితం. ఇదిగాక దేశంలో దారణ ఘర్షణలు, రక్తపాతాన్ని నిరోధించాలని కోరడం కూడా దీనికి కారణమైంది.

2. ఈ విప్లవం పూర్తిగా విజయవంతంకాలేదు. ఎందుకనగా దీని తర్వాత అధికారం స్వార్థ పరుల చేతుల్లో చిక్కిపోయింది. విప్లవం తర్వాత కూడా అనేక సంవత్సరాల వరకు దేశంలో అరాచకత్వం కొనసాగింది.

## 11.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) 1911 విప్లవానికి దారితీసిన సంక్షిప్త కారణాలెవ్వి?

2) 1911 విప్లవ క్రమాన్ని (course) సమీక్షించండి.

3) 1911 విప్లవ స్వభావాన్ని, ఫలితాలను పరిశీలించుము.

II. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) 1911 విప్లవ ప్రారంభానికి పాశ్చాత్య భావాల ప్రభావమెట్లు తోడ్పడింది?

2) 1911 విప్లవానికి దారితీసిన తక్షణ కారణమేది?

3) 1911 విప్లవ స్వభావాన్ని విశ్లేషించుము.

BRAOU

## 11.11 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Ahmad L.L | : | *A Comprehensive History of the Far East* |
| 2. Chattarjee | : | *Modern China - Short History* |
| 3. Claude & Buss | : | *The Far East* |
| 4. Clyde & Beers | : | *The Far East* |
| 5. Crafts & Buchanan | : | *The Far East* |
| 6. Latourette | : | *History of the Far East* |
| 7. Panikkar K.M | : | *Asia & Western Dominance* |
| 8. Siv Kumar & S. Jain | : | *A Short History of Modern China* |
| 9. Vinacke. H.M. | : | *A History of the Far East in Modern Times* |
| 10. తెలుగు అకాడమి ప్రచురణ | : | చైనా, జపాన్ చరిత్ర |


— శ్రీమతి లక్ష్మీతులసి

BRAOU

BRAOU

2. 1895లో చైనా, జపాన్‌తో ఓడిపోవటం, జపాన్ పాశ్చాత్యీకరణం మరియు చైనాలో దానిలో పంవల్ల జరిగిందని భావించారు. ఈ ఆలోచనలు చైనాలో సంస్కరణలను ప్రోత్సహించాయి.

II. 1. విద్యాసంస్కరణల ముఖ్యలక్ష్యం, పాశ్చాత్య విద్యను చైనాలో ప్రవేశపెట్టడం.

2. ఈ సంస్కరణల విఫలత - మంచూ పరిపాలనపట్ల ప్రజల విముఖతను పెంపొందించడం ద్వారా మంచూ ప్రభుత్వ పతనం త్వరితగతికి చేర్చింది.

## 9.11 పరీక్ష నమూనాప్రశ్నలు

### I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. సంస్కరణవాదుల గుణగణాలను, ఉద్దేశాలను గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.
2. వందరోజుల సంస్కరణ కాలంలో చేపట్టిన వివిధ సంస్కరణ లేవి?
3. సంస్కరణోద్యమ వైఫల్యానికి దారితీసిన కారణాలను క్లుప్తంగా విశ్లేషించుము.

### II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. చైనాలో ఆధునీకరణకు దోహదం చేసిన కారణాలను తెలుపండి.
2. ఒక సంస్కరణ నాయకుడుగా, కాంగ్-యు-వీ గుణగణాలను, ఉద్దేశాలను గూర్చి క్లుప్తంగా వ్రాయండి.
3. సంస్కరణోద్యమానికి వ్యతిరేకత ఎలా రూపుదిద్దుకుంది?
4. సంస్కరణోద్యమ ప్రాధాన్యత ఎట్టిది?

## 9.12 ఉపయుక్త గ్రంథాలు


1. Ahmed L.L. : *A Comprehensive History of the Far East*
2. Gupta R.S. : *History of Modern China*
3. Paul H. Clyde & Burton F. Beers : *The Far East: A History of western Impacts andn Eastern Responses, 1830 - 1975*
4. Sivumar & Jain S. : *History of Modern China*
5. Vinacke, H.M. : *A History of the Far East in Modern Times*
6. తెలుగు అకాడమి ప్రచురణ : చైనా, జపాన్ దేశాల చరిత్ర


— శ్రీమతి లక్ష్మీ తులసి.

B R A O U

# భాగం 10 : బాక్సర్ తిరుగుబాటు


10.0 లక్ష్యాలు
10.1 పరిచయం
10.2 తిరుగుబాటుకు కారణాలు
    10.2.1 విదేశీయ వ్యతిరేకతాభావం
    10.2.2 సాంఘిక - ఆర్థిక కారణాలు
10.3 తిరుగుబాటు క్రమం
    10.3.1 త్సు-సీ రాణి యుద్ధప్రకటన
    10.3.2 విదేశీయు దౌర్జన్యం
10.4 బాక్సర్ ప్రోటోకాల్
10.5 విఫలతకు కారణాలు
10.6 ఫలితాలు
10.7 తిరుగుబాటు స్వభావం
10.8 సంగ్రహంగా
10.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
10.10 పరీక్ష నమూనా ప్రశ్నలు
10.11 ఉపయుక్తగ్రంథాలు


## 10.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1 బాక్సర్ తిరుగుబాటు కారణాలు తెలియజేయగలగాలి.
2 బాక్సర్ ప్రోటోకాల్ ముఖ్యాంశాలను విశ్లేషించగలగాలి.
3 తిరుగుబాటు వైఫల్యతను వివరించగాలి.
4 దాని స్వభావాన్ని వర్ణించగలగాలి.

BRAOU

## 10.1 పరిచయం

వందరోజుల సంస్కరణలను బహిష్కరించిన తరువాత, దేశ సమగ్రతను కాపాడటానికి, ఒక కొత్త ప్రయత్నం జరిగింది. దానినే 'బాక్సర్ ఉద్యమం' అంటారు. చైనానుండి విదేశీయులను తరిమివేయడమే, ఉద్యమ ముఖ్యోద్దేశం.

చైనాకు జరిగిన అవమానం, ఒడంబడిక రేవులలో విదేశీయుల తలబిరుసుతనం, ప్రయోజనాలకోసం పోటీ, కోపాన్ని రేకెత్తించే క్రైస్తవమత ప్రచారకుల కార్యకలాపాలు, అన్ని వర్గాలవారిలో విషాదాన్ని చిలికించాయి. 'విదేశీదయ్యాల'కు వ్యతిరేకంగా, రోజు రోజుకు దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి.

## 10.2 తిరుగుబాటు కారణాలు

బాక్సర్ తిరుగుబాటుకు, ఆంతరంగిక, బహిర్గత, కారణాలున్నాయి.

### 10.2.1 విదేశీయ వ్యతిరేకతా భావం

దేశంలో విదేశీ సంస్థలైన చైనా-రష్యా బ్యాంకు, క్రైస్తవ చర్చీలు, రైలు మార్గాలు విస్తృతమయ్యాయి. దేశంలో విదేశీయుల వలసలు పెరగడాన్ని, చైనీయులు వ్యతిరేకించారు. చైనాలో విదేశీవర్తకులకు, వారి స్వంతభవనాలు ఎన్నో ఉన్నాయి. కోటల్లాంటి ఆ భవనాలలో, వారు సుఖవంతమైన, విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుండేవారు. ఇది చైనీయులకు కన్నుకుట్టినట్లుగా ఉండేది. "విదేశీయులను నాశనం చేసి, దేశాన్ని రక్షించండి" అని అరచేవారు.

క్రైస్తవ మతప్రచారకులు దేశంలో ఉండడంకాని, స్థానిక ప్రజలను క్రైస్తవమతంలోకి మార్చడానికి వారు అవలంబిస్తున్న కార్యకలాపాలను చూసి, చైనీయులు గర్హించేవారు. క్రైస్తవమత మార్పిడీదార్లు; తాము అధికులమనీ, తమకు ప్రత్యేక సదుపాయాలు కావాలని కోరేవారు. దేశసాంప్రదాయాలను, అలవాట్లను ప్రక్కనపెట్టిన, క్రైస్తవమత ప్రచారకులు, దేశీయుల ద్వేషానికి గురయ్యారు. "వారి జీవితాలను, స్వేచ్ఛను, మతాన్ని గట్టిగా దెబ్బకొట్టిన విదేశీయులు, వారి మత మార్పిడిదార్లకు వ్యతిరేకంగానే" బాక్సర్ ఉద్యమం జరిగింది.

క్రైస్తమ మిషనరీలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, జాతివ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొని, దుర్మార్గపు పనులు సాగిస్తుండేవారు. వారు కల్పించిన జగడాన్నే, ఎవరైనా ప్రశ్నించినా, సవాలుచేసినా, ఆ తగాదాను, ఒక జాతీయసమస్యగా, తయారుచేసేవారు. ఒక మిషనరీ ప్రాణానికి బదులుగా, సదుపాయాలూ, నష్టపరిహారాలూ డిమాండ్ చేయడానికి, వారివారి ప్రభుత్వాలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేవి. ఇది చైనీయులకు భరించరానిదిగా తయారైంది.

మతాధికారులైతే, ఉద్యోగులతో వారి సంబంధాల విషయంలో న్యాయాధిపతి గౌరవాలను డిమాండ్ చేస్తూ, ఇంకొక అడుగు ముందుకు వేసేవారు. ఉద్యోగులలో, ఇది మరింత వైరాన్ని పెంచి, తెలిసి తెలియనివ్వకుండ, మత మార్పిడిదార్లను హింసిస్తూ, మతాధికార్లపై దాడి జరిపేవారు.

చైనా అంతర్భాగంలో క్రైస్తవులు, పిల్లల కండ్లని పీకించే అమానుష చర్యలకు పాల్పడేవారనే, ప్రచారం ఉండేది. అవి అధారాలులేని పుకార్లుమాత్రమే. కాని, అలాంటి పుకార్ల ప్రచారం, విదేశీయులపై ద్వేషం మరింత పెంచడానికి తోడయ్యింది.

క్రైస్తవ మిషనరీలపై దాడిచేసి, చైనీయులు వారిపై కక్షని వెళ్ళగ్రక్కేవారు. మరికొన్ని సదుపాయాలను, ప్రయోజనాలను సంపాదించాలని, విదేశీయులు వాటిని అవకాశంగా తీసుకొనేవారు. అది ద్వేషాన్ని ఇంకా పెంచేది.

పాశ్చాత్య దేశాలతో సంబంధ విధానానికి వ్యతిరేకంగా చేసిన పోరాటమే, బాక్సర్ ఉద్యమం. కయ్యానికి కాలుదువ్వే విదేశీయుల విధానానికి, అనుమానపు ఒడంబడిక హక్కులకోసం, ప్రయోజనాల కోసం, వారు చేసిన డిమాండ్లు, వారిపై కక్షకు మూలకారణం.

విదేశాలలో చైనీయులు అవమానానికి గురయ్యారు. చైనాలో విదేశీ వర్తకులు సుఖభోగాలు అనుభవిస్తుంటే, వారి దేశాలలో అలాంటి అనుభవాన్ని చైనీయుల కివ్వలేదు. అంతేకాక, దేశంలో జరిగిన, దుస్సంఘటనలకు క్షమాపణ చెప్తూ, చైనా, విదేశాలకు రాయబారాన్ని పంపాలి. అవమానపడిన చైనీయులు ఉద్యమకారులతో చేతులు కలిపారు.

దేశవిభజన ప్రయత్నానికి, చైనీయులు కలవరపడ్డారు. చైనాలో ఏ భూభాగంలోనైనా, కౌలు ప్రాంతాలుగా, ప్రత్యేక ప్రతిపత్తి ప్రాంతాలుగా, పాశ్చాత్యులకివ్వడం, చైనీయులు సహించలేకపోయారు. ఇది జాతీయ సమగ్రతకు గొడ్డలిపెట్టుగా వారు భావించారు.

B R A O U

అధికారం చెలాయించే ఐరోపా జాతి విధానకారణంగా, చైనా అధికారులు విదేశీయుల ప్రాణాలను, ఆస్తులను, ప్రజల ఉద్రేకాన్నుంచి కాపాడటానికి హామీ ఇవ్వలేకపోయేవారు. కియాచౌను జర్మనీవారు ఆక్రమించినప్పటికీ, మొత్తం జాతి అంతా విదేశీయులకు వ్యతిరేకంగా, అక్కడక్కడ చిందరవందరగా, ఏదో రకమైన హింసకు పాల్పడేవారు.

### 10.2.2 సాంఘిక, ఆర్థిక కారణాలు

ప్రజల సాంఘిక, మత, పారిశ్రామిక జీవితాన్ని మార్చడానికి తీవ్రతరమైన సంస్కరణలను ప్రవేశపెట్టడం, చైనీయులు హర్షించలేదు.

జపాన్‌కు యుద్ధ నష్టపరిహారం చెల్లించడానికి, ప్రజలపై విపరీతమైన పన్నులు విధించడం, ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది. నిరాశ చెందిన ప్రజలు, దోచుకోడానికి పాల్పడేవారు. బందిపోట్లు అరాచకాన్ని సృష్టించేవారు.

పంటలు పండకపోవటం, కరువుకాటకాలకు దారితీసింది. వరదలు ప్రజల అసంతృప్తిని, కష్టాలను, మరింత ఎక్కువ చేశాయి. ప్రకృతి వైపరీత్యాలు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసాయి.

చైనా, జపాన్ యుద్ధంలో దేశం ఘోరంగా ఓడిపోవడానికి కారణం, మంచూల బలహీనతకే ఆపాదించడం జరిగింది. సైనికశక్తి దెబ్బతిన్నది. మంచూల అసమర్థత, ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చింది.

బాక్సర్లు తెలిసీ, తెలియని గుడ్డి దేశభక్తితో ప్రేరేపితులయ్యారు. విదేశీయుల యంత్రాలను, పరిశోధనలను, "సహించరాని వారి కొత్త మతాన్ని, తాళలేనివారి ఆధిక్యధోరణి"ని తరిమివేసి, నాశనం చేయాలి. ఈ తిరుగుబాటు, భూస్వాముల పీడనవలన ఏర్పడిన దుర్భర దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని భరించలేని రైతుల వ్యతిరేకతకు ఫలితమని, M.N. రాయ్ అన్నారు.

## 10.3 తిరుగుబాటు క్రమం

బాక్సర్ తిరుగుబాటు హఠాత్తుగా సంభవించింది కాదు. దేశాన్ని పాశ్చాత్య ఘాతాలనుండి రక్షించడానికి, కొన్ని కొన్ని రహస్య సంఘాలేర్పడ్డాయి. 'Eight Diagram Society', 'I.H.O-chuan', 'Fists of Righteous Harmany' (న్యాయబద్ధమైన ఐకమత్యపు పిడికిళ్ళు) సంఘాలు ఇందులో ఉన్నాయి.

ఈ సంఘాలు జాతీయతా స్వభావాన్ని కలిగి, పోరాటానికి సిద్ధంగా ఉండేవి. వారు తమ పిడికిలిని మూసి ఉంచేవారు కనుక, ఆ సంఘసభ్యులను 'బాక్సర్లు' లేక ముష్టి యుద్ధం చేయువారని పిలిచేవారు. పూర్తి దేశభక్తి, ధైర్యసాహసాలు కలవాళ్ళు. పోరాడుతూ, మరణించడానికి వారు సిద్ధపడేవారు. ప్రసంగాలద్వారా, దేశమంతా కరపత్రాలు పంచడం ద్వారా, బాక్సర్లు వారి భావాలను ప్రజలలో ప్రచారం చేయడంలో విజయాన్ని సాధించారు. ఆధునిక శతాబ్దంలో, "చైనాను అవమానం నుండి కాపాడటానికి, విదేశీయులను సముద్రం వరకు తరిమివేయడానికి," ఈ సంఘాలలో చేరటానికి ప్రజలు ఇష్టపడేవారు.

మొదట్లో బాక్సర్లు మంచూ వ్యతిరేకులు. తరువాత వారు పాలక కుటుంబానికి వ్యతిరేకమైన విధానాన్ని మార్చుకొని, వారి కార్యక్రమాలను విదేశీయులకు వ్యతిరేకత వరకే పరిమితం చేసుకొన్నారు.

### 10.3.1 త్సు-సీ రాణి యుద్ధ ప్రకటన

సంస్కరణలను అణచివేసిన త్సు-సి రాణి, బాక్సర్ ఉద్యమానికి పరోక్షంగా మద్దతు నిచ్చింది.

BRAOU

# ఖండం - IV చైనా రిపబ్లిక్, 1911 – 1948

ఈ ఖండంలో 12,13 భాగాలున్నాయి. మంచూ ప్రభుత్వ పతనం తర్వాత చైనాలో డా.సన్ యట్ సేన్ రిపబ్లిక్ రాజ్యాన్ని స్థాపించడం, ప్రారంభంలో ఆ రిపబ్లిక్ ఎదుర్కొన్న సమస్యల గురించి ఈ ఖండంలో చర్చించారు.

భాగం 12 : సన్ యట్ సేన్ త్రివిధ ప్రజా సూత్రాలు

భాగం 13 : చైనా రిపబ్లిక్, తొలి సమస్యలు

BRAOU

BRAOU

# భాగం 12 : సన్‌యట్‌సెన్ - త్రివిధ ప్రజాసూత్రాలు


12.0 లక్ష్యాలు
12.1 పరిచయం
12.2 సన్‌యట్‌సెన్ తొలిజీవితం
12.3 చైనా పునరుద్ధరణ సంఘం (సింగ్-చుంగ్ హ్వ్యా) స్థాపన 1894
12.4 "తుంగ్-మెంగ్-హ్వో" లేక లీగ్ ఆఫ్ కామన్ అలయెన్స్ 1905
12.5 సన్-యట్-సెన్ భావాలు
12.6 సెన్-మిన్-చూ త్రివిధప్రజాసూత్రాలు

12.6.1 మిన్-ట్యూ (జాతీయభావం)
12.6.2 మిన్-చువాన్ (ప్రజాస్వామ్యం)
12.6.3 మింగ్-షెంగ్ మింగ్ (ప్రజా జీవనవిధానం)

12.7 1911 విప్లవానికి దోహదం చేసినతీరు
12.8 తాత్కాలిక అధ్యక్షుడు
12.9 యువాన్-షికాయ్‌కు అనుకూలంగా పదవివిరమణ
12.10 జాతీయ పార్టీని పునర్వ్యవస్థీకరణ
12.11 సంగ్రహంగా
12.12 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
12.13 పరీక్ష నమూనా ప్రశ్నలు
12.14 ఉపయుక్తగ్రంథాలు


## 12.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. సన్-యట్-సెన్ జీవితాన్ని అతడు సాధించిన విజయాలను వివరించగలగాలి.
2. సన్‌యట్‌సెన్ త్రివిధభావాల అర్థాన్ని ప్రాధాన్యతను విమర్శనాత్మకంగా వివరించగలగాలి.
3. సన్‌యట్‌సెన్ చైనా దేశానికి చేసిన సేవలను అంచనా వేయగలగాలి.

## 12.1 పరిచయం

మావ్-ట్సె-టుంగ్, కన్న పూర్వపు ఆధునిక నాయకుల్లో సన్‌యట్‌సెన్ చాలా ముఖ్యమైనవాడు.



BRAOU

మయ్యాడు. అక్టోబర్ 11, 1896 వ సంవత్సరంలో, బ్రిటిష్‌వారు సన్‌యట్‌సెన్‌ను ఎత్తుకుపోయి దాచివేసారు. అయితే, డాక్టర్ కాంట్లి, లండన్‌గ్లోబ్‌ల కృషి ఫలితంగా సన్‌యట్‌సెన్, అక్టోబర్ 22న విడుదల చేయుబడ్డాడు. ఈ సంఘటన ఫలితంగా, సన్‌యట్‌సెన్ అంతర్జాతీయ ప్రఖ్యాతిని సంపాదిం చాడు. రెండేండ్లపాటు ఐరోపాలో పర్యటించి, సాంఘిక, రాజకీయ పరిణామాలను అధ్యయనం చేసి, 1897 నాటికి, జాతీయ ప్రజాస్వామిక విప్లవాలతో బాటుగా, సాంఘిక విప్లవ ఆవశ్యకతను కూడా గ్రహించాడు. 1897 మధ్యలో జపాన్‌కు తిరిగివచ్చి, పశ్చిమ సామ్రాజ్యవాద దోపిడీకి గురౌతున్నాం అనే భావం గల మిగిలినవారితో, సంబంధాలు పెంచుకొన్నాడు.

ఈ కాలంలోనే జపాన్‌లో, చైనా చక్రవర్తి రక్షణ సమితి వ్యతిరేకతను, సన్‌యట్‌సెన్ ఎదుర్కో వలసివచ్చింది. విప్లవ కార్యకలాపాల వేగాన్ని పెంచేందుకు సన్‌యట్‌సెన్, 1899 లో హాంగ్‌కాంగ్‌లో తమ లక్ష్యాలను ప్రచారం చేసేందుకు 'చుంగ్-జీ-పో' అనే దినపత్రికను ప్రారంభించాడు. 1900 సంవత్సరంలోని బాక్సర్ తిరుగుబాటు నాధారం చేసుకొని, వాచౌ, కాంటన్‌లలో ఒక తిరుగుబాటును, జరపాలని ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు, వైచౌ తిరుగుబాటు, మధ్య చైనాలో కాంగ్-యు-వీ శిష్యుని నాయకత్వంలో వచ్చిన తిరుగుబాటు, రెండూ కూడా విఫలమయ్యాయి. అయితే, మంచూ పాలకులు బాక్సర్ తిరుగుబాటు తరువాత, అవమానకర పరిణామాలకు బాధ్యులగుటచే, ఇది చైనీ యులలో ఒక మార్పులకు దారితీసింది. చైనీయులు సన్‌యట్‌సెన్‌ను దేశభక్తునిగాను, దేశ సంక్షేమం కొరకు పట్టుదలతో కృషిచేస్తున్న విప్లవవాదిగాను, గుర్తించారు. యువకులు విద్యార్థులు, సన్‌యట్‌సె న్‌ను తమలో ఉత్తేజాన్ని కలిగించడానికి, పూజ్యాభావంతో ఆరాధించారు. ఫలితంగా, 1902-1905 మధ్యకాలంలో సన్‌యట్‌సెన్ లక్ష్యం, ప్రజాలక్ష్యంగా రూపొందసాగింది. ఇట్టి విప్లవ అనుకూల వాతావరణంలో సన్‌యట్‌సెన్ 1905 లో, తుంగ్-మెంగ్-హ్యాను స్థాపించతలచాడు.

## 12.4 తుంగ్ మెంగ్ హ్యా 1905 (League of Common Alliance)

వియత్నాం, జపాన్, హోనోలూలూ, అమెరికాలో పర్యటించి, సన్‌యట్‌సెన్ తన ఆశయాల్ని ప్రచారం చేసి, విద్యార్థులను, యువకులను ఉత్తేజపరచి, ఒక విప్లవ పక్షస్థాపనకు పూనుకొన్నాడు. సన్‌యట్‌సెన్ సహాయంతో జపానీయుల వద్దనుండి రహస్యంగా ఆయుధాల్ని తయారుచేయుటం, సైనిక వ్యూహారచనను, గెరిల్లా యుద్ధరీతుల్ని 14 మంది విద్యార్థులు నేర్చుకొన్నారు. ఐరోపాలో విద్యాభ్యాసం చేస్తున్న చైనీయ విద్యార్థులను, 1905లో సన్‌యట్‌సెన్ కలిసికొని, తన ప్రబోధ ఫలితంగా, వారందర్నీ నిబద్ధులై, జీవితాన్ని అర్పణ చేసే విప్లవవాదులుగా మలచాడు. చైనాలోని 17 రాష్ట్రాలకు చెందిన కొన్ని వందలమంది విద్యార్థులను కూడకట్టుకొని, టోక్యోలో పెద్దవిప్లవ సంఘాన్ని రూపొందించాడు. ఒక నూతన విప్లవ పక్షానికి విత్తనం జల్లిన సన్‌కు, తన జీవిత కాలంలోనే విప్లవం విజయవంతమవు తుందన్న విశ్వాసం కల్గింది. ఈ విధంగా ఆగస్టు 20, 1905 నాడు, తుంగ్ మెంగ్ హ్యా (లీగ్ ఆఫ్ కామన్ ఎలయెన్స్) రూపొందింది. ప్రారంభోత్సవ సమయంలో 70 మంది సభ్యులుగా చేరారు. 37వ ఏట, సన్‌యట్‌సెన్, తుంగ్ మెంగ్ హ్యా అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు.

## 12.5 సన్‌యట్‌సెన్ భావాలు

విప్లవానికి పూర్వం, అనంతరం, చైనాలో జాతీయ నిర్మాణకార్యక్రమం జరగడానికి ఒక విపులమైన పద్ధతిని, సన్ ప్రతిపాదించాడు. ఆ ప్రతిపాదనలో సన్ రాజకీయ, ఆర్థిక సాంఘిక భావాలకు ఒక రూపం కన్పడుతుంది. మొదటి దశలో, సైనిక ప్రభుత్వంచే విముక్తి కావించబడ్డ ప్రాంతాలలో మూడేండ్లపాటు, సైనికపాలన వుంటుంది. సైనిక ప్రభుత్వం స్థానిక ప్రజల సహకారంతో, రాజ

BRAOU

కీయ, సాంఘిక దురాచారాల్ని - బానిసవ్యవస్థను, పసిపిల్లల పాదాలు పెరగకుండా బంధించడాన్ని, నల్లమందు వాడకాన్ని, ఉద్యోగులలో లంచగొండితనాన్ని రూపుమాపుతుంది. రెండవదశలో, రాజకీయ సంరక్షకత్వం ప్రవేశపెట్టబడాలని ప్రతిపాదించాడు. ఈ దశలో, స్థానిక స్వపరిపాలన ప్రవేశపెట్టబడాలని, స్థానిక అసెంబ్లీకి, స్థానిక పరిపాలకులకు, ఎన్నికలు నిర్వహించబడాలని, సూచించాడు. ఈ దశలో కూడా, కేంద్రంలో సైనిక ప్రభుత్వమే అధికారంలో వుండాలని పేర్కొన్నాడు. ఒక తాత్కాలిక రాజ్యాంగం అమలులో వుండాలనీ, ఆ రాజ్యాంగం సైనిక ప్రభుత్వ కాలం పూర్తి అయిన తరువాత, సైనిక ప్రభుత్వం రద్దుకాబడి, నూతన రాజ్యాంగపాలన క్రిందకు రావాలని, అదే మూడవదశ అని పేర్కొన్నాడు. ఈ విధంగా, రాజకీయ పాలన నుండి రాజ్యాంగబద్ధ ప్రభుత్వ వ్యవస్థకు, మూడు దశల పథకాన్ని సూచించాడు.

ఆధునిక చైనా చరిత్ర గమనంలో, 1905లో జరిగిన తుంగ్ మెంగ్ హ్యా స్థాపన, ఒక మైలు రాయి. ఇది విప్లవవాదుల ధోరణిని, శీలాన్ని మార్చింది. ఈ పర్యాయం, సంప్రదాయంగా చైనా రాజకీయరంగానికి నాయకత్వం వహించేవారు. చురుకుగా పాల్గొనుట, తుంగ్ మెంగ్ హ్యా విజయానికి కారణమైంది. ఫలితంగా, విప్లవవాదుల సాంఘిక పునాది వైశాల్యం పెరుగుటయేకాక, విప్లవ కార్యక్రమాలు అమలు జరిపేందుకు వీలున్న ప్రదేశాల విస్తీర్ణం పెరిగింది. తుంగ్ మెంగ్ హ్యా అన్ని వర్గాలు, అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించటంచేత, తన భావాల్ని అన్ని ప్రాంతాలకు విస్తరింపచేయకల్గింది. చైనాలోని అభివృద్ధికాముక, విప్లవాదులందర్నీ ఒకచోటికి చేర్చే కేంద్రంగా, తుంగ్ మెంగ్ హ్యా రూపొందింది. కనుకనే, అది చేసిన సేవకు చిహ్నంగా, సగౌరవంగా, చైనా విప్లవానికి మాతృమూర్తి తుంగ్ మెంగ్ హ్యా అని, సగౌరవంగా కీర్తించారు.

## 12.6 సాన్-మిన్-చు త్రివిధ ప్రజాసూత్రాలు

1924లో సన్‌యట్‌సేన్, పార్టీసభ్యుల్ని ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగాల సారాంశమే. అతను ప్రతిపాదించిన త్రివిధ ప్రజాసూత్రాలు. సాన్‌మిన్ అంటే భవిష్యత్తులో పార్టీ, ప్రభుత్వాలకు మధ్య నుండవలసిన సంబంధాలకు మేనిఫెస్టో. 1905 నుండి సన్ ప్రచారం చేస్తున్న రాజకీయ, ఆర్థిక, జాతీయ, ఆదర్శాలకు మూలం అదే. (a) జాతీయత, (b) ప్రజాధికారం, లేక ప్రజాస్వామ్యం, (c) ప్రజా జీవన విధానం లేక సోషలిజం అనేవే, ఆ భావాలు. ఈ త్రివిధ ప్రజాసూత్రాలు, అతిశక్తివంతమైన ప్రచార ఆయుధాలుగా సన్‌యట్‌సెన్‌కు ఉపయోగపడ్డాయి.

### 12.6.1 మిన్‌త్యూ

సన్‌యట్‌సెన్ మొదటి సిద్ధాంతం, మిన్‌త్యూ, మిస్ త్యూ అనగా జాతీయత. మొదట్లో జాతీయతకు ఇచ్చిన వివరణ ఏమిటంటే, విదేశీయులైన మంచూలను పదవినుండి కూలద్రోసి, తరిమివెయ్యాలి అని కాని, 1911 నాటి సంఘటనవల్ల, ప్రజలు ఒక ఇసుక కుప్పవంటి వారని, వారందరిని బంధించి ఏకం చేసే శక్తి లోపించిందని, సన్ గుర్తించిచాడు. కనుక, వివిధ వర్గాల ప్రజలలో జాతీయతా భావం పెరగాలంటే ఏకతా భావం అవశ్యకమని గుర్తించి, తన జాతీయతకు ఆ రకమయిన అర్థవివరణనిచ్చాడు. కాని, ఏ విధంగా జాతీయతా బావం సాధించాలి అన్న విషయంమీద, ఆచరణ యోగ్యమయిన, ఆమోద యోగ్యమయిన ప్రణాళికా రచనను, సన్‌యట్‌సెన్ చెయ్యలేదు. సన్ ప్రతిపాదించి ప్రచారం చేసిన జాతీయత, సామ్రాజ్యవాద వ్యతిరేకతకు ప్రధానమయిందని తప్పకచెప్పవచ్చు. చైనీయులలో తరతరాలుగా జీర్ణించుకుపోయిన కుటుంబ, తెగ గ్రామ విధేయతల నుండి చైనీయులు రాజ్య విధేయులుగా, అభిమానులుగా మారాలని వాంఛించాడు. సన్ చెప్పినట్లుగా పై త్రివిధ ప్రజాసూత్రాల్లో మొదటిదైన జాతీయత, మిగిలిన ఆదర్శాలైన- చైనీయులచే చైనీయులకు విదేశ పాలన నుండి విముక్తి, చైనాలో

డా. సన్‌యట్‌సేన్ ప్రభుత్వం వెంటనే ఎదుర్కొన్న ప్రశ్న, జాతీయ ఐకమత్యాన్ని ఏలాసాధించాలి. బలహీనమైన విదేశీయ చింగ్ వంశాన్ని ఏ విధంగా అంతంచేయాలి, అనేవి. నిష్కళంక దేశభక్తుడు, నిస్వార్ధపరుడు, నిజాయితీపరుడైన సన్, చైనా ఏకత్వసాధనకు, చింగ్ వంశపాలన అంతమొందించుటకు, తాను పదవినుండి వైదొలగి, యువాన్-షి-కై కు రిపబ్లికన్ చైనా అధ్యక్ష పదవిని ఇచ్చేందుకు అంగీకరించాడు. అయితే, యువాన్-షి-కై రిపబ్లికన్ వ్యవస్థను సమర్ధించేందుకు అంగీకరించాలని, చింగ్ వంశంవారు తమ పాలనను వదులుకొనేటట్లు చేయుటంలో విజయం సాధిస్తానని హామీ ఇవ్వాలని పట్టుబట్టాడు. సన్ షరతులకు యువాన్‌షికై ఒప్పుకొనటంతో, 1912 ఏప్రియల్‌లో స్వచ్ఛందంగా తన పదవిని వదులుకొన్నాడు. అయితే యువాన్‌ను తాత్కాలిక అధ్యక్షుణ్ణి చేయాలన్న తన అనుయాయుల కోర్కెను వీటో చేసాడు యువాన్‌షి-కై బుజాప్రవర్తనయందు ఎంతో నమ్మకంతో పైన పేర్కొన్న నిర్ణయం తీసుకొన్నాడు. కాని, తరువాత పరిణామాలు సన్ తీసుకొన్న నిర్ణయం సరియైనది కాదని బుజావు చేసాయి.

## 12.9 యువాన్‌షికై కు అనుకూలంగా పదవీవిరమణ

సన్‌యట్‌సేన్ నిబద్ధత గల ఆదర్శ స్వరూపం అని అంగీకరించినప్పటికీ, నాయకునిగా తన అనుయాయుల్లో ఆదర్శాల యెడల నిబద్ధతను పెంచటంలో, వైఫల్యం చెందాడని ఒప్పుకొనక తప్పదు. సన్ అనుయాయులు శాంతి కొరకు తాపత్రయపడి, సిద్ధాంతాలకు కట్టుపడని యువాన్‌తో రాజీపడటానికి చేసిన ఆతృతే దానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనాలో రిపబ్లిక్ ఏర్పడటంతో తమ ఆశయం నెరవేరిందని తృప్తిపడ్డారు. కాని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజాజీవన విధానాన్ని, ఆచరణలోకి తీసుకురావలసిన ఆగత్యం ఉన్నదన్న విషయాన్ని, విస్మరించాడు కనుకనే సన్, తన అనుయాయుల పట్ల అసంతృప్తి చెందాడని, అతను పలికిన క్రింది మాటల వలన తెలుసుకోవచ్చు. “విప్లవాత్మక పునర్నిర్మాణం లేనప్పుడు, విప్లవాత్మక అధ్యక్షుని ఉపయోగం ఏమున్నది”. బహుశా రిపబ్లిక్ అధ్యక్ష పదవిని ఒదులుకొనటానికి ముందుకు రావడానికి, ఈ అసంతృప్తికూడా కారణం కావచ్చు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడైన యువాన్‌షికై రిపబ్లిక్ కాని, విప్లవవాది కాని, పూర్తిగా అవకాశవాది. అధికార మధాందుడు. కనుకనే, జాతీయ వాదులలో నాడియున్న పార్లమెంటును కాదని, విదేశీయ కంపెనీల నుండి అప్పును సంపాదించాడు. ఈ చర్యకు వ్యతిరేకించిన కిమాంగ్సి, సైనిక గవర్నర్ స్వాతంత్ర్యం ప్రకటించుకొని, మరో నెలలో మరో ఆరుగురు రాష్ట్ర పాలకులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని, రెండవ విప్లవాన్ని ఆరంభించారు. యువాన్‌షికై 1913 నాటి రెండవ విప్లవాన్ని విజయవంతంగా అణిచివేసాడు. ఈ రెండవ విప్లవాన్ని, యువాన్-షికై అణిచివేయ గలగటం, తమలోగల అనైక్యత వలననే అన్న విషయం, సన్‌కు అర్ధమైంది. సన్ నేషలిస్టు పార్టీని 1914 లో రద్దుచేసి జపాన్‌కు వెళ్ళిపోయాడు.

## 12.10 జాతీయ పార్టీ పునర్‌వ్యవస్థీకరణ

సన్, నేషలిస్టు పార్టీని ఒక పటిష్టమైన శక్తిగా రూపొందించేందుకు, నిర్ణయాలు తీసుకోవలసిన అవసరాన్ని గుర్తించాడు. 1914 జూలై 8 వ తేదీన ‘చైనీస్ రివల్యూషనరీ పార్టీ’ అన్న పేరుతో, నేషనలిస్టు పార్టీని పటిష్టం చేసే చర్యనే ఆరంభించాడు. ప్రతి సభ్యుడు సన్‌కి విధేయుడుగా ఉంటానని, లిఖిత పూర్వకంగా ప్రమాణం చేయవలసిన పద్ధతిని ప్రవేశపెట్టాడు. పార్టీ నాయకత్వంలో, వివిధ దశల నాయకులును నియమించాడు. పార్టీపై, సైన్యంపై, తన అదుపును బాగా ప్రవేశపెట్టిన తరవాత, చక్రవర్తి అగుటకు పధకాలు పన్నుతున్న యువాన్-షి-కై పై యుద్ధాన్ని ప్రకటించాడు. 1916 లో యువాన్-షి-కై ఆకస్మికంగా, తన పధకాలు ఫలించికముందే, మరణించాడు. ఇట్టిపరిస్థితిలో

BRAOU

సన్‌యట్‌సేన్, కేంటన్‌లో సైనిక పరిపాలనను చేపట్టి, రాజ్యాంగ రక్షణా ఉద్యమాన్ని ఆరంభించాడు. కాని, ఉద్యమం, జనబాహుళ్యాన్ని ఆకర్షించలేకపోయింది. 1918 మే నాటికి, కేంటన్‌లో ఉన్న పదవినుండి, సన్ దింపివేయబడి, షాంఘైకు పారిపోయి, నిరాశా, నిస్పృహలకు లోనై, 'అవుట్ లైన్స్ ఆఫ్ నేషనల్ రికన్‌స్ట్రక్షన్' అన్న గ్రంధాన్ని రచించాడు. పార్టీని బలపర్చాలన్న ప్రయత్నాన్ని, మళ్ళీ కొనసాగిద్దామనుకొన్నాడు. 1912 లో మళ్ళీ ఒకసారి రాజ్యాంగ రక్షణా ఉద్యమాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలోనే, ప్రాణాపాయం నుండి తప్పించుకొని, రష్యన్, బ్రిటీష్ వారి సహాయంతో, షాంఘై చేరుకొన్నాడు.

ఈ పైన పేర్కొన్న పరిణామాలు జరుగుతున్న కాలంలో, రష్యన్ బోల్షవిక్ పార్టీ సాధించిన అపూర్వ విజయం, చాపిన హస్తం, సన్‌ను కొమిటాంగ్ పార్టీని బలపర్చడానికి పునర్‌వ్యవస్థీకరించుటకు రష్యా సహాయాన్ని కోరమని ఉత్తేజపరచింది. కొమింటర్న్ ఏజంట్, అడాల్ఫ్ జఫ్‌తో సంభాషణలు జరిపి, చైనా కమ్యూనిస్టుపార్టీ, కొమింగ్ టాంగ్‌లతో సంయుక్త ప్రభుత్వం ఏర్పడుటకు అంగీకరించారు. రష్యా పంపిన మైకేల్ బోరోడిన్‌ను, సలహాదారుడుగా నియమించాడు. సన్, బోరోడిన్‌లు కలసి, కొమింగ్‌టాంగ్ పార్టీ ప్రణాళికను రచించారు. సన్, కొమింగ్ టాంగ్ జీవితాంతపు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. 1924 లో, కొమింగ్ టాంగ్ మొదటి సెంట్రల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పార్టీరాజ్యాంగం, త్రివిధ ప్రజాసూత్రాలు ఆమోదించబడ్డాయి. కొమింగ్‌టాంగ్ పార్టీలో తాననుకొన్న రీతిలో మార్పులుచేసి, ఐకమత్యాన్ని సాధించి, ఉత్తర దండయాత్ర చేబట్టి, మధ్యలో. పెకింగ్‌లో 'శాంతి.....పోరాటం...చైనాను రక్షించు' అన్న మాటల్ని, చివరి మాటలుగా పలికి, సన్‌యట్‌సేన్ చనిపోయాడు

ఆదర్శవాదిగా, నూతన సమాజ స్థాపన చేద్దామని కలలుగన్నప్పటికి, ఆలోచనల్లో విప్లవవాది, ఆచరణలో సంస్కరణవాదియైన జీవితం, పైవిధంగా, చైనా సేవకు అంకితమైంది. చైనా ఏకత్వంకొరకు చైనీయ ప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికే, అహోరాత్రులు దీక్షగా శ్రమించిన సన్, సాటిలేని ఆదర్శ మూర్తి. సన్ జీవితం, త్యాగం, లక్ష్యాలు, చైనాకు ముందు తరంలో నాయకత్వం వహించిన చాంగ్ కై-షేక్, మావోత్సెటుంగ్‌లను, ఎంతో ఉత్తేజపరిచాయి. 1928 నాటికి, చాంగ్-కై షేక్ చైనాలో ఐకమత్యం అన్న కలను పైపైకి నిజం చేయగా, మావో నిజమైన ఐకమత్యాన్ని సాధించాడు. చైనీయ జాతిపిత అన్న గౌరవం సన్‌కు సార్ధకమైంది.

## 11 మీ అవగాహన పరీక్షించుకోండి.

1. చైనా గణతంత్ర రాజ్యానికి తాత్కాలిక అధ్యక్షుడు ఎవరు?

2. సన్‌యట్‌సేన్, చైనా జాతీయతకు తండ్రిలాంటి వాడని ఎందుకు భావించారు.

## 12.11 సంగ్రహంగా

1. 1894 చైనా జాతీయతకు పితయైన సన్‌యాట్‌సేన్, చైనా పునరుద్ధరణ సంఘాన్ని, మంచూ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై స్థాపించాడు. ఆ తర్వాత వివిధవిప్లవ సంఘాలను సమీకృతంచేయడానికి 1905 లో చుంగ్-మెంగ్-హ్యూ లేక లీగ్ ఆఫ్ కామన్ అలయెన్స్‌ను స్థాపించాడు.
2. జాతీయత, ప్రజాస్వామ్యం, ప్రజాజీవనవిధానం, సన్‌యట్‌సెన్ త్రివిధసూత్రాల ముఖ్యభావనలు.

3. 25 డిసెంబర్ 1911నాడు సన్ యట్ సెన్ చైనా తాత్కాలిక అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్ను కోబడ్డాడు. కాని ఏప్రిల్ 1, 1912 నాడు యువాన్, షికై-కి అనుకూలంగా, సమైక్యతను దృష్టిలోపెట్టుకొని, పదవి విరమణ చేశాడు.

4. సన్ యట్ సెన్ క్యుమింటాంగ్ (జాతీయపార్టీని) స్థాపించాడు. రష్యా సలహాదారు, మైకేల్ బోర్డిన్, సహాయంతో దాన్ని పునర్వ్యవస్థీకరించాడు.

## 12.12 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. సన్ యట్ సెన్ మంచూ ప్రభుత్వాన్ని పడగొట్టాలని తలంచుటకు ముఖ్యకారణమేమనగా మంచూ పాలనలో చైనా అభివృద్ధి సాధించజాలదని అతడు విశ్వసించాడు.

2. సన్ యట్ సెన్ త్రివిధ సూత్రాల ముఖ్యోద్దేశం - చైనాను రాజకీయంగా ఆర్థికంగా బలపరచడం.

II. 1. డా. సన్ యట్ సెన్

2. డా. సన్ యట్ సెన్, చైనాదేశంలో ఆధునిక జాతీయతా భావానికి పునాదివేశాడు. అతని భావాలే చైనాలో ఆధునిక జాతీయతను స్థాపించాయి. అందుచేత అతణ్ణి చైనా జాతీయతకు తండ్రి వంటివాడు అంటారు.

## 12.12 పరీక్ష నమూనాప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. సన్ యట్ సెన్ తొలి జీవితాన్ని గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.
2. సన్ యట్ సెన్ సింగ్-చుంగ్-హ్యూ (చైనా పునరుద్ధరణ సంఘం)ను స్థాపించుట, 1905 వరకు అతని కార్యకలాపాలను వర్ణించుము?
3. ప్రజాత్రివిధ సూత్రాలను పరిశీలింపుము?
4. 1911, 1912 సంవత్సరాలలో చైనాలో సంభవించిన విప్లవ పరిణామాలు ఎవ్వి?
5. 1913 నుండి తన మరణం వరకు, చైనాకు సన్ యట్ సెన్ సేవలను విశ్లేషించండి?

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. విప్లవపూర్వ, విప్లవానంతర జాతీయ పునర్నిర్మాణానికి, సన్ యట్ సెన్ ఎటువంటి భావాలను ప్రతిపాదించాడు?

BRAOU

## 12.13 ఉపయుక్త గ్రంథాలు


1. Ahmad L.L. : *A Comprehensive History of Modern China*
2. Chattarjee : *Modern China - Short History*
3. Claude & Buss : *The Far East.*
4. Clyde & Beers : *The Far East*
5. Crafts & Buchanan : *The Fat East*
6. Latourette : *History of the Far East*
7. Panikkar K.M. : *Asia & Western Dominance*
8. Sivkumar & Jain S. : *History of Modern China*
9. Vinacke, H.M : *A History of the Far East in Modern Times*
10. తెలుగు అకాడమి ప్రచురణ : చైనా, జపాన్ చరిత్ర


– కె.యస్. కామేశ్వరరావ్

BRAOU

# భాగం 13 : చైనా రిపబ్లిక్ - తొలి సమస్యలు

విషయక్రమం


13.0 లక్ష్యాలు
13.1 పరిచయం.
13.2 విప్లవానంతరం చైనాలో సంక్షోభం.
13.3 విప్లవకారుల మధ్య సంఘర్షణ.
13.4 సైనిక నాయకులు - యుద్ధ ప్రభువులు.
13.5 యువాన్-షికై (1912-1916)
13.6 యువాన్-షికై-కొమింగ్‌టాంగ్‌ల మధ్య సంఘర్షణ.
13.7 సంగ్రహంగా
13.8 మీ అవగాహన పరీక్షించుకోండి. జవాబులు.
13.9 పరీక్ష - నమూనా ప్రశ్నలు.
13.10 ఉపయుక్త గ్రంథాలు.


## 13.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన మీరు

1. తొలిదశలో చైనా రిపబ్లిక్ ఎదుర్కొన్న సమస్యలను విశ్లేషించగలగాలి.
2. యువాన్, షి-కై-గుణగణాలను విమర్శనాత్మకంగా వర్ణించగలగాలి.
3. కొమింటాంగ్-యువాంగ్-షికై మధ్య సంఘర్షణలను అభివర్ణించగలగాలి.

## 13.1. పరిచయం

యువాన్-షికై, జాతీయ వాదిగాని లేక రిపబ్లిక్‌వాదిగాని కాదు అతడు అవకాశవాది. అతని అవకాశవాద ఫలితంగా మరియు చైనాలో బలమైన కేంద్రప్రభుత్వంలేని కారణంగా, యుద్ధ ప్రభువులు రాష్ట్రాల్లో ప్రాభల్యాన్ని పొందిరి - చైనా రిపబ్లిక్ తొలిదశలో జరిగిన అన్ని పరిణామాలను ఈ పాఠంలో వివరించడం జరిగింది.

## 13.2 విప్లవానంతరం చైనాలో సంక్షోభం

డా. స్యెట్‌సేన్ సారథ్యం వహించిన 1911 విప్లవం, విదేశీయ మింగ్ పరిపాలనను కూలద్రోసి, చైనాలో రిపబ్లిక్ భావం బలపడేందుకు సహాయపడింది. రిపబ్లిక్‌గా చైనా అవతరించుట, చైనా ఒక నూతన శకారంబాన్ని సూచించింది. అయినా, విప్లవం అసంపూర్ణంగా మిగిలిపోయింది. రిపబ్లిక్ స్థాపనతో, చైనాలో అందరూ ఆశించినట్లుగా, శాంతి, సుస్థిరత, ఏకత్వం సాధింపబడలేదు. చైనా రిపబ్లిక్‌గా అవతరించిన తరువాత, ఒక నూతన శకం ఆరంభమై, తమ ఆశలకు సఫలత చేకూ

రిందన్నుకోటానికి బదలు, చైనా 1912 నుండి 1928 వరకు జరిగిన చారిత్రక గమనంలో నైతిక
పతనం, రాజరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న ఉద్యమం. యుద్ధప్రభుత్వ దాష్టికం, తీవ్రమైన విదేశీయ
సామ్రాజ్యవాదం, చైనాను సంక్షోభానికి గురిచేశాయి.

## 13.3 విప్లవకారుల మధ్య సంఘర్షణ

విప్లవానంతర చైనాలో అరాచకత్వం, అయోమయస్థితి, గజిబిజి పరిస్థితులు తలెత్తడానికి అనేక
కారణాలు సహాయపడ్డాయి. అట్టి కారణాలలో మొదటిగా పేర్కొనదగింది. సన్‌యట్‌సేన్‌కు, అనుయా
యులకు మధ్య గాఢమైన, ఐక్యతతో కూడిన లక్ష్యం లోపించడం. మంచూ పాలనను కూలద్రోసిన
తరువాత, తమ లక్ష్యం నెరవేరిందన్న తృప్తితో, సన్‌యట్‌సేన్ అనుయాయులు విప్లవ మార్గాన్ని
వదలివేశారు. రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపనానంతరం, ప్రజా జీవన విధానాన్ని మెరుగు పరిచేందుకు,
ప్రజాస్వామ్య జాతీయ పునర్నిర్మాణానికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. చైనా రిపబ్లిక్‌గా అవ
తరించడంతో తమ అంతిమలక్ష్యం నెరవేరిందన్న ధీమా పెరిగింది. ఆ ధీమాతో, సన్‌యట్‌సేన్‌ను
ఆచరణ యోగ్యంకాని ఆదర్శాన్ని పట్టుకొని వ్రేలాడుతున్నాడని, అతడిని ప్రక్కకు నెట్టి, అతని
తీర్మాన్ని వ్యతిరేకించి, చిత్తశుద్ధి, నిజాయితీ లేని, ఆదర్శాలను గాలికి వదిలేసి, విప్లవ మార్గంలోగాని,
రిపబ్లికన్ భావాలలో గాని నమ్మకంలేని యువాన్‌షీకైతో రాజీపడడానికి ఆత్రుత పడ్డారు. శైశవావస్థలో
ఉన్న రిపబ్లిక్ సుస్థిరంగా ఉండడానికి, విదేశీయ సామ్రాజ్యవాదులను ఏరివేయడానికి, దీర్ఘపోరాటం
తప్పనిసరి అన్న సత్యాన్ని, విప్లవవాదులు తమ వియజయోత్సాహంతో మరచిపోయారు. సంప్రదాయ
వాదులతో సహకరించడానికి విప్లవవాదులు ప్రదర్శించిన ఆత్రం, పదవినుండి దింపివేయబడ్డ చక్రవర్తి
యెడలవారు చూపించిన దయ, సన్‌యట్‌సేన్ గుండెలను బ్రద్దలు చేశాయి. ఈ పరిణామాలే,
సన్‌యట్‌సేన్ వేదనతో 'విప్లవ నిర్మాణ కార్యక్రమం లేకుండా విప్లవ అధ్యక్షుని యొక్క ఉపయోగం
ఏమిట'ని ప్రశ్నించి, యువాన్‌షీకైకి అనుకూలంగా రాజీనామా చేయడానికి దారి తీశాయి. భవిష్యత్
కార్యక్రమంపై విప్లవ వాదులలో తలయెత్తిన సంఘర్షణే, రిపబ్లికన్ చైనాలో సంక్షోభానికి కారణం.

## 13.4 సైనిక నాయకులు-యుద్ధ ప్రభువులు

చైనా సంక్షోభానికి మరొక కారణం, విప్లవ వాదులు, ప్రజలను తమ సిద్ధాంతాలకు అనుకూలంగా
మార్చడంలో విఫలం కావడం, రిపబ్లికన్ భావాలకు అనుకూలంగా ప్రజలను చైతన్యవంతులుగా మార్చక
పోవటం. ఇంతేకాక, ప్రజలను వారు తగినంత విద్యావంతులుగా కూడ చేయలేదు. చైనాలో రాచ
రిక వ్యవస్థ మారి, రిపబ్లికన్ వ్యవస్థ ఏర్పడడం. ప్రజలను ప్రత్యక్షంగా ఏ మాత్రం ప్రభావితం
చేయలేదు. రిపబ్లికన్ వ్యవస్థ అంటే అర్థం తెలియని పరిస్థితిలో ప్రజలున్నారు పెరుగుతున్న జనాభా
అవసరాల్ని తీర్చేందుకు, ఉత్పత్తుల్ని పెంచేందుకు ఎట్టి చర్యలు తీసుకోబడలేదు. విప్లవమంటే,
...కంటే పన్నుల మినహాయింపు, అందువల్ల వైయుక్తిక దోపిడి నుండి స్వేచ్ఛ -
... అర్థం చేసుకున్నారు. ఫలితంగా, రాష్ట్రాల్లో శాంతి భద్రతలు కాపాడడం
... గతంలోలా ఇప్పుడుకూడా, ప్రజలు పరిపాలనా బాధ్యతలకు దూరంగా
...ష్టడైన యువాన్‌షీకై, పరిస్థితులను అదుపులో పెట్టడానికి, శాంతి భద్ర
...పై అదుపుకు సైనిక శక్తిపై ఆధారపడక తప్పలేదు. సైనిక శక్తిపై
... రాష్ట్ర సైనిక గవర్నర్ల పరపతి, గౌరవం, హోదా పెరిగాయి. పైగా,
... పునరుద్ధరించడానికి నిశ్చయించుకోవడం, అందుకు విప్లవ వాదులు
...సైనిక ప్రభుత్వపై మరింత ఆధారపడేటట్లు చేసింది. ఫలితంగా,
...రవేర్చుకోకుండానే, అసంతృప్తితో మరణించినప్పటికి, సైనిక ప్రభువుల
...ఏర్పడ్డాయి. ఇందుకు విప్లవ వాదుల వైఫల్యం, యువాన్‌కై స్వార్థం,

BRAOU

## 13.5 యువాన్‌షికై (1912-1916)

తమ రాజకీయాధిపత్యం పతనావస్థలో ఉన్నప్పుడు, విప్లవ సైన్యాలకు వ్యతిరేకంగా, మంచూ సైన్యాలకు నాయకత్వం వహించమని మంచూ వంశీలకులు యువాన్‌షికైను ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని యువాన్‌షికై అంగీకరించడంతో, చైనా రిపబ్లిక్ చారిత్రిక గమనంలో క్రొత్తమలుపుకు దారితీసింది. ఉత్తర చైనాకు చెందిన సైనికుడు, దౌత్య నీతి వేత్త అయిన యువాన్‌షికై కేవలం అవకాశవాదే కాదు; యథార్థ రాజకీయవాది కాని, యువాన్ సైనిక పరిపాలకునిగా ఎంతో అను భవజ్ఞుడు. ఇతనిది విప్లవ దృక్పథంకాదు. పైగా రిపబ్లికన్ భావాలలో విశ్వాసంలేనివాడు. చైనాకు 'రిపబ్లికానిజం' ఎట్టి పరిస్థితుల్లోను సరిపోదన్న గాఢమైన నమ్మకమున్నవాడు. పేరు ప్రతిష్టలమీద మోజున్న వాడు; విశ్వసఘాతకుడు; అక్రమ కార్యాలకు వెనుగాడనివాడు; కుతంత్రాలలో నేర్పున్నవాడు; ప్రవర్తనౌచిత్యం లేనివాడు; ఆదర్శాలను విడిచిపెట్టినవాడైన యువాన్‌షికై, రిపబ్లిక్ చైనాను ఎన్నో సమస్యలను గురిచేశాడు.

మంచూ పాలకులు మరే దిక్కులేక, తాము అధికారంలో కొనసాగాలంటే ఒకటే మార్గముం దని, యువాన్‌ను హూనాస్, హూపే గవర్నర్ - జనరల్‌గా, 1911లో నియమించారు. మంచూలు 1908లో తనను ఉద్యోగంలో నుండి తీసేసినందుకు అసంతృప్తిచెందిన యున్‌వా, ఈ పదవిని స్వీకరించేందుకు అంగీకరించలేదు. మంచూ సైన్యాలు ఓడించబడ్డప్పుడు, మరో దిక్కుతోచక, తమకు సహాయంగా రమ్మని మరల మంచూ యువాన్‌ను, బ్రతిమాలాడు. మంచూల అసహాయస్థితని గమనించిన యువాన్, తన షరతులను అంగీకరించమని మంచూలను కోరాడు. వాటిలో మొదటి షరతు - ఒక సంవత్సరం లోపల జాతీయ అసెంబ్లీని ఏర్పాటు చేయాలి. - విప్లవవాదాల్ని క్షమించాలి. రెండవది - బాధ్యతాయుత మంత్రి మండలిని ఏర్పాటు చేయాలి. ముడవది - విప్లవాదుల్ని క్షమించాలి. నాల్గవది - రాజకీయ పార్టీలపై నిషేదాన్ని ఎత్తివేయాలి. ఐదవది - సైన్యంపై, నౌకాదళంపై సంపూర్ణాధి కారం ఇవ్వాలి. చివరిది - సైనిక నిధులకు కొరత ఉండకూడదు. ఈ షరతులు ప్రతివ్యక్తిలోను, యువాన్ మీద గౌరవాన్ని పెంచాయి. మొదటి నాలుగు షరతులు విప్లవాదులచేత, సామాన్య ప్రజలచే కూడా ఆమోదింపబడ్డాయి. అయితే చివరి రెండు షరతులు, యువాన్ నిజస్వరూపాన్ని బహిర్గతం చేసాయి. మంచూలకు మరో మార్గం లేకపోవుటతో, అన్ని కోర్కెలకు అంగీకరించి, 1911 అక్టోబర్, 27న సైన్యం పైనా, నౌకాదళంపైనా, సంపూర్ణ అధికారంతో ఇంపీరియల్ కమీషనర్‌గా, యువాన్‌షికైను నియమించారు. అయితే, యువాన్ అంతటితో తృప్తి పొందక, ఇంకా బేరం కొనసా గించాడు. ఒక ప్రక్క బేరం ఆడుతూనే, తన సామర్థ్యం నిరూపణకు, తన ముఖ్య సైన్యాధిపతి యైన ఫెంగ్-ట్యూయో-చాంగ్‌ను, విప్లవ వాదులపై దాడి చేయమని ఆదేశించాడు. ఫెంగ్ విప్లవవాదులను తరిమికొట్టి, హాన్‌కౌను నవంబర్ 2 న ఆక్రమించాడు. పరిస్థితిని అదుపులోకి తీసుకురాగల సమర్థుడు యువాన్ మాత్రమేనన్నది. ఫెంగ్ విజయం స్పష్టం చేసింది. మరొక ప్రక్కన, మం... డివిజన్ సైన్యపు నాయకులు, చైనాలో రాజ్యాంగబద్ధ రాజరికాన్ని ప్రవేశపెట్టా... ఊహించని విధంగా, మంచూలు 1911 అక్టోబర్ 24న వారి కోర్కెకు, ప్రకటన చేశారు. 1911 నవంబర్ 1వ తేదీన యువాన్‌షికైను ప్రధా... యువాన్ వెంటనే పదవిని చేపట్టడానికి ఒప్పుకొని, విప్లవవాదులను అ... ప్రయాణం సాగించాడు. ఈ లోపం, మంచూ సైన్యంలోని 20వ, 6... షెన్సిలోని విప్లవ నాయకులు ఒక ఒప్పందానికి వచ్చి, రిపబ్లిక్ వ... పెకింగ్‌లోకి రాకుండా చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ రహస్య... యువాన్, 6వ డివిజన్ నాయకుణ్ణి, నవంబర్ 7వ తేదీన చంపించా... మంత్రి పదవిని చేపట్టాడు. తన మంత్రి మండలిని ఏర్పాటు... రాజధానిలో ప్రధాన కేంద్రాల్లో నియమించాడు. రీజంట్‌ను

BRAOU

మరింత పెంచుకొనటానికి,
తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. తన ప్రఖ్యాతిని, ప్రాబల్యాన్ని,
యువాన్ విప్లవవాదులతో ప్రేమపూర్వక సంభాషణలను ఆరంభించాడు.

శ్రీ-యువాన్-హంగ్ వద్దకు, శాంతిని
యువాన్‌షీకై రాయబారులను విప్లవదాల నాయకుడైన;
కోరుతూ పంపాడు. సంయుక్త కృషి చేద్దామని సూచించాడు. కాని, యువాన్ ప్రయత్నాలు ఫలిం
చలేదు. బ్రిటిష్ మంత్రియైన జాన్ జార్డన్‌ను, హాన్‌కౌలో, బ్రిటిష్ కౌన్సిల్ శాంతి ప్రయత్నాల్లో
తమకు సహకరించేటట్లు చేయాలని కోరాడు. ఈ లోపల, యువాన్ కనుక రిపబ్లికన్లను సమర్థిస్తే,
భవిష్యత్తులో అధ్యక్షుడిని చేస్తామని, విప్లవ నాయకుడైన హువాంగ్ హిసింగ్ ప్రతిపాదించాడు. ఈ
రాయభార, బేరాలు జరుగుతున్నప్పుడే సన్‌యట్‌సేన్ తాత్కాలిక అధ్యక్షుడుగా డిసెంబర్ 29న ఎన్ను
కోబడ్డాడు. ఈ పరిణామాల్ని సహించలేని యువాన్, శాంతి సంభాషణల్ని మధ్యలో నిలిపివేశాడు.
కాని, అనుయాయులతో విసుగెత్తిన, నిరాశకు గురియైన సేన్, తన పదవిని వదులుకొని, యువాన్‌ను
అధ్యక్షునిగా చేయుటకు అంగీకరించాడు. ఈ విషయం తెలిసికొన్న యువాన్, తనను అధ్యక్షునిగా
చేస్తే మంచూలచేత స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయిస్తానని, విప్లవ నాయకులకు కబురు పెట్టాడు
యువాన్ ప్రతిపాదనను కొన్ని షరతులకు లోబడి, సేన్ అంగీకరించాడు. యువాన్ ప్రయత్నాల
ఫలితంగా, 1912, ఫిబ్రవరి 12న చిగ్‌లు తమ రాజ్యాధికారాన్ని వదలుకొన్నారు. యువాన్‌షీకై
అధ్యక్ష పదవిని మంచూల వద్దనుండి పొదించాడు కాని, విప్లవవాదులనుండి కాదు. యువాన్‌షీకై
అధ్యక్ష పదవిని మంచూల వద్దనుండి సంపాదించాడు కాని, విప్లవవాదులనుండి కాదు. యువాషికై
ప్రదర్శించిన మాయోపాయం, సన్‌యేట్‌సేన్‌కు ఎంతో వ్యధకు గురిచేసింది. రిపబ్లికన్‌లకు అప్పుడు,
యువాన్ తన సమ్మతిని తెలిపాడు సేన్ తన ముడు షరతులకు అంగీకరిస్తే, పదవికి రాజీనామా
చేస్తానన్నాడు. ఆ మూడు షరతులలో మొదటిది నాన్‌కింగ్ రాజధానిగా నిర్ణయించబడాలి. రెండవది
- యువాన్ షీకై తాత్కాలిక అధ్యక్షుడిగా పదవిని నాన్‌కింగ్‌లో చేపట్టాలి; ముడవది - తాత్కా
లిక పార్లమెంటుచే తాత్కాలిక రాజ్యాంగాన్ని రూపొందించాలి. ఫిబ్రవరి 14వ తేదీన, యువాన్
అధ్యక్షుడిగా పార్లమెంటుచే ఎన్నుకోబడి, నాన్‌కింగ్ రాజధానిగా చేయబడింది. రాజధానిగా నాన్
కింగ్‌ను చేసుకోవటం, యువాన్‌షీకైకు ఏమాత్రం ఇష్టంలేదు. అంతేకాక, ఉత్తరంనుండి దక్షిణానికి,
తన రాజకీయ మూలక్షానాన్ని, మార్చటం కూడ, ఇష్టంలేదు. యువాన్‌షీకై తన సైనికులతో
పెసింగ్‌తో అలజడిని సృష్టింపజేసి, తాను ఆ అలజడిని రూపుమాపి, తను పెకింగ్‌లో ఉండటం
తప్పనిసరియని నమ్మింపజేసాడు. కనుక, మార్చి 10వ తేదీన పెకింగ్‌లో పదవిని చేపట్టాడు. మార్చి
11వ తేదీన, 56 ఆర్టికల్స్‌తో తాత్కాలిక రాజ్యాంగాన్ని సన్‌యట్‌సేన్ ప్రతిపాదించాడు. ఇదే, చైనా
తొలిరాజకీయ పత్రం. 1912, ఏప్రిల్ 1వ తేదీన, యువాన్ అధ్యక్షుడైనాడు. 5 ఏప్రిల్‌నాడు,
పెకింగ్ చైనా రాజధానిగా ప్రకటింపబడింది.

BRAOU

## 1. మీ అవగాహన పరిక్షించుకోండి.

1. 1911 విప్లవంతర్వాత, రాష్ట్రాల్లో సైనిక నాయకులు ఎందుచేత ప్రాభల్యాన్ని పొందగలిగిరి.
2. చైనాతొలి రిపబ్లిక్ రాజ్యానికి, సమస్యలను కల్పించిన చైనా నాయకుడెవరు.

## 13.6 యువాన్-షికై-కు మింటాంగ్‌ల మధ్య సంఘర్షణ

యువాన్‌షీకై తన లక్ష్యాన్ని సాధించిన తరువాత, రిపబ్లిక్‌ను హాస్యాస్పదం చేశాడు. దన కిష్టులైన
వారిని, విదేశ వ్యవహారాలకు, ఆంతరంగిక విషయాలకు,యుద్ధ నౌకా శాఖలకు మంత్రులుగా నియ
మించి, విద్య, న్యాయ, వ్యవసాయ, అటవీ శాఖలకు యుంగ్‌మింగ్‌హ్యు సభ్యుల్లో నలుగుర్ని మంత్రులుగా

## 13.7 సంగ్రహంగా

1. 1912 మరియు 1913 మధ్య కాలంలో చైనా దేశంలో గొప్ప సంక్షోభం రాజకీయ ఘర్షణలు, గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ కాలంలో సైనిక నాయకులు రాష్ట్రాల్లో ప్రాభల్యాన్ని పొందారు.

2. యువాన్‌షీకై, ఆనాటి ప్రముఖ అవకాశవాది. అతడే రిపబ్లిక్ తొలి సమస్యలకు బాధ్యుడు.

3. యువాన్‌షికై చక్రవర్తిగా ఏర్పడుటకు చేసిన యత్నం విఫలమైంది. 1915లో విప్లవకారులు అతనికి వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించారు. 1916లో అతని ఆకస్మిక మరణం కూడా ఇందుకు కారణమైంది.

## 13.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1 రాష్ట్రాల్లో సేనా నాయకులు ప్రభలడానికి కారణం, 1911 విప్లవంతర్వాత దేశంలో వ్యాపించిన సంక్షోభం - మరియు యువాన్-షి-కై వారిపై ఆధారపడియుండుట.

2. యువాన్-షి-కై.

II. 1యాంగ్-టు.

2. విప్లవకారులు యువాన్-షి-కైకి వ్యతిరేకంగా సాగించిన యుద్ధం, మరియు అతని ఆకస్మిక మరణం వల్ల, రాజరిక పునరుద్ధరణ ప్రయత్నాలు ఫలించలేదు.

## 13.9. పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) యువాన్-షీ-కై అధ్యక్షుడయ్యేంతవరకు, జీవిత చరిత్రను, సాధించిన కార్యాలను, సంక్షిప్తంగా పేర్కొనండి.

2) యొవాన్‌షీ-కై, కొమింగ్‌టాంగ్‌ల మధ్య సంభవించిన సంఘర్షణను వర్ణించుము. దాని పర్యవసానాలెవ్వి?

II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి షుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) విప్లవకారుల మధ్య నెలకొన్న అయోమయ పరిస్థితిని, అనైక్యతను తెలుపుము.

2) సైనిక నాయకులు, యుద్ధ ప్రభువులు ఎలా ప్రసిద్ధినొందారు?

BRAOU

## 13.10 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Gupta R.S. | : | *History of Modern China* |
| 2. Immanual C.Y. Hsu | : | *The Rise of Modern China* |
| 3. Latourette K.S. | : | *The Chinese, their History and Culture* |
| 4. Paul H. Clyde & Burton F. Beers | : | *The Far East* |
| 5. Vinacke, H.M. | : | *A History of the East in Modern Times* |
| 6. Wallar D.J. | : | *The Government and Politics of Communist China* |
| తెలుగు అకాడమి ప్రచురణ | : | చైనా, జపాన్ దేశాల చరిత్ర |


– కె.ఎస్. కామేశ్వరరావ్

BRAOU

BRAOU

ఈ విధంగా 1894కు పూర్వం సన్ యట్ సెన్ ను రెండుభావాలు గాఢంగా ప్రభావితం చేసాయని చెప్పవచ్చు. అవి, మంచూ పాలనను హింసాత్మక విప్లవం ద్వారా తొలగించటం, చైనాను సంస్కరణల ద్వారా మెరుగుపర్చటం. ఈ పై భావాల్ని బట్టి, సన్ యట్ సెన్ ఆచరణరూపమైన యదార్థవాది. అవసరమైనప్పుడు తన లక్ష్యసాధనలో మార్పులకు సిద్ధపడేవాడు. ఒకే పర్యాయం పైకి పరస్పర విరుద్ధంగా కనిపించే రెండు లక్ష్యాల సాధనకు కృషి చేసేవాడని కూడా చెప్పవచ్చు.

సంస్కరణవాదుల నాయకుడైన లీ-హంగ్-చాంగ్ ను కలుసుకొనడానికి, 1894 వేసవిలో తన మిత్రుడైన ల్యూహోతాంగ్ తో కలిసి ప్రయత్నించాడు. దీనికి కారణం, అప్పటికి సన్ యట్ సెన్ పై, సంస్కరణ వాదులైన వాంగ్ తావో, హోహైల ప్రభావం ఎక్కువగా ఉంది. కాని, లీ-హంగ్ చాంగ్ జపాన్ తో యుద్ధంలో మునిగి ఉండుటవలన, సన్ యట్ సెన్ కు అతని దర్శనం ఈయటంగాని, సన్ యట్ సెన్ సూచనల్ని పరిశీలించటంగాని చేయలేదు. సన్ యట్ సెన్, లీ-హంగ్-చాంగ్ కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో, తన రాజకీయలక్ష్యాల్ని వివరించాడు. ఐరోపా రాజ్యాలు తమ ప్రజల ప్రతిభా, సామర్థ్యాలను పూర్తిగా వినియోగించి, శక్తివంతమైన సంపదకలవి అయినవని, భూమిలోనివి, పైవి, ఆయిన వనరులను పూర్తిగా వినియోగించాయని, స్వేచ్ఛగా వస్తుమార్పిడి విధానాన్ని అవలంబించాయని తెల్పాడు.

చైనాకు కూడా తన అభివృద్ధిని పెంపొందింపచేసుకొనుటకు ఉచిత విద్యాసౌకర్యాన్ని అందరికీ కల్పించాలని, వివిధ శాస్త్రాల్ని, వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచాలని, సూచించాడు. సన్ యట్ సెన్ సూచనలకు సమాధానం లేకపోవడం, మంచూపాలనా పతన రూపమైన ఆ వ్యవస్థ దశను ప్రత్యక్షంగా చూడటం, మొదలయినవి ఇతనిలో ఆ ప్రభుత్వాన్ని కూలద్రోయాలన్న స్థిరనిర్ణయాన్ని పెంపొందింపచేసాయి.

## 12.3 చైనా పునరుద్ధరణ సంఘస్థాపన - 1894 (సియాంగ్-చుంగ్-హ్యు)

సన్ యట్ సెన్ సంస్కరణవాద కార్యకలాపాలకు స్వస్తిచెప్పుటకు, మత ప్రచారకులైన చైనీయ- క్రైస్తవుల యొక్క మద్దతుతో, విప్లవం ద్వారా మంచూ పాలనను కూలద్రోయడానికి నిశ్చయించుకొన్నాడు. ఆ లక్ష్యంతోనే, 1894 నవంబర్ 24 వ తేదీన హనోలూలూ వెళ్ళి, తన సోదరుని సహకారంతో, చైనా పునరుద్ధరణ సంఘాన్ని స్థాపించాడు. మొదట్లో ఇతని లక్ష్యంతో ఏకీభవించి, సభ్యులుగా చేరినవారి సంఖ్య 112. చైనా పునరుద్ధరణ సంఘాన్ని హాంగ్ కాంగ్ లో 1895 ఫిబ్రవరి 27వ తేదీన స్థాపించి, వివిధ రాష్ట్రాలలో శాఖలను స్థాపించాడు. ఈ సంఘ సభ్యులు మంచూలను పారద్రోలాలని, చైనీయ పాలనను పునరుద్ధరించాలని, ఫెడరల్ రిపబ్లిక్ స్థాపన చేయాలని, ప్రతిజ్ఞ పూనారు. ఈ విధంగా సన్ యట్ సెన్ అనుయాయులు, కాంటన్ నగరాన్ని తమ విప్లవ కార్యకలాపాలకు కేంద్రంగా చేయాలని, ఒక పథకం వేసి ప్రయత్నం చేసారు. అయితే ఆ పథకం బయటకు తెలియడంచేత, 48 మంది విప్లవకారులు అమరవీరులయ్యారు. విప్లవకారులకు, నీలి ఆకాశం, తెల్లని సూర్యుడు కల పతాకాన్ని సృష్టించిన లూహోతాంగ్, ఈ అమరవీరులలో ఒకడు. సన్ యట్ సెన్ తన తొలిప్రయత్నం విఫలం కావడంతో, హాంగ్ కాంగ్ కు పారిపోయాడు. కాని, ఆ తరువాత బ్రిటిష్ వారు అయిదేళ్ళపాటు దేశం నుండి వెలివేయడంచేత, అక్కడనుండి జపాన్ కు పారిపోయాడు. జపాన్ లో తన ప్రయత్నాలకు అనుకూలమైన ప్రతిస్పందన కనిపించటంవలన, యోకోహామాలో చైనా పునరుద్ధరణ సంఘాన్ని స్థాపించాడు. అక్కడినుండి హనోలూలూకు వెళ్ళాడు. కాని, హనోలూలూలో సన్ యట్ సెన్ ప్రయత్నాలు ఫలించలేదు. కాంటన్ తిరుగుబాటు విఫలం కావడమే, ఇందుకు కారణం. అయినప్పటికీ, మనఃస్థైర్యం కోల్పోక, విప్లవకారులలో సీరుకారిపోతున్న శక్తిని పునరుద్ధరించేందుకు కృషిచేసి, అమెరికాకు వెళ్ళాడు. అమెరికాలో వున్న విదేశీయ చైనీయులలో నూతన శక్తిని పెంపొందింపచేసి, లండన్ కు ప్రయాణ

BRAOU

మయ్యాడు. అక్టోబర్ 11, 1896 వ సంవత్సరంలో, బ్రిటీష్‌వారు సన్‌యట్‌సెన్‌ను ఎత్తుకుపోయి దాచివేసారు. అయితే, డాక్టర్ కాంట్లి, లండన్‌గ్లోబ్‌ల కృషి ఫలితంగా సన్‌యట్‌సెన్, అక్టోబర్ 22వ విడుదల చేయబడ్డాడు. ఈ సంఘటన ఫలితంగా, సన్‌యట్‌సెన్ అంతర్జాతీయ ప్రఖ్యాతిని సంపాదించాడు. రెండేండ్లపాటు ఐరోపాలో పర్యటించి, సాంఘిక, రాజకీయ పరిణామాలను అధ్యయనం చేసి, 1897 నాటికి, జాతీయ ప్రజాస్వామిక విప్లవాలతో బాటుగా, సాంఘిక విప్లవ ఆవశ్యకతను కూడా గ్రహించాడు. 1897 మధ్యలో జపాన్‌కు తిరిగివచ్చి, పశ్చిమ సామ్రాజ్యవాద దోపిడీకి గురౌతున్నాం అనే భావం గల మిగిలినవారితో, సంబంధాలు పెంచుకొన్నాడు.

ఈ కాలంలోనే జపాన్‌లో, చైనా చక్రవర్తి రక్షణ సమితి వ్యతిరేకతను, సన్‌యట్‌సెన్ ఎదుర్కో వలసివచ్చింది. విప్లవ కార్యకలాపాల వేగాన్ని పెంచేందుకు సన్‌యట్‌సెన్, 1899 లో హాంగ్‌కాంగ్‌లో తమ లక్ష్యాలను ప్రచారం చేసేందుకు 'చుంగ్-జీ-పో' అనే దినపత్రికను ప్రారంభించాడు. 1900 సంవత్సరంలోని బాక్సర్ తిరుగుబాటు నాధారం చేసుకొని, వౌచౌ, కాంటన్‌లలో ఒక తిరుగుబాటును, జరపాలని ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు, వైచౌ తిరుగుబాటు, మధ్య చైనాలో కాంగ్-యు-వీ శిష్యుని నాయకత్వంలో వచ్చిన తిరుగుబాటు, రెండూ కూడా విఫలమయ్యాయి. అయితే, మంచూ పాలకులు బాక్సర్ తిరుగుబాటు తరువాత, అవమానకర పరిణామాలకు బాధ్యులగుటచే, ఇది చైనీయులలో ఒక మార్పులకు దారితీసింది. చైనీయులు సన్‌యట్‌సెన్‌ను దేశభక్తునిగాను, దేశ సంక్షేమం కొరకు పట్టుదలతో కృషిచేస్తున్న విప్లవవాదిగాను, గుర్తించారు. యువకులు విద్యార్థులు, సన్‌యట్‌సెన్‌ను తమలో ఉత్తేజాన్ని కలిగించడానికి, పూజ్యాభావంతో ఆరాధించారు. ఫలితంగా, 1902-1905 మధ్యకాలంలో సన్‌యట్‌సెన్ లక్ష్యం, ప్రజాలక్ష్యంగా రూపొందసాగింది. ఇట్టి విప్లవ అనుకూల వాతావరణంలో సన్‌యట్‌సెన్ 1905 లో, తుంగ్-మెంగ్-హ్యాను స్థాపించతలచాడు.

## 12.4 తుంగ్ మెంగ్ హ్యా 1905 (League of Common Alliance)

వియత్నాం, జపాన్, హోనోలూలూ, అమెరికాలో పర్యటించి, సన్‌యట్‌సెన్ తన ఆశయాల్ని ప్రచారం చేసి, విద్యార్థులను, యువకులను ఉత్తేజపరచి, ఒక విప్లవ పక్షస్థాపనకు పూనుకొన్నాడు. సన్‌యట్‌సెన్ సహాయంతో జపానీయుల వద్దనుండి రహస్యంగా ఆయుధాల్ని తయారుచేయటం, సైనిక వ్యూహారచనను, గెరిల్లా యుద్ధరీతుల్ని 14 మంది విద్యార్థులు నేర్చుకొన్నారు. ఐరోపాలో విద్యాభ్యాసం చేస్తున్న చైనీయ విద్యార్థులను, 1905లో సన్‌యట్‌సెన్ కలిసికొని, తన ప్రబోధ ఫలితంగా, వారందర్నీ నిబద్ధులై, జీవితాన్ని అర్పణ చేసే విప్లవవాదులుగా మలచాడు. చైనాలోని 17 రాష్ట్రాలకు చెందిన కొన్ని వందలమంది విద్యార్థులను కూడకట్టుకొని, టోక్యోలో పెద్దవిప్లవ సంఘాన్ని రూపొందించాడు. ఒక నూతన విప్లవ పక్షానికి విత్తనం జల్లిన సన్‌కు, తన జీవిత కాలంలోనే విప్లవం విజయవంతమవుతుందన్న విశ్వాసం కల్గింది. ఈ విధంగా ఆగస్టు 20, 1905 నాడు, తుంగ్ మెంగ్ హ్యా (లీగ్ ఆఫ్ కామన్ ఎలయెన్స్) రూపొందింది. ప్రారంభోత్సవ సమయంలో 70 మంది సభ్యులుగా చేరారు. 37వ ఏట, సన్‌యట్‌సెన్, తుంగ్ మెంగ్ హ్యా అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు.

## 12.5 సన్‌యట్‌సెన్ భావాలు

విప్లవానికి పూర్వం, అనంతరం, చైనాలో జాతీయ నిర్మాణకార్యక్రమం జరగడానికి ఒక విపులమైన పద్ధతిని, సన్ ప్రతిపాదించాడు. ఆ ప్రతిపాదనలో సన్ రాజకీయ, ఆర్థిక సాంఘిక భావాలకు ఒక రూపం కన్పడుతుంది. మొదటి దశలో, సైనిక ప్రభుత్వంచే విముక్తి కావించబడ్డ ప్రాంతాలలో మూడేండ్లపాటు, సైనికపాలన వుంటుంది. సైనిక ప్రభుత్వం స్థానిక ప్రజల సహకారంతో, రాజ

తిరుగుబాటుకు ప్రయత్నిద్దామనుకొన్నారు. ఈ పథకం సన్‌యట్‌సేన్ విదేశాలలో ఉండగా వేయబడ్డది. అయితే, పశ్చిమ, దక్షిణ, మధ్య చైనాలో రైల్వేలైన్ల నిర్మాణం గురించిన విదేశీయ ధన సహాయం సందర్భంగా, సెజువాన్‌లో తీవ్ర అసంతృప్తి, అశాంతి పరిస్థితులు ఏర్పడ్డాయి. 1911 సెప్టెంబర్ నాటికి, తీవ్రమైన తిరుగుబాటు సెజువాన్‌లో ఆరంభమైంది. హాన్‌కౌలో జరిగిన ఒక ఆకస్మిక సంఘటన, తొందరపాటుతో కూడిన పెద్ద తిరుగుబాటు ఆరంభానికి దారితీసింది. 1911 అక్టోబర్, 10 వ తేదీన వుచాంగ్‌లోని సైన్యం తిరుగుబాటు చేసి, సైన్యాధికారి అయిన లీ-యు- వాన్-హంగ్‌ను రిపబ్లిక్ ప్రకటించమని కోరగా, తిరుగుబాటుదార్లు కీలక ప్రదేశాలైన ఉచాంగ్, హన్‌యాంగ్, హాన్‌కౌ పట్టణాలను ఆక్రమించారు. విప్లవపౌర ప్రభుత్వానికి, విప్లవాదులంటే సానుభూతికల హూపే రాష్ట్ర అసెంబ్లీ చైర్మన్ తాంగ్-హువా-లుంగ్ ను, అధిపతిగా నియమించారు. ఇతడు మిగిలిన రాష్ట్ర పాలకులకు, చింగ్ దర్బార్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించమని, హాన్‌కౌలోని విదేశీయ కాన్సల్స్‌ను తటస్థంగా వుండమని, టెలిగ్రామ్‌లను పంపారు. ఈ చర్య ఫలితంగా, రష్యన్, ఫ్రెంచి కాన్సల్స్‌ను గవర్నర్ జనరల్ సహాయం కోరినప్పుడు, వారు చేయలేమని చెప్పగా, మిగిలినవారు తటస్థంగా ఉన్నారు. రెండు రోజుల్లో హన్యాంగ్, హాన్‌కౌలు విప్లవ వాదుల చేతిలోకి వచ్చాయి. నెలా పదిహేను రోజుల్లో 15 రాష్ట్రాలుగల చైనాలో, $\frac{2}{3}$ వ వంతు భాగం, చింగ్ సార్వభౌమాధికారంనుండి విడిపోయింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. మంచూ ప్రభుత్వాన్ని పడగొట్టాలని సన్‌యట్‌సేన్ ఎందుకు తలంచినాడు.

2. సన్‌యట్‌సేన్ త్రివిధ ప్రజాసూత్రాల లక్ష్యాలేవి.

## 12.7 1911 విప్లవానికి దోహదం చేసిన తీరు

డాక్టర్ సన్‌యట్‌సేన్, అంత త్వరలో విప్లవం నిజమై, విజయవంతమవుతుందని ఊహించలేదు. కనుకనే, అనుకోని విజయాన్ని, దయామయుడైన భగవంతుని భిక్షగా భావించాడు. భగవంతుని దయవలన విప్లవం విజయవంతం అయిందని, డా. సన్‌యట్‌సేన్ భావించేందుకు కారణాలున్నాయి. మంచూ గవర్నర్ జనరల్ కనుక, సైనికాధికారితో విప్లవం ఆరంభమయ్యేటప్పటికి పారిపోకపోతే, విదేశీ కాన్సల్స్ మంచూ పాలకులు కోరికను మన్నించి, విప్లవం అణచివేయుటలో సహాయపడుంటే, విప్లవఫలితం మరోవిధంగా ఉండేదనేది, వాస్తవం. డా. సన్‌యట్‌సేన్ విప్లవం విజయవంతమైందన్న వార్తను వార్తా పత్రికలో చదివి, అమితానందాన్ని శాశ్వతం చేయడానికి, ఇంగ్లండ్ ఫ్రాన్స్ దేశాలకు వెళ్ళి, విప్లవాదులకు సహాయపడమని కోరాడు. విదేశాల దృక్పధంమీద విప్లవం విజయవంతం కావడం ఆధారపడినదన్న సత్యాన్ని గుర్తించినవాడు కావటంచేత, డా. సన్‌యట్‌సేన్ అలా చేయడంలో ఔచిత్యం వుంది. ఈ ప్రయత్నాలు, డా. సన్‌యట్‌సేన్ యొక్క దూరదృష్టితో కూడిన రాజకీయ పరిజ్ఞానాన్ని తెలియజేసాయి.

## 12.8 తాత్కాలిక అధ్యక్షుడు

సన్‌యట్‌సేన్ డిసెంబర్ 25, 1911 నాడు, షాంఘైకు తిరిగి వచ్చాడు. 1911 , డిసెంబర్ 29న, డా. సన్‌యట్‌సేన్‌ను తాత్కాలిక అధ్యక్షునిగా, లీ యువాన్‌హంగ్‌ను ఉపాధ్యక్షునిగా, రాష్ట్రాల ప్రతినిధులు ఎన్నుకొన్నారు. నూతన ప్రభుత్వం, చైనాను రిపబ్లిక్‌గా 1912, జనవరి 1న ప్రకటించింది. ఈ విధంగా 27 సంవత్సరాల ఎడతెగని కృషి అనంతరం, సన్ జీవితాశయం నెరవేరింది.

డా. సన్‌యట్‌సేన్ ప్రభుత్వం వెంటనే ఎదుర్కొన్న ప్రశ్న, జాతీయ ఐకమత్యాన్ని ఏలాసాధించాలి. బలహీనమైన విదేశీయ చింగ్ వంశాన్ని ఏ విధంగా అంతంచేయాలి, అనేవి. నిష్కళంక దేశభక్తుడు, నిస్వార్ధపరుడు, నిజాయితీపరుడైన సన్, చైనా ఏకత్వసాధనకు, చింగ్ వంశపాలన అంతమొందించుటకు, తాను పదవినుండి వైదొలగి, యువాన్-షి-కై కు రిపబ్లికన్ చైనా అధ్యక్ష పదవిని ఇచ్చేందుకు అంగీకరించాడు. అయితే, యువాన్-షి-కై రిపబ్లికన్ వ్యవస్థను సమర్ధించేందుకు అంగీకరించాలని, చింగ్ వంశంవారు తమ పాలనను వదులుకొనేటట్లు చేయటంలో విజయం సాధిస్తానని హామీ ఇవ్వాలని పట్టుబట్టాడు. సన్ షరతులకు యువాన్‌షికై ఒప్పుకొనటంతో, 1912 ఏప్రియల్‌లో స్వచ్ఛంధంగా తన పదవిని వదులుకొన్నాడు. అయితే యువాన్‌ను తాత్కాలిక అధ్యక్షుణ్ని చేయాలన్న తన అనుయాయుల కోర్కెను వీటో చేసాడు యువాన్‌షి-కై బుజుప్రవర్తనయందు ఎంతో నమ్మకంతో పైన పేర్కొన్న నిర్ణయం తీసుకొన్నాడు. కాని, తరువాత పరిణామాలు సన్ తీసుకొన్న నిర్ణయం సరియైనది కాదని ఋజువు చేసాయి.

## 12.9 యువాన్‌షికై కు అనుకూలంగా పదవీవిరమణ

సన్‌యట్‌సేన్ నిబద్ధత గల ఆదర్శ స్వరూపం అని అంగీకరించినప్పటికి, నాయకునిగా తన అనుయాయుల్లో ఆదర్శాల యెడల నిబద్ధతను పెంచటంలో, వైఫల్యం చెందాడని ఒప్పుకొనక తప్పదు. సన్ అనుయాయులు శాంతి కొరకు తాపత్రయపడి, సిద్ధాంతాలకు కట్టుపడని యువాన్‌తో రాజీపడటానికి చేసిన ఆతృతే దానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనాలో రిపబ్లిక్ ఏర్పడటంతో తమ ఆశయం నెరవేరిందని తృప్తిపడ్డారు. కాని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజాజీవన విధానాన్ని, ఆచరణలోకి తీసుకురావలసిన ఆగత్యం ఉన్నదన్న విషయాన్ని, విస్మరించాడు కనుకనే సన్, తన అనుయాయుల పట్ల అసంతృప్తి చెందాడని, అతను పలికిన క్రింది మాటల వలన తెలుసుకోవచ్చు. "విప్లవాత్మక పునర్నిర్మాణం లేనప్పుడు, విప్లవాత్మక అధ్యక్షుని ఉపయోగం ఏమున్నది". బహుశా రిపబ్లిక్ అధ్యక్ష పదవిని ఒదులుకొనటానికి ముందుకు రావడానికి, ఈ అసంతృప్తికూడా కారణం కావచ్చు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడైన యువాన్‌షికై రిపబ్లిక్ కాని, విప్లవవాది కాని, పూర్తిగా అవకాశవాది. అధికార మధాందుడు. కనుకనే, జాతీయ వాదులలో నాడియున్న పార్లమెంటును కాదని, విదేశీయ కంపెనీల నుండి అప్పును సంపాదించాడు. ఈ చర్యకు వ్యతిరేకించిన కిమాంగ్సి, సైనిక గవర్నర్ స్వాతంత్ర్యం ప్రకటించుకొని, మరో నెలలో మరో ఆరుగురు రాష్ట్ర పాలకులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని, రెండవ విప్లవాన్ని ఆరంభించారు. యువాన్‌షికై 1913 నాటి రెండవ విప్లవాన్ని విజయవంతంగా అణిచివేసాడు. ఈ రెండవ విప్లవాన్ని, యువాన్-షికై అణిచివేయ గలగటం, తమలోగల అనైక్యత వలననే అన్న విషయం, సన్‌కు అర్ధమైంది. సన్ నేషలిస్టు పార్టీని 1914 లో రద్దుచేసి జపాన్‌కు వెళ్ళిపోయాడు.

## 12.10 జాతీయ పార్టీ పునర్‌వ్యవస్థీకరణ

సన్, నేషలిస్టు పార్టీని ఒక పటిష్టమైన శక్తిగా రూపొందించేందుకు, నిర్ణయాలు తీసుకోవలసిన అవసరాన్ని గుర్తించాడు. 1914 జూలై 8 వ తేదీన 'చైనీస్ రివల్యూషనరీ పార్టీ' అన్న పేరుతో, నేషనలిస్టు పార్టీని పటిష్టం చేసే చర్యనే ఆరంభించాడు. ప్రతి సభ్యుడు సన్‌కి విధేయుడుగా ఉంటానని, లిఖిత పూర్వకంగా ప్రమాణం చేయవలసిన పద్ధతిని ప్రవేశపెట్టాడు. పార్టీ నాయకత్వంలో, వివిధ దశల నాయకులును నియమించాడు. పార్టీపై, సైన్యంపై, తన అదుపును బాగా ప్రవేశపెట్టిన తరవాత, చక్రవర్తి అగుటకు పథకాలు పన్నుతున్న యువాన్-షి-కై పై యుద్ధాన్ని ప్రకటించాడు. 1916 లో యువాన్-షి-కై ఆకస్మికంగా, తన పథకాలు ఫలించికముందే, మరణించాడు. ఇట్టిపరిస్థితిలో

ప్రెసిడెంట్‌కు, పార్లమెంటుకు, నూతన రాజ్యాంగాన్ని తయారుచేయడానికి అధికారమిచ్చింది. 1914 మే ఒకటవ తేదీన, నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ప్రెసిడెంట్ పదవీ కాలాన్ని, ఈ రాజ్యాంగం 10 ఏండ్లకు పెంచింది. కాల పరిమితి లేకుండా అధ్యక్షుడు తిరిగి ఎన్నుకోబడడానికి, అవకాశాన్ని కలిగించింది. ప్రెసిడెంట్‌కు తన వారసుణ్ణి నియమించేందుకు అధికారమిచ్చింది. ఈ కొత్త రాజ్యాంగం, యువాన్‌ను బిరుదులేని చక్రవర్తిగా చేసింది. 1915 నాటికి, యువాన్ రిపబ్లిక్‌కు ద్రోహం చేయడానికి సంపూర్ణంగా సిద్ధమయ్యాడు.

చక్రవర్తి కాగలుగుటకు తగిన వాతావరణాన్ని, యువాన్‌షీకై సృష్టించుకున్నాడు. యువాన్ ప్రయత్నాలకు విదేశీయులు అడ్డు తగలకుండా వుండేందుకు, జపాన్ చైనాపై బలవంతంగా రుద్దిన 21 కోర్కెలను ఆమోదించడమే కాక, రష్యా, ఇంగ్లండ్‌లకు, ఔటర్ మంగోలియా, టిబెట్‌లలో ఉన్న ప్రత్యేక హక్కులను కాపాడుతానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. చైనాలో ప్రస్తుత సమస్యలను పరిష్కారమార్గం రాజ్యాంగబద్ధ రాజరికమే అన్న అభిప్రాయానికి, ప్రాబల్యం పెరిగింది. యాంగ్‌తు రాజ్యాంగబద్ధ రాజరికం కావాలని బహిరంగంగా ప్రకటించాడు. 1915 ఆగస్టు 21న యువాన్‌ను చక్రవర్తిగా చేయడానికి. 'ది పీస్ ప్లానింగ్ సొసైటీ' ప్రయత్నంచేసింది. ఈ విధంగా రాచరిక పునరుద్ధరణ ఉద్యమం తీవ్రతరమైంది. యువాన్‌షీకై ఈ ఉద్యమంతో తనకెట్టి సంబంధంలేదని ప్రకటించాడు. అయినప్పటికి, ప్రజాప్రతినిధుల సభ 1915 నవంబర్ 25వ తేదీన, అత్యధిక సంఖ్యాకుల ఆమోదంతో రాజరికాన్ని ఆమోదించింది. డిసెంబర్ 11, 12 తేదీలలో రాష్ట్రాల ప్రతినిధులు, యువాన్ చైనా చక్రవర్తి అగుటకు అంగీకరించమని ఒక పిటీషన్‌ను పెట్టారు. చక్రవర్తి అగుటకు తనకేమాత్రం ఆసక్తి లేనట్లు నటించి, యువాన్‌షీకే 1916లో చక్రవర్తి అగుటకు అయిష్టంగా అంగీకరిస్తున్నట్లు నటించాడు.

యువాన్ రిపబ్లిక్‌కు ద్రోహం తలపెటుతున్నప్పుడు, విదేశాలలో ఉన్న సన్‌యట్‌సేన్, కొమింగ్ టాంగ్ పార్టీని సంస్కరించి, యువాన్‌కు వ్యతిరేకంగా పోరాటం సాగించేందుకు నిర్ణయించాడు. 1915లో విప్లవవాదులు యువాన్‌కు వ్యతిరేకంగా, యుద్ధాన్ని ఆరంభించాడు. 1915 డిసెంబర్ 23వ తేదీన, విప్లవ వాదుల 'నేషనల్ ప్రొటెక్షన్ ఆర్మీ' (జాతీయ రక్షసైన్యం) రాచరిక ఉద్యమాన్ని రెండు రోజుల్లో నిలిపివేయాలని కోరింది. యువాన్ ఒప్పుకోక పోవడంతో, కాలక్రమేణ యువాన్, కియాచౌ, క్వాంగ్ సి రాష్ట్రాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నాయి. షాంటుంగ్ రాష్ట్రంలో, రాచరిక పునరుద్ధరణ వ్యతిరేక ఉద్యమం తలెత్తింది. విప్లవవాదులందరూ, సైనిక వ్యవహారాల కౌన్సిల్ పేరుతో ఏకం కావడంతో, యువాన్ కలలకు, గొప్ప విఘాతం ఏర్పడింది. విప్లవవాదులు యువాన్‌ను అధ్యక్షునిగా గుర్తించేందుకు నిరాకరించారు. కాలక్రమేణా, యువాన్‌కు ఇష్టులు, నమ్మకస్తులు కూడా అతని ప్రయత్నం ఫలించదని భావించి, యువాన్‌ను రాజీనామా ఇయ్యమని సలహా ఇచ్చారు. ఇట్టి పరిస్థితుల్లో 1916లో, తన 56వ ఏట యువాన్‌షీకై, అవమానకర పరిస్థితుల్లో, విషాద వాతావరణంలో మరణించాడు. యువాన్ చనిపోయిన అనంతర దశాబ్ది కాలంలో, చైనాలో తలెత్తిన సంక్షోభానికి ప్రధాన కారకుడు, చిత్తశుద్ధి, నిజాయితీ, జాతీయ ఆదర్శాలు లేని యువాన్‌షీకై అని, నిస్సందేహంగా చెప్పవచ్చు. అతని మరణం, విచ్ఛిన్నకర శక్తులు తలెత్తి, చైనాలో అలజడిని, అనిశ్చిత వాతావరణాన్ని ఏర్పరచడానికి, అనుకూలమైంది. స్వార్థపరులు, రాష్ట్ర పాలకులు, అయిన యుద్ధ ప్రభువులు, తమలో తాము దెబ్బలాడుకొని, చైనా రిపబ్లిక్ చరిత్రలో ఈ కాలాన్ని ఒక చీకటి కాలంగా రూపొందించారు.

## 11. మీ అవగాహన పరిక్షించుకోండి.

1. జాతీయ విమోచనా, రాజ్యాంగబద్ధ రాచరికం ద్వారా సాధించాలని ప్రచారం చేసిన నాయకుడెవరు.
2. చైనాలో రాజరికాన్ని పునరుద్ధరించాలని చేసిన యత్నం ఏ విధంగా విఫలమైంది.

BRAOU

## 13.7 సంగ్రహంగా

1. 1912 మరియు 1913 మధ్య కాలంలో చైనా దేశంలో గొప్ప సంక్షోభం రాజకీయ ఘర్షణలు, గందరగోళ పరిస్థితులు లేర్పడ్డాయి. ఈ కాలంలో సైనిక నాయకులు రాష్ట్రాల్లో ప్రాభల్యాన్ని పొందారు.

2. యువాన్‌షీకై, ఆనాటి ప్రముఖ అవకాశవాది. అతడే రిపబ్లిక్ తొలి సమస్యలకు భాద్యుడు.

3. యువాన్‌షికై చక్రవర్తిగా ఏర్పడుటకు చేసిన యత్నం విఫలమైంది. 1915లో విప్లవకారులు అతనికి వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించారు. 1916లో అతని ఆకస్మిక మరణం కూడా ఇందుకు కారణమైంది.

## 13.8 మీ అవగాహన పరిక్షించుకోండి - జవాబులు

I. 1 రాష్ట్రాల్లో సేనా నాయకులు ప్రభలడానికి కారణం, 1911 విప్లవంతర్వాత దేశంలో వ్యాపించిన సంక్షోభం - మరియు యువాన్-షి-కై వారిపై ఆధారపడియుండుట.

2. యువాన్-షి-కై.

II. 1యాంగ్-టు.

2. విప్లవకారులు యువాన్-షి-కైకి వ్యతిరేకంగా సాగించిన యుద్ధం, మరియు అతని ఆకస్మిక మరణం వల్ల, రాజరిక పునరుద్ధరణ ప్రయత్నాలు ఫలించలేదు.

## 13.9. పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) యువాన్-షీ-కై అధ్యక్షుడయ్యేంతవరకు, జీవిత చరిత్రను, సాధించిన కార్యాలను, సంక్షిప్తంగా పేర్కొనండి.

2) యొవాన్‌షీ-కై, కొమింగ్‌టాంగ్‌ల మధ్య సంభవించిన సంఘర్షణను వర్ణించుము. దాని పర్యవసానాలెవ్వి?

II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి షుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1) విప్లవకారుల మధ్య నెలకొన్న అయోమయ పరిస్థితిని, అనైక్యతను తెలుపుము.

2) సైనిక నాయకులు, యుద్ధ ప్రభువులు ఎలా ప్రసిద్ధినొందారు?

BRAOU

# ఖండం - V కమ్యూనిస్ట్ చైనా

14,15,16,17 భాగాలు ఈ ఖండంలో వున్నాయి. జాతీయ వాదుల, కమ్యూనిస్టుల మధ్య ప్రారంభమయిన ఘర్షణ, అంతర్యుద్ధానికి దారితీయడం అందులో కమ్యూనిస్టులు విజయాన్ని సాధించి కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని నెలకొల్పడం, ఈ ఖండంలోని భాగాల్లో విశదీకరించారు. చివరి భాగంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (కమ్యూనిస్ట్ చైనా) సాధించిన విజయాలను చర్చించడం జరిగింది.

భాగం 14 : మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా 21 కోర్కెలు
భాగం 15 : మే 4 ఉద్యమం చైనా కమ్యూనిస్ట్ పార్టీ.
భాగం 16 : కౌమింటాంగ్ కమ్యూనిస్టుల ఘర్షణ
భాగం 17 : అంతర్యుద్ధం, చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలు

BRAOU

BRAOU

# భాగం 14 : మొదటి ప్రపంచయుద్ధం చైనా - 21 కోర్కెలు

విషయక్రమం


14.0 లక్ష్యాలు.

14.1 పరిచయం

14.2 పూర్వరంగం - 1917 వరకు చైనా తాటస్థ్యం

14.3 జపాన్ 21 కోర్కెలు

14.4 కోర్కెలను అంగీకరించడం

14.5 1917లో అమెరికా ప్రోద్బలంపై యుద్ధంలో చైనా ప్రవేశం.

14.6 చైనాపై ప్రపంచయుద్ధం ప్రభావం.

14.7 సంగ్రహంగా

14.8 మీ అవగాహన పరీక్షించుకోండి. జవాబులు.

14.9 పరీక్ష నమూనా ప్రశ్నలు.

14.10 ఉపయుక్త గ్రంథాలు


## 14.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. చైనా మొదటి ప్రపంచయుద్ధంలో ప్రవేశించడానికి దారితీసిన పరిస్థితులను వివరించగలగాలి.
2. జపాన్ 21 కోర్కెల ముఖ్యాంశాలు, లక్ష్యాలు, వాటి ఫలితాలను చర్చించగలగాలి.
3. చైనాపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావాన్ని విశ్లేషించగలగాలి.

BRAOU

## 14.1 పరిచయం

మొదటి ప్రపంచయుద్ధకాలంలో చైనా అనైక్యతకు గురైంది. 1911 విప్లవంతర్వాత, రాజకీయ అనైక్యత వల్ల దేశం సంక్షోభంలో పడింది. ఈ పరిస్థితులను ఉపయోగించుకొన్న జపాన్, చైనాపై 21 కోర్కెలు రుద్దింది. ఈ పాఠంలో 21 కోర్కెల వివరాలు చర్చించడం జరిగింది. చైనా మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొనడానికి దారితీసిన పరిస్థితులు, మరియు చైనా పై దాని ప్రభావాన్ని ఈ పాఠంలో చర్చించడం జరిగింది.

## 14.2 పూర్వరంగం - 1917 వరకు చైనా తటస్థంగా ఉండుట

1914లో మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభమైంది. ఇది ప్రధానంగా ఐరోపీయ సంఘర్షణ. 1914 నాటికి, చైనా రిపబ్లిక్‌గా అవతరించినప్పటికీ, శాంతిభద్రతలు, సుస్థిరత, కొరవడ్డాయి. చైనా రాజకీయ అనైక్యతా సమస్యను ఎదుర్కొంటున్నది. చైనా ఆర్థిక పరిస్థితి అతి హీనంగా ఉంది. చైనా ఎదుర్కొంటున్న ఆర్థిక దివాలా స్థితిని పరిష్కరించడానికి, అంతర్జాతీయ బ్యాంకర్ల నుండి యువాన్‌షీకై

రుణం తీసుకున్నాడు. కాని, ఈ రుణం ఆర్థిక సమస్యకు పరిష్కార మార్గం చూపకపోగా, విదేశీయ పెట్టుబడిదారుల ఉక్కు పిడికిళ్ళలోనికి, చైనాను తీసుకువెళ్ళింది. సన్‌యట్‌సేన్ నాయకత్వంలోని విప్లవ వాదులకు, స్వార్థపరుడైన యువాన్‌కు మధ్య, బహిరంగ ఘర్షణకు విదేశీయ రుణ సమస్య అంకురార్పణ చేసింది. ఈ తరుణంలోనే యువాన్‌షికై, రాచరిక పునరుద్ధరణకు పూనుకోవాలని రహస్యంగా ఆరోచనలు చేస్తున్నాడు. పైన పేర్కొన్న సమస్యల వలయంలో చైనా బిగుసుకు పోయిన కాలంలో, మొదటి ప్రపంచ యుద్ధారంభం చైనాలో ప్రమాద హెచ్చరికను వినిపింప జేసింది. మొదటి ప్రపంచ యుద్ధారంభం కాగానే చైనాలో వచ్చిన మొదటి ఆలోచన ఏమిటంటే, సాధ్యమైనంత వరకు చైనా భూభాగాన్ని యుద్ధరంగ ప్రభావం నుండి స్వేచ్ఛగా ఉండేటట్లు చూడాలనుకోవడం కనుక, యువాన్‌షికై చైనా తటస్థస్థితిని కాపాడడంలో సహాయపడమని, అమెరికాను కోరాడు. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్, బ్రయాన్ చైనా కోర్కెను మిగిలిన దేశాలకు తెలిపాడు. కాని, మిగిలిన దేశాల ప్రతిస్పందన అనుకూలంగా లేకపోవడంతో, చైనా ఒంటరిగా ఉండేందుకు నిశ్చయించుకొని, మొదటి ప్రపంచ యుద్ధంలో తటస్థంగా ఉంటానని ప్రకటించింది.

చైనా తటస్థ విధానాన్ని ప్రకటించిన తరవాత, విదేశీయులకు కౌలుకిచ్చిన చైనా భూభాగ విషయం ఏమిటన్న సమస్య తలెత్తింది. జర్మనీ అధీనంలో ఉన్న త్సియుంగ్‌తావో, చైనా దృష్టిని తక్షణం ఆకర్షించింది. ఈ విషయంపై చైనా జర్మనీతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాన్ని, ఇంగ్లాండ్ వ్యతిరేకించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొంటున్న జపాన్ చొరవను ప్రదర్శించి, 1914 ఆగస్టు, 16 నాటికి షాంటుంగ్ రాష్ట్రంలో తన క్రిందనున్న భూభాగాలను, 1914 సెప్టెంబర్ 15 లోపల తనకిచ్చివేయమని, జర్మనీకి తుది హెచ్చరిక చేసింది. జపాన్ చేసిన హెచ్చరికను, జర్మనీ లెక్కచేయక పోవడంతో, ఆగస్టు 23న జర్మనీపై, జపాన్ యుద్ధాన్ని ప్రకటించింది. పైగా, బలప్రయోగం ద్వారా త్సియాంగ్ తావో నుండి జర్మన్‌లను తరిమివేయాలని ప్రయత్నించింది. జపానీయులు త్సియాంగ్ తావోను, 1914 నవంబర్ 7న ఆక్రమించారు. కౌలుకిచ్చిన భూభాగాన్నే కాక, షాంటుంగ్‌లోని జర్మన్‌ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాలను, జపాన్ ఆక్రమించింది. సైనికావశ్యకత మిషతో, కౌలుకిచ్చిన భూభాగానికి వెలుపలనున్న రైలు రోడ్లను సంరక్షించే బాధ్యతను, దుందుడుకుగా జపాన్ తనపై వేసుకుంది. త్సియాంగ్ తావోనోని సుంకం వసూలుచేయు జర్మన్‌లను కూడ, జపానీయులు తరిమి వేసారు. షాంటుంగ్ రాష్ట్రమంతటిని, తటస్థ భూభాగంగా చూడాలన్న యువాన్-షికై కోర్కెను, జపాన్ త్రోసిపుచ్చింది. దీన్ని వంకగా తీసుకొని, జపానీయులు చైనాపై తమ 21 కోర్కెలను రుద్దేందుకు పూనుకొన్నారు.

## 14.3 జపాన్ 21 కోర్కెలు

1915 జనవరి, 18 నాడు, జపాన్ ప్రధానమంత్రి, హియోకి, చైనా అధ్యక్షుడైన యువాన్‌షి-కైకు 2 1 కోర్కెల పత్రాన్ని అందజేసాడు. ఈ 21 కోర్కెల్ని 5 వర్గాలుగా విభజించవచ్చు. జపాన్ 21 కోర్కెల పత్రాన్ని అందజేసిందన్న విషయాన్ని చైనా రహస్యంగా ఉంచాలని, షరతు పెట్టారు. 21 కోర్కెలలో మొదటి వర్గం కోర్కెలు, షాంటుంగ్ రాష్ట్రంలో జర్మనీ కౌలుక్రింద నున్న పూర్వపు హక్కులపట్ల, చైనా వైఖరికి సంబంధించినవి. షాంటుంగ్‌లో జర్మనీ హక్కులను సంబంధించిన జపాన్ - జర్మనీ ఒడంబడిక ప్రకారం నడచుకోటానికి, చైనా అంగీకరించాలి. షాంటుంగ్‌లోని భూభాగాన్ని మరే దేశానికైనా కౌలుకి కాని, పూర్తిగా ఇచ్చి వేయడానికిగాని, చైనాకు హక్కులేదు. చెఫూ నుండి త్సింగ్‌టన్, త్సినియన్ రైలుమార్గం వేయడానికి, చైనా అంగీకరించాలి. కొన్ని నగరాలలో విదేశీయుల నివాసానికి, వ్యాపారానికి, చైనా అనుమతినివ్వాలి. రెండవ వర్గంలోని కోర్కెలేమంటే, దక్షిణ మంచూరియా, మధ్య మంగోలియాలో, జపాన్ స్థానానికి సంబంధించిన పోర్ట్ ఆర్థర్, డరిసెన్ కౌలును, 25 ఏళ్ళనుండి 99 ఏళ్ళ వరకు పొడగించాలి. దక్షిణ

మంచూరియా రైల్వే, అంటుంగ్-ముక్డెన్ రైల్వేలకు సంబంధించిన ఒప్పందాలలోని మార్పులకు, చైనా అంగీకరించాలి, వ్యావసాయిక, పారిశ్రామిక, వ్యాపార విషయాలకు సంబంధించి, భూమిని కొనుగోలు చేయడానికి, కౌలుకు పుచ్చుకొనడానికి, జపానీయుల హక్కును చైనా అంగీకరించాలి. దక్షిణ మంచూరియాలోను, తూర్పు, ఇన్నర్ మంగోలియాలో ప్రవేశించడానికి, జపానీయులకు హక్కునివ్వాలి గనులు త్రవ్వే హక్కును, జపానీయులకే ఇవ్వాలి. ఈ ప్రాంతాలలో మూడో దేశానికి దేనికైనా, రైలు రోడ్ల నిర్మాణానికి పారిశ్రామిక రుణాన్నిచ్చే హక్కులను విడుదలచేసేముందు, జపాన్ నుండి అనుమతిని సంపాదించాలి. ఈ ప్రాంతంలో విదేశీయ సలహాదార్లను నియమించే ముందు, జపాన్‌తో చైనా సంప్రతించాలి. కిరిన్ చాంగ్ చున్ రైల్వేపై అజమాయిషీ, నిర్వహణలు జపాన్‌కు 99 ఏళ్ళపాటు, ఇవ్వబడాలి. ఇక మూడవ వర్గపు కోర్కెలు ఏమిటంటే, యాంగ్‌ట్జె లోయలో జపాన్ పారిశ్రామీకరణ మూలధనానికి సంబంధించినవి. హన్-యోపిగ్ కంపెనీని, చైనా, జపాన్ కంపెనీగా మార్చి, తగినంత ముడి జనుమును జపాన్‌కు సరఫరా చెయ్యాలి. యాంగ్‌ట్జె లోయలో కొన్ని ప్రాంతాల్లో, గనుల త్రవ్వకంపై గుత్తాధిపత్యం, పై కంపెనీకే ఇవ్వాలి. ఇక నాలుగవ వర్గపు కోర్కెలు ఏమిటంటే, చైనా తీర ప్రాంతాన్ని మరెవ్వరికీ ఇవ్వకూడదన్న వాటికి సంబంధించినవి. చైనా తీర సరిహద్దు ప్రాంతంలోని రేవు పట్టణంకాని, ద్వీపం కాని, అఖాతం కాని, మరే దేశానికి ఇవ్వడం కాని, కౌలుకివ్వటంకాని చేయకూడదు. ఇక ఐదో వర్గపు కోర్కెలు, ప్రత్యేకమైన కోర్కెలను, లేదా ఇష్టాలను సంబంధించినవి. చైనా తన సైనిక, రాజకీయ, ఆర్థిక సలహాదారులుగా జపానీయులను నియమిస్తే బాగుంటుదన్న ఆశను, వ్యక్తం చేశారు. చైనా లోపలి భూభాగంలోనికి జపానీయులు వెళ్ళటానికి అనుమతి ఇవ్వాలి. చైనా, జపాన్‌ల సంయుక్త అజమాయిషీ క్రింద, చైనా పోలీస్ శాఖ పనిచేయాలి చైనా తన ఆయుధాలను, జపాన్ నుండి కొనాలి. చైనా ఆయుధాగారంపై చైనా-జపాన్‌ల సంయుక్త అజమాయిషీ ఉండాలి. జపానీయులకు రైలు రోడ్ల నిర్మాణంపైన, మతప్రచారం పైన హక్కులు ఇవ్వాలి.

## 14.4 21 కోర్కెలకు ఆమోదాన్ని తెల్పుట

జపాన్ ప్రధానమంత్రి, హియోకీ 21 కోర్కెల పత్రాన్ని ప్రత్యక్షంగా యువాన్ షీకైకి ఇచ్చారు. అంతేకాక, జపాన్ ప్రతిపాదించిన 21 కోర్కెల పత్రాన్ని అతి రహస్యంగా ఉంచమని కూడా అడిగాడు. 1915 జనవరి 8 నుండి, మే 15 వరకు, సంభాషణ కొనసాగబడ్డాయి. యువాన్‌షికై పై జపాన్ ప్రభుత్వం విపరీతమైన ఒత్తిడిని తీసుకువచ్చింది. 21 కోర్కెలను అంగీకరించకపోతే, దాడి చేస్తామని జపాన్ బెదిరించింది. అంతేకాక, తమ కోర్కెలను అంగీకరించకపోతే, విప్లవవాదులకు సైనిక, ఇతర సహకారం అందజేసి, యువాన్‌షీకై ప్రయత్నాల్ని విఫలం చేస్తామని కూడా బెదిరించారు. 21 కోర్కెల్ని అంగీకరిస్తే, యువాన్‌షీకై రాజరిక పునరుద్ధరణ ఉద్యమానికి సహాయం అందజేస్తామని ఆశ చూపించారు. పై విధంగా బెదిరింపుల, ఆశల ద్వారా తమ దృక్పథాన్ని జపానీయులు యువాన్‌కు ఖచ్చితంగా తెలిపారు. యువాన్‌షీకై ఎంతో ఆలోచించి, చర్చించి, 21 కోర్కెలను ఆమోదించాడు. ఫలితంగా, చైనా ఆత్మగౌరవానికి, సార్వభౌమాధికారానికి, హాని కలగడంచేత, విప్లవవాదులు తీవ్ర విమర్శకు గురి అయ్యాడు. 1918 లో యువాన్‌షీకై, ఎంతో మానసిక వ్యధకు గురియై, అసంతృప్తితో కన్ను మూశాడు. తరవాత, లీ యువాన్ హకాన్ అధ్యక్షుడయ్యాడు. ఈతడు దక్షిణ తిరుగుబాటు దారుల నాయకుడవటంచేత, చైనాను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నం విఫలమయింది. రాజకీయ అధికారం, సైనిక ప్రభుత్వ హస్తగతమయింది. సైనిక ప్రభువుల స్వార్థపూరిత పోటీ ఫలితంగా, అరాచకం, అనిశ్చిత స్థితి పెరిగిన పరిస్థితుల్లో, చైనా తన తటస్థ విధానాన్ని వదులుకొని, 1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రవేశించింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. మొదటి ప్రపంచ యుద్ధానికి, చైనాతక్షణ ప్రతిక్రియ ఎట్టిది.
2. 21 కోర్కెల ప్రధాన లక్ష్యమెట్టిది?


## 14.5 1917లో అమెరికా ప్రోద్బలంతో చైనా యుద్ధంలో ప్రవేశించుట

1917లో అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్, జర్మనీలో దౌత్య సంబంధాల్ని తెగతెంపులు చేసుకొని, అన్ని తటస్థ రాజ్యాలను తన విధానాన్ని కొనసాగించమని కోరాడు. పెకింగ్‌లోని అమెరికన్ మంత్రి, పాల్. ఐ. రెయిన్‌సే అప్పటి చైనా ప్రధాని త్యువాన్ చిన్‌జిని, యుద్ధంలో చేరడానికి ఒప్పించాడు. అంతేకాక, చైనాచేత జర్మనీపై యుద్ధాన్ని ప్రకటింపచేయించాడు. అమెరికా ప్రయత్నాల సందర్భంగా, జర్మన్‌లు చైనీయ కూలీలను తీసుకువెళుతున్న 'ఎథోస్' అను ఫ్రెంచి ఏడను నాశనం చేయించడం, ఎంతో సహకరించింది. ఈ ఘర్షణలో 543 మార్చి 14వ తేదీన, చైనా తన దౌత్య సంబంధాల విషయంలో, జర్మనీతో తెగతెంపులు చేసుకొంది. ఈ సంఘటన చైనాలో మళ్ళీ మరో ఆందోళనకు దారితీసింది. త్యువాన్‌చిన్‌జికి వ్యతిరేకత ఉండటంచేత, మరొక సైనిక ప్రభువైన చాంగ్‌స్యున్‌ను అధ్యక్షునిగా నియమించారు. ఇతడు మంచూ పాలనను జూన్ 1 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు పునరుద్ధరించాడు. ఈ పరిణామం నచ్చని మిగిలిన యుద్ధ ప్రభువులు, చాంగ్‌స్యున్‌ను తొలగించి, మరల త్యువాన్‌చిన్‌జిని అధ్యక్షునిగా చేశారు. 1917, ఆగస్టు 14న త్యువాన్ జర్మనీపై యుద్ధాన్ని ప్రకటించాడు. ఈ పై కారణాల చేత, తనకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా, అమెరికా నెమ్మది నెమ్మదిగా ప్రభావితం చేయడంచేత, చైనా మొదటి ప్రపంచ యుద్ధంలో చేరింది. యుద్ధానంతర చైనాలో జర్మనీకి స్థానం లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్‌లు, పరోక్షంగా చైనాను యుద్ధంలోకి చేర్చాయి. అయినా, 1918 వరకు చైనా నిర్లిప్తంగా యుద్ధంలో పాల్గొంది.

BRAOU

## 14.6 చైనాపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావం

1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా పాల్గొనటంవల్ల మిత్ర రాజ్యాలకు, చైనాకు కావలసిన ఫలితాలు లభ్యమయ్యాయి. మొదటగా, సుంకాన్ని విధించడంలో చైనాకు తగినంత మార్పు వచ్చింది. వివిధ ఒప్పంద రేవు పట్టణాలలో ఉన్న జర్మన్, ఆస్ట్రియన్, నివాస ప్రాంతాలపై, చైనా తన ఆధిపత్యాన్ని తిరిగి సంపాదించుకోగలగడం, రెండవ లాభం. చైనా చెల్లించవలసిన బాక్సర్ తిరుగుబాటు నష్టపరిహారాన్ని, జర్మనీకి, ఆస్ట్రియాకూ, ఇవ్వనక్కరలేదనడమే కాకుండా, 5 ఏళ్ళ పాటు మిత్రరాజ్యాలకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని కూడా నిలువు చేయడం, మూడవ లాభం. ఈ వెసులుబాటు మూలంగా, చైనా ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగయింది. జపాన్‌లో సమానంగా శాంతి సంభాషణలలో చైనా పాల్గొనడం, చైనా సంపాదించిన చివరి లాభం. ఈ పైన పేర్కొన్నవి చైనాకు లాభదాయకాలుకాగా, మిత్రరాజ్యాలు చైనా యుద్ధంలో పాల్గొనడంవల్ల, కొన్ని లాభాల్ని సాధించాయి. చైనా చౌకగా సరఫరాచేసిన కూలీలు మిత్రరాజ్యాలకు ఎంతో లాభాన్ని చేకూర్చి పెట్టారు. చైనా అవసరమైన ముడి పదార్థాల్ని, ఆహార పదార్థాల్ని సరఫరా చేయడంవల్ల, మిత్రరాజ్యాలకు లెక్కలేనంత లాభం కలిగింది. చైనా రేవు పట్టణాల్లో నిలిపి వేయబడ్డ జర్మన్ ఓడల్ని, మిత్రరాజ్యాలు తమకు ఉపయోగపడే విధంగా వాడుకోగల్గారు.




JAPAN IN CHINA AND SIBERIA
DURING WORLD WAR I

మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనటంవల్ల, చైనా చెప్పుకోదగినన్ని లాభాల్ని పొందలేక పోయినప్పటికీ, జర్మనీ, ఆస్ట్రియా, హంగరీలలో చైనా కుదుర్చుకున్న అసమాన ఒప్పందాలు రద్దుకావడం, చైనా రాజకీయ అంతస్థు పెంచింది. మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనటంవల్ల, చైనా సమానత్వ హోదా ప్రాతిపదికపై, సమకాలిన విదేశీయ పాలకులతో కొత్త ఒప్పందాలు కుదుర్చుకొనడానికి వీలయింది. చైనాలో గాఢమైన జాతీయవాద భావ వ్యాప్తికి దోహదం కలిగింది. 1911 విప్లవం సాధించలేక పోయినదానిని, చైనా మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొనడంచేత సాధించగలిగిందని, చెప్పడం, ఏ మాత్రం అతిశయోక్తికాదు. యువతరంలోని జాతీయ దృక్పథంలో తీవ్రమైన మార్పులు తీసుకువచ్చిన మేఢో ఉద్యమం కూడా, ఈ కాలంలోనే ఆరంభమైంది.

మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా పాల్గొన్న ఫలితంగా, చైనీయ పరిశ్రమలు, వ్యాపారం, ఎంతో అభివృద్ధి చెందాయి. నూలు మిల్లుల, పిండి మరల సంఖ్య, పెరగగా, సిల్క్, అగ్గిపెట్టెల, సిమెంట్, సిగరెట్ల ఉత్పత్తి, ఎన్నో రెట్లు పెరిగింది పారిశ్రామిక వ్యాపారాభివృద్ధికి అవసరమైన ఆధునిక బ్యాంకుల, జాయింట్ స్టాక్ కంపెనీల సంఖ్య గణనీయంగా పెరిగింది. విదేశీయ వాణిజ్యపు లోటు, 1913లో 166 మిలియన్ల టేల్స్ ఉండగా, 1919 నాటికి 16 మిలియన్ టేల్స్‌కు తగ్గిపోయింది. 1914 లో సిల్క్ బట్టల ఎగుమతి 87.517 టన్నుల కాగా, 1919 నాటికి 131.506 టన్నులకు పెరిగింది 1911లో నూలు మిల్లుల సంఖ్య 22 కాగా, 1921 నాటికి 1213 కు పెరిగాయి. 1916లో పిండి మరలు 67 కాగా, 1918 నాటికి 87కు పెరిగాయి. 7 ఆధునిక బ్యాంకులు, 1923 నాటికి 121 కి పెరిగాయి. 1923లో ఆవిరి ఓడలు 893 ఉండగా, 1918 నాటికి అవి 2027కు పెరిగాయి. బొగ్గు ఉత్పత్తి 1913లో 12.8 మిలియన్ల టన్నులు ఉండగా, 1919 నాటికి 20.1 టన్నులకు పెరిగింది. ఈ పారిశ్రామిక అభ్యుదయ ఫలితంగా, రాజకీయ చైతన్యాన్ని సంతరించుకొన్న వ్యాపార వర్గం, కూలీ వర్గ సంఖ్య 1913 నాటికి మూడు మిలియన్లకు చేరింది. ఈ క్రొత్త వ్యాపార వర్గం. తన

BRAOU

అభిలాషలను కాపాడుకొనే స్థిర నిర్ణయానికి వచ్చింది. ఈ పారిశ్రామిక, వ్యాపారాభివృద్ధి, పెద్ద పెద్ద పట్టణాలు ఏర్పడుటకు, నగర నాగరిక అభివృద్ధికి దోహదం చేసింది. సామ్రాజ్యవాదపు దోపిడీనుండి, అంతర్గత సంక్షోభం నుండి, చైనాను కాపాడాలన్న గాఢమైన వాంఛ కలిగిన దేశభక్తిపరులైన, బలమైన జాతీయవాదశక్తుల ఆవిర్భావానికి, మొదటి ప్రపంచ యుద్ధం సహాయం చేసింది. చైనా రిపబ్లిక్ చరిత్రలో నూతన యుగారంభానికి పునాది, ఈ కాలంలోనే వేయబడింది.

**II. మీ అవగాహన పరీక్షించుకోండి**

II 1.ఏ సంఘటన వలన చైనా జర్మనీపై యుద్ధ ప్రకటన చేయవలసివచ్చింది.

2.చైనా పరిశ్రమలపై, మొదటి ప్రపంచయుద్ధ ప్రభావమెట్టిది.

## 14.7 సంగ్రహంగా

1. మొదటి ప్రపంచయుద్ధారంభ దశలో చైనా తటస్థంగా ఉండాలనె విధానాన్ని పాటించింది. కాని 1916లో అమెరికా మరియు ఇతర మిత్రదేశాల ప్రోత్సాహంతో, యుద్ధంలో ప్రవేశించింది.

2. చైనా బలహీనత వల్ల ఏర్పడిన సంక్షోభ పరిస్థితుల ఆధారంగా చేసుకొని, జపాన్ 21 కోర్కెలను ప్రవచించింది. ఈ కోర్కెల అంతర్యం, షాంచింగ్, మంచూరియాలపై జపాన్ ఆధిపత్యాన్ని చైనా అంగీకరించాలని తెలియచేసింది. యువాన్-షి-కాయ్ వీటిని ఆమోదించాడు.

3. మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొనటంవల్ల చైనా లాభపడింది. తన ఆధిపత్యాన్ని అధిక ప్రాంతాలపై పునరుద్ధరించుకోగలిగింది. బాక్సర్ తిరుగుబాటుకు సంబంధించిన నష్టపరిహారంనుండి విముక్తిచెందింది. పరిశ్రమలు బాగా వృద్ధిచెందాయి.

## 14.8 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I.1. మొదటి ప్రపంచయుద్ధానికి, చైనా తక్షణ ప్రతిక్రియ, తటస్థ స్థితిని కాపాడటం

2. 21 కోర్కెల ప్రధానలక్ష్యం, జపాన్ చైనాపై అధికారాని సంపాదించడం.

II.2 ఫ్రెంచినౌక "ఆదోస్" లో చైనా కూలీలు ప్రయాణం చేస్తూన్న దాని పై జర్మనీ జలాంతర్గాములు ధ్వంసం చేయడంవల్ల చైనా మొదటి ప్రపంచయుద్ధంలో ప్రవేశించింది.

2. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితంగా చైనాలో పరిశ్రమలు అత్యధికంగా విస్తరించాయి. ముఖ్యంగా, నూలు పరిశ్రమ, సిమెంట్ ఉత్పత్తి బాగా పెరిగాయి.

## 14.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1) మొదటి ప్రపంచ యుద్ధ సమయంతో చైనా పరిస్థితి, విధానాన్ని పరిశీలింపుము.

2. జపాన్ 21 కోర్కెలను వర్ణించుము.

3. చైనాపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావమెట్టిది?

BRAOU

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1) జపాన్ చేసిన 21 కోర్కెలను చైనా ఎలా సమ్మతింపవలసి వచ్చింది.

2) చైనా మొదటి ప్రపంచ యుద్ధంలో ఎందుకు ప్రవేశించింది?

**III. క్రింది వాటిలో ప్రతి దానికి సుమారు 5 పంక్తులలో సంక్షిప్త వ్యాఖ్యను వ్రాయండి.**

1) చైనా తటస్థీకరణ (Neutrality) ప్రకటన

2) మొదటి ప్రపంచ యుద్ధకాలంలో యువాన్-షీ-కై పాత్ర

## 14.10 ఉపయుక్త గ్రంథాలు


1. Gupta R.S. : *History of Modern China*
2. Immanual C.Y. Hsu : *The Rise of Modern China*
3. Latourette K.S. : *The Chinese, their History and* Culture
4. Paul H. Clyde & Burton F.Beers : *The Far East*
5. Vinacke, H.M. : *A History of the For East in Modern* Times
6. Wallar D.J. : *The Government and Politics of* Communist China
7. తెలుగు అకాడమి ప్రచురణ : చైనా, జపాన్ దేశాల చరిత్ర


BRAOU

— కె.యస్. కామేశ్వరరావ్

# భాగం 15 : మే 4 ఉద్యమం - చైనా కమ్యూనిస్టుపార్టీ

విషయ క్రమం


15.0 లక్ష్యాలు

15.1 పరిచయం

15.2 ఉద్యమ కారణాలు

15.2.1 పారిస్ శాంతి సమావేశం కలిగించిన నిరుత్సాహం

15.2.2 జపాన్ మీద ఆగ్రహం

15.2.3 జాతీయతా భావ పెరుగుదల

15.3 మేధావుల ప్రయత్నం - కార్యకర్తలు

15.4 ఉద్యమ ఆవిర్భావం - వ్యాప్తి

15.5 ఉద్యమ ఫలితాలు - ప్రాముఖ్యత

15.6 మే 4వ తేది ఉద్యమం-చైనా కమ్యూనిస్టుపార్టి అభివృద్ధి

15.6.1 చైనా కమ్యూనిస్టు పార్టి స్థాపన

15.7 సంగ్రహంగా

15.8 మీ అవగాహన పరిక్షించుకోండి - జవాబులు

15.9 పరిక్ష నమూనా ప్రశ్నలు

15.10 ఉపయుక్త గ్రంధాలు


## 15.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు.

1. మే 4వ తేది ఉద్యమ ప్రాధాన్యతను అంచనా వేయగలగాలి.
2. దాని కారణాలను ఫలితాలను విశ్లేషించగలగాలి.
3. చైనాలో కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావాన్ని తెలియచేయగలగాలి.

## 15.1 పరిచయం

చైనా రిపబ్లిక్ చరిత్రలో 1919వ సంవత్సరంలో జరిగిన మే 4 ఉద్యమం 1921 వ సంవత్సరంలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ స్థాపన అనేవి. రెండు ముఖ్యమైన ఘట్టాలు. ఈ రెండు ఘట్టాలు చైనా ప్రజల ఆశయాలకు, స్వదేశాభిమానానికి, జాతీయతా ప్రేరేపణకు ఒక కొత్త ఒరవడినిచ్చాయి. ఈ రెండు ఘట్టాల ప్రాముఖ్యతను అర్థం చేసుకునే ముందు, క్లుప్తంగా చైనా 1919 నుండి 1921 వరకు గల పరిస్థితులను గూర్చి తెలుసుకోవాలి. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం, వారి రెండు నాల్కల విధానం, అశాంతి, అరాచకాల నుండి చైనాను బయటపడనీయని స్వార్థపూరిత యుద్ధ ప్రభుత్వం -- ఇవి ప్రజలలో ప్రబలిన తీవ్ర అశాంతికి కారణాలు.

## 15.2 ఉద్యమ కారణాలు

1912లో బలహీనమైన విదేశీ మింగ్ వంశ పాలనను అంతమెందించి, చైనాను రిపబ్లిక్‌గా ప్రకటించడం ప్రకటించడం జరిగింది. ఎన్నో ఆకాంక్షలతో ఏర్పాటు చేయబడ్డ రిపబ్లికన్ చైనా అధ్యక్షుడు యునాన్-షి-కై అవినీతిపరుడు, స్వార్థపరుడు కావటంతో, రిపబ్లిక్ స్థాపన తరవాత జరిగిన ఘట్టాలు, జాతీయవాదుల భ్రమలను, ఆశలను చిన్నాభిన్నం చేశాయి. ప్రజాప్రభుత్వవ్యాధి, విప్లవవాదిగా ఉన్నప్పటికి, యువాన్ స్వార్థపూరిత అవకాశవాది. ఇతడు రిపబ్లిక్‌ను మొసం చెయ్యడానికి వ్యూహం పన్నుతుండగా, డా. సన్‌యట్‌సేన్ నాయకత్వంలో కమింగ్‌టాంగ్, ఇతని ప్రయత్నాలను అడ్డుతగులుతున్న సమయంలో మొదటి ప్రపంచ యుద్ధం మెదలైంది. చైనా ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనని కారణంగా, యువాన్‌షికై తటస్థంగా ఉండాలని నిశ్చయించుకున్నాడు. తన వ్యక్తిగత ఆశయాలకు వ్యతిరేకతను చూపిస్తున్న కొమింగ్‌టాంగ్‌కు యువాన్ నిషేధించాడు. నిరుత్సాహంతో సన్‌యట్‌సేన్ జపాన్‌కు వెళ్ళిపోయాడు. చైనాలోని అస్తవ్యస్త పరిస్థితులూ, రాజకీయ అనైక్యత, మొదటి ప్రపంచ యుద్ధంతో పశ్చిమ దేశాల జోక్యం, వీటన్నిటిని ఆసరాగా తీసుకుని, జపాన్ షాంటుంగ్‌లో తన స్థానాన్ని పెంచుకోవటానికి అధ్యక్షుడైన యువాన్‌షీకైకి రహస్యంగా 21 కోర్కెలలో చాలావాటికి, యువాన్‌షికై అంగీకరించేలా చేసింది. గత్యంతరంలేక యువానషికై, అవమానకరమైన జపాన్ కోర్కెలలో చాలావాటికి, దీర్ఘకాలం జరిగిన సంప్రదింపుల తరవాత, 1915లో అంగీకరించాడు. ఇమ్మన్యువల్ సి.వైసు అభిప్రాయంలో '21 కోర్కెలు చైనా ప్రజలను పురికొల్పాయి.' బహిరంగంగా ఈ కోర్కెలను ఆక్షేపించడం ద్వారా వార్తాపత్రికలు, జపాన్ వ్యతిరేక అభిప్రాయాలను ప్రచారం చేయసాగాయి. పది మంది గవర్నర్లు, ఎందరో ప్రజలు, విజ్ఞాపనల ద్వారా యువాన్‌షికైని ఈ కోర్కెలకు లొంగవద్దని ప్రార్థించారు. శాసనసభ అంగీకారం లేకుండా యువాన్‌షికై, 21 కోర్కెల ఆమెదానికి అంగీకారం తెలుపగానే, విద్యార్థులు, వ్యాపారులు, తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. విదేశీవస్తువులను అడ్డగించాలని, అంతర్గతంగా ఉన్న ద్రోహులను వెళ్ళగొట్టాలని, ప్రజలు ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కోర్కెలు తమ నాశనానికే అన్న భయం, చైనీయులలో కలిగింది. దీని ఫలితంగా, చైనీయులలో జాతీయతా భవపు వెల్లువ, జపాన్ సామ్రాజ్యవాద వ్యతిరిక్తత ఏర్పడ్డాయి. దీనికి తగినట్లు, యువాన్‌షికై తనను చక్రివర్తిగా ప్రకటించుకోవడానికి ప్రయత్నించగా, అన్ని వెపులనుండి వ్యతిరేకత వచ్చింది. 1916లో యువాన్‌షికై ఆకస్మిక మరణం, అతన్ని అప్రతిష్ఠాకర నిష్క్రమణనుండి కాపాడింది. జపాన్ వారు యువాన్‌షికై ఆశలను తమ ప్రయోజనం దృష్ట్యా ఇచ్చిన ప్రోత్సాహం కారణంగా,చైనా ప్రజలు జపాన్‌పై అసహ్యతను పెంచుకున్నారు. ఇటువంటి పరిస్థితులలో అమెరికా ప్రోత్సాహంతో, ప్రధానమంత్రి తువాన్ చైనాను తన ప్రయోజనం దృష్ట్యా, 1917లో మొదటి ప్రపంచ యుద్ధంలోకి ప్రవేశింపజేశాడు.

శాంతి సంప్రదింపులలో మిగతా దేశాలలో సమానంగా పాల్గొని, వాటి ద్వారా ప్రయోజనాలు పొందాలని చైనా ఆశించింది. పైగా, మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా పాల్గొనడం, ప్రపంచ యుద్ధంలో పశ్చిమ దేశాల జోక్యం, చైనాలో పరిశ్రామాభివృద్ధికి పరోక్షంగా తోడ్పడడం మాత్రమే కాక, రాజకీయంగా చైతన్యవంతమైన వ్యాపార వ్యవస్థాపనా వర్గం, సంఘటితమయిన కార్మిక శక్తి ఆవిర్భవించాయి. ఇది ప్రధాన నగరాలైన పెకింగ్, షాంఘై, వూహాన్, నాన్‌కింగ్, టియన్‌సిన్, కాంటన్‌ల అభివృద్ధికి దారితీసింది. పట్టణాభివృద్ధితో పాటు జరిగిన ఆధునిక విద్యావ్యాప్తి వలన, మినియన్ల కొద్దీ ప్రజలలో తీవ్రమైన జాతీయతా భావం, దేశాన్ని విదేశీ సామ్రాజ్యవాదం, అంతర్గత కల్లోలాల నుండి కాపాడలనే దీక్ష, ఏర్పడ్డాయి.

### 15.2.1 పారిస్ శాంతి సమావేశాల వల్ల కలిగిన నిరుత్సాహం

పారిస్ శాంతి సమావేశంలో, కన్‌ఫ్యూషియన్, మెన్షియస్‌ల జన్మభూమి, చైనా యొక్క పవిత్ర భూమి అయిన షాన్‌టుంగ్‌ను చైనాకి తిరిగి ఇవ్వాలని, చైనా 1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో

BRAOU

ప్రవేశించడం వలన జర్మనీతో చేసుకొన్న ఒప్పందాలు రద్దు అయినట్లు, జపాన్‌కు షాంటుంగ్‌పై గల వారసత్వపు హక్కును నిలిపివేయాలని కోరింది. 1898 సంవత్సరపు కియాచౌ ఒడంబడికలోని 5వ అంశం (ఆర్టికల్)లో ఒప్పుకొన్న విధంగా, జర్మనీ చైనా నుండి కౌలుకు తీసుకున్న భూభాగాన్ని వేరొక దేశానికి తిరిగి కౌలుకిచ్చే అధికారం లేదని వాదించారు. చైనా పార్లమెంట్, 21 కోర్కెలను ఆమోదించకపోవడంతో, అవి చెల్లవని కూడా చైనావారు పేర్కొన్నారు. మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా ప్రవేశంతో, ప్రపంచ న్యాయ సిద్ధాంతాల ప్రకారం, జపాన్ 21 కోర్కెలను కొట్టివేయవచ్చునని కూడా చైనా వాదించింది. పైవిధంగా చైనా వాదిస్తుండగా, చైనా మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రవేశించిన తరువాత, పెకింగ్ – జపాన్‌ల మధ్య 1918లో జరిగిన రహస్య ఒప్పందాన్ని బయటికి వెల్లడిచేసి, జపాన్ చైనా ప్రతినిధి వర్గాన్ని నిర్ఘాంతపరచింది. విల్సన్ తప్ప మిగతా సభ్యులు, జపాన్‌తో వారు చేసుకొన్న రహస్య ఒప్పందాల వలన జపాన్‌కే తోడ్పడ్డారు. విల్సన్ అన్ని విధాలా చైనా కొఱకు ప్రయత్నించగా, తన కోర్కెలను అంగీకరించక పోయినట్లయితే, తాను సమావేశం నుండి వెళ్ళిపోతానని జపాన్ బెదిరించింది. చివరకు, విల్సన్‌ను అతని సహోదార్లు, మిగతా మిత్రదేశాల ప్రతినిధులుత, చైనాకు న్యాయాన్ని తరవాత చేకూర్చవచ్చునని సమాధానపరిచారు. దీని ఫలితంగా, ఏప్రియల్ 28వ తేదీన, 1919వ సంవత్సరంలో, శాంతి సమావేశంలో షాన్‌టుంగ్ విషయంలో, జపాన్‌కు అనుగుణంగా తీర్పు నివ్వడం జరిగింది.

## 15.2.2 జపాన్ పీద ఆగ్రహం

వర్సైల్స్ శాంతి సమావేశంలో తీసుకున్న నిర్ణయం, చైనా వారిని నిరాశ పరచటం వలన, వారు అత్యంత జాగ్రుతులయ్యారు. ఎప్పుడైతే పారిస్ నిర్ణయం గురించి చైనీయులకు తెలిసిందో, అప్పుడే వారికి విల్సన్ మీదగల నమ్మకం పోయింది. చైనాలో ప్రసిద్ధి చెందిన వార్తా పత్రిక షెన్- పావ్ సంపాదకీయం చదివితే, పశ్చిమ దేశాలు తమకు చేసిన ద్రోహంవల్ల, చైనా వారి ప్రతీకార భావం అర్థమవుతుంది. "ఇతరుల వద్ద నుండి సహాయం ఆశించిన వారెవరైనా నిరుత్సాహపడక తప్పదు. మన విదేశీయులు తక్షణమే నేర్చుకోవలసిన పాఠమేమంటే, మత కాళ్ళమీద తాము నిలబడి, తమ ప్రయత్నం తాము చేసుకోవాలి. మన నాయకులు, మన దేశానికి కావలసిన హక్కుల్ని వదలివేయక పోతే, మన హక్కులను ఎవరు దెబ్బతీయగలరు?" అని ఈ పత్రిక ప్రజలనుద్బోధించింది. వచ్చే సమావేశంలో చైనీయ ప్రతినిధి వర్గం వైఫల్యం పొందడం, జాతీయ ప్రతీకార ఉద్యమానికి చైనీయులను చైతన్యవంతులుగా చేసిన ప్రేరణ (catalyst)గా పనిచేసింది. మే 4 వ తేదీ ఉద్యమానికి తక్షణ కారణం, వచ్చే శాంతి సమావేశంలో పశ్చిమ దేశీయుల ద్రోహమే.

## 15.2.3 జాతీయతా భావ పెరుగుదల

ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో, పాశ్చాత్య విద్య నభ్యసించిన చైనీయులు, తిరిగిరావడం జరిగింది. వారు చైనా భాషలో చేసిన ప్రచారాలవల్ల, యువకులలో తీవ్రమైన జాతీయతా భావవృద్ధి జరిగింది. ఇటువంటి అంతర్గత కారణాలేగాక, బహిర్గతంగా జాతీయతా భావం, ప్రజాస్వామ్యం, విల్సన్ ఆదర్శమైన జాతి స్వయం నిర్ణయాధికారం. 1917 వ సంవత్సరపు రష్యాలోని బోల్షివిక్ విప్లవం, ఫిన్లండ్. జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీలలోని సోషలిస్టు తిరుగుబాట్లు, జపాన్‌లోని 1917వ సంవత్సరంలోని తిండిగింజల తిరుగుబాట్లు, చైనా మేధావుల ఆలోచనా విధానాన్ని ఉత్తేజపరచాయి. ఈ అన్ని అంతర్గత, బహిర్గత కారణాలు, ప్రజలు తమ దేశస్థితిని అర్థం చేసుకునేలా చేయడమే కాకుండా, అంతర్గత పోరాటాలనుండి, స్వార్థపరులు, అధికారకాంక్షాపరులైన యుద్ధప్రభువుల అంతఃకలహాలనుండి దేశాన్ని రక్షించాలనే భావాన్ని వారిలో కలగజేసింది. క్రొత్త ఆదర్శాలయిన ప్రజాస్వామ్యం, జాతి స్వయంనిర్ణయాధికారాలచే ఉత్తేజితులైన చైనీయులు, 1918వ సంవత్సరం నవంబర్, 17వ తేదీన జర్మనీ నియంతృత్వం, సైనిక తత్వాలపై పశ్చిమ దేశాల ప్రజాస్వామ్య విజయాన్ని ఉత్సాహంతో జరిపారు. ఇంతేకాక, వారు తమ ఆశయాలు ఫలించే సమయం ఆసన్నమైందని, ఛిన్నాభిన్నమైన పాత ప్రపంచం నుండి ఒక క్రొత్త ప్రపంచానికి వుడ్రోవిల్సన్ రూపమివ్వగలడని మనస్ఫూర్తిగా నమ్మారు. ఇటువంటి

BRAOU

గొప్ప ఆశలతో పెకింగ్, డా. సన్ కేంటన్ ప్రభుత్వాల సభ్యులతో ఏర్పడిన చైనా ప్రతినిధి వర్గం, చైనా దేశపు ఐక్యతను ప్రదర్శించేలా, పారిస్ శాంతి సమావేశంలో పాల్గొన్నది.

## 15.3 మేధావుల ప్రయత్నం - కార్యకర్తలు

మే 4 ఉద్యమ ప్రాముఖ్యతను, విదేశాలనుండి తిరిగి వచ్చిన మేధావంతుల ప్రయత్నాన్నిబట్టి తెలుసుకోవచ్చును. 1919, మే 4 ఉద్యమంకంటే ముందు, మేధో విప్లవం వచ్చింది. ఈ మేధావులలో చన్-తు-సుసాయ్ యువాన్ పే, క్యుమోమోటోలు, సున్‌హుషి, చియాంగ్ పెన్‌లిన్, అతి ముఖ్యులు. ఈ పైవారిలో చన్‌సాయ్, హులు అతి గొప్ప నాయకులు. చన్-తు-స్యూ యువకుడుగా ఉన్నప్పుడువి, సాంప్రదాయిక విద్యలలో పరిపూర్ణ పాండిత్యాన్ని సంపాదించాడు. 1896లో మొదటి చింగ్ సివిల్ సర్వీస్ పరీక్షలలో ఉత్తీర్ణడయ్యాడు. ఇతడు 1902, 1906 సంవత్సరాలలో జపాన్‌ను సందర్శించాడు. 1907లో ఫ్రాన్స్‌ను సందర్శించి, అక్కడి రాజకీయ సిద్ధాంతాల చేతను, సాంస్కృతిక పద్ధతుల చేతను, ప్రభావితుడయ్యాడు. ఇతడు 1910లో చైనాకు తిరిగవచ్చి, రిపబ్లికన్ ఉద్యమంలో పాల్గొన్నాడు. 1913వ సంవత్సరంలోని రెండవ విప్లవంలో పాల్గొని, విప్లవం విఫలమయ్యాక, జపాన్‌కు పారిపోయాడు. 21 కోర్కెలను వ్యతిరేకిస్తూ, చైనాకు తిరిగి వచ్చాడు. జోయ్ యువాన్‌పే, అత్యంత ప్రతిభాశాలియే గాక, విప్లవ సిద్ధాంతాలలో గాఢమైన నమ్మకం కలవాడు. జర్మనీని సందర్శించి, జర్మనీ సంస్కృతివల్ల ప్రభావితుడయ్యాడు. ఇతడు రిపబ్లిక్ ఉద్యమంలో పాల్గొనడమేకాక, డా. సన్‌యట్‌సేన్ ప్రభుత్వంలో విద్యామంత్రిగా నియమించబడ్డాడు. యువాన్‌షీకై అధ్యక్షుడన వెంటనే, తన పదవికి రాజీనామా ఇచ్చాడు. ఇతడు 1916 లో పెకింగ్‌లోని జాతీయ విశ్వవిద్యాలయానికి అధ్యక్షుడుగా నియమించబడ్డాడు. మేధావులలో ఒకడైన హుషి అమెరికాలో విద్యాభ్యాసం చేసి, జాన్‌డ్యుయీ, థామస్ హెక్సలీల ప్రభావానికి లోనయ్యాడు. ఇతడు శాస్త్రీయదృక్పథంలోను, పరిణామ క్రమంలో సమాజం అభివృద్ధి చెందటంలోను, ఆచరణ యోగ్యమైన విధానాల్లో నమ్మకం ఉన్నవాడు. ఇతడు అలంకారాలు లేకుండా ఒక సాధారణ భాషాశైలిని రూపొందించి, ప్రచారం చేశాడు. చన్-సు-సు షాంఘైలో "యూత్ మేగజైన్" అనే మాస పత్రికను ప్రారంభించాడు. ఈ మాస పత్రిక పేరును తరువాత "న్యూ యూత్" అని మార్చారు. ఈ పత్రిక ద్వారా చన్, కాలానుగుణంగా పురాతనమైన, సాంప్రదాయబద్ధమయిన సంస్కృతికి తిలోదకాలిచ్చి, నూతన సంస్కృతికి రూపు కల్పించాలని ఉద్బోధించాడు. జాతి చైతన్యవంతం కావడానికి, పాత సంప్రదాయాన్ని నాశనం చెయ్యాల్సిన ఆవశ్యకతను ఇతడు నొక్కి చెప్పాడు. క్రొత్తవైన, ఆవశ్యకమయిన అంశాలను ప్రపంచంలోని అన్ని నాగరికతల నుండి గ్రహించి, చైతన్యవంతమయిన నూతన సంస్కృతిని సృష్టించాలని, విద్యార్థులకు సలహా ఇచ్చాడు. ఇతడు ధైర్య సాహసాలతో కన్‌ఫ్యూషియన్ ఆలోచనా విధానాన్ని, సాంప్రదాయ తత్వాన్నీ, ఛాందస భావాలనూ, అతి తీవ్రంగా గర్హించాడు. ఈతని వ్రాతలు విద్యార్థులను ఆకర్షించాలి. ఫలితంగా వారందరూ, చన్ అనుయాయులయ్యారు.

ఈ నూతన సాంస్కృతిక మేధో ఉద్యమం, పెకింగ్ జాతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడైన జోయ్ ఇవాన్‌పై నుండి ఆవిర్భవించింది. ఇతని ప్రభావంతో పెకింగ్ జాతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు, "ది న్యూటైడ్" అనే వార్తా పత్రికలను స్థాపించారు. అప్పటి పత్రికలైన "ది న్యూయూత్", "ది న్యూటైడ్", "వీక్లీ క్రిటిక్" అనే పత్రికలు, సాంప్రదాయానికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం సాగించి' వైజ్ఞానిక ఫిరంగి గుండలా, సాంప్రదాయ వాదులు కోట గోడలను బ్రద్దలు చేశాయి. ఈ విధంగా చైతన్యవంతులైన యువకులు, సాంఘిక, జాతీయ సమస్యలను గురించి చర్చించడం, ఆరంభించారు. వర్సే శాంతి సమావేశం వారి కలలను చెదరగొట్టి, చైనా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయగా, విద్యార్థులు, యువకులు, గాయపడిన సింహాలవలె, పశ్చిమదేశాల సామ్రాజ్య వాదుల, చైనా స్వార్థపూరిత రాజకీయ నాయకుల ద్రోహానికి ఎదురు తిరగడమే, మే 4 తేదీ ఉద్యమమని పిలువబడింది.

BRAOU

అక్కడ లేనప్పటికీ, వారు చైనా కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకులుగా గౌరవించబడ్డారు. చెన్, చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈ విధంగా మే 4వ తేదీ ఉద్యమం, 1921వ సంవత్సరంలోని చైనా కమ్యూనిస్టుపార్టీ స్థాపనను శీఘ్రపరచింది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. మే 4వ తేది ఉద్యమం ఏ సంవత్సరంలో జరిగింది?

2. చైనా కమ్యూనిస్టు పార్టీ స్థాపకులుగా గౌరవాన్ని పొందిన నాయకులెవరు?

## 15.7 సంగ్రహంగా

1. పారిస్ శాంతి సమావేశంలో చైనాకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా షాంచింగ్‌పై జపాన్ అధిక్యతను ఈ సమావేశం సమర్థించుటవల్ల, పెల్లుబికిన ప్రజా ఆగ్రహం, మే 4వ తేది ఉద్యమంగా పరిణమించింది.

2. విదేశాలల్లో విద్యార్జన చేసి స్వదేశానికి తిరిగివచ్చిన మేధావులు ముఖ్యంగా, చెన్-టు-హుయెల్, మరియు హుషిక్, వంటివారు చైనా నాయకులలో జాతీయతా భావాలను మేల్కొల్పి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా వారిని ఉద్యమింపచేశారు.

3. మే 4వ తేది 1919 నాడు విద్యార్థులు జరిపిన బ్రహ్మాండమైన ప్రదర్శనల ఫలితంగా, పారిస్ శాంతి సమావేశంలో పాల్గొన్న చైనా ప్రతినిధివర్గం, చైనాకు సబంధించిన ఒడంబడికపై సంతకాలు చేయలేదు.

4. మే 4వ తేది ఉద్యమం, జాతీయ ఉద్యమంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమంగా ఏర్పడింది. మావో.సె.టుంగ్ సామ్రాజ్యవాద భూస్వామ్యవర్గ వ్యతిరేక ప్రజాస్వామ్య విప్లవంగా పేర్కొన్నాడు.

5. మే 4వ తేది ఉద్యమం చైనాలో కమ్యూనిస్టుపార్టి స్థాపనకు దారి తీసింది. ఈ భావాలచే ఉద్దీపితులైన అనేక మంది యువమేధావులు కమ్యూనిస్టుపార్టీకై తమ జీవితాలను అంకితం చేశారు.

6. చైనాలో జూలై, 1921 న, కమ్యూనిస్ట్‌పార్టి స్థాపన జరిగింది. లి-టా-చే; మరియు చెన్-సూ-చెన్, కమ్యూనిస్టు పార్టి స్థాపకులుగా పేరు పొందారు.

## 15.8 మీ అవగాహన పరీక్షించుకోండి...జవాబులు

1. చైనా షాంచింగ్ నుండి జపాన్ ఉపసంహరించుకోవాలని కోరింది.

2. శాంతి సమావేశం చైనాకు న్యాయంచేకూర్చటంలో విఫలం కావటం, మే 4వ తేది ఉద్యమం సన్నిహిత కారణం.

II. 1 1919

2. లి-టా-చావ్ మరియు చెన్-సూ-సెన్.

## 15.9 పరీక్షా నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. మే 4 ఉద్యమానికి దారితీసిన కారణాలను సంక్షిప్తంగా విశ్లేషించుము.
2. మే 4 ఉద్యమం వ్యాప్తి, ప్రాధాన్యతను వివరించుము.
3. చైనాలో మార్క్సిజం, కమ్యూనిస్టు పార్టీలు ఎలా ప్రారంభమయ్యాయి?

II. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 10 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. విదేశీ సామ్రాజ్యవాద పెరుగుదల, యువాన్-షీ-కై విధానాలు ఎలా తోడ్పడ్డాయి?
2. పారిస్ శాంతి సమావేశంలో చైనాకు కలిగిన అసంతృప్తిని తెలుపుము.
3. మే 4 వ ఉద్యమ ఆవిర్భావానికి, జాతీయాభివృద్ధికి ఎలా తోడ్పడింది.
4. మే 4 ఉద్యమానికి ముందు జరిగిన మేధావుల విప్లవాన్ని సంక్షిప్తంగా వర్ణించుము.
5. చైనాలో కమ్యూనిస్టుపార్టీ స్థాపనను గూర్చి వివరించుము.

## 15.10 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Ahmed L.L. | : | *A Comprehensive History of the Far East* |
| 2. Crofts & Buchanan | : | *The Far East* |
| 3. Gupta R.S. | : | *History of Modern China* |
| 4. Paul H. Clyde Burton F. Beers | : | *The Far East - A History of Western Importance and Eastern Responses, 1830-1975* |
| 5. Shivkumar & Jain S. | : | *History of Modern China* |
| 6. Vinacke H.M. | : | *A History of the Far East in Modern Times* |


BRAOU

– కె.యస్. కామేశ్వరరావ్

# భాగం 16 : కొమింటాంగ్ - కమ్యూనిస్టుల ఘర్షణ

## విషయ క్రమం

16.0 లక్ష్యాలు
16.1 పరిచయం
16.2 కొమింటాంగ్ పుట్టుక
16.3 కొమింటాంగ్ - కమ్యూనిస్టుల మధ్య సహకారం
16.4 మైకెల్ బోర్డిన్‌చే కొమింటాంగ్ పునర్వ్యవస్థీకరణ
16.5 కొమింటాంగ్ సిద్ధాంతాలు
16.6 ఉత్తర దండయాత్ర - చైనా కమ్యూనిస్టుపార్టీ - కొమింటాంగ్ మధ్య చీలిక.
16.7 కమ్యూనిస్టుల సుదీర్ఘయాత్ర - కారణాలు - గమనం ఫలితాలు.
16.8 చైనాపై జపాన్‌దాడి - కొమింటాంగ్, కమ్యూనిస్టుల మధ్య సఖ్యత.
16.9 చాంగ్ కై షేక్ జీవితం - కొమింటాంగ్‌కు అతడు చేసిన సేవలు.
16.10 సంగ్రహంగా
16.11 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
16.12 పరీక్ష నమూనా ప్రశ్నలు
16.13 ఉపయుక్తగ్రంధాలు

## 16.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు.

1. చైనా కమ్యూనిస్టుపార్టీ మరియు కొమింటాంగ్ మధ్య సంబంధాలను విశ్లేషించగలగాలి.
2. కొమింటాంగ్ పార్టీ ఆవిర్భావం, ప్రగతిని వివరించగలగాలి.
4. కమ్యూనిస్టుల సుదీర్ఘయాత్ర కారణాలను, దాని గమనగతిని విశ్లేషించగలగాలి.
5. చాంగ్‌కైషెక్ జీవిత చరిత్రను వివరిస్తూ అతడు కొమింటాంగ్‌కు చేసిన సేవను అంచనా వేయగలగాలి.

B R A O U

## 16.1 పరిచయం

1920 మరియు 1938 సంవత్సరాల మధ్యకాలం చైనా దేశ చరిత్రలో కీలకమైంది. 1920 నుండి, 1927 వరకు సైద్ధాంతిక పరమైన విభేదాలున్నప్పటికీ, చైనా జాతీయ పార్టీ (కొమింటాంగ్) చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య సహకార సద్భావనలు ఉండేవి. 1927 వరకు వారి మధ్య అభిప్రాయభేదాలు తీవ్రమై సంబంధాలు విడిపోయినాయి. తర్వాత 1931లో జపాన్, చైనాపై దాడి చేసినపుడు ఈ రెండు పార్టీలు తిరిగి ఏకమైనాయి. ఈ పాఠంలో చైనా యందు కొమింటాంగ్ పార్టీ ఆవిర్భావం దాని ప్రగతిని తెలియజేయడం జరిగింది. చైనాలో కొమింటాంగ్ - కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాలు, చాంగ్ కై షెక్ జీవిత చరిత్ర అతని సేవలు కూడా వివరించారు.

## 16.2 కొమింగ్‌టాంగ్ పుట్టుక

ఆధునిక చైనా చరిత్రలో 1920వ సంవత్సరానికి విశిష్టమైన స్థానంపుంది. 1920వ సంవత్సర ప్రారంభం నుండి చైనా ఒక క్రొత్త విప్లవాత్మక మార్గాన్ని అవలంబించడమే, దీనికి కారణం. ఈ క్రొత్త విప్లవాన్ని, కొమింగ్‌టాంగ్ (జాతీయ పార్టీ), కుంగ్సేటంగ్ (చైనా కమ్యూనిస్టు) పార్టీలు నడి

పించాయి. కొమింగ్‌టాంగ్ పార్టీ, చైనా జాతీయవాదానికి పితయైన డా. సన్‌యట్‌సేన్‌చే మొదలు పెట్టబడింది. చైనా భాషలో "కొ" అంటే దేశమని, "మిన్" అంటే ప్రజలని, అర్థం. "కొమిన్" అంటే జాతీయ అని, లేక విశేషణంగా వాడితే 'జాతీయవాది' అని అర్థం. చైనా భాషలో "టాంగ్" అంటే చైనా భాషలో జాతీయపార్టీ అని అర్థం. కొమింగ్‌టాంగ్ పుట్టుక, డా. సన్‌యట్‌సేన్ 1905లో ప్రారంభించిన 'టుంగ్-మింగ్-హూ' (యునైటెడ్) పార్టీలో చూడవచ్చును. ఈ పార్టీ, విదేశీయ, బలహీనమైన మింగ్ వంశ పాలనను అంతమొందించడంలో, 1912లో చైనా రిపబ్లిక్‌ను స్థాపించడంలో, ఒక సాధనంగా వుపయోగపడి, విజయాన్ని సాధించింది. ఈ లక్ష్యాన్ని సాధించిన తర్వాత, సంకల్పబలరాహిత్యం, క్రమశిక్షణ, తన అనుయాయులలో లోపించడంతో, సన్ నిరుత్సాహపడ్డాడు. కొమింగ్‌టాంగ్ పార్టీకి, పూర్వంకన్న తక్కువ సహాయాన్ని సన్ అనుచరులు ఇవ్వసాగారు. 1921 సంవత్సరంలో రిపబ్లిక్‌ను స్థాపించిన నాటినుండి, అతడు అవిధేయతను, కార్యక్రమాలకు ఆటంకాలను ఎదుర్కోవడం జరిగింది. 1919వ సంవత్సరంలో 'టుంగ్ - మింగ్ - హ్యూ' చైనా జాతీయపార్టీగా పునర్వ్యవస్థీకరించబడింది. 1917 బోల్షివిక్ విప్లవ విజయంతో ప్రభావితుడైన సన్, కొమింగ్‌టాంగ్‌ను పునర్వ్యవస్థీకరించాలని ప్రణాళికలను తయారుచేసాడు. పైగా, మే 4 ఉద్యమం కూడా, ఛిన్నాభిన్న మయిన కొమింగ్‌టాంగ్‌ను తిరిగి వృద్ధిలోనికి తేవడానికి, సన్‌ను, ప్రభావితంచేసింది కానీ, 1923 వరకు, కొమింగ్‌టాంగ్‌ను పునఃస్థాపించే ప్రయత్నాలు కుదరలేదు. దీనికితోడు, తన అనుయాయుల లోని అనైక్యత, అవిధేయత, చైనాను అభివృద్ధిచేసే ప్రణాళికను తోడ్పడడంలో పశ్చిమదేశాలుచూపే అయిష్టత, డా. సన్‌లో నిరుత్సాహాన్ని కలుగజేసాయి. తటస్థంగా ఉండడానికి బదులు, పశ్చిమ సామ్రాజ్యవాదులు, యుద్ధ ప్రభువులు తోడ్పడ్డారు. ఇది కూడా, సన్‌యట్‌సేన్‌ను నిరుత్సాహపర్చింది. ఈ విధంగా, రిపబ్లిక్ కాలంలో సన్‌యట్ సేన్, విదేశీ సామ్రాజ్యవాదం, పార్టీ అనైక్యత, అతః కలహం, అనే మూడు సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఇటువంటి స్థితిలో సన్‌యట్‌సేన్, బొల్షివిక్‌పార్టీ విజయంచే ప్రభావితుడయ్యాడు. పైగా, సోవియట్ రష్యాచేసిన స్నేహ ప్రతిపాదన, అశకునత్వపు సంధులరద్దు, సన్‌ను రష్యావైపు త్రిప్పాయి. దీని ఫలితంగా, అతడు కొమింగ్‌టాంగ్‌ను, రష్యా కమ్యూనిస్టు పార్టీ మార్గాలలో పునర్వవస్థీకరించాలని, ఆత్రత చూపడం జరిగింది. చైనా మే 4 ఉద్యమంలోని యువత యొక్క ఉరకలు వేస్తున్న జాతీయత, ఉల్లాసకరమయిన ధైర్యం, శ్రామిక, వ్యవ సాయక వ్యవస్థలతో చైనా కమ్యూనిస్టు పార్టీకున్న సంబంధాలు, పాతదైన కొమింగ్‌టాంగ్ ద్వారాలను యువతకై తెరవాలని, సన్‌ను ప్రభావితం చేసాయి. పైన పేర్కొనబడిన కారణాలన్నీ, రష్యాసహా యంతో సన్‌యట్‌సేన్ కొమింగ్‌టాంగ్ లేక చైనా జాతీయపార్టీని పునర్వ్యవస్థీకరణం చేయడంలో, తోడ్పడ్డాయి.

## 16.3 కొమింగ్‌టాంగ్ - కమ్యూనిస్టుల మధ్య సహకారం

1921వ సంవత్సర వసంతకాలంలో, కొమింటర్న్ డచ్ ప్రతినిధి హెచ్. మారింగ్, సన్‌యట్‌సేన్‌ను కలిసాడు. ఇరువురు, తమ పరస్పర సిద్ధాంతాలచే ఆకర్షితులయ్యారు. కొమింగ్‌టాంగ్, చైనా జాతీయవాదంలోని ప్రధాన భాగమని అభిప్రాయపడిన మారింగ్, కమ్యూనిస్టులను కొమింగ్‌టాంగ్‌లో చేరవలసిందిగా కోరాడు. కమ్యూనిస్టుపార్టీ నాయకులైన చెన్, లీ, అయిష్టంగానే దానికి ఒప్పుకున్నారు. 1922లో చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటి, కొమింగ్‌టాంగ్‌లో వ్యక్తిగత సభ్యులు ప్రవేశించ డాన్ని ఒప్పుకుంది. లి-తూ-చావో కొమింగ్‌టాంగ్‌లోచేరిన ప్రథమ కమ్యూనిస్టు వ్యక్తిగత సభ్యుడు. సన్‌యట్‌సేన్ కమ్యూనిస్టు పార్టీకే కొమింగ్‌టాంగ్ ద్వారాలను తెరవడంలో సన్‌కు స్వంత కారణా లున్నాయి. ఈ విధంగా, 1922 నుండి కలసి పనిచేయడానికి కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టుపార్టీ అంగీకరించాయి. కొమింటర్న్‌చే అడాల్ఫజాఫ్, కొమింటర్న్ ఆధారం, చైనా కమ్యూనిస్టుపార్టీ సమ్మతం, సహాయాలను గురించి తెలుసుకొనడానికి, చైనా పంపబడ్డాడు. అతడు ఆగష్టు 22, 1922వ సంవ త్సరంలో పెకింగు చేరాడు. సన్‌యట్‌సేన్, అడాల్ఫ జాఫ్‌ల మధ్య, విస్తృత సంభాషణలు, ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. సన్, జాఫ్‌ల సమావేశం, జనవరి 1923వ సంవత్సరంలో సంయుక్త పత్ర

ప్రకటనకు దారితీసింది. సంప్రదింపులలో, తన మూడు సూత్రాలకు ప్రత్యామ్నాయంగా, కమ్యూనిజాన్ని ఒప్పుకోనని, సన్ స్పష్టం చేసాడు. నాయకత్వం కొమింగ్‌టాంగ్ చేతులలో వుంటుందనీ, కమ్యూనిస్టుల వ్యక్తిగత సభ్యులుగా మాత్రమే కొమింగ్‌టాంగ్ చేర్చుకోబడతారనీ, గుంపుగాగాని, బ్లాకుగాగాని కాదనీ, సన్‌యట్‌సేన్ చెప్పాడు. ఈ విధంగా, తన ఆశయాన్ని సాధించాడు.

## 16.4 మైకేల్ బోరోడిన్‌చే కొమింగ్‌టాంగ్ పునర్వ్యవస్థీకరణ

సన్-జాఫ్ ఒప్పందం తర్వాత రష్యా, అనుభవశాలి, దౌత్యవేత్త అయిన మైకేల్ బోరోదిన్‌ను సన్‌కు కొమింగ్‌టాంగ్ పార్టీ పునర్వ్యవస్థీకరణలోను, జనరల్ గాలెన్‌ను సైన్యశిక్షణలోను, సహాయపడడానికి పంపించింది. పైవారితోపాటు, 40 మంది సోవియట్ సలహాదార్లు కూడా, చైనాకు పంపబడ్డారు. ఆగస్టు నెల 1923వ సంవత్సరంలో, సన్-యట్-సేన్ చాంగ్‌కై-షేక్ రష్యా సైనిక శిక్షణయిచ్చి, రాజకీయ సిద్ధాంత అధ్యయనాన్ని, ఎఱ్ఱసైన్య క్రమశిక్షణను, బోల్షివిక్ పార్టీని గురించి అధ్యయనం చేయడానికి రష్యాకు పంపించాడు. మూడు నెలల అనంతరం, శిక్షణ తర్వాత తర్వాత చాంగ్-కై-షేక్ చైనాకు తిరిగి రావడంతో, సన్ చాంగ్-కై-షేక్‌ను, వేంపో అకాడమీ కాన్‌టన్ బయట ఏర్పాటు చేయడానికి నియమించాడు. కొమింగ్‌టాంగ్ సైన్యాన్ని నడపడానికి అవసరమయిన, సుశిక్షితులైన సేనానాయకులను తయారు చేయడానికే, అకాడమీ స్థాపించబడింది.

బోరోదిన్ చైనా చేరిన వెంటనే, సన్-యట్-సేన్ కొమింగ్‌టాంగ్‌కు సలహాదారునిగా నియమించారు. అనతి కాలంలోనే, బోరోదిన్ రష్యా కమ్యూనిస్టు పార్టీ విధానంలో ఒక కార్యక్రమం ద్వారా, కొమింగ్‌టాంగ్‌లో ఐక్యతను, క్రమశిక్షణను సాధించాడు. ఈ పార్టీపైనుండి క్రిందవరకు, స్థానిక, సబ్-డిస్ట్రిక్ట్, జిల్లా, రాష్ట్రీయ, కేంద్ర భాగాలుగా, అంచెలంచెలుగా ఏర్పాటు చేయబడ్డది. రాజ్యాంగ ముసాయిదాను తయారుచేయడమే కాక, రాజ్యాంగంలోని 21వ నిబంధనను అనుసరించి, జీవితాంతం సన్‌యట్‌సేన్ అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. రాజ్యాంగం, అధ్యక్షుడిగా, సన్‌యట్‌సేన్‌కు అపరిమితాధికారాలను కల్గించింది. బోరోదిన్ ఖచ్చితమయిన క్రమశిక్షణా కార్యక్రమాన్ని ఏర్పరిచాడు. ఇది, తీవ్రమయిన రాజకీయ ప్రచారంతో, సన్‌యట్‌సేన్‌యొక్క మూడు సూత్రాలయిన సాంఘిక చట్టాలు, భూసమానత్వం, పెట్టుబడి, గుత్తాధిపత్యంపై ప్రభుత్వ అజమాయిషీ, సామ్రాజ్యవాదాన్ని పారద్రోలడానికై సైన్యాన్ని సన్నద్ధం చేసే కార్యక్రమంతో కూడి ఉంది. సన్ సిద్ధాంతాలయిన 'జాతీయతావాదం' సామ్రాజ్య వాద వ్యతిరేకమని, 'ప్రజా జీవనోపాధి' జాతి నిర్మాణంలో శ్రామిక, పేద రైతుల పాత్ర అని, వివరణ ఇవ్వటం జరిగింది. బోరోదిన్ స్వయంగా, ఆంగ్ల భాషలో కొమింగ్‌టాంగ్ రాజ్యాంగాన్ని వ్రాసాడు. సన్‌యట్‌సేన్ దానిని కూలంకషంగా పరిశీలించిన తర్వాత, చైనా భాషలోనికి అనువదించాడు. సభ్యులను క్రొత్తగా చేరమనటం జరిగింది. కొమింగ్‌టాంగ్ కేంద్ర కార్యనిర్వాహక సభ్యుల సంఖ్య 24. వీరిలో ముగ్గురు కమ్యూనిస్టులనుండి ఎన్నుకోబడ్డారు. 1924 జనవరిలో పునర్వ్యవస్థాపన చేయబడ్డ కొమింగ్‌టాంగ్ ప్రథమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సన్‌యట్‌సేన్, కొమింగ్‌టాంగ్ సిద్ధాంతాలను ప్రకటించడం జరిగింది.

## 16.5 కొమింగ్‌టాంగ్ సిద్ధాంతాలు

కొమింగ్‌టాంగ్ సిద్ధాంతాలు, లేక జాతీయ విప్లవ తత్వాన్ని గూర్చి తెలుసుకోవటానికి, ఈ క్రింది పత్రాలు ఉపయోగపడతాయి.

1. 1924 కాంగ్రెస్‌లో అమలుపరచబడిన పార్టీ ప్రకటనా పత్రం
2. సన్ మూడు సూత్రాలు, లేక సన్-మిన్-చూ.
3. ఏప్రియల్ 12వ తేదీ, 1924వ సంవత్సరంలోని, జాతి పునర్నిర్మాణ ప్రాథమిక సూత్రాలు; వివరగా,

4. మార్చి 12వ తేదీ 1925లో, సన్ మరణానికి ముందు తయారుచేయబడిన వీలునామా.

జాతీయతా వాదం, ప్రజాస్వామ్యం, ప్రజాజీవనోపాధి అను మూడు సిద్ధాంతాలు సన్‌చే ప్రతిపాదించబడి, ప్రచారం చేయపడ్డాయి. సన్ జాతీయవాదానికి ముఖ్య స్థానాన్నిచ్చాడు. అతడు, చైనా ఇసుకతో పేనబడిన త్రాడువంటిదని, దానిలోని అణువులన్నీ ఒకేలా వున్న త్రాడులని, దానిన శక్తివంతం చేయడానికి అవసరమైన సిమెంట్ లేదని భావించాడు. అందుచేత అతడు, జాతీయతావాదం సిమెంట్ వంటిదని ప్రతిపాదించాడు. అధికార వృద్ధితో, చైనా సమాజ రాజకీయ శక్తి రూపాంతరం చెందగలదని చెప్పాడు. చైనా ప్రజల విశ్వాసాన్ని తెగ, కుటుంబం, గ్రామం నుండి రాష్ట్రానికి బదిలీ చేయాలని కూడా చెప్పాడు. ఇంకా అతడు, చైనాలోని జనాభా ఐదు జాతులతో కూడినదని, అది బాహ్యంగా, అంతర్గతంగా, సమాన ప్రతిష్టను కల్గి ఉండాలని చెప్పాడు. జాతి పునర్నిర్మాణానికి సన్ చెప్పిన రెండవ సిద్ధాంతం, ప్రజాస్వామ్యం వ్యక్తి నియంతృత్వ అధికారం గురించి పోరాడే నాయకులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం మంచి పద్ధతి అని అతడు నమ్మాడు. ప్రజాస్వామ్యం గురించిన సన్ చేసిన వాదం, రిపబ్లిక్ గురించి పునఃప్రారంభించినదని చెప్పవచ్చు. ప్రభుత్వమనేది ప్రజల సార్వభౌమాదికారంపై ఆధారపడి ఉండాలని అతడు అభిప్రాయపడ్డాడు. అందువలన అతడు, ఎన్నికలు, రీకాల్, ఇనీషియేటివ్, రిఫరెండం అనే పద్ధతుల ద్వారా ప్రభుత్వాన్ని అదుపులో ఉంచడాన్ని ప్రస్తావించాడు. అయినప్పటికి సన్, చైనా ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవటానికి తగినంత శిక్షణ లేదని, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కును ఉపయోగించుకోవటంలో మంచి ఉద్దేశ్యం లేకపోవడంతో, ప్రజాస్వామ్యాభివృద్ధికి మూడు దశలు కల పరిణామ క్రమం ఉండాలని పేర్కొన్నాడు. ఆ మూడు దశలను ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు. మొదటి దశ సైనిక పాలన, సైనిక పాలన అనంతరం రెండవ దశలో రాజకీయ సంరక్షణ. ఈ విధంగా రెండు దశలు విజయవంతమైన తర్వాత, మూడవ దశమైన రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయబడాలి. ఈ విధంగా అతడు ప్రజాస్వామ్యాన్ని దశలవారీగా, నెమ్మదిగా, పరిణామ క్రమంలో ప్రారంభించాలని ప్రతిపాదించాడు.

సన్‌యట్‌సేన్ మూడవ సిద్ధాంతమైన ప్రజాజీవనోపాధి, రాజకీయ శక్తి అధికారం ద్వారా ప్రజా జీవన స్థితిగతులను మెరుగుపర్చడానికి ఏ విధంగా వినియోగించాలనే అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ విషయాలలో అతడు. మార్క్స్ చెప్పిన వర్గ పోరాటం అనే దాన్ని వ్యతిరేకించాడు. చైనా వ్యవస్థ వ్యవసాయక ప్రధానమైనది కావటంతో, రైతుల జీవనోపాధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని అతని పరిశీలన. అతని అభిప్రాయంలో "జీవనోపాధి సిద్ధాంతమే, సోషలిజం, కమ్యూనిజం కమ్యూనిజమే ఆదర్శం; ఇదీ భావనలో జీవనోపాధి సిద్ధాంతం అనేది ఆచరణాత్మకమైన కమ్యూనిజం." మూలధనాన్ని నియంత్రణ చెయ్యాలని, రాష్ట్ర మూలధనం చైనాలో పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని కూడ చెప్పాడు.

సన్‌యట్‌సేన్ యొక్క మూడు సిద్ధాంతాలు, కొమింగ్‌టాంగ్ సిద్ధాంతాలు ఒక్కటే. చైనా దేశపు ఉనికికి ఆధారం. చైనాను ఐక్యతపరచటమనేది కొమింగ్‌టాంగ్ ప్రథమలక్ష్యం. చైనా ఏకీకరణ, ఉపయుక్త జాతీయ విశ్వాసం, రాజకీయ పరిపాలన ద్వారా సాధించబడుతుంది.

## 1 మీ అవగాహన పరీక్షించుకోండి.

1. కొమింటాంగ్, కమ్యూనిస్ట్ పార్టీల మధ్య సహకారాన్ని సాధించడానికి, సన్‌యట్‌సేన్‌తో రాయబారం జరిపిన, కొమింటన్ నాయకుడెవరు.
2. కొమింగ్‌టాంగ్ పార్టి మూడు సిద్ధాంతాలెవ్వి?

## 16.6 ఉత్తర దండయాత్ర-చైనా కమ్యూనిస్ట్‌పార్టీ, కొమింగ్‌టాంగ్‌ల మధ్య చీలిక

కొమింగాటాంగ్ యొక్క వ్యవస్థాపరమైన ఐక్యతను సాధించిన తరువాత సన్, యుద్ధప్రభువుల

ఎత్తివేతకు, సామ్రాజ్యవాదుల అనుయాయుల అణచివేతకు, ఉత్తర దండయాత్ర చేయాలని ప్రణాళిక వేశాడు. 1924వ సంవత్సరంలో, ఉత్తర చైనాలో చెలరేగిన అంతర్యుద్ధం, అతనికి మంచి అవకాశాన్నిచ్చింది. త్వరితగతిని సన్‌యట్‌సేన్ యుద్ధాన్ని నడిపిస్తుండగా, అతని మిత్రుడైన యూ-సియాంగ్-ఫెంగ్ వలన, యుద్ధ ప్రభువుల మధ్య సంధి చెడిపోయింది. ఫెంగ్-యూ-షియాంగ్, త్సావోకన్ ప్రభుత్వాన్ని కూలద్రోసి, పెకింగ్ ఆక్రమించుకున్నాడు. జాతీయ ఏకీకరణ సమావేశానికి రావలసిందిగా అతడు సన్‌యట్‌సేన్‌ను ఆహ్వానించాడు. సన్ ఈ ఆహ్వానాన్ని ఆమోదించి, పెకింగ్‌కు వెళ్ళాడు. ఈ సమావేశాలంలోనే, సన్ తీవ్ర అస్వస్థతకులోనై, మార్చి 12వ తేదీ 1925వ సంవత్సరంలో మరణించాడు. "విప్లవం పూర్తికాలేదు. పోరాటం సాగించండి. కామ్రేడ్స్" అనేది, సన్ అంత్యకాలంలో ఇచ్చిన సందేశం.

సన్‌యట్‌సేన్ మరణానంతరం, అతని రాజకీయ నాయకత్వం అనేది, వామపక్ష నాయకుడైన వాంగ్- చెంగ్-వీ మీద, రైట్ వింగ్ నాయకుడైన హీర్-హన్-మున్‌మీద పడింది. వాంపోవా సైనిక అకాడమీ పర్యవేక్షకుడైన చాంగ్-కై-షేక్ చేతిలో సైనిక బలముంది. సైనిక అకాడమీలోనే సేనలు అత్యంత శక్తివంతమైన బలాలుగా తయారైనాయి. ఈ విధంగా కొమింగ్‌టాంగ్ సభ్యులు, కుడి, ఎడమపక్షాలుగా విభజింపబడ్డారు. సన్ మరణానంతరం చాంగ్-కై-షేక్, కేంద్రీకృత అభిప్రాయాన్ని జాతీయపునర్నిర్మాణానికి అమలు పరచాడు. 1వ తేదీ జూలై 1925వ సంవత్సరంలో, కాన్‌కన్ జాతీయ ప్రభుత్వం స్థాపించచబడింది. వాంగ్-చింగ్-వీ, ఈ ప్రభుత్వ అధ్యక్షుడు. ఫిబ్రవరి 1926వ సంవత్సరం నాటికి, కొమింగ్‌టాంగ్, క్వాంగ్సీ రాష్ట్రాలు దీని అధీనం క్రిందికి వచ్చాయి. ఉత్తర దండయాత్రను తిరిగి ప్రారంభించడానికి, జాతీయ ప్రభుత్వం చాంగ్-కై-షేక్‌ను సైనిక బలాల అధినేతగా నియమించింది. జూలై నెల 26వ తేదీ 1926వ సంవత్సరంలో ఉత్తర యుద్ధ ప్రభువులైన వుపీపు, చాంగ్-త్సాలిన్, సన్-చౌన్-ఫంగ్‌లమీద దండెత్తే ఏర్పాట్లు చేసాడు. హోనాన్, చిహ్లిలోని హ్యూపెన్ ప్రాంతం, హూనాన్ రాష్ట్రాలు, వుపీపు అధీనంలో ఉన్నాయి. పెకింగు, మంచూరియా, షాన్‌టుంగ్, పెకింగు రైలు మార్గాలు, చాంగ్-త్సాలిన్ అధీనంలో ఉన్నాయి. సన్-చౌన్-ఫంగ్‌కు, నాన్‌కింగ్‌లో అతని స్థావరంతోపాటు, కిమాంగ్, చెకాంగ్, ఫ్యూకియన్, కిమాంగ్సి, అపీ, రాష్ట్రాలమీద అధికారం కూడా ఉంది. ఈ పైన పేర్కొన్న యుద్ధ ప్రభువులతోపాటు, యెన్-హ్యా-షాన్‌వన్‌సీ రాష్ట్రంలోను, ఎంగ్-యు-కి-సాయుంగ్ జాతీయ సైన్యం పశ్చిమోత్తర భాగాన్ని అధీనంలో ఉంచుకొన్నాయి.

చాంగ్-కై-షేక్, సోవియట్ వస్తు సామాగ్రి సహాయంతో, చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధుల సహాయంతో, మార్చి 1927 వ సంవత్సరంనాటికి, దక్షిణ చైనాను ఆక్రమించాడు. ఈ విధంగా చాంగ్- కై-షేక్ దాడి, అద్భుతవిజయాన్ని సాధించింది. కాని, ఈ తరుణంలోనే, కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్యనున్న చీలిక, బయటకు వెల్లడైంది.

విమర్శనాత్మక పరిశీలన ద్వారా కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టు పార్టీల ఉద్దేశ్యాలను చూసినట్లయితే, కొమింగ్‌టాంగ్-కమ్యూనిస్టు సహకారం, అసంతోషకరమైన, ఇబ్బందికరమైన కలయిక అని చెప్పవచ్చును. ఒకరి సహాయం వేరొకరికి అవసరమైనప్పటికీ, ఒకరిని వేరొకరు నమ్మలేదు. జాతీయవిప్లవాన్ని తెచ్చేందుకు బలహీనమైన కొమింగ్‌టాంగ్‌ను తిరిగి శక్తివంతం చేయడానికి, శిక్షితమైన సేనను వృద్ధిచేయడానికి, కొమింగ్‌టాంగ్‌కు సోవియట్ సహాయం అత్యంత అవసరమైంది. కమ్యూనిస్టు శ్రామిక, రైతు, జనసామాన్యంతో ఉన్న సంబంధాలను, కొమింగ్‌టాంగ్ తన స్వంత ప్రయోజనాలకు వాడుకోవాలనుకోవడం జరిగింది. అదే విధంగా కొమింటర్న్ కమ్యూనిస్టుపార్టీ, కొమింగ్‌టాంగ్ ఆధారంతో వారి ప్రభావాన్ని వ్యాపింపచేయాలని, అంతర్గతంగా కొమింగ్‌టాంగ్‌ను నాశనం చేయ్యాలని అనుకొన్నారు. ఇరువురికీ వుపయోగకరంగా వున్నంతవరకే, సహాయం అనేది చేయబడింది. రెండు పక్షాలలో ఏదో ఒక పక్షం బలహీనపడుతుందని, అనంతరం విజయం సాధించవచ్చునని ఆశ పడ్డారు.

సన్‌యట్‌సేన్ వ్యక్తిత్వం, ప్రతిష్ట అనేవి, అనేక అంశాలను ఒక్కటిగా చేర్చడానికి తోడ్పడ్డాయి.

కాని, మార్చి 1925వ సంవత్సరంలో అతని మరణానంతరం విచ్చిన్నకరశక్తులు వచ్చాయి.

కమ్యూనిస్టుపార్టీ ప్రభావం క్రింద కొమింగ్‌టాంగ్‌లో సంభవించిన తీవ్రమైన మార్పులేత, వివాదాలకు కారణమైనాయి. కమ్యూనిస్టులు శ్రామిక, రైతు, సంఘాలను ఏర్పాటు చేయడంద్వారా, వర్గపోరాటాన్ని సామ్రాజ్యంమీద వ్యతిరేక ఉద్యమాన్నీ ముందుకు త్రోయటం జరిగింది. ఈ సమయంలో విదేశీయులకు వ్యతిరేకంగా కొన్ని తగాదాలు ఏర్పడటంతో, రష్యా కమ్యూనిస్టుల ప్రతిష్ట ఎక్కువైంది. రెండు పార్టీలు, జాతీయ విధానాన్ని నిర్ణయించడంలో ప్రజా వ్యవస్థలను అదుపులో పెట్టడంలో, కొత్త సభ్యులను చేర్చుకోవడంలో, పోటీపడసాగారు. కొమింగ్‌టాంగ్‌లో చీలిక తేవడంద్వారా, సంప్రదాయవాదులను పార్టీనుండి వెళ్ళగొట్టి, దాన్ని మరింత తీవ్రవాదవంతంగా చెయ్యడం అనేది, రష్యా పన్నిన పన్నాగం.

కొమింగ్‌టాంగ్‌లోని కొందరు రష్యా ఎత్తుగడను గ్రహించి, వామపక్ష ఉద్యమాన్ని ఆపుచేయడానికి ప్రయత్నించారు. ఆగస్టునెల 1925వ సంవత్సరంలో, రష్యాకు పటిష్టమైన అండనిచ్చే వారిలో ఒకడైన ల్యావ్-చుంగ్-కైని, కొమింగ్‌టాంగ్‌లోని సంప్రదాయక వర్గం చంపివేశారు, దానికి ప్రతిచర్యగా, కొంతమంది సంప్రదాయవాదులను బోరోడిన్, చాంగ్-కై-షేక్, చింగ్-హ్వా, కొమింగ్‌టాంగ్ నుండి బయటకు వెళ్ళగొట్టడం జరిగింది. దీనికి ప్రతికారంగా, కొమింగ్‌టాంగ్‌లోని సంప్రదాయవాదులు బోరోదిన్‌ను, కమ్యూనిస్టులను, వాంగ్-చింగ్-హ్వాని వెళ్ళగొట్టి, షాంఘైలో వేరొక కొమింగ్‌టాంగ్ నాయకత్వ ప్రాంతాన్ని ఏర్పాటుచేసారు. వామపక్ష నాయకులు 1926వ సంవత్సరంలో రెండవ జాతీయ సమావేశాన్ని ఏర్పాటుచేసి, రష్యా ప్రభావాన్ని, తీవ్రవాద విధానాలకు తమ సమ్మతిని తెల్పారు. ఈ తరుణంలో జాతీయ విప్లవ సైన్యానికి అధినేత అయిన చాంగ్-కై- షేక్, కమ్యూనిస్టుల అణచివేతకు రష్యా అధికారులను చైనా నుండి పంపివేయడానికి చర్యలను, పార్టీ విషయాలలో కొన్ని మార్పులను చేసాడు. ఈ మార్పుల ఫలితంగా, కమ్యూనిస్టుల పార్టీ కేంద్ర ప్రధాన ప్రాంతంలో పెద్ద పదవులను నిర్వహించడానికి అనుమతి నిరాకరింపబడింది.

ఈ సన్నాహాల తరువాత, జూలై 1926వ సంవత్సరంలో, చాంగ్-కై-షేక్ ఉత్తర దండయాత్రను ప్రారంభించాడు. ఈ విధంగా 1927 వ సంవత్సరం నాటికి, వాంగ్-చింగ్-హా నాయకత్వంలోవున్న వామపక్ష కొమింగ్‌టాంగ్ పార్టీకి చాంగ్-కై-షేక్ నాయకత్వంలోవున్న రైట్ వింగ్ కొమింగ్‌టాంగ్ పార్టీకి మధ్య, ప్రత్యక్ష యుద్ధం తప్పనిసరైంది. కమ్యూనిస్టులతో సంబంధాలను పెట్టుకోవడంలో వాంగ్-చింగ్-షేక్ నాయకత్వంలోవున్న రైట్ వింగ్ కొమింగ్‌టాంగ్ పార్టీకి మధ్య, ప్రత్యక్ష యుద్ధం తప్పనిసరైంది. కమ్యూనిస్టులతో సంబంధాలను పెట్టుకోవడంలో వాంగ్-చింగ్- హాకి చాంగ్-కై-షేక్‌కు గల అభిప్రాయాలు, వ్యక్తిగత శతృత్వం, దీనికి కారణాలు. పైగా, వాంగ్‌కు, చాంగ్‌కు, సైనికబలంపైగల భయంవల్ల, షాంఘైపై చాంగ్ దాడిపై బోరోదిన్ చూపిన వ్యతిరేకత, కొమింగ్‌టాంగ్ ఉత్తరచైనావైపుగా సాగిపోవాలనే కోరిక, కలసి, కొమింగ్‌టాంగ్‌లో చీలికకు దారితీసాయి. మార్చి 1927వ సంవత్సరంలో, షాంఘై ఆక్రమణ తరువాత చాంగ్, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ పార్టీల మధ్య ఐక్యత అసాధ్యమని గుర్తించి, భూస్వామ్య, వ్యాపార వర్గాలతో కలసి, ఏప్రియల్ 12వ తేదీన చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అనుమానాస్పదులు కాగా, కమ్యూనిస్టుల వధను ప్రారంభించాడు. రష్యావారు వాంగ్-చింగ్-హ్వా ఆధ్వర్యంలోవున్న వామపక్ష కొమింగ్‌టాంగ్‌తో సంధి విషయంలో, తమ విధానాన్ని మరొకసారి స్పష్టం చేసారు. దీని ఫలితంగా, చైనాలో మూడు ప్రభుత్వాలు నెలకొల్పబడ్డాయి.

1) పెకింగులో గుర్తింపు పొందిన ప్రభుత్వం

2) కొమింగ్‌టాంగ్ జాతీయ వామపక్ష ప్రభుత్వం వూహాన్‌లో

3) నాన్‌కింగ్‌లో చాంగ్ స్థాపించిన జాతీయ ప్రభుత్వం కాని, వామపక్ష కొమింగ్‌టాంగ్ కమ్యూనిస్టుపార్టీల మధ్య స్నేహభావం ఎక్కువకాలం నిలవలేదు, జూలై నెల మధ్య భాగంలో వూహాన్ ప్రభుత్వం కమ్యూనిస్టులను తమ మధ్యనుండి వెళ్ళిపోమని కోరడం, బోరోదిన్ మొదలైన సలహాదార్లు

B R A O U

మాస్కోకు తిరిగి పంపించివేయడం, జరిగాయి.

కమ్యూనిస్టులను వెడలగొట్టిన తరువాత, 'రైటిస్టు' 'వెస్టర్న్‌విల్' విభాగం నాయకుడైన వాంగ్, షాంఘైలో కోమింగ్‌టాంగ్‌లో విభిన్న భాగాలమధ్య రాజీని ప్రతిపాదించాడు. ఒక ప్రత్యేక కేంద్ర వర్గాని నాన్‌కింగ్‌లో ఏర్పాటుచేసి, అన్ని అభిప్రాయ భేదాలు తొలగింపబడిన తరువాత, తిరిగి చాంగ్-కై-షేక్‌కు జాతీయసైన్యానికి అధినేతగా నియమించడం జరిగింది. 1928వ సంవత్సరం నాటికి, పైవిధంగా కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య చీలిక నిజమైంది రాజీ ప్రకారం, ఫిబ్రవరి 1928వ సంవత్సరంలో వూహాన్ ప్రభుత్వం రద్దుచేయబడింది. చాంగ్-కై-షేక్ తిరిగి ఉత్తర చైనా దండయాత్రను ప్రారంభించాడు. 1929 వ సంవత్సర ప్రారంభానికి, 13 సంవత్సరాల అంతర్గత అరాజకత్వం తరువాత, చాంగ్-కై-షేక్ చైనాలోని భాగంలో ఏకీరణను సాధించాడు. నాన్ కింగ్ క్రొత్త ప్రభుత్వ కేంద్రమైంది.

## 16.7 కమ్యూనిస్టుల సుదీర్ఘ యాత్ర - కారణాలు, గమనం, ఫలితాలు

నాన్‌కింగ్‌లో చాంగ్-కై-షేక్ నాయకత్వంలోని జాతీయ ప్రభుత్వం, కొమింగ్-టాంగ్ అంతర్గతంగా పోట్లాటలు సాగిస్తున్న అసంతృప్తులైన రాజకీయ నాయకులను, తిరుగుబాటు చేసే యుద్ధ ప్రభువులను, ఆగ్నేయ చైనాలో ప్రతిభావంతమైన మావో నాయకత్వం క్రింద ఆవిర్భవిస్తున్న కమ్యూనిస్టు ప్రతిపక్షాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. మంచూరియా, షాంఘై ఉత్తర చైనాలలో జపాన్ దాడులను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ విధంగా జాతీయ ప్రభుత్వ పరిపాలనా కాలమైన 1928 నుండి 1937 వ సంవత్సరం వరకు, అంతర్గతంగా వున్న కష్టాలలోను, విదేశీయరంగంలో దండయాత్రలతోను, నిండిపోయింది. చాంగ్-కై-షేన్ చాలా కాలాన్ని, శక్తిని, కమ్యూనిస్టులను అణచడానికి ఉపయోగించి, విఫలుడయ్యాడు. దానికి అనేకకారణాలున్నాయి. వీటిని తరువాత పరిశీలించవచ్చు. ఇప్పుడు మావో నాయకత్వంలో కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధి, ఆధునిక చైనా చరిత్రలో సుదీర్ఘ యాత్రకుగల ప్రాముఖ్యత, విశిష్టతలను గూర్చి తెలుసుకోవలసి వుంది.

1927వ సంవత్సరంలో కమ్యూనిస్ట్‌పార్టీ, కొమింగ్‌టాంగ్‌లో వచ్చిన చీలిక తరువాత, కమ్యూనిస్టు పార్టీ రెండు విభాగాలుగా చేయబడింది. ఒక పక్షం కమ్యూనిస్టులు, మాస్కో నాయకత్వం క్రింద వున్నారు మావో పద్ధతులు మాస్కోలోని, చైనాలోని కమ్యూనిస్టు పార్టీని రక్షించడానికి, మావో ధైర్యవంతంగా సుదీర్ఘ యాత్రను నిర్వహించాడు. అక్టోబర్ 16వ తేదీ 1934వ సంవత్సరంలో సుదీర్ఘ యాత్ర మొదలైంది. 135 మంది స్త్రీలతో కలిసి, కియాంగ్‌సీ సోవియట్ నుండి లక్ష మంది ప్రజలతోకూడిన ఎర్రసైన్యం, చరిత్ర ప్రసిద్ధికెక్కిన సుదీర్ఘయాత్రపై బయలుదేరింది. రక్షణనిమిత్తం కొంత సైన్యం ఉంచబడింది. కాని, నవంబర్ 10 వ తేదీ 1934వ సంవత్సరంలో కమ్యూనిస్ట్ రాజధాని జ్యుయిచిన్‌ను, కొమింగ్‌టాంగ్ వశపర్చుకుంది. 1938వ సంవత్సరంవరకూ ఎర్ర గొరిల్లాలు అన్ని కష్టాలను అధిగమించి, పోరాడసాగారు. సుదీర్ఘ యాత్రను ప్రారంభించిన ఎర్ర సైన్యంపై, తన శ్రద్ధనంతా కొమింగ్‌టాంగ్ కేంద్రీకరించింది. ఈ యాత్ర నైఋతి దిక్కులోవున్న కియాంగ్‌సీ నుండి, ఉత్తరంలోవున్న షెన్‌సీ రాష్ట్రంలోని ఎత్తైన పర్వత ప్రాంతాలలో చేయువలసిన ప్రయాణం; అక్టోబర్ 16వ తేదీ 1934వ సంవత్సరం నుండి, అక్టోబర్ 20 వ తేదీ, 1935వ సంవత్సరం వరకూ, మావో, చూడేల నాయకత్వంలోని ఎర్ర సైన్య ప్రథమభాగం, అతి ఎత్తైన ప్రాంతాలలో ప్రయాణించింది. వారు 18 పర్వతాలను, 24 నదులను దాటారు. వారు అనేక ఎడార్లగుండా, భయకరమైన ఊబి ప్రాంతాలగుండా, అరణ్య జాతులతో కూడిన ప్రాంతాలలోను, ప్రయాణం చేసారు. సుదీర్ఘ యాత్రచేసిన కాలమంతా, జాతీయ సైన్యాలు ఎర్రసైన్యం ప్రయాణించిన పదకొండు రాష్ట్రాలలోను, సుదీర్ఘ యాత్రను అడ్డగించారు. దాని ఫలితంగా ఎర్ర సైన్యం, చిన్నా పెద్దా మొత్తం 200 యుద్ధాలను సాగించింది. వేలకొలది ప్రజలు యుద్ధాలలోను, నదీ ప్రవాహంలో కొట్టుకుపోవడం ద్వారాను, అంటువ్యాధుల ద్వారా మరణించడం జరిగింది. ఎర్ర సైన్యంలోని 1,00,000 మంది

BRAOU

సభ్యులలో చివరకు 20,000 మంది మాత్రమే షెన్షీ రాష్ట్రాన్ని చేరుకున్నారు. ఈ విధంగా, మానవ సహనానికి సుదీర్ఘ యాత్ర అనేది. ఒక అద్భుత విజయమని చెప్పకోవచ్చు. ఎర్రసైన్యం తమను వెంబడిస్తున్న కొమింగ్‌టాంగ్, యుద్ధ ప్రభువులు, భూస్వాములతో యుద్ధం చేస్తుండగా, రాజకీయంగా శిక్షితులైన వారు, విప్లవ ప్రచారాన్ని సాగించారు. సోషలిస్టు విద్యావిధానం ఆగకుండా కొనసాగింది. ఎర్రసైన్యం, భూస్వాములనుండి తీసుకొన్న భూమి తనఖా పత్రాలను నాశనం చేసింది. స్వాధీనపర్చుకొన్న భూములను తిరిగి ప్రజలకు పంచడంతోపాటు, పన్నులను రద్దుచేసి, బానిసలకు విముక్తిని కలగజేసారు. వీటి ఫలితంగా రైతుజనం, ఎర్రసైన్యాన్ని విమోచన సేనగా భావించారు. ఎర్ర సైన్యం ప్రజలకు సోవియట్ల ఏర్పాటు విషయంలోను, రైతు సంఘాల ఏర్పాటు విషయంలోను, బోధలను చేసింది. ఎర్రసైన్యం, కొమింగ్‌టాంగ్‌కు వ్యతిరేకంగా పోరాడిన రైతులకు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. సుదీర్ఘ యాత్రాగమనంలోను, తరువాత జనవరి 1935వ సంవత్సరంలో త్సున్-ఇ సమావేశంలోను, మావో యొక్క సంపూర్ణాధికారం ఏర్పడింది.

సుదీర్ఘ యాత్రా ప్రాధాన్యతను మావో-సే-టుంగ్ మాటల్లో ఈ క్రింది విధంగా చెప్పవచ్చు; "సుదీర్ఘ యాత్ర మొదటిదే; అది ఒక ప్రణాళిక; ఒక పోరాడే సైన్యం; విత్తనాలు చల్లే యంత్రం. ఎర్ర సైన్యం ధైర్యసాహసాలతో కూడిన నాయకులతో నిండియున్నదని సుదీర్ఘ యాత్ర ప్రపంచానికి చాటి చెప్పింది...... 11 రాష్ట్రాలలోనున్న రెండు వందల మిలియన్ల ప్రజానీకానికి, ఎర్రసైన్యం చూపిన మార్గమే విమోచన కలిగిస్తుందన్న విషయాన్ని, సుదీర్ఘ యాత్ర సాటి చెప్పింది. సుదీర్ఘ యాత్ర 11 రాష్ట్రాల్లో చల్లిన విత్తనాలు మొలకలెత్తి, ఆకులు తొడిగి, పూలు పూచి, పండ్లను కాయించి, భవిష్యత్తులో మంచి ఫలితాలిస్తాయన్న మనోవిశ్వాసాన్ని, నిజం చేసింది". 1949లో కమ్యూనిస్టుల సాధించిన విజయం, సుదీర్ఘ యాత్రా ప్రాధాన్యతను గురించి మావో చెప్పిన జోస్యాన్ని, నిజం చేసింది. సుదీర్ఘ యాత్ర, మావో ప్రణాళిక ఆచరణ యోగ్యమయినదని ఋజువు చేయుటయే కాక, ప్రపంచంలోని 20వ శతాబ్దపు ప్రజా నాయకులలో అతి ప్రసిద్ధునిగా చేసిందనుట, అతిశయోక్తి ఏ మాత్రం కాదు.

## 16.8 చైనాపై జపాన్ దాడి-కమ్యూనిస్టులు, కొమింగ్‌టాంగ్ మధ్య సఖ్యత

1931 సంవత్సరంలో జరిగిన మంచూరియా ఆక్రమణ, 1932వ సంవత్సరంలో ఏర్పడిన మంచూకో, చైనా ప్రజల రక్షణకు రాలేని నానాజాతి సమితి వైఫల్యం, చైనాలో తీవ్రమయిన జపాన్ వ్యతిరేకత పెరుగునట్లు చేసాయి. చరిత్రాత్మక సుదీర్ఘ యాత్ర తరువాత, చైనా స్థితిని అర్థంచేసుకొన్న మావో, జపాన్‌కు వ్యతిరేకంగా చైనా ఏకీకరణకు పిలుపు నిచ్చాడు. అన్ని వర్గాలనుండి ఈ పిలుపుకు బదులు వచ్చింది. దీని ఫలితంగా, మావో నాయకత్వంలో ప్రజా సంస్థలైన జాతి విమోచన జపాన్ వ్యతిరేక సంఘం, జపాన్ వ్యతిరేక ప్రజాసమితి, జాతీయ విమోచన సమాజం, అనేవి ప్రారంభమయ్యాయి. చైనీయులు, చైనీయులతో యుద్ధం చేయరాదు. జపాన్‌పై తక్షణ యుద్ధం, కమ్యూనిస్టులతో యుద్ధ విరమణ అనే కొత్త నినాదాలు, పెకింగ్, నాన్‌కింగ్ షాంఘైలలోని దేశభక్తి పూరితులయిన యువత నుండి గొప్ప శ్లాఘనీయతను పొందాయి. ఈ విధంగా, అంతర్యుద్ధ విరమణకు, జపాన్‌పై యుద్ధానికి, తీవ్రమయిన ప్రజా ఒత్తిడి పెరిగింది. ఈ విధంగా, 1937వ సంవత్సరం నాటికి మరలా ఇంకోసారి, కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టు పార్టీలు జపాన్‌పై యుద్ధానికి ఒక సంయుక్త భాగంగా ఏర్పడ్డాయి. జపాన్‌లోని అనిశ్చిత పరిస్థితుల నాధారంగా చేసికొని, సైన్యంలోని అతివాదులు, యువకులు అయిన అధికార్లు, గొప్పదైన తూర్పు ఆసియా సృష్టి గురించి కలలు కని, దాన్ని సాధించడానికై, చైనాపై యుద్ధానికి కారణాలను వెతకసాగారు. జూలై 1937వ సంవత్సరంలో జపాన్ సైన్యం వేసిన ముందడుగుతో, బ్రహ్మాండమైన యుద్ధాలు మొదలయ్యాయి. ఈ విధంగా ప్రారంభమయిన రెండవ చైనా-జపాన్ యుద్ధం, 1937వ సంవత్సరంలో మొదలై, 1945వ సంవత్సరం వరకూ కొనసాగింది.

BRAOU

2. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ పార్టీల మధ్య చీలిక ముఖ్యంగా ఎందుకు ఏర్పడింది?
3. ఉత్తర దండయాత్ర తరువాత చైనా ప్రభుత్వం, పార్టీ స్వరూపంలో (Structure) వచ్చిన మార్పులను సమీక్షించండి.
4. దీర్ఘయాత్రాగమనాన్ని (Course) సంక్షిప్తంగా వర్ణించుము.
5. చైనాపై జపాన్ చేసిన దాడి, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ మధ్య ఎలా ఐక్యతను కుదిర్చింది?

## 16.13 ఉపయుక్త గ్రంధాలు


| | | |
|---|---|---|
| 1. Ahmed L.L. | : | *A Comprehensive History of the Far East* |
| 2. Crofts & Buchanan | : | *The Far East* |
| 3. Gupta R.S. | : | *History of Modern China* |
| 4. Paul H. Clyde Burton F. Beers | : | *The Far East - A History of Western Impacts and Eastern Responses, 1830-1975* |
| 5. Shivkumar & Jain S. | : | *History of Modern China* |
| 6. Vinacke H.M. | : | *A History of the Far East in Modern Times* |


— కె.ఎస్. కామేశ్వరరావ్

BRAOU

# భాగం 17 : అంతర్యుద్ధం - చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలు

విషయక్రమం


17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 చైనా కమ్యూనిస్ట్‌పార్టీ - కొమింటాంగ్‌ల మధ్య కుదిరిన ఒప్పందం భగ్నమైపోవుట.

17.3 కొమింటాంగ్ - కమ్యూనిస్ట్‌ల మధ్య రాజీ కుదుర్చుటలో హార్లి-మార్షల్ ప్రతినిధి వర్గాల వైఫల్యం.

17.4 అంతర్యుద్ధం - చైనా పీపుల్స్ రిపబ్లిక్ స్థాపన

17.5 మావ్-సె-తుంగ్ జీవిత చరిత్ర - పరిగణన

17.6 కమ్యూనిస్ట్‌ల విజయానికి కారణాలు.

17.7 చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలు

17.8 సంగ్రహంగా

17.9 మీ అవగాహన పరీక్షించుకోండి. జవాబులు.

17.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

17.11 ఉపయుక్త గ్రంధాలు.


BRAOU

## 17.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు.

1. చైనాలో అంతర్యుద్ధం ఆరంభం కావటానికి దారితీసిన సంఘటనలు వివరించగలగాలి.
2. చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వస్థాపనకు తోడ్పడిన పరిస్థితులను వివరించగలగాలి.
3. కమ్యూనిస్టు పార్టి విజయానికితోడ్పడిన కారణాలను విశ్లేషించగలగాలి.
4. మావ్-సె-టుంగ్, జీవిత సంగ్రహాన్ని, అతని విజయాలను అంచనావేయగలగాలి.
5. చైనాలో పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలను అంచనా వేయగలగాలి.

## 17.1 పరిచయం

1945-1949 మధ్య జరిగిన అంతర్యుద్ధం, చైనా చరిత్ర గమనాన్ని పూర్తిగా మార్చివేసింది. 1949 చైనా పీపుల్స్ రిపబ్లిక్ స్థాపన జరిగింది. కమ్యూనిస్ట్ ప్రభుత్వ పాలన మొదలైంది. ఈ పాఠంలో అంతర్యుద్ధానికి దారితీసిన పరిస్థితులు, కమ్యూనిస్టుల విజయానికి తోడ్పడిన అంశాలు, 1949 లో కమ్యూనిస్ట్ ప్రభుత్వ స్థాపన, వివరించడం జరిగింది. మావ్-సె-టుంగ్ జీవిత సంగ్రహం. అతని పరిగణన, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా సాధించిన విజయాలు కూడా చర్చించడం జరిగింది.

సంవత్సరంలో రాజీనామా ఇచ్చాడు. ఈ విధంగా కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య రాజీకుదుర్చుటకు హార్లి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

1945 వ సంవత్సరం, నవంబర్ నెలలో, అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక చైనా రాయబారిగా జనరల్ జార్జి మార్షల్‌ను నియమించాడు. చైనాలో జాతీయ ప్రభుత్వాధికారాన్ని స్థాపించేందుకు మాత్రమే సహాయపడాలని, సైనికపరంగా అమెరికా ప్రభుత్వ జోక్యం ఉండరాదని మార్షల్‌కు ఆదేశాలు ఇవ్వబడ్డాయి. అంతేకాకుండా, ఛాంగ్‌ను ప్రేరేపించి, అన్ని పార్టీల జాతీయ సమావేశాన్ని ఏర్పరచి, అంతర్యుద్ధాన్ని విరమింపచేసి, దేశ ఐక్యతకు కూడ పాటుపడాలని మార్షల్‌కు ఆదేశం ఇవ్వబడింది. ఈ విధంగా బలీయమైన ఐక్యతతోకూడిన చైనా అవతరణ, మార్షల్ రాయబారవర్గ ముఖ్యమైనపని అని, స్పష్టంగా విశదం చేయబడింది. యుద్ధాన్ని కొంతకాలం వరకు విరమించేదాని మీద, జాతీయ ఐక్యత మీద ఆధారపడి, చాంగ్‌కు చైనా అభివృద్ధి గురించి అమెరికా సహాయం అందచేయటం జరుగుతుందనే విషయం, మార్షల్‌కు ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. పైన పేర్కొనబడ్డ నిర్దుష్టమైన ఆదేశాలతో, డిసెంబర్ నెల 1945వ సంవత్సరంలో చైనా చేరాడు. అదృష్టవశాత్తు, రెండు పక్షాలు మార్షల్ రాయబారాన్ని ఆమోదించే స్థితిలోనున్నాయి. ఈ క్రింది పేర్కొనబడిన విధానాలను తక్షణమే అమలుపరచాలని సలహాయిచ్చాడు. (1) చైనాలోని అతఃకలహాన్ని ఆపివేయడం, (2) రాజకీయ సమాలోచనా సమావేశం ద్వారా సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేయటం; (3) కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టుపార్టీల సైన్యాల ఏకీకరణ ద్వారా ఒక జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయటం, మార్షల్‌ను స్నేహభావంతో రెండు పార్టీలు ఆదరించినప్పటికి, రెండు పక్షాలలోని తీవ్రవాదులు అమెరికా జోక్యానికి అసంతృప్తిని వెలిబుచ్చారు. మార్షల్ మధ్యవర్తిత్వాన్ని అంగీకరించినప్పటికి, ఇరుపక్షాలవారు తమకు తామే విజయం సాధించగలమన్న నమ్మకంతో వున్నారు. రెండు వర్గాల మధ్య సఖ్యతకు ఇరువర్గాలవారు తమ తమ షరతులను ప్రతిపాదించారు. ఇటువంటి రాజకీయ సమాలోచనా సమావేశ ఏర్పాటు అంతర్యుద్ధ నిలుపుదల, కమ్యూనికేషన్ల ప్రతిష్టా పనులను సాధించారు. మార్షల్ మూడు పార్టీల కార్యనిర్వాహక వర్గాన్ని, ఒక జాతీయవాది. ఒక కమ్యూనిస్టు, ఒక అమెరికా సభ్యునితో ఏర్పాటు చేయడం ద్వారా, విజయాన్ని సాధించాడు. అమెరికా దేశీయుడు దీనికి అధ్యక్షుడు. అన్ని నిర్ణయాలు ఏకాభిప్రాయంగా ఉండాలని అంగీకరించాడు. ఇటువంటి కార్యనిర్వాహకవర్గాలు, యుద్ధవిరమణగురించి చూడడానికి పంపబడ్డాయి. రాజకీయ సమాలోచనా సమావేశ ఏర్పాటు, జనవరి 10వ తేదినుండి 31వ తేదీ మధ్య, ఏర్పాటుచేయబడింది. దీని సభ్యుల సంఖ్య 38గా నిర్ణయింపబడింది. విస్తృతమైన సంభాషణల అనంతరం, కార్యనిర్వాహక, చట్టపరమైన అధికారాలతో, అనేక పార్టీలతో కూడీన రాష్ట్రమండలిని, రాష్ట్రం ప్రధానాంగంగా ఏర్పాటుచేయాలని నిశ్చయించారు. భవిష్యత్తులో తాలూకాను స్థానిక ప్రభుత్వ అత్యున్నత అంగంగా గుర్తించాలని నిర్ణయించారు. 1946వ సంవత్సరంలో, ఫిబ్రవరి 25వ తేదీన, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ ప్రార్టీల సైన్య సమీకరణతో, ఒక జాతీయ సైన్య ఏర్పాటు విషయంలో జరిగిన ఒడంబడిక, మార్షల్ సాధించిన మరొక విజయం. మార్షల్ సాధించిన విజయాల ఫలితంగా, అమెరికా అధ్యక్షుడు అమెరికా సైనిక కార్యవర్గాన్ని జనరల్ వెడెమ్యర్ నాయకత్వంలో చైనాలో ఏర్పరచాలని ప్రకటించాడు. 1946వ సంవత్సరం మార్చి నెలలో, మార్షల్ ఎగుమతి, దిగుమతి బ్యాంక్ ద్వారా 500 మిలియన్ల అప్పుకై వెల్పడం జరిగింది. ఈ సమయంలో జాతీయ వాదులలోని తీవ్రవాదులు కమ్యూనిస్టులతో చేసుకొన్న ఒప్పందం, మార్షల్‌చే తమ మీద బలవంతంగా రుద్దబడిందని భావించడమే కాకుండా, మార్షల్ జోక్యం లేకుండా జాతీయవాదులు విజయం సాధించేవారని ప్రచారం చేసినారు. ఇటు, కమ్యూనిస్టులు కూడా మార్షల్ జోక్యం వారికి లాభాన్ని కలిగించినంతవరకే ఒప్పుకున్నారు. మార్షల్ దేశంలో లేకపోవడం ఆసరాగా తీసుకొని, తాము చేసుకొన్న ఒప్పందాన్ని నిర్లక్షించేసి, అధికారం కొరకు తిరిగి పోరాట పంథాను ఎన్నుకొన్నారు. 1946వ సంవత్సరం ఏప్రియల్ నాటికి, చిన్నచిన్న తగాదాలు తీవ్రరూపం దాల్చి, పెద్దవిగా మారాయి. ఈ నూతన పరిణామాల ఫలితంగా రాజకీయ సమాలోచనా సమావేశపు నిర్ణయాల వైఫల్యం, అమలుపరచకపోవటం జరిగాయి. చైనాకు తిరిగి వచ్చిన మార్షల్ రెండు పక్షాల మధ్య

BRAOU

తలెత్తిన తగాదాలను ఆపడానికి ప్రయత్నించాడు. ఈ ప్రయత్నాల ఫలితంగా, జూన్ 6వ తేదీన, 15 రోజుల స్వల్పకాలిక తాత్కాలిక ఒప్పందం కుదిరింది. 1946వ సంవత్సరపు మధ్యకాలానికి, మార్షల్ సలహాను నిర్లక్షంచేసి, తమ ఇష్టానుసారంగా ప్రవర్తించాలని కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టు పార్టీలు నిశ్చయించాయి. చాంగ్-కై-షేక్ తాను సాధించిన విజయాల ధైర్యంతో నవంబర్ 12వ తేదీన జాతీయ సభను సమావేశపర్చాడు. వెంటనే కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య లీగ్ ఈ సభ అక్రమమని వెలివేశారు. స్వరక్షణకై మావోసెతుంగ్ యుద్ధానికి పిలుపునిచ్చాడు. ఈ విధంగా మొదలైన స్పర్థ, రాజీకుదర్చలేనంతగా మారింది. మార్షల్ శతవిధాల రాజీకి ప్రయత్నించాడు. కాని, వీలు కాలేకపోయింది. ఈ విధంగా కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య సఖ్యత తీసుకురావడానికి మార్షల్ చేసిన ప్రయత్నాలు విఫలమై, అంతర్యుద్ధం తప్పనిసరియై, తీవ్రరూపం దాల్చింది.

## 17.4 అంతర్యుద్ధం - చైనా పీపుల్స్ రిపబ్లిక్ స్థాపన

జపాన్ మిత్రరాజ్యాలకు లొంగిపోయిన నాలుగు సంవత్సరాల తరువాత, చైనా కమ్యూనిస్టుపార్టీ, ప్రజావిమోచన సైన్యం, చైనాలోని ప్రధాన భాగాలను ఆక్రమించి, పెకింగ్ రాజధానిగా, 1949 అక్టోబర్ 1వ తేదీన, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించారు. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టులకు మధ్య జరిగిన అంతర్యుద్ధాన్ని మూడు దశలుగా పరిశీలించవచ్చును. ఆగస్టు 1945వ సంవత్సరపు అంతవరకు జరిగినది, మొదటి దశ. ఈ మొదటి దశలోనే కొమింగ్‌టాంగ్ పక్షం, కమ్యూనిస్టులు, ఒక వైపు శాంతియుత ఒప్పందాలకై సంప్రదింపులు జరుపుతూనే, ఇంకోవైపు జపాన్‌లోవున్న ఆక్రమిత భూభాగాల ఆక్రమణకై, చిన్న చిన్న పోరాటాలను సాగించడం జరిగింది. ఈ దశలోనే హర్లి, మార్షల్‌ల కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య సఖ్యత కుదిర్చేందుకు ప్రయత్నించి, విఫలులైనారు. రెండోదశ, 1947వ సంవత్సరం నుండి ప్రారంభమై, 1948వ సంవత్సరం మధ్యభాగం వరకు జరిగింది. ఈ దశలో మొదట్లో కొమింగ్‌టాంగ్ విజయాన్ని సాధించినా వ్యూహాపరమైన సమతుల్యం కమ్యూనిస్టుల వైపు వుంది. జనవరి 1947లో లిన్‌ప్యాప్ చిన్న చిన్న దాడులను సాగించడం మొదలుపెట్టాడు, 1947 జూలై నాటికి కొమింగ్‌టాంగ్ పక్షం మంచూరియాలో సగభాగాన్ని, యుద్ధానికి సంబంధించిన వస్తువులను ఎన్నింటినో కోల్పోయింది. కాని, లిన్‌వ్యాప్‌కు మంచూరియా ఆక్రమించే బలంలేదు. కాని, 1947వ సంవత్సరంలో కొంత కాలం తర్వాత, వ్యూహాపరమైన విజయం ప్రజావిమోచనా సైన్యానికి లభించింది. వేసవి మధ్యకాలం నాటికి, లిన్‌వ్యాప్ యాంగెట్జ్ ప్రాంతంలోనికి చొచ్చుకొచ్చాడు. మెల్లగా కమ్యూనిస్టు సైన్యాలు చిన్‌చోర్, చాంగ్‌చుంగ్, ముక్డెన్ ప్రాంతాలను ఆక్రమించి, జాతీయవాదుల రవాణా, వార్తా సౌకర్యాలను భగ్నంచేసి, పట్టణాలను ఏకాంతంగా చేశారు. ఈ విధంగా కమ్యూనిస్టులు, ఉత్తర చైనాలో తమ స్థానాన్ని సుస్థిరపరచుకొన్నారు. మావో సేతుంగ్ నవంబర్‌లో షిచియాచుంగ్‌లో కమ్యూనిస్టుల రాజధానిని ఏర్పాటుచేసాడు. అంతర్యుద్ధ గమనంలో, 1948, కీలకమైన సంవత్సరం. మధ్యచైనాలో కూడా కమ్యూనిస్టులు ముఖ్యపట్టణాలను ఆక్రమించారు. కమ్యూనిస్టులు షాన్సిరాష్ట్ర రాజధాని ఫియువాన్‌ను చుట్టుముట్టి, మంచూరియా పశ్చిమభాగంలోని చహర్, జుహోల్ రాష్ట్రాలను ఆక్రమించి, యువాన్‌ను, తిరిగి పట్టుకొన్నారు. అంతర్యుద్ధంలో జరిగిన అతి ముఖ్యమైన, స్పష్టంగా గెలుపు సూచించు యుద్ధాలు, షాంటుంగ్, మంచూరియాలో జరిగాయి. ఈ యుద్ధాలలో కమ్యూనిస్టులు కొమింగ్‌టాంగ్ సైన్యాలపై తిరుగులేని విజయాన్నిసాధించారు. కమ్యూనిస్టులు 1947 డిసెంబరు మొదట్లో, ముక్డెన్‌లోని రైలు మార్గాలను బ్రద్దలు కొట్టి, మంచూరియాలోని కొమింగ్‌టాండ్ సైన్యానికి, బయటి ప్రపంచంతో సంబంధంలేకుండా చేశారు.

అంతర్యుద్ధ గమనంలో మూడవదశ, 1948వ చివరి భాగంలో మొదలై, 1949వ సంవత్సరం వరకు కొనసాగింది. ఈ దశలో కమ్యూనిసులు ఘనవిజయాలను సాధించారు. నవంబర్ 1948 నుండి 1949 జనవరి మొదటిభాగం వరకు, రెండు పక్షాలు సుచౌ కొరకు పోరాటాన్ని సాగిం

మావో విప్లవసేనలో ఉండగానే, సోషలిస్టు సిద్ధాంతంపట్ల మక్కువ పెంచుకున్నడు. 20 సంవత్సరంలో 1913లో హునాన్ ప్రాంతపు మొదటి నార్మల్ పాఠశాలలో చేరి, 1918లో డిగ్రీ పొందాడు. ఇక్కడే మావో నూతన భావాలు, పద్ధతుల వైపుకు ఆకర్షితుడైనాడు. మావోపై, అధ్యాపకుడైన యువాన్, యాంగ్-చాంగ్-చీల ప్రభావం ఎక్కువగావుంది. 1919 నాటి మేధో విప్లవం కూడా మావోను ప్రభావితం చేసింది. విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. మావో పెకింగ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా 1918లో చేరాడు. కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకులలో ఒకడైన లీ-తా-చో తో సన్నిహిత సంబంధాన్ని మావో ఏర్పరచుకొన్నాడు. 1919 మే 4 వ తేదీ ఉద్యమంలో హునాన్ విద్యార్థులకు ఒక యూనియన్‌ను ఏర్పాటు చేయడంలో, మావో ఎంతో ఆసక్తిని చూపించాడు. ఒక సమ్మెను విజయవంతంగా నడిపించడంతో, మావో ప్రతిష్ట పెరిగింది. మావో చంగ్‌షాయ్‌లో 'సియాంగ్ రివర్ రెవ్యూ' అనే పత్రికను మొదలు పెట్టాడు. మావో, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడంతో, 5వ ప్రచురణ తరువాత ఆ పత్రిక నిషేదించబడింది. మావో ప్రారంభించిన మరొక వార పత్రిక, 'న్యూ హ్యూమన్' కూడా నిషేధించబడింది.

మావో 1921లో కమ్యూనిస్ట్ పార్టీలో చేరాడు. హునాన్‌లో పార్టీ కార్యదర్శియై 'సెల్ఫ్ స్టడీ యూనివర్శిటీ' ని ప్రారంభించాడు. 'ది మొడరన్ ఏజ్' అను మాసపత్రికను, మావో 1923లో స్థాపించాడు. 1922 నాటికి మావో కార్మిక సంఘాలకు నాయకుడైనాడు. 1924 నాటి క్రొత్త కొమింగ్‌టాంగ్ ప్రథమ సమావేశానికి, హునాన్ నుండి ప్రతినిధిగా మావో హాజరయినాడు. షాంఘైలో, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టు కార్యకలాపాలను సమన్వయపర్చాడు. కమ్యూనిస్టులలో సందేహాలను రేకెత్తించిన కొమింగ్‌టాంగ్ కమ్యూనిస్టు పార్టీల ఒడంబడికను మావో మనస్ఫూర్తిగా అంగీకరించాడు. మావో ఆరోగ్యం దెబ్బతినడంతో, హునాన్ గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళడు. ఆ ప్రాంతంలోని రైతులను సంఘటిత పరచేందుకు, మావో కృషి చేశాడు. మావో కృషి ఫలితంగా 1925 నాటికి, రైతు ఉద్యమం బలమైన శక్తిగా రూపొందింది. కాంటన్‌లోని రైతు శిక్షణా సంస్థకు ప్రధాన అధ్యాపకుడుగా నియమించబడ్డాడు. మావో ప్రచార విభాగ కార్యదర్శిగానే కాక, కొమింగ్‌టాంగ్ వారపత్రిక సంపాదకుడుగా అదనపు బాధ్యతలను నిర్వహించాడు. కమ్యూనిస్టు పార్టీ, కొమింగ్‌టాంగ్‌ల మధ్య స్పర్థ ఏర్పడినప్పుడు, మావో ఎంతో దూరదృష్టితో, జాతీయ విప్లవం, చైనీయ ఐకమత్య ప్రయత్నాలు దెబ్బతినకుండా ఉండేందుకు, సంప్రదాయ వాదులతో రాజీ కుదుర్చుకుంటే బాగుంటుందని అభిప్రాయం వెలిబుచ్చాడు. చాంగ్-కై-షేక్ కమ్యూనిస్టు ఏరివేత కార్యక్రమాన్ని 1927లో ఆరంభించినా, మావో, చాంగ్‌తో సహకారం ఒదులుకోలేదు. కర్షక ఉద్యమాన్ని బలపరిస్తే, తమ ఆశయ సాధన త్వరగా పూర్తవుతుందని మావో విశ్వసించాడు. కమ్యూనిస్టులు కొమింగ్‌టాంగ్ నుండి విడిపోయినప్పుడు, మావో కర్షక శాఖకు నాయకుడుగా నియమించబడ్డాడు. కాని, కామింటర్న్ ఈతని నియామకాన్ని రద్దు చేసింది. 1927వ సంవత్సరంలో మావో హునాన్‌లో ఆరంభించిన 'ఆటమ్ హార్వెస్టు తిరుగుబాటు' విఫలమైంది. కాని, మావో అధైర్యపడక, తన బలాలను చింగ్ కాంగ్ షన్‌లోని పర్వత ప్రాంతాలలోనికి తీసుకుపోయి, 1927వ సంవత్సరంలోనే మొదటి సోవియట్‌ను స్థాపించాడు. అచ్చట తన స్వంత ప్రభుత్వాన్ని ఏర్పరచి సోషలిస్ట్ విద్యా విధానాన్ని అమలుపరచాడు. సోవియట్‌లో మావో అందరికి అన్ని చెప్పడమే కాక, తానుకూడా వాటిని అనుసరించాడు. చైనా కమ్యూనిస్టుపార్టీ మావో విధానాలను అంగీకరించకపోవటంచేత, తన స్థానాని కోల్పోయినాడు. అప్పుడు చూటేతో కలసి, తన ఉద్యమాన్ని నడిపించాడు. మావో-చూటేల రైతు ఉద్యమాన్ని చైనా కమ్యూనిస్టు ప్రార్టీ త్రోసిపుచ్చింది. మావో ప్రాబల్యం రైతులపై పెరగడమే, చైనా కమ్యూనిస్టుపార్టీ మావోను ప్రక్కకు నెట్టివేయుటకు కారణం. సుదీర్ఘ యాత్రావిజయం తరువాత, మావో జాతీయ నాయకుడు అవడం మాత్రమే కాకుండా, చైనాలోని అంతర్యుద్ధంలో కొమింగ్‌టాంగ్ సేనలను ఓడించి, చైనా పీపుల్స్ రిపబ్లిక్‌ను 1949 అక్టోబర్ 1వ తేదీన స్థాపించడం ద్వారా ఒక కొత్త శకానికి నాంది పలికాడు. అప్పటినుండి, 1976వ సంవత్సరంలో మావో మరణించేంతవరకు, ఆధునిక, శక్తివంతమైనత, అధి

BRAOU

వృద్ధిచెందిన సోషలిస్టు చైనాను తయారుచేయాలని అవిరళ కృషిచేసి, చైనా ప్రతిష్ఠను పెంచాడు. పట్టువదలని గుణం, మంచి సంకల్పబలం, కార్యనిర్వహణ దీక్ష, మావోను ఆధునిక ప్రపంచ చరిత్రలో విశిష్ఠ స్థానాన్ని పొందేలా చేసాయి.

## 17.6 కమ్యూనిస్టుల విజయానికి కారణాలు

డా. సన్‌యట్‌సేన్ స్థాపించబడిన కొమింగ్‌టాన్ పార్టీపై కమ్యూనిస్టులు విజయం సాధించడానికి అనేక కారణాలున్నాయి. 1928 సంవత్సరంనుండి 1949 వరకు, చపలచిత్తం, అధికారకాంక్ష, అసమర్థత, అవినీతి, అణచివేతలతో కూడిన చాంగ్-కై-షెకె పాలన, కమ్యూనిస్టుల విజయానికి ప్రధాన కారణం. చాంగ్ నాయకత్వంలో, కొమింగ్‌టాంగ్ ప్రజలకు దూరమైంది. ఫలితంగా, అన్ని వర్గాల ప్రజలు, నాయకుల, ఉద్యోగుల అవినీతిని అసమర్థతను అసహ్యించుకోసాగారు. రెండవ చైనా-జపాన్ యుద్ధం, కమ్యూనిస్టుల దీర్ఘకాలం సాగిన ఈ యుద్ధంవలన, కొమింగ్‌టాంగ్ సైనిక బలం క్షీణించి పోయి, యుద్ధ విముఖులైన సమయంలో, సుశిక్షితులు, కర్తవ్య దీక్షగల కమ్యూనిస్టుపార్టీ దళాలతో పోరాడవలసి వచ్చింది. ఈ పోరాటంలో కొమింగ్‌టాంగ్ సైన్యాలు ఓడిపోవడంలో ఆశ్చర్యంలేదు. కొమింగ్‌టాంగ్ వైఫల్యానికి చాంగ్ అమలుపరచిన వ్యూహాలు, పద్ధతులు కూడా కారణాలే. ప్రజలు ఆశలకు, ఆశయాలకు అనుగుణమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలను అమలుపరచకపోవటంచేత, కొమింగ్‌టాంగ్ వైఫల్యం చెందింది. ఇందుకు భిన్నంగా సాంఘిక న్యాయం, ఆర్థిక సమానత్వాలతో, జాతీయ పునర్నిర్మాణానికి మార్క్సిజం ఒక్కటే దారియని, కమ్యూనిస్టులు చూపగలిగారు. చివరగా, మావో నాయకత్వం కమ్యూనిస్టుల అంతిమ విజయానికి కారణం.

## 17.7 పీపుల్స్ రిపబ్లిక్ విజయాలు

BRAOU

యుద్ధ ప్రభువుల పాలన, సామ్రాజ్యవాదుల దోపిడి, చాలా కాలంగా సాగుతున్న అంతర్యుద్ధం ఫలితంగా, బలహీనమైన, ఆర్థికంగా దెబ్బతిన్న, అరాచకత్వానికి లోనైన చైనాను, మావో సేతుంగ్, చైనా కమ్యూనిస్టు పార్టీ వారసత్వంగా పొందినారు. చైనా పీపుల్స్ రిపబ్లిక్ పాలనా ఆరంభించే నాటికి పరిశ్రమలు క్షీణించి పోయాయి; వ్యవసాయోత్పత్తులు తగ్గిపోయి, రవాణా వ్యవస్థ అధ్వాన్న స్థితిలో వుంది. 3.75 మిలియన్ల చదరపు మైళ్ళ వైశాల్యంగల చైనాలో, 13,5000 మైళ్ళ రైలు మార్గాలు, 81,000 మైళ్ళ ప్రయాణయోగ్యమైన రోడ్లు మాత్రమే వున్నాయి. ద్రవ్యోల్బణం అదుపును దాటిపోయింది. ఈ దారుణమైన స్థితికి తోడుగా, రద్దుచేయబడిన కొమింగ్‌టాంగ్ సేనా సమస్య, శరణార్థులకు పునరావాసాన్ని కల్పించే విషయం, రాజకీయ పరిపాలనా ఏకత్వాన్ని సాధించాలన్న సమస్య కూడ, మావో అధికారంలోకి రాగానే ఎదుర్కోవలసి వచ్చింది.

తీవ్రమైన అడ్డంకులను అధిగమించి ఆధునిక పారిశ్రామిక సమాజాన్ని రూపొందించడంలో, కర్తవ్యదీక్షాపరులైన దళాల గ్రామీణుల సంఘటిత సహకారం, రాజకీయ నాయకత్వం అనుసరించిన నమ్రవిధానాలు ఎంతగానో సహాయపడ్డాయి. సోషలిస్టు రాజ్య స్థాపనకు అవసరమైన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని మార్క్సిజం, లెనినిజం ఇచ్చాయి.

చైనా పీపుల్స్ రిపబ్లిక్, జాతీయ ఆర్థిక పునర్నిర్మాణానికి, పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, మొదటి స్థానమిచ్చి కృషిచేసింది. ఆర్థిక స్థిరత్వాన్ని సాధించటానికి పీపుల్స్ కరెన్సీని 1949వ సంవత్సరంలో విడుదల చేసింది. విదేశీ కరెన్సీల చలామణిని ద్రవ్యమారకంగా నిషేధించింది. ఈ చర్యల అనంతరం, ధరల, స్థిరీకరణను చేయుటకు కృషిచేసింది. కాగితం కరెన్సీ చెలామణిని తగ్గించి,

కర్షక, కార్మికుల జీతాలను నిర్ణయించి, అత్యవసర వస్తువులైన బియ్యం, నూనె, బొగ్గు, పిండి పదార్థాల, నూలుబట్టల ధరలను నిర్ణయించింది, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించేందుకు కృషిచేసారు, పొదుపును పెంచేందుకు, బ్యాంక్ డిపాజిట్లను పెంచేందుకు, మార్గాలను అన్వేషించారు. వస్తుమార్పిడి సులభంగా జరిగేందుకు వీలుగా, ప్రజావిమోచన సైన్యంపై రవాణా మార్గాలు మెరుగుపరచబడ్డాయి. వ్యవసాయిక, పారిశ్రామిక, వాణిజ్య, అమ్మకం, ఆదాయపన్నులను ప్రవేశపెట్టారు. పైన పేర్కొనబడ్డ చర్యల ద్వారా, ద్రవ్యోల్బణం అరికట్టబడింది. 1950లో వ్యవసాయిక సంస్కరణా చట్టాన్ని ప్రవేశపెట్టి, భూస్వాముల దోపిడీ వ్యవస్థను రద్దుచేసారు. ప్రభుత్వం, అధికంగాఉన్న భూములను స్వాధీనపరచుకొని, భూమిలేని రైతులను పంచింది. 1952 డిసెంబర్ నాటికి, 700 మిలియన్ల అదనపు 'నా'ల భూమిని, 300 మిలియన్ల సామాన్య కర్షకులకు పంచి పెట్టింది. సోషలిస్టు ఆశయసాధనకై, సాముదాయక వ్యవసాయ విధానాన్ని ప్రారంభించారు. 1957 నాటికి, ఈ లక్ష్యం సాధించబడింది. 1954 ప్రాంతంలో, వ్యవసాయ ఉత్పత్తిదార్ల సహాయక సంస్థలను ఏర్పాటుచేసారు. 1957 నాటికి, 79% రైతులు వ్యవసాయ ఉత్పత్తి దార్ల సహాయక సంస్థలలో సభ్యులుగా చేరారు. ఉత్పత్తిదార్ల సహాయక సంస్థలను ఉత్పాదకతా సేనలు, ఉత్పాదకతా జట్లుగా విభజించారు. సంప్రదాయ వ్యతిరేక ఉద్యమం, 1927 సోషలిస్టు విద్యా ఉద్యమం, గ్రామీణ ప్రాంతాల్లో అనేక మార్పులను తెచ్చాయి. 1958లో మావో ఉద్బోధలవల్ల, జనసమూహాలలో ఉత్సాహం వెల్లువగా పారింది. జూలై 1958 నాటికి, మావో ప్రవేశపెట్టిన 'గొప్ప ముందడుగు' అద్భుత విజయాలను సాధించింది. ఒక్కొక్క కమ్యూన్‌లోను సరాసరి, 4,637 మంది కుటుంబాలు సభ్యులైనారు. కాని 'గొప్పముందడుగు' మావో ఆశించిన ఫలితాలను సాధించలేకపోవడంతో, తన అధ్యక్షపదవికి 1958 డిసెంబర్‌లో రాజీనామా చేసాడు. చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ, ముఖ్యవిధానాలపై తన అజమాయిషీని కొనసాగించాడు. మావో 1963 నుండి 1965 మధ్య కాలంలో సోషలిస్టు విద్యా ప్రచారాన్ని అమలు పరచాడు. 1966 నుండి 1969 వరకు, సాంస్కృతిక విప్లవం, చైనీయులను ప్రభావితం చేసింది. ఈ సాంస్కృతిక విప్లవం కమ్యూనిస్టు పార్టీలోని రివిజనిస్టులకు వ్యతిరేకంగా, సన్ యట్ ఫెన్‌కి ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా తలెత్తింది.

పారిశ్రామిక ఉత్పత్తిని పెంచాలని, మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించి, 1956 నాటికి గణనీయమైన అభివృద్ధిని, పారిశ్రామిక రంగంలో సాధించింది. మొదటి పంచవర్ష ప్రణాళిక విజయంతో, మరిన్ని ఆశయాలతో రెండవ పంచవర్ష ప్రణాళికను 1958-62 మధ్య కాలంలో ప్రాంభించారు. 1962వ సంవత్సరం నాటికి, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో 75% వర్ధీని, జాతీయాదాయంలో 50% వృద్ధిని, సాధించాలన్నది లక్ష్యంగా పెట్టుకొన్నారు. వేగవంతమైన పారిశ్రామికీకరణకు అనువైన విద్యావిధానాన్ని రూపొందించి, సాంకేతిక నిపుణుల్ని తయారుచేసారు. విపరీతంగా పెరుగుతున్న జనాభాను నియంత్రణ చేయుటకు, కుటుంబ నియంత్రణఆ విధానాన్ని అమలు పర్చారు. మావో ప్రజాస్వామ్య కేంద్రీకరణ విధానాన్ని అమలుపరచటంచేత, రాజకీయ అధికారాన్ని కమ్యూనిస్టు ప్రార్టీ, ప్రభుత్వం, పొందివున్నాయి. 1976లో మావో మరణం తరువాత, అధికారం కొరకు తీవ్రవాదులు, మితవాదులు మధ్య పోటీ జరిగింది. ఈ పోటీలో తుదకు మితవాదులు, సైనాయ సహాయంతో విజయాన్ని పొంది, తీవ్రవాద నాయకులైన 4గురు నాయకుల్ని పదవినుండి దింపివేసారు. ఈనాడు చైనాలో, సాంఘిక, న్యాయం, ఆర్థిక సమానత్వం, పెరుగుదలతో కూడిన అభివృద్ధిని సాధించేందుకు, మితవాద మార్గాన్ని అవలంభిస్తున్నారు.

మావో తాను నిర్మించుకొన్న నూతన సోషలిస్టు సమాజ లక్ష్యాన్ని దృష్టిలో నుంచుకొని, పాత కన్‌ఫ్యూషియన్ విలువలకు స్థానం లేకుండా చేసి, నూతన శాస్త్రీయ సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధిపరచే విద్యా విధానాన్ని బల బాలికలకు ప్రవేశపెట్టి, ఆధునిక, పారిశ్రామిక చైనాను రూపొందించాడు. నిజమైన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల ఆచరణయందు నిబద్ధత కలవాడుగానేకాక, వృత్తిలో కూడ నిష్ణాతుడై వుండాలని మావో ప్రచారం చేసాడు. మార్క్స్, లెనిన్, స్టాలిన్, మావో రచనలు,



BRAOU

అనుగుణంగా మారడానికి చాంగ్ ఒప్పుకోకపోవడం, అధికారకాంక్ష, రాజకీయ హ్రస్వ దృష్టి, సన్‌యట్ సేన్ ఆశయమైన ప్రజాస్వామ్య చైనాను వాస్తవంలో తీసుకొనిరావడంలో చాంగ్ వైఫల్యం, యివన్నీ అతని వైఫల్యానికి, సన్‌యట్ సేన్ స్థాపించిన కొమింగ్‌టాంగ్ పార్టీ బలహీనతలకు దారితీసాయి.

## 11. మీ అవగాహన పరిక్షించుకోండి.

1. ఎప్పుడు ఎచ్చటనుండి సుదీర్ఘయాత్ర ఆరంభమైంది.
2. చియాంగ్-కై-షెక్ ప్రభుత్వ వైఫల్యానికిగల రెండు కారణాలను వివరించుము.

## 16.10 సంగ్రహంగా

1. చైనా యందలి కొమింగ్‌టాంగ్ (జాతీయ పార్టి), 1905లో టుంగ్‌మింగ్‌హై (ఐక్యపార్టి) నుండి ఆవిర్భవించింది. 1914లో అది కొమింగ్‌టాంగ్ పార్టీగా పునర్వ్యస్థీకరించబడింది.

2. కొమింగ్‌టాంగ్ ముఖ్య సిద్ధాంతాలు, జాతీయత, ప్రజాస్వామ్యం, ప్రజాజీవనోపాధి.

3. సుదీర్ఘయాత్రను, మావ్-సే-టుంగ్, జాతీయపార్టీదాడుల నుండి, కమ్యూనిస్టుపార్టీని రక్షించడానికి, ప్రారంభించాడు. ఈ చారిత్రాత్మకమైన యాత్ర 16, అక్టోబర్ 1934లో ఆరంభమై 20, అక్టోబర్ 1935లో ముగిసింది.

4. 1925 నుండి 1949 వరకు అధికారంలో ఉన్న చాంగ్‌కై-షేక్ తన లోపాలవల్లనే కమ్యూనిస్టుల నెదుర్కోనుటలో విఫలుడైనాడు.

## 16.11 మీ అవగాహన పరిక్షించుకోండి - జవాబులు

I. 1. ఆడాల్ఫ్ జోఫి, 2. జాతీయత, ప్రజాస్వామ్యం, ప్రజాజీవనం.

II. 1. అక్టోబర్ 16, 1934లో క్యాంగ్‌స్యియాన్ నుండి ఆరంభమైంది.

2. చాంగ్‌కైషేక్ ప్రభుత్వ విఫలతలకు, ప్రభుత్వ అసమర్థత లంచగొండి తనం అణచివేత చర్యలు తోడ్పడ్డాయి.

B R A O U

## 16.12 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1. కొమింగ్‌టాంగ్ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులెవ్వి?
2. మైకేల్ బోరోదిన్ కొమింగ్‌టాంగ్‌ను ఎలా పునర్వ్యవస్థీకరించావో వర్ణింపుము.
3. కొమింగ్‌టాంగ్ సిద్ధాంతాలను తెలుపుము.
4. ఉత్తర దండయాత్ర, కొమింగ్‌టాంగ్-కమ్యూనిస్ట్ పార్టీ చీలికకు దారితీసిన సంఘటనలను విమర్శనాత్మకంగా విశ్లేషించుము.
5. కమ్యూనిస్టుల యాత్ర (Long March) కారణాలను, గమనాన్ని, ఫలితాలను పరిశీలించండి.
6. చాంగ్-కై-షేక్ కొమింగ్‌టాంగ్‌కు చేసిన సేవలను, అతని జీవిత విశేషాలను పరిగణించండి.

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో సమాధానం వ్రాయుండి.**

1. 1921-23 మధ్యకాలంలో కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య నెలకొన్న సహకారాన్ని విశ్లేషించండి.

2. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ పార్టీల మధ్య చీలిక ముఖ్యంగా ఎందుకు ఏర్పడింది?
3. ఉత్తర దండయాత్ర తరువాత చైనా ప్రభుత్వం, పార్టీ స్వరూపంలో (Structure) వచ్చిన మార్పులను సమీక్షించండి.
4. దీర్ఘయాత్రాగమనాన్ని (Course) సంక్షిప్తంగా వర్ణించుము.
5. చైనాపై జపాన్ చేసిన దాడి, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ మధ్య ఎలా ఐక్యతను కుదిర్చింది?

## 16.13 ఉపయుక్త గ్రంధాలు


| | | |
|---|---|---|
| 1. Ahmed L.L. | : | *A Comprehensive History of the Far East* |
| 2. Crofts & Buchanan | : | *The Far East* |
| 3. Gupta R.S. | : | *History of Modern China* |
| 4. Paul H. Clyde Burton F. Beers | : | *The Far East - A History of Western Impacts and Eastern Responses, 1830-1975* |
| 5. Shivkumar & Jain S. | : | *History of Modern China* |
| 6. Vinacke H.M. | : | *A History of the Far East in Modern Times* |


— కె.ఎస్. కామేశ్వరరావ్

BRAOU

అధ్యక్షుడైన రూజ్‌వెల్ట్, చైనాలో అంతర్యుద్ధాన్ని నిలుపుచేయడానికి, కొమింగ్‌టాంగ్-కమ్యూనిస్టుల మధ్య సఖ్యతను సాధించేందుకు, రాజీ ప్రయత్నాలను ఆరంభించాడు.

## 17.3 కొమింగ్‌టాంగ్ - కమ్యూనిస్టుల మధ్య రాజీ కుదర్చడంలో హర్లి, మార్షల్ ప్రతినిధి వర్గాల వైఫల్యం

అమెరికా అధ్యక్షుడైన రూజ్‌వెల్ట్, 1944వ సంవత్సరం, జూన్ నెలలో, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య రాజీ అవశ్యకతను గుర్తించి, చాంగ్-కై-షేక్‌తో సంప్రదించేందుకు, అమెరికా ఉపాధ్యక్షుడైన వాలిమన్స్‌ను, చైనా రాజధాని చుంగ్‌కింగ్‌కు పంపాడు. కమ్యూనిస్టు సమస్యను పరిష్కరించే విషయంలో అమెరికా యత్నాన్ని తాను సంతోషంగా ఆమోదిస్తానని, చాంగ్-కై-షేక్ అమెరికా ఉపాధ్యక్షునికి వెల్లడి చేసాడు. చాంగ్ అభ్యర్థను పురస్కరించుకొని, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్, మేజర్ జనరల్ పాట్రిక్ జే-హర్లిని తన స్వంత ప్రతినిధిగా నియమించాడు.

పాట్రిక్ జె. హర్లి అభిప్రాయాలు, రూజ్వెల్ట్ అభిప్రాయాలతో ఏకీభవించటంవల్ల, అతన్ని చైనాకు పంపడం జరిగింది. జపాన్ వ్యతిరేక సైన్య బలాలను సమీకరించి, జపాన్‌ను ఓడించడమే కాకుండా, స్వతంత్ర, సంఘటితమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకోవడంలో చైనా వారికి సాయపడాలనే స్పష్టమైన ఆజ్ఞలతో, హర్లిని చైనాకు పంపారు. హర్లి 1944 నవంబర్ నెలలో మావోతోనూ, ఇతర నాయకులతో సంప్రతించేందుకు యునాన్ సందర్శించాడు. ఈ సంప్రదింపులలో చైనాలోని జాతీయ ప్రభుత్వం, కమ్యూనిస్టుల మధ్య ఒప్పందంపై మావో, హర్లి సంతకాలు చేయడం జరిగింది చాంగ్-కై-షేక్ ఆమోదాన్ని తప్పక సంపాదిస్తానని, కమ్యూనిస్టులకు హర్లి వాగ్దానం చేసాడు. హర్లి-మావో ముసాయిదాను చూచినవెంటనే, చాంగ్-కై-షేక్ ఆగ్రహంతో ఆ ముసాయిదాను తిరస్కరించాడు. ఈ ప్రతిపాదనలను చాంగ్ చేత అంగీకరింపచేసే విషయంలో హర్లి ప్రయత్నాలు విఫలమయ్యాయి.

జాతీయ ప్రభుత్వం 1945వ సంవత్సరం జనవరి నెలలో, ఒక క్రొత్త ప్రతిపాదనను చేసింది. ఈ క్రొత్త ప్రతిపాదనను మావో అంగీకరించలేదు. ఇటువంటి తరుణంలోనే, యాల్టా సమావేశం జరిగింది. ఈ యాల్టా సమావేశ ఫలితంగా, స్టాలిన్ జపాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడానికి అంగీకరించాడు. 1945వ సంవత్సరం, ఆగస్టు 8వ తేదీన సోవియట్ యూనియన్ యుద్ధంలో ప్రవేశించింది. మావో ఆగస్టు 9వ తేదీన, రష్యా ప్రవేశాన్ని ఆహ్వానిస్తూ , తన సైన్యాలను, జపాన్‌కు, కీలుబొమ్మ సైన్యాలకు, వ్యతిరేకంగా పోరాడి, విమోచనా ప్రాంతాల విస్తరణ చెయ్యాలని ఉద్బోధించాడు. ఓడిపోయిన జపాన్ సైన్యం లొంగుబాటును కోరుటకు అంగీకరించుటకు తమకు హక్కు కలదని చూటే ప్రకటించాడు. ఈ ప్రకటన అక్రమమని చాంగ్-కై-షేక్ విమర్శించాడు. ఇటువంటి తరుణంలో మరొక్కసారి తగవులను తప్పించడానికి సంప్రదింపులు పునఃప్రారంభమయ్యాయి. మావో హర్లితో సంప్రదింపుల కోసం చున్‌కింగ్ వెళ్ళాడు. కానీ - మళ్ళీ సంప్రదింపుల వైఫల్యంతో, అక్టోబర్‌లో మావో యునాన్ వెళ్ళాడు. చైనా-సోవియట్ ఒప్పందం ప్రకారం, సోవియట్ యూనియన్ చైనాలో కమ్యూనిస్టులకు కాక, జాతీయ ప్రభుత్వానికి సాయం చేయువచ్చునని హర్లి ఆలోచించాడు. హర్లి, అమెరికా రష్యా విధానాలు చైనా, మంచూరియాలకు సంబంధించినంతవరకు ఒకే విధమైనవిని చెప్పి, అమెరికాచే ప్రభుత్వాన్ని నమ్మింపచేసాడు. కాని, సోవియట్ యూనియన్ తన విధానాన్ని మార్చుకొని, జపాన్ సైన్యం వదలివెళ్ళిన ఆయుధాలను పొందేందుకు, చైనాలోని కమ్యూనిస్టులకు సాయం చేసింది. ఫలితంగా, అమెరికా కూడా తన విధానాన్ని మార్చుకొని, చాంగ్-కై-షేక్ అమెరికా సలహాలను నిర్లక్ష్యం చేసినట్లయితే, అతనికి సహాయం చెయ్యరాదని నిశ్చయించింది. ఈ నియమబద్ధ సహాయ విధానాన్ని హర్లి అంగీకరించక, తన స్థానానికి నవంబర్ 27వ తేదీన 1945వ

సంవత్సరంలో రాజీనామా ఇచ్చాడు. ఈ విధంగా కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య రాజీకుదుర్చుటకు హార్లి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

1945 వ సంవత్సరం, నవంబర్ నెలలో, అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక చైనా రాయబారిగా జనరల్ జార్జి మార్షల్‌ను నియమించాడు. చైనాలో జాతీయ ప్రభుత్వాధికారాన్ని స్థాపించేందుకు మాత్రమే సహాయపడాలని, సైనికపరంగా అమెరికా ప్రభుత్వ జోక్యం ఉండరాదని మార్షల్‌కు ఆదేశాలు ఇవ్వబడ్డాయి. అంతేకాకుండా, ఛాంగ్‌ను ప్రేరేపించి, అన్ని పార్టీల జాతీయ సమావేశాన్ని ఏర్పరచి, అంతర్యుద్ధాన్ని విరమింపచేసి, దేశ ఐక్యతకు కూడ పాటుపడాలని మార్షల్‌కు ఆదేశం ఇవ్వబడింది. ఈ విధంగా బలీయమైన ఐక్యతతోకూడిన చైనా అవతరణ, మార్షల్ రాయబారవర్గ ముఖ్యమైనపని అని, స్పష్టంగా విశదం చేయబడింది. యుద్ధాన్ని కొంతకాలం వరకు విరమించేదాని మీద, జాతీయ ఐక్యత మీద ఆధారపడి, చాంగ్‌కు చైనా అభివృద్ధి గురించి అమెరికా సహాయం అందచేయటం జరుగుతుందనే విషయం, మార్షల్‌కు ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. పైన పేర్కొనబడ్డ నిర్దుష్టమైన ఆదేశాలతో, డిసెంబర్ నెల 1945వ సంవత్సరంలో చైనా చేరాడు. అదృష్టవశాత్తు, రెండు పక్షాలు మార్షల్ రాయబారాన్ని ఆమోదించే స్థితిలోనున్నాయి. ఈ క్రింది పేర్కొనబడిన విధానాలను తక్షణమే అమలుపరచాలని సలహాయిచ్చాడు. (1) చైనాలోని అతఃకలహాన్ని ఆపివేయడం, (2) రాజకీయ సమాలోచనా సమావేశం ద్వారా సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేయటం; (3) కొమింగ్‌టాంగ్, చైనా కమ్యూనిస్టుపార్టీల సైన్యాల ఏకీకరణ ద్వారా ఒక జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయటం, మార్షల్‌ను స్నేహభావంతో రెండు పార్టీలు ఆదరించినప్పటికి, రెండు పక్షాలలోని తీవ్రవాదులు అమెరికా జోక్యానికి అసంతృప్తిని వెలిబుచ్చారు. మార్షల్ మధ్యవర్తిత్వాన్ని అంగికరించినప్పటికీ, ఇరుపక్షాలవారు తమకు తామే విజయం సాధించగలమన్న నమ్మకంతో వున్నారు. రెండు వర్గాల మధ్య సఖ్యతకు ఇరువర్గాలవారు తమ తమ షరతులను ప్రతిపాదించారు. ఇటువంటి రాజకీయ సమాలోచనా సమావేశ ఏర్పాటు అంతర్యుద్ధ నిలుపుదల, కమ్యూనికేషన్ల ప్రతిష్టా పనులను సాధించారు. మార్షల్ మూడు పార్టీల కార్యనిర్వాహక వర్గాన్ని, ఒక జాతీయవాది. ఒక కమ్యూనిస్టు, ఒక అమెరికా సభ్యునితో ఏర్పాటు చేయడం ద్వారా, విజయాన్ని సాధించాడు. అమెరికా దేశీయుడు దీనికి అధ్యక్షుడు. అన్ని నిర్ణయాలు ఏకాభిప్రాయంగా ఉండాలని అంగీకరించాడు. ఇటువంటి కార్యనిర్వాహకవర్గాలు, యుద్ధవిరమణగురించి చూడడానికి పంపబడ్డాయి. రాజకీయ సమాలోచనా సమావేశ ఏర్పాటు, జనవరి 10వ తేదినుండి 31వ తేదీ మధ్య, ఏర్పాటుచేయబడింది. దీని సభ్యుల సంఖ్య 38గా నిర్ణయింపబడింది. విస్తృతమైన సంభాషణల అనంతరం, కార్యనిర్వాహక, చట్టపరమైన అధికారాలతో, అనేక పార్టీలతో కూడిన రాష్ట్రమండలిని, రాష్ట్రం ప్రధానాంగంగా ఏర్పాటుచేయాలని నిశ్చయించారు. భవిష్యత్తులో తాలూకాను స్థానిక ప్రభుత్వ అత్యున్నత అంగంగా గుర్తించాలని నిర్ణయించారు. 1946వ సంవత్సరంలో, ఫిబ్రవరి 25వ తేదీన, కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ ప్రార్టీల సైన్య సమీకరణతో, ఒక జాతీయ సైన్య ఏర్పాటు విషయంలో జరిగిన ఒడంబడిక, మార్షల్ సాధించిన మరొక విజయం. మార్షల్ సాధించిన విజయాల ఫలితంగా, అమెరికా అధ్యక్షుడు అమెరికా సైనిక కార్యవర్గాన్ని జనరల్ వెడెమ్యర్ నాయకత్వంలో చైనాలో ఏర్పరచాలని ప్రకటించాడు. 1946వ సంవత్సరం మార్చి నెలలో, మార్షల్ ఎగుమతి, దిగుమతి బ్యాంక్ ద్వారా 500 మిలియన్ల అప్పుకై వెల్ళడం జరిగింది. ఈ సమయంలో జాతీయ వాదులలోని తీవ్రవాదులు కమ్యూనిస్టులతో చేసుకొన్న ఒప్పందం, మార్షల్‌చే తమ మీద బలవంతంగా రుద్దబడిందని భావించడమే కాకుండా, మార్షల్ జోక్యం లేకుండా జాతీయ వాదులు విజయం సాధించేవారని ప్రచారం చేసినారు. ఇటు, కమ్యూనిస్టులు కూడా మార్షల్ జోక్యం వారికి లాభాన్ని కలిగించినంతవరకే ఒప్పుకున్నారు. మార్షల్ దేశంలో లేకపోవడం ఆసరాగా తీసుకొని, తాము చేసుకొన్న ఒప్పందాన్ని నిర్లక్ష్యంచేసి, అధికారం కొరకు తిరిగి పోరాట సంధానుఎన్నుకొన్నారు. 1946వ సంపత్సరం ఏప్రియల్ నాటికి, చిన్నచిన్న తగాదాలు తీవ్రరూపం దాల్చి, పెద్దవిగా మారాయి. ఈ నూతన పరిణామాల ఫలితంగా రాజకీయ సమాలోచనా సమావేశపు నిర్ణయాల వైఫల్యం, అమలుపరచకపోవటం జరిగాయి. చైనాకు తిరిగి వచ్చిన మార్షల్ రెండు పక్షాల మధ్య

BRAOU

బోధనలు, ప్రతివానికి ఆదర్శం కావాలని కృషిచేశారు. గతాన్ని, రోత పుట్టించే, పతనమైన, చీకటి కోణంగా భావించి, గతాన్ని వదలి నూతన సమాజ స్థాపనకు కృషి చేయమన్నాడు. చైనా సమాజ రూపు రేఖలను సమూలంగా మార్చేందుకు, సృజనాత్మక కళలను, రహస్య పోలీస్ శాఖకు, విస్తృత ప్రచారం సాధనాలను ఆయుధాలుగా చేసికొని, నూతన చైతన్యంతో కూడిన సమ సమాజ నిర్మాణం వైపు, చైనా పురోగమించింది. ఈ కృషిలో మావో పాత్ర మరువలేనిది.

## 11. మీ అవగాహన పరీక్షించుకోండి.

1.మావో రైతుల ఉద్యమానికి ఎందుకు ప్రాధాన్యత నిచ్చాడు?

2.చైనాలో ఏర్పడిన కమ్యూనిస్ట్ ప్రభుత్వం గుర్తించిన ప్రథమ ప్రాముఖ్యత ఏది?

## 17.8 సంగ్రహంగా

1. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికన్లు, చైనాలో జాతీయ పార్టీ కమ్యూనిస్టుల మధ్య ఐక్యత కలిగించి దాంతో జపాన్‌ను విజయవంతంగా ఎదుర్కొనవచ్చునని కొనిరి. అయినప్పటికి మేజర్ జనరల్ పాట్రిక్ హర్లి, అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ ప్రతినిధి మరియు జనరల్ జార్జిమార్షల్ (ప్రసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక దూత) ప్రయత్నాలు ఫలించలేదు.

2. చైనాలో 1945 నుండి 1949 వరకు అంతర్యుద్ధం, జాతీయపార్టీ కమ్యూనిస్టుల మధ్య కొనసాగింది.

3. అంతర్యుద్ధంలో విజయంసాధించిన కమ్యూనిస్ట్‌లు, 1. అక్టోబర్ 1949 నాడు మావో అధ్యక్షతలో, పికింగ్ పట్టణమున, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా అను కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని స్థాపించింది.

4. మావ్ సెటుంగ్ జీవిత చరిత్ర, కార్యదక్షత అకుంఠిత దీక్ష, సడలని పట్టుదల, చైనాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని స్థాపించాలనె అంకిత ధ్యేయం కలిగిందైయున్నది.

5. కొమింగ్‌టాంగ్ పార్టీయొక్క లోపభూయిష్టమైన విధానాలు, అసమర్థత లంచగొండితనంతో బాటు కమ్యూనిస్టుపార్టీకి, మావో సమర్థవంతమైన నాయకత్వం అంకిత ధ్యేయం కమ్యూనిస్టుల విజయానికికారణాలైనాయి.

6. చైనాలో వ్యవసాయిక పారిశ్రామిక ప్రగతి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడం, పీపుల్స్, రిపబ్లిక్ ఆఫ్ చైనా సాధించిన ఘన విజయం - విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించి, కన్‌ఫ్యూషియన్ విలువలకు బదులుగా ఆధునిక వైజ్ఞానిక ధ్యేయాలను పొందడం అది సాధించిన ఘన విజయం.

## 17.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. జాతీయ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీల మధ్య ఐక్యతకై చేసిన యత్నాలు విఫలం కావటానికి, వారి మధ్య గల సైద్ధాంతిక విభేదాలే ముఖ్యకారణం.

2. చైనాలో అంతర్యుద్ధం 1945లో ఆరంభమైంది.



BRAOU

II. 1. మావో రైతు ఉద్యమానికి ప్రాదాన్యత ఇవ్వటానికి గల ముఖ్యకారణ మేమనగా మావో, రైతులు ఉద్యమించనిదే చైనాలో కమ్యూనిస్టు విప్లవం సంభవం కాదని భావించడం.

2. చైనాలో ఏర్పడ్డకమ్యూనిస్టు ప్రభుత్వం, వ్యవసాయిక, పారిశ్రామికాభివృద్ధి ద్వారా చైనా ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించాలనేదే తన ప్రథమ ధ్యేయంగా భావించింది.

## 17.10 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ పార్టీల ఐక్యసమితి ఎలా చీలిపోయింది?
2. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టుల మధ్య ఐక్యత ఏర్పరడానికి హార్లీ, మార్షల్ రాయబారాలు చేసిన ప్రయత్నాలు ఎందుకు విఫలమయ్యాయి?
3. చైనాలో గణతంత్ర రాజ్యాన్ని (Republic) ఏర్పరచుటకు దోహదం చేసిన అంతర్యుద్ధాన్ని గూర్చి వ్రాయుండి.
4. మావో సెటుంగ్ జీవితచరిత్రను, సాధించిన కార్యాలను సంక్షిప్తంగా వర్ణించుము.
5. చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలను పరిశీలించుము.

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్టు పార్టీల మధ్య రాజీ కుదర్చడానికి, హార్లీ రాయబారం చేసిన ప్రయత్నాలను వర్ణింపుము.
2. కొమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్‌లను ఒకటిగా నుంచడానికి, మార్షల్ రాయబారం సాధించిన ప్రారంభ విజయాన్ని సమీక్షించండి.
3. కమ్యూనిస్టుల విజయానికి దోహదం చేసిన కారణాలెవ్వి?

## 17.11 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Gupta R.S. | : | *History of Modern China* |
| 2. Immanual C.Y. Hsu | : | *The Rise of Modern China* |
| 3. Latourette K.S. | : | *The Chinese, their History and Culture* |
| 4. Paul H. Clyde & Burton F. Beers | : | *The Far East* |
| 5. Vinacke H.M. | : | *A History of the For East in Modern Times* |
| 6. Wallar D.J. | : | *The Government and Politics of Communist China* |
| తెలుగు అకాడమి ప్రచురణ | : | చైనా, జపాన్ దేశాల చరిత్ర |


కె.యస్. కామేశ్వరరావ్



B R A O U

# ఖండం - VI ఆధునిక జపాన్ — పూర్వరంగం

ఈ ఖండంలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగంలో జపాన్ భౌగోళిక లక్షణాలు, ఆ దేశం ప్రజల స్వభావం, ప్రాచీన మధ్య యుగాల జపాన్ చరిత్ర వివరించారు. రెండవ భాగంలో 19వ శతాబ్దంలో జపాన్‌కు విచ్చేసిన విదేశీ రాయబారాల గురించి, టోకు గావా షోగునేట్ పతనం గురించి వివరించారు.

భాగం 18 : భౌగోళిక లక్షణాలు, ప్రజలు, టోకు గావా షోగునేట్.

భాగం 19 : విదేశీ రాయబారాలు టోకు గావా షోగునేట్ క్షీణత

B R A O U

BRAOU

# భాగం 18 : భౌగోళిక లక్షణాలు-ప్రజలు-టోకుగావా షోగునెట్

విషయక్రమం


18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 జపాన్ దీవులు

18.3 పర్వతాలు-నదులు

18.4 వాతావరణం

18.5 ఖనిజాలు

18.6 జపాన్ చరిత్రపై భౌగోళిక పరిస్థితులు ప్రభావం

18.7 ప్రజల స్వభావం

18.8 సామాజిక వర్గాలు

18.9 సంస్కృతి-చైనా ప్రభావం

18.10 మతం-షింటోయిజం

18.11 టోకుగావా, షోగునెట్ వరకు జపాన్ చరిత్ర

18.12 టోకుగావా షోగునెట్ 1600-1867

18.12.1 సాంఘిక ఆర్థిక పరిస్థితులు

18.13 సంగ్రహంగా

18.14 మీ అవగాహన పరిక్షించుకోండి-జవాబులు

18.15 పరిక్ష నమూనా ప్రశ్నలు

18.16 ఉపయుక్త గ్రంథాలు

18.17 పదకోశం


## 18.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. జపాన్ భౌగోళిక లక్షణాలు విశదీకరించగలగాలి
2. జపానీయుల స్వభావాన్ని వర్ణిస్తూ, వారిపై చైనా సాంస్కృతికక ప్రభావాన్ని వివరించగలగాలి.
3. జపాన్ యందలి సామాజిక వర్గాలను గురించి వ్రాస్తూ ఆ దేశపు మతాన్ని గూర్చి వర్ణించగలగాలి.
4. టోకుగావా షోగునెట్ వరకు (1600-AD) జపాన్ చారిత్రిక ప్రగతిని సమీక్షించగలగాలి.
5. జపాన్‌లో, టోకుగావా షోగునెట్ కాలమున (1600-1867) వరకు గల రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను వర్ణించగలగాలి.

## 18.1 పరిచయం

ఒక దేశపు భౌగోళిక పరిస్థితులు ఆదేశపు చరిత్రపై తమ ప్రభావాన్ని కలిగిస్తాయి. జపాన్ స్థితి ఇందుకు భిన్నంగాలేదు. అందువల్ల జపాన్ చరిత్రను అర్థం చేసుకోవటానికి, ఆదేశపు భౌగోళిక లక్షణాల అధ్యయనం చాలా అవసరం-ఈ పాఠంలో జపాన్ తొలి చరిత్ర క్లుప్తంగా తెలపడం జరిగింది. దీన్ని ఆధునిక జపాన్ చరిత్రను తెలుసుకోవటానికి పూర్వరంగంగా ఉపయోగించడం జరిగింది.

## 18.2 జపాన్ దీవులు

ఆసియా ఖండంలో తూర్పుతీర ప్రాంతంలోని జపాన్‌ను 'ఉదయిస్తున్న సూర్యుని భూమి' ('Land of the Rising Sun') అని పిలుస్తారు. జపాన్ అర్ధచంద్రాకృతిలో వరుసగా కూడిన అగ్నిపర్వతాల మీదనున్న దీవుల సముదాయం. హొక్కైయిడో, హోన్షు షికోకు, క్యూషు అనే నాలుగు ప్రధాన దీవులు జపాన్‌లో ఉన్నాయి. మధ్యలో ఉన్న హోఉష్షుదీవి చాల పెద్దది. హొకైడో, హోన్షుకు ఉత్తరంగా ఉంది. హోన్షుకి నైఋతి దిక్కులో షికోకు ఉంది. షికోకు, హోన్షులను సముద్ర ద్వీపం వేరుచేస్తోంది. హోన్షుకు నైఋతి దిక్కున చివరగా ఉన్నది. క్యూషు దీవి. ఈ నాలుగు ప్రధాన దీవులలోని అధిక భూభాగం కొండలతో నిండి ఉన్నప్పటికీ, అనేక సారవంతమైన మైదానాలు, కొండశిఖరాల అడవులలోని ఎగుడు దిగుడు మిట్టల మధ్య కనిపిస్తాయి. అదే విధంగా చదునైన భూభాగం గల నదీలోయులు, లెక్కలేనన్ని చిన్న చిన్న పంట భూములు, కొండ శిఖరాలలోను, అడవులలోను, ఎగుడు దిగుడుగా ఉన్న మిట్టల మధ్య కనిపిస్తాయి. జపాన్ లోని మొత్తం భూమి 372, 488 చ. కిలో మీటర్లు. జపాన్ జనాభా దాదాపుగా పదికోట్ల యాభై లక్షలు. జపాన్‌కు పశ్చిమంగా జపాన్ సముద్రం ఉంది. జపాన్‌కు ఉత్తరంగా లాపెరోసీస్ జలసంధి ఉంది. జపాన్‌కు తూర్పు, పడమర వైపుల పసిఫిక్ సముద్రం ఉంది. నాలుగు ప్రధాన దీవుల్లో కంటే ఒక్క హోన్షు ద్వీపమే జపాన్ మొత్తం భూభాగంలో $\frac{5}{8}$ భూభాగాన్ని, మొత్తం జనాభాలో $\frac{3}{5}$ వంతు జనాభాను కలిగి ఉంది. హోన్షు ద్వీపం ఉత్తర, మధ్య పశ్చిమ ప్రాంతాలుగా విభజించబడి ఉంది.


## 18.3 పర్వతాలు, నదులు

B R A O U

జపాన్ భూభాగంలో 85 % పర్వతాలతో నిండి ఉన్నది. ఆ పర్వతాల వాలు ప్రాంతాలన్నీ దట్టమైన నదీలోయలతో నిండి ఉన్నాయి. ఆసియాలోని పసిఫిక్ తీరంలోని ఆరు పర్వతశ్రేణుల సహజమైన వంపు లచే, జపాన్ పర్వతాలు ప్రభావితమయ్యాయి. ఆ ఆరు పర్వతశ్రేణులు-కుర్లు ద్వీపంలోని కరాపుటో పర్వతాలు, ఈశాన్య, ఆగ్నేయ జపాన్ పర్వతాలు, షిచిటో-మరియానా పర్వతశ్రేణులు, ర్యుకయ ద్వీపాలు. ఈ వంపుల ఆకృతి ఫలితంగానే, జపాన్‌లోని ముఖ్య భూభాగాలైన ఈశాన్య, మధ్య, ఆగ్నేయ ప్రాంతాలు, హొక్కైడో ద్వీపం, ఏర్పడ్డాయి. 3,776 మీటర్ల ఎత్తున ఉన్న జపాన్‌లోని పెద్దదైన ఫూజియామా పర్వతం, హోన్షు ద్వీపంలోని మధ్య భాగంలో ఉంది. జపాన్‌లోని నదులు పొట్టివిగా ఉండి, అతి వేగంగా ప్రవహిస్తూ ఉంటాయి. హొక్కైడోలోని అతి ముఖ్యనదులు, టెషియో, ఇషికెరిలు. హోన్షులోని ముఖ్య నదులు-కిటకామి, టొనె, షినానో, కోశా, టెన్రు; క్యుషు ద్వీపంలోని పెద్ద నది చికూగో. అగ్నిపర్వతాలతో నిండిన ఈశాన్య హోన్షు నదిలోని నీటిలో ఆమ్ల లక్షణాలుం డటంచేత, ఈ నీళ్ళు పంటలు పండించేటందుకు ఏమాత్రం పనికిరావు. జపాన్‌లోని అతి పెద్ద తటాకం బివా (బివా కు). ఇంకా చిన్న చిన్న తటాకాలు జపాన్‌లో ఉన్నాయి.

## 18.4 వాతావరణం

జపాన్ సమశీతోష్ణ ప్రాంతంలో ఉంది. సమశీతోష్ణ వాతావరణం జపనీయులను కష్టజీవులుగాను, ఉత్సాహవంతులుగాను తీర్చిదిద్దింది. జపాన్‌లో తరచుగానవచ్చే తుఫానులు జపనీయులను చురుకైన వాళ్ళుగాను, ఉత్సాహవంతులుగాను చేశాయని కొందరు భౌగోళిక శాస్త్రవేత్తల అభిప్రాయం. వేసవి, శీతాకాలాలు నాలుగు నెలలపాటే ఉంటాయి. జూలైనుండి భౌగోళిక లక్షణాలు, ప్రజలు, టోకుగావా




షొగునేట్ సెప్టెంబర్ వరకు వేసవి కాలం. జపాన్ వేసవి మనిషిని పీల్చిపిప్పి చేస్తుంది. దీనికి కారణం, అక్కడ తేమ ఎక్కువగా ఉండటమే. జపాన్‌లో మంచు కురుస్తుంది. కాని, ఒక్కొక్క ప్రాంతంలో కురిసే మంచు ప్రమాణంలో తేడా ఉంటుంది. నవంబర్ నుండి ఏప్రియల్ వరకు హొక్కైడో, ఉత్తర హొన్షు, పశ్చిమ తీరప్రాంతం మంచుతో కప్పబడి ఉంటుంది. 40" నుండి 120" వరకు పడే వర్షపాతం, వ్యవసాయం బాగా సాగేందుకే కాక, వృక్ష సంపద బాగా పెరిగేందుకు, జపాన్ హరిత సుందరంగా, కన్నుల పండువుగా ఉండేందుకు సహాయపడుతుంది.

## 18.5 ఖనిజాలు

బొగ్గు, రాగి, జింక్, సీసం, వెండి జపాన్‌లో దొరికే ముఖ్య ఖనిజాలు. నికెల్, కోబాల్ట్, బాక్సైట్, నైట్రేట్స్, రాతిఉప్పు, పొటాష్ ఫాస్ఫేట్స్, నూనెలు జపాన్‌లో లభ్యంకావు. బొగ్గు జపాన్‌లో ముఖ్య ఖనిజం, నూనె నిక్షేపాలు అతితక్కువ. సున్నపురాయి, బంక మన్ను, ఇసుక, అతి ఎక్కువగా ఉంటాయి. గంధకంకూడ బాగా దొరుకుతుంది. అవసరమైన ఖనిజ సంపద ఎక్కువగా లేకపోయినప్పటికి, జపాన్ ఒక గొప్ప పారిశ్రామిక దేశంగా ప్రఖ్యాతి పొందింది.

## 18.6 జపాన్ చరిత్రపై భౌగోళిక పరిస్థితుల ప్రభావం

"జపాన్ భౌగోళిక స్థితి ప్రత్యక్షంగా జపనీయులను ప్రభావితం చేసిందని, పశ్చిమాగ్రంలో నున్న క్యుషూ ద్వీపాలను వేరుచేసే కోరమ్ జలసంధి, జపాన్‌కు ఒంటరిననే భావాన్ని కలుగజేసి విడిగాఉంచిందని, ఏకాంతంలో ఉన్న, జపాన్ తన ప్రత్యేకతనునిలుపుకుందనీ, ఇతర దేశాల నుండి ఏమైనా అప్పు తీసుకున్నా, దానిని తనకు నచ్చే విధంగా మార్పు చెయ్యటం జపాన్ ప్రత్యేకత" అని, జొనాథన్ నార్టన్ లియొనార్డ్ అభిప్రాయం. జపాన్ ఆసియా ఖండానికి చెందినప్పటికీ, ఆసియాలోని ఇతర ప్రజలకు భిన్నంగా జపనీయులు విశిష్టమైన సంస్కృతి, వ్యక్తిత్వాలను కలిగి ఉన్నారని, క్లైడ్, బీర్‌లు మత అభిప్రాయాలను వెలిబుచ్చారు. భౌగోళిక పరిస్థితులు జపాన్‌లో ఒంటరితనమనే భావాన్ని పెంపొందింప జేసాయని, విదేశీయ సంస్కారంపట్ల ద్వేషాన్ని పెంపొందింప జేశాయనడం, పూర్తిగా నిజంకాదు. జపాన్ ద్వీపాలతో నిండిన దేశమవటంచేత, సముద్ర వ్యాపారంలో జపనీయులు నేర్పును కలిగియున్నారు. ప్రపంచంలోని ప్రసిద్ధ రేవు పట్టణాలైన నాగసాకి, యోకొహామాలు జపనీయులను గొప్ప సముద్ర వర్తకులుగా జేశాయి. పెద్ద వర్తక, వాణిజ్యనౌకలను, చేపలపరిశ్రమను అభివృద్ధి చెయ్యడానికి, వారా సముద్రపు ఒడ్డున ఉండడమే కారణం. జపాన్ వారు మంచూరియా, కొరియాలను ఆక్రమించడానికి కారణం, జపాన్‌లో సహజమైన ఖనిజాలు ఎక్కువగా దొరకకపోవడం, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చవలసి రావడం. 20 వ శతాబ్దంలో జపాన్ సామ్రాజ్యవాద దేశంగా రూపొందడానికి భౌగోళిక పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. జపాన్‌లో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి ప్రయాణంచేయడం చాల కష్టం. జపాన్ 68 రాష్ట్రాలుగా విభజింపబడి కేంద్ర ప్రభుత్వంనుండి స్వంతంత్ర పాలనకు అలవాటుపడి, వికేంద్రీకరణకు ఆలవాలమైన ఫ్యూడల్ ప్రభుత్వ స్థాపన మధ్య యుగంలో సాధ్యమైంది. ఈ విధంగా భౌగోళిక అంశాలు జపాన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపించి, జపనీయుల జీవన సరళిని, జపాన్ చారిత్రిక గమనాన్ని ప్రభావితం చేశాయి.

## 18.7 ప్రజల స్వభావం

జపానీయుల నైతిక, లేదా అధ్యాత్మిక శక్తి అనేది, ఒక నిగూఢమైన విషయం. జపాన్ ఒక బలమైన సైనికి సాంప్రదాయంకల్గి ఉన్నప్పటికి, శాంతికాముక వృత్తులైన వర్తక, వస్తూత్పత్తులలో ప్రజలు నేర్పరులై, ఉన్నత పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞాన మాదారంగా, పారిశ్రామికంగా ముందంజ వేసిన ప్రాచ్యదేశమవి, అనుకరణ, సృజనాత్మక శక్తి మిక్కుటంగా గల ప్రజల, సముద్రంతో సంభంధంగల జాతియైనప్పటికి, తమ భూభాగంతో అతి సన్నిహితమైన సంభంధం కలవారనీ, యన్. ఇ. ఎగర్వనాథ్ అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. జపనీయులు గొప్ప దేశభక్తులు, ఎక్కవ శ్రమచెయ్యడం జపనీయులతత్వం. చైనా, కొరియా, భారతదేశాలనుండి కొన్ని సాంస్కృతిక లక్షణాలను గ్రహించినప్పటికీ, వాటిని తమ ప్రత్యేక సాంస్కృతిక లక్షణాలుగా మార్చుకొన్నారు. అది జపనీయుల విశిష్ట, గుణాత్మకమైన ప్రత్యేకత.

BRAOU

## 18.8 సామాజిక వర్గాలు

ఆసియాలోని అన్ని సమాజాలవలెనే, ఆధునిక కాలానికి ముందరి జపాన్ సమాజం, అంచెలంచెలుగా నిర్మించబడి, సాంఘిక వ్యవస్థలో ప్రతి వర్గానికి ఒక స్థానం కేటాయించబడింది. జపాన్ సమాజం నాలుగు వర్గాలుగా విభజించబడింది. ఈ నాలుగు వర్గాలలో ఒకదానిని ఉన్నత వర్గంగానూ మరొకదానిని హీనవర్గంగానూ, విభజించారు. ఈ నాలుగు వర్గాలు-యోధులు, కర్షకులు, వృత్తిపనులవారు, వర్తకులు యోధులు లేక సమురై వర్గం సమాజంలోనూ, రాజ్యంలోనూ, కీలకపాత్ర వహించింది. సమురై వర్గం క్రీ.శ. 1192 లో యరిటోమ షొగున్ అయి, బకాపు లేక సైనిక వ్యవస్థను ప్రారంభం చేసినప్పటి నుండి, కీలక పాత్రను నిర్వహించిసాగింది. సమురై వర్గానికి బుషిదో అను పేరుగల నియమావళి కలదు. సమురై వర్గం తరవాతది కర్షక వర్గం. వీరి ప్రధానవృత్తి ఆహారోత్పత్తి. ఆహారం అందరికీ అవసరం కనుక, వీరికి ద్వితీయ స్థానమివ్వబడింది. కర్షక వర్గాన్ని భూస్వాములు, కౌలు దార్లు అన్న రెండు తెగలుగా విభజించారు. భూస్వామ్య, కౌలుదార్ల సంబంధం, కన్‌ఫ్యూషియస్ ప్రతిపాదించిన కుటుంబ బాంధవ్యంపై ఆధారపడింది. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, సాలె మొదలగు వృత్తిపనులవారు, మూడవ వర్గంలోకి వస్తారు. వర్తకులు ఇతరుల శ్రమపై ఆధారపడి జీవిస్తారు కాబట్టి, వారికి నాల్గవ స్థానమివ్వబడింది. కాని, 19 వ శతాబ్దంలో వర్తకులు అధిక ధనవంతులై, 'కబుకి థియేటర్, బురాకు పప్పెట్ డ్రామా' అనే నూతన కళారీతులను ప్రోత్సహించారు.

## 18.9 సంస్కృతి-చైనా ప్రభావం

జపాన్ తన దీర్ఘచరిత్రలో ఇతరదేశాలకు భిన్నమైన రీతులలో వివిధ సంస్కృతుల సహజీవనాన్నేర్పరచింది. చైనీయ, పాశ్చాత్య సంస్కృతుల సమ్మేళనమే, జపాన్ సంస్కృతి లక్షణం. చరిత్ర పూర్వయుగ జపాన్ సంస్కృతిపై, అతి ప్రాచీన సంస్కృతి ప్రభావముంది. భారతదేశంలో పుట్టిన బౌద్ధమతం, జపనీయ సంస్కృతిని ప్రభావితం చేసింది. కాని బౌద్ధమతాన్ని తమకు అనుగుణంగా వారు మార్చుకున్నారు. అలాగే, ఏకాంత వాసర గడిపిన 1868 లోపల, చైనా సంస్కృతిని తమకు అనుగుణంగా మార్చుకున్నారు. జపనీయుల సాంస్కృతిక సాంప్రదాయంలో జానపద కళలు. నృత్యం, నాటకం, తోటపని, అందంగా వ్రాయుట, వాస్తు నిర్మాణం, సాంప్రదాయబద్ధమైన జపనీయ కళలో సౌకుమార్యం, మనోరంజనత్వం, నిరాడంబరత అనే లక్షణాలు కనిపిస్తాయి. సాంప్రదాయ బద్ధకళలైన పూల అలంకరణ (ఇకెబనా) తేనీటివిందు (చ.నో-యు), అందంగా అక్షరాలు వ్రాయటం, అన్నవాటిని అనేక మంది నేర్చుకొంటున్నారు. సాంప్రదాయ బద్ధమైన చిత్రలేఖనం, నృత్య, సంగీతాలు జనాదరణను కోల్పోయాయి కాని, 'హైకు', 'వాక' అనే కవిత్వ రూపాలు, ఇప్పటికీ జనాదరణకు నోచుకున్నాయి. జపనీయ నాటకంపై బౌద్ధ, షింటో మతాల ప్రభావం కనిపిస్తుంది. జపనీయ వస్తువులను చిత్రించే 'తొసా' చిత్రలేఖన విధానం అపురూపమైనది. 14 వ శతాబ్దానికి చెందిన చోడెన్సూ అనే బౌద్ధ భిక్షువు, బుద్ధుని, బోధిసత్వుని, బౌద్ధమత సంబంధమైన విషయాలపైన, చిత్రాలను గీశాడు. 15 వ శతాబ్దానికి చెందిన మరొక బౌద్ధ భిక్షువైన శిషూ, ప్రకృతి దృశ్యాలను గియ్యడంలోను, శరీరాకారాలను చిత్రించడంలోను, ప్రసిద్ధుడు. కహొమొటొనొబు మరొక గొప్ప చిత్రకారుడు టోకుగావా షోగునేట్ కాలానికి చెందిన మరొక గొప్ప చిత్రకారుడు. హిషిగ్వ మెరొనొబు. సహజ చిత్రకారునిగా పేరొందినవాడు ఒక్యో.

శతాబ్దాలుగా జపాన్‌లో భిన్నమైన మాండలికాలు ఉన్నాయి. మేజీ పునరుద్ధరణ కాలం నుండి విద్యావ్యాప్తి వేగంగా జరగడంచేత, నిరక్షరాస్యత నిర్మూలించబడి, అందరికీ ఆమోదయోగ్యమైన మాండలిక మొదట ప్రచారంలోకి వచ్చింది. రెండవ ప్రపంచయుద్ధ కాలంనుండి అందరూ మాట్లాడే

భాష, రేడియో, టెలివిజన్‌ల ద్వారా బహుళ ప్రచారంలోకి వచ్చింది. జపనీయ భాష పెక్కు అచ్చులతో కూడిన అక్షర సముదాయం కలది. జపనీయ భాషలోని మాటలలో అధిక భాగం స్థానిక మైనవే అయినా, అనేక చైనీయ పదాలు జపనీయ భాషలో చోటుచేసుకున్నాయి. జపనీయ భాషలో కొరియన్ డచ్, పోర్చుగీస్ మాటలు కూడా అనేకం చేరాయి.

## 18.10 మతం-షింటోయిజం.

అనేక మతాలు సహజీనం చేస్తున్న ప్రదర్శనశాల వంటిది. జపాన్, ప్రకృతి ఆరాధన, సర్వాత్మవాదం, షింటోయిజం, టావోయిజం, కన్‌ఫ్యూషియానిజం, బౌద్ధమతం క్రైస్తవ మతాలనేవి, జపాన్ ప్రజలు ఆచరించే వివిధ మతాలు. జపనీయ మత విశ్వాసంలో 'చిన్న సంప్రదాయం', 'పెద్ద సంప్రదాయం' అనే రెండు, చోటుచేసుకున్నాయి. జపనీయ మత విశ్వాసాలు సంక్లిష్టమైనవి, అనేక విభాగాలున్న వేగాక, వివిధ మత నమ్మకాలు సమన్వయంతో కూడానవి టోకుగావా యుగాంతం వరకు, ప్రతి కుటుంబంలోను, గ్రామ పట్టణ నగరాలలోను ఒకచిన్న షింటో ఆరాధన మందిరం, పూజాపీఠం, వంశపారంపర్యంగా వచ్చే ఖననానికి సంబంధించిన శిలాఫలకాలుండేవి. జపనీయుడు ఒక దానికన్నా ఎక్కువ మతాలలో విశ్వాసంకలిగి ఉండడానికి అవకాశముండడమే, దీనిక కారణం. ఒక వ్యక్తిలోగాని ఒక కుటుంబంలో గాని, ఒకే మత విశ్వాసం కాక, అనేక మతాలలో నమ్మకం కలిగి ఉండడమనేదు జపనీయ మత విశిష్టత.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. జపాన్ ఏ శీతోష్ణ మండలంలో ఉన్నది.
2. జపాన్‌లో అత్యధికంగా వ్యాప్తిలో ఉన్న మతమేది.

## 18.11 టోకుగావా షోగునేట్ వరకు జపాన్ చరిత్ర

చైనా చారిత్రక గ్రంథాలలో 'వా' అనే పేరుతో జపాన్ మొట్ట మొదటిసారిగా పేర్కొనబడింది. చైనీయ చారిత్రిక గ్రంథమైన 'వీచిషి' ప్రకారంగా 'వా' ప్రజలు నాగరికులే. సమాజం వివిధ అంతస్తు లుగా విభజింపబడింది. ప్రజలు పన్నులు చెల్లించేవారు. భవంతుల నిర్మాణం వారికి తెలుసు. వివిధ రాష్ట్రాలలో సంతలు జరిగేవి. ఆ సంతల్లో వస్తు మార్పిడి పద్ధతి ఉండేది. ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాసుకోవటం, వారికి అలవాటుగా ఉండేది. క్రీ.శ. 250 నుండి 710 వరకు గడిచిన కాలాన్ని జపావ్ చరిత్రలో ప్రాచీన యుగమన్నారు. జపాన్ ఐక్యత ఏవిధంగా సాగించబడింది. యమాటో ఆస్థానంలో టెన్నో (స్వర్గ చక్రవర్తి) ఏ విధంగా కేంద్రమయ్యాడన్నదీ, నిగూఢమైన సమస్య. క్రీ.శ. 200 ప్రాంతంలో, చైనీయులు కొరియా గుండా జపాన్‌లోకి ప్రవాహంలా చొచ్చుకు వచ్చారు. అప్ప టినుండి చైనా-జపావ్ సంబంధాలు కొరియాగుండా కొనసాగించబడుతూనే ఉన్నాయి. ఆకాలంలో జపనీయ సమాజం, వంశపారంపర్య, ఉద్యోగ యోధ, వృత్తిపనుల వారుగ విభజింపబడింది. వీరిలో ఒక వర్గంవారు యమాటో, లేదా క్యోటో ప్రాంత ఆధిపత్యాన్ని సంపాదించి, విశాల ప్రాంతంపై తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. సూర్యదేవతపరంగా, యమాటో పరిపాలకులు పంపబడ్డారని, సాంప్రదాయం తెలుపుతున్నది. క్రీ.శ. 5వ శతాబ్దంనాటికే, యమాటో పరిపాలకులు సుస్థిరులయ్యారు. సూర్యదేవత వంశీకులుగా, సామ్రాజ్య వారసులయ్యారు. ఈ సంబంధ బాంధవ్యాలనిబట్టి జపనీయులు తమ దేశాన్ని 'కవూన్' (Kafun) యుగ మంటారు. స్తోటోకు రాకుమారుడు, మళ్ళీ యమాటో పాలకుల ప్రాబల్యం పెంచేందుకు కృషిచేశాడు. క్రీ.శ. 604 లో ఒక రాజ్యాంగం తయారు చేయబడింది. చైనా లోని సూర్యవంశీకులతో సమాన హోదాలో సంబంధ బాంధవ్యాలను పెంపొందింప జేశాడు. స్తోటోకు

రాకుమారుడు క్రీ.శ. 629 లో చనిపోయాడు. అంతట "సోగ" కుటుంబం అధికారంలోకి వచ్చింది. కాని, కుట్రద్వారా, "సోగ" కుటుంబాన్ని నకనూ రాకుమారుడు నకటోమి కమటరి చంపివేశారు. వీరు కేంద్రీకృత ప్రభుత్వాన్ని స్థాపించి, భూములపైవ్యక్తి గత యాజమాన్యాన్ని రద్దు చేశారు. వీరు చేసిన సంస్కరణలనే 'తైకా' సంస్కరణలంటారు.

క్రీ.శ. 710 లో రాజధానిని పూజివరానుండి నారాకు మార్చారు. షోము చక్రవర్తి బౌద్ధ మతానికి ప్రాధాన్యమిచ్చాడు. ఫలితంగా, రాజకీయ వ్యవహారాల్లో బౌద్ధబిక్షువుల జోక్యం ఎక్కువైంది. అందుచే, పూజివారా కుటుంబం బౌద్ధ దురాగతాలపై తిరుగుబాటు చేసి, కొనిన్‌ను చక్రవర్తి చేశారు. కొనిన్ కుమారుడు, కమ్ము క్రీ.శ. 794 లో రాజధానిని హీనాకు మార్చాడు. అదే, ఈనాటి క్యోటో. కమ్ము వారసులు అతని విధానాన్ని కొనసాగించడంతో, 15 సంవత్సరాల పాటు శాంతి నెలకొంది. 400 సంవత్సరాలపాటు పూజివారా కుటుంబం, పరోక్షంగా, తెలివిగా రాజకుటుంబంపై ఆధిపత్యాన్ని కలిగి ఉంది. పూజివారాకుటుంబంలోని స్త్రీని రాణిని చేసి, ఆమె కుమారునకు యుక్త వయస్సు వచ్చిన తరువాత రాజ్యాధికారమప్పగించే విధానాన్ని కొనసాగించారు. వాఙ్మయ కళా, వాస్తునిర్మాణ రంగాలలో, పూజివారా యుగం స్వర్ణయుగం, ఈ కాలంలోనే మురసక షికిబు 'ది టేల్ ఆఫ్ గంజి' అన్న గ్రంథాన్ని వ్రాశాడు. రాజకుటుంబంపై పూజివారా ప్రాబల్యం క్షీణించాక, క్షీణిస్తున్న రాజ్యాధికారాన్ని అదునుగా తీసుకుని, వృత్తి పరంగా సైనికులైన సమురై అనేవారు, తన ప్రాబల్యాన్ని పెంచుకోసాగారు అట్టి యోధ వర్గంలో ముఖ్యులు. టయారాలు, మినమోటలు, మీరు తమ చక్రవర్తితో ప్రత్యక్ష బంధుత్వమున్నదని చెప్పకొన్నారు. ఉన్నతాధికారం కొరకు వీరిరువురు పెనుగులాడారు. ఈ పెనుగులాట, క్రీ.శ. 1156 నాటి హోగన్ యుద్ధానికి దారితీసింది. క్రీ.శ. 1159 నాటి హిజి యుద్ధంలో మినమోటాలను పూర్తిగా ఓడించి, టయారా కియొమొరి ప్రధానశక్తిగా క్యోటోలో అవతరించాడు. టయారాలు రాజధానిలో తమ ప్రాబల్యాన్ని పెంచుకోగా, మినమోటా వారసులు రాష్ట్రాల్లో తమ బలాన్ని పెంచుకోసాగారు. చిట్టచివరవరకూ, మినమోటా వంశస్థుడైన యొరిటోమో "టయార" లను పూర్తిగా ఓడించాడు. జపాన్ చరిత్రలో యొరిటోమో విజయం, ఒక మైలురాయి. ఈ విజయం ఫలితంగానే, సైనిక ప్రభుత్వం లేక షోగునేట్ స్థాపించబడింది. సమురై పాలన, ప్రాచీన రాజరిక వ్యవస్థకు మంగళం పాడింది. షోగునేట్ లేక బకాపు, సమర్ధవంతమైన రాజకీయ పాలనను 1867 మేజీ పునరుద్ధరణ వరకు కొనసాగింది.

యొరిటోమో స్థాపించిన కామకూర బకాపు పాలన, క్రీ.శ. 1192 నుండి క్రీ.శ. 1333 వరకు కొనసాగింది. యొరిటోమా అనంతరం, హోజో కుటుంబం క్రీ.శ. 1333 వరకు రాజ్యాధికారాన్ని చేపట్టారు. చైనాపై మంగోలులు దండెత్తి వచ్చిన కాలంలో, చక్రవర్తియైన గొ-డయాగో, మీనామొటో తెగకు చెందిన అషికగ టకన్‌జి సహాయంతో, నిజ అధికారాన్ని సంపాదిద్దామని ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో కామకూర బకాపును అషిగటకన్‌జి ధ్వంసం చేశాడు. కొద్దికాలం తరువాత, అషికగటకన్‌జికి, చక్రవర్తి గొడయాగోల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తినాయి. ఫలితంగా, రెండు రాజకుటుంబాలు క్యోటో, యమాటోల నుండి పాలిస్తూ, 50 సంవత్సరాలు ఉన్నతాధిపత్యం కొరకు దెబ్బలాడి, క్రీ.శ. 1392 లో ఏకమైనాయి. మరోమచి, లేదా అషిగక షోగునేట్, క్రీ.శ. 1573 వరకు కీలక పాత్రను నిర్వహించింది. కేంద్రస్థానమైన బకాపును, క్యోటోలోని మరోమచి జిల్లాకు మార్చారు. కొద్దికాలం గడిచిన తరువాత, బకాపు, బలహీనమవటంచేత షోగున్ నిర్వీర్యుడైనాడు. ఫలితంగా చిన్న, మధ్యతరహా భూస్వాములు (మ్యోషు) సంఘటితులై, గ్రామ పెద్ద (ఒతొనా) నాయకత్వంలో షోగున్ అధికారాన్ని ధిక్కరించారు. క్రీ.శ. 1428 నుండి కర్షకుల తిరుగుబాట్లు సర్వసాధారణమైపోయినాయి అంతర్యుద్ధం తలెత్తడంచేత. క్రీ.శ. 1446-67 లో షోగున్ యోషిమస రైతులు ఇవ్వవలసిన అప్పలను రద్దుచేస్తూ, 13 శాసనాలను చేశారు. ఈ శాసనాలనే టోకుసెరై, అంటారు. క్రీ.శ. 16 వ శతాబ్దంలో మియోషి కుటుంబం, మత్సునాగ కుటుంబం, రాజకీయాధి

BRAOU

డేందుకు, క్రీ.శ. 1831 నుండి 1843 మధ్యకాలంలో సంస్కరణలను ప్రవేశపెట్టారు. కాని, క్రీ.శ. 1868 నాటి మేజీ పునరుద్ధరణకు దారిని సుగమనంచేసి, ఆధునిక జపాన్ అవతరణకు వీలును కలిగించాయి. టోకుగావా షోగునేట్ పతనంలో, మేధావుల పాత్ర కూడా ముఖ్యమైనది. క్రీ. శ. 1850లో విదేశీయులరాక, మోయలేని బరువును మోస్తున్న ఒంటెపై చివరి గడ్డిపోచలా, 1867 లో టోకుగావా షోగునేట్ పతనానికి దారితీసింది.

**II. మీ అవగాహన పరీక్షించుకోండి.**

1. "నిప్పన్" అనగానేమి?
2. వర్గవివక్షతను గూర్చి టోకుగావా షోగున్ల వైఖరి ఎట్టిది?

## 18.13 సంగ్రహంగా

1. జపాన్, హోకియాడో, హోన్షూ, షికోకో మరియు తుషులను నాలుగు దీవుల గలదిగా ఏర్పడిన దేశం. 85% భూమి ఉపరితలభాగం పర్వతాలు గలదిగా ఉంది. షియానా జపాన్ యందలి ఎత్తైన పర్వతం .

2. జపాన్ ప్రజలు శ్రామికజీవులు వారిలో సృజనాత్మక శక్తికి కొరతలేదు. వారు ఇతరదేశాల సంస్కృతులచే ప్రభావితులైనప్పటికి, వారు ఇతర దేశీయ ప్రభావాలను తమ దేశపరిస్థితుల కనుకూలంగా మార్చుకొనిరి.

3. జపాన్ చరిత్రలో (క్రీ.శ. 1600 నుండి 1867 వరకు) టోకుగావా షోగునేట్ గా పరిగణించడం జరిగింది. ఈ కాలంలో టోకుగావా, యోధులు అత్యధిక ప్రాబల్యాన్ని కలిగియుండేవారు.

## 18.14 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. జపాన్ సమశీతోష్ణమండలంలో ఉన్నది.
   2. షింటోయిజం.

II. 1. ఉదయిస్తున్న సూర్యుడు
   2. టోకుగావా షోగునెట్‌వారు వర్గవివక్షతను కఠినంగా పాటించిరి.

## 18.15 పరీక్షనమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. జపాన్ భౌగోళిక లక్షణాలను వివరించి, ఇవి జపాన్ దేశ చరిత్ర, జీవన విధానాన్నెలా ప్రభావితం చేశాయో వివరించుము?
2. జపనీయుల మతం, సంస్కృతుల మౌలిక లక్షణాలను తెలుపండి?

BRAOU

3. టోకుగావా షోగునేట్ కాలం వరకు జపాన్ దేశ చరిత్ర ప్రధాన లక్షణాలను తెలపండి.

4. టోకుగావా షోగునేట్ పాలనలో జపాన్ దేశ సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గూర్చి వ్రాయండి.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1. ఆధునిక యుగానికి ముందు జపాన్ దేశ సాంఘిక విభజనలను గూర్చి వ్రాయండి.

2. జపాన్‌లో టోకుగావా షోగునేట్ స్థాపనకు దారి తీసిన పరిస్థితులను గూర్చి వ్రాయండి.

3. జపాన్‌పై గల చైనా సాంస్కృతిక ప్రభావాన్ని పరిశీలించండి.

## 18.16 ఉపయుక్త గ్రంథాలు


| | |
|---|---|
| Beasley. W.G. | : *The Modern History of Japan* |
| Brown A.J. | : *Japan in the World of Today* |
| Brown A.J. | : *Nationalism in Japan* |
| David, M.D. | : *History at Modern Japan* |
| Latourette K.S. | : *The History of Japan* |
| Latourette K.S. | : *A Short History of the Far East* |
| Shiv Kumar & S. Jain | : *History of Modern Japan* |
| Riehard Storry | : *A Story of Modern Japan* |
| Vinacke H.M. | : *A History of the Far East in Modern Times* |


## 18.17 పదకోశం

| | |
|---|---|
| బకాపు | : సైనిక వ్యవస్థా సంబంధమైన అత్యున్నత ప్రధాన కార్యాలయం |
| బుగేనిన్ | : ముగ్గురు కమీషనర్లు |
| బూకె షోహట్టో | : సైనిక అశ్వాలకై చట్టాలు |
| బుషితో | : నీతిశాస్త్రం, ప్రవర్తనా నియమావళి |
| కోనిన్ | : వర్తకుడు |
| ద్యెమో | : గొప్ప భూస్వామ్య ప్రభువు, లేక ప్రాదేశికాధిపతి |
| డన్‌సన్‌జోహి | : 'మగవాళ్ళంటే గౌరవం', 'ఆడవాళ్ళంటే అయిష్టత'ను చాటే వాదం |
| ఏటా | : చనిపోయిన జంతువుల చర్మాలతో తోలు వస్తువులను తయారు చేయువారు |
| గోకకు | : సంగీతం |
| గోకెనిన్ | : ఎడోలో వుండి, సివిల్, సైనిక విధులను నిర్వహించిన ప్రత్యక్ష రక్షకసిబ్బంది |
| గోషి | : యుద్ధసమయమునాటి' చురుకైన సైనికులు |
| హోతమాతో | : గోకెనిన్ |
| హినిన్ | : వృత్తిపరంగా ఉల్లాసాన్ని కల్గించేవారు లేక భిక్షకులు |
| హ్యాకుషెన్ | : భూమి కలవారు |
| ఐకెబన | : పూల ఏర్పాటు |
| కచో | : కుటుంబాధిపతి |
| కిన్‌చూనిరాబిని | : |
| కూజ్‌షోహట్టో | : సామ్రాజ్య, ఆస్థానాధికారులకై చట్టాలు |
| కూజ్ | : ఆస్థాన ప్రభువులు |

## 19.2 ఐరోపావారి రాక

16వ శతాబ్దం మధ్యభాగంలో, ఐరోపీయులు జపాన్‌లో అడుగు పెట్టడంతో, జపాన్ చరిత్ర, సంస్కృతి సుస్పష్టమగు కేంద్రంలోనికి వచ్చినాయి. జపాన్‌ను చేరిన ఐరోపీయులలో మొదటివారు, పోర్చుగీస్‌వారు. పోర్చుగీస్ వారి రాకతో జపనీయులు, ఐరోపీయుల ఓడలు, ఆయుధాలు, దుస్తులు, ఆహారం, మత్తుపానీయాలను చూచి, ఎంతో పారవశ్యం చెందినారు. క్రీ.శ. 1547లో పోర్చుగీస్ వర్తకుడైన కెప్టెన్ అల్వెనెస్ దక్షిణ క్యుషు రాష్ట్రంలోని కగోషిమ రేవుపట్టణంలో అడుగుపెట్టి ఉత్ప్రేక్షలతో జపాన్‌ను పొగడినాడు. క్రీ.శ. 1549లో, స్పానిష్ జెస్యూట్ మత ప్రచారకుడు ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌లో అడుగుపెట్టాడు. ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌లో అడుగుపెట్టిన తొలి క్రైస్తవ మత ప్రచారకుడు. ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌ను ప్రాచ్య ప్రాంతంలో మొదటి క్రైస్తవ దేశంగా మార్చుదామనుకొన్నాడు. కగోషిమా ఫ్యూడల్ ప్రభువు, సత్సుమా డెమ్యోలు ఫ్రాన్సిస్ జేవియర్‌ను ఆహ్వానించి, జపనీయులను క్రైస్తవ మతంలోనికి మార్చేందుకు బోధనలు చేయమని అనుమతినిచ్చారు. సత్సూమా డైమ్యో సానుభూతి ఫలితంగా, జేవియర్ 150 మంది జపానీయులను క్రైస్తవ మతంలోనికి చేర్చాడు. జేవియర్ వచ్చి వెళ్ళిన అనంతరం, 90 సం.ల పాటు జస్యూట్ మత ప్రవక్తలు చురుకుగా మత ప్రచారం కావించి మత మార్పిడి జరిపించారు. క్రీ.శ. 1969లో జస్యూట్ మతాధికారి, గేస్పర్ విలెలా సందర్శించిన గ్రామమే, తరువాత కాలంలో చరిత్ర ప్రఖ్యాతిగాంచిన నాగసాకి, నాగసాకి త్వరలో, అన్ని హంగులున్న క్రైస్తవ పట్టణమైంది. జస్యూట్ ఫాదర్స్ పలిగ్నానో, ఆల్మీడియా జపాన్ సంప్రదాయాలను. కళా, వాస్తు నిర్మాణాలను, చిత్రలేఖనాన్ని పొగుడుతున్నప్పుడే, జపాన్ రాజకీయ అధికారం కొరకు డైమ్యోల మధ్య తీవ్రపోరాటం, జపాన్‌ను దెబ్బలాడు కొనుచున్న దేశంగా మార్చింది. ఈ అనిశ్చిత, ఆరాజక పరిస్థితులు నొబెనగ హిడెయోషీల విజయంతో, కుదుటబడ్డాయి. క్రీ.శ. 1569లో జెస్యూట్ మత ప్రచారకుడు ల్యూస్ఫ్రాయిస్, నొబెనగను కలుసుకొన్నాడు. "చక్రవర్తి గురించిగాని, షోగున్ గురించి గాని, బెంగపడవద్దు. పరిస్థితి సంపూర్ణంగా నా అధీనంలో కలదు" అని, నొబెనగ హామీ యిచ్చినట్లు తెలుస్తుంది. నొబెనగ వారసుడైన హిడెయోషి, జసూట్ మత ప్రచారకులకు, పోర్చుగీస్ వర్తకులకు తగినంత ప్రోత్సాహమిచ్చినాడు. అంతేగాక, నొబెనగ వారికిచ్చిన ప్రత్యేక హక్కులను, తిరిగి కొంతకాలం కొనసాగించేందుకు అనుమతి నిచ్చాడు. పోర్చుగీస్ వారి వల్ల అపాయముందని అనుమానించిన హిడెయోషి, జస్యూట్లను' పోర్చుగీస్ ఓడలను తరిమివేసాడు. విదేశీయుల తరిమివేతను పట్టు సడలించకుండా అమలుపరచలేదు. దానికి కారణం, హిడెయోషి కొరియా, చైనాలను జయించాలని ప్రయత్నాలు చేయటం, కాని, ఈ ప్రయత్నాలు ఫలించలేదు.

హిడెయోషి కొరియాపై దండెత్తుతున్న సమయంలో, జస్యూట్ మత ప్రచారకులు ప్రభుత్వ అణచివేత నుండి విశ్రాంతి పొందారు. ఫలితంగా జస్యూట్ల సంఖ్య పెరగటమే కాక, వారి ప్రాబల్యంకూడా హెచ్చింది. ఫ్రాన్సిస్కన్ ఫ్రయర్స్ ఉద్రేకపూరిత ఉపన్యాసాల ద్వారా మత మార్పిడి సాగిస్తుంటే, జపాన్, ప్రభుత్వం వీరి చర్యలను వ్యతిరేకిస్తుందేమోనని జెస్యూట్లు భయపడ్డారు. జెస్యూట్లు ప్రయత్నించినప్పటికి, క్రీ.శ. 1593లో ఒక స్పానిష్ నౌకోద్యోగి చేసిన పొరపాటు ఫలితంగా, హిడెయోషి ఫ్రాన్సిస్కన్ ఫ్రయర్స్‌ను శిలువ వేయించాడు. హిడెయోషి క్రీ.శ. 1598లో చనిపోగా, టోకుగావా ఇయాను నాయకత్వంలో క్రీ.శ. 1603లో టోకుగావా 'షోగునేట్' స్థాపన జరిగింది.

### 19.2.1 ఐరోపావారు జపాన్‌లో అడుగు పెట్టుటకు కారణాలు

వర్తక, వాణిజ్య, మత ప్రచార కాంక్షలు, పోర్చుగల్, హాలెండ్, స్పెయిన్, ఇంగ్లాండ్‌లకు చెందిన ఐరోపీయులు జపాన్‌కు రావటానికి కారణాలైనాయి. కాని వర్తక వాణిజ్యాధిపత్యం కొరకు, మత ప్రచారంలో వచ్చిన అంతర్గతపోటీ పరిస్థితులను సంక్లిష్టం చేసింది. మనం పైన చదువుతున్నట్లుగా,

BRAOU

జపనీయులు ఐరోపీయు వర్తకులపై, మత ప్రచారకులపై, ఆంక్షలు విధించారు.

## 19.3 రెండున్నర శతాబ్దాలపైగా జాతీయ విధానం

మొదట్లో టోకుగావా ఇయాసు క్రైస్తవులను సదభిప్రాయంతో గౌరవించక పోయినప్పటికీ, సహించాడు. దీనికి కారణం, ఐరోపీయ విజ్ఞానం గురించి తెలుసుకోవాలన్న కుతూహలం. ఇయాసుకు వుండటమే. డచ్ ఓడ కెప్టెన్, విల్ ఆడమ్స్‌ను బాగుగా ఇష్టపడిన ఇయాసు, విల్ ఆడమ్స్‌ను తన సన్నిహిత సలహాదారునిగా చేసుకుని, క్యుష్యులోని హిరడోలో వర్తక స్థావరాన్నేర్పాటు చేసుకొనుటకు అనుమతినిచ్చాడు. ఈ అవకాశాన్ని డచ్‌వారు తమ లాభం కోరకు వినియోగించుకొన్నారు. ఫ్రాన్సిస్కన్ ఫ్రయర్స్ దుందుడుకు విధానంవల్ల పరిస్థితులు విషమించాయి. క్రీ.శ. 1611-1612 సం.లలో జపాన్ సముద్రతీరంలో స్పానిష్ వారి భూజలశాస్త్రానికి సంబంధించిన సర్వే పరిశీలన, ఇయాసు అనుమానాన్ని బలపర్చింది. బ్రిటీష్‌వారి వర్తక ఓడ, జపాన్‌లో అడుగుపెట్టింది. బ్రిటీష్, డచ్చివారు, వర్తక, వాణిజ్యానికి మతాచార్యులవసరం లేదని తెల్పారు. క్రీ.శ. 1613లో ఇయాసు క్రైస్తవ మతాన్ని నిషేధించాడు. ఇయాసు వారసుడైన హిడెకడు తండ్రి అగుడుజాడల్లో నడిచాడు. కొందరు స్పానిష్ మతాచార్యులను చంపాడు. కాని, సమర్థవంతంగా, చురుకుగా, విదేశీయులపై విధించబడిన ఆంక్షలను అమలుపర్చలేదు: హిడెకడు విదేశీయ క్రైస్తవులు స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్ళిపోతే బాగుంటుందని శాంతియుతంగా జపనీయ క్రైస్తవులను బౌద్ధమతంలోకి మార్చితే బాగుండునని ఆశించాడు. ఫిలిప్పైన్స్‌లో ప్రత్యక్ష సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నాడు. హిడెడ కుమారుడు ఐయామిత్సు, ఒకడుగు ముందుకేసి, క్రీ.శ. 1636లో జపనీయులు సముద్ర వ్యాపారం చేయకూడదని నిషేధించాడు. జపనీయ ఓడలు విదేశాలకు వెళ్ళకూడదని, జపనీయుడెవడూ చట్టబద్ధంగా జపాన్‌ను విడిచివెళ్ళకూడదని, ఏ జపనీయుడైనా ఈ నిబంధనలు ధిక్కరించి విదేశాలకు వెళ్ళి, తిరిగివస్తే, మరణశిక్ష విధించబడుతుందని, ఐయామిత్సు సుస్పష్టంగా ప్రకటించాడు. డచ్చివారికి హిరడోలో వర్తకం చేయుటకు అనుమతినిచ్చి, పోర్చుగీస్ వారిని బందీలుగా భావించి, వారిని నాగసాకిలో మాత్రమే వ్యాపారం చేసుకోవాలని ఆదేశించాడు. మత ప్రచారకుల ప్రోద్బలంవల్లనే, అనేకమంది మతాంతరీకులైన జపనీయులు, క్రీ.శ. 1637 నాటి షంబర తిరుగుబాటుకు కారకులైనారని, షొగున్‌ను నమ్మించారు. ఫలితంగా, స్పానిష్, ప్రోర్చుగీస్ దేశస్తులు జపాన్‌లో అడుగుపెట్టారాదని, ఆదేశించింది. అంతేకాక, ఏ కారణం చేతనైనా పోర్చుగీస్ వారి వర్తక ఓడ జపాన్‌రేవు పట్టణంలో దిగితే, పట్టుకోబడుతుందని, నావికులు చంపబడతారని ప్రకటించాడు. ఈ పైన పేర్కొన్న అంశాలు, సంఘటనలు, బహుకాలంపాటు, జపాన్ అసంపర్కం అవలంబించేందుకు దారితీసాయి. 'సకోకు' లేక మూసివేయబడిన దేశమైంది. ఈ విధంగా జపాన్ వర్తకం, మత, సంబంధాలు విదేశీయులతో అంతమైనాయి. కాని సంవత్సరంలో వచ్చే ఒకటి, లేక రెండు డచ్ ఓడలు, అపాయకరమైన ఐరోపాతో జపాన్ సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకు సహాయపడ్డాయి.

క్రీ.శ. 1638 నుండి శతాబ్ది కాలంపాటు ఎటువంటి ఐరోపీయ భావాలు జపాన్‌లోనికి చొచ్చుకురాలేదు. అంతేకాక, పశ్చిమ విదేశీయులు మళ్ళీ వచ్చి తలుపులు తట్టేంతవరకూ, ఐరోపీయులతో సంబంధాలు పునరుద్ధరించుకోవాలన్న కోరిక కలుగలేదు. ప్రేలుడు ఆయుధాల తయారీ, ఉపయోగాన్ని నిషేధించినప్పటికిని, పశ్చిమ దేశాలతో జపాన్ తన ధోరణిలో జపాను ముందంజవేసింది. విద్యాగంధం అన్ని వర్గాల వారికి వంటబట్టింది. పశ్చిమ దేశాలతో సమానంగా సాంకేతిక రంగంలో అభివృద్ధిని సాధించలేకపోయినా, 19 శతాబ్దం నాటికి సారూప్యకంగా జపాన్ అభివృద్ధి చెందిన దేశమే.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. తొలి ఐరోపావారు జపాన్‌లో ప్రవేశించుటకు గల ద్వివిధ లక్ష్యాలు ఎవ్వి?

BRAOU

2. 1638 తర్వాత, జపాన్‌పాలకులు, విదేశీయుల ప్రవేశాన్ని ఎందుచేత నిషేధించారు?

## 19.4 వాణిజ్యంకొరకు జపాన్‌ను తెరచుటకు పశ్చిమ దేశాలు ప్రయత్నించుట

18వ శతాబ్దంలోను, 19వ శతాబ్దం మొదటి పాదంలోను, మరల పశ్చిమ రాజ్యాలు జపాన్‌లో వర్తక, వ్యాపార సంబంధాలకొరకు ప్రయత్నించాయి. పశ్చిమ రాజ్యాల్లో ఒకటైన రష్యా, తీవ్ర ప్రయత్నం చేసింది. రష్యా తొలి యత్నం. క్రీ.శ. 1867లో చేసింది. రష్యా జపాన్ సరిహద్దును నిర్ణయించాలనీ, క్రీ.శ. 1875 వరకు జపాన్‌తో వర్తక, దౌత్య సంబంధాలను కలిగి ఉండాలని, రష్యా ఆసక్తిని కనపర్చింది.

అమెరికా అనేక కారణాల ఫలితంగా, జపాన్‌తో సంబంధబాంధవ్యాలను పెట్టుకోవాలనుకొన్నది. అమెరికన్ ఓడలు పాడైపోతే, సముద్రతీరంలో కనిపించిన అమెరికన్ నావికులను జపాన్‌వారు నేరస్థులుగా పరిగణించి, మానసిక చిత్రహింసలకు గురిచేయటం, మొదటి కారణం. అమెరికన్లు తమ నూతన ఆవిరి యంత్రాలతో, పసిఫిక్ మహా సముద్రంలో నడుపబడుతున్న ఓడలు, జపాన్ రేవు పట్టణాలను బొగ్గు నింపుకొను కేంద్రాలుగా చేసుకోవాలన్న కోరిక కలగడం, రెండవ కారణం. అమెరికన్లు జపాన్‌తో లాభదాయకమైన వ్యాపారం చేయవచ్చునని ఆశపడటం. ఊహించడం, మూడవ కారణం. ఈ పైన పేర్కొన్న కారణాలన్నీ, అమెరికన్లను అమెరికన్ కాంగ్రెస్‌కు జపాన్‌తో సంబంధ బాంధవ్యాలను పెంచుకోమని విజ్ఞాపన పత్రాలను పంపుటకు సహాయపడ్డాయి. ఈ విజ్ఞాపన ఫలితంగా, క్రీ.శ. 1862లో అమెరికా అధ్యక్షుడైన ఫిల్ మోర్, కమాడోర్ మెథ్యూసి పెర్రి అనే పేరుగాంచిన ఒక నౌకాదళాధికారిని, జపాన్‌తో వర్తక సంబంధాలను పెంచమని, నౌకాదళంతో పంపించాడు.

అమెరికన్లు ప్రయత్నాన్ని ఆరంభించక పూర్వమే, తమ వర్తక గుత్తాధిపత్యానికి ఇతర దేశాలు ప్రయత్నిస్తే నష్టం వస్తుందేమోనన్న భయాన్ని ప్రదర్శించారు.

నెదర్లాండ్ పాలకుడైన రెండవ విలియమ్, క్రీ.శ. 1844లో ఒక దౌత్య రాయబార వర్గాన్ని జపాన్‌కు పంపాడు. కాని, డచ్‌వారి కోరికను షోగనేట్ తిరస్కరించింది. అయినప్పటికి, విదేశీయ ఓడల రాకపోకలు, క్రమక్రమంగా పెరిగాయి. క్రీ.శ. 1844, 1854, 1846లలో బ్రిటిష్, ఫ్రెంచి యుద్ధ ఓడలు, ర్యుక్యుదీవులు, నాగసాకిలకు వచ్చినాయి. క్రీ.శ. 1845లో తీర రక్షణకు, దౌత్య ఉద్యోగాలకు ఒక నూతన కార్యాలయాన్ని బకాపు నియమించింది.

## 19.5 అమెరికన్ యత్నాలు - కమోడోర్ పెర్రి

జపాన్ ద్వారాలను తెరచుటకు ప్రయత్నించిన అమెరికన్లలో, కమోడోర్ పెర్రి మొదటివాడు కాదు అమెరికా వాయువ్య దిశకు కొట్టుకువచ్చిన జపనీయ చేపలు పట్టే వారిని జపాన్‌కు చేర్చేందుకు క్రీ.శ. 1837లో 'మోరిసన్' అనే ఓడద్వారా అమెరికన్లు ప్రయత్నించారు. కమోడోర్ బిడిల్ నాయకత్వంలో, క్రీ.శ. 1840లో రెండు ఓడలు యడోరేవులో దిగి, వర్తకానికి అనుమతి నిమ్మని కోరాయి. కాని, అనుమతి నిరాకరించబడింది. నెదర్లాండ్ పాలకుడు, అమెరికా యుద్ధనౌకలు, క్రీ.శ. 1849లో ఎపుడైనా రావచ్చునని, షోగున్‌ను హెచ్చరించాడు.

అమెరికన్లు ఈ క్రింది లక్ష్యాలను దృష్టిలో నుంచుకొని, జపాన్ ద్వారాలను తెరిపించుటకు ప్రయత్నించినారు. అవి: (అ) అమెరికన్ నావికుల ఆస్తికి రక్షణ కలిగించుట; (ఆ) అమెరికన్ ఓడలు తమ కవసరమైన వస్తువును కొనుగోలు చేయటకు, ఒకటి లేక రెండు రేవు పట్టణాలలో ఆగుటకు, అమెరికన్ ఓడలను అవసరమైన బొగ్గు నిల్వలు ఉంచుకొనుటకు; (ఇ) వస్తుమార్పిడి పద్ధతిపై, లేక అమ్మకం ద్వారా వర్తకం సాగించుట అనునవి. కమోడోర్ పెర్రి తన ప్రసిద్ధ నల్లఓడలతో, జూలై 3వ తేదిన 1953లో, యడో అఖాతంలో అడుగు పెట్టాడు. పెర్రి రాక అలజడిని, ఆందోళనను కలిగించింది. కమాడోర్ పెర్రిని, అయిష్టంగా ఆహ్వానించారు. అమెరికన్ అధ్యక్షుడు ఫిల్ మోర్,

BRAOU

బకాపు కోశాగారంపై అజమాయిషీ ఇవ్వబడింది. ఈ కార్యనిర్వాహక వర్గం 'తొజమ' (బయటి) ప్రాంత అధికార్లను అదుపులో ఉంచి, తమ విధేయులైన బంధువులను కీలక ప్రాంతాల్లో నియమించారు. బకాపు ప్రత్యక్షఅదుపు క్రిందకు మరింత భూమిని, గనులను, నగరాలను తీసుకువచ్చారు. వారే పరిశ్రమలను వాణిజ్యాన్ని, వర్తకాన్ని అజమాయిషీ చేశారు. బకాపు కార్యనిర్వాహకవర్గం దూరంగా ఉన్న ప్రాంతీయ అధికారులను, ప్రతి రెండేళ్ళకొకసారి షోగున్ రాజధాని ఏడోను సందర్శించాలని, వారి భార్య, పిల్లలను తమ విధేయతకు గుర్తుగా, శాశ్వతంగా హామీగా ఉంచాలని నిర్దేశించారు. బకాపు ఆధీనంలో గల ప్రాంతాల్లో ప్రజాహిత కార్యక్రమాలకు అవసరమైన డబ్బును ఇయ్యవలసిన తప్పనిసరి భాద్యత, ప్రాంతాధిపతులకు అప్పగించబడింది. ఈ నిర్దేశాల ఫలితంగా, ప్రాంతాధిపతులు ఆర్థిక సమస్యలకు గురయ్యారు. బకాపు మొత్తం దేశంలో $\frac{1}{4}$ వ వంతును తన ఆధీనంలోకి తెచ్చుకొని, అందులో $\frac{1}{2}$ వంతు పైన దాని ప్రత్యక్ష అధికారాన్ని కలిగి, మిగిలిన ప్రాంతాలను హతమోతొ,* గొకేనిన్‌ల క్రింద ఉంచింది. ప్రాంతీయాధిపతులతో పోలిస్తే, బకాపు ఆర్థిక వనరులు, సైనిక శక్తి ఎంతో మెరుగైనవి.

## 18.12.1 సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

గ్రామాల్లో నివసిస్తూ, భూమిని సాగుచేసి, పంటలు పండించే కర్షకులనుండి బకాపు పన్నులను వసూలు చేసింది. క్రమబద్ధమైన భూ సర్వేను జరిపి, ఫ్యూడల్ పరిపాలనా యంత్రాంగపు యూనిట్‌లో భాగంగా చేశారు. బకాపు గ్రామాధికార్లను నియమించింది. పట్టణాలు కూడా బకాపు ఆధీనంలోకి వచ్చాయి.

క్రీ.శ. 1630లో టోకుగావా షోగునేట్ సకొకు లేక జాతీయ అసంపర్క విధానాన్ని అమలు పరచింది. క్రీ.శ. 1635లో జపనీయులు విదేశాలకు వెళ్ళరాదని, వెళ్ళినవారు తిరిగి రావద్దని శాసనం చేశారు. క్రీ.శ. 1637లో ఈ చర్యకు వ్యతిరేకంగా క్రైస్తవ దైమ్యోలు తిరుగుబాటు చేశారుగాని, ఆ తిరుగుబాటు నిర్దాక్షిణ్యంగా అణచివేయబడింది. క్రీ.శ. 1639లో పోర్చుగీస్ ఓడలు, జపాన్‌లోకి రాకూడదన్న నిషేధాన్ని ప్రకటించారు. ఈ జాతీయ అసంపర్క విధానం, బకాపు రాజకీయ అధికారానికి 300 ఏళ్ళపాటు ఎటువంటి ఆటంకం లేకుండా చేసింది. ఈ విధాన ఫలితంగా, పరిశ్రమలు అభివృద్ధిచెంది, విశిష్టమైన జనాదరణ పొందిన సంస్కృతి కూడా అభివృద్ధి చెందింది.

షోగునేట్ ఏర్పాటుచేసిన బకూఫస్ విధాన ఫలితంగా, ఫ్యూడల్ వర్గవ్యవస్థలో యోధులు, కర్షకులు, వృత్తిపనివారు, వర్తకులు అనే వర్గాలు ఒకదాని క్రింద ఒకటి ఏర్పడ్డాయి. ఈ వర్గాలమధ్య భేదాలు ఉండేటట్లు చూశారు. మొత్తం జనాభాలో 80% మున్న కర్షకులపై, 7% మున్న యోధులు పన్నులు విధించి వసూలు చేస్తారు. యోధులు భయపెట్టి, తమ ఆయుధాలతో శాంతిని నెలకొల్పారు. కుటుంబ పెద్దకు, కుటుంబ సభ్యులందరూ విధేయులుగా ఉండాలి. స్త్రీకి సమాజంలో అతి హీనస్థానమివ్వబడింది. అంతేకాక, పురుషుడిని గౌరవించుట, స్త్రీని అసహ్యించుటనే వాదం అమలులో ఉంది.

టోకుగావాలు విధించిన బలవంతపు శాంతి ఫలితంగా, పరిశ్రమలు అభివృద్ధిచెంది, నగరాలు పెరిగాయి. వినిమయదార్లు ఉపయోగించే వస్తువుల ఉత్పత్తి పెరిగింది. వార్తా, రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయి. ఈ నూతన పరిణామాల ఫలితంగా, శక్తివంతులైన టోకు వ్యాపారుల, మధ్యవర్తుల, పెట్టుబడిదారుల సంఖ్య పెరిగింది. వ్యాపార నగరాలు, రేవుపట్టణాలు పెరిగాయి. ఎడో, ఒసాకో, నగరాలు బాగా అభివృద్ధి చెందాయి. ప్రపంచంలోని అతి పెద్ద నగరాలలో ఒకటిగా ఎడో (Edo) అభివృద్ధి చెందింది.

కాని, 19వ శతాబ్ది తొలిపాదంలో, బకూఫస్ విధానంలోని అంతర్గత వైషమ్యాలు బయటపడి, బలహీనమైపోయే సూచనలు కనపడ్డాయి. అంతర్గత అశాంతి నుండి, విదేశీయ భయం నుండి కాపా

BRAOU

డేందుకు, క్రీ.శ. 1831 నుండి 1843 మధ్యకాలంలో సంస్కరణలను ప్రవేశపెట్టారు. కాని, క్రీ.శ. 1868 నాటి మేజీ పునరుద్ధరణకు దారిని సుగమనంచేసి, ఆధునిక జపాన్ అవతరణకు వీలును కలిగించాయి. టోకుగావా షోగునేట్ పతనంలో, మేధావుల పాత్ర కూడా ముఖ్యమైనది. క్రీ. శ. 1850లో విదేశీయులరాక, మోయలేని బరువును మోస్తున్న ఒంటెపై చివరి గడ్డిపోచలా, 1867 లో టోకుగావా షోగునేట్ పతనానికి దారితీసింది.

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. "నిప్పన్" అనగానేమి?
2. వర్గవివక్షతను గూర్చి టోకుగావా షోగున్ల వైఖరి ఎట్టిది?

## 18.13 సంగ్రహంగా

1. జపాన్, హోకియాడో, హోన్షూ, షికోకో మరియు తుషులను నాలుగు దీవుల గలదిగా ఏర్పడిన దేశం. 85% భూమి ఉపరితలభాగం పర్వతాలు గలదిగా ఉంది. షియానా జపాన్ యందలి ఎత్తైన పర్వతం .
2. జపాన్ ప్రజలు శ్రామికజీవులు వారిలో సృజనాత్మక శక్తికి కొరతలేదు. వారు ఇతరదేశాల సంస్కృతులచే ప్రభావితులైనప్పటికి, వారు ఇతర దేశీయ ప్రభావాలను తమ దేశపరిస్థితుల కనుకూలంగా మార్చుకొనిరి.
3. జపాన్ చరిత్రలో (క్రీ.శ. 1600 నుండి 1867 వరకు) టోకుగావా షోగునేట్ గా పరిగణించడం జరిగింది. ఈ కాలంలో టోకుగావా, యోధులు అత్యధిక ప్రాభల్యాన్ని కలిగియుండేవారు.

## 18.14 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. జపాన్ సమశీతోష్ణమండంలో ఉన్నది.
 2. షింటోయిజం.

II. 1. ఉదయిస్తున్న సూర్యుడు
 2. టోకుగావా షోగునెట్‌వారు వర్గవివక్షతను కఠినంగా పాటించిరి.

## 18.15 పరీక్షనమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. జపాన్ భౌగోళిక లక్షణాలను వివరించి, ఇవి జపాన్ దేశ చరిత్ర, జీవన విధానాన్నెలా ప్రభావితం చేశాయో వివరించుము?
2. జపనీయుల మతం, సంస్కృతుల మౌలిక లక్షణాలను తెలుపండి?

BRAOU

# భాగం 19 : విదేశీ రాయబారాలు - టొకుగావా షోగునేట్ క్షీణత

## విషయ క్రమం


19.0 లక్ష్యాలు
19.1 పరిచయం
19.2 ఐరోపా వారి రాక
    19.2.1 ఐరోపావారు జపాన్‌లో ప్రవేశించుటకు గల కారణాలు
19.3 రెండున్నర శతాబ్దాలవరకు జపాన్ అవలంబించిన అసంపర్క విధానం
19.4 వాణిజ్యం కొరకు జపాన్‌ను తెరచుటకు పశ్చిమదేశాలు ప్రయత్నించుట
19.5 అమెరికన్ యంత్రాలు - కమోడర్ పెర్రీ
19.6 కనగావా ఒప్పందం.
19.7 టౌన్ షెండ్ హారిస్ రాయబారం
19.8 టొకుగావా షోగునేట్ క్షీణత
19.9 సంగ్రహంగా
19.10 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
19.11 పరీక్ష నమూనా ప్రశ్నలు.
19.12 ఉపయుక్త గ్రంథాలు


## 19.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. ఐరోపావారు జపాన్‌లో ప్రవేశించుటకు గల కారణాలను విశదీకరించగలగాలి.
2. అమెరికన్లు, జపాన్‌ను వ్యాపారానికి తెరుచుటకై చేసిన యత్నాలు, ఈ ప్రయత్నాల ఫలితాలను విశ్లేషించగలగాలి.
3. కనగావా ఒప్పందం షరతులను విశ్లేషించగలగాలి.

BRAOU

## 19.1 పరిచయం

అనాది కాలం నుండి పశ్చిమ దేశీయులు, జపాన్‌ను విచిత్రమైన మనుష్యులు నివసించు సుదూర భూమిగా భావిస్తూ వచ్చారు. భౌగోళికాంశాలచే ప్రసిద్ధ నాగరికతా ధోరణులకు దూరంగానున్న జపాన్, క్రీ.శ. 6వ శతాబ్దంలో చైనా సంస్కృతితో సంపర్కం ఏర్పరచుకొని, బౌద్ధమత ప్రభావానికి లోనైంది. చైనీయ సంస్కృతి బౌద్ధమత భావాలను తన సంస్కృతిలో ఇముడ్చుకొని, నూతన భావాలను, వ్యవస్థలను, తనకు అనుకూలంగా మార్చుకునే తత్వాన్ని ప్రదర్శించింది. ఆధునిక కాలంలో కూడా పశ్చిమ దేశాలతో ఇష్టపూర్వకంగా సంబంధాలు పెంచుకొని పాశ్చాత్య విధానాలను అనుకరించి, కావాలని తెగతెంపులు చేసుకొన్నది. కాని, 19వ శతాబ్దంలో, జపాన్‌తో వర్తక వాణిజ్య సంబంధాలు పెంచుకోవాలన్న దృఢమైన పట్టుదల, ఆసక్తిగల పశ్చిమ దేశీయుల ధాటికి తట్టుకొని, పాశ్చాత్య సాంకేతిక నైపుణ్యంతో ప్రావీణ్యం సంపాదించి, ఉరకలు, పరుగులతో వేగంగా తోసుకువస్తున్న పశ్చిమ దేశాలతో పోటీకి నిలబడింది.

## 19.2 ఐరోపావారి రాక

16వ శతాబ్దం మధ్యభాగంలో, ఐరోపీయులు జపాన్‌లో అడుగు పెట్టడంతో, జపాన్ చరిత్ర, సంస్కృతి సుస్పష్టమగు కేంద్రంలోనికి వచ్చినాయి. జపాన్‌ను చేరిన ఐరోపీయులలో మొదటివారు, పోర్చుగీస్‌వారు. పోర్టుగీస్ వారి రాకతో జపనీయులు, ఐరోపీయుల ఓడలు, ఆయుధాలు, దుస్తులు, ఆహారం, మత్తుపానీయాలను చూచి, ఎంతో పారవశ్యం చెందినారు. క్రీ.శ. 1547లో పోర్చుగీస్ వర్తకుడైన కెప్టెన్ ఆల్వనెస్ దక్షిణ క్యుషు రాష్ట్రంలోని కగోషిమ రేవుపట్టణంలో అడుగుపెట్టి ఉత్ప్రేక్షలతో జపాన్‌ను పొగడినాడు. క్రీ.శ. 1549లో, స్పానిష్ జెస్యూట్ మత ప్రచారకుడు ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌లో అడుగుపెట్టాడు. ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌లో అడుగుపెట్టిన తొలి క్రైస్తవ మత ప్రచారకుడు. ఫ్రాన్సిస్ జేవియర్ జపాన్‌ను ప్రాచ్య ప్రాంతంలో మొదటి క్రైస్తవ దేశంగా మార్చుదామనుకొన్నాడు. కగొషిమా ఫ్యూడల్ ప్రభువు, సత్సుమా డెమ్యోలు ఫ్రాన్సిస్ జేవియర్‌ను ఆహ్వానించి, జపనీయులను క్రైస్తవ మతంలోనికి మార్చేందుకు బోధనలు చేయమని అనుమతినిచ్చారు. సత్సూమా డైమ్యో సానుభూతి ఫలితంగా, జేవియర్ 150 మంది జపానీయులను క్రైస్తవ మతంలోనికి చేర్చాడు. జేవియర్ వచ్చి వెళ్ళిన అనంతరం, 90 సం.ల పాటు జస్యూట్ మత ప్రవక్తలు చురుకుగా మత ప్రచారం కావించి మత మార్పిడి జరిపించారు. క్రీ.శ. 1969లో జస్యూట్ మతాధికారి, గేస్పర్ విలెలా సందర్శించిన గ్రామమే, తరువాత కాలంలో చరిత్ర ప్రఖ్యాతిగాంచిన నాగసాకి, నాగసాకి త్వరలో, అన్ని హంగులున్న క్రైస్తవ పట్టణమైంది. జస్యూట్ ఫాదర్స్ పలిగ్నానో, ఆల్మీడియా జపాన్ సంప్రదాయాలను. కళా, వాస్తు నిర్మాణాలను, చిత్రలేఖనాన్ని పొగుడుతున్నప్పుడే, జపాన్ రాజకీయ అధికారం కొరకు డైమ్యోల మధ్య తీవ్రపోరాటం, జపాన్‌ను దెబ్బలాడు కొనుచున్న దేశంగా మార్చింది. ఈ అనిశ్చిత, అరాజక పరిస్థితులు నొబెనగ హిడెయోషీల విజయంతో, కుదుటబడ్డాయి. క్రీ.శ. 1569లో జెస్యూట్ మత ప్రచారకుడు ల్యూన్‌ఫ్రాయిస్, నొబెనగను కలుసుకొన్నాడు. "చక్రవర్తి గురించిగాని, షోగున్ గురించి గాని, బెంగపడవద్దు. పరిస్థితి సంపూర్ణంగా నా అధీనంలో కలదు" అని, నొబెనగ హామీ యిచ్చినట్లు తెలుస్తుంది. నొబెనగ వారసుడైన హిడెయోషి, జసూట్ మత ప్రచారకులకు, పోర్చుగీస్ వర్తకులకు తగినంత ప్రోత్సాహమిచ్చినాడు. అంతేగాక, నొబెనగ వారికిచ్చిన ప్రత్యేక హక్కులను, తిరిగి కొంతకాలం కొనసాగించేందుకు అనుమతి నిచ్చాడు. పోర్చుగీస్ వారి వల్ల అపాయముందని అనుమానించిన హిడెయోషి, జస్యూట్లను' పోర్చుగీస్ ఓడలను తరిమివేసాడు. విదేశీయుల తరిమివేతను పట్టు సడలించకుండా అమలుపరచలేదు. దానికి కారణం, హిడెయోషి కొరియా, చైనాలను జయించాలని ప్రయత్నాలు చేయటం, కాని, ఈ ప్రయత్నాలు ఫలించలేదు.

హిడెయోషి కొరియాపై దండెత్తుతున్న సమయంలో, జస్యూట్ మత ప్రచారకులు ప్రభుత్వ అణిచివేత నుండి విశ్రాంతి పొందారు. ఫలితంగా జస్యూట్ల సంఖ్య పెరగటమే కాక, వారి ప్రాబల్యంకూడా హెచ్చింది. ఫ్రాన్సిస్కన్ ఫ్రయర్స్ ఉద్రేకపూరిత ఉపన్యాసాల ద్వారా మత మార్పిడి సాగిస్తుంటే, జపాన్, ప్రభుత్వం వీరి చర్యలను వ్యతిరేకిస్తుందేమోనని జెస్యూట్లు భయపడ్డారు. జెస్యూట్లు ప్రయత్నించినప్పటికి, క్రీ.శ. 1593లో ఒక స్పానిష్ నౌకోద్యోగి చేసిన పొరపాటు ఫలితంగా, హిడియోషి ఫ్రాన్సిస్కన్ ఫ్రయర్స్‌ను శిలువ వేయించాడు. హిడెయోషి క్రీ.శ. 1598లో చనిపోగా, టోకుగావా ఇయాను నాయకత్వంలో క్రీ.శ. 1603లో టోకుగావా 'షోగునేట్' స్థాపన జరిగింది.

### 19.2.1 ఐరోపావారు జపాన్‌లో అడుగు పెట్టుటకు కారణాలు

వర్తక, వాణిజ్య, మత ప్రచార కాంక్షలు, పోర్చుగల్, హాలెండ్, స్పెయిన్, ఇంగ్లాండ్‌లకు చెందిన ఐరోపీయులు జపాన్‌కు రావటానికి కారణాలైనాయి. కాని వర్తక వాణిజ్యాధిపత్యం కొరకు, మత ప్రచారంలో వచ్చిన అంతర్గతపోటీ పరిస్థితులను సంక్లిష్టం చేసింది. మనం పైన చదువుతున్నట్లుగా,

జపాన్ చక్రవర్తి పంపిన లేఖను అందచేసినాడు. అమెరికన్ అధ్యక్షుడు తన లేఖలో అమెరికా జపాన్‌తో స్నేహపూర్వక సంబంధాలను కోరతున్నదని, తమ ఓడలను అవసరమైన వస్తువులను కొనుగోలు చేయుటకు, అమెరికన్ నావికులకు రక్షణను కోరుతున్నామని స్పష్టంగా వివరించాడు. అమెరికా లేఖతోపాటుగా, పెర్రి ఒక నోట్ వ్రాసి, ఆ లేఖకు జతపరిచినాడు. ఆ నోట్‌లో అమెరికన్లు జపాన్ చక్రవర్తితో స్నేహపూర్వక సంబంధాలను వాంచిస్తున్నారని, జపనీయులు, అమెరికన్లను తమ శత్రువులు కాదని అంగీకరిస్తే తప్ప, స్నేహపూర్వక సంబంధాలు పెంపొందింపచేసుకొనుట సాధ్యంకాదని, వచ్చే వసంత ఋతువులో తాను తిరిగ వస్తానని వ్రాసాడు. రష్యన్‌లు వర్తక సంబంధాలు కొరకు ప్రయత్నాలు చేయకుండుట చేత, పెర్రి తను సూచించిన కాలం లోపలే, తిరిగి వచ్చాడు. పెర్రి యడో అఖాతంలో ఫిబ్రవరి 13వ తేదీన, 1854లో అడుగుపెట్టాడు. అమెరికన్లు, జపనీయులకు టెలిగ్రాఫ్‌ను, రైల్వే పరికరాలను, పుస్తకాలను, మత్తుపానీయాలను బహుమతులుగా అందజేసినాడు.

పెర్రి రాక షోగున్‌కు తీవ్ర సమస్య అయింది. తన పూర్వ వైభవాన్ని, అధికారాన్ని కోల్పోయిన షోగున్, ముఖ్యడైమ్యోలను, చక్రవర్తిని సలహా అడిగినాడు. పెర్రి భయపడుతూ కోరిక కోర్కె పర్యావసానం ఏవిధంగా వుంటుందన్న విషయంపై తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు సలహాలు ఇవ్వబడ్డ షోగున్, స్నేహపూర్వక వాతావరణంలో పెర్రితో, కనగవాలో సంబాషించుటకు, మిక్కిలి ప్రాధాన్యంకల నిర్ణయాన్ని తీసుకొన్నాడు.

## 19.6 కనగవా ఒప్పందం

ఈ సంభాషణ పర్యవసానంగా, మార్చి 31వ తేదీన 1854 సంవత్సరంలో, పెర్రి, షోగున్ ప్రతినిధుల మధ్య కనగవా ఒప్పందం కుదిరింది. కనగవా ఒప్పందం లోని అంశాలు:

1. విదేశీయులకు నాగసాకితోపాటుగా, షిమోడ, హకొడెట్ రేవు పట్టణాలు తెరవబడ్డాయి. నాగసాకి నుండి కావలసిన బొగ్గు, ఆహారం, నీరు కొనుటకు అంగీకరించబడింది.
2. షిమోడలో అమెరికన్ కాన్సలేట్ తెరువబడుటకు, కాన్సల్ షిమోడలో నివసించేందుకు అనుమతి ఇవ్వబడింది.
3. పగిలిపోయిన ఓడలలోని అమెరికన్ నావికులకు రక్షణ కల్పించుటకు జపాన్ అంగీకరించింది.
4. అమెరికాను అభిమానపాత్ర దేశంగా జపాన్ గుర్తించింది.

కనగవా ఒప్పందం ప్రాధాన్యతను గురించి, క్లైడ్ అండ్ బీర్స్ ఈ క్రింది విధంగా వ్రాశారు: "కనగవా ఒప్పందాన్ని స్థూలంగా పరిశీలిస్తే, అనేక విధాల ఆశాభంగాన్ని కలుగచేస్తుంది. నిజంగా ఆలోచిస్తే, అది స్నేహపూర్వక ఒప్పందం. జపాన్ అవలంబించిన రెండు వందల యాభై సంవత్సరాల అసంపర్కతను దృష్టిలో నుంచుకొని, వాస్తవ దృక్పథంలో పరిశీస్తే, కనగవా ఒప్పందాన్ని ఘన విజయంగా పేర్కొనవచ్చు."

## 19.7 టౌన్‌షెండ్ హారిస్ రాయభారం

కనగావా ఒప్పందం జరిగిన రెండేండ్లలో ఇంగ్లండ్, రష్యా, హాలెండ్‌లు కూడ జపాన్‌తో ఒప్పందాలను చేసుకున్నాయి. కాని, అమెరికా సంపాదించిన విధంగా, నివసించే హక్కుగానీ, లేదా విస్తృత వ్యాపార అవకాశాలు గాని, సంపాదించలేక పోయారు. అమెరికా కాన్సల్ జనరల్ టౌన్‌షెండ్ హారిస్, 1856లో షిమోడలో అడుగు పెట్టాడు. ఈతడు షోగున్‌ను గాఢంగా ప్రభావితంచేసి, అమెరికాతో ఒక సంపూర్ణ వ్యాపార ఒడంబడికను కుదుర్చుకొనేటట్లు చేసినాడు. 1658 హారిస్ ఒప్పందం, అమెరికా జపాన్‌ల మధ్య కుదిరింది. ఈపై ఒప్పందాల ఫలితంగా, జపాన్ ధైర్యంగా ఆధునిక ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

BRAOU

## 19.8 టోకుగావా షోగునేట్ క్షీణత

క్రీ.శ. 1850లో విదేశీయులు జపాన్‌లో అడుగుపెట్టడం, అంతర్గత రాజకీయాలలో నూతన సమస్యకు ప్రాంభోత్సవం కావించింది. అనాగరిక విదేశీయుల బారినుండి, జపాన్‌ను షోగున్ కాపాడలేడన్నది, స్పష్టమైనప్పుడు, క్యోటోలోవి చక్రవర్తి యెడల అనాదరణ చూపినప్పటికి, విధేశీయులకు రాయితీలు యిచ్చుట చేత, చక్రవర్తికి విధేయులమన్న, చక్రవర్తి ఆస్థానాన్ని కాపాడుతామన్న షోగున్‌ల ఆత్మస్థితికి అర్థం లేకుండా పోయింది. 'చక్రవర్తిని గౌరవించండి' 'అనాగరిక విదేశీయులను తరిమివేయండి' అన్న పిలుపు. షోగున్‌ల విధానాన్ని ప్రభావితం చేయటమేకాక, షోగన్‌ను ఇరకాటంలో పెట్టింది. హేరిస్ ఒప్పందాన్ని, షోగున్ రూఢిపరచటాన్ని, క్యోటోలోని చక్రవర్తి తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ నూతన పరిస్థితి, అంతర్గతంగా వున్న వైరుధ్యాలను, అసంతృప్తులను వెలపలికి తీసుకువచ్చింది. యువకులైన, చురుకైన సమురైవర్గం, విదేశీయులను తరిమివేయాలని పట్టుపట్టారు. వృద్ధులైన, అనుభవజ్ఞులైన సమురైజోక్యం ఫలితంగా, హింసాయుత చర్యలు పెరిగాయి. ఫలితంగా, 1819 నుండి 1865 మధ్యకాలంలో, జపాన్‌లో విదేశీయులను ఖండించుట, గ్రుడ్డి అభిమానంతో చక్రవర్తి సింహాసనాన్ని పొగుడుట, సర్వ సాధారణమైపోయింది. వెంటనే, విదేశీయులకు వ్యతిరేకంగా చర్య తీసుకున్నారు. ఈ పరిస్థితిలో షోగున్ అంటే పడని సత్సూమా, చోషూ డైమ్యోలు చక్రవర్తికి షోగున్ వ్యతిరేకంగా లేనిపోనివి చెప్పి, మనస్సును విరిచేసారు. 1866లో సత్సుమా, చోషూ డైమ్యోలు, షోగున్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. చోషూ సైన్యాలు, షోగున్ సైన్యాన్ని త్రిప్పికొట్టినాయి. ఫలితంగా, షోగునేట్ ప్రాబల్యం తగ్గిపోయింది. 1866లో షోగున్ అయిన హితోత్ సుభాషి, తన నిజపరిస్థితిని గమనించి, సత్సూమా, చోషూ, తోసా, చక్రవర్తి సైన్యాలకు లొంగిపోయాడు. టోకుగావా షోగునేట్ రెండు వందల సంవత్సరాల పాలన ఈ విధంగా అంతమైంది.

## 11. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. కమోడర్ పెర్రిని, జపాన్‌కు పంపించిన అమెరికా అధ్యక్షుడెవరు?
2. కనాగావా ఒప్పందం ప్రాముఖ్యత ఎట్టిది?

## 19.9 సంగ్రహంగా

1. 16 శతాబ్దపు మధ్య కాలంనుండి ఐరోపీయులు జపాన్‌లో ప్రవేశించడం ఆరంభించారు. వారు జపాన్‌లో ప్రవేశించడానికి గల రెండు లక్ష్యాలు. వాణిజ్యము మరియు మతవ్యాప్తి.

2. 1688 నుండి సుమారు రెండున్నర శతాబ్దాలవరకు, విదేశీయుల ప్రవేశాన్ని జపాన్ నిషేధించింది. జపాన్ పాలకులు, విదేశీయులు తమ దేశంలో ఉండటం, తమ ప్రభుత్వ భద్రతలు తమ జాతి అభివృద్ధికి ముప్పతేగలరని భావించారు.

3. 1852లో అమెరికా అధ్యక్షుడు, కమోడర్ పెర్రిని జపాన్ తీరాల్లో అమెరికా నౌకలకు నావికులకు కొన్ని సౌకర్యాలు కలిగించాలని కోరుతూ రాయభారిగా పంపాడు. పెర్రి రాయభారం విజయవంతమై, 1854లో కనగావా ఒప్పందం కుదిరింది. ఆతర్వాత 1858లో టౌన్‌షెండ్ హారిస్, అమెరికా కన్సల్ జనరల్, "టౌన్‌షెండ్ హారిస్ ఒప్పందం" పేరిట మరిన్ని సౌకర్యాలు కలిగించె మరో ఒడంబడికను కుదుర్చుకొన్నాడు. ఈ ఒప్పందంవల్ల అమెరికన్లకు అనేక సౌకర్యాలు లభించాయి.

4. అమెరికన్లు జపాన్‌లో ప్రవేశించుటవల్ల టోకుగావా షోగు నేట్ క్షీణించింది. దీంతో షోగునేట్‌ల 200 సంవత్సరాల పరిపాలన అంతరించింది.

## 19.10 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1 వాణిజ్యము, మరియు క్రైస్తవ మతవ్యాప్తి ద్వివిధ ఆశయాలు

2.విదేశీయుల జపాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నారని వారి ప్రవేశాన్ని నిషేధించారు.

II. 1 ఫిల్ మోర్

2.కనాగవా ఒప్పందం ప్రాముఖ్యత ఎట్టిదనగా, ఈ ఒప్పందం 2 శతాబ్దాలుగా విదేశీయుల పట్ల అవలంభించిన అసంపర్క విధానాన్ని అంతంచేసింది.

## 19.11 పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1.ఐరోపీయుల జపాన్ రాక, దానికి గల కారణాలను సమీక్షించండి.
2.జపాన్ మూసివేయబడిన దేశంగా నుండడానికి తోడ్పడిన లక్షణాలను విశదీకరించండి.
3.కమోడోర్ పెర్రి రాక పూర్వం జపాన్‌ను తెరవడానికి పాశ్చాత్యులు చేసిన ప్రయత్నాలెట్టివి?
4.కమోడోర్ పెర్రి పాశ్చాత్యులకు జపాన్‌ను ఎలా తెరిపించాడో తెలుపండి.

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1.పాశ్చాత్య మిషనరీలకు, హిడెయోషికి మధ్యగల సంబంధాలను వర్ణించండి.
2.కనగవా సంధి షరతులను, దాని ప్రాధాన్యతను వివరించండి.
3.టోకుగావా షోగునేట్ క్షీణతకు దారితీసిన పరిస్థితులను పరిశీలించండి.

BRAOU

## 19.12 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| Beasley. W.G. | : | *The Modern History of Japan* |
| Brown. A.J. | : | *Japan in the World of Today* |
| Brown, A.J. | : | *Natioanlism in Japan* |
| Clyde, P.H. | | |
| Beers | : | *The Far East* |
| David. M.D. | : | *History of Modern Japan* |
| Latourette, K.S. | : | *The History of Japan* |
| Leonard Jonathan | | |
| Noaton | : | *Early Japan* |


– కె.యస్. కామేశ్వరరావ్

BRAOU

# ఖండం - VII మేజీ యుగం

ఈ ఖండంలో 20, 21, 22, 23, 24 భాగాలున్నాయి. మేజీ యుగంలో పరిణామాలు ఈ భాగాల్లో వివరించారు. ఈ ఖండం 20వ భాగంతో ప్రారంభమవుతుంది. ఆ భాగంలో మేజీ పునరుద్ధరణ, మేజీ రాజ్యాంగం గురించి చర్చవుంది. 21వ భాగంలో మేజీ యుగంలో సాంఘిక, ఆర్థిక, సైనిక ప్రగతి వివరణ వుంది. 22వ భాగంలో చైనా – జపాన్‌ల మధ్య జరిగిన యుద్ధానంతరం వున్న పరిస్థితుల సమీక్ష వుంది. 23వ భాగంలో రష్యా – జపాన్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని గురించి తెలియచేస్తుంది. ఈ ఖండంలోని చివరి భాగమైన 24వ భాగం జపాన్, మొదటి ప్రపంచ యుద్ధాన్ని గురించి వివరిస్తుంది.

భాగం 20 : రాజరిక పునరుద్ధరణ, మేజీ రాజ్యాంగం
భాగం 21 : మేజీ యుగంలో సామాజిక, ఆర్థిక, సైనిక ప్రగతి.
భాగం 22 : చైనా జపాన్ యుద్ధానంతర కాలంలో పరిస్థితులు
భాగం 23 : రష్యా జపాన్ యుద్ధం
భాగం 24 : జపాన్ మొదటి ప్రపంచ యుద్ధం.

BRAOU

BRAOU

# భాగం 20 : రాజరిక పునరుద్ధరణ - మేజిరాజ్యాంగం

విషయక్రమం


20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 మేజి పునరుద్ధరణ స్వభావం.

20.3 రాజరికపునరుద్ధరణ ప్రాముఖ్యం

20.4 పరిపాలనా పునర్వ్యవస్థీకరణ

20.5 భూస్వామ్య వ్యవస్థ రద్దు

20.5.1 రద్దువలన కలిగిన ఫలితాలు.

20.6 అధికారవర్గంలో విభేదాలు

20.7 రాజ్యాంగ ఉద్యమ ప్రారంభం

20.8 1889 రాజ్యాంగం ఏర్పాటు

20.9 రాజ్యాంగ అంశాలు

20.9.1 చక్రవర్తి అధికారాలు - అతని స్థానం

20.9.2 మంత్రి మండలి ప్రివికౌన్సిల్

20.9.3 అనుభవజ్ఞులైన రాజనీతిజ్ఞులు (జేన్రో)

20.9.4 డైట్

20.9.5 న్యాయవ్యవస్థ

20.10 రాజ్యాంగంపై విమర్శ

20.11 రాజ్యాంగ ప్రాముఖ్యత

20.12 సంగ్రహంగా

20.13 మీ అవగాహన పరీక్షించుకోండి. జవాబులు

20.14 పరీక్ష నమూనా ప్రశ్నలు

20.15 ఉపయుక్త గ్రంథాలు


## 20.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. మేజిపునరుద్ధరణ స్వభావం, ప్రాధాన్యత, ఫలితాలను విశ్లేషించగలగాలి.

2. 1889 రాజ్యాంగం ప్రవేశపెట్టడానికి దారి తీసిన పరిస్థితులను వివరిస్తూ, దాని ప్రాధాన్యతను అంచనా వేయగలగాలి.

BRAOU

3. 1889వ రాజ్యాంగం అంశాలను విమర్శనాత్మకంగా పరిశీలించాలి.

## 20.1 పరిచయం

1867లో టోకుగావా షోగునేట్ పతనంతో, $2\frac{1}{2}$ శతాబ్దాల భూస్వామ్య పాలన జపాన్‌లో అంతమైంది. అంతవరకూ ప్రాధాన్యరహితంగానూ, దూరంగానూ ఉండిన ముత్సుహిటో చక్రవర్తి కుటుంబం, 1868లో సంపూర్ణాధికారాలతో, యెడోలో సింహాసన మధిష్ఠించింది. ముత్సుహిటో "మేజీ" లేక "ప్రాజ్ఞ ప్రభుత్వం" అన్న పరిపాలనా నామాన్ని ధరించాడు. మేజీ పాలన 1912 వరకూ కొనసాగింది. జపాన్ మధ్య యుగాలనుండి ఆధునిక కాలంలోకి మారుతున్న కాలాన్ని, ఆ మార్పు సూచిస్తుంది. ఆధునికీకరణకు, తరువాతి కాలంలో జపాన్ గొప్పతనానికి దారితీసిన అంతర్గతమైన అద్భుత పరిణామాలకు, ఇది ప్రారంభమైంది.

## 20.2 మేజీ పునరుద్ధరణ స్వభావం

మేజీ పునరుద్ధరణకు ఒక విధంగా విప్లవమనీ, మరోవిధంగా సాంప్రదాయ పునరుద్ధరణమని అనవచ్చు. జపాన్ దేశీయ, వైదేశిక విధానాలలో వచ్చిన విప్లవాత్మక పరిణామాలు, దీన్ని విప్లవమనడానికి హేతువు. పశ్చిమ దేశాల వత్తిడిని తట్టుకొనాలంటే వారిని అనుసరించవలసిన వారి ప్రజ్ఞానిక సాంకేతిక విజ్ఞానాన్ని, యుద్ధ పద్ధతుల్నీ నేర్చుకోవలసిన అవసరాన్ని పునరుద్ధరణ నాయకులు స్పష్టంగా గుర్తించి అమలుపరిచారు. ఈ ఆధునీకరణ ప్రక్రియ, అంతర్గత పరిణామాలు జపాన్‌ను ఒకప్రపంచశక్తిగా రూపొందించాయి. అదే సమయంలో పునరుద్ధరణ అనేది భూతకాలంలో పూర్తిగా తెగతెంపులు చేసుకోలేదు. టోకుగావా తప్ప, తక్కిన తెగనాయకుల సలహాలను ప్రభావాన్ని అంగీకరిస్తూనే వచ్చింది. షోగునేట్ పతనమూ, భూస్వామ్య వ్యవస్థ అంతం కావడమూ, ప్రచీన కేంద్రీకృతపాలనా విధానానికి దారితీసింది. ఈ విధంగా "పునరుద్ధరణోద్యమం, ఐరోపానుండి దిగుమతైన నూతన భావాల ఆధారంగా పునర్వ్యవస్థీకరించడమూ, పాత విధానాలకూ, అధికార వ్యవస్థకూ వెళ్ళడమూ, ఆదర్శకంగా కలిగి ఉండిందని" హెచ్.యం. వినాకె అనే రచయిత అభిప్రాయపడ్డాడు.

మేజీ పునరుద్ధరణ జాతీయ వాదాత్మకమూ, సామ్రాజ్యవాదాత్మకమూ కూడా, 1853లో మొదలైన, తప్పనిసరి అయిన పశ్చిమ రాజ్యాల సంబంధమూ, ద్వంద్వ ప్రభుత్వ వైఫల్యమూ, అసమాన ఒడంబడికల నుండి బయటపడవలసిన అవసరమూ, పునరుద్ధరణ శక్తులకు ప్రేరకాలయ్యాయి. ప్రాచీన జపాన్ విద్యల అధ్యయనానికి ప్రాధాన్యమివ్వడం, షింటోతత్వ పునరుద్ధరణకు దారితీసింది. చక్రవర్తి భౌతికంగానే కాక, ఆధ్యాత్మికంగా కూడా, దేశ నాయకుడేనని షింటో తత్వం బోధిస్తుంది. యువ చక్రవర్తి ముత్సుహిటో, చక్రవర్తి ఆరాధనకు సంబంధించిన పూర్వ పద్ధతులకు ప్రోత్సాహమిచ్చాడు.

## 20.3 పునరుద్ధరణ ప్రాధాన్యత

భూస్వామ్య, వెనుకబడిన తక్కిన ప్రపంచానికి దూరంగా ఉన్న జపాన్ సామ్రాజ్యవాద, అభివృద్ధికరణ, ఆధునిక దేశంగా పరిణమిస్తూ ఉన్న స్థితికి చిహ్నం కాబట్టి, మేజీ పునరుద్ధరణ జపాన్ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా, జపాన్ కూడా అభివృద్ధి చెందడానికి యువచక్రవర్తి చూపించిన ఉత్సాహాన్ని, ఏకాగ్రతను 1868 నాటి ఉపన్యాసంలోని ఈ మాటలలో చూడవచ్చు.

"ఇతర ప్రపంచదేశాలలో మన స్థానాన్ని నిలుపుకోవడానికి, మన పూర్వుల ఆశయాలను నిజం చేయడానికి, రాత్రింబగళ్ళు ఆలోచిస్తున్నాం. ప్రపంచమంతా ఎంతో అభివృద్ధి చెందుతూ, ప్రతిరాజ్యమూ అన్నివైపులకూ విస్తరిస్తూ ఉంటే, మనదేశం మాత్రమే తక్కిన ప్రపంచానికి దూరంగా ఉంది....

BRAOU

అందుకే, మన బిలియన్ ప్రజలకు సుఖసంతోషాల నందించడానికి, అనంతమైన సముద్రాల పర్యంత మన దేశ ప్రభావాన్ని వ్యాపింపచేయడానికి, మన దేశాన్ని ధృఢమైన పునాదుల మీద నిలబెట్టడానికి, ప్రతినబూనుతున్నాం." మరోవిధంగా చెప్పాలంటే, షొగున్ పాలన అంతమై, మికాడో (రాజరికం) పునరుద్ధరణ జరగడం, పాతవ్యవస్థ మరణించి నూతన వ్యవస్థ జన్మించడమే, అని చెప్పవచ్చు.

## 20.4 పరిపాలన పునర్వ్యవస్థీకరణ

ప్రభుత్వం మారడంవల్ల ఉత్పన్నమైన సమస్యలు, కేంద్రప్రభుత్వ పునర్వ్యవస్థీకరణకు దారితీసాయి. దేశం మొత్తంమీద తన అధికారాన్ని నెరపగలిగిన ధృఢమైన ప్రభుత్వాన్ని, కేంద్రంలో స్థాపించవలసిన అవసరం ఏర్పడింది. సర్వశక్తులకూ, అధికారానికి కేంద్రంగా, మికాడో (చక్రవర్తి) చిత్రీకరణ ఏకీకరణకూ, అంతర్గత స్థిరత్వానికి తోడ్పడింది. సత్సుమా, చోషూ, హిజెన్, టోసా తెగలకు ప్రాతినిధ్యం వహించే సలహాదారుల ప్రభావంలోనికి నూతన చక్రవర్తి వచ్చాడు. వారి నిర్దేశంలో డైజోక్వాన్ (చర్చాసభ) అనే కేంద్ర సంస్థ 1868లో ఏర్పడింది. ఇందులో రెండు సభలుండేవి. ఎగువ సభ పాతగీటో (మొదటి తరగతి సభ్యులు) లతోను, శాన్యో ( రెండవతరగతి సభ్యులు)లతోనూ కూడి ఉంటుంది. కూజ్ (రాజవంశ సభ) డైమ్యో (సామంత ప్రభువులు), సమురాయ్ (యోధులు) నుండి ఈ సభకు ప్రతినిధులు వచ్చేవారు. దిగువ సభ లేక శాసన సభ భూస్వామ్యవర్గ ప్రతినిధులతో కూడి ఉండేది. అసలైన అధికారం ఎగువసభచేతిలోనే ఉండేది. ఎగువ సభ సూచించిన విషయాలపై మాత్రమే, దిగువ సభలో చర్చ జరిగేది. రాజాస్థానానికి, డైజోక్వాన్‌కూ మధ్య, వారధిగా పనిచేయడానికి, ఇద్దరు ముఖ్యమంత్రులకూ వారి క్రింది అధికారులకూ, అవకాశం కల్పించబడింది. ఈ పునర్వ్యవస్థీకరణ వల్ల, అధికారానికి ఒక సంస్థలో కేంద్రీకరించడమూ, 1868 చక్రవర్తి ప్రమాణంలో చెప్పిన 'ప్రజావ్యవహారాల పాలనలో సలహాలను తీసుకుంటామని చేసిన వాగ్దానాన్ని పూరించడమూ', రెండు సాధ్యపడ్డాయి.

## 20.5 భూస్వామ్య వ్యవస్థ రద్దు

పరిపాలనా పునర్వ్యవస్థీకరణతో బాటు, వాస్తవమైన కేంద్రీకృత అధికారానికి, చక్రవర్తి ప్రభుత్వానికి, ప్రజలకూ మధ్య, మధ్యవర్తులైన భూస్వాములను తొలగించవలసిన అవసరం ఏర్పడింది. నాలుగు శక్తివంతమైన పశ్చిమ తెగల-సత్సుమా, చోషు, హిజెన్, టోసా - లకు చెందిన భూస్వామ్య ప్రభువులూ, సమురాయ్ యోధవర్గమూ తమంతతామే, తమ భూస్వామ్యాన్నీ, పదవినీ 1869లో చక్రవర్తికి స్వాధీనం చేయడం, చాలా ప్రశంసనీయమైన విషయం. మిగిలిన ప్రభువులూ వారిని అనుసరించారు. తమను ఇతరుల నుండి వేరుచేసే రెండు కత్తులను ధరించడం వంటి ప్రత్యేక హక్కులను, తమ యోధవర్గాన్నీ, సమురాయ్ విడిచి పెట్టింది. దేశంలో భూస్వామ్యాన్ని రద్దుచేస్తూ, 1871లో చక్రవర్తి శాసనం వచ్చింది.

రక్తపాత రహితమూ, సామాజికమూ అయిన ఈ విప్లవ సాధనలో స్వార్థప్రయోజనాలూ, దేశ శ్రేయస్సుకు కూడా, కారణమయ్యాయి. భూస్వామ్య విధానం రద్దువల్ల, తమ ప్రతిభను ఇంకా విశాలమైన రంగాలలో చూపించవచ్చునుకొన్నారు సమురాయ్. తమ హక్కులను తొలగించినప్పుడు జరిగిన పరిష్కారం, తమ ప్రయోజనాలను పరిరక్షిస్తుందన్న తృప్తిని డైమ్యోలు పొందారు. డైమ్యోల నిజమైన సంపాదన, వారు చూపించే సంపాదన కంటే, చాలా అధికంగా ఉండేది. వారి నామమాత్ర (Nominal) సంపాదనలో 10వ వంతు భరణంగా లభిస్తుంది. అయితే, ఈ ధనాన్ని ప్రాంతీయ పాలనకు గాక, తమ ఇష్టంవచ్చినట్లు ఖర్చు పెట్టుకొనే స్వాతంత్ర్యం లభించింది. ఇక ధాన్యోత్పత్తి, ధరలలో భేదం, వారి సంపాదనలో భేదాన్ని కలిగించలేదు. విదేశీ ప్రభావాన్ని ఎదుర్కొనే శక్తిని జపాన్ సంపాదించాలంటే, భూస్వామ్యాన్ని రద్దు చేయవలసిన అవసరాన్ని కూడా ఈ వర్గాలు గుర్తించాయి.

ఆదరణను పొందింది. ఇది 1890 వరకూ మేజీ ప్రభుత్వాన్ని నడపిన "అభివృద్ధి-అదుపు"ల విధానానికి అనుకూలంగా ఉంది.

## 20.8 1889 రాజ్యాంగ స్థాపన

తదనుగుణంగా, కిడో, ఒకుటోల తర్వాత ప్రభుత్వంలో నిజమైన నిర్దేశాత్మక శక్తిగా ఏర్పడిన ఈటోను పాశ్చాత్య రాజ్యాంగ వ్యవస్థలను అధ్యయనం చేయడంకోసం, 1882లో విదేశాలకు పంపించాడు. చక్రవర్తి అధికారాలను, ప్రతిష్ఠను రక్షించడానికి అధికారాన్ని పునరుద్ధరణ విధేయుల హస్తంలోనే ఉంచడానికి, ప్రజల ప్రతినిధి సభ కోర్కెను పూరించడానికి, ముందే నిర్ణయించుకొని ఉన్నాడు కాబట్టి. ఈటో ప్రష్యన్ పద్ధతి రాజ్యాంగాన్నే ఎన్నుకొన్నారు. 1883లో ఆయన విదేశాలనుండి తిరిగిరాగానే, ఆయన ఆధ్వర్యంలో 'అత్యంత రహస్యం'గా రాజ్యాంగాన్ని నిర్మించడానికి, ఒక బ్యూరోను ఏర్పాటు చేశారు. రాజ్యాంగ నిర్మాణ కార్యక్రమం చాలావరకు పూర్తయిన తరువాత 1888లో ప్రభుత్వ యంత్రాంగంలో భాగంగా ఒక ప్రీవీ కౌన్సిల్‌ను ఏర్పరిచారు. ఈటో దానికి అధ్యక్షుడయ్యాడు. ప్రీవీ కౌన్సిల్ రాజ్యాంగాన్ని పరిశీలించడం ప్రారంభించింది. ప్రీవీ కౌన్సిల్ దీన్ని అంగీకరించిం తర్వాత, 1889లో చక్రవర్తి శాసనాన్ని జారీచేశాడు. రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వ ఏర్పాటుకు, ఇతర అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగింది. 1884లో 5 ఆర్డర్లను, 500 పేటెంట్లనూ ఏర్పరచడం ద్వారా, ఉన్నత వర్గాన్ని (Nobility) పునర్నిర్మించడం జరిగింది. 1885లో, పునరుద్ధరణ కాలంనుండీ ప్రభుత్వ యంత్రాగంగా ఉన్న రాజ్యసభ (Council of State) స్థానంలో మంత్రివర్గాన్ని నియమించడం ద్వారా, ప్రభుత్వ వ్యవస్థను పునర్నిర్మించారు.

## 20.9 రాజ్యాంగ అంశాలు

రాజ్యాంగ సవరణా ప్రక్రియ:- 1889 ఫిబ్రవరి, 11వ తేదీ ముత్సుహిటో చక్రవర్తి ఒక అధికారోత్సవంలో, ప్రజలకు రాచకానుకగా రాజ్యాంగాన్ని బహూకరించాడు. రాజ్యాంగం చక్రవర్తి కానుక కాబట్టి, రాజశాసనం ద్వారా మాత్రమే డైట్ (పార్లమెంట్) దాన్ని సవరించగలదు. వాస్తవానికి 1945 వరకూ ఈ రాజ్యాంగ్‌లో ఎటువంటి సవరణా జరుగలేదు. తరువాతి చక్రవర్తులెవ్వరూ కూడా సవరణలతో రాజ్యాంగ పవిత్రతను భంగం చేయడాన్ని, ఉచితంగా భావించలేదు. పైగా, రాజరిక వారసత్వాన్ని నిర్ణయించే రాజగృహచట్టం (Imperial House Law), డైట్ అధికార పరిధిలోకి ఎప్పుడూ రాలేదు. రాజకుటుంబ మండలి, ప్రీవీ కౌన్సిళ్ళ సలహామీద, చక్రవర్తి మాత్రమే దాన్ని సవరించగలుగుతాడు. చట్టాల, ప్రభుత్వ చర్యల రాజ్యాంగ బద్ధతపై తీర్పునిచ్చే అధికారాన్ని కూడా, సుప్రీంకోర్ట్ కివ్వకుండా, ప్రీవీ కౌన్సిల్‌కు ఇచ్చారు.

చక్రవర్తి అధికారాలు, స్థానం:- చక్రవర్తి సర్వాధికారాలకూ మూలం, ప్రజలకు అన్ని మేళ్ళూ చేసే దాత అని భావించే పునరుద్ధరణ భావాలు, నిజమైన అధికారాన్ని చక్రవర్తి కోసం ఇతరులు - చక్రవర్తి ప్రతినిధులు సంస్థలు నిర్వహిస్తాయన్న భూస్వామ్య భావాలూ ఆధారంగా, 1889 రాజ్యాంగం నిర్మించబడింది. "పవిత్రమైనవి. అతిక్రమించనవి" అని భావింపబడే చక్రవర్తి అధికారాలూ, స్థానం గురించి మొదటి ప్రకరణం చెప్తుంది. "సామ్రాజ్యాధినేతగా, ప్రస్తుత రాజ్యాంగ నియమాల ననుసరించి సార్వభౌమాధికారాలను కలిగిఉంది, వాటిని వినియోగించేవాడు" గా చక్రవర్తి . వర్ణింపబడ్డాడు. సైన్యానికి, నౌకాదళానికి, వర్తి సర్వాధికారి; వాటి వ్యవస్థా నిర్మాణంలో, యుద్ధ ప్రకటనలలో, విదేశాలతో శాంతిని చే. ోవడంలో, అధికారాలన్నీ చక్రవర్తివే. డైట్‌ను సమావేశ పరచడానికి, వాయిదా వేయడానికి, ప్రతినిధి భను రద్దుచేయడానికి, ఆర్డినెన్సులను జారీ చేయడానికీ, అధికారులను నియమించడానికీ, తొలగించడానిక అధికారాలను కలిగి ఉంటాడు. సైనిక పాలనను విధించవచ్చు. న్యాయాధిపతులను నియమించవచ్చు. తొలగించవచ్చు. ఇంపీరియల్ డైట్ అనుమతితో, చక్రవర్తి

అన్ని చట్టాలనూ చేస్తాడు. డైట్ అనుమతించిన తర్వాత, చట్టం అమలులోకి రావాలంటే, రాజు యొక్క అంగీకారం పొంది, శాసనం జారీ కావాలి, ఈ అంగీకారంకాని, శాసనాన్ని జారీచేయడంగాని, యాంత్రికం కాదు.

## 20.9.2 మంత్రిమండలి, ప్రివీ కౌన్సిల్

1889 రాజ్యాంగం ఏర్పడకముందే ఏర్పడ్డ మంత్రి మండలి, ప్రివీ కౌన్సిల్ అనే రెండు సలహా సంస్థల సహాయంతోనే, చక్రవర్తి తన రాజ్యాంగబద్ధ అధికారాలను వినియోగిస్తాడు. రాజ్యాంగ 4వ ప్రకరణం, ఈ రెండు సంస్థలను గూర్చి చెప్తుంది. ఈ రెండూ, చక్రవర్తి నియామకులలోనే ఉంటాయి. రాజ్యాంగం ప్రకారం, ఇవి చక్రవర్తికే బాధ్యత వహిస్తాయి.

## 20.9.3 పెద్దల సభ (Genro):

రాజ్యాంగబద్ధ సంస్థలైన చక్రవర్తి, మంత్రిమండలి డైట్ మొదలైన వాటితో పాటు, రాజ్యాంగాతిరిక్తమైన భూస్వామ్య యుగాన్ని తలపించే సంస్థ ఒకటి, పెద్దల భస (Genro) రూపంలో ప్రభుత్వ యంత్రాంగానికి చేర్చబడింది. మేజీ పాలనా తుది సంవత్సరాలలో, నూతన జపాన్ నిర్మాణంలో, ఈ వర్గం చాలా ప్రముఖ పాత్ర వహించింది. జపాన్ రాజ్యాంగాన్ని నిర్మించిన ఈటో హిరోభూమి, జపాన్ ఆధునిక సైన్య నిర్మాత యమగాటో ఆరిటోమో, పన్నుల పద్ధతిలో గొప్ప సంస్కర్త ఇనోయీ కోరు, గొప్పయోధుడు ఒయమో ఇవావో, ఒక గొప్ప పెట్టుబడిదారుడు మత్సుకటామసయోషి మొదలైన వాళ్ళు, ఈ వర్గంలో ఉన్నారు. వీరంతా సత్సుమా, చోషు తెగలకు చెందిన సమురాయ్‌కి చెందినవారు. వీరు ఎంతో అధికారాన్ని అనుభవించారు. జెన్రో యుద్ధం, శాంతికి సంబంధించిన ప్రశ్నలనూ, విధానానికి సంబంధించిన అన్ని ప్రధాన విషయాలను చర్చించేది. మంత్రి పదవులలో నియమించవలసిన వ్యక్తుల విషయయంలో, చక్రవర్తికి సలహా యిచ్చేది. అన్ని విషయాలలో నిర్ణయాత్మక పాత్ర దానిదే. ముఖ్యమైన విషయాలలో, కుటుంబంలో వయోధికులను సంప్రదించడమే జపాన్ సాంప్రదాయానికి అనుగుణంగానే ఈ సంస్థ యున్నది.

## 20.9.4 డైట్:

రాజ్యాంగ వ్యవస్థలోని కొత్త అంశం, 'డైట్' అని పులువబడే ప్రతినిధి సభ. దీని అధికారాలు, కర్తవ్యాలు, ఇతర ప్రభుత్వ సంస్థలతో సంబంధాలు మూడువ ప్రకరణలో తెలుపడం జరిగింది. 'డైట్'లో మళ్ళీ రెండు విభాగాలుండేవి. హౌస్ ఆఫ్ పీర్స్ (ఎగువ సభ), రెండవది, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (దిగువ సభ). ఎగువ సభలో పరంపరాగతమైన హక్కుగా సభ్యులైనవారు, తమ వర్గంలో ఎన్నుకోబడినవారు, రాజుచేత నియమింపబడినవారు, ఉంటారు. ఎన్నికైన సభ్యుల కాలపరిమితి. ఏడేండ్లు, రాజు నియమించిన సభ్యులు, జీవితకాలం ఉంటారు. ఈ విధంగా ఎగువ సభ, ఉన్నత వంశాల వారితో నిండివుంది. సాంప్రదాయికతా స్వభావాన్ని కలిగి ఉండేది. ప్రతినిధి సభలో ప్రవేశ పెట్టవలసిన ఆర్థిక శాసనాలు తప్ప తక్కిన అన్నింటి విషయంలో, దీనికి దిగువ సభతో సమానమయిన అధికారాలు, ప్రతిష్ఠ ఉంటాయి. దిగువ సభ అతి ఉదారమైన, లేక తొందరపాటుతో కూడిన నిర్ణయాలు తీసుకోకుండా చూడడమే, ఎగువ సభ ప్రధాన లక్ష్యం.

దిగువ సభ పూర్తిగా ఎన్నికైన సభ్యులతో నిండి ఉంటుంది. దేశమంతటి నుండి ఎన్నికైనవారు ఇందులో సభ్యులు. ప్రారంభంలో 300 సభ్యులుండేవారు. 1925 వరకూ, అభ్యర్థులకూ, ఓటర్లకూ 'పెద్ద ఆస్తి' అర్హత ఉండేది. అందువల్ల, పేద ప్రజానీకం ఎన్నికలలో పాల్గొనలేక పోయేది. అన్ని చట్టాలు విడివిడిగా డైట్ ఎగువ, దిగువ సభలలో బహుళ సంఖ్యాకుల ఆమోదం పొందితేనే, అమలులోకి వస్తాయి. డైట్ సమావేశాల మీద అధికారం చక్రవర్తికుంది. దానిని మామూలు సమా

B R A O U

వేశాలమీద అధికారం చక్రవర్తి కుంది. దానిని మామూలు సమావేశాలకూ ప్రత్యేక సమావేశాలకూ పిలవడానికి, కొంత కాలపరిధికి లోబడి వాయిదా కావడానికీ, చక్రవర్తికి అధికారాలుంటాయి. కాని, ప్రతి సంవత్సరమూ ఒక మూడు నెలలపాటు, డైట్‌ను సమావేశపరచి తీరాలి. సభలో ప్రవేశపెట్టిన విషయాలపై చర్చించి, తన అంగీకారాన్ని గాని, అనంగీకారాన్ని గాని తెల్పడమే, దీని ప్రధాన విధి. ఆర్థిక బిల్లులు తప్ప, తక్కినవి ఏ సభలోనైనా ప్రవేశపెట్టబడవచ్చు.

రాజ్యాంగ పత్రంలో ఆర్థిక విషయాలకు సంబంధించిన భాగం (6వ ప్రకరణం), చాలా బోధనాత్మకమైన, ఆసక్తికరమైన అంశాలతో నిండి ఉంది. డబ్బు వినియోగాధికారం, ప్రతినిధి సభ పరిధి నుండి జాగ్రత్తగా తప్పించబడింది. కాని, బడ్జెట్ ప్రతిపాదనలు అమలులోకి వచ్చేముందే, అది తన ఆమోదాన్ని తెల్పాలి. రాజాంతఃపుర ఖర్చులు, జీతాలు, సైన్యం, నౌకాదళం వంటి ప్రభుత్వ పాలనా శాఖల నిర్ణీత బడ్జెటు, ప్రతినిధి సభ పరిధిలోనికి రావు. బడ్జెట్ తయారుచేయడంలో ఆలస్యమైనా, డైట్ బడ్జెట్‌ను ఆమోదించ నిరాకరించినా, క్రిందటి సంవత్సరం బడ్జెట్‌నే పునరుక్తం చేసే అధికారం ప్రభుత్వానికున్నది. ఈ విధంగా ఖర్చు పెరగకుండా చూడగలిగిన అధికారం ఒక్కటే, డైట్‌కుంది.

### 20.9.5 న్యాయ వ్యవస్థ :

అన్ని ఇతర ఆధునిక రాజ్యాంగాల లాగానే, మేజీ రాజ్యాంగ్ కూడా ప్రజా శాంతిని కాపాడడానికి, పటిష్ఠమైన న్యాయ వ్యవస్థను కలిగి ఉంది. పౌరుల హక్కులూ, బాధ్యతలూ రెండవ ప్రకరణంలో స్పష్టంగా నిర్వచించబడ్డాయి. పౌరహక్కులలో వాక్స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం, సంస్థా (association) స్వాతంత్ర్యం కూడా ఉన్నాయి. ప్రతి పౌరుని హక్కులనూ కాపాడడానికి, తగిన విధంగా ప్రతి పౌరుడూ తన బాధ్యతలను నెరవేర్చేటట్లు చూడడానికీ, న్యాయస్థానాలున్నాయి. చట్టవిరుద్ధంగా ఎవరినీ నిర్బంధించడానికి వీలులేదు. చట్టబద్ధంగా నిర్బంధంలోకి ఎవరికైనా తీసుకుంటే, వారిని చట్టబద్ధంగా నియమితులైన న్యాయాధికారులు, న్యాయసూత్రాలననుసరించి విచారించాలి.

## 20.10 రాజ్యాంగంపై విమర్శ

నూతన రాజ్యాంగం 1890లో మొదటి డైట్ సమావేశంతోపాటు, అమలులోకి వచ్చింది. వెంటనే దానిలోని వైరుధ్యాలు, లోపాలు వెల్లడయ్యాయి. బాధ్యతయుతమైన, ఒడిదుడుకులు లేని ప్రభుత్వం సాధ్యం కాలేదు. మంత్రి మండలిమీద గాని, ప్రభుత్వపాలనా ప్రక్రియ మీదగాని, పూర్తి అధికారం డైట్‌కు లేదు. ప్రభుత్వాన్ని నడపడంలో డైట్‌ను లెక్కచేయకుండా ఉండగల స్థితి మండలికీ లేదు. ఈ రెండు ప్రభుత్వ సంస్థలకూ మధ్య సంఘర్షణ, వైరుధ్యమూ ఉన్నాయి. వాటి నిర్మాణమూ, ఆశయాలూ కూడా, భిన్నంగానే ఉన్నాయి. ప్రతినిధి సభ పార్టీల అధీనంలో ఉండగా, మంత్రి మండలి తెగలనాయకుల అధీనంలో ఉంది. మంత్రి మండలి మతం, తత్వశాస్త్రం, రాజకీయాలూ అన్నీ ఒకటిగా, అవిభాజ్యంగా ఏ జపాన్ సాంప్రదాయక విలువల క్రింద ఉన్నాయో వాటి పక్షాన నిలబడితే, డైట్ పాశ్చాత్య ఉదారవాద పక్షాన మొగ్గుచూపింది. ఆర్థిక వ్యవస్థను డైట్ అధికార పరిధిలో లేకుండా చేయడంవల్ల, అది దాన్ని నిరోధించగలిగిందే తప్ప, పాలనాయంత్రాంగాన్ని నియంత్రించలేకపోయింది. మరొక వైపున,డైట్ వ్యతిరేకను,సహాయ నిరాకరణను, ముఖ్యంగా బడ్జెట్ ఆమోద విషయంలో అధిగమించేందుకు, మంత్రి మండలి తరచుగా డైట్‌ను రద్దు చేయడమూ, ప్రభుత్వానికి అనుకూలురైన ప్రతినిధుల ఎన్నికలకోసంప్రజలపై తమ పలుకుబడిని వినియోగించడమూ, చేయవలసివచ్చింది. ఈ పద్ధతికూడా ఫలవంతం కాకపోవడంతో, 1889 రాజ్యాంగ నిర్మాత, 1892లో ప్రధాన మంత్రి అయిన ఈటో, రాజకీయ పక్షాలను ప్రభుత్వానికి మద్దతుగా త్రిప్పుకొనేందుకు, 1894-95లో సమర్థనీయం కాదని విదేశీ యుద్ధాన్ని వేగవంతం చేశాడు.

ప్రభుత్వ ధనాగారం మీద అధికారం ద్వారా, సైన్యం, నౌకాదళాల మీద నెరపగలిగిన అధికార పరధి

విషయంలో కూడా, మంత్రి మండలి, డైట్‌ల అధికారాల విషయంలో, మేజీ రాజ్యాంగం వైరుధ్యాలతోనూ, సందిగ్ధతలతోనూ కూడిఉంది. చక్రవర్తి సర్వసైన్యాధిపతిగా మంత్రి మండలి సలహాలనే కాక, సైన్యానికి సంబంధించిన మంత్రుల, సైన్య, నౌకాదళాధిపతుల సలహాలను కూడా తీసుకొంటూ ఉండేవాడు.

పాశ్చాత్య భావాలను జీర్ణించుకోకుండా, కేవలం పాశ్చాత్య వ్యవస్థలను స్వీకరించడం, జపాన్ రాజకీయ వ్యవస్థ అనారోగ్యకరంగా తయారవడానికి కారణమైంది. ఈ సమన్వయరాహిత్యమే, 20వ శతాబ్దం మూడో దశకంలో, సైనిక ప్రాబల్యం రూపంలో స్పష్టంగా వ్యక్తమైంది.

## 20.11 రాజ్యాంగ ప్రాముఖ్యత

1889 రాజ్యాంగ అమలుతో, ప్రపంచంలోని రాజ్యాంగబద్ధ రాజ్యాలలో జపాన్ ఒకటైంది. ఎన్ని లోపాలున్నప్పటికీ, వాస్తవంగా ఇది పార్లమెంటరీ ప్రభుత్వంగా కొనసాగిందనే చెప్పాలి. ఐరోపాలోని రాజ్యాలకు, భూస్వామ్య వ్యవస్థను, నిరంకుశ పాలనను అంతంచేసి, ప్రజాస్వామ్యంవైపు, రాజ్యాంగం వైపు నడవడానికి కొన్ని శతాబ్దాలు పట్టింది. దానిని జపాన్, పాతికేళ్ళలో సాధించింది.

జపాన్ రాజ్యాంగం, అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ రాజ్యాంగాలంత ప్రజాస్వామికం కానప్పటికీ, జర్మనీ, ఆస్ట్రియా, స్పెయిన్‌ల రాజ్యాంగాలకన్నా ప్రజాస్వామికమైనదేనన్న విషయాన్ని గమనించాలి. ఆ కాలంలో, రష్యా, టర్కీలకు రాజ్యాంగాలే లేవు. మనకు బాగా పరిచయమైన పద్ధతిలో, మంత్రి మండలి డైట్ దిగువసభకు మాత్రమే ప్రత్యక్షంగా బాధ్యతవహించే ఏకైక కార్యవర్గం కాకపోయినప్పటికీ, చక్రవర్తి దృక్పథం మీదా, అతని సలహాదారులమీదా ఆధారపడిందే కొబట్టి. ఆ మార్గంలో పురోగమించే అవకాశం దానికున్నది. పై రాజ్యాంగ ఉద్యమాన్ని బట్టిచూస్తే, జపాన్‌లో ప్రజాస్వామ్యం "బలుపే కాని వాపు కాద"ని తెలుస్తుంది (ఒకకురా కకూజీ).

ఈ విధంగా జపాన్‌లో రాజరిక పునరుద్ధరణ, ఆదేశ చరిత్రలోనూ, అభివృద్ధిపథంలోను, ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచిందని చెప్పవచ్చు. ఆధునికీకరణ, పాశ్చాత్యీకరణలవైపు దృఢమైన, నిశ్చయాత్మకమైన కృషి మొదలైంది. అదే సమయంలో, మేధో, సాంస్కృతిక ప్రాతిపదికను జపాన్‌దిగానే ఉంచడమూ, క్రొత్త, ఆధునిక జపాన్ నిర్మాణానికి మేజీ చక్రవర్తినే మూలంగానూ, కేంద్రగానూ ఉంచడమూ జరిగింది. భూస్వామ్యం రద్దు, 1889 రాజ్యాంగ అమలు, జపాన్ సాంఘిక, ఆర్థిక, రాజ్యాంగ రంగాలలో పటిష్ఠంచేసి, పాశ్చాత్య, ఐరోపా దేశాలతో సమాన స్థానాన్ని పొందడానికి అర్హంగా చేశాయి.

BRAOU

## 11. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. మేజీ రాజ్యాంగానికి ఎప్పుడైనా సవరణ జరిగిందా?
2. 1889వ రాజ్యాంగం ప్రాముఖ్యత ఎట్టిది?

## 20.12 సంగ్రహంగా

1. టోకుగావా షోగునేట్ 1867లో తన అధికారాన్ని కోల్పోయింది. ముత్సుహిటో, అప్పటివరకు అజ్ఞాతదశలో ఉండి, సర్వాధికారాలతో చక్రవర్తిగా పునరుద్ధరించబడ్డాడు. ఈ మేజి విప్లవం, జపాన్ దేశ చరిత్రలో నూతన యుగాన్ని ఆరంభించింది. (మేజి అనగా పరిపాలించే చక్రవర్తి పేరు) ఈ పునరుద్ధరణ జపాన్‌లోని విప్లవాత్మకమైన మార్పులను తెచ్చింది. అందువల్ల దీన్ని విప్లవం అని కూడా అన్నారు.

2. పునరుద్ధరణ ఫలితంగా దేశంలో శక్తివంతమైన ప్రభుత్వమేర్పడింది.

3. 1871, చక్రవర్తి రాజశాసనం ద్వారా, జపాన్‌లో భూస్వామ్యాన్ని అంతం చేయడం జరిగింది.

4. 1889లో రాజ్యాంగ బద్ధ రాజరికం ఏర్పడాలనే ఒక బలమైన ఉద్యమం ఆరంభమైంది. దీని ఫలితంగా మేజీ రాజ్యాంగం, ప్రష్యా రాజ్యాంగం పద్ధతిలో రూపొందించడం జరిగింది.

5. ఈ రాజ్యాంగం ద్వారా చక్రవర్తి సర్వాధికారాలకు కేంద్రంగా ఏర్పడ్డాడు. ఈ అధికారాలన్నీ మంత్రి మండలి, ప్రివి కౌన్సిల్ ద్వారా ఉపయోగించడం జరిగింది.

6. ఈ రాజ్యాంగం ద్వారా ద్విసభాశాసన సభ, (1) ప్రభువుల సభ, (House of Peers), మరియు (2) ప్రతినిధుల సభలు ఏర్పడ్డాయి.

7. మేజీ రాజ్యాంగం, ప్రభువర్గపాలనా అప్రజాస్వామిక లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ, దేశంలో మొదటిసారిగా పార్లమెంటరీ తరహా పరిపాలనను ఏర్పాటు చేసింది.

## 20.13 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

1. మేజీ పునరుద్ధరణ ఒక విప్లవం - దీని ప్రభావంవల్ల అనేక అంతరంగిక వైదేశిక విధానాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

2. 'భూస్వామ్య' రద్దువల్ల, రైతులు తమ భూములకు యజమానులైనారు. కాని అధికమైన పన్నులు చెల్లించలేక వారిలో చాలా మంది తమ భూములను అమ్ముకొని, కర్మాగారాల్లో కూలీలుగా చేరారు.

II. 1 లేదు. మేజీ రాజ్యాంగానికి ఎప్పుడు సవరణలు జరుగలేదు.

2.1889 రాజ్యాంగం ప్రధాన్యత ఎట్టిదనగా అది జపాన్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రారంభించింది.

## 20.14 పరీక్ష - నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. భూస్వామ్య వ్యవస్థ రద్దు అనేది, మేజీ పునఃస్థాపనా నంతరం ఎలా తీసుకురాబడిందో వివరించండి.
2. భూస్వామ్య వ్యవస్థరద్దువల్ల కలిగిన ఫలితాలెట్టివి?
3. ఉద్యోగస్వామ్యం (bureaucracy) లోని విభజనను, దాని ప్రభావాలను తెలుపుము.
4. మేజీ కాలంలో రాజ్యాంగోద్యమం ఎలా ప్రారంభమైంది?
5. 1889 రాజ్యాంగంలోని ప్రధానాంశాలను సంక్షిప్తంగా వర్ణించండి.
6. 1889 మేజీ రాజ్యాంగంలో పొందుపరచిన డైట్ అధికారాలను, విధులను గూర్చి విమర్శనాత్మక పరిశీలన చేయండి.
7. 1889 రాజ్యాంగంలోని అంశాలపై విమర్శనిమ్ము

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. మేజీ పునఃస్థాపనా స్వభావాన్ని వివరించండి.
2. పునఃస్థాపనా ప్రాధాన్యత ఎట్టిది?

BRAOU

3. పునఃస్థాపన తర్వాత సాధించబడిన పాలనా పునర్వ్యవస్థీకరణము వర్ణించుము.

4. 1889 రాజ్యాంగం ఎలా స్థాపించబడిందో తెలుపండి.

5. 1889 రాజ్యాంగంలో చక్రవర్తి హోదా, అధికారాలెట్టివి?

6. 1889 రాజ్యాంగ ప్రాధాన్యత పరిగణించుము.

7. మేజీ పునఃస్థాపనానంతర కాలంలోని ఆధునికీకరణ లక్షణాలను వివరించండి.

## 20.15 ఉపయుక్త గ్రంథాలు


1. Beasley. W.G. : *The Modern History of Japan*
2. Brown. A.J. : *Japan in the World of Today*
3. Brown. A.J. : *Nationalism in Japan*
4. Clyde, P.H. Beers : *The Far East*
5. David, M.D. : *History of Modern Japan*
6. Latourette, K.S. : *The History of Japan*
7. Leonard Jonathan Noaton : *Early Japan*


— వి.ఆర్.కె. రెడ్డి.

BRAOU

# భాగం 21 : మేజియుగంలో, సాంఘిక, ఆర్థిక, సైనిక ప్రగతి


21.0 లక్ష్యాలు.
21.2 పరిచయం
21.2 ఆధునీకరణ లక్షణాలు
21.3 విద్యాపునర్వ్యవస్థీకరణ
21.4 సైన్య ఆధునీకరణ
21.5 నౌకాదళాభివృద్ధి
21.6 రైల్వేలను ప్రవేశపెట్టుట
21.7 తొలి తపాలా వ్యవస్థ ఏర్పాటు
21.8 పారిశ్రామిక ప్రగతి
21.9 కరెన్సి సంస్కరణ
21.10 బ్యాంకుల స్థాపన
21.11 వ్యవసాయక సంస్కరణలు
21.12 సంగ్రహంగా
21.13 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
21.14 పరీక్ష నమూనా ప్రశ్నలు
21.15 ఉపయుక్త గ్రంథాలు


## 21.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. 1869 నుండి 1895 వరకు జపాన్ సాధించిన సాంఘిక, ఆర్థిక, సైనిక ప్రగతిని విమర్శనాత్మకంగా చర్చించగలగాలి.

2. 1868-1895 వరకు జపాన్‌లో జరిగిన, విద్యా, సైనిక, ఆర్థిక సంస్కరణలను విశ్లేషించగలగాలి.

## 21.1 పరిచయం

మేజీ విప్లవం తర్వాత జపాన్ ఆధునీకరణకై అనేక సంస్కరణలు జరిగాయి. విద్యావిధానం, సైనిక, నౌకాదళ వ్యవస్థ మరియు ఆర్థిక పరంగా 1868 నుండి 1895 వరకు, ఆధునీకరణ సాధించింది. అనగా 25 సంవత్సరాల్లో ఆధునీకరణకై చేసిన సంస్కరణలను, ఈ పాఠంలో చర్చించడం జరిగింది.

## 21.2 ఆధునీకరణ లక్షణాలు

రాజరిక వ్యవస్థ పునరుద్ధరణ తరువాతి దశాబ్దాలలో, రాజకీయ, దౌత్యపరమైన ప్రగతిలో, సాంఘిక, ఆర్థిక, సైనికరంగాలలో మార్పులు తులతూగుతాయి. వాస్తవానికి ఆర్థికరంగంలో వచ్చిన మార్పులు,



BRAOU

కేవలం పునర్వ్యవస్థీకరణగా గాక, పూర్తి పరిణామానికి ప్రారంభంగా కనపడతాయి. పాశ్చాత్య భౌతిక, వైజ్ఞానిక నాగరికతను తెలివిగా అనుసరించడం ద్వారా, పాతికేళ్ళ స్వల్ప వ్యవధిలో 1868-94) అద్భుతమైన ఆధునీకరణ సాధించబడింది. శరవేగంగా జరిగిన ఈ ఆధునీకరణ, అంతర్జాతీయ సమాజంలో జపాన్‌కు గౌరవ స్థానాన్ని కలిగించింది. హేజెన్ చెప్పినట్లు. "19వ శతాబ్ద చివరి పాదంలో తూర్పున జపాన్ ఒక అత్యంత శక్తివంతమైన రాజ్యాంగా ఆవిర్భవించడమనేది, అంతర్జాతీయ రాజకీయాలు స్థితినే చాలా మార్చివేసింది.

ప్రధానమైన మార్పులను గురించి ఆలోచించేముందు, ఆధునీకరణ ప్రయత్నాలలో కొన్ని ప్రధాన లక్షణాలను గురించి తెలుసుకోవడమవసరం, ముందుగా దేశ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం తీసికొన్న చొరవను మనం గుర్తించాలి. లేనిచో, జరిగిన దానిపట్ల తప్పుడు అభిప్రాయం కలిగే అవకాశం ఉంది. తర్వాత, మార్పులు ఒక క్రమపద్ధతిలో, ఐచ్ఛికంగా వచ్చినవని గుర్తించాలి. విద్యా, ఆర్థిక, సైనిక పునర్వ్యవస్థీకరణ, బాగా ఆలోచించిన తర్వాత అద్భుతమైన రీతిలో అమలుపరచబడింది. ఆ తర్వాత, జపాన్ అవసరాలకు ప్రభుత్వం తాను అవగాహన చేసుకొన్న పద్ధతిలో, వ్యక్తి, వర్గ ప్రయోజనాలకంటే ఎంత ప్రాధాన్యత నిచ్చిందనేది పరిశీలిస్తే, చాలా ఆసక్తికరంగా ఉంటుంది. విద్య, పత్రికలమీద ప్రభుత్వం అదుపు సాధారణ సైనిక సేవ, బ్యాంకుల ఏర్పాటు నిర్ణీతమైన అధిక భూమి పన్నును ప్రవేశపెట్టడం మొదలైనవి, ఈ అశాన్ని సూచించే చర్యలు.

## 21.3 విద్యా పునర్వ్యవస్థీకరణ

ఆధునిక జపాన్ ఆసక్తి, ఇతర రంగాలతో కంటే విద్యారంగంలో స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. చార్టర్ ప్రతినలో చేయబడిన ప్రకటన ననుసరించి, విజ్ఞానం ఏ వైపునున్నా స్వీకరించడానికి, జపాన్ నూతన విద్యావిధానం తీవ్రంగా కృషి చేసింది, భూస్వామ్య వ్యవస్థ ఫలితంగా ఏర్పడ్డ అజ్ఞానం, అవిద్య, మూఢ విశ్వాసాలు దేశాభివృద్ధికి పెద్ద అవరోధాలుగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని నిర్మూలించడానికి "ప్రజలంతా, ఉన్నతవర్గానికి చెందినవారైనా నిమ్నవర్గానికి చెందినవారైనా, స్త్రీలైనా, పురుషులైనా విద్యావంతులు కావలసిందేనని, మొత్తం సామ్రాజ్యంలో ఒక కుటుంబంగానీ, ఒక వ్యక్తిగానీ అజ్ఞానంగానూ, విద్యారహితంగానూ ఉండరాదని" 1872లో చట్టబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వ విద్యాశాఖ ప్రకటించింది. 1872లోనే జపాన్ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అవలంభించి, పబ్లిక్ పాఠశాలల నేర్పాటు చేసింది. బాల, బాలికలందరు తమతమ ఆరో ఏటనే నాలుగేండ్లపాటు బడికి వెళ్ళాలని నిర్దేశించబడింది. (తరువాత దీనిని ఆరేండ్లకు పెంచారు.) ఈ కాలంలో అభివృద్ధికి, మానసిక శిక్షణకూ ప్రాధాన్యమిస్తూ,సాధారణ ప్రాథమికవిద్యలను బోధించేవారు. ప్రాథమిక ఉన్నతవిద్యాలయాలలో విద్యార్థులకు చక్రవర్తి యెడల విధేయతనూ, దేశంపట్ల భక్తిశ్రద్ధనూ పెంపొందించేవారు. విద్యా ప్రణాళికకు అమెరికా పద్ధతి ఆదర్శంకాగా, విద్యా పునర్వ్యవస్థీకరణకు ఫ్రెంచి పద్ధతి ఆదర్శమైనది. జపాన్ మొత్తం 8 విశ్వవిద్యాలయ జిల్లాలగానూ, ఒక్కొక్క విశ్వవవిద్యాలయ జిల్లా 32 సెకండరీ పాఠశాల జిల్లాలుగాను, ఒక్కొక్క సెకండరీ • పాఠశాల జిల్లా 210 ప్రాథమిక పాఠశాల జిల్లాలుగాను విభజింపబడింది.

ప్రాథమిక విద్యాకాలం మొత్తం ఎనిమిది సంవత్సరాలు సెకండరీ మాధ్యమిక విద్య, అంతటితో విద్యాభ్యాసం ముగించేవారికి ప్రత్యేక శిక్షణను ఇవ్వడానికి, విద్యార్థులను విస్వవిద్యాలయ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడానికి, ఉద్దేశించబడింది. ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన బహుసంఖ్యాక ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు స్థాపించబడ్డాయి. ఇంకా, అవసరాన్నిబట్టి, వాణిజ్య విద్యాసంస్థలవంటి అనేక ప్రత్యేక పాఠశాలలు నడుపబడ్డాయి. ఆంగ్లభాషను నిర్బంధ విదేశీ భాషగా ప్రవేశపెట్టడం, జపాన్‌ను పశ్చిమ దేశాలకు దగ్గరగా తెచ్చింది. వృత్తి విద్యలకు ప్రాధాన్యత నిచ్చే జర్మన్ విధానాన్ని కూడా, జపాన్ అవలంభించింది.

BRAOU

## 21.3.1 స్త్రీ విద్య

ఆధునిక జపాన్ ప్రగతిలో స్త్రీ విద్య ఒక మౌలికాంశం. వ్యక్తిత్వంలేక,పురుషులకు బానిసలుగా ఉండే భూస్వామ్య వ్యవస్థ స్వభావాన్నుండి, జపాన్ స్త్రీ స్వేచ్ఛకు ఇవి దారి తీసింది. జపాన్‌లో ఆధునిక స్త్రీ విద్యా ప్రారంభానికి క్రైస్తవ మిషనరీలే కారణమని చెప్పవచ్చు. 1870లో యోకొహామాలో 'ఫెరిస్ సెమినరీ' అనే మొదటి బాలికల మిషన్ పాఠశాల స్థాపించబడింది. మేజీ పాలనాకాలం మొదటి 20 ఏళ్ళలో, స్త్రీ విద్యాభివృద్ధికోసం విదేశీ మిషనరీలు 43 పాఠశాలలను స్థాపించారు. గృహిణులుగా స్త్రీల లక్షణాలను కొంత ప్రాధాన్యమివ్వడం తప్ప, ప్రాథమిక సంవత్సరాలలో దీనికి ప్రాధాన్యం పెరిగి, మేధో శిక్షణ రెండవ స్థానానికి చేరుకొన్నది. 1902 వరకూ, స్త్రీలకు విశ్వ విద్యాలయ శిక్షణా విషయంలో ప్రభుత్వం ఎటువంటి ఏర్పాటూ చేయలేదు. అయినా ప్రారంభం నుండీ- అంటే 1872 నుండీ - పబ్లిక్ పాఠశాలా వ్యవస్థలో స్త్రీలలో కలిగించిన అవకాశం. స్త్రీ విషయంలో మారుతున్న దృక్పథానికి సూచనగా గుర్తించవచ్చు. త్సుదెమెకో వంటి కొందరు బాలికలు, విదేశాలకు వెళ్ళి, స్త్రీ విద్యారంగంలో విశేషంగా కృషిచేశారు.

ఈ విధంగా నూతన యుగంలో ప్రజావిద్య పూర్తిగా ఆధునీకరించబడి పునర్వ్యవస్థీకరించబడుటమనేది గుర్తించదగినది. సంగీతం, వైద్యం, పత్రికారచన, ఇంజనీరింగ్ నుండి, మానవ, సామాజిక, జీవశాస్త్రాల వరకూ, విద్యాభ్యాసానికీ, బోధనకూ మౌలికాంశాలయ్యాయి. ఐరోపా, అమెరికాల నుండి అత్యంతాధునికమైన వ్యవస్థ, భావ వృత్తిపరమైన మెలకువలను అరువు తీసుకొంటూనే, జపాన్ వాటికి ప్రాతీయమైన మేధస్సును జోడించింది. ఈ నూతన విద్యావిధానంలో, కొన్ని లోపాలున్నప్పటికీ, ఇది దృఢమైనదీ, స్థిరమైనదీ కూడా. ఇది జపాన్‌ను సాంకేతికంగా అభివృద్ధి చెందిన చాలా పశ్చిమ దేశాలకంటే, ముందుంచింది. అసాధారణమైన శీఘ్ర ఆర్థిక పురోగతికి ఇది కొంత కారణమే. విద్యా కార్యక్రమంలో భాగమైన పత్రికారంగం. పూర్తిగా ప్రభుత్వ అదుపు ఉండేది పత్రికల నిలుపుదల, సంపాదకులకు జరిమానాలు, జైలు శిక్షలు, మొదలైన శిక్షలు ఎన్నో ఉండేవి. అయినా, దినపత్రికల సంఖ్య పెరిగింది. రాజకీయ స్వభావంలేని పత్రికలు, తేలిగ్గా స్థిరపడ్డా అన్ని రకాల ఆసక్తికరమైన విషయాలు, వీటిలో చోటు చేసుకున్నాయి. చివరకు ఓ జపనీయ "లేడీస్ హోమ్ జర్నల్" కూడా వెలువడింది.

## 21.4 సైన్య ఆధునీకరణ

చైనాలోని సంఘటనలు, పాశ్చాత్య సైనిక శక్తి ముందు 1853, 1863-64లలో వెల్లడైన జపాన్ సైనిక బలహీనతలనేవి పునరుద్ధరణ నాయకులు ఆధునిక సైనిక వ్యవస్థ అవసరాన్ని, ప్రాధాన్యతను, గుర్తించేటట్లు చేశాయి. అందుకు, పాశ్చాత్య పద్ధతిలో తమ సైన్యాన్ని, నౌకాదళాన్ని ఆధునీకరించాలని వారు నిశ్చయించారు. వివిధ డైమ్యోల క్రింద చిందరవందరగా ఉన్న సైన్యాన్ని ఏకీకరించడానికి మొదటి చర్యగా, 1869 ఎండాకాలంలో సైనిక వ్యవహారాలశాఖ నొకదానిని ఏర్పాటు చేశారు. సాధారణ సర్వీసును ప్రవేశపెట్టారు. 1879లో సైన్యం జాతీయం చేయబడింది. 21 సంవత్సరాలకు పైబడిన సమర్థులైన పురుషులంతా, నిర్బంధ సైనిక సర్వీస్‌లో మూడేండ్లు పని చేయాలని నిర్ణయించబడింది. ఆ తర్వాత నాలుగేళ్ళు రిజర్వ్‌స్‌లో ఉండాలి. ఆ పిమ్మట, నలభయ్యోఏడు వరకూ జాతీయ సైన్యంలో ఉండాలి. సైనిక పరంగా జపాన్‌ను 6 జిల్లాలుగా విభజించారు. ఎన్నో సైనిక పాఠశాలలు తెరవబడ్డాయి.

భూస్వామ్యవాద, వర్గ భావాలనూ తొలగించివేస్తూ, సాధారణ సైనిక సర్వీస్‌ను ప్రవేశపెట్టడమేగాక, ప్రభుత్వం సైన్యానికి ఆధునిక ఆయుధాలను సమకూర్చింది. 1885 వరకు ఫ్రెంచి వారి క్రింద, తర్వాత జర్మన్ల క్రింద శిక్షణ నిప్పించింది. 1878లో జర్మన్ పద్ధతిలో, జనరల్ స్టాఫ్



BRAOU

వర్గాలుగా విడిపోయారు. జాతీయ ఐక్యతను పటిష్టం చేయడానికి, సైనికాధికారులనే ఒక వర్గం యుద్ధ, సామ్రాజ్య విస్తరణ విధానాన్ని ప్రచారం చేసింది. అంతరంగికంగా, వీరు ప్రగతి నిరోధక శక్తులు భూస్వామ్య విధానం రద్దు, వీరికి నచ్చలేదు. సాంఘిక సంస్కరణమీద ఆసక్తి లేదు. పాశ్చాత్య భావాల విషయంలో నిరాసక్తులు. ఈ వర్గానికి, సయ్‌గో, గోటో, సాయేగిమా, ఈటోలు నాయకులు. రెండో వర్గం. పౌర అధికారుల వర్గం. సంస్కరణకు, పునర్నిర్మాణానికి, చట్టాల సూత్రీకరణకు, పారిశ్రామిక, వైజ్ఞానికాభివృద్ధికి వీరు అనుకూలురు. పాశ్చాత్య వైజ్ఞానిక సాంకేతిక రంగాలను అనుసరించి, ఆధునిక జపాన్ అభివృద్ధికి గట్టి పునాదులు వేయడానికి కంకణం కట్టుకొన్నది. నూతన ప్రభుత్వానికి పట్టుగొమ్మ అయి, ఆ నావను క్లిష్టమైన సమస్యలనుండి ప్రారంభ కాలంలో క్షేమంగా నడపించిన ఈ వర్గానికి, కిడో, ఒకుబోలు, తర్వాత మొదటి వర్గం నుండి చీలివచ్చిన ఈటో, నాయకులు.

అభిప్రాయాలు, పద్ధతులు పూర్తిగా భిన్నంగా ఉండడంచేత, ఈ రెండు వర్గాలు మధ్య సంఘర్షణ సహజమే. 1871లో లూ-ఛూ ద్వీపాలకు చెందిన వాళ్ళు, నౌకలు భగ్నమై, దక్షిణ ఫార్మోజా తీరాన్ని చేరుకున్నప్పుడు, అక్కడి క్రూరులు వారిని చంపివేశారు. ఈ హత్యలకు చైనా, కొరియాలు కారణమని విశ్వసించడంవల్ల వారిపై యుద్ధం ప్రకటించాలని సైనిక వర్గం ప్రోత్సహించింది. శాంతి కావాలని కోరే రెండో వర్గం, యుద్ధాన్ని ఆపగలిగినా మొదటివర్గంతో కలిసి పనిచేయవలసి వచ్చింది. ఫార్మోజా మీద ప్రతీకారంగా, సైనిక చర్యకు అంగీకరించవలసి వచ్చింది. 1875లో మరొక సమస్య తలెత్తింది. కొరియా జలాలో సర్వేలు చేస్తున్న జపాన్ యుద్ధనౌక మీద, ఒక కొరియాకోట కాల్పులు చేసింది. ముత్సుహిటో సింహాసనం ఎక్కిన తర్వాత, జపాన్‌తో కూటమి నిరాకరించినందుకు, కొరియా మీద అప్పటికే సైనికవాదులకు కన్నెర్రగా ఉంది. కొరియా ప్రభుత్వం స్నేహ, వ్యాపార ఒడంబడికను కుదుర్చుకోడానికి అంగీకరించడంవల్లనే ఈ యుద్ధ ప్రమాదం తప్పిందది.

## 20.7 రాజ్యాంగ ఉద్యమం ప్రారంభం

పునరుద్ధరణ తర్వాత 20 సంవత్సరాలలో, మధ్యయుగ, భూస్వామ్య జపాన్ క్రమంగా మానసికంగానూ, వ్యవసాయపరంగానూ, రాజ్యాంగపరమైన మార్పులకు స్థిరపడింది. జపాన్ అధికారవర్గంలో ఒక తీవ్రవాద ముఠా ఏర్పడడమే, ఈ దశలో ప్రారంభానికి హేతువయింది. ఈ వర్గం, తక్కిన రెండు వర్గాలకంటే లక్ష్యాలలోనూ, ఆలోచనా విధానంలోనూ, చాలా భిన్నమైనది. అధికార ముఠాలను వ్యతిరేకించడమేగాక, ప్రజలచేత ఎన్నుకోబడ్డ డైట్ (పార్లమెంట్) అన్న సభ ఉండాలని, దానికి మంత్రులు బాధ్యత వహించాలనీ, వీరు భావించారు. అహింసావాదాన్ని సమర్థించే ఐరోపాలోని ఇతర తీవ్రవాద పక్షాలవలె కాక, జపాన్ తీవ్రవాదులు రాజ్య విస్తరణ వాదాన్ని అంగీకరిస్తూ, తమ జనాదరణకు పెంచుకొనే ప్రయత్నంచేశారు. ఈ ఇద్దరు నాయకులూ, ప్రతిభావంతులూ చొరవ గలిగినవారు.

రాజ్యాంగ ఉద్యమానికి అనేక ఇతర సాధనాలూ, చర్యలూ, తోడ్పడ్డాయి. 1874లో రాజకీయ సమస్యలను అధ్యయనం చేయడానికి ఇటగాకి ఒక సంస్థను నడిపాడు. ఆ తర్వాత వెంటనే ఇటగాకి, అతని అనుచరులు ఒక ప్రతినిధి సభ ఏర్పాటును కోరుతూ చక్రవర్తికి ఒక విన్నపాన్ని సమర్పించారు. ప్రాతినిధ్య ప్రభుత్వం కావాలనే వాంఛ, ఈ ఆందోళన కొనసాగడానికీ, దాని ప్రాధాన్యం పెరగడానికి కారణమైంది. 1882 నాటికల్లా, ఈ రాజ్యాంగ ఉద్యమం మూడు పార్టీలను వెలుగులోకి తెచ్చింది: 1) ఫ్రెంచి పద్ధతిన ప్రజా ప్రభుత్వాన్ని ప్రచారంచేసే ఇటగాకి నాయకత్వంలోని జయుటో లేక ఉదారవాద పార్టీ. 2) 1891లో తాను రాజీమానా చేసేవరకూ, ఆర్థిక మంత్రిగా ఉన్న కౌంట్ ఒకుమా నాయకత్వంలోని రిక్కెన్ కైషింటో లేక ప్రగతిశీల పార్టీల ఇంగ్లాండ్ పద్ధతిలో పరిమితమైన రాజ్యాంగబద్ధ ప్రభుత్వాన్ని ప్రచారం చేసింది. 3) రిక్కెన్ తైసీటో లేక రాజ్యాంగ సామ్రాజ్య పాలనాపార్టీ దీని నాయకుడు, ప్రసిద్ధుడైన కౌంట్ ఈటో; మేజీ జపాన్‌లో ప్రసిద్ధ రాజకీయవేత్త ఈ పార్టీ ప్రష్యన్ రాజ్యాంగ పద్ధతిలో చక్రవర్తి అధికారాలను ఏ విధంగానూ బలహీన పరచని రాజ్యాంగాన్ని కోరుకుంది. మూడో పార్టీకే అంతిమ విజయం లభించింది. చక్రవర్తి, ప్రజల ఇరువురి

ఆదరణను పొందింది. ఇది 1890 వరకూ మేజీ ప్రభుత్వాన్ని నడపిన "అభివృద్ధి-అదుపు"ల విధానానికి అనుకూలంగా ఉంది.

## 20.8 1889 రాజ్యాంగ స్థాపన

తదనుగుణంగా, కిడో, ఒకుటోల తర్వాత ప్రభుత్వంలో నిజమైన నిర్దేశాత్మక శక్తిగా ఏర్పడిన ఈటోను పాశ్చాత్య రాజ్యాంగ వ్యవస్థలను అధ్యయనం చేయడంకోసం, 1882లో విదేశాలకు పంపించాడు. చక్రవర్తి అధికారాలను, ప్రతిష్ఠను రక్షించడానికి అధికారాన్ని పునరుద్ధరణ విదేయుల హస్తంలోనే ఉంచడానికి, ప్రజల ప్రతినిధి సభ కోర్కెను పూరించడానికి, ముందే నిర్ణయించుకొని ఉన్నాడు కాబట్టి. ఈటో ప్రష్యన్ పద్ధతి రాజ్యాంగాన్నే ఎన్నుకొన్నారు. 1883లో ఆయన విదేశాలనుండి తిరిగిరాగానే, ఆయన ఆధ్వర్యంలో 'అత్యంత రహస్యం'గా రాజ్యాంగాన్ని నిర్మించడానికి, ఒక బ్యూరోను ఏర్పాటు చేశారు. రాజ్యాంగ నిర్మాణ కార్యక్రమం చాలావరకు పూర్తయిన తరువాత 1888లో ప్రభుత్వ యంత్రాంగంలో భాగంగా ఒక ప్రీవీ కౌన్సిల్‌ను ఏర్పరిచారు. ఈటో దానికి అధ్యక్షుడయ్యాడు. ప్రీవీ కౌన్సిల్ రాజ్యాంగాన్ని పరిశీలించడం ప్రారంభించింది. ప్రీవీ కౌన్సిల్ దీన్ని అంగీకరించిం తర్వాత, 1889లో చక్రవర్తి శాసనాన్ని జారీచేశాడు. రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వ ఏర్పాటుకు, ఇతర అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగింది. 1884లో 5 ఆర్డర్లను, 500 పేటెంట్లనూ ఏర్పరచడం ద్వారా, ఉన్నత వర్గాన్ని (Nobility) పునర్నిర్మించడం జరిగింది. 1885లో, పునరుద్ధరణ కాలంనుండీ ప్రభుత్వ యంత్రాంగంగా ఉన్న రాజ్యసభ (Council of State) స్థానంలో మంత్రివర్గాన్ని నియమించడం ద్వారా, ప్రభుత్వ వ్యవస్థను పునర్నిర్మించారు.

## 20.9 రాజ్యాంగ అంశాలు

రాజ్యాంగ సవరణా ప్రక్రియ:- 1889 ఫిబ్రవరి, 11వ తేదీ ముత్సుహిటో చక్రవర్తి ఒక అధికారోత్సవంలో, ప్రజలకు రాచకానుకగా రాజ్యాంగాన్ని బహూకరించాడు. రాజ్యాంగం చక్రవర్తి కానుక కాబట్టి, రాజశాసనం ద్వారా మాత్రమే డైట్ (పార్లమెంట్) దాన్ని సవరించగలదు. వాస్తవానికి 1945 వరకూ ఈ రాజ్యాంగ్‌లో ఎటువంటి సవరణా జరుగలేదు. తరువాతి చక్రవర్తులెవ్వరూ కూడా సవరణలతో రాజ్యాంగ పవిత్రతను భంగం చేయడాన్ని, ఉచితంగా భావించలేదు. పైగా, రాజరిక వారసత్వాన్ని నిర్ణయించే రాజగృహచట్టం (Imperial House Law), డైట్ అధికార పరిధిలోకి ఎప్పుడూ రాలేదు. రాజకుటుంబ మండలి, ప్రీవీ కౌన్సిళ్ళ సలహామీద, చక్రవర్తి మాత్రమే దాన్ని సవరించగలుగుతాడు. చట్టాల, ప్రభుత్వ చర్యల రాజ్యాంగ బద్ధతపై తీర్పునిచ్చే అధికారాన్ని కూడా, సుప్రీంకోర్టు కివ్వకుండా, ప్రీవీ కౌన్సిల్‌కు ఇచ్చారు.

చక్రవర్తి అధికారాలు, స్థానం:- చక్రవర్తి సర్వాధికారాలకూ మూలం, ప్రజలకు అన్ని మేళ్ళూ చేసే దాత అని భావించే పునరుద్ధరణ భావాలు, నిజమైన అధికారాన్ని చక్రవర్తి కోసం ఇతరులు - చక్రవర్తి ప్రతినిధులు సంస్థలు నిర్వహిస్తాయన్న భూస్వామ్య భావాలూ ఆధారంగా, 1889 రాజ్యాంగం నిర్మించబడింది. "పవిత్రమైనవి. అతిక్రమించనవి" అని భావింపబడే చక్రవర్తి అధికారాలూ, స్థానం గురించి మొదటి ప్రకరణం చెప్తుంది. "సామ్రాజ్యాధినేతగా, ప్రస్తుత రాజ్యాంగ నియమాల ననుసరించి సార్వభౌమాధికారాలను కలిగిఉండి, వాటిని వినియోగించేవాడు" గా చక్రవర్తి . వర్ణింపబడ్డాడు. సైన్యానికి, నౌకాదళానికి, వర్తి సర్వాధికారి; వాటి వ్యవస్థా నిర్మాణంలో, యుద్ధ ప్రకటనలలో, విదేశాలతో శాంతిని చే. ోవడంలో, అధికారాలన్నీ చక్రవర్తివే. డైట్‌ను సమావేశ పరచడానికి, వాయిదా వేయడానికి, ప్రతినిధి భను రద్దుచేయడానికి, ఆర్డినెన్సులను జారీ చేయడానికీ, అధికారులను నియమించడానికీ, తొలగించడానిక అధికారాలను కలిగి ఉంటాడు. సైనిక పాలనను విధించవచ్చు. న్యాయాధిపతులను నియమించవచ్చు. తొలగించవచ్చు. ఇంపీరియల్ డైట్ అనుమతితో, చక్రవర్తి

## 23.2 యుద్ధకారణాలు

19వ శతాబ్ది చివరకు, ఐరోపా దేశాల రాజకీయ చదరంగపు ఆటలో, తూర్పు ఆసియా పావుగా మారింది. ఆసియాకి చెంది, ఆధునీకరణం కాబడ్డ జపాన్ కూడా, వలసల నేర్పరుచుకోవడానికి పోటీ పడ్డ సాగింది. కొరియా, దాని దృష్టి నాకర్షించింది. అయితే, అప్పటికే చైనా, రష్యాలు కొరియాపై కన్ను వేసాయి. అలా, కొరియా సమస్య కారణంగా, ప్రపంచాన్నే ప్రభావితం చేసిన అనేక సంఘటనలను ఉత్పన్నమైనాయి. అలాంటి వాటిల్లో, చైనా-జపాన్ యుద్ధమొకటి. రష్యా-జపాన్‌ల మధ్య యుద్ధకారణాలను అవగాహన చేసుకోవాలంటే, చైనా-జపాన్ యుద్ధం, దాని ఫలితాలు నేపథ్యంగా ఉపయోగపడ్తాయి.

### 23.2.1 చైనా-జపాన్ యుద్ధం

ప్రధానంగా, కొరియా సమస్యపై, ఈ యుద్ధం జరిగింది. జపాన్ విజయాన్ని సాధించింది. యుద్ధంలో ఏవైపు చేరని వలస రాజ్యాలు, భూ, నౌకాయుద్ధాలలో జపాన్ శక్తిని తెలుసుకున్నాయి. 1895 ఏప్రియల్ 17వ తేదీన , షిమోనోసేకిసంధి జరిగింది. దీనితో, యుద్ధం ముగిసింది. ఈ సంధి షరతులు జపాన్‌కు అనుకూలంగా ఉన్నాయి, ఈ సంధిలోని కొన్ని అంశాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

1. కొరియా స్వాతంత్ర్యాన్ని చైనా గుర్తించాలి.
2. మంచూరియాలో గల లియోటుంగ్ ద్వీపకల్పాన్ని తైవాన్‌ను చైనా జపాన్‌కు ఇవ్వాలి.
3. జపాన్‌కు నష్టపరిహారంగా, చైనా 300 మిలియన్ల టేల్స్ (Teals) చెల్లించాలి.
4. జపాన్‌తో చైనా, క్రొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోవాలి.

B RAO U

1896లో చైనా, జపాన్‌ల మధ్య, వాణిజ్య సంధిపై సంతకాలు జరిగాయి. ఆ విధంగా, యుద్ధం ద్వారా, జపాన్ తాను కోరుకున్నవన్నీ సాధించగలిగింది. అయితే, ఈ ఫలితాలన్నింటినీ అనుభవించే అదృష్టం. దానికి దక్కకుండా పోయింది. ఎందుకంటే అనూహ్యమైన జపాన్ మెరుపు విజయాలను చూచి అచ్చెరువొందిన ఐరోపాదేశాలు ముఖ్యంగా, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ - ఈ వ్యవహారంలోకి తలదూర్చాయి.

జపాన్ హఠాత్తుగా ఒక పెద్దదేశంగా మారటం, వారికి యిష్టం లేకపోయింది. 1895, ఏప్రియల్ 23వ తేదీనవారు జపాన్‌కు ఒక పత్రాన్ని పంపారు. అదేమంటే, లియొటుంగ్ ద్వీపకల్పాన్ని చైనాకు తిరిగి ఇవ్వవలసిందిగా, వారు తమ పత్రంలో జపాన్‌కు సలహా ఇచ్చారు. మూడు ప్రముఖ దేశాలతో ఒకేమారు యుద్ధం చేయటం, జపాన్‌కు ఇష్టం లేదు. అందుచేత, ప్రముఖ రాజ్యాలవారి సలహాను అంగీకరించింది. 1895, నవంబర్ 8వ తేదీన ఒక సంధి ద్వారా, లియొటుంగ్ ద్వీపకల్పం తిరిగి చైనాకు ఇవ్వబడింది. చైనా నష్టపరిహారంగా, మరో మూడు మిలియన్ల టేల్స్‌ను చెల్లించడానికి అంగీకరించింది. ఆ విధంగా, యుద్ధంలో గెలిచి కూడా, జపాన్ అశాంతి పాలైంది. అంటే, ఏలాంటి లాభాన్నీ పొందలేకపోయింది.

నిజానికి మూడు ప్రముఖ రాజ్యాల జోక్యం అనేది, జపాన్ విధానాలపైన, ప్రజల దృక్పథంపైన ప్రగాఢమైన ప్రభావాన్ని కనబరిచింది. యుద్ధఫలితాలు ప్రజల్లో నిరాశా నిస్పృహలను కలుగజేసాయి. లియోటుంగ్ ద్వీపకల్పాన్ని తిరిగి ఇవ్వటం, జాతికి జరిగిన అన్యాయంగా జపనీయులు భావించారు. నిజానికి రాబోయే సంవత్సరాలలో, జపాన్ దేశీయ, విదేశీయ విధానాలపై ఈ సంఘటనల ప్రభావం ఎంతైనా ఉంది.

# భాగం 23 : రష్యా జపాన్ యుద్ధం

విషయక్రమం


23.0 లక్ష్యాలు
23.1 పరిచయం
23.2 యుద్ధకారణాలు
    23.2.1 చైనా జపాన్ యుద్ధం
    23.2.2. వలసాధిపత్యం ప్రయత్నంలో, స్వలాభాపేక్షలకై రష్యా, జపాన్‌ల మధ్య ఏర్పడిన స్పర్థ.
        23.2.2.1. చైనా
        23.2.2.2. కొరియా
    23.2.3. చైనాలో, మంచూరియాలో తమ పలుకబడి కేంద్రాలను విస్తృతపరచుకోడానికి ఐరోపాదేశాలపోటి
    23.2.4. "చైనాలో బాక్సర్ తిరుగుబాటు"ను అణచడంలో జపాన్ పాత్ర.
    23.2.5. మంచూరియాలో స్వలాభాపేక్షల మధ్య స్పర్థ
    23.2.6. 1902లో ఆంగ్లో-జపాన్ సంధి.
23.3. యుద్ధ క్రమం
23.4 పోర్ట్స్‌మౌత్ సంధి.
23.5. యుద్ధ ఫలితాలు
    23.5.1 జపాన్ లాభాలు
    23.5.2. రష్యాపై ప్రభావం
    23.5.3. చైనాపై ప్రభావం
23.6 ఆశియాపై ప్రభావం
23.6 సంగ్రహంగా
23.7 మీ అవగాహన పరీక్షించుకోండి. జవాబులు
23.8 పరీక్ష - నమూనా ప్రశ్నలు
23.9 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 23.0 లక్ష్యాలు

1. రష్యా - జపాన్ యుద్ధకారణాలను విశ్లేషించగలగాలి.
2. యుద్ధక్రమాన్ని వివరించగలగాలి.
3. పోర్ట్స్ మౌత్ సంధి ముఖ్యాంశాలను వివరించగలగాలి.
4. యుద్ధఫలితాలను విశ్లేషించి, దాని ప్రాధాన్యతను అంచనా వేయగలగాలి.

## 23.1 పరిచయం

జపాన్ ఆసియా ఖండంలో తన పలుకుబడిని స్థాపించుకోవడానికి, ఐరోపా ఖండానికి చెందిన దేశాలతో ఎలా పోటీ పడింది. చివరికి రష్యాతో యుద్ధం చేయటానికి కూడా ఎలా సిద్ధపడిందనేది, ఈ భాగంలో వివరించారు.

2. 1895-1919 మధ్యకాలంలో జపాన్ ఆర్థికాభివృద్ధి ప్రధాన లక్షణాలెవ్వి?
3. 1895-1919 మధ్యకాలంలో జపాన్‌లోని విద్యా, సాంఘిక, మత మార్పులను వర్ణించుము.

II. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 1870-1913 మధ్య కాలంలో జపాన్‌లోని వ్యవసాయ, జనాభా పెరుగుదలను విశదీకరించుము.
2. జపాన్‌లో 1895-1919వరకు జరిగిన పారిశ్రామికీకరణ ప్రగతిని సమీక్షించండి.
3. జపాన్ ఆర్థిక జీవన విధానంలో జైబత్సు వహించిన ప్రాధాన్యత ఎట్టిది?
4. 1870-1919 మధ్యకాలంలో, జపాన్ సాంఘిక వ్యవస్థలపై గల పాశ్చాత్య ప్రభావాన్ని వర్ణించుము.
5. 1880 నుండి 1919 మధ్య కాలంలో, జపాన్‌లోని వార్తా పత్రికలు సాహిత్యం సాధించిన ప్రగతిని వివరించండి.
6. 1895-1919 మధ్య కాలంలో జపాన్‌లోని షింటో మతం స్థానాన్ని పరిశీలించండి.

## 22.9 ఉపయుక్త గ్రంథాలు


1. Ahmed L.L. : *A Comprehensive History of The Far East* - *A History of the the Far East*
2. Paul Hibbert Clyde : *Impact of the West on Eastern Asia*
3. Shivkumar & Jain S. : *History of Modern Japan*
4. Vinacke H.M. : *A History of the Far East in Modern Times*
5. Singh A.K. : *History of Japan Modern Times*


— కె. మల్లికార్జున రావ్.

BRAOU

నరీలు పాఠశాలలు స్థాపించడం పట్ల, వ్యతిరేకత క్రమంగా పెరిగింది. ఫలితంగా, 1890 దశకంలో క్రైస్తవ మతాభివృద్ధికి అవాంతర మేర్పడింది. క్రైస్తవ వ్యతిరేక చట్టాలు వేయబడ్డాయి. అయితే, ఈ విధానం విదేశీ వ్యవహారాల నిర్వహణలో ప్రతిబంధకమవుతుందని వారు త్వరలోనే గ్రహించారు. ఖైదు చేయబడ్డ క్రైస్తువులు, విడుదల చేయబడ్డారు. క్రైస్తవ వ్యతిరేక చట్టాలు అమలు కాబడలేదు. ఆ తరువాత, క్రైస్తవ మతం అన్ని విధాలా అభివృద్ధి కాసాగింది. ముఖ్యంగా, అనేక శాఖలకు చెందిన ప్రొటెస్టెంట్ మతం అభివృద్ధి చెందింది. రోమన్ కాథలిక్ మతం, సంప్రదాయం ( అర్థడాక్స్) క్రైస్తవ మతం, అంతగా అభివృద్ధి చెందలేదు.

ఏమైనాచ, జపాన్ ప్రజల మానసిక స్థితికి, షింటో మతం బాగా సరిపోయింది. కనుకనే, జాతీయ అవసరాన్ని అది తీర్చగలిగింది.

## II. మీ అవగాహన పరిక్షించుకోండి

1. జపాన్ విద్యావిధానం, ఏ విలువలను సాధించటానికై నిర్దేశించబడింది.
2. పాశ్చాత్యీకరణ జపాన్ కుటుంబ వ్యవస్థలపై ఎట్టి ప్రభావాన్ని కలిగించింది.

## 22.6. సంగ్రహంగా

1. 1895 మరియు 1919 మధ్యకాలంలో, జపాన్‌యందు రాజకీయ పార్టీల, అభివృద్ధి, రాజ్యాంగ ప్రగతి ఏర్పడింది. కాని ఈ లోకంలోనే జపాన్ సామ్రాజ్యవాదశక్తిగా రూపొందింది.

2. చైనా-జపాన్ యుద్ధాల తర్వాత, జపాన్ బ్రహ్మాండమైన ఆర్థిక పురోగతిని సాధించింది. పరిశ్రమలు వర్తక వ్యాపారం, తంతి తపాలా, రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందాయి. అయినప్పటికీ జనాభా పెరుగుదల అధిక ధరలవల్ల 1918లో ధాన్యం తిరుగుబాట్లు జరిగాయి. జపాన్ సంపదలో అధికభాగం 'జైబత్సు' కుటుంబ వర్గాలవారి చేతుల్లో ఉండిపోయింది.

3. విద్యావిధానంలో చక్రవర్తిపై విశ్వాసం, దేశభక్తి, నైతికవిలువ పెంపుదల, గుణశీల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇచ్చారు.

4. పాశ్చాత్యీకరణ ప్రభావంవల్ల స్త్రీలు విద్యావంతులై, స్వేచ్ఛస్వాతంత్ర్యాన్ని పొందగలిగారు. అయినప్పటికి కుటుంబవ్యవస్థ సమాజ నిర్మాణానికి పునాదిగా నిలిచిపోయింది.

5. ఈ కాలంలో బౌద్ధమతం క్షీణించి, షింటోమత ప్రాముఖ్యత పెరిగింది. ఈ కాలంలో జపాన్ దేశంలో క్రైస్తవ మత వ్యాప్తి కూడా జరిగింది.

## 22.7. మీ అవగాహన పరిక్షించుకోండి - జవాబులు

I. 1 టొతిమా
2. మిత్ర-మిత్సు-బిస్తి, సుమిటొమో, మరియు సూదా (సామూహికంగా దీన్ని జైబిత్సి అందురు).

II. 1. నైతిక శక్తి, జాతీయత - గుణశీలాలు.
2. పాశ్చాత్యీకరణ కుటుంబ వ్యవస్థపై నామమాత్రపు ప్రభావాన్ని కలిగించింది - పాశ్చాత్యీకరణ తర్వాత కూడా కుటుంబవ్యవస్థ సామాజిక వ్యవస్థకు పునాదిగా నిలిచింది.

## 22.8 పరీక్ష - నమూనా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలలో ప్రతి దానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. 1895 నుండి 1919 వరకు జపాన్‌లో నెలకొనిన రాజకీయ పరిస్థితులను క్లుప్తంగా సమీక్షించండి.

షింటో మతం అనేక శతాబ్దాలపాటు, జపాన్‌లో విలసిల్లింది. అయితే కాలక్రమేణ బౌద్ధమతం, షింటో మతంపై ఆధిక్యతను సంపాదించింది. బౌద్ధమతం, జపాన్‌కు, చైనీయుల ద్వారా ప్రవేశించి, విస్తరించింది. టోకుగావా పాలనాకాలంలో షింటో మతం పునరుద్ధరించబడింది. జపాన్‌కు పాలించడానికి రాజుకుగల దైవిక హక్కు నొక్కిచెప్పబడింది. చక్రవర్తి పట్ల, అతని ప్రభుత్వం పట్ల, జపాన్ ప్రజల వినయ విధేయతలను పెంచడంలో, షింటో మతం బాగా ఉపయోగపడగలదని మేజీ పాలకులు కూడా గుర్తించారు. కనుక, మేజీ కాలంలో బౌద్ధమతం నిరాదరణ పొంది, షింటో మతం శక్తివంతమైంది. నిజానికి షింటో మతం, నూతన రాజ్యానికి ఆధ్యాత్మిక పునాదిగా చేయబడింది. షింటో మతంలోని జాతీయ విలువను రాజ్యప్రయోజనం కొరకు పూర్తిగా ఉపయోగించుకొన్నారు.

జపాన్‌లో షింటో మతానికి ప్రధానంగా 13 శాఖలుండేవి. అధికారిక షింటో మతం నుండి, ఈ పదమూడు శాఖలు వేరుచేబడ్డాయి. అధికారిక షింటో మతానికి మాత్రమే, దేవాలయాలు నిర్మించుకొనే అధికారం ఉంది. దేవతలు నివసించే ఈ ఆలయాలను జపాన్ భాషలో 'జింజా' అంటారు. ఇవికాక, ప్రతి ఇంట్లోను దైవ మందిరాలు ఉంటాయి. అక్కడ పితృదేవతలకు ప్రార్థనలు జరుగుతాయి. మృతులైన వారందరూ పితృదేవతలవుతారని జపనీయుల విశ్వాసం. జపాన్ భాషలో ఈ పితృదేవతలను 'కామి' అని పిలుస్తారు. రెండు రకాల దేవాయాలుండే పాత పద్ధతికి స్వస్తిచెప్పబడింది. బౌద్ధమతానికి ఇది పెద్దదెబ. అయితేకాక, రాజవంశయులెవరూ బౌద్ధ సంఘాలతో సంబంధం పెట్టుకోరాదని శాసించబడింది. బౌద్ధ తతంగాలు కూడా నిషేధించబడ్డాయి. అయినప్పటికి, బౌద్ధ మతం జపాన్‌లో సజీవంగానే ఉంది.

అధికారిక మతస్థాపనకు ప్రభుత్వం కృషి కొనసాగింది. 1930 నాటికి ప్రభుత్వం 1,00,000 దేవాలయాలకుపైగా నిర్వహిస్తోంది. 15,000 కు పైగా మతాధిపతులను పోషిస్తోంది. మొత్తం దేవాలయాలన్నీ, 12 స్థాయిలుగా విభజింపబడ్డాయి. ప్రధాన దేవాలయం 'ఇసె'లో వుంది. ఇది సూర్య దేవాలయం. ప్రతి జపనీయుడు దేవాలయాలకు హాజరు కావాలి. జాతిపట్ల, దేశం పట్ల, అతనికిగల విధేయతకు అది పరీక్ష. షింటో, బౌద్ధ, క్రైస్తవ మతాలలో దేనికి చెందినవారైనా, ఈ దేవాలయాలకు హాజరు కావలసిందే. షింటో మతానికి చెందిన మూడు ముఖ్య సిద్ధాంతాలు ప్రచారం చేయబడ్డాయి; అవి ఏమనగా;

1) చక్రవర్తి దేవతా స్వరూపుడు.
2) జపాన్, దేవతల ప్రత్యేక రక్షణ క్రింద ఉంది.
3) ప్రపంచాన్నంతా ఒక గొడుగు క్రిందకు తీసుకురావడం, జపాన్ దైవకార్యంగా బావిస్తుంది.

సంప్రదాయబద్ధంగా వస్తున్న జపనీయుల ఆలోచనలకు, ఈ సిద్ధాంతాలు పుష్టినిచ్చాయి. ప్రజాస్వామ్య సిద్ధాంతాల వ్యాప్తికి అనుకూలాంకాని వాతావరణ నిర్మాణం కావటానికి, కారణభూతమయ్యాయి.

## 22.5.3.2. బౌద్ధ మత క్షీణత

తన పూర్వపు ప్రాధాన్యతను కోల్పోయినా, బౌద్ధమతం జపనీయుల జీవితంలో ఒక శక్తిగానే ఉంటూ వచ్చింది. చైనా, కొరియాలలో, కన్నా, బౌద్ధ మతం జపాన్‌లోనే శక్తివంతమైంది. అందుకు కారణం, సమర్థులైన కొందరు బౌద్ధభిక్షువులు వారి కృషి ఫలితంగా, బౌద్ధ మతం కాలానుగుణంగా మారింది. సమకాలీన పరిస్థితుకు అవసరమైన విధంగా, క్రొత్త పద్ధతులలో వ్యవస్థీకృతం కాబడింది.

## 22.5.3.3 క్రైస్తవ మతాభివృద్ధి

16వ సతాబ్దపు మధ్యకాలంలో, క్రైస్తవ మతం, జపాన్‌లోకి తొలిసారిగా ప్రవేశించింది. క్రైస్తవ మతంపట్ల టోకుగావా పాలకులు సుముఖత చూపలేదు. కనుక, 1873కి పూర్వం, క్రైస్తవ మతం నిషేధించబడింది. 1873లో ఈ నిషేధం తొలగించబడింది. ఆ తరువాత బ్రిటన్, అమెరికాకు చెందిన ప్రొటెస్టెంట్ మిషనరీలకు జపాన్‌లో ఆదరణ లభించింది. క్రైస్తవ మతం పుచ్చుకున్న జపనీయులు 'దోషీషా అనే ఒక ఆంగ్లేయ పాఠశాలను ఆరంభించారు. 1890 నాటికి, క్రైస్తవ మతాధిపత్యంలో నడిచే పాఠశాలలు, కళాశాలలు సంఖ్య పెరిగింది. అయితే, జపాన్‌లో క్రైస్తవ మిష



BRAOU

స్త్రీ సంఘాలు వెలిసాయి. వారు, అనేక హక్కులను కోరసాగారు. స్త్రీ కార్యరంగం, ఇంటి నాలుగుగోడల మధ్యనుండి, ఉదారవృత్తులైన వైద్యం, విద్య, పత్రికా రచన, కార్మిక రంగాల వరకు విస్తరించింది.

అయితే, ఇన్ని మార్పుల తర్వాత కూడా, జపనీయుల మౌలిక జీవన విదానంలో పెద్ద మార్పేం రాలేదు. సమాజంలో కుటుంబం, అతి ప్రధాన వ్యవస్థగా కొనసాగుతూనే ఉంది. సమాజంలోని సభ్యులపైన కుటుంబ వ్యవస్థ ప్రభావం ప్రగాఢంగానే ఉంది వ్యక్తి సమాజంలో భాగమే కాని, సామాజానికి అతీతుడు కాదు.

## 22.5.2 పత్రికలు-సాహిత్యాభివృద్ధి

మేజీ పునరుద్ధరణ తరవాత, విద్యతోపాటు పత్రికా రంగం కూడా అభివృద్ధి చెందసాగింది. 1872 లోనే జపాన్‌లో, మొదటి వార్తా పత్రిక ప్రచురించబడింది. అయితే 1880 నుండి 1919 మధ్య కాలంలో, జెన్‌రో ఆధ్వర్యంలోని అల్పజన పాలక వర్గం, పత్రికా స్వేచ్ఛ మీద ఆంక్షలు విధించే ప్రయత్నం చేసింది. ఆర్థికత, సామాజికత, విషయాలలో పెత్తందారీ విధానాన్ని కొనసాగించాలని సూచించింది. ఈ లక్ష్యం మేరకు,పత్రికా స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, అణచివేయబడ్డాయి. 1875 పత్రికా చట్టం, 1887 శాంతి భద్రతల పరిరక్షణా చట్టం, "ప్రమాదకరమైన ఆలోచనలను" అదుపులో ఉంచడానికి ఉద్దేశించబడ్డాయి. అయితే, "ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు" చేశామని చెప్పుకున్న మొదటి ప్రపంచ యుద్ధం, రష్యాలో జరిగిన కమ్యూనిస్ట్ విప్లవాల ప్రభావంవల్ల, జపాన్‌లో పరిస్థితులు మారిపోయాయి. సార్వత్రిక ఓటింగ్ హక్కుకొరకు నిజమైన ప్రజాస్వామ్య స్థాపకకొరకు, ప్రజా ఉద్యమాలు నడుపబడ్డాయి. యోషినో సకుజోలాంటి విశ్వ విద్యాలయాచార్యులు, దీనికి నాయకత్వం వహించారు. ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ప్రచారంచేసే నిమిత్తం, 'రీముకాయ్' అనే ఒక సంస్థను కూడా అతడు నిర్వహించాడు.

ఈ ఉద్యమాలతోబాటుగా, పత్రికలు కూడా ఉదార ధోరణులను అలవరచుకున్నాయి. 'చ్యోకొరన్' లాంటి పత్రికలు, 'ట్యోక్యో అసహి' లాంటి దిన పత్రికలు, క్రొత్త ఆలోచనలను వ్యాప్తి చేసాయి. జపాన్‌లో రెండు వార్తాపత్రికలు గ్రూపులున్నాయి. అసహి, మైనిషి, గొలుసు పత్రికలు ఈ కోవకు చెందినవి. ఏమైనా, ఈ రెండు వార్తా పత్రికల గ్రూపులు 1924లో రాజకీయ పార్టీలు విజయం పొందడానికి, ఎంతగానే కారణభూతమయ్యాయి. రేడియో, సినిమా ప్రవేశం తరువాత, అవి అత్యంత ప్రజాదరణను పొందాయి. ఉన్నత స్థాయికి చెందిన సాహిత్య పత్రికలెన్నో ఆరంభించబడ్డాయి. ఇతర భాషలలో, ఇతర భాషా గ్రంథాలు అనువదించబడ్డాయి. చారిత్రాత్మక, సామాజిక నవలలు వ్రాయబడ్డాయి. ట్యోక్యో విశ్వవిద్యాలయ విద్యార్థులు, కెన్యషా ఉద్యమాన్ని ఆరంభించారు. అది వ్యవహారిక భాషా ఉద్యమం, క్రమంగా వాడుక భాష, గ్రంథాలలో చోటు చేసుకుంది. 17 అక్షరాలతో చిన్న కవితలు వ్రాయబడ్డాయి. దీన్ని 'హైకూ',పద్ధతి అంటారు. జపాన్‌లో ప్రాచీన సాంప్రదాయ కవితల్లో, ఇదొక శైలి. పొసెకి అనే అతను ప్రఖ్యాత నవలాకారుడు జపాన్ సాహిత్యంలో కవిత్రయంగా పరిగణించబడే, షోయకాయ, రోహన్‌లు, 19వ శతాబ్దపు చివరి దశకాలకు చెందినవారు.

## 22.5.3. జపాన్‌లో మతజీవనం

## 22.5.3 షింటో మతస్థితి

ప్రాచీన షింటో మతం, ఆరంభంలో ప్రకృతి ఆరాధన, పితృదేవతల ఆరాధన, ప్రధాన లక్షణాలుగా ఉండేది. తరువాతి కాలంలో అది ఒక సిద్ధాంతాన్ని ప్రవచించింది. దాని ప్రకారం, పితృస్థానం ఆకాశదేవుడైన 'ఇజానగి'కి ఇవ్వబడింది. మాతృస్థానం భూదేవి అయిన 'ఇజానమి'కి ఇవ్వబడింది. ఆ ఇద్దరి కలయిక అనేది వివిధ దేవీ, దేవతలు సృష్టించబడటానికి కారణమైంది. వారి బిడ్డలలో ఒకతైన, 'అమాతెరసు ఒమికామి' సూర్యదేవత అయ్యింది. ఆమె తన మనవడిని, భూమిపైకి పంపించింది. అతని వంశానికి చెందినవారే,జపాన్ దేశాన్ని శాశ్వతంగా పాలించవలెనని శాసించింది.

BRAOU

నిర్మూలించబడింది. 27వేల ప్రాథమిక పాఠశాలలు స్థాపించబడ్డాయి. వాటిలో 50 మిలియన్ల పిల్లలు చదువుకొంటున్నారు. ఉన్నత పాఠశాల విద్యాస్థాయిలో, వృత్తివిద్యలో, శిక్షణ ఇవ్వబడింది. 1903 నాటికి, 240 సాంకేతిక విద్యాస్థాయిలో, వృత్తివిద్యలో, శిక్షణ ఇవ్వబడింది. 1903 నాటికి, 240 సాంకేతిక పాఠశాలలున్నాయి. సామ్రాజ్య (ఇంపీరియల్) పాఠశాలలో సంపన్న వర్గాల వారికి మాత్రమే ఉన్నత విద్యావకాశాలు లభించేవి. "జాతీయ అవసరాలకు అనువైన విద్య" అన్న సూత్రాన్ని ఉన్నత విద్యాస్థాయిలో అమలు పరిచారు. టోక్యో నగరం దూరప్రాచ్య దేశాలన్నింటికి, విద్యాకేంద్ర స్థాయిలో అమలు పరిచారు. టోక్యో నగరం దూరప్రాచ్య దేశాలన్నింటికి, విద్యాకేంద్రమైంది. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడింది. పాఠశాలలన్నింటిలో ఒకే పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టారు. పాఠ్యగ్రంధాలు ఈ క్రింది మూడు అంశాలను నొక్కి చెప్పేవి.

1) చక్రవర్తి పీఠం పరమ పవిత్రమైనది.

2) దేశం ఒక పెద్ద కుటుంబం లాంటిది. కుటుంబ పెద్ద అయిన చక్రవర్తికి, వినయ విధేయత లతో ఉండటం, ప్రతి ఒక్కరి కర్తవ్యం.

3) దేశభక్తి దేశానికి వెన్నుముక లాంటిది.

ఈ విధంగా విద్యా విధానంలోని ప్రతి దశలోను, వ్యక్తి నడవడిక, దేశభక్తి, నైతికస్థాయి పెంపు దలకు, ప్రాధాన్యత యివ్వబడింది. అలా, జపాన్‌లో జాతీయతా భావ వికాసానికి, విద్యా విధానం సైద్ధాంతిక పునాదిని ఏర్పరిచింది.

ఒక్క మాటలో చెప్పాలంటే, విద్యా పరమాశయమనేది, ఎలా ఆలోచించాలనేదిగాక, ఏమి ఆలో చించాలనేది ప్రధానంగా ఉండేది.

## 22.5 సామాజిక మార్పులు

### 22.5.1 కుటుంబ వ్యవస్థ - స్త్రీలపై పాశ్చాత్య ప్రభావం

1870 దశకంలో జపాన్‌లో పాశ్చాత్యీకరణపై పెద్ద వ్యామోహం ఏర్పడింది. ఈ వ్యామోహం గందరగోళానికి కారణభూతమైంది. ఫలితంగా, అర్థరహితమైన ఆచారాలకు తిలోదకాలివ్వాలని, 1868 ఛార్టర్ ప్రమాణం ప్రకటించింది. బౌద్ధ సన్యాసులకు, వివాహం చేసుకోమని, మాంసం తినమని కోరడం జరిగింది. టోకుగావా కాలంలో సర్వ సాధారణమైన గర్భస్రావం, శిశుహత్యలు నిషేధించబ డ్డాయి. అయితే, జపాన్ సాంప్రదాయాలలోని మౌలిక విలువలను కాపాడాలని కోరే ఒక వర్గం, క్రమంగా ప్రజల్లో బయలుదేరింది నిజానికి, మేజీ పునఃస్థాపనకు కారణభూతులైన నాయకులు కూడా, ప్రాచీన సాంప్రదాయబద్ధులే. వారి మూలాన, జపాన్ సాంస్కృతిక సారస్వత్యపు పునాదులలోనే ఉన్నాయి. కనుక, జపాన్ ప్రాచీన సంస్కృతీ విలువల విశిష్టతను భద్రపరచడానికి, వీరు పూనుకొన్నారు. అయితే, పాశ్చాత్యీకరణకు ప్రతిబంధం కానిరీతిలో, వారు దాన్ని సాధించారు. ఫలితంగా, పాశ్చాత్య విధానాలు, ఆధునిక సిద్ధాంతాలు, జపాన్ సమాజాన్ని సుసంపన్నం చేయటానికి దోహదం చేశాయి.

అయినప్పటికి, జపనీయుల బాహ్యాలక్షణాలలో, అనేకమైన మార్పులు జరిగాయి. జనాభా అభివృద్ధి అయింది. పరిశ్రమలు అవిచ్ఛిన్నంగా పెరిగాయి. నగరాల సంఖ్య పెరిగింది. మోటారు కార్లు మొద లైన యంత్రాల వాడకం, హెచ్చయింది. మోటారుబస్సులు సర్వసాధారణ మయ్యాయి. పాశ్చాత్య క్రీడలు ప్రజాదరణ పొందాయి. కార్మిక సంఘాలు స్థాపించబడ్డాయి.

కార్మికుల రక్షణకు అనేక చట్టాలు చేయబడ్డాయి. స్త్రీలు, ఆడపిల్లలకు యంత్రాగారాలలో ఉద్యోగాలు లభించాయి.

ప్రపంచంలోని అన్ని దేశాలలో లాగానే జపాన్‌లో కూడా, వేశ్యావృత్తి అనాదిగా వుంది. వేశ్యావృత్తిలో ఉన్న స్త్రీలను "గీషాలు" (Geishas) అంటారు. గీషా వ్యవస్థ క్రమంగా అంతరించడమారంభమైంది. అయితే, ఆ స్థానంలో పాశ్చాత్య పద్ధతులలో నాట్యమందిరాలు, హోటళ్ళు వెలిసాయి. స్త్రీ, పురుషుల మధ్య సంబంధ బాంధవ్యాలలో మార్పురాసాగింది. స్త్రీజాతి సముద్ధరణపట్ల ఆసక్తి పెరిగింది. అనేక

పారిశ్రామిక ఉత్పత్తులు విస్తరింపబడ్డాయి. నౌకా నిర్మాణ పరిశ్రమల ఉత్పత్తి రెండింతలు పెరిగాయి. 1914 నుండి 1919 మధ్య కాలంలో, నౌకా నిర్మాణ పరిశ్రమ లాభాలు పదింతలు పెరిగాయి. మొత్తానికి, యుద్ధానికి ముందు ఋణగ్రస్త దేశంగా ఉన్న జపాన్, యుద్ధానంతరం కాలానికి హఠాత్తుగా ఋణదాతగా మారింది.

## 2.2.3.6 "జైబత్సు" ప్రాధాన్యత

కొన్ని పారిశ్రామిక కుటుంబాల చేతుల్లో, హెచ్చుగా పెట్టుబడి ఉండటం అన్నది జపాన్ ఆర్థిక జీవితంలో ఒక విశిష్ట లక్షణం. 19వ శతాబ్దపు రెండో అర్ధభాగంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలే యిందుకు కారణం.

పెర్రీ ఆగమనానంతరం, జపాన్‌ను ఆర్థికంగా శక్తివంతం చేయుటంలో, ప్రభుత్వం ముఖ్యపాత్ర వహించింది. ఆర్థిక సమస్యలను ఎదుర్కోవటానికి, ఆ రోజుల్లో ప్రభుత్వం, అప్పట్లో ఉన్న కొన్ని వ్యాపార కుటుంబాల సహాయ, సహకారాలను ఉపయోగించుకొంది. ఈ పరిణామంలో కొన్ని "కుటుంబ సముదాయాలు" తమ పలుకుబడిని పెంచుకొన్నాయి. ప్రభుత్వంతో గట్టి సంబంధాలను పెంచుకొన్నాయి. ఆ రోజుల్లో జపాన్‌లో ఉన్న రెండు ప్రధాన పార్టీలతో కూడా, యీ కుటుంబాల సంబంధాలు పెట్టుకొన్నాయి.

విత్త, పారిశ్రామిక, వాణిజ్య రంగాలు జపాన్‌లో, మూడు ప్రధాన కుటుంబాల చేతుల్లో ఉన్నాయి. నాల్గవ కుటుంబ సముదాయం, బ్యాంకింగ్ రంగంలో ఉంది. ఈ నాలుగు కుటుంబ సముదాయాలకు కలిసి మొత్తంగా 'జైబత్సు' అని వ్యవహరిస్తారు. ఈ నాల్గింటిలో అతి పెద్ద పారిశ్రామిక కుటుంబమయిన 'మిత్సుయి' కుటుంబం, ఒకనాడు ప్రభుత్వవర్గానికి చెందినది. స్వచ్ఛందంగా వారు సామాన్యులుగా మారి, టోకుగావా పాలనా కాలంలో వర్తక, వడ్డీ వ్యాపార రంగంలోకి దిగారు. మిత్సుయి తరువాత అతి పెద్ద కుటుంబ 'మిత్సుబిషి. ఈ కుటుంబ కూడా, టోకుగావా కాలంనుండి ఉంది. మూడో కుటుంబం 'సుమితోమో', ఈ కుటుంబం టోకుగామా కాలంలో రాగి గనులు, ధాన్యం వర్తకం చేసేవారు. తరువాత కాలంలో వీరు తమ వ్యాపారాన్ని బహుముఖంగా విస్తరించారు. జైబత్సులోని నాలుగు పెద్ద కుటుంబాల్లోకి అతి చిన్నది, 'యసుదా'. ఈ కుటుంబ బ్యాంకింగ్, వడ్డీ వ్యాపార రంగంలో తన కార్యాకలాపాలను విస్తృతపరచింది.

జపాన్ ఆక్రమిత భూభాగాలు విస్తృతం కావటంవల్లకూడా, జైబత్సు భాగాలాభాన్ని పొందింది. విదేశీ వాణిజ్యంలో, హెచ్చు మొత్తంలో, పెట్టుబడులను పెట్టింది.

BRAOU

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. మీ అవగాహన పరీక్షించుకోండి.
2. జపాన్ ఆర్థికాభివృద్ధివల్ల అధికంగా లాభం పొందిన కుటుంబాలేవి?

## 22.4 విద్యాభివృద్ధి - పాశ్చాత్య ప్రభావం

జపాన్ శక్తివంతం కావాలంటే, విద్యాభివృద్ధి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మేజీ పునః స్థాపన చేసిన నాయకులు గట్టిగా విశ్వసించారు. 1868 సంవత్సరంలో జారీ చేయబడ్డ చార్టర్ ప్రమాణంలోను, 1871-72 సంవత్సరాల్లో జారీచేసిన విద్యా చట్టాలలోను, ఈ విశ్వాసం ప్రతిఫలించింది. 1871వ సంవత్సరంలో విద్యాశాఖ ఏర్పాటైంది. అదే సంవత్సరంలో, ఒక చట్టం ద్వారా సార్వత్రిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యారంగంలో నూతన శకానికి యిది నాంది పలికింది. జపాన్‌లో విద్యావిధానాన్ని ఆధునీకరణం చేయుటానికి పాశ్చాత్య విద్య బాగా పునకరించింది. 20వ శతాబ్దపు ఆరంభానికి, విద్యా వ్యవస్థ సుసంఘటితం చేయుబడింది. నిర్బంధం విద్య, జాతీయ విద్యా విధానం, అనే రెండు సూత్రాలు విద్యా విధానానికి మూలస్తంభాలయ్యాయి. నిరక్షరాస్యత దాదాపు

### 22.3.3 పారిశ్రామికాభివృద్ధి

1895 నుండి 1910 మధ్యకాలంలో, జపాన్‌లో అద్భుత పారిశ్రామికాభివృద్ధి జరిగింది. ముఖ్యంగా నూలుబట్టల రంగంలో ఈ అభివృధి ఎక్కువగా ఉంది. ఈ రంగం అభివృద్ధి చెందడానికి కారణం, జపాన్‌కు క్రింద పేర్కొన్న సౌకర్యాలుండటమే. అవి:

1) సిల్క్ దుస్తులు ఉత్పత్తి చేయడానికి అవసరమైన నాణ్యత, జపానలో అనాదిగా ఉంది.

2) జనాభా పెరుగుదలవల్ల తక్కువ వేతనాలకు లభిస్తున్న మహిళా కార్మికులు.

3) నూలు మిల్లుల్లో యంత్రాలు నడపడానికి అయ్యే ఖర్చు తక్కువగా ఉండడం.

పై కారణాలవల్ల, 20వ శతాబ్ది ప్రారంభంనాటికి, ముడి సిల్క్‌ను ఉత్పత్తిచేసే రాజ్యాలలో, జపాన్ అగ్రగామి అయింది. జపాన్ సిల్క్‌కు ప్రపంచంలో బాగా గిరాకీ ఉంది. అందువల్ల, నాణ్యత విషయంలో కూడా శ్రద్ధ చూపించారు. సిల్క్ పరిశ్రమేకాక, నూలుమిల్లుల పరిశ్రమ కూడా వృద్ధిచెందింది. గ్రామాలలో లభ్యమవుతున్న ఉద్యోగాలు లేని కార్మికులను, నూలు బట్టలు మిల్లులు ఉపయోగించుకున్నాయి. 1910 నాటికి, ఏటా 500 మిలియన్ పౌన్ల నూలు జపాన్ ఉత్పత్తి చేసింది. సిల్క్, నూలు పరిశ్రమలు 50 శాతానికి పైగా కార్మికులకు ఉపాధిని కల్పించాయి. 1910వ సంవత్సరంలో ఎవటావద్ద, ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ పనిచేయడమారంభించింది. అనేక ప్రైవేట్ సంస్థలు కూడా పరిశ్రమలను స్థాపించాయి. అయితే, ముడి ఇనుము, బొగ్గు, జపాన్‌లో ఎక్కువగా లేకపోవడం, ఉక్కు పరిశ్రమాభివృద్ధికి కొంతవరకు ఆటంకమైంది. నైకా నిర్మాణ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. ఆరంభంలో ఈ భారీ పరిశ్రమలన్నీ, జపాన్ కీలక అవసరాలను తీర్చడానికి ఉద్దేశించబడ్డాయి. అయితే, మొదటి ప్రపంచయుద్ధసామాగ్రిచ, నిత్యావసర వస్తువులకు, ప్రపంచంలో గిరాకీ బాగా పెరిగింది. దాంతో, జపాన్ ఎగుమతులు పెరిగాయి. 1913-1918 మధ్యకాలంలో, జపాన్ నూలుబట్టల ఎగుమతే, 185 శాతానికి పెరిగింది.

### 22.3.4 రైల్వేలు, నౌకాదళాభివృద్ధి

జపాన్‌లో మొట్టమొదటి రైలు మార్గం, 1872వ సంవత్సరంలో నిర్మించబడింది. 1893 నాటికి, జపాన్‌లో 2000 మైళ్ళ రైలు మార్గం ఉంది. పోర్ట్స్‌మౌత్ సంధి తరువాత, కత్సురా రాజీనామా చేయగా, కిమోచి ప్రధానమంత్రి అయ్యాడు. ఇతని కాలంలో ముఖ్యమైన రైలు మార్గాలు, జాతీయం చేయబడ్డాయి. 1860కి పూర్వమే, జపాన్‌లో నౌకా నిర్మాణ కేంద్రం స్థాపించబడింది. ఆ మాటకొస్తే, షొగునేట్ కాలంలోనే, "ఎకోసుక నౌకా కేంద్రం" పనిచేయడం మారంభించింది. మేజీ ప్రభుత్వ కాలంలో, నౌకా నిర్మాణ కార్యక్రమాలు వృద్ధి చెందాయి. సబ్సిడీల రూపంలో, నౌకా నిర్మాణ పరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహించింది. ఫలితంగా, మొదటి ప్రపంచ యుద్ధకాలం నాటికి, జపాన్ యుద్ధనౌకలను నిర్మించే స్థాయికి ఎదిగింది.

### 22.3.5 విదేశీ వ్యాపారాభివృద్ధి

ఈ కాలంలో జపాన్ ఎగుమతులలో సగానికిపైగా, ముడి సిల్క్, సిల్క్ గుడ్డలు నూలు, నూలు గుడ్డలు లాంటి వస్తువులున్నాయి. 19 0 నాటికి, జపాన్ ప్రపంచంలో 4వ వంతు నూలును సరఫరా చేస్తోంది. ప్రపంచమంతటా ఆ కాలంలో నెలకొని వున్న సౌభాగ్యం, వాణిజ్యం, వర్తక, ఆంక్షలు లేకపోవడం, ఇందుకు కారణం. అయితే, నిజానికి 1913 తరువాత జపాన్ విదేశీ వర్తక స్థితి ఆరోగ్యకరంగా లేదు జపాన్ ఆర్థికంగా కృంగిపోయే స్థితిలో ఉంది. ఇందుకు కారణం, జపాన్ సైనిక బడ్జెట్‌లోని పెరుగుదలయే. అంతేకాక, జపాన్ వలసల అభివృద్ధికి కూడా హెచ్చు మొత్తాలను ఖర్చు చేయసాగింది. నిజానికి, అంతకు క్రితం చేసిన విదేశీ ఋణాలను తీర్చడానికి విదేశాలనుండి క్రొత్త ఋణాలను చేయాలని ప్రభుత్వం అప్పట్లో ఆలోచిస్తోంది. ఆ సమయంలో జపాన్‌కు, భగవంతుడి వరప్రసాదంగా మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. దాంతో, ఇంతకు క్రితం చెప్పినట్లుగా,

BRAOU

పూర్వం, జపాన్ బడ్జెట్ దాదాపు 80,000,000 యెన్ (Yen) ఉండేది. 1913 నాటికి అది 6 00,000,000 యెన్‌లకు పెరిగింది. బడ్జెట్‌లో ఈ అభివృద్ధిచాల వరకు, పారిశ్రామిక, సైనికాభివృద్ధి కొరకు నిర్దేశించబడింది. ప్రభుత్వ ఆదాయ వనరులను పెంచడంకోసం, పన్నుల రేట్లు పెంచబడ్డాయి. పొగాకు, కర్పూర వాణిజ్యాలు ప్రభుత్వ గుత్తాధిపత్యం చేయబడ్డాయి. 19 13 నాటికి జపాన్ ఋణాలు 80 శాతం విదేశీయుల చేతిలలో ఉన్నాయి.

## 22.3.1 జనాభా పెరుగుదల-వ్యవసాయాభివృద్ధి

1870 దశకం ఆరంభం నుండి1912 వరకు, జపాన్‌లో జనాభివృద్ధి 47 శాతానికి పెరిగింది. ఆధునిక వైద్య సదుపాయాలు లభ్యం కావడం, పారిశుధ్యం పెరుగుదల ఈ అభివృద్ధికి కారణాలు. జనాభా పెరుగుదల వల్ల సుశిక్షితులైన కార్మికులు తక్కువ వేతనాలకే లభ్యమయ్యే అవకాశమేర్పడింది. 1900 ల సంవత్సరం వరకు పెరుగుతున్న జనాభాకు, గ్రామ ప్రాంతాల్లోనే ఉపాదులు లభ్యమైనాయి. వారు అక్కడే స్థిరపడ్డారు. అయితే, 1900 ల సంవత్సరం తరువాత పట్టణాలు పెరగటానికి, అధిక జనాభా కారణ మైంది. ఎదుకంటే, ఆ సమయానికి వ్యవసాయ భూమి లన్నీ దాదాపు సేద్యం క్రిందకు తీసికొనిరాబడ్డాయి. కనుక, గ్రామప్రాంతాలలో పెరుగుతున్న జనాభా, పట్టణాలకు తరలి వెళ్ళసాగింది. నూతన పరిశ్రమలలో ఉపాధులు సంపాదించుకున్నారు. అయితే, పరిశ్రమలకు కావాల్సిన నిష్పత్తికన్నా, ఉపాధికోరే కార్మికులు నిష్పత్తి ఎక్కువకావటంతో, వేతనాలు పెరగలేదు. ఫలితంగా, కార్మికవర్గ జీవనప్రమాణం పెరగలేదు పోనీ, వ్యవసాయదారుల పరిస్థితులన్నా తృప్తికరంగా ఉన్నాయా అంటే, అదీలేదు. ఏమైనా, 1913 నాటికి, 72% ప్రజలు, 10 వేల జనాభా మించని పట్టణాలలోనే నివసిస్తూ వున్నారు. అయినా, మొత్తం జనాభాలో సగంమంది వృత్తి, ఇంకా వ్యవసాయంగానే ఉంది. ధాన్యం ఉత్పత్తి 30% పెరిగింది. అయినా కూడా, 1900 ల సంవత్సరం తరువాత, జపాన్, ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవాల్సిన స్థితిలోనేఉంది. జపాన్‌లో సేద్యానికి పనికివచ్చే భూమి, తక్కువ కావడమే, ఇందుకు కారణం. 1910 నాటికి, వ్యవసాయ క్షేత్రాలలో మూడింట రెండువంతులు రెండువంతులు రెండున్నర ఎకరాలకు తక్కువైనవి. 1868 నుండి 1910 మధ్య కాలంలో, కౌలు క్రింద ఉన్న వ్యవసాయ భూముల శాతం, 20 నుండి 80 కి పెరిగింది. నాలుగింట ఒక వంతు రైతులు మాత్రమే, తాము దున్నే భూములకు యజమానులుగా ఉన్నారు. కౌలుకు తీసుకున్న రైతులు, ఫలసాయంలో 45 నుండి 60 శాతం వరకు ముక్తాగా చెల్లించేవారు. అంటే నగరాల్లోని వర్తకులు, పారిశ్రామికవేత్తలు చెల్లించే పన్నుకన్నా, వ్యవసాయదారులు చెల్లించే పన్ను ఎక్కువగా ఉండేది. కావున, ఈ పరిస్థితులు వ్యవసాయదారులలో అసంతృప్తి చెలరేగటానికి కారణమయ్యాయి.

## 22.3.2 ధాన్యం తిరుగుబాట్లు (1918, Rice riots)

1916 అక్టోబర్‌లో ప్రధానమంత్రిగా ఒకుమా రాజీనామా చేశాడు. అతడి వారసుడి నియామకంలో, అతనికి, జెన్‌రోకి మధ్య, స్పర్థవచ్చింది. ఒకుమా, కటాకోమైని ప్రధానమంత్రి పదవికి ప్రతిపాదించాడు. అయితే, జెన్‌రో అతని సూచనను తిరస్కరించింది. డైట్ ప్రధానమంత్రిగా తెరౌచీని నియమించింది. తెరౌచీ తనకు వ్యతిరేకంగా ఉన్న డైట్‌ను రద్దుచేశాడు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో, ప్రభుత్వాన్ని బలపరిచిన సీయుకాయ్ పార్టీ మెజారిటీతో గెలిచింది. క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, ధరల అదుపు సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. వేతనాలు కూడా పెరిగినమాట వాస్తవమే. కాని, ధరల పెరుగుదలతో పోలిస్తే, వేతనాల పెరుగుదల స్వల్పం తొయెమా అనే బెస్త గ్రామానికి చెందిన స్త్రీలు, 1918, ఆగస్టు నెలలో, ధాన్యం ధర పెరుగుదలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటు త్వరలోనే దేశమంతటికి విస్తరించింది. తెరౌచీ రాజీనామా ఇంతకు పూర్వమే చెప్పినట్లుగా, ప్రభువర్గానికి చెందని తొలి ప్రధానమంత్రి హారాప్రతినిధుల సభనుండి ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించిన తొలి వ్యక్తి కూడా అతనే.

అలంకరించారు. అల్పజన పాలకవర్గం, తమ ఆశ్రితుల ద్వారా పాలించేపద్ధతి, 1918 నాటికే బలహీనపడింది. కానీ రాజకీయ పార్టీలు స్వేచ్ఛాధోరణి నవలంభించ సాగాయి. ఆ మాటకొస్తే 1913 లోనే దోషికాయ్ అనే క్రొత్త పార్టీని స్థాపించటం ద్వారా, కత్సూర అధికారంలోకి వద్దామనుకున్నాడు. అయితే, పూర్వపు సియుకాయ్ కన్నా, దోషికాయ్ తమకు అనుకూలంగా ఉంటుందని అల్పజన పాలక వర్గం అనుకోలేదు. అయితే, అల్పజన పాలకవర్గంలో సభ్యులైన యువకుల, ఇటో, యమాగతాల స్థాయికి చెందినవారు కారని తేలిపోయింది.

ఇది ఇలా ఉండగా, జపాన్ పార్టీ రాజకీయాలలో ఒక నూతన పరిణామ మేర్పడింది. 1913 వ సంవత్సరంలో, హరాకాయ్ తకాషీ అనే అతడు, సీయుకాయ్ అధ్యక్షుడైనాడు జపాన్ రాజకీయాలలో ప్రజాభిమానం గల నూతన శక్తుల ఆవిర్భావానికి ఇది నాంది పలికిందని చెప్పవచ్చు. ఎందువలనంటే, హరాకు, ఇటో ఆదరణ లేదు. నిజానికి అతను, జెన్‌రోతో సంబంధం లేని బయటి వ్యక్తి, పత్రికా సంపాదకుడుగా, బ్యాంక్ ఉద్యోగిగా, ఒక వర్తక సంస్థ అధ్యక్షుడిగా, డైట్ సభ్యునిగా, ఇతను వివిధ కాలాలలో పనిచేసాడు. 1900 సంవత్సరంలో, సీయుకాయి స్థాపనలో ఇటోకు సహాయం చేసాడు. విదేశీ మంత్రిత్వ శాఖలో ప్రవేశించిన అతను, త్వరలోనే ప్రాధాన్యతను పొందాడు. దేశ వ్యవహారాల మంత్రిగా, పార్టీ మద్దతును సంపాదించడానికి ఇతను వివిధ పద్ధతు నవలంభించాడు. సీయుకాయ్‌ని సమర్థించిన జిల్లాలకు, రోట్లు, పాఠశాలలు, రైలు మార్గాలు మొదలైన సదుపాయాలను లభింపజేశాడు. పార్టీకి మద్దతునిచ్చిన ఉద్యోగులకు, ప్రమోషన్‌లు, ప్రత్యేక ఉద్యోగాలనిచ్చాడు. ఈ విధంగా, ఒక వైపు సీయుకాయ్ పార్టీ, దాని నాయకుడు హరాల ప్రాధాన్యత పెరుగుచుండగా, మరోవైపు జెన్‌రో ప్రాధాన్యత క్షీణించసాగింది. అల్పజన పాలకవర్గంలో అతిముఖ్యము, సైనిక నిర్మాత అయిన యమాకతాతో హరా ఒక అవగాహనకు వచ్చాడుకూడా. 1916 వ సంవత్సరంలో యమాగతా ఆశ్రితుడైన తెరాచి, ప్రధాన మంత్రి అయినప్పుడు, పీయుకాయ్ అతనికి మద్దతునిచ్చింది. అది హరా వేసిన రాజకీయ ఎత్తుగడ. 1917 వ సంవత్సరంలో డైట్ కు జరిగిన ఎన్నికల్లో, అతని పార్టీ అత్యధిక స్థానాలను సంపాదించింది. ఆవిధంగా తన శక్తియుక్తులతో, హరా, తనకు గాను తాను, రాజకీయ పునాదిని సంపాదించుకొన్నాడు. ఫలితంగా, 1919 వ సంవత్సరంలో, మొదటి ప్రపంచ యుద్ధం అతమవుతున్న సమయంలో తెరాచి వారసుడిగా, జెన్‌రో హరాను నియామకం చేసింది. హరా బిరుదులాంఛనాలున్న ప్రభు వర్గీయుడు కాడు, అతి సామాన్యుడు. ప్రధాన మంత్రిగా హరా నియామకం, చెన్‌రో సత్సుమా చోషూ తెగల పాలనకు స్వస్తి పలికింది. పార్టీ రాజకీయ వేత్తల పాలనా శకానికి నాంది పలికింది.

## 22.3 ఆర్థికాభివృద్ధి

1870 వ సంవత్సరంలో వృత్తులపై ఆంక్షలను విధించారు. వర్గాలను నిర్మూలన చేశారు. ఇదంతా సమురాయ్ వర్గంవారికి తీరని నష్టాన్ని కలుగజేసింది. అయితే వర్తక, వాణిజ్యాలు ఆధునిక పద్ధతులలో అభివృద్ధ చెందడానికి, ప్రత్యేక నైపుణ్యం కల్గిన కార్మిక వర్గం ఏర్పడడానికి, దోహదం చేసింది. 1885 వ సంవత్సరం నాటికి, జపాన్‌లో ఆర్థికాభివృద్ధ చెప్పుకోతగ్గంతగా ఉంది. 1882 లో జపాన్ బ్యాంక్ స్థాపించబడింది. బ్యాంకింగ్ వ్యవహారాలకు ఈ బ్యాంక్ కేంద్రం. విదేశీ వర్తకంలో పెట్టుబడులు మొదలైన వ్యవహారాలను చూడడానికి, 1880 లో, "యోకోహామా స్పీసీ" బ్యాంక్ స్థాపించబడింది. దీర్ఘకాలిక నిధుల (వనరుల) సేకరణకు గాను, 1896లో హైపోథెక్ బ్యాంక్, 1898 లో "ఫార్మోజా బ్యాంక్" స్థాపించబడ్డాయి. 1908 వ సంవత్సరంలో ఓరియంటల్ డెవలప్‌మెంట్ కంపెనీ, 1909లో కొరియా బ్యాంక్ స్థాపించబడ్డాయి. క్రొత్త క్రొత్త కేంద్రాలలో ఆర్థికాభివృద్ధికి, ఈ రెండు బ్యాంక్ లు ఉద్దేశించబడ్డాయి.

ఈ కాలంలో బడ్జెట్ (ఆర్థిక పత్రం) పరిమాణం బాగా పెరిగింది. చైనా-జపాన్ యుద్ధానికి

1898 జూన్‌లో, జపాన్‌లో రెండు ప్రధాన పార్టీలైన జీయుటో, షింపోటోలు విలీనమైనాయి. దీని ఫలితంగా, కెన్‌సీటో అని కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఈ సమయంలో, ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించడానికి ఏ చర్యలు తీసుకోవాల్సిందో నిర్ణయించటానికి, జెన్‌రో సమావేశమైంది. జెన్‌రో సభ్యులలో అతిముఖ్యుడైన యమాగతా రాజ్యాంగాన్ని రద్దుచేసి, డైట్‌కు ఉన్న ఆర్థికాధికారాలను తీసివేయాలని అభిప్రాయపడ్డాడు. క్రొత్త రాజకీయ పార్టీని స్థాపించటమా, లేక ప్రభుత్వ భాధ్యతను కెన్‌సీటోకు అప్పగించటమా అన్న సందిగ్ధంలో పడ్డాడు. ఇటో, యమాగతా, తదితర సభ్యులు కెన్ సీటోకు ప్రభుత్వ భాధ్యతను అప్పగించటానికే చివరకు అంగీకరించారు. కెన్‌సీటో పార్టీనాయకుడు, ఒకుమా ప్రధాన మంత్రిగా, ఇటాగకీ దేశవ్యవహారాల మంత్రిగా ఏర్పడ్డ క్రొత్త ప్రభుత్వంకూడా, 1898, నవంబర్‌లో రాజీనామా చేయాల్సివచ్చింది.

ఇటో చైనాకు వెళ్ళటం అవకాశంగా తీసుకొని, యమాగతా ప్రధాన మంత్రి అయ్యాడు, అతడు ఆధునిక జపాన్, సైనిక యంత్రాంగ నిర్మాత, రాజకీయ పార్టీల అజమాయిషీని తొలగించి, సైన్యానికి స్వేచ్ఛాధికారం యివ్వాలని అతను అభిలషించాడు. అందునిమిత్తం, చట్టంలో అతనొక క్రొత్త అంశాన్ని చేర్చాడు. ఇది చాలా ప్రాధాన్యత కల్గిన చర్య ఎందువలననగా, క్రొత్తగా చేర్చబడ్డ ఈ అంశం ప్రకారం, సైనిక, నౌకాశాఖలకు సంబంధించిన మంత్రి పదవులను నిర్వహించే అర్హత, సైన్యంలో పనిచేసే సైనికాధికారునకు మాత్రమే వుంటుంది అంటే, సైనిక, నౌకా సాఖలకు సంబంధించిన మంత్రులను సైన్యంలో నుండే ఎన్నుకోవాలన్నమాట.

1900 వ సంవత్సరం, అక్టోబర్ మాసంలో యమాగతా రాజీనామా చేశాడు. అతని స్థానంలో ఇటో ప్రధాన మంత్రి అయ్యాడు. ఆ క్రితం నెలలోనే ఇటో, సీయుకాయ్ అనే కొత్త పార్టీకి అధ్యక్షుడయ్యాడు. అతను ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో సైనిక విభాగానికి చెందిన మంత్రులు మినహా, మిగతా మంత్రులందరూ పార్టీ సభ్యులే. 1901, మే నెలలో ఆర్థిక ప్రణాళికల విషయంగా మంత్రి మండలితో తగాదా వచ్చింది. ఇటో రాజీనామా చాశాడు. యమాగతాకు ఆశ్రితుడైన కత్సూరతారో ప్రధాన మంత్రి అయ్యాడు. ఇతని మంత్రమండలి, 1906 జనవరి వరకు అధికారంలో ఉండగల్గింది. రష్యా జపాన్‌ల మధ్య జరిగిన యుద్ధం, డైట్‌తో ఏర్పడిన సమస్యల నుండి అతన్ని తప్పకొనేటట్లు చేసింది.

## 22.2.3 మూడవ దశ

రష్యా-జపాన్ యుద్ధం అంతమైంది. పోర్ట్‌మౌత్ సంధి జరిగింది. ఈ సంధి ద్వారా, రష్యానుండి జపాన్ ఆశించిన నష్టపరిహారం లభించలేదు. ఫలితంగా జపనీయులకు ఆగ్రహం కలిగింది. టోక్యోలో దొమ్మీలు జరిగాయి. కత్సూర రాజీనామా చేశాడు. సైనిక పాలన ప్రకటింపబడింది. ఇటోకి ఆశ్రితుడైన సైనోజీ కిమోచి ప్రధాన మంత్రి అయ్యాడు. అతను రైల్వేలను జాతీయం చేశాడు. సైనిక సలహాదారులు తమ ప్రణాళిక మొత్తాన్ని తగ్గించుకోవటానికి నిరాకరించటంతో, అతను కూడా 1908, జూలైలో రాజీనామా చేయకతప్పలేదు. సైనోజీ నాయకత్వంలో గల సీముకాయ్ మద్దతుతో కత్సూర, తిరిగి అధికారంలోకి వచ్చాడు. ఈ విధంగా కత్సూర, సైనోజీ ఒకరి తర్వాత మరొకరు కొంతకాలం ప్రధానమంత్రులయ్యారు. అయితే బడ్జెట్ కేటాయింపుల విషయంలో, ఇద్దరికీ సైనిక నాయకులతో స్పర్ధలు వచ్చాయి. కొన్ని సందర్భాలలో మంత్రి మండలికి, సైనిక, నౌకా మంత్రులను నియామకం చేయటానికి సైన్యం నిరాకరించింది కూడా. ఈ విధంగా మంత్రి మండలిని సైన్యం ఇబ్బందులలో పెట్టింది. 1913 వ సంవత్సరంలో అడ్మిరల్ కౌంట్ యమామోటో కోంబె క్రొత్త ప్రధానమంత్రి అయ్యాడు. అటు సైన్యం, ఇటు సీయుకాయ్ పార్టీనుండి కూడా అతనికి మద్దతు ఉంది. అయితే, 1914 వ సంవత్సరంలో యుద్ధ నౌకల నిర్మాణానికి సంబంధించిన ఒక కుంభకోణంలో నౌకాదళం పాత్ర ఉన్నట్లు డైట్ ఆరోపించి బడ్జెట్‌ను ఆమోదించటానికి నిరాకరించింది. యమామోటో రాజీనా చేశాడు. ఒకుమా అతని తరువాత, 1916 లో, జనరల్ తెరౌచే ప్రధాన మంత్రి పదవులను

బ్రహ్మాండమైన మార్పులు వచ్చాయి. ఈ కాలంలో జపాన్ సాధించిన మహత్తర ఆర్థికాభివృద్ధి దాన్ని గొప్ప రాజకీయ శక్తిగా రూపొందించింది. ఈ పాఠంలో పై విషయాలన్ని చర్చించడంజరిగింది.

## 22.2 1895-1919 మధ్య కాలంలో జపాన్‌లో రాజకీయ పరిస్థితులు

1890 నుండి 1918 వరకుగల జపాన్ రాజకీయ చరిత్రను రాజ్యాంగ పరమైన రాజీగా అభివర్ణించవచ్చు. ఈ పరిణామంలో మూడు దశలున్నాయి.

1890-1896 మధ్య కాలంలో అల్పజన పాలకవర్గానికి (Oligarchy), ఇంపీరియల్ డైట్ (పార్లమెంట్) కి మధ్య ఎన్నో స్పర్థలు తలెత్తాయి.

1895-1900 వరకు రెండవ దశ, పార్టీలకు, అల్పజన పాలక వర్గానికి మధ్య, స్నేహపూర్వక అవగాహన ఏర్పడ్డ కాలమిది.

1902-1918 మధ్యకాలంలో, అల్పజన పాలకవర్గ నాయకులే పార్టీనాయకులుగా మారటం మూడవ దశ.

### 22.2.1 మొదటి దశ

'మేజీ' రాజ్యాంగ ప్రకారం 1890, జూలై 1వ తేదీన ఎన్నికలు జరుపబడ్డాయి. లిబరల్ పార్టీ అయిన జియుటో, అభ్యుదయ పార్టీ అయిన కైషింటో సంయుక్తంగా ఎన్నికలలో గెలిచాయి. డైట్‌కి ఆర్థిక పత్రం (బడ్జెట్) సమర్పించబడింది. డైట్‌లో ఉభయ (రెండు) సభలుంటాయి. ఒకటి ప్రముఖుల సభ (House of peers), రెండవది ప్రతినిధుల సభ (House of Representatives). ఇందులోని ప్రతినిధుల సభ బడ్జెట్‌లో 10 శాతానికి పైగా కోత విధించింది. అప్పటి ప్రధాన మంత్రి యమగతా మొదట్లో నిర్వీణ్ణుడైనప్పటికీ, మొత్తంమీద కోతను రద్దు చేయించ గలిగాడు. 1891 మేలో మత్సుకటా ప్రధాన మంత్రి అయ్యాడు. డైట్‌తో అతనికి స్పర్థ వచ్చింది. ప్రతినిధుల సభను రద్దుచేశాడు. 1892 మే నెలలో మూడవ డైట్ ఏర్పాటయింది. అయితే, ప్రధాన మంత్రికి ఈ డైట్ కూడా వ్యతిరేకంగానే ఉంది. చివరకు మత్సుకటా రాజీనామా చేశాడు. ఆ తరువాత ప్రధాన మంత్రిగా చెన్రోచ్ నియామకం చేయబడిన ఈటో కూడా ఏమీ చేయలేక పోయాడు. మరో మూడు డైట్‌లు మారాయి. చివరికి ఆరో డైట్ రద్దుచేయడి, ఏడవ డైట్‌కు ఎన్నికలు జరిగాయి. ఆసమయంలో చైనా, జపాన్‌ల మధ్య యుద్ధం ఆరంభమైంది. క్రొత్తగా ఏర్పడిన డైట్ ప్రభుత్వం కోరినదానికంతా అంగీకరించింది.

### 22.2.2 రెండవ దశ

చైనా, జపాన్‌ల మధ్య యుద్ధం ముగిసేనాటికి, ఇటో ప్రధాన మంత్రిగా ఉన్నాడు. అతడు రాజకీయ పార్టీల మద్దతును పొందడానికి ప్రయత్నం చేశాడు. జీయుటో పార్టీ అతనికి మద్దతునిచ్చింది. ఆ పార్టీ నాయకుడైన ఈటోగకి, దేశ వ్యవహారాల మంత్రిగా నియమింపబడ్డాడు. అయితే 1896 సెప్టెంబర్‌లో ఇటో ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. మత్సుకటా ప్రధాన మంత్రి అయినాడు. డైట్ సహకారం పొందడానికి అతను ఒకుమూను విదేశాంగ శాఖ మంత్రిగా నియమించాడు. ఒకుమాషింపోటో పార్టీకిచెందినాడు. అయితే, త్వరలోనే మత్సుకటా, ,ఇంపోటోల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. తన సహచరులతో సహా ఒకుమా, మంత్రి మండలి నుండి రాజీనామా చేసాడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతినిధుల సభ ఆమోదించింది. మత్సుకటా డైట్‌లు రద్దచేసి తానూ పదవికి రాజీనామా చేసాడు. తరువాత మంత్రి మండలికి ఇటో నాయకుడయ్యాడు. క్రొత్తగా ఏర్పడ్డ డైట్ 1895, మేలో, భూమి శిస్తు పెంపుదలకు ఉద్దేశింపబడిన బిల్లును త్రోసిపుచ్చింది. జపాన్ సైనికి శక్తిని పెంపొందించడానికి ఈ బిల్లును ఆమోదించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మరోసారి ఇటో డైట్‌ను రద్దు చేశాడు.

BRAOU

# భాగం 22 : చైనా జపాన్ యుద్ధానంతర పరిస్థితులు

విషయక్రమం


22.0 లక్ష్యాలు
22.1 పరిచయం
22.2 1895-1919 మధ్యకాలంలో జపాన్ రాజకీయ పరిస్థితులు
22.2.1 మొదటి దశ
22.2.2 రెండవ దశ
22.2.3 మూడవ దశ
22.3 ఆర్థికాభివృద్ధి
22.3.1 జనాభా పెరుగుదల-వ్యవసాయాభివృద్ధి
22.3.2 1918-ధాన్య తిరుగు బాట్లు
22.3.3 పారిశ్రామికాభివృద్ధి
22.3.4 రైల్వేలు, నౌకాదళాభివృద్ధి
22.3.5 విదేశీ వ్యాపారాభివృద్ధి
22.3.6 "జైబత్సు" ప్రాధాన్యత
22.4 విద్యాభివృద్ధి-పాశ్చాత్య ప్రభావం
22.5 సామాజిక మార్పులు
22.5.1 కుటుంబవ్యవస్థ-స్త్రీలపై పాశ్చాత్య ప్రభావం
22.5.2 పత్రికలు-సాహిత్యాభివృద్ధి
22.5.3 జపాన్‌లో మత జీవనం
22.5.3.1 షింటో మత స్థితి
22.5.3.2 బౌద్ధ మత క్షీణత
22.5.3.3 క్రైస్తవ మతాభివృద్ధి
22.6 సంగ్రహంగా
22.7 మీ అవగాహనను పరీక్షించుకోండి
22.8 పరీక్ష నమూనా ప్రశ్నలు
22.9 ఉపయుక్త గ్రంథాలు


BRAOU

## 22.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడంవల్ల మీరు

1. 1895 నుండి 1919 వరకు జపాన్ రాజకీయ, సాంఘీక, ఆర్థికాభివృద్ధిని విశ్లేషించగలగాలి.
2. 1895 నుండి 1919 మధ్య రాజకీయ ప్రగతిని వివరంగా విశదీకరించాలి.
3. 1895-1919 మధ్య జపాన్ సాంఘిక-ఆర్థికాభివృద్ధిని విమర్శనాత్మకంగా వివరించగలగాలి.

## 22.1 పరిచయం

చైనా-జపాన్ యుద్ధాల తర్వాతకాలం, జపాన్ చరిత్రలో అత్యంత కీలకమైంది. ఈ కాలంలోనే జపాన్ సామ్రాజ్యవాద శక్తిగా ఏర్పడింది. ఈ కాలంలోనే దేశమందలి సామాజిక ఆర్థికరంగంలో

5. 1868-1894 మధ్యకాలంలో స్థాపించబడిన తంతి, తపాలా పద్ధతిని గూర్చి వ్రాయండి?

6. మేజీ సంధికాలంలో సాధించబడిన పారిశ్రామిక ప్రగతిని సమీక్షించండి?

7. మేజీ పునఃస్థాపన తర్వాత కాలంలో కరెన్సీ విధానం ఎలా సంస్కరించబడింది?

## 21.15 ఉపయుక్త గ్రంథాలు


Ahmed L.L. : *A Comprehensive History of the Far East*

Singh A.K. : *History of Japan Modern Times*

Paul Hibbert Clyde : *The Far East - A History of the Impact of the West on Eastern Asia*

Shiv Kumar & S. Jain : *History of Modern Japan*

Vinacke H.M. : *A History of the Far East in Modern Times*


— వి.ఆర్.కె. రెడ్డి

BRAOU

2. 1872లో నుండి నిర్బంధ ప్రాథమిక విద్య విధానం అమల్లోకి వచ్చింది. ఇంగ్లిష్ భాషాభ్యసనం, మరియు వృత్తివిద్యాభ్యాసన నిర్బంధం చేయబడ్డాయి. స్త్రీ విద్యను ప్రోత్సహించారు.

3. నిర్బంధ సైనిక సర్వీసు ప్రవేశపెట్టడం జరిగింది. జపాన్ సైన్యాన్ని ప్రష్యా సైనిక తరహాగా ఆధునీకరణం చేశారు.

4. తంతితపాలా, రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేశారు. రైల్వే, తపాలా, తంతి వ్యవస్థలను ప్రవేశపెట్టి వాటిని అభివృద్ధి పరచారు.

5. జపాన్ పారిశ్రామికీకరణ సాధించింది. 1890 వరకు, 250 ఆధునిక కర్మాగారాలు స్థాపించారు. దేశపు ఆర్థికప్రగతి వృద్ధి చెందింది. దేశంలో అంతటా ఏకీకృత కరెన్సీ పద్ధతి ప్రవేశపెట్టారు. బ్యాంక్‌లను ఏర్పాటుచేసి, వ్యవసాయరంగాన్ని ఆధునీకరణం చేశారు.

## 21.13 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. 1872

2. జర్మనీ

II. 1. 1872

2. నూలు పరిశ్రమ

## 21.14 పరీక్ష - నమూనా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుండి?**

1. మేజీ కాలంలో విద్య ఎలా పునర్వ్యవస్థీకరించబడిందో వివరించండి?
2. 1868-1894 మధ్యకాలం సైన్యం, నావికాదళం ఎలా ఆధునీకరణ గావించబడి, అభివృద్ధి గావించబడ్డాయి?
3. మేజీ సంధికాలంలో బ్యాంకింగ్ వ్యవస్థాపన ప్రధానాంశాలను వివరించండి?
4. మేజీ పునఃస్థాపన తర్వాత చేపట్టిన వ్యవసాయ సంస్కరణల గూర్చి విమర్శనాత్మక పరిశీలన చేయుండి?

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయుండి?**

1. మేజీ పునఃస్థాపనాంతరం కాలంలోని ఆధునీకరణ లక్షణాలు గూర్చి వివరించండి.
2. మేజీ కాలంలో స్త్రీ విద్య ఎలా అభివృద్ధి పరచబడింది?
3. పునఃస్థాపనాంతర కాలంలో జరిగిన సైనిక ఆధునీకరణను వర్ణించండి.
4. మేజీ కాలంలో రైల్వేలు ఎలా అభివృద్ధి పరచబడ్డాయి?

BRAOU

పోతే, సంధికాలంలోని జపాన్ పరిణామాలు సమగ్రం కావు. వీటిలో మొదటిది, దున్నేవాడిదే భూమి హక్కు. ఈ విధంగా మేజీ పాలనాకాలంలో, రైతుల భూయాజమాన్యం విస్తరించింది. 1872లో పట్టా (Chikeu) లిచ్చారు. భూమిని అమ్ముకోవడంతో నిర్బంధాలను తొలగించారు. భూస్వామ్యపద్ధతిలో వస్తురూపమైన చెల్లింపులను రద్దుచేశారు. రైతులు తమ భూమి విలువ ఆధారంగా నిర్ణయించిన మొత్తాన్ని, పంటల ఉత్పత్తిగాని, ధరలతోగాని సంబంధం లేకుండా, డబ్బురూపంలో చెల్లించాలి. ఇది వారి పంటలో 25 నుండి 30 శాతం వరకూ ఉండేది. పన్నును ధరరూపంలోనే చెల్లించాలి. కాబట్టి, పంట కోతలు పూర్తి అయిన వెంటనే అమ్ముకోవలసివచ్చేది. వాటిని నిలువ జేసుకొనే శక్తి రైతులకు లేకపోవడంతో, వారినష్టం, దళారీలకు లాభదాయకంగా పరిణమించింది.

జపాన్ రైతుల మరికొన్ని సమస్యలను కూడా ఎదుర్కొవలసివచ్చింది. ఎవరికీ స్వంతంకాని ఉమ్మడి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో, రైతులు వినియోగించుకోవడానికి వీలులేకపోయింది. పంట ఎరువును వారే సంపాదించుకోవలసి వచ్చింది. కృత్రిమ ఎరువులను కొనడం కూడా మొదలుపెట్టారు. జాతీయ పరిశ్రమలు దిగుమతి చేసుకొనే తక్కువ ఖరీదు ప్రత్తి పోటీ కారణంగా, ఇంటింట ప్రత్తి ఇతర ఉత్పత్తులు ఆగిపోయాయి. దీనివల్ల, బట్టలు కొనుక్కోవలసిన ఖర్చు కొత్తగా ఏర్పడింది. చాలావరకు స్వయం సమృద్ధమైన గ్రామీణ ఆర్థికవ్యవస్థ స్థానంలో అంగడికే (మార్కెట్) వస్తువులను ఉత్పత్తి చేసే కొత్త వ్యవస్థ రావడంతో, కొత్త ఖర్చులను భరించలేకపోయిన రైతులు, కొంత భూమిని కాని, మొత్తం ఆస్తులను కాని అమ్ముకోవడం మొదలుపెట్టారు. దీనివల్ల కౌలు భూములు పెరిగాయి. 1892 నాటికి మొత్తం వ్యవసాయిక భూమిలో 39.69% కౌలుదారుల కృషిలోనికి వచ్చింది. చిన్నచిన్న కౌలుదారులనుండి పెద్దరేటులో కౌలు సంపాదించే అవకాశం భూస్వాములను లభించడం వల్ల, వ్యవసాయిక భూముల స్థిరత్వం పూర్తి కాలేదు. ఈ విధంగా సంధికాలంతో, వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం భూస్వామ్య విధానాన్ని పూర్తిగా తొలగించలేకపోయింది. ఏమైనా, పాతపద్ధతిపోయి, ఆధునిక విజ్ఞాన మాధారంగా నూతన వ్యవసాయిక వ్యవస్థ ఆరంభమైందనే చెప్పాలి.

ఈ విధంగా 1968-1894 మేజీ సంధికాలంలో, సామాజిక, ఆర్థిక, సైనిక రంగాలలో జపాన్ అద్భుతమైన ప్రగతిని సాధించింది. ఆధునిక పాఠశాలా విధానం విజయవంతంగా ఆచరణలోనికి వచ్చింది. రవాణా, వార్తాప్రసార వ్యవస్థలు సమగ్రతను సాధించాయి. పరిశ్రమల త్వరితగతి అభివృద్ధికి బలమైన పునాదులు పడ్డాయి. కరెన్సీ, బ్యాంకింగ్ వ్యవస్థలు సంస్కరింపబడి, జాతీయమయ్యాయి. వ్యవసాయిక ప్రగతికి గట్టి పునాదిగా, భూమిమీద రైతు యాజమాన్యాన్ని, వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విధంగా 1894 నాటికి, జపాన్ ఆధునీకరణ పూర్తయింది. పునర్వ్యవస్థీకృతమైన జపాన్ విస్తరించి, ఇతరదేశాలలో సమాన స్థాయిని సాధించి ఒక ముఖ్యమైన దేశంగా మారబోతూ ఉంది.

BRAOU

## II. మీ అవగాహన పరీక్షించుకోండి.

1. జపాన్‌లో ఏ సంవత్సరం మొదటి రైలురోడ్డు, ప్రయాణీకులకై తెరవడం జరిగింది?
2. జపాన్‌లో మొదట ఆధునీకరణ చెందిన పరిశ్రమ ఏది?

## 21.12 సంగ్రహంగా

1. 1868 - 1894 మధ్య జరిగిన విద్య, ఆర్థిక, సైనిక సంస్కరణల ఫలితంగా జపాన్ ఆధునీకరణ జరిగింది.

డ్రమ్యోలు కరెన్సీని విడుదల చేసేవి. పైగా, బంగారం, వెండి నాణాల సంబంధం ఎట్లా ఉండే దంటే, విదేశీయులు తమ వెండిని దిగుమతి చేసికొని, 1858 ఒడంబడిక, దాని తరువాతి ఒప్పందాల గ్యారంటీల ననుసరించి, జపాన్ వెండితో మార్చుకొని, దానిని మళ్ళీ జపాన్ బంగారంతోనే వినిమయం చేసికొని, తరువాత ఈ బంగారాన్ని లాభదాయకంగా ఎగుమతి చేసుకొనే అవకాశం ఉండేది. తత్ఫలితంగా, దేశంలోని బంగారమంతా బయటికి పోయే స్థితి ఏర్పడింది. ఒడంబడికలో మార్పులు, వినిమయంమీద అదుపు మాత్రమే దీనికి పరిష్కారంగా కనిపించింది. పన్నుల పెంపుదల తర్వాత కూడా, 1868లో ప్రభుత్వావసరాలకు తగినంత ఆదాయం లేకపోయింది. అందువల్ల, వినిమయానికి ఉపయోగపడని కాగితపు కరెన్సీని పెద్ద ఎత్తున ప్రవేశ పెట్టవలసి వచ్చింది. జాతీయీకరించిన, ఏకీకృత కరెన్సీ విధానాన్ని, దశాంశపద్ధతిలో పాక్షికంగా అమెరికా కరెన్సీ పద్ధతిని అనుసరించి, ప్రవేశపెట్టడం జరిగింది. కొంతవరకు, కరెన్సీ సంస్కరణకూడా తగినంత బ్యాంకింగ్ ఏర్పాటు అవసరాన్ని కలిగించింది.

## 21.10 బ్యాంకుల స్థాపన

కరెన్సీ సమస్యను పరిష్కరించడానికేగాక, పారిశ్రామిక ప్రగతిని, ఆర్థికాభివృద్ధిని సాధించడానికి కూడా, బ్యాంకుల స్థాపన అవసరమైంది. అమెరికా పద్ధతిలో 1872లో, జాతీయ బ్యాంకులను నియమావళిని ప్రకటించడం, ఈ దశలో మొదటిమెట్టు మారకం వీల్లేని నోట్లను విడుదల చేసే అధికారాన్ని, ఈ బ్యాంకులకిచ్చారు. 1872లో మొదటి జాతీయబ్యాంక్ ఏర్పాటైంది. దానికి పెట్టుబడి పెట్టవలసిందిగా, రెండు కుటుంబాలను ఆజ్ఞాపించారు. బ్యాంకుల అభివృద్ధి ప్రారంభంలో కొంచెం మెల్లగానే సాగింది. 1876 నాటికి, కేవలం 4 బ్యాంకులే ఉన్నాయి. 1876లో నోట్లను కరెన్సీగా మార్చుకోవడాన్ని అనుమతిస్తూ, కొత్త నిబంధనలు రావడంతో, బ్యాంకుల అభివృద్ధి వేగాన్ని పుంజుకున్నది. 1879 నాటికి, 151 జాతీయ బ్యాంకులు ఏర్పడ్డాయి. వాటి కమ మొత్తం 12 మిలియన్ల యెన్నులు. ఈ బ్యాంకుల విస్తరణ కారణంగా, మారక వీల్లేని నోట్ల విడుదల విపరీతంగా పెరగడంతో, ధరలు పెరిగి ప్రజలు బాధలకు గురయ్యారు. ఆర్థిక మంత్రులంతా ఈ సమస్యతో కుస్తీపట్లు పట్టవలసివచ్చింది. చివరికి 1885లో, మారకానికి గ్యారంటీనిస్తూ, వినిమయానికి వీలైన కరెన్సీని స్థాపించారు. అయినా 1896 వరకూ, వెండియే ప్రమాణంగా ఉండింది. 1896లో చైనా, యుద్ధపరిహారంగా పెద్ద ఎత్తున చేసిన చెల్లింపులు, బంగారాన్ని ప్రమాణంగా చేయడానికి తోడ్పడ్డాయి.

బ్యాంకింగ్ సౌకర్యాల విస్తరణ, జాతీయ బ్యాంకుల లోపాలను వెల్లడి చేసింది. ద్రవ్యాన్ని అదుపు చేసే ప్రధాన ప్రభుత్వసంస్థగా, 1882లో బ్యాంక్ ఆఫ్ జపాన్ ఏర్పడింది. 1896 జాతీయ బ్యాంకులను ప్రైవేట్ బ్యాంకులుగా మార్చారు. ఇవి ప్రభుత్వ ప్రయోజనాలను నెరవేర్చలేకపోవడంతో, ప్రత్యేక ప్రయోజనాలకోసం ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. విదేశ వ్యాపారానికి పెట్టుబడి పెట్టడానికి, విదేశమారక ద్రవ్యవ్యాపారాన్ని అదుపులో పెట్టడానికి, 1887లో స్థాపించబడిన యోకోహామా స్పీషీబ్యాంక్ వీటిలో మొదటిది. 1894-96 చైనా యుద్ధం తర్వాత, హైపోతెక్ బ్యాంక్, 46 పారిశ్రామిక, వ్యవసాయిక బ్యాంకులూ, ఆ తర్వాత కాలానుగుణంగా బ్యాంక్ ఆఫ్ ఫార్మోజా, హొక్కైడో కాలనైజేషన్ బ్యాంక్ వంటి ప్రత్యేక బ్యాంకులు స్థాపించబడ్డాయి. ఈ విధంగా ట్రైల్ అండ్ ఎర్రర్ (తప్పులు చేసి సరిదిద్దుకొనే పద్ధతి) పద్ధతిలో ఒక సంతృప్తికరమైన బ్యాంకింగ్ విధానం ఏర్పడి, ఇది నూతన జపాన్ ఆవిర్భావానికి కారణమైన, వ్యవసాయిక, పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అయింది.

## 21.11 వ్యవసాయిక సంస్కరణలు

పునరుద్ధరణ, దాని తరువాతి విధానాల ప్రభావం రైతులపై ఏ విధంగా ఉందో తెలుసుకోక

## 21.7 తంతి-తపాలా వ్యవస్థ ఏర్పాటు

ఫ్యూడల్ జపాన్‌లో క్రమబద్ధమైన, శాస్త్రీయమైన తపాలా వ్యవస్థలేదు. టోకుగావా షోగునేట్ ప్రవేశ పెట్టిన వార్తాహరులు పద్ధతి అసంతృప్తికరమైనదేగాక, చాలా పురాతనమైనది కూడా, రాజరిక పునరుద్ధరణ తర్వాత, 1877 నాటికి ఆధునిక తపాల పద్ధతిని ప్రవేశపెట్టబడింది. జపాన్ అంతర్జాతీయ తపాలా సంఘంలో సభ్యత్వాన్నిపొందింది. కాని తపాలా వ్యవస్థ ప్రతిభావంతంగానూ, వేగంగానూ నడపడం ప్రారంభించింది.

జపాన్‌లో రాజరిక పునరుద్ధరణ తర్వాత, మొదటి టెలిగ్రాఫ్ తీగలు వేయడం జరిగింది. మొదటి సారిగా 1869లో టోక్యో-యోకోహోమాల మధ్య తంతితీగలుపడ్డాయి. ప్రారంభంలో అజ్ఞానం, మూఢ విశ్వాసాలు గల కొంతమంది జపాన్ ప్రజలు. దీనిని దయ్యాల పనిగా భావించి, ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. పునరుద్ధరణ నాయకులు ధైర్యంగా తంతి సౌకర్యాల అభివృద్ధిని కొనసాగించగా, త్వరలోనే ప్రజలకు వాటి విలువ తెలిసింది. ఈ తంతి వ్యవస్థ ఎంత వేగంగా అభివృద్ధి చెందిందంటే, 1894 నాటికి 762 తంతి కార్యాలయాలు తెరవడమూ, అప్పటికే ఒకస్థానం నుండి మరొక స్థానానికి జపాన్ ప్రజలు 83,59,734 వార్తలను పంపడమూ జరిగింది. తంతి, తపాలా వ్యవస్థ అభివృద్ధి, ఆధునీకరణ పరిపాలనకూ, ఆర్థిక వ్యవస్థకూ, ప్రజలకూ చాలా సౌకర్యాన్ని కూర్చింది.

## 21.8 పారిశ్రామిక ప్రగతి

పారిశ్రామిక ప్రగతి ప్రాముఖ్యతను మేజీ ప్రభుత్వం బాగా గుర్తించింది. పాశ్చాత్య ఉత్పత్తులతో, ప్రయాణంలోనూ, పరిమాణంలోనూ, పోటీ పడడానికి, దేశాన్ని స్వయం సమృద్ధం చేయడానికి, పాశ్చాత్య పద్ధతిలోనే విభిన్న పరిశ్రమలను స్థాపించారు. అమెరికా, ఐరోపాల నుండి అత్యంతాధునిక యంత్రాలను దిగుమతి చేసికొన్నారు. ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అన్ని సదుపాయాలనూ సమకూర్చింది. ప్రైవేట్ రంగంలో పరిశ్రమల అభివృద్ధి ప్రయత్నాలకు ఉదారంగా రాయితీలిచ్చారు. వస్త్రపరిశ్రమ అనేక విధాలుగా అభివృద్ధి చేయబడింది. జపాన్ మగ్గాలు ఉత్పత్తులను అనేక అంతర్జాతీయ ప్రదర్శనలలో, ప్రపంచానికి పరిచయం చేయడం జరిగింది. ప్రభుత్వాశ్రయంలో, ఆధునిక యంత్రాలతో నమూనా కర్మాగారాలను స్థాపించారు. అనేక కేంద్రాలలో శాశ్వతమైన వాణిజ్య ప్రదర్శనల నేర్పాటు చేశారు. ఉత్పత్తినీ, వస్తువులనూ అభివృద్ధి చేయడానికి, వాటిని విశ్లేషించడానికిగానూ, పారిశ్రామిక పరిశోధనా విభాగాన్ని అభివృద్ధిచేశారు. గనులను కనుక్కొని, ఇనుము, బొగ్గు, ప్రేలుడు పదార్థాల పరిశ్రమలను వృద్ధిపరిచారు. ప్రజల అవసరాలను తీర్చడానికి, కాగితపు కర్మాగారాలను, రసాయన కర్మాగారాలను, గాజు, సిమెంట్ తయారుచేసే కర్మాగారాలను స్థాపించారు. 1890లో, ఆవిరితో నడిచే 550 ఆధునిక కర్మాగారాలున్నాయని, జపాన్ గొప్పగా చెప్పకొనేటట్లుంది. 1890 తర్వాత పారిశ్రామికాభివృద్ధి అద్భుత వేగంతో కొనసాగింది. కొత్తగా ఏర్పడిన పరిశ్రమలలో తమ మిగులు ధనాన్ని పెట్టుబడి పెట్టడానికి, ఒక కొత్త పెట్టుబడిదారీ వర్గం ముందుకు వచ్చింది. ఈ శతాబ్దం మలుపులో, పారిశ్రామిక విజృంభణ సర్వసాధారణమైంది.

BRAOU

## 21.9 కరెన్సీ సంస్కరణ

పునరుద్ధరణ తర్వాత ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న సమస్యలలో కరెన్సీ సమస్య అత్యంత ప్రధానమైనది. 1868కి ముందు జపాన్ నేషనల్ కరెన్సీ కాని, కరెన్సీ విధానంలో సమరూపత గానీ ఉండేదికాదు. వినిమయానికి బంగారం, వెండి రెంటినీ ఉపయోగించేవారు. దీనికి తోడు షోగున్ ప్రభుత్వం, అనేక

కార్యాలయమేర్పడింది. 1886 నాటికి, ఆధునీకరణ, పునర్వ్యవస్థీకరణం పూర్తయ్యాయి. పాశ్చాత్య నిపుణుల మార్గదర్శకత్వంలో, బలమైన నిర్బంధం జాతీయ సైన్యమేర్పడింది. సత్సుమా- సమురాయ్ తిరుగుబాటును అణచడంలో, ఇది తన సామర్థ్యాన్ని నిరూపించింది.

## 21.5 నౌకాదళాభివృద్ధి

సైన్యంవలెనే నౌకాదళాభివృద్ధి కూడా, గణనీయమైనంది. 1869లో, బ్రిటిష్ అధ్యాపకులే ఎక్కువగా ఉన్న నౌకాదళ శిక్షణా పాఠశాలొకటి, టోక్యోలో స్థాపించబడింది. కాడెట్ల శిక్షణ ఇంగ్లీషులోనే జరిగేది. 1872లో నౌకాదళ పురోభివృద్ధి, దానికి అనుబంధంగా గల నౌకా నిర్మాణ పరిశ్రమ విస్తరణ పెద్ద ఎత్తున జరిగింది. యొకుసుకా ఓడ నిర్మాణ కేంద్రాలలో 1875లో మొదటి యుద్ధ నౌక నిర్మించబడింది. 1878లో 900 టన్నుల ఏట 'సీకి' జపాన్ నావికులతో ఐరోపాకు ప్రాయాణించింది. 1882 నాటికి, నౌకా వ్యవహారాలకు సంబంధించి, జపాన్ స్వయంసమృద్ధిని సాధించింది. 1873లో మొత్తం కలిపి, 13,000 టన్నులగల 17 ఓడల దళం, 189 నాటికి 57,6000 టన్నులతో కూడిన 28 ఓడల దళమైంది. దీనికి 24 టార్పిడో బోట్లుకూడా ఉన్నాయి. నాటికీ, ప్రపంచ జపాన్ ఆధిక్యతను గుర్తించింది.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి.

1.ఏ సంవత్సరంలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం ప్రవేశపెట్టడం జరిగింది.

2.1887 తర్వాత జపాన్ (సైన్యాన్ని) ఏ ఐరోపా సైనిక తరహాలో ఏర్పాటు చేశారు.

## 21.6. రైల్వేలను ప్రవేశపెట్టుట

పరిపాలన, విద్య, సైన్యాల ఆధునీకరణ అనేది, పారిశ్రామిక ఆర్థిక ప్రగతిమీద ఆధారపడి ఉంది. భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ పనికిరాకపోగా, పాశ్చాత్య సాంకేతిక, వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని, పారిశ్రామిక, రవాణా, వ్యవసాయిక రంగాలలో వినియోగించవలసిన అవసరమేర్పడింది. ఆర్థిక విప్లవ సాధనకు రవాణా, వార్తాప్రసారాలు సాధనాలు కాబట్టి, రైల్వే, తంతి, తపాలా వ్యవస్థల నిర్మాణానికి మేజీ నాయకులు తమ శక్తులను వినియోగించారు.

రైల్వేల నిర్మాణం రవాణాసౌకర్యాలను మెరుగుపరచి, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు తోడ్పడడమేగాక, జాతి ఐక్యతాబంధంగా కూడా ఉపయోగపడింది. 1872లో టోక్యో, యోకోహామాల మధ్య, 18 మైళ్ళ పొడవైన మొదటి రైలుమార్గాన్ని ప్రయాణీకులకు తెరిచారు. 1873 తర్వాత రైలు రోడ్లు వేసే కార్యక్రమం వేగంగా సాగింది. ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ పనినంతా, పబ్లిక్ వర్క్స్ శాఖకు అప్పగించారు. కాని, 1885లో మంత్రి మండలి ప్రత్యక్ష అదుపులో, రైల్వే బ్యూరోను ఏర్పాటుచేశారు. 1890లో దీని పేరు రైల్వే బోర్డుగా మారింది. రవాణా సౌకర్యాల అభివృద్ధి మరింత వేగం కావడంకోసం, రైలు రోడ్లపనికి ప్రైవేట్ రైల్వే కంపెనీలను కూడాప్రోత్సహించడం జరిగింది. ఈ అభివద్ధి కార్యక్రమంలో రెండు సంస్థలూ, అద్భుతంగా కృషిచేశాయి. 1894 నాటికి 2,118 మైళ్ళ పొడవు రైలు రోడ్డు పనిపూర్తయి, ఉపయోగంలోనికి వచ్చింది. ఈ అభివృద్ధి, వాణిజ్యం, వాణిజ్యం పెరుగుదలకు విశేషంగా తోడ్పడింది. అంతేగాక, విభిన్న తెగలకు చెందిన ప్రజలకు పరస్పర సన్నిహిత సంబంధాలు కలుగడంలో సహాయపడింది.

BRAOU

## 23.2.2 వలసాధిపత్య ప్రయత్నంలో, స్వలాభాపేక్షలకై రష్యా జపాన్ మధ్య ఏర్పడిన స్పర్థ

తాను కోరుకునే ఈ క్రింది అంశాలపై, గుర్తింపును జపాన్ అభిలాషించింది.

1. చైనా వ్యవహారాలలో ప్రమేయం
2. కొరియాలో తిరుగులేని స్థానం
3. మంచూరియాలోనికి స్వేచ్ఛా ప్రవేశం (Open door policy)

### 23.2.2.1 చైనా

చైనా - జపాన్ యుద్ధం తరువాత, చైనాలో జపాన్ చెప్పుకోదగ్గ లాభాలను పొందింది. అయితే, ప్రముఖ ఐరోపా దేశాల జోక్యంవల్ల, రావలసిన లాభాలు పోయాయి.

అయితే, జోక్యం చేసుకొన్నందుకుగాను, రష్యా లాభాన్ని పొందింది. రష్యా ట్రాన్స్-సైబీరియన్ రైల్వే నిర్మాణాన్ని గావించడానికి, చైనా అంగీకరించింది. దీనివల్ల ఉత్తర మంచూరియాలో రష్యాకు స్థావరమేర్పడింది. ఇంతేగాకుండా, తాను జపాన్‌కు చెల్లించవలసిన నష్టపరిహారనిమిత్తం, చైనా, ఫ్రాన్స్ నుండి కొంత ధనాన్ని ఋణంగా తీసికొంది. ఈ ఋణానికి రష్యా హామీనిచ్చింది. ఆ విధంగా, రష్యా ఆర్థిక సంరక్షకత్వాన్ని నెలకొల్పింది.

### 23.2.2.2 కొరియా

చైనా-జపాన్ యుద్ధఫలితంగా, కొరియాలో జపాన్‌కు ప్రముఖస్థానం లభించింది. అయితే, దీన్ని 1895 చివరి భాగానికి, జపాన్ జారవిడుచుకొంది. ఆ సంవత్సరంలో, కొరియాలో తిరుగుబాటు చెలరేగింది. ఇందులో జపాన్ పాల్గొంది. ఈ తిరుగుబాటులో కొరియా రాణి హత్య కావించబడింది. రాజు, రాజకుమారుడు, రష్యా దౌత్య కార్యాలయంలో ఆశ్రయం పొందారు. అక్కడ, వారు, రష్యా ప్రభావానికి లోబడిపోయారు. ఆ తరువాతి సంవత్సరాలలో, కొరియాలో తన ప్రత్యేక స్థానానికై రష్యా గుర్తింపు పొందడానికి, జపాన్ ప్రయత్నించింది. 1896, జూన్ 5వ యమాగతాలోబనోవ్ అంగీకారంపై సంతకాలు జరిగాయి. 1898, ఏప్రియల్ 18వ తేదీన, నిషిరోసెన్ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అయితే, ఈ ఒప్పందాలను రష్యా ఖాతరు చేయలేదు.

### 22.2.2.3 చైనా, మంచూరియాలలో తమ పలుకుబడి కేంద్రాల్ని (Spheres of influence) విస్తృతపరచుకోవడానికి ఐరోపా దేశాల పోటీ

చైనాలో కౌలు భూముల కొరకు, పలుకుబడి కేంద్రాల కొరకు, ఐరోపా దేశాల వారు పోటీ పడటమనేది, 1897లో ఆరంభమైంది.

జపాన్‌తో చేసిన యుద్ధం ద్వారా, చైనా బలహీనత, ప్రపంచానికి స్పష్టమైంది. షాన్‌టుంగ్ రాష్ట్రంలోని కియాచౌ నౌకాశ్రయంపై 98 ఏళ్ళ కౌలును, జర్మనీ, 1897లో డిమాండ్ చేసింది. అక్కడ ఒక నగరాన్ని, రైలు మార్గాన్ని నిర్మించింది. తన వంతుగా, రష్యా లియాటుంగ్ ద్వీపకల్పాన్ని, డైరాన్, ఆర్థర్ రేవులపై, 1898లో కౌలును డిమాండ్ చేసి, సాధించింది. అంతకుముందు, మూడు సంవత్సరాల క్రింద యిదే ద్వీపకల్పంపై జపాన్ ఆధిక్యత పొందకుండా, రష్యా అరికట్టింది. ఆ ద్వీపకల్పంలో పొందిన కౌలు ప్రాంతాలను, రైలు మార్గాలద్వారా కలిపింది. రష్యా-చైనా బ్యాంక్ ఒకటి స్థాపించబడింది. రష్యా ఆ విధంగా ఒక నౌకాశ్రయాన్ని సంపాదించింది. ఉత్తర చైనాలో, మంచూరియాలో తన ఆధిపత్యాన్ని పెంచుకొంది. ఈ స్థితి, జపాన్‌కు భరింపశక్యం కానిది, అవమానకరమైనది. అయితే, జపాన్‌కూడా ఫార్మోజా ద్వీపకల్పానికి ప్రక్కగా ఫూకియన్ రాష్ట్రంలో తన పలుకుబడి కేంద్రాన్ని స్థాపించుకొంది. అయితే, లియాటుంగ్ ద్వీపకల్పంలో జరిగిన అన్యాయానికి,



BRAOU

ఇది ప్రత్యామ్నాయం కాదు ఆ నష్టం పూరింపలేనిది. బ్రిటన్ కూడా కౌలుకు సంపాదించుకొంది. దక్షిణ చైనాలో కొంత భాగాన్ని, ఫ్రాన్స్ కూడా కౌలుకు సంపాదించుకొంది. అయితే, ఫ్రాన్స్, బ్రిటన్‌లను జపాన్ తన ప్రత్యర్థులుగా పరిగణించలేదు.

## 23.2.4 చైనాలో బాక్సర్ తిరుగుబాటును అణచడంలో జపాన్ పాత్ర

చైనాలో సంస్కరణోద్యమం ఆరంభమైంది. అప్పటి యువ చక్రవర్తి నాయకత్వంలో, అభ్యుదయ వాదులు, జపాన్ లాగానే తమ దేశాన్ని కూడా పునర్వ్యవస్థీకరించుకోవాలని ప్రయత్నాలు చేసారు. అయితే, దీనికి వ్యతిరేకత బయలుదేరింది. ఈ వ్యతిరేకోద్యమానికి నాయకత్వం వహించిన సాంప్రదాయవాదుల పార్టీని, "బాక్సర్" లు అంటారు. ఈ బాక్సర్‌లు 1900 ల సంవత్సరంలో బలప్రయోగం ద్వారా, తమ దేశం నుండి పాశ్చాత్యులను తరిమివేయాలని ప్రయత్నం చేసారు. పీకింగ్‌లోని విదేశీయులపై దాడి జరిపారు. క్రైస్తవ మిషనరీలు చంపబడ్డారు. ఈ బాక్సర్ల తిరుగుబాటుకు వ్యతిరేకంగా, ఒక అంతర్జాతీయ సైన్యం ఏర్పాటు కాబడింది. జపాన్ ఈ విషయంలో చొరవ తీసికొని, విదేశీయుల రక్షణకు పెద్దఎత్తున ప్రయత్నాలు చేసింది. క్రమశిక్షణాయుతంగా సకాలంలో జపనీయులు చేసిన సేవ, విదేశీయులపై ప్రగాఢ ముద్రను వేసింది. పీకింగ్‌లో వ్యవసాయదారులను జపనీయులు రక్షించారు. ఫలితంగా, చైనా వ్యవహారాలకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశాలలో, జపాన్ తన అభిప్రాయాన్ని చెప్పడానికి, ఈ పరిస్థితి దోహదం చేసింది. అయితే, బాక్సర్ తిరుగుబాటు వల్ల జపాన్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభించినా, రష్యాతో కొత్త సమస్యలు ఎదురయ్యాయి.

## 23.2.5 మంచూరియాలో స్వలాభాపేక్షలమధ్య స్పర్థ

చైనాలోని బాక్సర్ తిరుగుబాటువల్ల రష్యా కూడా లాభాన్ని పొందింది. రష్యా, మంచూరియాలో తన పౌరులను, వారి ఆస్తులను రక్షించే నెపంపై, తన సైన్యాన్ని అక్కడికి హుటాహుటిన పంపింది. తిరుగుబాటు అణచబడింది. అయినా, మంచూరియాలో తన సైన్యాన్ని రష్యా అలాగే ఉంచింది. జపాన్ అందుకు నిరసన తెలిపింది. మంచూరియాలో ప్రాదేశికా సమగ్రతా సూత్రాన్ని (Territorial Integrity), స్వేచ్ఛా ప్రవేశ సిద్ధాంతాన్ని (Open door policy), అందరూ అంగీకరించేందుకు, అమెరికా ప్రయత్నం చేసింది. చివరికి 1902 ఏప్రియల్‌లో, తన సైన్యాన్ని మంచూరియా నుండి ఉపసంహరించటానికి, రష్యా అంగీకరించింది. అయితే, అన్నమాటను నిలుపుకోలేదు. మంచూరియాను శాశ్వతంగా ఆక్రమించాలన్నది దాని నిర్ణయమైనట్లుగా కనిపించింది. ఎందుకంటే, చైనాతో ఒక ఒప్పందం చేసుకోవాలని రష్యా కోరింది. ఆ ఒప్పందానికి అంగీకరిస్తే, మంచూరియా రష్యాలోని రాష్ట్రాలతో ఒకటవుతుంది. అందుచేత, ఆ ఒప్పంద ప్రతిపాదనను అమెరికా, బ్రిటన్, జపాన్‌లు వ్యతిరేకించాయి. అయినప్పటికీ, 1903 సంవత్సరంలో, రష్యా, మంచూరియాలో ప్రత్యేక సదుపాయాలను పొందింది. మంచూరియా తన పాలన క్రింద ఉన్నట్లుగానే, రష్యా మంచూరియాలో ఒక రాజప్రతినిధిని నియమించింది కూడా.

## 3.2.6 ఆంగ్లో-జపాన్ సంధి, 1902

మంచూరియాలో తన విధానాన్ని కొనసాగించాలన్న రష్యా నిర్ణయం, జపాన్, ఇంగ్లాండ్‌లలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. రష్యాతో ఒక ఒప్పందం కుదురుతుందని 1901 వరకు, బ్రిటన్ ఆశించింది. అలాగే జపాన్ కూడా ఆశించింది. బ్రిటన్‌తో ఒప్పందం కన్నా, రష్యాతో ఒక ఒప్పందానికి రావడంవల్లనే, కొరియాలో తన స్వలాభాలకు మేలు చేకూరుతుందని, అప్పటి జపాన్ ప్రధానమంత్రి ఇటోహిరోబూమి విశ్వసించాడు. అయితే, ఇటో పదవి నుంచి వైదొలగగా, యమాగతా ఆశ్రితుడైన జనరల్ కత్సూర క్రొత్త ప్రధానమంత్రి అయ్యాడు. రష్యాతో యుద్ధం తప్పదని యమాగత విశ్వసించాడు. ఈ రెండు దేశాలకు రష్యాపట్లగల భయాందోళనలు, జపాన్- ఇంగ్లాండ్‌లను దగ్గరయ్యేట్లు

BRAOU

చేసాయి. 1902 జనవరి 30వ తేదీన, రెండు దేశాలమధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అలా, ఆంగ్లో-జపాన్ సంధి ఏర్పడింది. చైనాలో ఇంగ్లాండ్ ప్రధాన స్వలాభాపేక్షను ఈ సంధి గుర్తించింది. అలాగే, కొరియాలో జపాన్ ప్రాధాన్యతను ఇంగ్లాండ్ గుర్తించింది. చైనా, కొరియాల ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యం, స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతాన్ని గుర్తిస్తున్నట్లు రెండు దేశాలు స్పష్టం చేశాయి. చైనాలో ఇంగ్లాండ్, జపాన్ రెండు ద1శాల స్వలాభాపేక్షలను గుర్తించడం, రాజకీయ, వాణిజ్య పారిశ్రామిక రంగాలలో కొరియాలో జపాన్ ప్రాధాన్యతను గుర్తించడం, ఈ ఒప్పందం విశిష్టత. ఈ ఒప్పందం ద్వారా, అంతవరకు అనుసరిస్తూ వస్తున్న బ్రిటన్ ఏకాంతవాసం, అంతమైంది. జపాన్ అగ్రదేశాల స్థాయికి ఎదిగింది. మంచూరియా, కొరియాలలో, రష్యా ప్రమాదాన్ని ఎదుర్కొనే స్వేచ్ఛ దానికి లభించింది. జపాన్‌కు లండన్‌లోని బ్యాంకర్ల మద్దతు కూడా లభించింది. అప్పట్లో అది జపాన్‌కు అత్యంతావసరం. ఇంగ్లాండ్, జపాన్‌ల మధ్య జరిగిన ఈ సంధి, మొదట్లో, 5 సంవత్సరాల కాలానికని ఉద్దేశించబడింది. అయితే, 1945లో మరో 5 ఏళ్ళకు, 1911లో మరో 10 ఏళ్ళకు, ఈ సంధి పొడిగించబడింది. 1922లో ఈ సంధిని బ్రిటన్ వదిలేసింది. అలా, దాదాపు 20 సంత్సరాలపాటు, బ్రిటన్, జపాన్‌ల మధ్య ఈ సంధి అమలులో ఉంది.

ఆంగ్లో-జపాన్ సంధి ఫలితంగా, రష్యా-చైనాల మధ్య 1902, ఏప్రియల్‌లో ఒక సంధి జరిగింది. 18 నెలల కాలంలో, మూడు దశాలలో, మంచూరియా నుండి తన సైన్యాన్ని ఉపసంహరిస్తానని రష్యా వాగ్దానం చేసింది. అయితే, కొరియాలో జపాన్ స్వలాభాలను గుర్తించి, గౌరవించేది, లేనిదీ, ఈ సంధి పేర్కొనలేదు. ఈలోగా జపాన్, కొరియాలో కీలక స్థావరాలను సంపాదించ నారంభించింది. రష్యాతో సంప్రదింపులు జరపాలని 1903 జూన్‌లో, జపాన్ నిర్ణయించింది. మంచూరియాలో రష్యా హక్కులను గుర్తించడానికి అంగీకరించింది. అందుకు ప్రతిఫలంగా, కొరియాలో తన ప్రత్యేక స్థానాన్ని రష్యా గుర్తించాలని కోరింది. 1904 జనవరి వరకు, ఉభయదేశాల మధ్య, చర్చలు, సంప్రదింపులు కొనసాగాయి. అయితే, ఎలాంటి అంగీకారం కుదరలేదు. చివరకు జపాన్ తన నిబంధనలను ప్రకటించింది. ఫిబ్రవరి 4 వరకు, రష్యా నుండి ఎలాంటి ప్రత్యుత్తరం లేదు. అందుచేత, జపాన్ ప్రభుత్వం యుద్ధానికి సన్నిద్ధమైంది. రష్యాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొంది. యూలునదిని దాటి, రష్యా సైన్యం కొరియాలోకి ప్రవేశించింది. ఫిబ్రవరి 8న, ఆర్థర్ రేవువద్ద రష్యా నౌకాదళంపై అడ్మిరల్ టోగో దాడిచేసి, దానిని చిత్తుగా ఓడించాడు. ఆ తరువాత రెండురోజులకు, జపాన్ రష్యాపై యుద్ధాన్ని ప్రకటించింది.

### I. మీ అవగాహన పరీక్షించుకోండి

1. చైనాలోని ఏ ప్రాంతం కొరకు రష్యా, జపాన్‌ల మధ్య స్పర్థ ఏర్పడింది.
2. ఆంగ్లో-జపాన్ సంధి ఫలితంగా, చైనాలో ఏ ప్రాంతంలో, జపాన్ యొక్క ప్రత్యేక స్వలాభ హక్కును, బ్రిటన్ గుర్తించింది.

## 23.3 యుద్ధక్రమం

రష్యా-జపాన్ యుద్ధం, ప్రధానంగా, మంచూరియా భూభాగంపై జరిగింది. మంచూరియా ఒకప్పుడు చైనాకు చెందిన భూభాగం. భూ, సముద్రయుద్ధాలలో, జపాన్ విజయ పరంపరలను సాధించింది. 1904, ఫిబ్రవరి 8వ తేదీన, జపాన్ సైన్యం ఆర్థర్ రేవులోని రష్యా నౌకాదళాన్ని చావుదెబ్బతీసింది. అదేరోజు, కొరియా ముఖ్యపట్టణమైన సియోల్‌ను జపాన్ సైన్యమాక్రమించింది. జనరల్ కురోకి, సియోల్ నుండి ఉత్తరదిశగా పురోగమించడంతో యూలునది యుద్ధమారంభమైంది. 1905, జనవరి 1వ తేదీన జనరల్ నోగే, ఆర్థర్ రేవును ఆక్రమించాడు. దక్షిణ మంచూరియా నుండి రష్యన్లు తరిమివేయబడ్డారు. మార్షల్ ఒయామా ఉత్తరదిశగా పురోగమించాడు. జనరల్ నోగే నాయకత్వంలో ఆర్థర్ రేవులో విజయాలను సాధించిన యుద్ధవీరులు కూడా మార్షల్ ఒయామా

B R A O U

యించబడ్డాయి. ఇందుకు చైనా అంగీకారం పొందాలన్నది, అందులో ఒక షరతు. 1905, డిసెంబర్ 22న షరతకాలు కాబడ్డ 'కొమూర' సంధి ద్వారా జపాన్, చైనా అనుమతిని పొందింది. మరో ఒప్పందం కూడా, చైనా-జపాన్‌ల మధ్య జరిగింది. ఈ ఒప్పందాల ఫలితంగా దక్షిణమంచూరియా రైల్వే కంపెనీని జపాన్ స్థాపించింది. దీన్ని "హాన్ యేపింగ్ కంపెనీ" అని కూడా అంటారు. మంచూరియాలోనికి జపాన్ చొచ్చుకుపోవటానికి, ఈ కంపెనీ శక్తివంతమైన సాధనమైంది. మధ్య చైనాలో ఈ హాన్‌యేపింగ్ కంపెనీ, బొగ్గు, ఇనుము గనులను, ఉక్కు కర్మాగారాలను సంపాదించింది. ఈ కంపెనీ పనిచేసే విధానం, విదేశీయులలో అసూయకు, భయాందోళనలకు కారణభూతమైంది. దక్షిణ మంచూరియాల్లో జపనీయులు కాని విదేశీయులందరికీ, ఈ కంపెనీని అడ్డం పెట్టుకొని, అక్కడ నుండి ఉద్వాసన చేస్తారేమోనని వారు భయపడసాగారు.

### 23.5.4 ఆసియాపై ప్రభావం

ఆసియాపై ఈ యుద్ధం ప్రగాఢమైన ముద్రవేసింది. అతి చిన్నదేశమైన జపాన్ ఐరోపాలో అతి పెద్దది, శక్తివంతమైన రష్యాను జయించిందన్న సత్యం, ఆసియా ప్రజలలో నూతనోత్తేజాన్ని కలిగించింది. ఆసియా ప్రజల రాజకీయ దృక్పథంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. పర్షియా, హిందూదేశం, చైనాలలో, జాతీయవాదులకు ఈ విజయం ఎంతో స్ఫూర్తినిచ్చింది. తమ దేశాలు కూడా జపాన్‌లాగా ఉన్నతస్థితిని అందుకోవాలని, కలలు కనసాగారు. అంటే, జపాన్ వారికి ఆదర్శమైందన్నమాట.

### II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. పోర్ట్స్‌మౌత్ సంధి కొరియాలో, జపాన్‌కు ఎలాంటి స్థాయిని కల్పించింది?
2. రష్యాపై, జపాన్ సాధించిన విజయాలు, ఆసియా వలసరాజ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని కలగించాయి.

## 23.6 సంగ్రహంగా

1. రష్యా, జపాన్ మధ్య, చైనా దేశంలో స్వలాభాపేక్షకై ఏర్పడిన స్పర్థలు, రష్యా, జపాన్ యుద్ధానికి ముఖ్యకారణమైంది?
2. ఈ యుద్ధం అధికంగా చైనాయందలి మంచూరియా భూభాగంపై జరిగింది. యుద్ధం ఫిబ్రవరి 1904 లో మొదలై మే 1905లో, రష్యా ఓటమితో అంతమైంది.
3. పోర్ట్స్‌మౌత్ సంధితో ముగిసిన ఈ యుద్ధం వల్ల జపాన్ అనేక లాభాలను పొందింది. దీంతో రష్యాకు కూడా గుణపాఠం లభించింది. కొరియాలో జపాన్ ఆధిపత్యాన్ని గుర్తించింది.
4. జపాన్, రష్యాపై సాధించిన విజయాలు ప్రపంచ దేశాల్లో సంభ్రమాశ్చర్యాలు కల్గించాయి. ఆసియా ఖండమందలి వలసల ప్రజలు స్వాతంత్ర్యం కొరకు పోరాడటానికై ఉత్తేజితులయ్యారు.

## 23.7 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. మంచూరియా
   2. కొరియా

II. 1. కొరియాలో జపాన్ సర్వోన్నతాధికారం గుర్తించబడింది.
   2. జపాన్, రష్యాపై సాధించిన విజయం, ఆసియా యందలి, వలస రాజ్యాలను స్వాతంత్ర్య పోరాటానికై ఉత్తేజపరిచింది.

BRAOU

## 23.8 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయుండి.**

1. రష్యా-జపాన్ యుద్ధానికి గల కారణాలను క్లుప్తంగా సమీక్షించండి.
2. 1902 ఆంగ్లో-జపనీయుల మైత్రి కారణాలు, షరతులు, ఫలితాలేమి?
3. రష్యా-జపాన్ యుద్ధ ఫలితాలను పరిశీలించండి?

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయుండి.**

1. రష్యా-జపాన్ యుద్ధక్రమాన్ని క్లుప్తంగా వర్ణించండి.
2. పోర్ట్స్‌మౌత్ సంధి షరతులెవ్వి?
3. చైనాపై రష్యా-జపాన్ యుద్ధప్రభావాన్ని పరిశీలించండి.

## 23.9 ఉపయుక్త గ్రంథాలు


1. Alhmed L.L. : *A Comprehensive History of the Far East*
2. Paur Hibbert Clyde : *The Far Eat - History of the Impact of the West on Eastern Asia*
3. Shivkumar & Jain S. : *Hitory of Modem Japan*
4. Singh A.K. : *History of Japan Modern Times*
5. Vinacke H.M. : *A History of the Far East in Modern Times*


— కె. మల్లికార్జునరావ్

B R A O U

ఈ వర్గంలోని కోర్కెలు, షాంటుంగ్‌కు చెందినటువంటివి. షాంటుంగ్‌ను యుద్ధానంతరం, జర్మనీకి తిరిగి ఇవ్వడానికి చైనా అంగీకరించరాదు. చైనా అదనంగా కొన్ని నూతన నౌకా కేంద్రాలను, రైల్వే సదుపాయాలను, జపాన్‌కు ఇవ్వాలి.

వర్గం 2

దక్షిణ మంచూరియా, తూర్పు లోతట్టు మంగోలియాలకు చెందిన కోర్కెలివి. అనేక ప్రత్యేక సదుపాయాలను ఇవ్వడం ద్వారా, జపాన్‌కు ఆ ప్రాంతంలో గల ప్రత్యేక శ్రద్ధను చైనా గుర్తించాలి.

వర్గం 3

ఇందులోని కోర్కెలు హాన్‌యేసింగ్ కంపెనీకి చెందినవి. ఈ కంపెనీ చైనా జపాన్‌ల సంయుక్త నిర్వహణలో ఉండాలి. కంపెనీలో తనకుగల హక్కులను, జపాన్ అనుమతి లేకుండా, చైనా మరెవరికి ఇవ్వరాదు.

వర్గం 4

చైనా, తన తీరంవెంట, నౌకాశ్రయాలనుగాని, ద్వీపాలనుగాని, జపాన్‌కు మినహా మరి ఏ యితర దేశాలవారికి కౌలుకుగాని, శాశ్వతంగాగాని ఇవ్వటం నిషేధించబడింది.

వర్గం 5

ఈ వర్గంలోని కోర్కెల ప్రకారం, రాజకీయ, ఆర్థిక, సైనిక వ్యవహారాలలో, చైనా, జపాన్ సలహాదారులను నియమించుకోవాలి. చైనాలోని ప్రధాన నగరాలలో, పోలీస్‌శాఖ చైనా, జపాన్‌ల సంయుక్తపాలనలో ఉండాలి.

ఫార్మోజాకు ఎదురుగా ఉన్న ఫూకియన్ రాష్ట్రంలో, గనులు, నౌకాశ్రయాలు, రోడ్ల అభివృద్ధిని జపాన్ గుత్తాధిపత్యంగా చేయాలి. జపాన్ నుండి ఆయుధాల కొనుగోలుకు చైనా, జపాన్‌తో ఒక ఒప్పందం చేసుకోవాలి. మత సిద్ధాంతాలను ప్రచారం చేసుకునే జపాన్ హక్కును, చైనా అంగీకరించాలి. చైనా నడిబొడ్డులో జపాన్ వారు వైద్యశాలలు, విద్యాలయాలు, దేవాలయాలు నిర్మించడానికి అనుమతించాలి.

పీకింగ్‌లో జపాన్ మంత్రి హియోకి. ఈ కోర్కెలను చైనా అధ్యక్షుడైన యువాన్-షికైకు అందజేసాడు. వీటిని రహస్యంగా ఉంచాలని నొక్కిచెప్పాడు. అయితే, అనధికార వర్గాల ద్వారా వీటివి బయటకు పొక్కించింది. ఇది తెలియగానే, చైనా ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. విదేశీ వర్గాలు తీవ్రంగా విమర్శించాయి. జపాన్‌లో కూడా ఈ కోర్కెలకు వ్యతిరేకత వ్యక్తమైంది.

అయితే, చైనా ఆయుధ పోరాటాన్ని జరిపే పరిస్థితిలో లేదు. ఐరోపా దేశాలవారు, మొదటి ప్రపంచయుద్ధంలో మునిగి వున్నారు. ఈ విషయంపై బలప్రయోగానికి అమెరికా సముఖంగా లేదు. ఈలోగా చైనా, జపాన్‌ల మధ్య చర్చలు, సంప్రదింపులు అంతులేకుండా జరిగాయి. చిట్టచివరకు, 1915 మే 7వ తేదీన, జపాన్ చైనాకు తుది హెచ్చరికను పంపింది. మొదటి నాలుగు వర్గాలలోని కోర్కెలను అంగీకరించి తీరాలన్నది, ఈ హెచ్చరిక సారాంశం. 5వ వర్గంలోని కోర్కెలపై చర్చలను వాయిదా వేయడానికి జపాన్ సంసిద్ధతను తెలిపింది. చైనా లొంగిపోక తప్పలేదు. మే 25వ తేదీన, చైనా, జపాన్‌లు అనేక సంధులపై సంతకాలు చేసాయి. పత్రాలను ఇచ్చిపుచ్చుకొన్నాయి.

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

1. ఏసంధి ద్వారా మొదటి ప్రపంచయుద్ధంలో జపాన్, బ్రిటన్‌కు సహాయపడటానికి అంగీకరించింది.
2. జపాన్ 21 కోర్కెలలో చైనా ఏ వర్గానికి చెందిన కోర్కెలను అంగీకరించింది మరే వర్గానికి చెందిన కోర్కెలను ఆపింది.

## 24.4 మొదటి ప్రపంచ యుద్ధం - జపాన్ పొందిన లాభాలు

ఈ సంధులన్నింటి ద్వారా, జపాన్ ఈ క్రింది లాభాలను పొందింది.

1. షాంటుంగ్, జపాన్ ప్రభావ మండలాలుగా గుర్తించబడింది.
2. దక్షిణ మంచూరియాలో ఆదనపు సౌకర్యాలతో పాటుగా, క్వాన్‌టుంగ్‌పై కౌలు 99 సంవత్సరాలకు పెంచబడింది.
3. ఫూకియాన్‌లో రైలు మార్గాలు, నౌకాశ్రయ నిర్మాణాలకు విదేశీ పెట్టుబడులు పొందవలెనంటే, చైనా ముందుగా జపాన్‌తో సంప్రదించాలి.

తూర్పు లోతట్టు మంగోలియాలో, 1916లో అంశాంతి పెల్లుబికింది. గొడవలు చెలరేగాయి. ఆ ప్రాంతంపై తన అధికారాన్ని బలపరచుకోడానికి, జపాన్‌కు అదొక అవకాశాన్నిచ్చింది. 1916లో, రష్యాతో ఆయిదేళ్ళ రక్షణా ఒప్పందం ద్వారా, జపాన్ స్థానం మరింత బలపడింది. ఆ రక్షణ సంధి ద్వారా, ఉభయదేశాలు సంయుక్త చర్యకు అంగీకరించాయి. షాంటుంగ్, పసిఫిక్, మహాసముద్రంలోని ద్వీపాలలో, జపాన్ అభిమతాలను పారిస్ శాంతి సమావేశంలో తాము సమర్ధిస్తామని, బ్రిటన్, ఫ్రాన్సులు, 1917 ఆరంభంలో, రహస్య సంధుల ద్వారా జపాన్‌కు అభయమిచ్చాయి. జపాన్ మార్గానికి తాము అడ్డురామని, రహస్యసంధుల ద్వారానే, ఇటలీ, రష్యాలు కూడా వాగ్దానం చేసాయి. లాన్‌సింగ్‌షి ఒప్పందం ద్వారా, అమెరికా కూడా జపాన్ ప్రతిపాదనను అంగీకరించినట్లే కనిపించింది.

పీకింగ్‌లోని "అన్‌ఫ్వ్యాముతా"పై జపాన్ తన ఆధిపత్యాన్ని నెలకొల్పింది. యువాన్-షి-కై మరణం తర్వాత అధికారంలో కొచ్చిన ఆ సైనిక ముఠాప్రభుత్వం, లంచగొండి ప్రభుత్వం. ఈ అన్‌ఫ్వ్యా ముఠా, జపాన్‌కు, చైనాలో ఎన్నో సైనిక లాభాలను కలుగజేసింది.

## 24.5 సైబీరియా దండయాత్ర

ఇదిలా ఉండగా, 1917లో బోల్షివిక్ విప్లవ ఫలితంగా, రష్యాలో, జార్ చక్రవర్తి ప్రభుత్వం కూలిపోయింది. సైబీరియాలో చిక్కుపడిపోయిన చెకొస్లోవేకియా సైన్యాన్ని రక్షించే నిమిత్తం, మిత్రరాజ్యాలవారు 1918 జూలైలో అక్కడికొక సైన్యాన్ని పంపారు. అయితే, అంతకుముందే రష్యాలోని అరాచక పరిస్థితులను అనువుగా చేసుకొని, తూర్పు సైబీరియాను ఆక్రమించే అవకాశాన్ని జపాన్ ఆలోచించింది. కనీసం తనకు అనుకూలమైన మిత్రప్రభుత్వాన్నైనా నెలకొల్పాలని యోచించింది. అందుచేత 1918 ఏప్రియల్ లోనే జపాన్ నౌకాదళం వ్లాడివోస్టక్ పట్టణాన్ని ఆక్రమించింది. మిత్రరాజ్యాలవారి సైన్యం సైబీరియాలో దిగగానే, అంతకు మూడింతల పెద్దదైన 75,000 మంది గల సైన్యాన్ని జపాన్ అక్కడికి పంపించింది. 1920లో మిత్రరాజ్యాల సైన్యం ఉపసంహరించబడింది. అయితే, జపాన్ సైన్యం మాత్రం అక్కడే వుంది. సైబీరియాలో ఒక పట్టణమైన, నికోలైయెస్క్‌లో కొంతమంది జపాన్‌వారు చంపబడ్డారు. ఈ సంఘటన అవకాశంగా తీసికొని, రష్యాభాగమైన సఖాలిన్‌ను జపాన్ ఆక్రమించింది. మొత్తంమీద, ఈ సైబీరియన్ దండయాత్ర చాలా ఖర్చుతో కూడినదే కాక, ప్రజావ్యతిరేకతను కూడా పొందింది. అందోళన తప్ప, జపాన్‌కు దీని ద్వారా వచ్చిన లాభమేమీ లేదు.

## 24.6 పారిస్ శాంతి చర్చలలో జపాన్

ఐరోపాలోనే కాక, తూర్పు ఆసియాలో కూడా అంతక్రితపు సమతుల్యస్థితి, మొదటి ప్రపంచయుద్ధం వల్ల తప్పింది. చైనాలో, పసిఫిక్ మహాసముద్రంలో, తన ఆధిపత్యాన్ని స్థాపించుకోడానికి, తన ఆర్థిక సౌభాగ్యాన్ని పెంచుకోడానికి, జపాన్‌కు ఈ యుద్ధం ఒక చక్కటి అవకాశాన్నిచ్చింది. యుద్ధం ద్వారా పొందిన లాభాలను, జపాన్ సుస్థిరం చేసుకోవాలనుకొంది. శాంతి సమావేశంలో,

BRAOU

## 24.11 ఉపయుక్త గ్రంథాలు


1.Allen, G.C. : *Modern Japan and its Problems*
2.Asakawa Kanichi : *The Russo-Japanese Conflict*
3.Brown, D.M. : *Nationalism in Japan*
4.Charles, R. Hicks : *Japan's Entry into the War, 1914*
5.John, A. White : *The Diplomacy of the Russo- Japanese War*
6.Mclaren, W.W : *Political History of the Japan during the Meiji Era 1867-1912*
7.Norman, E.H. : *Japan's Emergence as a Modern State*
8.Pooley, A.M. : *Japan's Foreign Policies (1920)*


## 24.12 పదకోశం

1.జన్‌రో = పెద్దలైన రాజకీయవేత్తతో కూడిన వ్యవస్థ.
2.సమురాయ్ = జపాన్‌లో సైనిక వర్గం.
3.యెన్ = జపాన్‌లో ద్రవ్యమానం.
4.జైబత్సు = జపాన్ ఆర్థిక జీవనాన్ని తమ ఆధీనంలో ఉంచుకున్న పారిశ్రామిక కుటుంబ సముదాయ

— కె. మల్లికార్జునరావ్

BRAOU

# ఖండం - VIII రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో జపాన్

ఈ ఖండంలో 3 భాగాలున్నాయి. అవి 25, 26, 27 రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో జపాన్‌లో పరిస్థితులు ఈ భాగాలలో సమీక్షించడం జరిగింది. పారిశ్రామికంగా, సైనికంగా జపాన్ అభివృద్ధి చెందడం, మంచూరియాపై జపాన్ దండయాత్ర, జపాన్ విజయాలు, చివరికి జపాన్ రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓటమి, ఈ భాగాలలో వివరించారు.

భాగం 25 : పారిశ్రామిక విస్తరణ సైనిక వాదం
భాగం 26 : చైనాలో సంఘర్షణ, మంచూరియాపై దాడి.
భాగం 27 : రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్.

BRAOU

## 25.2 వ్యవసాయ వ్యవస్థ నుండి పారిశ్రామిక వ్యవస్థకు జపాన్ మార్పు చెందుట

1938 నాటికి జపాన్ జనాభా, దాదాపు 72 మిలియన్లకు పెరిగింది. ఏటా మిలియన్ జనాభా చొప్పున, ప్రతి సంవత్సరం పెరుగుతూనే వుంది. అయినప్పటికీ, ప్రజల జీవన ప్రమాణం పెంచాలని జపాన్ నిర్ణయించింది. జపాన్‌లో చాలా భాగం భూమి, సేద్య యోగ్యంకాదు. ఫలితంగా, 1930 దశకంలో వ్యవసాయదారుల సంఖ్యవృద్ధి చెందలేదు. అయినప్పటికీ, చాలా భాగం నేల, సేద్యం-క్రిందకు తేబడింది. పెద్ద ఎత్తున వ్యవసాయం చేయబడింది. పెంట, చేపలు, చెత్త, చెదారం లాంటి ఎరువుల స్థానంలో, రసాయనిక ఎరువులు వాడారు. అయినప్పటికీ, జపాన్‌లోని భూయాజమాన్య పద్ధతి అభివృద్ధి నిరోధకంగా నిలిచింది. కాగా తక్కువ ధరకు, కొరియా ధాన్యాన్ని ఉత్పత్తి చేసింది. కొరియా పోటీని జపాన్ ఎదుర్కొనవలసి వచ్చింది. ఇంతేకాక జపాన్ పొటాష్, ఫాస్ఫేట్‌లను దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. ఇన్ని అవాంతరాలున్నా, 1930 దశకంలో తనకు కావలసిన ఆహారాన్ని చాలావరకు జపాన్ ఉత్పత్తి చేసుకొంది. కొరియానుండి కొద్దిపాటి ధాన్యాన్ని ఫార్మోజా నుండి చక్కెరను దిగుమతి చేసుకొంది. దాదాపు తనకు కావాలసిన ధాన్యాన్నంతా పండించుకొంది. దేశ వినియోగానికి అవసరమైన చేపలు కూడా సమృద్ధిగానే లభించాయి. మిగులు చేపలను ఎగుమతి కూడ చేసింది.

కాగా, 1930 దశకంలో జపాన్ రైతులు ముడి సిల్క్‌ను కూడా విస్తారంగా వుత్పత్తి చేసారు. చాలాభాగం సిల్క్ ఎగుమతి అయ్యేది. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే, అమెరికా ఆర్థికాభివృద్ధి బాగా వుంది. అమెరికాలో జపాన్ సిల్కుకు గిరాకి చాలా పెరిగింది. అయితే, 1929-1930 దశకం తొలి భాగంలో వచ్చిన ఆర్థికమాంద్యం వల్ల జపాన్ సిల్క్‌కు అమెరికాలో గిరాకి దాదాపు అంతరించిపోయిందనే చెప్పవచ్చు. జపాన్ ధాన్యం వెల కూడా దాదాపు పడిపోయింది. రైతులపై దీని వినాశకరప్రభావం పడింది. సిల్క్ ఉత్పత్తే జీవనాధారంగా గల ఎన్నో వ్యవసాయ కుటుంబాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. రైతులు పేదరికంతో కృంగిపోయారు. జపాన్, రేయాన్ ఉత్పత్తి పైకి తన దృష్టిని మరల్చింది. కొద్దికాలంలోనే రేయాన్ ఉత్పత్తిలో, ప్రపంచానికి నాయకత్వం వహించింది. అయినా, దానివలన రైతులకు వెంటనే లాభమేమీ కలుగలేదు.

## 25.3 పారిశ్రామికాభివృద్ధికి దారితీసిన పరిస్థితులు

పెరుగుతున్న జనాభా జీవన ప్రమాణాన్ని పెంచడానికి పారిశ్రామికాభివృద్ధికి కూడా సాధించాలని, జపాన్ వాంఛించింది. పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పరిశోధనలు చేయుడానికి, 1917 మార్చిలో, భౌతిక, రసాయన శాస్త్రాల సంస్థ నొకదానిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యుదుత్పాదనను పెంచ-డానికి పెద్ద ఎత్తున కృషిచేసింది. పరిశ్రమలు, వాణిజ్యం, నౌకానిర్మాణం సంయుక్తంగా పెరిగాయి. టోక్యో, యోకోహామా, నగోయా, నొసాకా-కోబ్‌లాంటి పట్టణ ప్రాంతాలలోనే జపాన్ పరిశ్రమలు వృద్ధి అయ్యాయి. 1929-39 మధ్యకాలంలో పారిశ్రామిక వుత్పత్తి 80 శాతానికి పైగా వృద్ధి అయింది.

ఈక్రింది రెండు పద్ధతులు అనుసరించడం ద్వారా, జపాన్ పారిశ్రామిక విస్తరణను సాధించగలిగింది.

1) చిన్న తరహా పరిశ్రమలను ఎక్కువగా స్థాపించడం

2) భారీ పరిశ్రమలను విస్తరించడం

సిల్క్‌బట్టలు, కుండల ఉత్పత్తి, పింగాణీ సామాగ్రి మొదలైన సాంప్రదాయక హస్తకళా నైపుణ్యం గల పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు ఈ రంగంలోకి చేరతాయి. క్రొత్తగా ఉత్పత్తి అవుతున్న ఎలక్ట్రిక్ దీపాలు, సైకిళ్ళు, గృహోపకరణ వస్తువులు కూడా ఈ రంగంలోకే వస్తాయి. అయితే,

మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిలో, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి 20 శాతం మాత్రమే, ఆరంభంలో నూలు బట్టల పరిశ్రమలు, భారీ పరిశ్రమలుగా, విరివిగా స్థాపించబడ్డాయి. 1930 దశకంలో, జపాన్ నూలుబట్టలకు బాగా గిరాకీ ఉండేది. ఎగుమతులలో అదో ప్రధాన సరుకు. జపాన్ సిల్క్‌కు గిరాకి తగ్గాక కూడా, నూలు బట్టల గిరాకి అలాగేఉంది. జపాన్ నూలు బట్టలను చైనా, హిందూ దేశం, డచ్చి దీవులు ఎక్కువగా దిగుమతి చేసుకొనేవి.

## 25.3 పారిశ్రామికాభివృద్ధి

నిజానికి, ఉక్కు, నౌకా నిర్మాణ పరిశ్రమల లాంటి భారీ పరిశ్రమలు మొదటి ప్రపంచయుద్ధానికి పూర్వమే, జపాన్‌లో అభివృద్ధి చెందనారంభించాయి. అయితే, అభివృద్ధి పెరుగుదల చాలా మందకొడిగా సాగింది. ఎందుకంటే ఆ పరిశ్రమలు మొదట్లో కీలక అవసరాలకు నిర్దేశించబడ్డాయి. అయితే, ఇప్పుడు ఉత్పత్తిని పెంచటం అన్నది క్రొత్త లక్ష్యం అయింది. ఫలితంగా, ఉక్కు, రైలు ఇంజన్‌లు, రైలుపెట్టెలు, నౌకానిర్మాణం, భారీ యంత్రపరికరాలు మొదలైన వాటి ఉత్పత్తి అపారంగా పెరిగింది. విద్యుతుద్పాదక శక్తి నాలుగింతలు పెరిగింది. తక్కువ వేతనాలకు శ్రామికులు లభ్యంకావడం వల్ల, ప్రపంచ మార్కెట్లలో జపాన్‌కు మొదట్లో అనుకూల పరిస్థితి ఏర్పడింది. తరువాత, వ్యవస్థా నైపుణ్యం, మరింత శక్తివంతమైన యంత్రాలమీద, జపాన్ పారిశ్రామికాభివృద్ధి ఆధారపడింది.

పారిశ్రామికాభివృద్ధి, ముడిసరుకు, మార్కెట్లు రెండు ప్రధాన అవసరాలు. జపాన్‌కు బొగ్గు పుష్కలంగా లభిస్తుంది. జల విద్యుచ్ఛక్తిని కూడా అభివృద్ధి చేసింది. రాగిని కూడా ఉత్పత్తి చేసింది. అయితే, జపాన్‌లో ముడి ఇనుము లభ్యం కాదు. ఏమైనా, ఇనుము, ఉక్కు, పెట్రోలియం, ఎరువులు, రసాయనిక పరిశ్రమల కవసరమైన కొన్ని రసాయనాలకు, జపాన్ దిగుమతులపై ఆధారపడివుంది. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో జపాన్ అనుసరించిన సామ్రాజ్యవాద విధానాలకు, కొంతవరకు అవసరాలే కారణమని చెప్పవచ్చు. మంచూరియాను, చైనాలో కొన్ని రాష్ట్రాలను ఆక్రమించిన తరువాత ముడిసరుకులు, ఖచ్చితమైన మార్కెట్లు జపాన్‌కు సమృద్ధిగా లభించాయి.

## 25.4 పారిశ్రామికాభివృద్ధిలో జైబత్సు పాత్ర

జపాన్‌లో భారీ పరిశ్రమల అభివృద్ధికి, పెద్ద ఎత్తున వాణిజ్య, వ్యాపారాల పెరుగుదలకు, చాలావరకు జై బత్సు కారణమని చెప్పవచ్చు. మిత్సుయి, మిత్సుబిషి, యసుద, సుమిటోమో పారిశ్రామిక కుటుంబాల సముదాయాన్ని "జైబత్సు" అని పిలుస్తారు. వీరు నిర్వహించే పరిశ్రమలకు అనుబంధంగా, అనేక చిన్నచిన్న కుటుంబ యజమాన్య పరిశ్రమలు వుండేవి. వీరు పెద్ద పరిశ్రమలకు చిన్నచిన్న విడిభాగాలకు సరఫరా చేసేవారు. ఉపకాంట్రాక్టర్లుగా వ్యవహరించేవారు. మొత్తం సరుకులో 30 శాతం ఈ కుటుంబ యాజమాన్య పరిశ్రమల వారే ఉత్పత్తి చేసేవారు. అనుబంధ కుటుంబాల వారిని 'కార్టెల్స్' అనేవారు. ఉత్పత్తి, పంపకాలను వీరు నియంత్రణ చేసేవారు. ముఖ్య పరిశ్రమలలో, సరుకుల ధరలను అదుపులో ఉంచేవారు. రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో జపాన్ ఆర్థిక జీవితంలో ఇదొక ప్రధాన విశేషం. 1930, 1940 దశకాలంలో జైబత్సుకి ప్రభుత్వ ఆదరణ లభించింది. మిత్సుయి పారిశ్రామిక కుటుంబం, జపాన్‌లో పారిశ్రామిక గుత్తాధిపత్యం గల కుటుంబం అయింది. అనేక పారిశ్రామిక రంగాలలో ఇది, క్రిందినుండి పై దాకా విస్తరించింది. పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించింది. ఒక బ్యాంక్, జీవితభీమా సంస్థ రేయాన్, ఉక్కు, నూనెశుద్ధి కర్మాగారాలు, రబ్బర్, రసాయనాలు, సిమెంట్, గనుల పరిశ్రమలు ఇంకా అనేక కంపెనీలు మిత్సుయి కుటుంబ యాజమాన్యంలో వున్నాయి.

అంతేకాక, జపాన్ భూభాగాల విస్తరణ వల్లకూడా, జైబత్సు లాభాన్ని పొందింది. నూతనంగా

BRAOU

BRAOU

కలిసికట్టుగా, పనిచేయడానికి, ఈ యుద్ధం దోహదం చేసింది. కొరియాలో, జపాన్, తన సార్వభౌమాధికారాన్ని స్థాపించింది. ఫలితంగా, కొరియాపై రక్షక వలయాన్ని స్థాపించింది. ఆసియా, ఐరోపాలో కూడా సమతుల్యస్థితి దెబ్బతిన్నది. అతి చిన్న ఆసియా దేశమైన జపాన్, ఐరోపా దేశమైన రష్యాను ఓడించడమన్న సత్యం, ఆసియా ప్రజల ఆలోచనా విధానాన్ని చైతన్యవంతం చేసింది. భారత జాతీయ స్వాతంత్రయ సంగ్రామంలో అతివాద శకమారంభమైంది.

### 23.5.1 జపాన్ లాభాలు

యుద్ధ ఫలితాలతో జపాన్ సంతృప్తి పడలేదు. పోర్ట్స్‌మౌత్ సంధి ప్రజాదరణ పొందలేదు. జపాన్‌కు నష్టపరిహారం ఇచ్చే అంశం లేకపోటమే, అందుకు కారణం. సంధికి వ్యతిరేక ఉద్యమాలు తలెత్తాయి. అయినప్పటికీ, జపాన్ లాభాలను తక్కువగా అంచనావేసే వీలులేదు. దక్షిణ మంచూరియాలో, కొరియాలో, జపాన్ తన అధికారాన్ని స్థాపించుకొంది. రష్యా ప్రమాదం పూర్తిగా తొలగించబడింది. జపాన్ ప్రపంచ అగ్రదేశాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. చైనాలో తన ఆక్రమణ విధానాన్ని స్వేచ్ఛగా కొనసాగించే అవకాశం లభించింది. కొరియా, మంచూరియాలలో క్రొత్తగా లభ్యమైన మార్కెట్లవల్ల, జపాన్‌కు ఆర్థికంగా లాభించింది. వర్తక వ్యాపారాలు వృద్ధిచెందాయి. పశ్చిమ రాజ్యాలలో జపాన్ ఖ్యాతి పెరిగింది. 1905 ఆగస్టులో, ఆంగ్లో-జపాన్ మైత్రి సంధి తిరిగి కొనసాగించబడింది. కొరియా స్వాతంత్ర్య విషయం అందులో పేర్కొనబడలేదు. అంతే కాక, 1905 లో చైనా-జపాన్‌ల మధ్య సంధి జరగటానికి కూడా ఈ యుద్ధం కారణభూతమైంది.

### 23.5.2 రష్యాపై ప్రభావం

యుద్ధానంతరం, రష్యా అపజయం పొందిన దేశంగా అవతరించింది. ఈ అపజయంవల్ల, ఐరోపాలో రాజకీయాలు క్రొత్త మలుపులు తిరిగాయి. ఆసియాలో, రష్యా విస్తరణ అరికట్టబడింది. కనుక, రష్యా తన దిశను మార్చుకొని, బాల్కన్ ప్రాంతంలో తన పలుకుబడిని పెంచుకొంది. ఫలితంగా, జర్మనీ, ఆస్ట్రియాలతో స్పర్థ వచ్చింది. చైనాలో రష్యా పలుకుబడి తగ్గింది. అంతర్జాతీయంగా కూడా రష్యా పలుకుబడి గౌరవం తగ్గాయి.

ఈ యుద్ధంలో రష్యాలో బోల్షివిక్ విప్లవం తలెత్తడానికి దారితీసింది. జార్ చక్రవర్తుల పరిపాలనలోని బలహీనతలు ప్రపంచ ప్రజలకు, ముఖ్యంగా రష్యా ప్రజలకు, తెలిసి వచ్చాయి. ప్రజలలో అసంతృప్తి పెరిగింది. చిత్రమేమిటంటే, ఈ యుద్ధఫలితంగా, మంచూరియాలో, రష్యా, జపాన్‌ల మధ్య పరస్పర సహకారం పెరిగింది. 1907వ సంవత్సరంలో రష్యా, జపాన్‌లు మరింత సన్నిహితమైనాయి. ఉభయదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. మంచూరియాను తమ మధ్య విభజించుకోవడానికి జరిగిన రహస్య ఒప్పందం కూడా అందులో ఒకటి.

### 23.5.3 చైనాపై ప్రభావం

రష్యా-జపాన్ యుద్ధం వల్ల, భూభాగాలను నష్టపోయింది చైనా. చైనా ప్రాదేశిక సమగ్రతే ప్రమాదంలో పడింది. నిజానికి యుద్ధం ప్రధానంగా మంచూరియాలోనే జరిగింది. 1900వ సంవత్సరం నుండి, రష్యా సైనిక ఆక్రమణలో ఉన్నప్పటికీ, మంచూరియా అసలు చైనాకు చెందిన భూభాగం.

యుద్ధం తరువాత చైనాలో జాతీయా భావాలు ప్రగాఢమైనాయి. చైనా ప్రజలు జాతీయతను ప్రేమించి, గౌరవించసాగారు. యుద్ధం, శాంతి విషయంలో జపాన్ అనుసరించే పద్ధతులను అధ్యయనం చేయడానికి, అత్యధిక సంఖ్యలో చైనా విద్యార్థులు జపాన్‌కు వెళ్ళసాగారు. 1911వ సంవత్సరంలో చైనాలో ఆరంభమయిన సంస్కరణోద్యమానికి పునాదులు, రష్యా-జపాన్ యుద్ధంలోనే ఉన్నాయని అంటారు.

పోర్ట్స్‌మౌత్ సంధి ప్రకారం, దక్షిణ మంచూరియాలోని ప్రాదేశిక రైల్వేలు జపాన్‌కు బదలా

BRAOU

యించబడ్డాయి. ఇందుకు చైనా అంగీకారం పొందాలన్నది, అందులో ఒక షరతు. 1905, డిసెంబర్ 22న సరతకాలు కాబడ్డ 'కొమురా' సంధి ద్వారా జపాన్, చైనా అనుమతిని పొందింది. మరో ఒప్పందం కూడా, చైనా-జపాన్‌ల మధ్య జరిగింది. ఈ ఒప్పందాల ఫలితంగా దక్షిణమంచూరియా రైల్వే కంపెనీని జపాన్ స్థాపించింది. దీన్ని "హాన్ యేపింగ్ కంపెనీ" అని కూడా అంటారు. మంచూరియాలోనికి జపాన్ చొచ్చుకుపోవటానికి, ఈ కంపెనీ శక్తివంతమైన సాధనమైంది. మధ్య చైనాలో ఈ హాన్‌యేపింగ్ కంపెనీ, బొగ్గు, ఇనుము గనులను, ఉక్కు కర్మాగారాలను సంపాదించింది. ఈ కంపెనీ పనిచేసే విధానం, విదేశీయులలో అసూయకు, భయాందోళనలకు కారణభూతమైంది. దక్షిణ మంచూరియాల్లో జపనీయులు కాని విదేశీయులందరికీ, ఈ కంపెనీని అడ్డం పెట్టుకొని, అక్కడ నుండి ఉద్వాసన చేస్తారేమోనని వారు భయపడసాగారు.

### 23.5.4 ఆసియాపై ప్రభావం

ఆసియాపై ఈ యుద్ధం ప్రగాఢమైన ముద్రవేసింది. అతి చిన్నదేశమైన జపాన్ ఐరోపాలో అతి పెద్దది, శక్తివంతమైన రష్యాను జయించిందన్న సత్యం, ఆసియా ప్రజలలో నూతనోత్తేజాన్ని కలిగించింది. ఆసియా ప్రజల రాజకీయ దృక్పథంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. పర్షియా, హిందూదేశం, చైనాలలో, జాతీయవాదులకు ఈ విజయం ఎంతో స్ఫూర్తినిచ్చింది. తమ దేశాలు కూడా జపాన్‌లాగా ఉన్నతస్థితిని అందుకోవాలని, కలలు కనసాగారు అంటే, జపాన్ వారికి ఆదర్శమైందన్నమాట.

---

### II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. పోర్ట్స్‌మౌత్ సంధి కొరియాలో, జపాన్‌కు ఎలాంటి స్థాయిని కల్గించింది?
2. రష్యాపై, జపాన్ సాధించిన విజయాలు, ఆసియా వలసరాజ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని కలగించాయి.

## 23.6 సంగ్రహంగా

1. రష్యా, జపాన్ మధ్య, చైనా దేశంలో స్వలాభాపేక్షకై ఏర్పడిన స్పర్ధలు, రష్యా, జపాన్ యుద్ధానికి ముఖ్యకారణమైంది?
2. ఈ యుద్ధం అధికంగా చైనాయందలి మంచూరియా భూభాగంపై జరిగింది. యుద్ధం ఫిబ్రవరి 1904 లో మొదలై మే 1905లో, రష్యా ఓటమితో అంతమైంది.
3. పోర్ట్స్‌మౌత్ సంధితో ముగిసిన ఈ యుద్ధం వల్ల జపాన్ అనేక లాభాలను పొందింది. దీంతో రష్యాకు కూడా గుణపాఠం లభించింది. కొరియాలో జపాన్ ఆధిపత్యాన్ని గుర్తించింది.
4. జపాన్, రష్యాపై సాధించిన విజయాలు ప్రపంచ దేశాల్లో సంభ్రమాశ్చర్యాలు కల్గించాయి. ఆసియా ఖండమందలి వలసల ప్రజలు స్వాతంత్ర్యం కొరకు పోరాడటానికై ఉత్తేజితులయ్యారు.

## 23.7 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. మంచూరియా
2. కొరియా

II. 1. కొరియాలో జపాన్ సర్వోన్నతాధికారం గుర్తించబడింది.
2. జపాన్, రష్యాపై సాధించిన విజయం, ఆసియా యందలి, వలస రాజ్యాలను స్వాతంత్ర్య పోరాటానికై ఉత్తేజపరిచింది.

BRAOU

లేదు. ప్రతిభా లేదు. అతని పాలనలో సింహాసనం నామ మాత్రమైనదిగా, శక్తిహీనమైనదిగా మిగిలిపోయింది. రాజకీయపార్టీలు కూడా శక్తివంతంగా లేవు. జెన్‌రోలోని పెద్దల పలుకుబడి తగ్గిపోతోంది. మంత్రిండలిలోని సైనిక సభ్యులు ప్రభుత్వానికి ఇబ్బందుల్ని కలుగజేయసాగారు.

జపాన్ ఆర్థికంగా, పటిష్టంగా లేదు. విస్తరణ విధాన ఫలితంగా, జపాన్ ఆర్థిక సంపద తరిగిపోసాగింది. విదేశాల నుండి రుణాలు రాబట్టాలని ఆలోచిస్తుంది. మరోవైపు జనాభా పెరుగుతూనే వుంది. ఈ పరిస్థితులలో జపాన్‌కు భగవంతుడిచ్చిన వరంలా, మొదటి ప్రపంచయుద్ధ మారంభమైంది.

1914 ఆగస్టులో ఆరంభమైన యుద్ధం, ప్రధానంగా ఐరోపా దేశాలకు చెందినటువంటిది. అది సెర్బియా, ఆస్ట్రియాల మధ్య యుద్ధంగా ఆరంభమైంది. అయితే త్వరలోనే దాని పరిధి విస్తరించింది. సెర్బియాకు మద్దతుగా రష్యా, ఆస్ట్రియాకు మద్దతుగా జర్మనీ, యుద్ధంలోకి దిగాయి. జర్మనీపై, ఫ్రాన్స్, బ్రిటన్‌లు కూడా యుద్ధాన్ని ప్రకటించగానే, అది ప్రపంచయుద్ధంగా మారింది. ప్రపంచ యుద్ధమారంభమైనప్పుడు, బ్రిటన్, జపాన్‌ల మధ్య మైత్రీ సంధి అమలులో ఉంది. దాని ప్రకారం; జపాన్ బ్రిటన్‌కు సహాయం చేయవలసి ఉంది. తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి జపాన్ సిద్ధంగా ఉంది. చైనాలో పసిఫిక్ మహాసముద్రంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి, జపాన్‌కు అది చక్కని అవకాశం. పసిఫిక్ మహాసముద్రంలో జర్మనీ నౌకలను నాశనం చేయమని, 1914, ఆగస్టు 7న, బ్రిటన్ జపాన్‌ను అర్థించింది. పసిఫిక్ మహాసముద్రంనుండి సైన్యాన్ని, యుద్ధనౌకల నుపసంహరించమంటూ జపాన్, ఆగస్టు 15న, జర్మనీకి ఒక పత్రాన్ని పంపింది. తన కౌలులో ఉన్న కియూచౌను, చైనాకు తిరిగి ఇవ్వవలసిందిగా కూడా జపాన్, జర్మనీని అడిగింది. జర్మనీ ఇందుకు సమాధానం పంపలేదు. ఫలితంగా, 1914, ఆగస్టు 23న జపాన్ యుద్ధంలోకి దిగింది.

జపాన్ చర్యతో దిగ్భ్రాంతిని చెందిన చైనా, తన తాటస్థ్యాన్ని ప్రకటించింది. కియూచౌ దరిదాపులలోని కొన్ని ప్రదేశాలను నిర్యుద్ధప్రాంతాలుగా ప్రకటించింది. హాన్ యేపింగ్ కంపెనీ పాలనలో ఉన్న బొగ్గు, ఇనుప గనులను జాతీయం చేసింది. 1915, జనవరిలో, షాంటుంగ్ యుద్ధ మండలాన్ని రద్దుచేసింది.

అయితే, కియూచౌలోని త్సింగ్‌టౌ రేవుపట్టణంపై, జపాన్, వెనుకనుండి దాడి చేసింది. 1914 నవంబర్ 10న, కియూచౌ లొంగిపోయింది. కియూచౌను జపాన్ వశపరచుకొంది. త్సింగ్‌టౌ-త్సినాన్ రైలు మార్గంతో సహా, షాంటుంగ్‌లోని జర్మనీ ఆస్తులన్నింటిని జపాన్ వశపరుచుకుంది. కియూచౌకు వెలుపలగల రైలు మార్గాల రక్షణకు కూడా, చైనా జపాన్ నుండి అనుమతి పొందింది.

జపాన్ నౌకాబలం, మార్షల్, మేరియాన్, కారొలిన్స్ ద్వీపాలను కూడా ఆక్రమించింది. ఈ ద్వీపాలు ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో ఉన్నాయి. జర్మనీకి చెందిన ద్వీపాలివి. అంతేకాక, పసిఫిక్, హిందూ మహాసముద్రాలలో జర్మనీకి వ్యతిరేకంగా, బ్రిటన్‌కు సహాయం చేసింది. జలాంతర్గాములను ఎదుర్కొనే నిమిత్తం, ఒక జలాంతర్గాముల వినాశక దళాన్ని, జపాన్ మధ్యధరా సముద్రానికి పంపింది కూడా. ఇండియానుండి దక్షిణ అమెరికా వరకు, సముద్ర జలాలను జపాన్ నౌకలు కాపలా కాశాయి. అయితే, పశ్చిమ రంగానికి యుద్ధసైన్యాన్ని పంపమని బ్రిటన్ పదేపదే చేసిన అభ్యర్థనలను మాత్రం, జపాన్ త్రోసిపుచ్చింది.

ఈలోగా యుద్ధాన్ని సాకుగా తీసికొని, చైనాపై పూర్తి ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి జపాన్ పూనుకుంది.

## 24.3 21 కోర్కెలు-సంగ్రహ వివరణ

1915, జనవరి 18న జపాన్, చైనాకు తన 21 కోర్కెలను తెలియపరచింది. ఈ 21 కోర్కెలు 5 వర్గాలుగా విభజించబడ్డాయి.

వర్గం 1

BRAOU

ఈ వర్గంలోని కోర్కెలు, షాంటుంగ్‌కు చెందినటువంటివి. షాంటుంగ్‌ను యుద్ధానంతరం, జర్మనీకి తిరిగి ఇవ్వడానికి చైనా అంగీకరించరాదు. చైనా అదనంగా కొన్ని నూతన నౌకా కేంద్రాలను, రైల్వే సదుపాయాలను, జపాన్‌కు ఇవ్వాలి.

వర్గం 2

దక్షిణ మంచూరియా, తూర్పు లోతట్టు మంగోలియాలకు చెందిన కోర్కెలివి. అనేక ప్రత్యేక సదుపాయాలను ఇవ్వడం ద్వారా, జపాన్‌కు ఆ ప్రాంతంలో గల ప్రత్యేక శ్రద్ధను చైనా గుర్తించాలి.

వర్గం 3

ఇందులోని కోర్కెలు హాన్‌యేపింగ్ కంపెనీకి చెందినవి. ఈ కంపెనీ చైనా జపాన్‌ల సంయుక్త నిర్వహణలో ఉండాలి. కంపెనీలో తనకుగల హక్కులను, జపాన్ అనుమతి లేకుండా, చైనా మరెవరికి ఇవ్వరాదు.

వర్గం 4

చైనా, తన తీరంవెంట, నౌకాశ్రయాలనుగాని, ద్వీపాలనుగాని, జపాన్‌కు మినహా మరి ఏ యితర దేశాలవారికి కౌలుకుగాని, శాశ్వతంగాగాని ఇవ్వటం నిషేధించబడింది.

వర్గం 5

ఈ వర్గంలోని కోర్కెల ప్రకారం, రాజకీయ, ఆర్థిక, సైనిక వ్యవహారాలలో, చైనా, జపాన్ సలహాదారులను నియమించుకోవాలి. చైనాలోని ప్రధాన నగరాలలో, పోలీస్‌శాఖ చైనా, జపాన్‌ల సంయుక్తపాలనలో ఉండాలి.

ఫార్మోజాకు ఎదురుగా ఉన్న ఫ్యూకియన్ రాష్ట్రంలో, గనులు, నౌకాశ్రయాలు, రోడ్ల అభివృద్ధిని జపాన్ గుత్తాధిపత్యంగా చేయాలి. జపాన్ నుండి ఆయుధాల కొనుగోలుకు చైనా, జపాన్‌తో ఒక ఒప్పందం చేసుకోవాలి. మత సిద్ధాంతాలను ప్రచారం చేసుకునే జపాన్ హక్కును, చైనా అంగీకరించాలి. చైనా నడిబొడ్డులో జపాన్ వారు వైద్యశాలలు, విద్యాలయాలు, దేవాలయాలు నిర్మించడానికి అనుమతించాలి.

పీకింగ్‌లో జపాన్ మంత్రి హియోకి. ఈ కోర్కెలను చైనా అధ్యక్షుడైన యువాన్-షికైకు అందజేసాడు. వీటిని రహస్యంగా ఉంచాలని నొక్కిచెప్పాడు. అయితే, అనధికార వర్గాల ద్వారా వీటివి బయటకు పొక్కించింది. ఇది తెలియగానే, చైనా ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. విదేశీ వర్గాలు తీవ్రంగా విమర్శించాయి. జపాన్‌లో కూడా ఈ కోర్కెలకు వ్యతిరేకత వ్యక్తమైంది.

అయితే, చైనా ఆయుధ పోరాటాన్ని జరిపే పరిస్థితిలో లేదు. ఐరోపా దేశాలవారు, మొదటి ప్రపంచయుద్ధంలో మునిగి వున్నారు. ఈ విషయంపై బలప్రయోగానికి అమెరికా సముఖంగా లేదు. ఈలోగా చైనా, జపాన్‌ల మధ్య చర్చలు, సంప్రదింపులు అంతులేకుండా జరిగాయి. చిట్టచివరకు, 1915 మే 7వ తేదీన, జపాన్ చైనాకు తుది హెచ్చరికను పంపింది. మొదటి నాలుగు వర్గాలలోని కోర్కెలను అంగీకరించి తీరాలన్నది, ఈ హెచ్చరిక సారాంశం. 5వ వర్గంలోని కోర్కెలపై చర్చలను వాయిదా వేయడానికి జపాన్ సంసిద్ధతను, తెలిపింది. చైనా లొంగిపోక తప్పలేదు. మే 25వ తేదీన, చైనా, జపాన్‌లు అనేక సంధులపై సంతకాలు చేసాయి. పత్రాలను ఇచ్చిపుచ్చుకొన్నాయి.

---

## 1. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. ఏసంధి ద్వారా మొదటి ప్రపంచయుద్ధంలో జపాన్, బ్రిటన్‌కు సహాయపడటానికి అంగీకరించింది.
2. జపాన్ 21 కోర్కెలలో చైనా ఏ వర్గానికి చెందిన కోర్కెలను అంగీకరించింది మరే వర్గానికి చెందిన కోర్కెలను ఆపింది.

# ఖండం - VIII రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో జపాన్

ఈ ఖండంలో 3 భాగాలున్నాయి. అవి 25, 26, 27 రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో జపాన్‌లో పరిస్థితులు ఈ భాగాలలో పమీక్షించడం జరిగింది. పారిశ్రామికంగా, సైనికంగా జపాన్ అభివృద్ధి చెందడం, మంచూరియాపై జపాన్ దండయాత్ర, జపాన్ విజయాలు, చివరికి జపాన్ రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓటమి, ఈ భాగాలలో వివరించారు.

భాగం 25 : పారిశ్రామిక విస్తరణ సైనిక వాదం
భాగం 26 : చైనాలో సంఘర్షణ, మంచూరియాపై దాడి.
భాగం 27 : రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్.

B R A O U

BRAOU

# భాగం 25 : రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో జపాన్ పారిశ్రామిక విస్తరణ-సైనిక వాదం

విషయక్రమం


25.0 లక్ష్యాలు
25.1 పరిచయం
25.2 వ్యవసాయ వ్యవస్థ నుండి పారిశ్రామిక వ్యవస్థకు మార్పు చెందుట
25.3 పారిశ్రామికాభివృద్ధి
25.4 భారీ పారిశ్రామికాభివృద్ధి
25.5 పారిశ్రామికాభివృద్ధిలో 'జైబత్సు' పాత్ర
25.6 1929 లో ఆర్థిక మాంద్యం-జపాన్‌పై దాని ప్రభావం
25.7 వ్యవసాయ క్షీణత
25.8 సైనిక వాదానికి కారణం
25.9 సైన్యం-నౌకాదళం శక్తివంతమగుట
25.10 జాతీయ దురభిమానం
25.11 ఫిబ్రవరి 1936 సంఘటన
25.12 సంగ్రహంగా
25.13 మీ అవగాహన పరీక్షించుకోండి-జవాబులు
25.14 పరీక్ష-నమూనా ప్రశ్నలు
25.15 ఉపయుక్త గ్రంథాలు


## 25.0 లక్ష్యాలు

ఈ పాఠం చదివడం వల్ల మీరు

1. రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో జపాన్ ఆర్థికాభివృద్ధిని వివరించగలగాలి.
2. రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో జపాన్ సాధించిన పారిశ్రామిక ప్రగతిని విశ్లేషించగలగాలి.
3. జపాన్‌లో రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో ఏర్పడిన సైనిక వాదాన్ని చర్చించగలగాలి.
4. సైనిక వాదం బలపడటానికి గల కారణాలను వివరించగలగాలి.

## 25.1 పరిచయం

పారిశ్రామికాభివృద్ధి, సైనికవాదం, ఈ రెండు జపాన్‌లో రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో బలపడ్డాయి. ఈ పాఠంలో పై రెండురంగాల్లో సాధించిన ప్రగతి, వాటి కారణాలు మార్పులు అందరి ముఖ్యాంశాలు చర్చించడం జరిగింది.

BRAOU

## 25.2 వ్యవసాయ వ్యవస్థ నుండి పారిశ్రామిక వ్యవస్థకు జపాన్ మార్పు చెందుట

1938 నాటికి జపాన్ జనాభా, దాదాపు 72 మిలియన్లకు పెరిగింది. ఏటా మిలియన్ జనాభా చొప్పున, ప్రతి సంవత్సరం పెరుగుతూనే వుంది. అయినప్పటికీ, ప్రజల జీవన ప్రమాణం పెంచాలని జపాన్ నిర్ణయించింది. జపాన్‌లో చాలా భాగం భూమి, సేద్య యోగ్యంకాదు. ఫలితంగా, 1930 దశకంలో వ్యవసాయదారుల సంఖ్యవృద్ధి చెందలేదు. అయినప్పటికీ, చాలా భాగం నేల, సేద్యం-క్రిందకు తేబడింది. పెద్ద ఎత్తున వ్యవసాయం చేయుబడింది. పెంట, చేపలు, చెత్త, చెదారం లాంటి ఎరువుల స్థానంలో, రసాయనిక ఎరువులు వాడారు. అయినప్పటికీ, జపాన్‌లోని భూయాజమాన్య పద్ధతి అభివృద్ధి నిరోధకంగా నిలిచింది. కాగా తక్కువ ధరకు, కొరియా ధాన్యాన్ని ఉత్పత్తి చేసింది. కొరియా పోటిని జపాన్ ఎదుర్కొనవలసి వచ్చింది. ఇంతేకాక జపాన్ పొటాష్, ఫాస్ఫేట్‌లను దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. ఇన్ని అవాంతరాలున్నా, 1930 దశకంలో తనకు కావలసిన ఆహారాన్ని చాలావరకు జపాన్ ఉత్పత్తి చేసుకొంది. కొరియానుండి కొద్దిపాటి ధాన్యాన్ని ఫార్మోజా నుండి చక్కెరను దిగుమతి చేసుకొంది. దాదాపు తనకు కావాలసిన ధాన్యాన్నంతా పండించుకొంది. దేశ వినియోగానికి అవసరమైన చేపలు కూడా సమృద్ధిగానే లభించాయి. మిగులు చేపలను ఎగుమతి కూడ చేసింది.

కాగా, 1930 దశకంలో జపాన్ రైతులు ముడి సిల్క్‌ను కూడా విస్తారంగా వుత్పత్తి చేసారు. చాలాభాగం సిల్క్ ఎగుమతి అయ్యేది. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే, అమెరికా ఆర్థికాభివృద్ధి బాగా వుంది. అమెరికాలో జపాన్ సిల్కుకు గిరాకి చాలా పెరిగింది. అయితే, 1929-1930 దశకం తొలి భాగంలో వచ్చిన ఆర్థికమాంద్యం వల్ల జపాన్ సిల్క్‌కు అమెరికాలో గిరాకి దాదాపు అంతరించిపోయిందనే చెప్పవచ్చు. జపాన్ ధాన్యం వెల కూడా దాదాపు పడిపోయింది. రైతులపై దీని వినాశకరప్రభావం పడింది. సిల్క్ ఉత్పత్తే జీవనాధారంగా గల ఎన్నో వ్యవసాయ కుటుంబాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. రైతులు పేదరికంతో కృంగిపోయారు. జపాన్, రేయాన్ ఉత్పత్తి పైకి తన దృష్టిని మరల్చింది. కొద్దికాలంలోనే రేయాన్ ఉత్పత్తిలో, ప్రపంచానికి నాయకత్వం వహించింది. అయినా, దానివలన రైతులకు వెంటనే లాభమేమీ కలుగలేదు.

## 25.3 పారిశ్రామికాభివృద్ధికి దారితీసిన పరిస్థితులు

పెరుగుతున్న జనాభా జీవన ప్రమాణాన్ని పెంచడానికి పారిశ్రామికాభివృద్ధికి కూడా సాధించాలని జపాన్ వాంఛించింది. పారిశ్రామికాభివృద్ధి కవసరమైన పరిశోధనలు చేయుడానికి, 1917 మార్చిలో, భౌతిక, రసాయన శాస్త్రాల సంస్థ నొకదానిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యుదుత్పాదనను పెంచ-డానికి పెద్ద ఎత్తున కృషిచేసింది. పరిశ్రమలు, వాణిజ్యం, నౌకానిర్మాణం సంయుక్తంగా పెరిగాయి. టోక్యో, యోకోహమా, నగోయా, ఒసాకా-కోబ్‌లాంటి పట్టణ ప్రాంతాలలోనే జపాన్ పరిశ్రమలు వృద్ధి అయ్యాయి. 1929-39 మధ్యకాలంలో పారిశ్రామిక వుత్పత్తి 80 శాతానికి పైగా వృద్ధి అయింది.

ఈక్రింది రెండు పద్ధతులు అనుసరించడం ద్వారా, జపాన్ పారిశ్రామిక విస్తరణను సాధించగలిగింది.

1) చిన్న తరహా పరిశ్రమలను ఎక్కువగా స్థాపించడం

2) భారీ పరిశ్రమల్లను విస్తరించడం

సిల్క్‌బట్టలు, కుండల ఉత్పత్తి, పింగాణీ సామాగ్రి మొదలైన సాంప్రదాయక హస్తకళా నైపుణ్యం గల పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు ఈ రంగంలోకి చేరతాయి. క్రొత్తగా ఉత్పత్తి అవుతున్న ఎలక్ట్రిక్ దీపాలు, సైకిళ్ళు, గృహోపకరణ వస్తువులు కూడా ఈ రంగంలోకే వస్తాయి. అయితే,

BRAOU

BRAOU

ఒప్పందాన్ని, జపాన్ నౌకాదళం వ్యతిరేకించింది. హిమాగుచి, నౌకాదళ ప్రధాన అధికారికి, ముందు ముందు జరిగే ఒప్పందాలను వీటో చేసే అధికారాన్నిచ్చాడు. అంతే కాదు. నౌకాదళ, వాయుదళ సైన్యాన్ని విస్తరింపచేయుటానికి కూడా ప్రధానమంత్రి అంగీకరించాడు. హిమాగుచి ఒక యువకుడిచే కాల్చబడ్డాడు. ప్రాణాలతో బ్రతికి బైటపడ్డప్పడికి, ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసాడు. అతని తరువాత, వకత్సుకే రీజిరో, రెండోసారి ప్రధానమంత్రి అయ్యాడు. మంచూరియాలో సైన్య వ్యవహారాలను అదుపులో పెట్టడంలో విఫలమయ్యాడు. అతను కూడా పదవికి రాజీనామా చేయక తప్పలేదు.

## 25.10 జాతీయ దురభిమానం

పెర్రీరాక ఫలితంగా, జపాన్‌లో జాతీయాభిమానం పునర్జన్మనెత్తింది. హిందూ దేశం, చైనా, తదితర తూర్పు దేశాల చరిత్రల నుండి, జపాన్ గుణపాఠాలను నేర్చుకుంది. ఈ దేశాలన్నింటిలో ఏదో ఒక ఐరోపా దేశం, తన రాజకీయ, ఆర్థిక అధికారాలను నెలకొల్పింది. తమ దేశంలో అలాంటి చరిత్ర పునరావృతం కాకుండా వుండే నిమిత్తం, జపనీయులు తమను తాము ఆధునీకరణ చేసుకోవాలని అనుకున్నారు. కనుక, మేజీ కాలంలో పశ్చిమ రాజ్యాలనుండి రాజకీయ, ఆర్థిక, సామాజిక సిద్ధాంతాలతోపాటు, సాంకేతిక జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని కూడా దిగుమతి చేసుకుంది. అయితే, ఈ జ్ఞానాన్ని అంతటిని తమవైన జాతీయ వ్యవస్థలలో, విలువలలో కలిపేసుకొని జీర్ణం చేసుకుంది. అలా, జపాన్ జాతీయాభిమానంతో, ఐరోపాదేశాల వారికి గుణపాఠం చెప్పింది. వారి వేలుతో వారికంటినే పొడిచింది. మొదటిప్రపంచయుద్ధం తరువాత, ప్రపంచంలో అన్నిదేశాలచేత, జపాన్ అగ్రరాజ్యాలలో ఒకటిగా గుర్తింపబడింది. పారిస్ శాంతి సమావేశాలలో సమానత్వ సిద్ధాంతాన్ని అందరిచేత అంగీకరింపచేయాలన్న ప్రయత్నం చేసి, జపాన్ విఫలమయింది. దాంతో, జపాన్ జాతీయాభిమానం దెబ్బతింది. అయితే, ప్రపంచయుద్ధం ముగిసిన వెంటనే, జపాన్ కొంత బలం ప్రజాస్వామ్యం వైపు మొగ్గుచూపింది. ఆ తరువాత జాతీయాభిమానం కాస్తా, తీవ్ర జాతీయాభిమానంగా మారింది. అది ఒక మహత్తర శక్తిగా నిలిచింది. 1920 దశకంలో తీవ్ర జాతీయవాదులు సంఘాలుగా ఏర్పడసాగారు. అప్పటికే, ఉదారవాద సమాజాలు వున్నాయి. ఒకోహోషుమీ, స్థాపించిన, "యోషినో సకొయో" అలాంటి ఉదారవాద సమాజాలలో ఒకటి. దీని ప్రభావాన్ని తగ్గించటం, తీవ్ర జాతీయవాదుల లక్ష్యం. 1918 సం.లో రోసోకాయ్ అనే తీవ్ర జాతీయవాద సంఘమొకటి స్థాపించబడింది. "దియా-నిహన్- కొకుస్యుకాయ్" అనే సంఘం 1919 సం.లో స్థాపించబడింది. బారన్ హిరానుమాకిచిరో 1924 సం. లో కోకుహోన్‌షా సంఘాన్ని స్థాపించాడు. ఇది త్వరలో ప్రజాదరణ పొంది, ప్రఖ్యాతినిపొందింది. రాజకీయవేత్తలు, నౌకాధికారులు, సైనికాధికారులు, వ్యాపారవేత్తలు ఇందులో చేరారు. జపాన్ జాతీయ విధానాన్ని కొనసాగింప చేయటం, ఈ సంఘ ప్రధాన లక్ష్యం. మాతృదేశ భక్తిభావాన్ని, ఎంగ్ మెన్స్, ఎంగ్ విమెన్స్ సంస్థలు, ఇంపీరియల్ రిసర్విస్ట్ ఎసోసియేషన్, గ్రామాల్లోకి వ్యాప్తిచేసాయి. సైనికాధికారుల మధ్య కూడా, చిన్న చిన్న సంఘాలు తలెత్తాయి. 1930 సెప్టెంబర్‌లో టోక్యోలో స్థాపించబడిన "సకురాకోయ్" ఇలాంటి సంఘాలలో ఒకటి, దీనినే "చెర్రీ సొసైటి" అని కూడా అంటారు. సైనిక నియంతృత్వాన్ని నెలకొల్పటానికి సకురాకాయ్ రహస్య ప్రణాళికను వేసింది కూడా. అయితే, ఈ ప్రణాళిక విఫలమైంది. 1931 సం.లో మరో సైనికాధికారుల సంస్థ, మంత్రివర్గ సభ్యులందరిని హతమార్చాలనుకుంది. అయితే, ఈ కుట్ర కూడా బైటపడింది. నాయకులు నిర్బంధించబడ్డారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, 1931 సం. తరువాత, జపాన్ చరిత్ర, తీవ్ర జాతీయవాద చరిత్ర, "కొడాహ" సంస్థ స్థాపకుడయిన అరాకీ సదావ్, ఇందుకు ప్రతీక.

వకాత్సుకే తరువాత, ఇసుకాయ్ త్సుయోషి ప్రధానమంత్రి అయ్యాడు. మంచూరియాలో సైనిక కార్యకలాపాలకు కొత్త మంత్రి వర్గం బలపరిచింది. సైన్యానికి ఎక్కువ నిధులు కేటాయించబడ్డాయి.



BRAOU

ఇది ఇలా వుండగా, జపాన్‌లో సామాజిక అశాంతి పెరగసాగింది. అనేక మంది ప్రముఖ వ్యక్తులు చంపబడ్డారు. "బ్లడ్ బ్రదర్‌హుడ్" అని తమని తాము నామకరణం చేసుకున్నవారి పని ఇది. ఇందులో, కొంతమంది. నౌకాధికారులు, సైనికులు, పౌరులు, సభ్యులు. 1932 సం. లో మే, 15 న ప్రధానమంత్రి ఇనుకాయ్ హత్య చేయబడ్డాడు. బ్లడ్ బ్రదర్‌హుడ్ గుంపు, టోక్యోలోని ప్రధాన కేంద్రాన్ని, "బ్యాంక్ ఆఫ్ జపాన్", మిత్సుబిషి బ్యాంక్, రాజప్రాసాద ప్రధాన అధికారి, సీయుకాయ్ కేంద్రస్థానంపైన కూడా, దాడులు జరిపింది.

మంత్రి మండలి లోనికి, సైనిక మంత్రి నివ్వటానికి సైన్యం నిరాకరించింది. జెన్‌రో సభ్యుడైన సయాన్‌జీ, సైనికాధికారుడైన అడ్మిరల్ సైటోమకోటోను ప్రధాన మంత్రిగా ఎంపిక చేసాడు. అలా, పార్టీ మంత్రివర్గాలు అంతర్ధానమైనాయి. ఈ పరిణామాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఎందుకంటే, పార్టీలన్నీ జైబత్సు చెప్పుచేతలలో నడుస్తున్నాయని, జపాన్ ప్రజలు అప్పటికే విశ్వసింపసాగారు. జైబత్సులోని పారిశ్రామిక కుటుంబాల శ్రేయస్సుకు అనుగుణంగా, పార్టీలు, ప్రభుత్వాలు నడుస్తున్నాయన్న భావం ప్రజల్లో అప్పటికే ఏర్పడింది.

1932 వ సం. లో ఏర్పడ్డ సెయిటో మంత్రివర్గం, 1934 వ సం. వరకు అధికారంలోఉంది. ఆ తరువాత 1931 వ సం. వరకు, తొమ్మిది మంత్రివర్గాలు మారాయి. సెయిటో మంత్రివర్గ ఉదార భావాలను, సిద్ధాంతాలను విడిచిపెట్టాలని నిశ్చయించుకుంది. క్యోటో ఇంపీరియల్ యూనివర్సిటీ లాస్కూల్‌కు చెందిన ప్రొఫెసర్ టకావాని ప్రభుత్వం పదవి నుండి తొలగించింది. అందుకు నిరసనగా, న్యాయశాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులుందరూ రాజీనామా చేసారు. ఇంకా అనేకమంది ఉదారవాద ప్రొఫెసర్లను కూడా, ప్రభుత్వం తొలగించింది.

నౌకాదళానికే చెందిన అడ్మిరల్ ఒకాడా నాయకత్వంలో తరువాతి మంత్రి వర్గం ఏర్పడింది. 1934, జూలై నెలలో అతను ప్రధాన మంత్రి అయ్యాడు. స్వేచ్ఛా, ఉదారవాద వ్యతిరేక విధానాలు కొనసాగించబడ్డాయి. ప్రొఫెసర్ మినోబె-రిత్సుకిచి, 'ఆర్గన్' సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. దేశానికి చక్రవర్తి కూడా ఒక అవయవం అన్నది, ఈ సిద్ధాంత సారాంశం. ప్రతిక్రియావాదులు, యధాతధ వాదులు, సైన్యం, యీ ఆర్గన్ సిద్ధాంతాన్ని ఖండించాయి. ఒకాడా మంత్రివర్గం కూడా ఈ సిద్ధాంతాన్ని తిరస్కరించింది.

## 25.11 ఫిబ్రవరి, 1936 సంఘటన

1930 దశకపు ప్రథమ భాగానికి, సైన్యంలో రెండు ముఖ్య ముఠాలు ఏర్పడ్డాయి. "కొడోహో" అనేది, ఇందులో ఎక్కువ మటుకు క్రిందిస్థాయి సైన్యాధికారులున్నారు. సైన్యం ప్రభుత్వంపై ఆధిపత్యాన్ని స్థాపించాలని, ప్రభుత్వ సోషలిజాన్ని స్థాపించాలని, వీరికోరిక, రెండవ ముఠా, ఉన్నత సైనికాధికారులకు చెందినది. సైనిక అధికారాన్ని దేశంలోను, విదేశాల్లోను విస్తరింప చేయుటమే వీరి అభిమతం కూడా ఐతే, అప్పటికే వున్న సామాజిక, ఆర్థిక పునాదులు పైనే ఈ లక్ష్య సాధన జరగాలన్నది, వారి ఉద్దేశ్యం. ఈ ముఠాని "తోసీహా" అంటారు. 1934 వ సంవత్సరం నాటికి, ప్రభుత్వం ఈ ముఠా చెప్పుచేతల్లోనే ఉంది. కొడాహో ముఠా సృష్టించిన అల్లర్లను, దౌర్జన్యాలను, ఇది ఎదుర్కోవలసి వచ్చింది. కొడాహో అభిమానులైన కొందరు ఉన్నతాధికారులు, అధికార స్థానం నుండి తొలగించబడ్డారు. ఆ తరువాత, కొడాహో లోని చిన్న అధికారులు, టోక్యో నుండి మారుమూల ప్రదేశాలకు బదిలీ చేయబడ్డారు. అలా, బదిలీ క్రింద ఉన్న ఒక లెఫ్టినెంట్ కల్నల్, 1 935 వ సం. ఆగస్టులో సైనిక మంత్రిత్వ శాఖలోకి ప్రవేశించాడు. బదిలీ వ్యవహారాలు చూచే జనరల్ నగాటాను చంపేసాడు. మంచూరియాకు బదిలీ చేయబడ్డ మరికొంతమంది. అధికారులు, 1 936 ఫిబ్రవరి 26 న తిరుగుబాటు చేసారు. మధ్య టోక్యో ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొన్నారు కూడా. ప్రధానమంత్రి ఒకాడాను చంపాలని

II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 1929-39 మధ్యకాలంలో పారిశ్రామికరంగ విస్తరణకు దోహదం చేసిన కారణాలను విశదీకరించుము.
2. జపాన్ పారిశ్రామికాభివృద్ధిలో జైబత్సు నిర్వహించిన పాత్రను వర్ణించండి.
3. జపాన్ ఆర్థిక వ్యవస్థపై 1929 ప్రపంచ ఆర్థిక మాంద్యం చూపిన ప్రభావమెట్టిది?
4. జపాన్‌లో సైనికవాదం తలెత్తుటకు గల కారణాలను పరిశీలించండి.

## 25.15 ఉపయుక్త గ్రంథాలు


1.Allen, G.C. : *Modern Japan and its Problems*
2.Asakawa Kanichi : *The Russo-Japanese Conflict*
3.Brown, D.M. : *Nationalism in Japan*
4.Charles, R. Hicks : *Japan's Entry into the War, 1914*
5.John, A. White : *The Diplomacy of the Russo- Japanese War*
6.Mclaren, W.W : *Political History of the Japan during the Meiji Era 1867-1912*
7.Norman, E.H. : *Japan's Emergence as a Modern State*
8.Pooley, A.M. : *Japan's Foreign Policies (1920)*


BRAOU

— కె. మల్లికార్జునరావ్

# భాగం 26 : చైనాలో సంఘర్షణ, మంచూరియాపై దాడి

విషయక్రమం


26.0 లక్ష్యాలు
26.1 పరిచయం
26.2 చైనాతో జపాన్‌సంఘర్షణ నేపథ్యం
26.3 వాషింగ్టన్ నిరాయుధీకరణ సభ - ఆ సభ తర్వాత
26.4 చైనా-జపాన్ మధ్య సంఘర్షణ కారణాలు
26.4.1 దృక్పథాల్లో వైరుధ్యం
26.4.2 లియోటుంగ్ ద్వీపకల్ప కౌలు
26.4.3 దక్షిణ మంచూరియా రైలుమార్గం
26.4.4 జపాన్ రైల్వేగార్డులు-కాన్సులర్ పోలీసు
26.4.5 మంచూరియాలోని కొరియన్లు
26.4.6 మంచూరియా రైలు మార్గానికి-సమానంగా చైనా రైలు మార్గాలను నిర్మించటానికి పూనుకొనుట
26.4.7 జపాన్‌కు బాకీపడిన 150 మిలియన్ యెన్‌ల రుణాన్ని తీర్చటానికి చైనా నిరాకరించుట
26.4.8 జపాన్‌లోని అసంతృప్తి-అశాంతి
26.4.9 నకమూరా సంఘటన
26.5 మంచూరియాపై దాడి
26.6 నానాజాతి సమితికి చైనా ఫిర్యాదు
26.7 షాంగై యుద్ధం
26.8 మంచూకొ ప్రభుత్వ స్థాపన
26.9 జపాన్ మంచుకొ సంబంధాలు స్థాపన
26.10 మంచూరియాపై జపాన్ దాడి పరిణామాలు
26.11 సంగ్రహంగా
26.12 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు
26.13 పరీక్ష నమూనా ప్రశ్నలు
26.14 ఉపయుక్త గ్రంథాలు


## 26.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వలన మీరు

1. జపాన్ చైనామధ్య స్పర్థలు, దానివల్ల జరిగిన జపాన్ మంచూరియాపై దాడిని గూర్చి వివరించగలగాలి
2. మంచూరియాపై జరిపిన దాడికి గల కారణాలను విశ్లేషించగలగాలి
3. జపాన్ మంచూరియాపై దాడి చేసినందున కల్గిన ఫలితాలను విశ్లేషించగలగాలి

## 26.1 పరిచయం

ఈ పాఠంలో, మొదటి ప్రపంచయుద్ధం తర్వాత, చైనా జపాన్ మధ్య సంఘర్షణలను వివరించడం జరిగింది. ఈ సంఘర్షణల నేపథ్యంలో, జపాన్ చైనాపై జరిపిన దాడికి కారణాలు, ఫలితాలు,

BRAOU

సంబంధాలలో ఒక సంక్షోభం తలెత్తింది. మంచూరియా ప్రతిపత్తి ఏమిటన్నది, ఈ సంక్షోభానికి మూల కేంద్రం.

మంచూరియా విశాలమైన భూభాగం. అక్కడ ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి. వ్యవసాయ పంటలు బాగా పండుతాయి. అంతేకాక, కలప, బొగ్గు, ఇనుము, బంగారు గనులు కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఈ వనరులకు తోడుగా, మంచూరియా అతి బలమైనదిగా భావింపబడింది. సహజంగా మంచూరియా తన దేశంలోని భాగమని చైనా భావించింది. అయితే, అది చాలా కాలంగా రష్యా, జపాన్‌ల ఆధీనంలో ఉంది. 1928 తరువాత కొమిన్‌టాంగ్ ప్రభుత్వం మంచూరియాపై తన హక్కులను తిరిగి పొందాలని భావించింది. ప్రచారాన్ని ప్రారంభించింది. అయితే, మంచూరియాలో చైనా ఆశించేదాన్ని ఇవ్వటానికి రష్యా, జపాన్‌లు సిద్ధంగా లేవు.

దారి దోపిడి దొంగ నుండి రాజకీయవేత్తగా మారిన చాంగ్-త్సో-లిన్ ఆధ్వర్యంలో మంచూరియా ఉంది. చైనా ప్రభుత్వాన్ని ఒకప్పుడు బలపరుస్తూ, మరొకప్పుడు విమర్శిస్తూ, అతను రాజకీయ చదరంగం ఆడాడు. 1928లో అతను హత్య చేయబడ్డాడు. అతని కుమారుడు చాంగ్-స్యూ- లియాంగ్ అతని వారసుడయ్యాడు. అతను చైనాలో క్రొత్తగా ఏర్పడ్డ కొమిన్‌టాంగ్ ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటించాడు.

జపాన్ మంచూరియాపై దాడి చేయటానికి జపాన్, చైనాల మధ్య గల ఈ క్రింది సమస్యలు ముఖ్య కారణాలు.

## 26.4.1 దృక్పథాలలో వైరుధ్యం

తమ దేశానికి మొదటి రక్షణ శ్రేణిగా మంచూరియాను చైనా జాతీయవాదులు పరిగణించారు. జపాన్ ప్రభుత్వం దానిని తన "జీవనాడి" గా పరిగణించింది. "చైనా ధాన్యాగారం" గా మంచూరియాను చైనీయులు పిలిచారు. మరోవైపు జపనీయులు, 1895 లో తాము లియాటుంగ్ ద్వీపకల్పాన్ని గెలిచామని, 1905 లో మంచూరియాను రష్యా నుండి రక్షించామని భావించారు. కాగా, జపనీయుల పెట్టుబడితోనే మంచూరియా అభివృద్ధి చెందిందని కూడా, వారు భావించారు. ఆ కారణాలవల్ల, మంచూరియాలో జపాన్‌కు ప్రత్యేక స్థానముందని జపాన్ విశ్వసించింది.

## 26.4.2 లియాటుంగ్ ద్వీపకల్ప కౌలు

ఈ ద్వీపకల్పం రష్యాకు 25 సంవత్సరాలు కౌలుకు ఇవ్వబడింది. 1905 లో జరిగిన రష్యా-జపాన్ యుద్ధంలో, రష్యా ఓటమితరువాత, ఈ కౌలు జపాన్‌కు బదిలీ చేయబడింది. ఆ తరువాత, 1915 లో చైనాతో జరిగిన సంధుల ద్వారా, ఈ కౌలు కాలం 25 సంవత్సరాల నుండి 99 సంవత్సరాలకు పెంచబడింది. చైనా జాతీయ ప్రభుత్వానికి 1915 సంధులను గుర్తించటానికి ఇష్టంలేదు. అవి బలవంతంగా చైనాపై రుద్దబడ్డాయని వారి ఉద్దేశ్యం. ఇలా ఉండగా, 1923 వ సంవత్సరంలో, 25 ఏండ్ల కౌలు కాలం ముగిసింది. అయినా జపాన్, ఈ ద్వీపకల్పాన్ని ఆక్రమించకొనేఉంది. చైనీయుల ఉద్దేశ్యంలో, ఈ ఆక్రమణ అన్యాయం కనుక అంగీకారం కాదు.

## 26.4.3 దక్షిణ మంచూరియాపై రైలు మార్గం

దక్షిణ మంచూరియా రైలు మార్గం, జపాన్ ఆధీనంలో ఉంది. కాలక్రమేణ ఆ ప్రాంతంలో జపాన్, రాజకీయ, పరిపాలనా వ్యవహారాలను కూడా నిర్వహించసాగింది. జపాన్ చెలాయిస్తున్న రాజకీయ, పాలనాధికారులను తీసివేసి, దక్షిణ మంచూరియా రైల్వేను కేవలం వ్యాపార సంస్థగా చేయాలని, చైనా జాతీయ ప్రభుత్వం వాంఛించింది. కాగా, రైల్వేల కౌలు కాలంకూడా 1922 లో ముగిసింది. అయినా, 1915 సంధులను అనుసరించి జపాన్ రైలుమార్గాల మీద తన ఆధిపత్యాన్ని కొనసాగించింది.

## 26.4.4 జపాన్ రైల్వే గార్డులు, కాన్స్యులర్ పోలీస్‌లు

రైలు మార్గాల నిర్వహణ మిషతో, జపాన్‌కు చెందిన రెండురకాల అధికారులు మంచూరియాలో

తిష్టవేశారు. ఒక్క రైలు మార్గాల రక్షణకే కాక, ఈ అధికారులు అనేక పట్టణాలలో దౌత్య కార్యాలయాలలో కూడా నియమింపబడ్డారు. ఈ అధికారులంటే చైనా జాతీయ వాదులకు కంటగింపు.

## 26.4.5 మంచూరియాలోని కొరియన్‌లు

అప్పట్లో, మంచూరియాలో, 800,000 మంది కొరియన్‌లు ఉండేవారు. 1919లో జపాన్‌ను కొరియా ఓడించాక, వీరు జపాన్ పాలితులైనారు. వీరు మంచూరియాలో భూములను సంపాదించ సాగారు. చైనీయులు దీన్ని వ్యతిరేకించారు. వలస మూలకంగా చైనా పౌరసత్వం లభించిన వారుగా, కొరియన్‌లను గుర్తించటానికి జపాన్ తిరస్కరించింది.

## 26.4.6 దక్షిణ మంచూరియా రైలు మార్గానికి సమాంతరంగా రైలు మార్గాలను నిర్మించటానికి చైనా పూనుకొనుట

తమ రవాణా మార్గాల ద్వారా మంచూరియాలో జపనీయులు అధికారాన్ని పెంచు కున్నారు. రైలు మార్గాలు జపనీయుల చేతిలో ఉన్నాయన్న ఆలోచనే, చైనా జాతీయ వాదులకు చేదుగా ఉండేది. కనుక, 1924 వ సంవత్సరం తర్వాత, చైనీయులు దక్షిణ మంచూరియా రైలు మార్గాలకు సమాంతరంగా, రైలు మార్గాలను నిర్మించటం మొదలు పెట్టారు. చైనా ఆధీనంలో గల నౌకాశ్రయాలతో వాటిని కలిపారు. జపాన్ రైలు మార్గంలో రాకపోకల రద్దీ తక్కువైంది. ఆ రద్దీ కొత్త రైలు మార్గాలకు మళ్ళించబడింది. చైనీయుల ఈ చర్య, 1915 సంధి షరతులను ఉల్లంఘిస్తున్నదని, జపాన్ నిరసనను ప్రకటించింది.

## 26.4.7 జపాన్‌కి బాకీఉన్న 150 మిలియన్ ఎన్‌ల ఋణాన్ని తీర్చటానికి చైనా నిరాకరించటం

చైనారైలు మార్గాల నిర్మాణంలో, జపాన్ 150 మిలియన్ ఎన్‌ల మొత్తాన్ని ఖర్చు చేసింది. తన రాజకీయ ప్రయోజనాల కోసం జపాన్ ఈ ఋణాన్ని ఇచ్చిందని, చైనా వాదించసాగింది. కనుక, ఆ ఋణాన్ని తిరిగి చెల్లించవలసిన కర్తవ్యం తనకు లేదని త్రోసిపుచ్చింది.


## 26.4.8 జపాన్‌లోని అసంతృప్తి-అశాంతి

1931 నాటికి, చైనా-జపాన్‌ల మధ్య ఇలాంటి తగాదాలు, చిన్నవి, పెద్దవి కలిపి, దాదాపు 300 దాకా ఉన్నాయి. జపాన్ సైనికాధికారులు భూభాగాలను విస్తరింపచేయాలని ఆరాటపడసాగారు. కాగా, ఆంగ్లో-జపాన్ సంధికి కాలం తీరటం, అమెరికాలో జపాన్ వ్యతిరేక చట్టాలు, నౌకా నిర్మాణంలో తక్కువ నిష్పత్తి పొందటం ఇంగ్లాండ్ నౌకాబలం పెరుగుతుండటం, 1929 ఆర్థిక మాంద్యం, దేశంలో రాజకీయ, ఆర్థిక రంగాలలో పెరుగుతున్న లంచగొండితనం, 1930 లండన్ నౌకాసంధి-ఈ అంశాలన్నీ జపాన్ దేశభక్తుల ఆందోళనకు కారణమయ్యాయి. వారిలో అశాంతి పెరగసాగింది.

## 26.4.9 తక్షణ కారణం-నకమూర సంఘటన

ఇలాంటి వాతావరణంలో మంచూరియాపై దాడికి, నకమూర సంఘటన తక్షణ కారణంగా జపాన్‌కు ఉపకరించింది.

కెప్టెన్ నకమూర జపాన్ రహస్య శాఖలో ఒక అధికారి. 1931, జూన్ నెలలో లోతట్టు మంగోలియాలో చైనా సైనికుల చేత అతను చంపబడ్డాడు. ఈ హత్యకు దారితీసిన పరిస్థితులు, కారణాలు తెలియవు. అయితే, కొరియాలో అప్పటికే చైనా వ్యతిరేక దొమ్మీలు జరిగాయి. చైనాలో, జపాన్‌ను బహిష్కరించే ఉద్యమం ఆరంభమైంది. ఈ స్థితిలో నకమూర సంఘటన జపాన్ సైన్యాధికారుల




GROWTH OF JAPAN'S EMPIRE

## 26.10 మంచూరియాపై జపాన్ దాడి పరిణామాలు

మంచూరియాపై దాడి, మంచూకో ప్రభుత్వ స్థాపన. అనేక పరిణామాలకు దారి తీసింది.

1. జపాన్ అంతరంగిక రాజకీయాలలో, రాజకీయ పార్టీలు తమ ప్రాధాన్యతను కోల్పోయాయి. రాజకీయాలలో సైనికాధికారుల ఆధిపత్యం పెరిగింది. జపాన్ భవిష్యత్ నిర్దేశకులు సైనికాధికారుల య్యారు. ఈ పరిణామం, చివరకు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

2. మంచూరియాలో సులభంగా సాధించిన విజయంవల్ల, జపాన్ ఆత్మ విశ్వాసం పెరిగింది. కనుక చైనాలో, ఇతర ప్రదేశాలలో మరిన్ని సాహసకృత్యాల నారంభించింది.

3. మంచూరియా నుండి లభ్యమైన ఆర్థిక వనరులు, జపాన్, ఆర్థిక, సైనిక శక్తిని పెంచాయి.

4. నానాజాతి సమితి అవలంభిస్తున్న "ఉమ్మడి భద్రత విధానం" విచ్ఛిన్నం కావటానికి దారితీసింది. చివరకు, నానాజాతి సమితే అంతరించిపోయింది.

5. దూరప్రాచ్య పరిస్థితులను తీవ్రంగా మార్చింది.

6. రష్యా, అమెరికా, బ్రిటన్‌లకు హెచ్చరికగా పనిచేసింది. రష్యా, వెలుపలి మంగోలియాలో

(Outer Mongolia) తన రక్షణను వృద్ధిచేసుకుంది. జపాన్ ప్రమాదానికి వ్యతిరేకంగా అమెరికా, బ్రిటన్‌లు దగ్గరయ్యాయి.

7. రోమ్-బెర్లిన్-టోక్యో కూటమి ఏర్పడడానికి, పెరల్ హార్బర్‌పై దాడికి, సైబీరియా మినహా, మిగతా తూర్పు ఆసియా అంతా జపాన్ ఆక్రమిచటానికి, యుద్ధ వినాశనానికి, చివరికి, జపాన్ ఘోర పరాజయానికి, కమ్యూనిస్ట్‌లు చైనాను జయించడానికి, వీటన్నిటికి మూలం, 1931 సెప్టెంబర్ 18 వ తేదిన జపాన్ తీసుకున్న ఒకే ఒక చర్య. ఆ ఒకే ఒక చర్య, మంచూరియాపై దాడి.

## II. మీ అవగాహనను పరిక్షించుకోండి.

1. మంచూరియా నుండి తన సేనలను ఉపసంహరించు కొమ్మని, జపాన్‌ను నానాజాతి సమితి కోరినప్పుడు జపాన్ ఏ విధంగా స్పందించింది.

2. మంచూకో పాలకుడుగా ఎవరు ఏర్పడ్డారు.

## 26.11 సంగ్రహంగా

1. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత, పసిఫిక్ జలాలను గూర్చి చైనా ప్రాంతాలను గుర్చి, జపాన్ చైనాల సంబంధాలు చాలావరకు చెడిపోయినాయి.
2. 1921 లో జరిగిన వాషింగ్టన్ సమావేశం, జపాన్ చైనాలో దుస్సాహస చర్యకుపూనుకోకుండా అరికట్టింది.
3. జపాన్ మంచూరియాను ఆక్రమించాలనే దురాశ జపాన్ మంచూరియాపై జరిపిన దాడికి ముఖ్య కారణం జపాన్ దక్షిణ మంచూరియారైల్వేను ఆక్రమించడం, జపాన్‌కు ఇవ్వవలసిన రుణాన్ని చెల్లించటానికి నిరాకరించడం, చైనాలో, జపాన్ గూఢచారి నకుమూరాను హత్యచేయుటం, జపాన్ చేసిన దండయాత్రను ప్రోత్సహించింది.
4. 1931 సెప్టెంబర్‌లో జపాన్ మంచూరియాపై దాడిచేసి, మంచూకో ప్రభుత్వాన్ని స్థాపించింది.
5. నానాజాతి సమితి జపాన్ మంచూరియాపై చేసిన దాడిని ఆపలేకపోయింది.

## 26.13 పరిక్ష నమూనా ప్రశ్నలు

### I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1. 1931లో చైనా-జపాన్ సంఘర్షణ దారితీసిన పరిస్థితులెవ్వి?
2. మంచూరియాపై జపాన్ దాడిని ఎలా నిర్వహించింది? దాని పరిణామాలను పరిశీలించుము.

### II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 1931 లో చైనా-జపాన్ సంఘర్షణానేపధ్య మెట్టిది?
2. 1922-31 మధ్య కాలంలోని చైనా-జపాన్‌ల సంబంధాల స్వరూపాన్ని సమీక్షించండి.
3. జపాన్ ఎలా మంచూకోను ఏర్పాటు చేసి, పాలించింది?

BRAOU

లోతట్టు మంగోలియాపైకి, జపాన్ తన దృష్టిని సారించింది. లోతట్టు మంగోలియా రాష్ట్రాలైన ఛాహర్, సూయువాన్, సింగ్‌సియాలపై దాడి చేసింది. ఛాహర్‌ను సులభంగా ఆక్రమించింది. చైనా ప్రభుత్వం జపాన్‌కు కొన్ని రాయితీలను ఇవ్వకతప్పలేదు. లోతట్టు మంగోలియా ప్రత్యేక అస్తిత్వం, జపాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడేటట్లు చేయబడింది.

వెలుపలి మంగోలియాలో కూడా జపాన్, తన ఆధిపత్యాన్ని చెలాయించాలని ప్రయత్నంచేసింది. అయితే, రష్యా సహాయంతో వెలుపలి మంగోలియా దీని వ్యతిరేకించింది. అప్పుడు క్వాన్‌టుంగ్ సైన్యం, ఉత్తర చైనాలోని హోపీపై దాడి చేసింది. 1933, మే 31న 'టంగ్‌కు' ఒప్పందం జరిగింది. జపాన్ అన్యాయమైన కోరికలన్నింటికీ, చైనా అంగీకరించక తప్పలేదు.

## 27.3 జపాన్ మన్రో సిద్ధాంతం

దాంతో, జపాన్ మంచూకోతో తృప్తి చెందలేదని స్పష్టమైంది. ఉత్తర చైనాను కూడా ఆక్రమించటం, దాని అభిమతమని తెలిసింది. కాగా, పశ్చిమ రాజ్యాలవారు చైనాకు పెద్ద ఎత్తున సహాయంచేయటాన్ని, జపాన్ నిరసించింది. కర్టిస్-రైట్ విదేశీ కంపెనీ, చైనాలో విమాన ఉత్పత్తుల కర్మాగారాన్ని స్థాపించింది. అమెరికా, చైనాకు యుద్ధ విమానాలను అమ్మింది. చైనాలో విమాన పైలట్‌ల శిక్షణను, రిటైరైన అమెరికన్ ఆఫీసర్ పర్యవేక్షిస్తున్నాడు. నాన్‌కింగ్‌లో ప్రభుత్వానికి, జర్మనీకి చెందిన ఒక జనరల్ ప్రధాన సైనిక సలహాదారుడైనాడు.

జపాన్‌కిదంతా నచ్చలేదు. తూర్పు ఆసియాలో తన ఆధిపత్యాన్ని స్పష్టంచేయాలనుకుంది. కనుక. 1934, జనవరి నెలలో, అప్పటి జపాన్ విదేశాంగ మంత్రి హిరోటోకోకి ఒక ప్రకటనను చేసాడు. దీని ప్రకారం, తూర్పు ఆసియాలో శాంతి సంరక్షణా భాధ్యతను పూర్తిగా జపాన్ భరిస్తుంది. 1934, ఏప్రియల్ 15 వ తేదీన, ఈ ప్రకటనలోని సారాంశాన్ని "అమా ప్రకటన" నొక్కి చెప్పింది. అమా ఐజీ, జపాన్ విదేశాంగ శాఖలో ఒక అధికారి. అతని ప్రకటనను "జపాన్ మన్రో సిద్ధాంతం" అని వ్యవహరిస్తారు. ఎందుకంటే, తూర్పు ఆసియాకుసంబంధించే, ఈ ప్రకటన విశిష్టత అలాంటిది. జపాన్‌కు, చైనాలో ప్రత్యేక స్థానముందని, తూర్పు ఆసియాలో జపాన్‌కు ప్రత్యేక భాధ్యతలున్నాయని, ఈ ప్రకటన స్పష్టంచేసింది. కనుక, ఆ ప్రాంతంలో శాంతి పరిరక్షణ జపాన్ కర్తవ్యం. ఆప్రాంతంలో శాంతి భద్రతలను భగ్నంచేసే ఎలాంటి చర్యను, ఏదేశం జరిపినా, దాన్ని జపాన్ వ్యతిరేకిస్తుంది; ప్రతిఘటిస్తుంది. అంతేకాదు; చైనాకు ఆర్థిక, సైనిక, సాంకేతిక సహాయాలను, ఏరూపంలోను, విదేశాలవారు చేయరాదని జపాన్ హెచ్చరించింది.

విదేశాల నుండి అమా ప్రకటన పట్ల తీవ్ర నిరసన వ్యక్తమయింది. కనుక, విదేశాంగ మంత్రి, హిరోటోకోకి రెండవ ప్రకటనను విడుదల చేసాడు. దీనిలో, అమా ప్రకటనలోని తీక్షణత తగ్గించబడింది. ఏమైనా, తూర్పు ఆసియాలో శాంతి భద్రతలను రక్షించవలసిన భాధ్యత తనదేనని, జపాన్ ఇంకా చెప్తూనే ఉంది.

## 27.4 చైనా-జపాన్ పోరాటం

1935 లో, ప్రఖ్యాతి చెందిన చైనా గోడనుదాటి ముందుకు వెళ్ళాలని, క్వాంగ్‌టుంగ్ సైన్యం ప్రయత్నించింది. జూన్ నాటికి, లోతట్టు మంగోలియా రాష్ట్రంలో చాహర్ నుండి, చైనా తన సైన్యం యావత్తును ఉపసంహరించుకోనేటట్లుగా, చైనాను జపాన్ ఒప్పించింది. ఆ రాష్ట్రంలో కొమింటాంగ్ ఎలాంటి సైనిక చర్యలు తీసుకోరాదు. జూలైలో రెండుదేశాలమధ్య "హో ఉమేజు" ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం, హోపీలో జపాన్ ఆధిపత్యం పూర్తిగా నెలకొన్నది. చైనాలోని నాన్‌కింగ్ ప్రభుత్వాధికారం అక్కడ నామమాత్రావశిష్టమైది.

1935 చివరి నాటికి, ఉత్తర చైనాలోని జపాన్ సైన్యం. ఉత్తర చైనాలో స్వతంత్ర్యపాల

BRAOU

నాస్థాపించటానికి కొత్త ఎత్తులు వేయసాగింది. బాక్సర్ ఒప్పందం క్రింద, ఈ జపాన్ సైన్యం పీపింగ్-టీసింగ్ ప్రాంతంలో విడిదిచేసి ఉది. ఈ ఎత్తులను చిత్తుచేయటానికి, నాన్‌కింగ్ ప్రభుత్వం, స్వతంత్ర ప్రతిపత్తికల హోపీ ఛాహర్ రాజకీయ మండలి నొకదానిని స్థాపించింది. అలా, ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వటం ద్వారా, చైనా ఆ ప్రాంతాలపై ఆధిపత్యాన్ని నిలుపుకోగలిగింది.

ఈలోగా, హీరోహో జపాన్ ప్రధాన మంత్రి అయ్యాడు. చైనా, జపాన్‌ల మధ్య గల తగాదాల పరిష్కారానికి అతనొక మూడంశాల కార్యక్రమాన్ని, 1935, అక్టోబర్‌లో ప్రతిపాదించాడు. దాని ప్రకారం చైనా:

1. జపాన్ వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలి.
2. మంచూకో ప్రభుత్వాన్ని గుర్తించాలి.
3. కమ్యూనిజాన్ని అణచివేయటంలో జపాన్ సహాయాన్ని అంగీకరించాలి.

1936 వ సంవత్సరంలో చాలా భాగం చర్చలతోనే గడిచిపోయింది. 1936 నవంబర్‌లో జపాన్‌చే నియమింపబడ్డ మంగోలియా దళాలు, ఫుయువాన్ రాష్ట్రంపై దాడి చేసాయి. చర్చలు విఫలమయ్యాయి.

చైనా ప్రధాన భూభాగంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని, తన ఆధిపత్యాన్ని పెంచుకోవాలని జపాన్ నిర్ణయించుకుంది. సైనికంగా శక్తిహీనమైన చైనా, టాన్ టింగ్, షాంఘైలలో బహిష్కరణోద్యమాన్ని ఆరంభించింది. చైనీయులలో జపాన్ పట్ల వ్యతిరేకత పెరిగింది. ఈ స్థితిలో కొమింటాంగ్ నాయకుడు, నాన్‌కింగ్ ప్రభుత్వాధినేతయిన చాంగ్-కై-షేక్, జపాన్ దృఢ వైఖరి ననుసరించక తప్పలేదు. అందుకుగాను, అతడు తనకు అగర్భ శత్రువులైన చైనా కమ్యూనిస్టులతో చర్చలకు కూడా సిద్ధపడ్డాడు.

జపాన్‌లో సర్వసైనికాధికారులు వెంటనే యుద్ధానికి సముఖత చూపలేదు. అయితే ఉత్తర చైనాలో జపాన్ సైనికాధికారులకు, క్వాన్‌టుంగ్ సైనికాధికారులకు, వారి సొంత అభిప్రాయాలు వారికున్నాయి. అప్పట్లో క్వాన్‌టుంగ్ సైన్యానికి సర్వసైన్యాధిపతైన టోజోహిడికె, టోక్యో ప్రభుత్వాన్ని జూన్ 1937 లో హెచ్చరించాడు కూడా, కమ్యూనిస్టులు, చాంగ్-కై-షేక్ ఏకమయ్యే లోగా, దాడి చేయటం మంచిదని ఆ హెచ్చరిక సారాంశం.

సూయువాన్ సంఘటన తరువాత, చైనాలో జాతీయవాదులు, కమ్యూనిస్టులు చేతులు కలిపి ఒక టయ్యారు. మరికొందరు చైనా దేశభక్తులు ఉగ్రవాద చర్యలకు దిగారు. చైనాలో జపాన్ ఆస్తులు ధ్వంసం చేయసాగారు. జపాన్ అధికారులు చంపబడ్డారు. చైనాలో ఇదంతా జరుగుతుండగా, జపాన్‌లో అప్పటి ప్రభుత్వం పడిపోయింది. 1937 మే 31 వ తేదీన, కోనోయె రాజకుమారుడు ప్రధాన మంత్రి అయ్యాడు. హిరోహో విదేశాంగ శాఖ మంత్రి అయ్యాడు. కోనోయె ప్రభుత్వం జపాన్ పరిశ్రమలను యుద్ధావసర పరిశ్రమలుగా మార్చింది. అలా, జపాన్ సంపూర్ణ యుద్ధానికి సంసిద్ధం కాసాగింది. 1937, జూలై 7 వతేది రాత్రి, పీపింగ్‌కు నైఋతి దిశన, లూకాన్‌షియో వద్ద. మార్కోపోలో బ్రిడ్జి దగ్గర, చైనా, జపాన్ సైనికులు మధ్య స్వల్పంగా కాల్పులు జరిగాయి. స్థానిక జపాన్ సైనికాధికారులు ఈ కాల్పులు సంఘటనను, పెద్ద యుద్ధంగా పెరగనిచ్చారు. పీపింగ్, టియుట్సిన్‌లకు దక్షిణంగా, చైనా సైన్యం ఉపసంహరించబడాలని జపాన్ సైన్యం వొత్తిడి చేసింది. చైనా అందుకు నిరాకరించింది. జూలైలో పీపింగ్, టియుట్సిన్‌లను జపాన్ ఆక్రమించింది. సూయువాన్ రాష్ట్రాన్ని పాదాక్రాంతం చేసుకుంది. అయితే, షాన్సి వద్ద, '8వ రూట్ ఆర్మి' అని పిలవబడే కమ్యూనిస్ట్ సైన్యం చేతుల్లో, మొట్ట మొదటిసారిగా అపజయాన్ని చవిచూసింది. అయినప్పటికీ 1937, డిశంబర్‌లో, నవచైనాకు ప్రతీక, ముఖ్యపట్టణం అయిన, నాన్‌కింగ్‌ను జపాన్ వశపరుచుకుంది. అక్కడ జపాన్ సైన్యం అనేక ఘాతకాలను జరిపింది. ప్రజలను హింసించింది. చైనా ప్రభుత్వం ఆ నగరాన్ని ఖాళీచేసి, పశ్చిమ దిశవైపు పారిపోయింది. హాన్‌కో నగరాన్ని చేరి, దాని ముఖ్య పట్టణంగా చేసుకుంది. 1938, అక్టోబర్ 25న, జపాన్ దానిని కూడా ఆక్రమించుకోగా, చైనా మరింత పశ్చిమంగా తిరోగమించింది. చుంగ్‌కింగ్‌ను ముఖ్యపట్టణంగా చేసుకుంది. జపాన్ సైన్యం కూడా, చైనా లోతట్టు

BRAOU

ప్రాంతాలకు చొచ్చుకుపోసాగింది. అయితే, వారు అక్కడ గెరిల్లా పద్ధతి యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దానితో వారి పురోగమనం ఆగిపోయింది.

అప్పుడు జపాన్ తన ఆధిక్యతను నిలుపుకోటానికి, మరో పాచికను ప్రయోగించింది. కొమిన్‌టాంగ్ జాతీయ ప్రభుత్వాన్ని లెక్కలోకి తీసుకోకుండా, మంచూకో ప్రభుత్వం లాంటి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని, చైనాలో నెలకొల్ప నిశ్చయించింది. 1937 డిసెంబర్ 31వ తేదీన, పీపింగ్‌లో చైనా రిపబ్లిక్ మొదటి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించబడింది. అయితే, ఈ క్రొత్త ప్రభుత్వాన్ని హోపీ, షాన్సి, ఛహార్ సరిహద్దు ప్రభుత్వాలు సవాలు చేసాయి. ఈ సరిహద్దు ప్రభుత్వాలు అప్పట్లో చైనా కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్నాయి. అప్పుడు జపాన్, 1940 మార్చి 30వ తేదీన, వాంగ్‌చింగ్-వీ నాయకత్వంలో, క్రొత్త ప్రభుత్వాన్ని నాన్‌కింగ్‌లో స్థాపించింది. వాంగ్, సన్యట్ సేన్ అనుచరుడు. కొమిన్‌టాంగ్ పార్టీలో, కొమిన్‌టాంగ్ జాతీయ ప్రభుత్వంలో, అతడు అనేక ఉన్నత పదవులను నిర్వహించాడు విప్లవవీరుడుగా, అతడికి సుదీర్ఘచరిత్ర ఉంది. ప్రస్తుతం అతడు కొమిన్‌టాంగ్‌లో వామ పక్షానికి చెందినవాడు. అయితే, ఆ తరువాత అతడు కమ్యూనిస్టులకు వ్యతిరేకి అయ్యాడు. చాంగ్-కై-షేక్‌తో కూడా అతను శత్రుత్వాన్ని పెంచుకున్నాడు. అలాంటి వాంగ్ ప్రభుత్వాన్ని, జపాన్ గుర్తించింది. 1930 నవంబర్‌లో అతను జపాన్‌తో సంధి చేసుకున్నాడు కూడా. ఈ సంధి ప్రకారం, చైనాలోని ఆక్రమిత భూభాగాలపై ఆధిపత్యం జపాన్ చేతుల్లో ఉంటుంది. దక్షిణాన షాంఘై, హన్‌కౌల నుండి ఉత్తరాన పీపింగ్, ఛాహర్ రాష్ట్రాల వరకు, జపాన్ ఈ ఆక్రమిత భూభాగాల విస్తరించి ఉన్నాయి. ఈ ఆక్రమిత భూభాగాల్లో ఆర్థిక లాభాలను సాధించటంపట్ల, జపాన్ దృష్టిని కేంద్రీకరించింది. మంచూకో, జపాన్‌లతో ఆ ప్రాంతాలను కలిపి, ఒక క్రొత్త ఆర్థిక సౌధాన్ని తయారు చేయాలని జపాన్ ఆలోచన.

చైనా కమ్యూనిస్టుల సహకారంతో చాంగ్-కై-షేక్ జాతీయ ప్రభుత్వం, చుంగ్‌కింగ్ ముఖ్యపట్టణం నుండి, శత్రు ప్రతిఘటనను విజయవంతంగా కొనసాగించింది. ఆక్రమిత చైనాలోని ప్రజలు క్రొత్త ముఖ్యపట్టణానికి వలస రాసాగారు. అక్కడ పాఠశాలలను, విశ్వవిద్యాలయాలను, కర్మాగారాలను స్థాపించారు. ఇక, వాయువ్య రంగంలో, చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో ప్రతిఘటనోద్యమం కొనసాగింది. కమ్యూనిస్టులు, కొమిన్‌టాంగ్, ఇప్పటికీ, ఒకరికొకరు శత్రువులే. అయితే ఇద్దరికీ శత్రువైన జపాన్ నుండి ప్రమాదాన్ని అరికట్టటానికి, ఏకమై పోరాడారు. ఆక్రమిత భూభాగాలు పెరిగే కొద్దీ జపాన్, తన వార్తా సౌకర్యాలను రవాణా సౌకర్యాలను విస్తరించింది. గెరిల్లాల నుండి వాటిని రక్షించుకోవటం, చైనాకు చాలా కష్టమైంది. కనుక, చైనాను ఆర్థికంగా అష్టదిగ్బంధనం చేసి, ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి అయ్యేలా చేయాలని జపాన్ అనుకుంది. 1939 నాటికి, తీరప్రాంతాన్ని ఆక్రమించటం ద్వారా, జపాన్, చైనాను అష్టదిగ్బంధనం చేసింది. అయినప్పటికీ, అతి కష్టంమీద, రష్యా, పశ్చిమ రాజ్యాల నుండి, చైనా ఆయుధ సరఫరాలను పొందింది.

అలా చైనా-జపాన్‌ల మధ్య, ప్రకటించబడిన యుద్ధం జరిగింది. 1939వ సంవత్సరంలో రెండవ ప్రపంచయుద్ధం ఆరంభమయింది. దాంతో, చైనా-జపాన్ యుద్ధానికి మరింత ప్రాధాన్యత లభించింది.

## 27.5 రోమ్ బెర్లిన్ - టోక్యో కూటమి

ప్రపంచ రాజకీయాలపై చైనా-జపాన్ యుద్ధ ప్రభావం పడింది. ఐరోపాలోని ప్రధాన దేశాలు, తమ గొడవలలో తాము ఉండగా, జపాన్ తన విస్తరణను కొనసాగించింది. జర్మనీలో, హిట్లర్, ఇటలీలో ముస్సోలిని అధికారంలోనికి రావటంతో, ప్రపంచంలో ప్రజాస్వామ్యాలకు గొప్ప విపత్తు వచ్చి పడింది. ఫాసిస్ట్ నియంతలను ఎదుర్కోటానికి, పశ్చిమ రాజ్యాల ప్రజాస్వామ్యాలు సన్నద్ధమౌతున్నాయి. బ్రిటన్, అమెరికా, తదితర దేశాలు జపాన్ చర్యలను కూడా అనుమాన దృష్టితోనే చూచాయి. వెలుపలి మంగోలియా కారణంగా, రష్యాలో, జపాన్ సంబంధాలు అప్పటికే క్షీణించాయి. వీటన్నింటి

BRAOU

BRAOU

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. 1929-39 మధ్యకాలంలో పారిశ్రామికరంగ విస్తరణకు దోహదం చేసిన కారణాలను విశదీకరించుము.
2. జపాన్ పారిశ్రామికాభివృద్ధిలో జైబత్సు నిర్వహించిన పాత్రను వర్ణించండి.
3. జపాన్ ఆర్థిక వ్యవస్థపై 1929 ప్రపంచ ఆర్థిక మాంద్యం చూపిన ప్రభావమెట్టిది?
4. జపాన్‌లో సైనికవాదం తలెత్తుటకు గల కారణాలను పరిశీలించండి.

## 25.15 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1.Allen, G.C. | : | *Modern Japan and its Problems* |
| 2.Asakawa Kanichi | : | *The Russo-Japanese Conflict* |
| 3.Brown, D.M. | : | *Nationalism in Japan* |
| 4.Charles, R. Hicks | : | *Japan's Entry into the War, 1914* |
| 5.John, A. White | : | *The Diplomacy of the Russo- Japanese War* |
| 6.Mclaren, W.W | : | *Political History of the Japan during the Meiji Era 1867-1912* |
| 7.Norman, E.H. | : | *Japan's Emergence as a Modern State* |
| 8.Pooley, A.M. | : | *Japan's Foreign Policies (1920)* |


— కె. మల్లికార్జునరావ్

BRAOU

భారీ యుద్ధ నౌకల నిర్మాణంలో తనకు తక్కువ నిష్పత్తి లభించటంతో, జపాన్ జాతీయాభిమానం దెబ్బతింది. మహాసభలో పాల్గొన్న 9 దేశాల వారు ఒక సంధిపై సంతకాలు చేసారు. దీనిని తొమ్మిది రాజ్యాల సంధి అంటారు.

చైనా ప్రాదేశిక సమగ్రతను గౌరవించటానికి, తన ఇల్లు తాను చక్కదిద్దుకోవటానికి, స్వేచ్ఛా వ్యాపార విధానంకొనసాగించటానికి, చైనాలో పరిస్థితులను తమకు అనుకూలంగా ఉపయోగించుకో కుండా వుండటానికి, ఈ సంధిపై సంతకాలు చేసిన తొమ్మిది దేశాల వారు అంగీకరించారు.

వాషింగ్‌టన్ మహాసభ వెలుపల, చైనా, జపాన్‌ల మధ్య నేరుగా షాంటుంగ్ విషయమై, చర్చలు జరిగాయి. షాంటుంగ్ కౌలు భూములన్నించుని చైనాకు అప్పగించటానికి జపాన్ అంగీకరించింది. జపాన్ త్సినాన్-త్సింగ్‌టో రైలు మార్గంపై 15 సంవత్సరాలపాటు ఆధిపత్యం కలిగి ఉండేటట్లు అంగీకరించబడింది. 21 కోర్కెలను రద్దు చేయాలన్న చైనా కోరిక అంగీకరింపబడలేదు.

పైన వివరించబడ్డ సంధులేకాక, మరికొన్ని సంధులు కూడా చేసుకోబడ్డాయి. ఈ సంధుల వల్ల, చైనాకు కొన్ని లాభాలు చేకూరాయి.

వాషింగ్‌టన్ సమావేశానంతరం కొన్ని సంవత్సరాలు-అంటే, 1922 నుండి 1931 వరకు-చైనా, జపాన్‌ల మధ్య సుహృద్భావక వాతావరణం వుంది. జపాన్ విదేశీ విధానాన్ని షిదేహరా కిజురో నడిపించాడు. అతడు చైనాలో కొత్తగా తలయెత్తిన జాతీయతాభావంతో సర్దుకోవాలని, చైనా పట్ల స్నేహ వైఖరి ఉండాలని విశ్వసించాడు. అయితే, దక్షిణ మంచూరియాలో జపాన్ లాభాలను వద లటానికి అతను సుముఖుడు కాడు. నిజానికి, జపాన్ దక్షిణ మంచూరియాను తన "జీవనాడి" గా భావించింది. 1924 నుండి 1926 వరకు, ఆ తరువాత మళ్ళీ, 1929 నుండి 1931 వరకు, జపాన్ విదేశాంగ మంత్రిగా షిదేహరా వున్నాడు. అతనికాలంలో రెండు సందర్భాలలో మాత్రమే జపాన్, మంచూరియాపై బలప్రయోగం జరిపింది.

ఇలా చైనా ఆశలకు, జపాన్ స్వలాభాపేక్షకు మధ్య, సర్దుబాట్లు చేసే షిదేహరా ప్రయత్నం, అతని పట్ల వ్యతిరేకతను పెంచింది. ముఖ్యంగా జపాన్ సైనిక దళం, పాలనాధికార వర్గాలు, కొన్ని వ్యాపార వర్గాలవారు, షిదేహరా విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. 'బలహీన విధానం' గా దానిని పరిగణించారు. 1927 లో తనాకా, ప్రధాని మంత్రి అయ్యాడు. షిదేహరా పదవి పోయింది. తనాకా సీయుకాయ్ పార్టీ ప్రతినిధి. తనాకా "అనుకూల విధానం" అని పిలువబడే ఒక విధానాన్ని అనుసరించాడు. ఈ విధానం ప్రకారం జపాన్, చైనా ఆంతరంగిక యుద్ధంలో జోక్యం కలిగించుకోటానికి ఇష్టపడదు. ఎందుకంటే, చైనా ప్రజల అభీష్టాల పట్ల, కొమిన్‌టాంగ్ పార్టీలోని మితవాదుల అభీష్టాల పట్ల, జపాన్‌కు సానుభూతి వుంది. (చైనాలోని జాతీయ పార్టీని కొమిన్‌టాంగ్ పార్టీ అంటారు) అయితే, ఈ అనుకూల (పాజిటివ్) విధానం, మంచూరియాలోని, తూర్పు మంగోలియాలో జపాన్‌కు గల "ప్రత్యేక స్థానాన్ని ప్రతిపత్తి" నొక్కి వక్కాణించింది. చైనా, మంచురియాలో పరిశ్రమల్ని నెలకొల్పుతోంది. రైలుమార్గాలను నిర్మిస్తోంది. జపాన్, దక్షిణ మంచూరియా రైలు మార్గాలకు ఇది హానికరం కనుక, జపాన్ ప్రత్యేక స్థానంప్రమాదంలో పడింది. కనుక, చైనా పట్ల తనాకా దృఢ వైఖరిని అనుసరించాడు. చైనా జాతీయ దళాలు ఉత్తర చైనా వరకు దాడి చేస్తుండగా, తనాకా, షాంటుంగ్‌కు జపాన్ సైన్యాలను పంపాడు కొమిన్‌టాంగ్ దళాలు ముందుకు సాగిపోకుండ అరికట్టడం, ఈ చర్య లక్ష్యం అంతేకాదు: మంచూరియా, జాతీయ చైనా దళాలతో చేయి కలపకుండా నిరోధించబడింది. ఈ చర్య ఫలితంగా, జపాన్‌లో సైనిక తీవ్రవాదుల పరపతి పెరిగింది. కీలక నిర్ణయాలలో వారు ప్రముఖ పాత్ర నిర్వహించసాగారు. అప్పటినుండి జపాన్ విదేశీ విధానం తీవ్రవాద సైనిక ముఠాల చేతుల్లోకి వెళ్ళింది.

## 26.4 చైనా-జపాన్ మధ్య సంఘర్షణకు కారణాలు

1928 వ సంవత్సరంలో చైనాలో కొమిన్‌టాంగ్ జాతీయ ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. నన్‌కింగ్ నగరం, దాని ముఖ్య పట్టణం, అదే సంవత్సరంలో, తూర్పు ఆసియాలో, అంతర్జాతీయ

సంబంధాలలో ఒక సంక్షోభం తలెత్తింది. మంచూరియా ప్రతిపత్తి ఏమిటన్నది, ఈ సంక్షోభానికి మూల కేంద్రం.

మంచూరియా విశాలమైన భూభాగం. అక్కడ ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి. వ్యవసాయ పంటలు బాగా పండుతాయి. అంతేకాక, కలప, బొగ్గు, ఇనుము, బంగారు గనులు కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఈ వనరులకు తోడుగా, మంచూరియా అతి బలమైనదిగా భావింపబడింది. సహజంగా మంచూరియా తన దేశంలోని భాగమని చైనా భావించింది. అయితే, అది చాలా కాలంగా రష్యా, జపాన్‌ల ఆధీనంలో ఉంది. 1928 తరువాత కొమిన్‌టాంగ్ ప్రభుత్వం మంచూరియాపై తన హక్కులను తిరిగి పొందాలని భావించింది. ప్రచారాన్ని ప్రారంభించింది. అయితే, మంచూరియాలో చైనా ఆశించేదాన్ని ఇవ్వటానికి రష్యా, జపాన్‌లు సిద్ధంగా లేవు.

దారి దోపిడి దొంగ నుండి రాజకీయవేత్తగా మారిన చాంగ్-త్సో-లిన్ ఆధ్వర్యంలో మంచూరియా ఉంది. చైనా ప్రభుత్వాన్ని ఒకప్పుడు బలపరుస్తూ, మరొకప్పుడు విమర్శిస్తూ, అతను రాజకీయ చదరంగం ఆడాడు. 1928లో అతను హత్య చేయబడ్డాడు. అతని కుమారుడు చాంగ్-స్యూ- లియాంగ్ అతని వారసుడయ్యాడు. అతను చైనాలో క్రొత్తగా ఏర్పడ్డ కొమిన్‌టాంగ్ ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటించాడు.

జపాన్ మంచూరియాపై దాడి చేయటానికి జపాన్, చైనాల మధ్య గల ఈ క్రింది సమస్యలు ముఖ్య కారణాలు.

### 26.4.1 దృక్పథాలలో వైరుధ్యం

తమ దేశానికి మొదటి రక్షణ శ్రేణిగా మంచూరియాను చైనా జాతీయవాదులు పరిగణించారు. జపాన్ ప్రభుత్వం దానిని తన "జీవనాడి" గా పరిగణించింది. "చైనా ధాన్యాగారం" గా మంచూరియాను చైనీయులు పిలిచారు. మరోవైపు జపనీయులు, 1895 లో తాము లియాటుంగ్ ద్వీపకల్పాన్ని గెలిచామని, 1905 లో మంచూరియాను రష్యా నుండి రక్షించామని భావించారు. కాగా, జపనీయుల పెట్టుబడితోనే మంచూరియా అభివృద్ధి చెందిందని కూడా, వారు భావించారు. ఆ కారణాలవల్ల, మంచూరియాలో జపాన్‌కు ప్రత్యేక స్థానముందని జపాన్ విశ్వసించింది.

### 26.4.2 లియాటుంగ్ ద్వీపకల్ప కౌలు

ఈ ద్వీపకల్పం రష్యాకు 25 సంవత్సరాలు కౌలుకు ఇవ్వబడింది. 1905 లో జరిగిన రష్యా-జపాన్ యుద్ధంలో, రష్యా ఓటమితరువాత, ఈ కౌలు జపాన్‌కు బదిలీ చేయబడింది. ఆ తరువాత, 1915 లో చైనాతో జరిగిన సంధుల ద్వారా, ఈ కౌలు కాలం 25 సంవత్సరాల నుండి 99 సంవత్సరాలకు పెంచబడింది. చైనా జాతీయ ప్రభుత్వానికి 1915 సంధులను గుర్తించటానికి ఇష్టంలేదు. అవి బలవంతంగా చైనాపై రుద్దబడ్డాయని వారి ఉద్దేశ్యం. ఇలా ఉండగా, 1923 వ సంవత్సరంలో, 25 ఏండ్ల కౌలు కాలం ముగిసింది. అయినా జపాన్, ఈ ద్వీపకల్పాన్ని ఆక్రమించకొనేఉంది. చైనీయుల ఉద్దేశ్యంలో, ఈ ఆక్రమణ అన్యాయం కనుక అంగీకారం కాదు.

### 26.4.3 దక్షిణ మంచూరియాపై రైలు మార్గం

దక్షిణ మంచూరియా రైలు మార్గం, జపాన్ ఆధీనంలో ఉంది. కాలక్రమేణ ఆ ప్రాంతంలో జపాన్, రాజకీయ, పరిపాలనా వ్యవహారాలను కూడా నిర్వహించసాగింది. జపాన్ చెలాయిస్తున్న రాజకీయ, పాలనాధికారులను తీసివేసి, దక్షిణ మంచూరియా రైల్వేను కేవలం వ్యాపార సంస్థగా చేయాలని, చైనా జాతీయ ప్రభుత్వం వాంఛించింది. కాగా, రైల్వేల కౌలు కాలంకూడా 1922 లో ముగిసింది. అయినా, 1915 సంధులను అనుసరించి జపాన్ రైలుమార్గాల మీద తన ఆధిపత్యాన్ని కొనసాగించింది.

### 26.4.4 జపాన్ రైల్వే గార్డులు, కాన్స్యులర్ పోలీస్‌లు

రైలు మార్గాల నిర్వహణ మిషతో, జపాన్‌కు చెందిన రెండురకాల అధికారులు మంచూరియాలో

BRAOU

జపాన్ సరుకులను బహిష్కరించే వుద్యమాన్ని ఆరంభించారు. దీనివలన, జపాన్ ఆర్థికంగా చాల నష్టపోయింది. చైనా బహిష్కరణ ఉద్యమానికి సమాధానంగా, అంతర్జాతీయ నౌకాశ్రయ నగర మైన షాంఘైలో, జపాన్ సైన్యాన్ని దించింది. చైనా, తిరిగి నానాజాతి సమితికి ఫిర్యాదు చేసింది. "గుర్తింపు నిరాకరణ" అనే స్టిమ్‌సన్ సిద్ధాంతాన్ని, నానాజాతి సమితి సార్వత్రిక సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మొత్తంమీద, చైనా-జపాన్‌ల మధ్య షాంఘై సంధి జరిగింది. ఈ సంధిలోని అంశాలను నానాజాతి సమితి సలహా మండలి తయారుచేసింది.

ఈ లోగా, లిట్టన్ కమీషన్ తన నివేదికను సమర్పించింది. ఆ నివేదిక, జపాన్‌ను దోషిగా నిర్ణయించింది. పరిష్కార విధానాన్ని సూచించింది. కాని, లిట్టన్ కమీషన్ నివేదికను జపాన్ ఆమోదించలేదు.

## 26.8 మంచుకో ప్రభుత్వ స్థాపన

మంచుకో అతటా, స్థానిక స్వపరిపాలనా సంస్థల నిర్వహణను, 1932 వ సంవత్సరం ఆరంభం నుండే జపాన్ ప్రోత్సహించింది. తరువాత ఈ స్థానిక ప్రభుత్వాలన్నింటిని కలిపి, 'మంచూకో' అనే క్రొత్త ప్రభుత్వాన్ని సృష్టించింది. ఈ క్రొత్త ప్రభుత్వ, 1932, ఫిబ్రవరి 18వ తేదీన, చైనా నుండి, నాన్‌కింగ్ ప్రభుత్వం నుండి, స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. మార్చి 9 వతేదీన, ఈ క్రొత్త దేశానికి హెన్రీ పూయి పాలకుడయినాడు. ఇతను పూర్వపు మంచూ వంశపు రాజులలో చివరివాడు. ఈ క్రొత్త ప్రభుత్వాన్ని, పాలకుడిని, జపాన్ గుర్తించింది. అయితే స్టిమ్‌సన్ సిద్ధాంతాన్ని అనుసరించి, అమెరికా, నానాజాతి సమితి సభ్య దేశాలు, మంచూకో ప్రభుత్వాన్ని గుర్తించ నిరాకరించారు. జపాన్ చివరకు నానాజాతి సమితి నుండి వైదొలగింది. తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చింది.


## 26.9 జపాన్, మంచూకో సంబంధాలు

BRAOU

మంచూకో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాక, క్రొత్త ప్రభుత్వం మంచూరియా ప్రజల ఐచ్ఛిక కోరవ వల్ల ఏర్పడింది అని, జపాన్ ప్రచారం చేసింది.

జపాన్ మంచూరియాపై తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవాలనుకుంది. మంచూకో కీలుబొమ్మ పాలకుడితో, 1932 సెప్టెంబర్ 15 వ తేదీన, ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిప్రకారం, ఆర్థిక, రాజకీయ సదుపాయాలను, రాయితీలను, ఎన్నింటినో జపాన్ సంపాదించింది. ప్రతికూలంగా విదేశీ దాడుల నుండి రక్షణను, ఆంతరంగిక శాంతి భద్రతలను, క్రొత్త ప్రభుత్వానికి, జపాన్ హామీ నిచ్చింది. తనకు లభించిన సదుపాయాలను ఉపయోగించుకొని జపాన్, మంచూకోలో తన స్వంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్కుంది. క్వాన్‌టుంగ్ సైనిక బలాన్ని వృద్ధి చేసుకుంది; దక్షిణ మంచూరియా రైలు మార్గాన్ని, పాలనా నిమిత్తం తన ఆధీనంలోకి తీసుకుంది అధిరాజ్య హక్కులను (Rights of extra - territoriality) ప్రకటించింది. మంచూకోకు సీన్‌కింగ్ నగరాన్ని క్రొత్త ముఖ్య పట్టణంగా చేసింది. క్వన్‌టుంగ్ సైన్యాధిపతి, లియోటుంగ్ ద్వీపకల్ప గవర్నర్, దౌత్య ప్రతినిధి- ఈ మూడు పదవులను ఒకే వ్యక్తి కైవసం చేయుబడ్డాయి. అంటే, ఆ వ్యక్తి, మంచూరియాకు తిరుగులేని పాలకుడన్నమాటు. మంచూకో ప్రభుత్వం, జపాన్‌పై ఆధారపడ్డ ఉపగ్రహ రాజ్యమయింది.

ఇలా ఉండగా, మంచూకోలో ఆర్థికాభివృద్ధి చాలా త్వరితగతిన సాగింది. మంచూకోలో తన పెట్టుబడులను, జపాన్ పెంచింది. నిత్యావసర వస్తువులు, బట్టల అధిక మిల్లులకు కావలసిన యంత్రాలు, ఇతర కర్మాగారాలు, గనులకు కావలసిన యంత్రాల దిగుమతుల రూపంలో, ఈ పెట్టుబడులను జపాన్ పెంచింది. 1937 నాటికి జపాన్ తన అవసరాలు, స్వలాభాలతో, మంచూకో ఆర్థిక, కీలక, అవసరాలను సంయమనం చేసింది. జపాన్‌కు మంచూకో, ముడి సరకులను, ఆహార పదార్థాలను, రక్షిత విపణులను సరఫరా చేసింది. ఆ విధంగా, పెరుగుతున్న జపాన్ పారిశ్రామిక సమాజపు అవసరాలను మంచూకో తీర్చింది. జపాన్‌కు అది వలసగా ఉపయోగపడింది.




GROWTH OF JAPAN'S EMPIRE

BRAOU

## 26.10 మంచూరియాపై జపాన్ దాడి పరిణామాలు

మంచూరియాపై దాడి, మంచూకో ప్రభుత్వ స్థాపన. అనేక పరిణామాలకు దారి తీసింది.

1. జపాన్ అంతరంగిక రాజకీయాలలో, రాజకీయ పార్టీలు తమ ప్రాధాన్యతను కోల్పోయాయి. రాజకీయాలలో సైనికాధికారుల ఆధిపత్యం పెరిగింది. జపాన్ భవిష్యత్ నిర్దేశకులు సైనికాధికారుల య్యారు. ఈ పరిణామం, చివరకు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

2. మంచూరియాలో సులభంగా సాధించిన విజయంవల్ల, జపాన్ ఆత్మ విశ్వాసం పెరిగింది. కనుక చైనాలో, ఇతర ప్రదేశాలలో మరిన్ని సాహసకృత్యాల నారంభించింది.

3. మంచూరియా నుండి లభ్యమైన ఆర్థిక వనరులు, జపాన్, ఆర్థిక, సైనిక శక్తిని పెంచాయి.

4. నానాజాతి సమితి అవలంభిస్తున్న "ఉమ్మడి భద్రత విధానం" విచ్ఛిన్నం కావటానికి దారితీసింది. చివరకు, నానాజాతి సమితే అంతరించిపోయింది.

5. దూరప్రాచ్య పరిస్థితులను తీవ్రంగా మార్చింది.

6. రష్యా, అమెరికా, బ్రిటన్‌లకు హెచ్చరికగా పనిచేసింది. రష్యా, వెలుపలి మంగోలియాలో

# భాగం 27 : రెండో ప్రపంచయుద్ధం కాలంలో జపాన్

విషయక్రమం


27.0 లక్ష్యాలు
27.1 పరిచయం
27.2 చైనాలో జపాన్ దురాక్రమణ
27.3 జపాన్ మన్రో సిద్ధాంతం
27.4 చైనా జపాన్ పోరాటం
27.5 రోమ్-బెర్లిన్-టోక్యో కూటమి
27.6 ఇండో-చైనా ఆగ్నేయాసియాలలో జపాన్ దురాక్రమణ
27.7 పెరల్ హార్బర్‌పై బాంబులదాడి
27.8 యుద్ధంలో జపాన్ విజయాలు-మలయా, సింగపూర్-బర్మాల పతనం
27.9 హిరోషిమా నాగసాకిలపై అణుబాంబుల ప్రయోగం-జపాన్ లొంగుబాటు
27.10 జపాన్‌పై యుద్ధ ఫలితాలు
27.11 జపాన్ ఓటమికి కారణాలు
27.12 సంగ్రహంగా
27.13 పరీక్ష-నమూనా ప్రశ్నలు
27.14 ఉపయుక్త గ్రంథాలు


## 27.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. జపాన్ మన్రో సిద్ధాంతాను విశదీకరించగలాలి.
2. జపాన్ రెండవ ప్రపంచయుద్ధంలో ప్రవేశించటానికి దారితీసిన పరిస్థితులను వివరించగలాలి.
3. రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ సాధించిన విజయాలు వర్ణించగలాలి.
4. జపాన్‌పై యుద్ధ ప్రభావాలను విశ్లేషించగలాలి.
5. ఈ యుద్ధంలో జపాన్ ఓటమికి గల కారణాలను విశదీకరించగలాలి.

BRAOU

## 27.1 పరిచయం

జపాన్ చైనాపై జరిపిన దురాక్రమణ, రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ ప్రవేశానికి దారితీసింది. ఆరంభంలో ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, చివరిలో మిత్రరాజ్యాల చేతుల్లో ఓడిపోయింది. జపాన్‌ను లొంగదీయడానికి అణుబాంబులను ఉపయోగించారు. ఈ పాఠంలో ఈ వివరాలన్నిటితో బాటు రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ నిర్వహించిన పాత్రను చర్చించారు.

## 27.2 చైనాలో జపాన్ దురాక్రమణ

మంచూరియాను జయించిన తరువాత కూడా, జపాన్ సంతృప్తి చెందలేదు. చైనాలోకి తన భూభాగాలను విస్తరించాలని అనుకొంది. జపాన్-మంచూకో-ఉత్తర చైనాలను కలిపి, ఒక ఆర్థిక సముదాయాన్ని సృష్టించాలని, తలంచింది.

1922, మార్చిలో జేహోల్ జయింపబడి, మంచూకూ రాజ్యంతో కలుపబడింది. ఆ తరువాత,

లోతట్టు మంగోలియాపైకి, జపాన్ తన దృష్టిని సారించింది. లోతట్టు మంగోలియా రాష్ట్రాలైన ఛాహర్, సూయువాన్, నింగ్సియాలపై దాడి చేసింది. ఛాహర్‌ను సులభంగా ఆక్రమించింది. చైనా ప్రభుత్వం జపాన్‌కు కొన్ని రాయితీలను ఇవ్వకతప్పలేదు. లోతట్టు మంగోలియా ప్రత్యేక అస్తిత్వం, జపాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడేటట్లు చేయబడింది.

వెలుపలి మంగోలియాలో కూడా జపాన్, తన ఆధిపత్యాన్ని చెలాయించాలని ప్రయత్నించేసింది. అయితే, రష్యా సహాయంతో వెలుపలి మంగోలియా దీని వ్యతిరేకించింది. అప్పుడు క్వాన్‌టుంగ్ సైన్యం, ఉత్తర చైనాలోని హోపేపై దాడి చేసింది. 1933, మే 31న 'టంగ్‌కు' ఒప్పందం జరిగింది. జపాన్ అన్యాయమైన కోరికలన్నింటికీ, చైనా అంగీకరించక తప్పలేదు.

## 27.3 జపాన్ మన్రో సిద్ధాంతం

దాంతో, జపాన్ మంచూకోతో తృప్తి చెందలేదని స్పష్టమైంది. ఉత్తర చైనాను కూడా ఆక్రమించటం, దాని అభిమతమని తెలిసింది. కాగా, పశ్చిమ రాజ్యాలవారు చైనాకు పెద్ద ఎత్తున సహాయంచేయటాన్ని, జపాన్ నిరసించింది. కర్టిస్-రైట్ విదేశీ కంపెనీ, చైనాలో విమాన ఉత్పత్తుల కర్మాగారాన్ని స్థాపించింది. అమెరికా, చైనాకు యుద్ధ విమానాలను అమ్మింది. చైనాలో విమాన పైలట్‌ల శిక్షణను, రిటైరైన అమెరికన్ ఆఫీసర్ పర్యవేక్షిస్తున్నాడు. నాన్‌కింగ్‌లో ప్రభుత్వానికి, జర్మనీకి చెందిన ఒక జనరల్ ప్రధాన సైనిక సలహాదారుడైనాడు.

జపాన్‌కిదంతా నచ్చలేదు. తూర్పు ఆసియాలో తన ఆధిపత్యాన్ని స్పష్టంచేయాలనుకుంది. కనుక. 1934, జనవరి నెలలో, అప్పటి జపాన్ విదేశాంగ మంత్రి హిరోటోకోకి ఒక ప్రకటనను చేసాడు. దీని ప్రకారం, తూర్పు ఆసియాలో శాంతి సంరక్షణా భాధ్యతను పూర్తిగా జపాన్ భరిస్తుంది. 1934, ఏప్రియల్ 15 వ తేదీన, ఈ ప్రకటనలోని సారాంశాన్ని "అమౌ ప్రకటన" నొక్కి చెప్పింది. అమౌ ఐజీ, జపాన్ విదేశాంగ శాఖలో ఒక అధికారి. అతని ప్రకటనను "జపాన్ మన్రో సిద్ధాంతం" అని వ్యవహరిస్తారు. ఎందుకంటే, తూర్పు ఆసియాకుసంబంధించే, ఈ ప్రకటన విశిష్టత అలాంటిది. జపాన్‌కు, చైనాలో ప్రత్యేక స్థానముందని, తూర్పు ఆసియాలో జపాన్‌కు ప్రత్యేక భాధ్యతలున్నాయని, ఈ ప్రకటన స్పష్టంచేసింది. కనుక, ఆ ప్రాంతంలో శాంతి పరిరక్షణ జపాన్ కర్తవ్యం. ఆప్రాంతంలో శాంతి భద్రతలను భగ్నంచేసే ఎలాంటి చర్యను, ఏదేశం జరిపినా, దాన్ని జపాన్ వ్యతిరేకిస్తుంది; ప్రతిఘటిస్తుంది. అంతేకాదు; చైనాకు ఆర్థిక, సైనిక, సాంకేతిక సహాయాలను, ఏరూపంలోను, విదేశాలవారు చేయరాదని జపాన్ హెచ్చరించింది.

విదేశాల నుండి అమౌ ప్రకటన పట్ల తీవ్ర నరసన వ్యక్తమయింది. కనుక, విదేశాంగ మంత్రి, హిరోటోకోకి రెండవ ప్రకటనను విడుదల చేసాడు. దీనిలో, అమౌ ప్రకటనలోని తీక్షణత తగ్గించబడింది. ఏమైనా, తూర్పు ఆసియాలో శాంతి భద్రతలను రక్షించవలసిన భాధ్యత తనదేనని, జపాన్ ఇంకా చెప్తూనే ఉంది.

## 27.4 చైనా-జపాన్ పోరాటం

1935 లో, ప్రఖ్యాతి చెందిన చైనా గోడనుదాటి ముందుకు వెళ్ళాలని, క్వాంగ్‌టుంగ్ సైన్యం ప్రయత్నించింది. జూన్ నాటికి, లోతట్టు మంగోలియా రాష్ట్రంలో ఛాహర్ నుండి, చైనా తన సైన్యం యావత్తును ఉపసంహరించుకోనేటట్లుగా, చైనాను జపాన్ ఒప్పించింది. ఆ రాష్ట్రంలో కొమింటాంగ్ ఎలాంటి సైనిక చర్యలు తీసుకోరాదు. జూలైలో రెండుదేశాలమధ్య "హో ఉమేజు" ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం, హోపీలో జపాన్ ఆధిపత్యం పూర్తిగా నెలకొన్నది. చైనాలోని నాన్‌కింగ్ ప్రభుత్వాధికారం అక్కడ నామమాత్రావశిష్టమైది.

1935 చివరి నాటికి, ఉత్తర చైనాలోని జపాన్ సైన్యం. ఉత్తర చైనాలో స్వతంత్ర్యపాల



BRAOU

ఫలితంగా, జపాన్ తాను ఒంటరి అయినట్లు బాధపడసాగింది. రాజకీయ మిత్రులకోసం వెదకసాగింది. యిది ఇలా ఉండగా, 1936వ సంవత్సరంలో నాజీ జర్మనీతో, కోమిన్‌టర్న్ (Comintern) వ్యతిరేక ఒప్పందాన్ని చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, కమ్యూనిజాన్ని అణచివేయడానికి రెండు దేశాలవారు అంగీకరించారు. 1937 నవంబర్‌లో, ఇటలీకూడా ఈ ఒప్పందంపై సంతకం చేసింది. దాంతో, కొమిన్‌టర్న్ (కమ్యూనిస్ట్ ఇంటర్‌నేషనల్) కార్యకలాపాలకు వ్యతిరేకంగా, మూడు రాజ్యాల ఒప్పందం జరిగినట్లయింది. కోమిన్‌టర్న్ వ్యతిరేక ఒప్పందమే. రోమ్-బెర్లిన్-టోక్యో కూటమికి దారితీసింది.

కోమినటర్న్ వ్యతిరేక ఒప్పందాన్ని, ప్రపంచంలో కొందరు స్వాగతించారు. మరి కొందరు వ్యతిరేకించారు. 1940 సెప్టెంబర్ 7వ తేదీన, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలు ఒక ఒప్పందాన్ని చేసుకున్నాయి. దీనితో, రోమ్-బెర్లిన్-టోక్యో కూటమి ఏర్పడింది. ఒప్పందంలో ఈ క్రింది అంశాలున్నాయి.

1) నూతన ఐరోపాలోనూ, తన వ్యవస్థా నిర్మాణంలో, జర్మనీ, ఇటలీల నాయకత్వాన్ని జపాన్ గుర్తించవలె.

2) తూర్పు ఆసియాలో నూతన వ్యవస్థా నిర్మాణంలో, జపాన్ నాయకత్వాన్ని జర్మనీ, ఇటలీలు గౌరవించవలె.

3) జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలలో దేనినైనా, ఐరోపా, చైనా యుద్ధాలతో అప్పుడు సంబంధం లేని మరో దేశం ఏదైనా దాడి చేస్తే, ఆ మూడు దేశాల వారు రాజకీయా, ఆర్థిక సైనిక రంగాలలో పరస్పర సహాయం చేసుకోటానికి అంగీకరించాయి.

4) ఈ ఒప్పందం పది సంవత్సరాలు అమలులో ఉంటుంది.

అమెరికా ఈ ఒప్పందాన్ని గర్హించింది. అయినప్పటికీ, జపాన్ నూతనశక్తిని పొందింది. క్రొత్తమిత్రులను సంపాదించిందే.

---

## II. మీ అవగాహన పరీక్షించుకోండి

---

1. జపాన్ మన్రో సిద్ధాంతాల లక్ష్యమేది?
2. కోమింటర్న్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన త్రైపాక్షిక కూటమి సభ్యరాజ్యాలెవ్వి?

---

## 27.6 ఇండో-చైనా, ఆగ్నేయాసియాలలో జపాన్ దురాక్రమణ

1939వ సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధమారంభమైంది. ఐరోపా యుద్ధంలో తాను జోక్యం చేసుకోనని జపాన్ ప్రకటించింది. తటస్థ దేశమయిన అమెరికా, ఐరోపా దేశాల వారికి డబ్బిచ్చి వస్తువులను తీసుకొని పోయే పద్ధతిపై సహాయాన్ని అందించసాగింది. 1940 జూన్‌లో, హాలెండ్, బెల్జియం, ఫ్రాన్‌లు లొంగిపోయాయి. "బ్రిటన్‌యుద్ధం" ఆరంభమైంది. ఈ స్థితిని జపాన్ అవకాశంగా ఉపయోగించింది.

ఆసియాలో, ఫ్రాన్స్, డచ్చి, నెదర్‌లాండ్స్‌లకు వాణిజ్య, వలసలున్నాయి. స్వలాభాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇండో-చైనా, ఇండోనేషియాలలో వీరికి వలసలు విస్తారంగా ఉన్నాయి. అయినాకూడా, ఫ్రాన్స్‌లో ఏర్పడ్డ క్రొత్త విచీ ప్రభుత్వం, ఉత్తర ఇండో చైనాలో, జపాన్, సైనికదళాలను నిలుపుకోటానికి అనుమతించింది. 1940, సెప్టెంబర్ చివరకు, జపనీయులు ఇండో-చైనాను ఆక్రమించారు. థాయ్‌లాండ్, ఇండో-చైనాల మధ్య జరుగుతున్న యుద్ధంలో, జపాన్ కలుగజేసుకుంది. ఆ రెండు దేశాలపైన ఒక సంధిని బలవంతంగా రుద్దింది. ఒప్పందం ప్రకారం, జపాన్ స్వలాభాపేక్షలకు భంగం కలుగజేసే ఎలాంటి ఒప్పందాన్ని, ఇండో-చైనా, థాయ్‌లాండ్‌లు మరేదేశంతోనూ చేసుకోరాదు. ఇంతలో, హాలెండ్, ఫ్రాన్స్‌లుకూడా, జర్మనీకి లొంగిపోయాయి. ఫ్రాన్స్‌లో ఏర్పడ్డ "విచీ" ప్రభుత్వం,

B R A O U

జపాన్‌తో ఒక అవమానకరమైన సంధికి అంగీకరించేటట్లుగా, ఆ ప్రభుత్వాన్ని జపాన్ ఒత్తిడి చేసింది. ఇండో-చైనాలోకి హెచ్చు సంఖ్యలో సైనిక దళాలను పంపే హక్కును కూడా జపాన్ పొందింది.

తూర్పు ఇండీస్‌లోని డచ్చివారు నుండి, ఎక్కువ శాతంలో చమురు, రబ్బర్ తగరాలను జపాన్ కోరింది. కాని, డచ్చి దేశం ఈ కోరికను పెడచెవిన పెట్టింది. జపాన్ బలప్రయోగానికి పూనుకుంది. తూర్పు ఇండీస్‌పై దాడిచేసింది. ఆ విధంగా ఆగ్నేయ ఆసియాలోని చాలాభాగం, జపాన్ ఆధీనంలో కొంతకాలముంది.

అయితే, ఆగ్నేయ ఆసియాలో జపాన్ విస్తరణ అమెరికాకు రుచించలేదు. జపాన్, అమెరికాల మధ్య, చైనా-జపాన్ యుద్ధం మూలంగా, అప్పటికే సంబంధాలు క్షీణించి ఉన్నాయి. అమెరికా వలస విధానం కూడా, ఆ రెండు దేశాల మధ్య మనస్పర్థలు పెరగటానికి ఒక కారణం.

యుద్ధశాఖ పద్దులను 1939వ సంవత్సరానికి, అతి పెద్ద మొత్తంలో, అమెరికా సెనేట్ ఆమోదించింది. శాంతి కాలంలో అంత పెద్ద పద్దు అమెరికాకు ఎన్నడూ లేదు. జపాన్‌తో, 1911 వ సంవత్సరంలో చేసుకొన్న వాణిజ్య నౌకాయాన సంధిని, జూలై 26న, అమెరికా త్రోసివేసింది. తూర్పు ఆసియాలో తన హక్కుల నుల్లంఘించరాదని అమెరికా, టోక్యోకు చేసిన హెచ్చరిక అది. అంతేకాదు, చైనాలో స్వేచ్ఛా వ్యాపార విధానానికి జపాన్ కట్టుబడి ఉండాలని కూడా, అమెరికా పట్టుబట్టింది. రెండు దేశాల మధ్య అనేక సమావేశాలు, చర్చలు జరిగాయి. అయితే, ఆగ్నేయాసియాలోని సమస్యలపై వారు ఒక ఒప్పందానికి రాలేకపోయారు. 1940, జూలైలో, అనేక ముఖ్య వస్తువులను జపాన్‌కు ఎగుమతి నియమంపై, అమెరికా ఆంక్షలు విధించింది. ఈ వస్తువులను, ముందుగా, ప్రభుత్వ ఆమోదం పొందిగాని, జపాన్‌కు అమ్మే వీలులేదు. 1941, జూలైలో, అమెరికాలో, జపాన్‌కు గల ఆస్తులు స్వాధీనం చేసుకోబడ్డాయి. జపాన్ ప్రజలలో ఇందుకు వ్యతిరేకంగా అశాంతి, అసంతృప్తి పెరిగింది. వారు అమెరికా పట్ల దృఢవిధానాన్ని అనుసరించమని ప్రభుత్వాన్ని కోరారు.

1941, ఆగస్టు 6న, జపాన్, అమెరికాకు ఒక ప్రతిపాదన చేసింది. అందులో తాను ఇండో-చైనాను దాటి ముందుకు వెళ్ళనని, చైనాతో యుద్ధం ముగిశాక ఇండో-చైనా నుండి కూడా వైదొలుగుతానని జపాన్ వాగ్దానం చేసింది. ఫిలిప్పీన్స్ రక్షణకు కూడా హామీనిచ్చింది. ఇందుకు ప్రతిఫలంగా, దూరప్రాచ్యంలో అమెరికా యుద్ధ ఏర్పాట్లను నిలుపుచేయాలి. ఎగుమతి, దిగుమతులపై ఆంక్షలను తొలగించాలి. ఇండో-చైనాలో జపాన్ స్థానాన్ని అమెరికా గుర్తించాలి. అంతేకాదు. చైనా యుద్ధాన్ని అంతం చేయాలని, చాంగ్-కై-షేక్‌పై, అమెరికా త్రోసివేసింది. 1941, సెప్టెంబర్ 6వ తేదీన, మరో సమావేశం జరిగింది. అమెరికా నుండి తాటస్థ్యాన్ని, దురాక్రమణ వ్యతిరేక ఒప్పందాన్ని పొందాలని, జపాన్ మరో ప్రయత్నం చేసింది. అయితే, అమెరికా దృఢంగా నిలబడింది. 1941, అక్టోబర్‌లో పసిఫిక్ మహాసముద్రంలో, పూర్తి యుద్ధానికి జనరల్ టోజో సర్వసన్నాహాలు చేయసాగాడు.

ఈలోగా, జపాన్‌లో సైనికవాదం మరింత పెరిగింది. రెండో చైనా- జపాన్ యుద్ధం దీనికి ప్రోత్సాహమిచ్చింది. జపాన్‌లో సైనిక నియంతృత్వానికి యిది దారితీసింది. యుద్ధాన్ని భగవత్ సృష్టిగా, సృష్టికే మాతగా, జపాన్‌లోని ఫాసిస్ట్ సంస్థలు వర్ణించాయి. అంచేత, యుద్ధాన్ని ప్రోత్సహించాలే కాని, ఖండించరాదు.

"ఆసియా ఆసియావాసులకే", "క్రొత్త విధానం" లాంటి నినాదాలు ఆరంభమయ్యాయి. జపాన్ సామ్రాజ్యతత్వానికి ఇవన్నీ నిదర్శనాలు, అమెరికాతో చర్చలను ఆపివేసి, తొందరగా యుద్ధాన్ని ఆరంభించమని, ప్రధానమంత్రిని కోనోను, సైనికాధికారులు కోరారు. అయితే, జపాన్‌ను యుద్ధంలోకి దించటం, కోనోకు ఇష్టంలేదు. 1941, అక్టోబర్ 16వ తేదిన, అతను రాజీనామా చేశాడు. అక్టోబర్ 18వ తేదిన, జనరల్ టోజో ప్రధానమంత్రి అయినాడు. జపాన్ చరిత్రలో నూతన అధ్యాయం ఆరంభమయింది.

BRAOU

## 27.7 పెరల్ హార్బర్‌పై బాంబుల దాడి

1941, డిశంబర్ 1వ తేదీన, ఒక సమావేశంలో అమెరికాతో యుద్ధానికి దిగాలన్న నిర్ణయం జరిగింది. అమెరికాకు కూడా, జపాన్‌తో యుద్ధం తప్పదని తెలుసు. అయితే, ఆగ్నేయాసియాలోని డచ్చి, బ్రిటిష్ ప్రాంతాలపై జపాన్ దాడి చేస్తుందని అమెరికా వూహించింది. అమెరికాపైనే దాడి చేస్తుందని అది ఊహించలేదు. అంతక్రితం ఆరంభమైన చర్చలు, 1941, డిశంబర్ 7వ తేదీన, విఫలమయ్యాయి. ఆరోజే, 150 జపాన్ యుద్ధ విమానాలు పెరల్ హార్బర్‌లోని అమెరికా పసిఫిక్ నౌకాదళాలపై దాడి జరిపాయి. నౌకలను ధ్వంసం చేసాయి. హవాయ్ ద్వీపాలలోని అమెరికా విమానాలు కూడా ధ్వంసం చేయబడ్డాయి. మొత్తంమీద పసిఫిక్ మహాసముద్రంలోని అమెరికా నౌకాదళం స్తంభించిపోయింది. అమెరికా, జపాన్ మధ్య యుద్ధం అలా ప్రారంభమయింది.

## 27.8 యుద్ధంలో జపాన్ విజయాలు - మలయా, సింగపూర్, బర్మాల పతనం

ఆ మరుసటి రోజు, ఇంగ్లాండ్, నెదర్‌లాండ్స్, చైనాలు జపాన్‌పై యుద్ధాన్ని ప్రకటించాయి. 1941, డిశంబర్ 25న, జపాన్, హాంగ్‌కాంగ్‌ను జయించింది. అక్కడి నుండి జపాన్ విజయ పరంపరలను సాధించింది. మనీలా, మలయా సింగపూర్‌లు, డచ్చి, ఇండీస్‌లు, బాటన్, కర్రేజిడార్, బర్మాలను, వరుసగా, 1942 జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రియల్, జూన్, జూలై నెలలలో జయించింది. దాంతో, జపాన్ ఆగ్నేయాసియా విజయం పూర్తయింది. అక్కడి నుండి దక్షిణదిశగా, ఆస్ట్రేలియావైపు, తూర్పుదిశగా హవాయ్ ద్వీపాలవైపు, జపాన్ సైన్యాలు సాగాయి. అయితే, జపాన్ సైనిక పురోగమనాన్ని న్యూగినియా వద్ద, ఆస్ట్రేలియా, అమెరికా దళాలు నిలిపివేశాయి. 1942, జూన్ 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగిన మిడ్‌వే యుద్ధంలో, అమెరికా సైన్యం జపాన్‌ను ఓడించింది. అక్కడినుండి క్రమక్రమంగా అమెరికాది పైచేయి అయింది. తిరుగుదాడిని ప్రారంభించింది. ఆగస్టులో, సోలమన్ ద్వీపాలలోని, గ్వాడల్ కాలువను, అమెరికా ఆక్రమించింది. నైఋతి పసిఫిక్ నుండి, జపాన్ వెనుకకు నెట్టివేయబడింది. జపాన్‌పై యుద్ధాన్ని కొనసాగించటానికి, ఆస్ట్రేలియాలో ముఖ్యస్థావరాన్ని ఏర్పాటు చేసారు. జనరల్ మెకార్థర్ దీనికి అధిపతి, మిత్రరాజ్యాలైన అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు ఒకదాని తరువాత ఒకటి, జపాన్ స్థావరాలను వశపరుచుకున్నాయి. చైనా సహాయ, సహకారాలను పూర్తిగా పొందే నిమిత్తం చైనాలో తమకు గల హక్కులను, ప్రత్యేక వసతులను, ఒక సంధి ద్వారా, అమెరికా, ఇంగ్లాండ్‌లు 1943, జనవరిలో వదులుకున్నారు. 1944, జూన్‌లో, ఫిలిప్పైన్స్ దగ్గర జరిగిన నౌకాయుద్ధాలలో జపాన్ ఓడింపబడింది. చివరకు, మిత్రరాజ్యాలవారు "లెవ్‌టే" ద్వీపంలోనికి ప్రవేశించారు. రెండవ ప్రపంచయుద్ధంలో అతి తీవ్రమైన నౌకాయుద్ధం ఇక్కడ జరిగింది. ఈ యుద్ధంలో జపాన్ ఓడింపబడింది. అమెరికా వైమానిక దళాధిపత్యం ఇందుకు కారణం.

BRAOU

## 27.9 హిరోషిమా, నాగసాకీలపై అణుబాంబుల ప్రయోగం - జపాన్ లొంగుబాటు

మిత్రరాజ్యాల వారు, ఇక ఇప్పుడు, జపాన్‌పైనే దాడినారంభించారు. 1943, మార్చిలో టోక్యోపైనే, బాంబులను వర్షించారు. నగరం చాలా వరకు నాశనమైంది. ఎగువబర్మా, మణిపూర్‌ల నుండి కూడా, జపాన్ వైదొలగక తప్పలేదు. బ్రిటన్ తిరిగి వాటిని స్వాధీనం చేసుకుంది. చైనాకు తిరిగి సహాయం చేయుటమారంభించింది.

ఈలోగా, 1942, ఫిబ్రవరి నెలలో, మిత్రరాజ్యాలవారు యాల్టా సమావేశాన్ని జరిపారు. జపాన్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో చేరటానికి రష్యా అంగీకరించింది. అందుకు ప్రతిఫలంగా, 1905 కు పూర్వం, కొరియా, మంచూరియాలలో రష్యా అనుభవించిన సదుపాయాలన్నింటిని ఇస్తామని, మిత్రరాజ్యాలవారు

వాగ్దానం చేసారు. ఆ తరువాత యుద్ధాన్ని ప్రకటించకుండానే, రష్యా మంచూరియాపై దాడి చేసింది. స్వతంత్ర మంచూకో అస్తిత్వం అంతర్ధానమైంది. ఐరోపాలో జర్మనీ కూడా ఓడించబడింది. హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. జర్మనీ లొంగిపోయింది. రెండవ ప్రపంచయుద్ధంలో అక్షరాజ్యాల తరపున, జపాన్ మాత్రమే ఒంటరిగా మిగిలింది.

ఇదిలా ఉండగా, జపాన్ ఆర్థికస్థితి అప్పటికే అధ్వాన్నమైంది. జపాన్‌కు ఎగుమతులు, దిగుమతులు లేకుండ, అమెరికా గట్టి నిఘానుంచింది. చమురు, బొగ్గు, ముడి ఇనుము, బాక్సైట్ మొదలైన అనేక పదార్థాలకు, జపాన్ దిగుమతుల పైనే ఆధారపడి ఉంది. దిగుమతులు పూర్తిగా ఆగిపోయాయి. 1944 తరువాత, పారిశ్రామిక ఉత్పత్తి జపాన్‌లో పడిపోయింది. ఒక శాంతి ఉద్యమం ఆరంభమైంది. ఈ ఉద్యమంలో కోనో, వకాత్సుకి, హిరానుమ, ఒకాడాలు ప్రధాన పాత్ర వహించారు. 1944, జూలై 18వ తేదిన, టోజో అధికార భ్రష్టుడైనాడు. కోయిసో కునియాకి అతని వారసుడయ్యాడు. ఆ తరువాత, 1945, ఏప్రియల్ 7వ తేదిన, అడ్మిరల్ సుజికి కాంతోరో, క్రొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసాడు. శాంతి స్థాపనకు అతను ప్రయత్నాలు ప్రారంభించాడు. సోవియట్ రష్యాను మధ్యవర్తిత్వాన్ని జరుపమని అడగటానికి, ఉన్నత యుద్ధ నిర్వాహక సంఘం నిర్ణయించింది. అయితే, రష్యా మధ్యవర్తిత్వం చేయటానికంగీకరించలేదు. జూలై 26వ తేదిన, అమెరికా, బ్రిటన్, చైనాలు పోట్స్‌డామ్ ప్రకటనను జారీచేశాయి. దీని ప్రకారం, జపాన్ బేషరతుగా మిత్రరాజ్యాలకు లొంగిపోవాలి. లేదా, సర్వనాశనానికే సిద్ధపడాలి. ఈ ప్రకటనకు ప్రత్యుత్తరమివ్వటంలో, జపాన్ కొద్ది జాప్యం చేసింది. ఫలితంగా, 1945 ఆగస్ట్ 6వ తేదిన, హిరోషిమా నగరంపై అమెరికా మొదటి అణు బాంబును ప్రయోగించింది. ఆ నగరం నిమిషంలో సర్వనాశనమయింది. రష్యా కూడా, ఈ దశలో జపాన్‌పై యుద్ధాన్ని ప్రకటించి, మంచూరియాపై దాడి చేసింది. 1945 వ తేదిన, నాగసాకి నగరంపై అమెరికా రెండవ అణుబాంబును ప్రయోగించింది. ఆగస్ట్ 9వ తేదిన ఒక షరతుతో, జపాన్ పోట్స్‌డామ్ ప్రకటన నంగీకరించింది. అయితే ఎలాంటి షరతులు లేకుండా అంగీకరించాలని అమెరికా పట్టుబట్టింది. 1945, ఆగస్ట్ 1945వ తేదిన, జపాన్ బేషరతుగా లొంగిపోవటానికి కంగీకరించింది. ఈ నిర్ణయం సైన్యానికిష్టంలేదు. అమెరికన్‌లు, జనరల్ మెకార్థర్ నాయకత్వంలో, జపాన్‌లోకి ప్రవేశించారు. 1945, సెప్టెంబర్ 5వ తేదిన, టోక్యో అఖాతంలో, మిస్సోరి అనే అమెరికా యుద్ధ నౌకపై, జపాన్ లొంగుబాటు ఉత్సవం లాంఛనంగా జరిగింది.

## 27.10 జపాన్‌పై యుద్ధ ఫలితాలు

1. జపాన్ దాదాపు శ్మశాన భూమి అయింది. దేశ పునర్నిర్మాణ కార్యక్రమం, పెద్ద సవాలయింది. దాని కోరికలు, కలలు, కల్లలయ్యాయి.
2. ప్రపంచంలో సామ్రాజ్యవాద సౌధాలు కూలిపోయాయి. హిందూదేశం, సిలోన్ బర్మా, ఇండో-చైనా, ఇండోనేషియాలు, విదేశీ బానిసత్వము నుండి విముక్తి కావడానికి, ఒక విధంగా ఈ యుద్ధం దోహదం చేసింది. జపాన్ సామ్రాజ్యమే కూలిపోయింది. చైనా-జపాన్ యుద్ధ పూర్వపు సరిహద్దులు, జపాన్‌కు మిగిలాయి.
3. జనరల్ మెకార్థర్ జపాన్‌ను ఆక్రమించాడు. జపాన్‌లో నియంతృత్వం అంతమయినట్లు కూడా ప్రకటిచాడు. జపాన్‌లో రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెడుతున్నట్లు కూడా ప్రకటించాడు.
4. ఫార్మోజా తిరిగి చైనాకు ఇవ్వబడింది. కొరియా విభజింపబడింది. ఉత్తర కొరియా సోవియట్ రష్యా ఆధీనంలోకి, దక్షిణకొరియా అమెరికా ఆధీనంలోకి వచ్చాయి.

## 27.11 జపాన్ ఓటమికి కారణాలు

1. సైనికాధికారులు, పాలనాధికారులు, ఒకటై, జపాన్‌లో పార్టీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి,

సర్వాధికారాలను హస్తగతం చేసుకున్నారు.

2. జనరల్ టోజో అంతులేని అకాంక్ష కలవాడు. అతను ప్రధానమంత్రి అయ్యాక, జపాన్ వినాశకర మార్గంలో తీసుకువెళ్లాడు.

3. ఐరోపాలో, బ్రిటన్‌కు వ్యతిరేకంగా జర్మనీ గెలుస్తుందని జపాన్ గట్టిగా విశ్వసించింది. ఆ అంచనా తప్పింది.

4. అమెరికా పోరాటశక్తిని, దీక్షాదక్షతను కూడా, జపాన్ తప్పుగా అంచనా వేసింది. జపాన్ ఓటమికి, అంతులేని అకాంక్ష కూడా ఒక ప్రధాన కారణం.

5. మొదటి దశలో విజయాల తరువాత, జపాన్‌లో సైనికాధికారులకు తలబిరుసుతనం పెరిగింది. ఆర్థిక, పారిశ్రామిక, మానవ శక్తులు అధికంగా ఉన్నవారికే అంతిమ విజయం లభ్యమవుతుందన్న సత్యాన్ని, వారు విస్మరించారు. మిత్రరాజ్యాల వారికి ముఖ్యంగా అమెరికాకు - అంతులేని వనరులున్నాయి. వైజ్ఞానికంగా సాంకేతికంగా, సైనికపరంగా, అమెరికా అతి శక్తివంతమైన దేశం.

6. అణుబాంబు ఉత్పత్తి, అమెరికా దాన్ని జపాన్‌పై ప్రయోగించటం కూడా, జపాన్ ఓటమి కొక ప్రధాన కారణం.

7. కనీసం చివరి దశలో నయినా, సోవియట్ రష్యా యుద్ధంలో చేరటం కూడా, జపాన్ ఓటమికి మరొక కారణం.

8. జపాన్‌లో యుద్ధ నిర్వహణకు చెందిన అనేక శాఖల మధ్య సయోధ్య సహకారం, సద్భావాలు లేవు. యుద్ధకాలంలో, సైన్యానికి, నౌకాదళానికి మధ్యస్పర్థ, బహిరంగంగానే ఉండేది.

పై కారణాలన్నీ కలిసి, రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ పతనానికి కారణభూతమయ్యాయి.

**I. మీ అవగాహన పరీక్షించుకోండి.**

II. 1. జపాన్ అమెరికాల మధ్య జరిగిన యుద్ధానికి ఏ సంఘటన ముఖ్య కారణమైంది?

2. జపాన్‌లో అణుబాంబుదాడులకు గురియైన పట్టణాలెవ్వి?

## 27.12 సంగ్రహంగా

1. 1934 జపాన్, ఇతర దేశాలు చైనాతో దూరంగా ఉండాలని కోరింది, అమలు పరిచే విధానాన్ని జపాన్ మన్రో సిద్ధాంతాలుగా పిలువబడ్డాయి.
2. 1937 చైనా, జపాన్‌ల మధ్య యుద్ధం చెలరేగింది - ఆ తర్వాత ఇదే రెండవ ప్రపంచయుద్ధంలో భాగమైంది.
3. 1937 జపాన్, జర్మనీ, ఇటలీలు ఒక కూటమిని ఏర్పరుచుకొన్నాయి. 1941లో పెర్ల్‌హార్బర్‌పై జపాన్ దాడి చేయడంతో, అమెరికా జపాన్‌పై యుద్ధాన్ని ప్రకటించింది.
4. యుద్ధారంభంలో జపాన్ అనేక విజయాలను సాధించి, మొత్తం ఆగ్నేయాసియాలో ప్రాభల్యం సాధించింది. హాంకాంగ్, ఫిలిప్పైన్స్, మలయా, సింగపూర్‌లు దాని ఆధీనంలోకి వచ్చాయి. ఈ విధంగా మొత్తం ఆగ్నేయాసియాపై జపాన్ ఆధిక్యతను సంపాదించింది.
5. జపాన్‌ను లొంగదీయటానికై 1945లో రెండు అణుబాంబులను వేయడం జరిగింది.
6. జపాన్ యుద్ధంలో పొందిన అంతిమ ఓటమి, భయంకరమైన పరిణామాలకు అంతలేని నష్టాలకు దారితీసింది.
7. అణుబాంబుల ఉపయోగం, జపాన్ దురాక్రమణ, దుస్సాహసాలు మరియు ఇతర కారణాలు జపాన్ ఓటమికి దోహదం చేశాయి.

BRAOU

## 27.13 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు

I. 1. జపాన్ లక్ష్యం, చైనాను ఇతరదేశాలనుండి ఎలాంటి సహాయం లభించకుండా చేయడం.
2. ఇటలీ-జర్మనీ-జపాన్
II. జపాన్ పెరల్‌హార్బర్‌పై దాడి జరుపుట వలన, జపాన్ అమెరికాల మధ్య యుద్ధం ఆరంభమైంది.
3. హిరోషిమా, నాగసాకి

## 27.14 పరీక్ష - నమూనా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయండి?**

1. చివరి ముప్పదులలో జరిగిన చైనా-జపాన్ సంఘర్షణను, దాని ప్రభావాలను వర్ణించండి?
2. ఇండో-చైనా, ఆగ్నేయాసియాలలో జరిగిన జపాన్ దురాక్రమణా స్వభావం పరివ్యాప్తిని పరిశీలించండి?

**II. క్రింది ప్రశ్నలలో ప్రతిదానికి సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. జపాన్ 'మన్రో సిద్ధాంతాన్ని' విశదీకరించండి.
2. రోమ్-బెర్లిన్-టోక్యో అక్షరాజ్య కూటమి ఏర్పాటు మౌలిక లక్షణాలను పేర్కొనుము?
3. రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ పొందిన విజయాలెవ్వి?
4. జపాన్ లొంగిపోయేటట్లు ఎలా వత్తిడి చేయబడింది?
5. రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ ఓడిపోవడానికి గల కారణాలను విశ్లేషించండి?

## 27.15 ఉపయుక్త గ్రంథాలు


1. Allen, G.C. : *A Short Economic History of Modern Japan*
2. Arthur Tiedemann : *Modern Japan*
3. Burton, H : *Japan Since 1931*
4. Claude, A. Buss : *Asian in the Modern World*
5. Hugh Byes : *Government by Assaination*
6. John Meki : *Japanese militarism, its Course and Cure*
7. Paul H. Ciyde & Burton F. Beers : *The Far East*
8. Alfred Crafts & P. Buchanan : *A History of the Far East*
9. ఎన్. శ్రీపతినాయుడు : చైనా, జపాన్ దేశాల చరిత్ర (ఆధునికయుగం), తెలుగు అకాడమి ప్రచురణ


— కె. మల్లికార్జునరావ్

B R A O U

# ఖండం - IX యుద్ధానంతర జపాన్

ఈ ఖండంలో ఒక భాగం (28) వుంది. జపాన్ రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన తర్వాత ఆ దేశాన్ని అమెరికా సైన్యాలు ఆక్రమించడం, తదనంతరం జపాన్‌లో ఏర్పడిన పరిస్థితుల గురించి ఈ భాగంలో వివరం వుంది.

భాగం 28 : అమెరికా ఆక్రమణ – యుద్ధానంతర పునర్నిర్మాణం.

BRAOU

BRAOU

# భాగం 28 : అమెరికా ఆక్రమణ-యుద్ధానంతర పునర్నిర్మాణం

విషయక్రమం

28.0 లక్ష్యాలు
28.1 పరిచయం
28.2 భూభాగాలను కోల్పోవుట
28.3 ఆక్రమణ సమస్యలు - యంత్రాంగం (S.C.A.P.)
28.4 ఆక్రమణ లక్ష్యాలు
28.4.1 నిరాయుధీకరణ
28.4.2 ప్రజాస్వామీకరణ
28.4.3 విద్య
28.5 ఆర్థిక సంస్కరణలు
28.6 1947 కొత్తరాజ్యాంగం
28.6.1 పీఠిక
28.6.2 చక్రవర్తి
28.6.3 పార్లమెంటరీ ప్రభుత్వం
28.6.4 కార్యనిర్వాహణశాఖ
28.6.5 హక్కులబిల్లు
28.6.6 న్యాయశాఖ
28.6.7 యుద్ధపరిత్యాగం
28.6.8 స్థానిక స్వపరిపాలన
28.6.9 ఆర్థిక వ్యవస్థ
28.6.10 సవరణ
28.6.11 రాజకీయపార్టీలు
28.7 స్వాతంత్ర్య ప్రకటన
28.8 సంగ్రహంగా
28.9 మీ అవగాహన పరీక్షించుకోండి - జవాబులు
28.10 పరీక్ష - నమూనాప్రశ్నలు
28.11 ఉపయుక్త గ్రంధాలు

## 28.0 లక్ష్యాలు

ఈ పాఠం చదవడం వల్ల మీరు

1. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత అమెరికా, జపాన్‌ను ఆక్రమించిన, లక్ష్యాలను, స్వభావాన్ని వివరించగలగాలి.
2. జపాన్‌ను ఆక్రమించిన రాజ్యాల విధానాలను విశ్లేషించి వాటిని చర్చించగలగాలి.
3. 1947 జపాన్ రాజ్యాంగపు ముఖ్యలక్షణాలను వర్ణించగలగాలి.
4. 1952లో జపాన్‌లో, రాజరికపు పునరుద్ధరణకు దారితీసిన పరిస్థితులను వివరించగలగాలి?

BRAOU

## 28.1 పరిచయం

రెండో ప్రపంచయుద్ధంలో జపాన్ ఓడిపోయి, 1945లో మిత్రపక్షాల సైన్యానికి లొంగిపోయింది. పోట్స్‌డామ్ ప్రకటన, షరతులను జపాన్ అంగీకరించింది. అమెరికా సైన్యాధిపతి మెకార్థర్, మిత్రరాజ్యాల ప్రధాన సేనా నాయకుడై (S.C.A.P. Supreme Commander of the Allied Powers), జపాన్ లొంగుబాటును అంగీకరించి, ఆక్రమణ బాధ్యతను నిర్వర్తించాడు. ఆ విధంగా, జపాన్ తన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకొన్నది. ఆ దేశ పేరు ప్రతిష్టలు కూడా అంతమయ్యాయి. అమెరికా సైన్యాధిపతి 1951 వరకు జపాన్‌ను పరిపాలించాడు.

## 28.2 భూభాగాలను కోల్పోవుట

యుద్ధంలో ఓటమి జపాన్‌ను మూడో శ్రేణికి చెందిన దేశంగా దిగజార్చింది. క్యుషు, హోన్షు, షికోకు, హోక్కైడో-ఈ నాలుగు దీవులు తప్ప మేజీ పునఃస్థాపన వరకు తాను సంపాదించిన భూభాగాలన్నింటిని, జపాన్ పోగొట్టుకున్నది. కురైల్స్, దక్షిణ సఖాలిన్‌లు రష్యాకు చెందాయి. పసిఫిక్ దీవులైన-కారొలిన్స్, మార్షల్స్, మేరియానాస్-బోనిన్, ర్యూకూ దీవులు, అమెరికా ధర్మకర్తృత్వ సంఘానికి బదిలీ చేయబడ్డాయి. మంచూరియా, చైనా ప్రాపర్‌ను, జపాన్ ఖాళీచేసింది. ఫార్మోజా, పెస్కడోర్స్‌లను చైనా కిచ్చివేసింది. ఫిలిప్పైన్స్, కొరియాలు స్వతంత్ర రాజ్యాలయ్యాయి.

## 28.3 ఆక్రమణ సమస్యలు - యంత్రాంగం (S.C.A.P.)

ఆక్రమిత పాలనా యంత్రాంగం, యుద్ధఫలితంగా, తలెత్తిన క్లిష్ట సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ముఖ్యసమస్యలు:

1) యుద్ధనేరస్తులను శిక్షించడం, 2) జపాన్ సైన్యాల నిరాయుధీకరణ, 3) జపాన్ ప్రజాస్వామ్యీకరణ, 4) జపాన్ పునర్నిర్మాణం, 5) యుద్ధప్రాతిపదిక ఆర్థిక విధాన ముగింపు.


జపాన్ భవిష్యత్ విధానాన్ని రూపొందించటానికి, జపాన్ తన విధులను సరిగా నెరవేర్చేటట్లు చూడటానికి, ఒక అంతర్జాతీయ సంస్థను ఏర్పరచమని, అమెరికా సలహా ఇచ్చింది. పదమూడు రాజ్యాల ప్రతినిధుల సభ్యత్వంతో, ఒక దూరప్రాచ్య సంఘాన్ని (Far Eastern Commission) వాషింగ్టన్‌లో ఉంచడానికి, నాలుగు ముఖ్య పసిఫిక్ దేశాలతో ఒక మిత్రమండలి (Allied Council) ని టోక్యోలో నియమించే ఏర్పాటు చేయడానికి, మాస్కోలో జరిగిన విదేశ మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. అమెరికా ఆక్రమణ స్వభావాన్ని ఈ సంస్థ మార్చదు. నిజమైన అధికారం మిత్రరాజ్యాల ప్రధాన నాయకుడి (S.C.A.P.) చేతిలోనే కొనసాగుతుంది.

జపాన్ ప్రభుత్వాన్ని తొలగించినాక, మిత్రరాజ్యాల అధికారం వేరుగా నిర్మించబడింది. S.C.A.P. ఉపదేశ, దర్శకత్వంలో ఆక్రమణ విధానాలను నెరవేర్చడానికి, జపాన్ ప్రభుత్వం ఒక సాధనంగా మాత్రమే కొనసాగుతుంది. లొంగిపోక ముందున్న ప్రభుత్వం ఒక కేంద్ర సంబంధ కార్యాలయాన్ని స్థాపించి, దాని ద్వారా జపాన్ ప్రభుత్వం, ఆక్రమణ అధికారుల మధ్య సంబంధాన్ని నెలకొల్పుతుంది.

## 28.4 ఆక్రమణ లక్ష్యాలు

ఆక్రమణ తరువాత చక్రవర్తి హిరోహిటోను తిరిగి కొనసాగించారు. దేశం సుస్థిరపాలన, అధికార విస్తరణను అనుభవించింది. క్లైడ్స్, బీర్స్ మాటలలో, "జపనీయుల స్వతంత్ర భావాల వ్యక్తీకరణ మద్దతుతో, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రోత్సహించడానికి, శాంతికి, జపాన్ భంగం కలిగించకుండ ఉంటుందనే నమ్మకాన్ని కలిగించటం, ఆక్రమణ తుది లక్ష్యాలు".

BRAOU




BRAOU

హెచ్చు స్థాయి మిత్ర పక్షాల విధాన నిర్ణాయక సంఘమైన దూరప్రాచ్య సంఘం, రెండు ముఖ్యమైన లక్ష్యాలను నిర్ణయించింది. ఈ క్రింది నాల్గింటి ద్వారా, ఆ లక్ష్యాలను సాధించాలనుకొన్నది. 1) జపనీయుల సార్వభౌమాధికారాన్ని ముఖ్యమైన దీవులకు, మరికొన్ని సరిహద్దు దీవులకు, పరిమితం చేయడం. 2) జపాన్‌ను పూర్తిగా నిరాయుధీకరణ, నిస్సైనిక దేశంగా చేయడం. 3) శాంతికాముక ప్రజల అవసరాలను తీర్చగల్గే ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడానికి, జపనీయులకు అవకాశాన్నివ్వడం 4) జపాన్‌లో ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటుకు సహకరించడం.

ఆక్రమణ విధానాన్ని అమలుపరిచే బాధ్యత, జనరల్ మెకార్థర్ కివ్వబడింది. ఆక్రమణకాలంలో అతడు పూర్తిగా సైనిక సాంప్రదాయాలనే అనుసరించాడు. యుద్ధపీడితురాలైన జపాన్‌లో, విజేతగా ప్రవేశించి, దేశంలో స్థిరమైన పలుకుబడిని స్థాపించేందుకు, అత్యున్నత అధికారి పాత్రను నిర్వర్తించాడు.

## 28.4.1 నిరాయుధీకరణ

జపాన్ సైనిక దళాలను స్వదేశానికి చేర్చి, దేశంలోనే పూర్తిగా బంధింపజేయడం ద్వారా, నిస్సైనికీకరణ సాధించబడింది. యుద్ధ సామగ్రిని, మందుగుండును స్వాధీన పరచుకొని, వాటిని నాశనం

శాసన నిర్మాణం, ఒడంబడికలు చేసుకోవడం, ఉన్నతోద్యోగుల నియామకం, బడ్జెట్‌ను తయారు చేయడం, సాధారణ క్షమాపణలను నిర్ణయించడం, కాబినెట్ ముఖ్య అధికారాలు.

## 28.6.5 హక్కుల బిల్లు

హక్కుల బిల్లును గురించి రాజ్యాంగంలో, 31 నిబంధనలతో వివరంగా ఇవ్వబడింది. ప్రజాసంక్షేమం కోసమే, హక్కులను వినియోగించుకోవాలి. చట్టం ముందు ప్రజలందరూ సమానులని ప్రకటించబడింది. ప్రభుత్వోద్యోగుల నియామకపు హక్కు, విజ్ఞాపనహక్కు, స్వేచ్ఛా సమావేశపు హక్కు, వాక్, మత స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం, కార్మిక సంఘాలు ఏర్పరచుకొనే హక్కు, రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. రాజ్యమతం, షింటో రద్దుచేయబడింది. "సాధ్యమైనంత వరకు, ఆరోగ్యకరమైన సాంస్కృతిక జీవన ప్రమాణాలను పోషించుకొనే హక్కును, ప్రజలకు రాజ్యాంగం ప్రకటించింది.

## 28.6.6 న్యాయశాఖ

ప్రభుత్వ కార్యనిర్వాహక, శాసనశాఖలనుండి, న్యాయశాఖకు పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వబడింది. ఒక పరమోన్నత న్యాయస్థానం, ఎనిమిది ఉన్నత న్యాయస్థానాలు ప్రతి ప్రిఫెక్చర్‌కు ఒక జిల్లా న్యాయస్థానం, ఏర్పరచబడ్డాయి. కుటుంబ ఫిర్యాదుల పరిష్కారానికి, కుటుంబ న్యాయస్థానాలను ఏర్పరిచారు.

కాబినెట్ సలహాపై, చక్రవర్తి ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తాడు. మహాభియోగం ద్వారా తప్ప, న్యాయమూర్తిని పదవినుండి తొలగించరాదు.

## 28.6.7 యుద్ధ పరిత్యాగం

ఆత్మరక్షణకు తప్ప, శాశ్వత యుద్ధ పరిత్యాగాన్ని జపాన్ ప్రజలు తెలియజేసారని, రాజ్యాంగం ప్రకటించింది. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి బలప్రయోగం చేయరాదని, జపాన్ ప్రజలు తీర్మానించడాన్ని, రాజ్యాంగం పేర్కొన్నది.

## 28.6.8 స్థానిక స్వపరిపాలన

దేశ ప్రజాస్వామ్య పునాదిని బలపరచడానికి, స్థానిక స్వపరిపాలనకు తగినంత ప్రాధాన్యత ఇవ్వబడింది. జిల్లా మునిసిపల్ ప్రభుత్వాలకు వాస్తవమైన శాసనాధికారాలను బదిలీ చేసారు.

## 28.6.9 ఆర్థిక వ్యవస్థ

జాతీయ ఆర్థిక వ్యవస్థపై అధికారాలను డైట్ నిర్వహిస్తుంది. డైట్ బడ్జెట్‌ను తయారుచేస్తుంది. ఆమోదిస్తుంది. దేశ ఖజానా అంతా, డైట్ ఆమోదంతోనే ఖర్చుపెట్టబడుతుంది. రాజరికపు ఆస్తులన్నీ, రాజ్యానికి చెందుతాయి. మత సంబంధమైన సంస్థల సంక్షేమానికి, ప్రభుత్వధనాన్ని ఉపయోగించరాదు. ప్రభుత్వ జమాఖర్చులను ఒక ఆడిట్ బోర్డ్ తనిఖీ చేసి, తన నివేదికను డైట్‌కు పంపాలి.

## 28.6.10 సవరణ

డైట్, రాజ్యాంగ సవరణకు చొరవ తీసుకొంటుంది. దానిని ప్రజల ఆమోదిస్తారు. ప్రజల పేరుతో చక్రవర్తి సవరణను ప్రకటిస్తాడు. "చాలా వరకు అమెరికా నిపుణుల చేత నిర్మించబడిన ఈ నూతన రాజ్యాంగం, జపాన్ ప్రజలందరికీ ఎంతో ఆమోదయోగ్యమైంది" అని రిచర్డ్ స్టోరి అన్నారు.

"1974 రాజ్యాంగం, జపనీయులకు ఒక విప్లవాత్మక పత్రం, దానిలో సార్వభౌమాధికారం చక్రవర్తికే కాక, ప్రజలకే ఉంటుంది" అని క్లైడ్, బీర్స్ అన్నారు.

BRAOU

ఆ విధంగా 1947 చివరి నాటికి, ఆక్రమణ మూల లక్ష్యాలు నెరవేరాయి. జపాన్‌లో విదేశీ సైన్యాలుండటం, జపాన్‌పై అమెరికా ప్రభావం కొనసాగించడాన్ని, సోవియట్ రష్యా వ్యతిరేకించింది. జపాన్‌లో శాంతి ఒడంబడిక పైనా భద్రతా మండలిలో జరిగిన ప్రతిపాదనను, రష్యా వీటో చేసింది. ఫలితంగా, ఆక్రమణ మరి ఐదు సంవత్సరాలు కొనసాగింది.

### 28.6.11 రాజకీయ పార్టీలు

యుద్ధం తరువాత, జపాన్‌లో ఎన్నో రాజకీయ పార్టీలు ఆవిర్భవించాయి. వామపక్షాలు, యథాతథస్థితివాదులు, అనే రెండు ముఖ్యవర్గాలున్నాయి. కమ్యూనిస్టులు కాక, వామపక్షాలు, సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీగా ఏర్పడ్డాయి. యథాతథ రాజకీయవాదులు ఉదారవాద పార్టీని, ప్రగతిశీల పార్టీని ఏర్పరిచారు.

జపాన్ ప్రజాస్వామ్యీకరణ, పార్లమెంటరీ వ్యవస్థ ప్రారంభం వలన, రాజకీయ పార్టీలు ముఖ్యమైన పాత్రను నిర్వహించాయి.

సామ్యవాదులు, కమ్యూనిస్టులకు, కొంతకాలం ప్రజా పలుకుబడి ఉన్నప్పటికి, ఉదారవాద నాయకుడు, షిగెరుయోషిడా అమెరికా మద్దతుతో, ఆరు సంవత్సరాలు (1984-54) ప్రధానమంత్రిగా ఉన్నాడు. 1945లో ఉదారవాద ప్రజాస్వామ్యపార్టీ నాయకుడు, హతోమయ ప్రధానమంత్రి అయ్యాడు. 1955 తరువాత, నొజాక నాయకత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ కూడా, జపాన్ రాజకీయాలలో కొంత ముందంజ వేసింది.

## 28.7 స్వాతంత్ర్య ప్రకటన

తూర్పు ఆసియాలో 'ప్రచ్ఛన్న యుద్ధ' (Cold War) విస్తరణ, చైనాలో కమ్యూనిస్ట్ విజయంవల్ల, జపాన్ పట్ల అమెరికా విధానం తీవ్రంగా మార్పు చెందింది. తూర్పు ఆసియాలో పెరిగిపోతున్న కమ్యూనిస్ట్ ప్రభావాన్ని ఎదుర్కోగల సమానశక్తిగా జపాన్‌ను ఉపయోగించుకోవాలని, అమెరికా ఆశించింది. 1951లో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన సమావేశంలో, 49 దేశాలు జపాన్‌తో శాంతి ఒడంబడికపై సంతకాలు చేసాయి. ఈ ఒడంబడిక జపాన్‌కు సార్వభౌమాధికారాన్నిచ్చి, ఆక్రమణ కాలంలో ఆమోదించిన చట్టాలకు, జపాన్ బద్ధురాలై ఉండకుండ స్వేచ్ఛనిచ్చింది.

1945లో అంగీకరించినట్టుగా, జపాన్, భూభాగాల నష్టానికి అంగీకరిస్తూ, ఐక్యరాజ్యసమితి అధికార పత్రానికి బద్ధురాలై ఉండటానికి ఒప్పుకొన్నది.

రష్యా, మరి ఇతర కమ్యూనిస్ట్ దేశాలు, సమావేశానికి హాజరయ్యాయి కాని, ఒడంబడిక సంతకం చేయలేదు. సుదీర్ఘమైన సంప్రదింపుల తరువాత, 1959లో రష్యాతో ఒక రాజీ ఒప్పందంపై, జపాన్ సంతకం చేసింది. ఇది చివరకు రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితిని సమాప్తం చేసింది.

అమెరికాతో సహా ఎక్కువ దేశాలు ఆమోద ముద్ర వేసిన తరువాత, ఏప్రియల్ 28, 1952నస ఈ శాంతి ఒడంబడిక అమలులోకి వచ్చింది. దీనితో, ఆక్రమణ శకం అధికారపూర్వకంగా సమాప్తమైంది. జపాన్ మరోసారి లాంఛనప్రాయంగా, స్వతంత్ర దేశమైంది. ఆక్రమణ శకాన్ని కూడా, లాంఛనప్రాయంగా సమాప్తం చేయడానికి అంగీకారం కుదిరింది.

### II. మీ అవగాహన పరీక్షించుకోండి

1. 1947 రాజ్యాంగంలో సార్వభౌమత్వం ఎవరియందు నిక్షిప్తమైంది.
2. 1951లో జపాన్‌తో ఎన్ని దేశాలు శాంతిసంధిని చేసుకొన్నాయి.

BRAOU

భాగం - 22 : చైనా— జపాన్ యుద్ధానంతర కాలంలో పరిస్థితులు
భాగం - 23 : రష్యా— జపాన్ యుద్ధం
భాగం - 24 : జపాన్— మొదటి ప్రపంచ యుద్ధం
ఖండం - VIII రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో జపాన్
భాగం - 25 : పారిశ్రామిక విస్తరణ— సైనిక వాదం
భాగం - 26 : చైనాలో సంఘర్షణ, మంచూరియాపై దాడి
భాగం - 27 : రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్
ఖండం - IX యుద్ధానంతర జపాన్
భాగం - 28 : అమెరికా ఆక్రమణ— యుద్ధానంతర పునర్నిర్మాణం

BRAOU

# డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## హైదరాబాదు

**1994**

## B.A. THIRD YEAR (3 YEAR DEGREE COURSE) EXAMINATION

## MODEL QUESTION PAPER

## HISTORY

## COURSE III: HISTORY OF MODERN EUROPE (1815 – 1964)

Time: 3 hours | Max.Marks: 100

**SECTION – A**

Answer any 4 of the following eight questions

క్రింది ఎనిమిదింటిలో ఏ నాల్గింటికైనా జవాబులు రాయండి

Each question carries 15 marks

ప్రతి ప్రశ్నకు 15 మార్కులు  4 x 15 = 60

Answer the following in about 30 lines

ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. Critically discuss the work of Congress of Vienna.
   వియన్నా కాంగ్రెస్ చేసిన పనిని విమర్శనాత్మకంగా చర్చించుము

2. Discuss the domestic and foreign policy of Napoleon III
   మూడవ నెపోలియన్, అంతరంగిక, విదేశీ విధానాలను చర్చించుము

3. Explain Bismarck's role in German Unification.
   జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్రను వివరింపుము

4. Explain the important effects of in the Industrial Revolution.
   పారిశ్రామిక విప్లవపు ముఖ్య పరిణామాలు వివరింపుము

5. What is meant by the Eastern question? How did it lead to the I World war?
   ప్రాచ్య సమస్య అనగానేమి? అది మొదటి ప్రపంచ యుద్ధానికి ఎలా దారితీసింది?

6. Analyse the results of the I World war.
   మొదటి ప్రపంచ యుద్ధం ఫలితాలను విశ్లేషింపుము

7. Estimate the place of Hitler in world History.
   ప్రపంచ చరిత్రలో హిట్లర్ స్థానాన్ని అంచనా వేయుము

8. Explain the circumstances leading to the IInd World war.
   రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసిన పరిస్థితులను వివరింపుము.

BRAOU

[illegible]

[illegible]

[illegible]

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

**1994**

# UNDERGRADUATE COURSE - III YEAR

## SUBJECT: HISTORY

## COURSE - IV HISTORY OF MODERN CHINA AND JAPAN

**ASSIGNMENT - 2**

***NOTE:***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source give the correct reference
4. Use your own foolscape pages for writing the assignment
5. Leave sufficient margine for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more than 2 hours' time.

---

**PART A**

I. Answer the following in about 30 lines each
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయుండి.

1. Explain the causes and results of the Boxer Rebellion.
బాక్సర్ తిరుగుబాటు కారణాలు, ఫలితాలు వివరింపుము.

2. Explain the causes for the 1911 Revolution.
1911 విప్లవానికి కారణాలు వివరింపుము.

3. Describe the salient features of the 1889 constitution of Japan.
1889 జపాన్ రాజ్యాంగములోని ముఖ్య లక్షణాలను వివరింపుము.

**PART B**

II. Answer the following in about 15 lines each.
క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయుండి.

1. Write about the three principles of the people.
ప్రజల మూడు సిద్ధాంతాల గురించి రాయుము.

2. Write about the character of Yuan-shih-kai.
యువాన్–షి–కై స్వభావం గురించి రాయుము.

3. Explain the significances of the treaty of Kanagawa.
కనగావా ఒప్పందం ప్రాముఖ్యతను వివరింపుము.

B R A O U

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

**1994**

## UNDERGRADUATE COURSE – III YEAR

### SUBJECT: HISTORY

## COURSE IV: HISTORY OF MODERN CHINA AND JAPAN

### ASSIGNMENT – 3

***NOTE:***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source give the correct reference
4. Use your own foolscape pages for wiriting the assignment
5. Leave sufficient margine for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more than 2 hours' time.

---

### PART A

**I.** Answer the following questions in about 30 lines each
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. Explain the features of economic development of Japan between 1895-1919
1895– 1919 కాలంలో జపాన్ ఆర్థిక అభివృద్ధి లక్షణాలను వివరింపుము

2. Explain the courses and results of the Russo-Japanese war.
రష్యా– జపాన్‌ల మధ్య జరిగిన యుద్ధ ఫలితాలను వివరింపుము

BRAOU

3. What were the objectives of American occupation of Japan in 1945? How were the objectives realised?
1945లో జపాన్ ఆక్రమించినపుడు, అమెరికా లక్ష్యాలేవి? వాటిని ఎలా సాధించారు?

### PART B

**II.** Answer the following questions in about 15 lines each.
క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. Writ about the prominence of Zaibastu in the economic life of Japan.
జపాన్ ఆర్థిక వ్యవస్థలో జైబత్సు ప్రాముఖ్యత తెలుపుము.

2. What were the main causes for the Sino-Japanese war of 1931.
1931లో చైనా– జపాన్ మధ్య జరిగిన యుద్ధానికి ముఖ్యకారణాలు తెలుపుము.

3. What were the important aspects of Japan's Munroe Doctrine. What was its significance?
జపాన్ "మన్రో సిద్ధాంతం"లోని ముఖ్య అంశాలను, ప్రాముఖ్యతను తెలుపుము.

సంఘాలు. జపాన్ ఆర్థిక వ్యవస్థా పునర్నిర్మాణానికి, విదేశ మారకాన్ని అందుబాటులో ఉంచారు. ఆర్థిక, పారిశ్రామిక సంస్థలకు అన్నివిధాలా ప్రోత్సాహమిచ్చారు. జపనీయుల మంచి గుణాలు, అత్యున్నత సాంకేతిక విజ్ఞానం, ఉదారమైన అమెరికా సహాయం కలసి, దేశ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించటానికి తోడ్పడింది.

## 28.6 క్రొత్త రాజ్యాంగం, 1947

క్రొత్త రాజ్యాంగ చట్టాన్ని రూపొందించటానికి ప్రయత్నాలు జరిగాయి. 1889 మేజీ రాజ్యాంగ స్థానంలో, ఇది ఏర్పడింది. ఈ రాజ్యాంగాన్ని S.C.A.P. నిర్మించింది. 1946లో పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయి. వాటిని చక్రవర్తి ప్రకటించాడు. మే 3, 1947 నుండి, ఇది అమలులోకి వచ్చింది. ఇది చాలా విపులమైన రాజ్యాంగం.

### 28.6.1 పీఠిక

రాజ్యాంగ పీఠికలో చాలా చెప్పబడింది. "జపాన్ ప్రజలమైన మేము ఎల్లప్పుడూ శాంతినే కోరుతాము. శాంతి స్థాపనకు, ప్రజా పీడన, బానిసత్వం, హింసను, అసహనాన్ని, ఎప్పటికీ ప్రపంచాన్నుండి పారద్రోలడానికి, అంతర్జాతీయ సమాజంలో ఒక గౌరవ ప్రదమైన స్థానాన్ని పొందగోరుతున్నాము" మొదటిసారిగా, జపాన్ ఒక పార్లమెంటరీ రాజ్యమైంది.

### 28.6.2 చక్రవర్తి

క్రొత్త రాజ్యాంగంలో సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. "రాజ్యానికి, ప్రజాసమైక్యతకు, చిహ్నంగా" నిర్వచింపబడ్డాడు. అతడు నామమాత్రపు ఆచార ధర్మాలను నిర్వహిస్తాడు. అతని అన్ని చర్యలకు ప్రభుత్వ ఆమోదం ఉండాలి. ఆ విధంగా చక్రవర్తిని రాజ్యాంగబద్ధమైన రాజుగా రూపొందించారు.

### 28.6.3 పార్లమెంటరీ ప్రభుత్వం

పార్లమెంట్ లేక డైట్ "రాజ్యంలో ఏకైక శాసన నిర్మాణాధికారం గల అత్యున్నతమైన అంగం" రెండు సభలు - ప్రతినిధుల సభ. కౌన్సిలర్ల సభ - ఏర్పరచబడ్డాయి. అన్ని రకాల ఎన్నికలలో ఇరవై, దానిపైబడిన వయసుగల స్త్రీ, పురుషులకు ఓటు హక్కు ఇవ్వబడింది.

ప్రతినిధుల సభ లేక దిగువసభ, నాలుగు సంవత్సరాలకొక పర్యాయం ఎన్నుకోబడుతుంది. అందులో 466 మంది సభ్యులున్నారు. తరువాత, వారి సంఖ్య 511 కు పెంచబడింది. ఎగువ సభలోని 250 మంది సభ్యులను ఆరు సంవత్సరాలకొక పర్యాయం ఎన్నుకొంటారు. కాని, సగంమంది సభ్యులు మూడు సంవత్సరాలకొకసారి, పదవీ విరమణ చెయ్యాలి.

డైట్ కనీసం, సంవత్సరాని కొకసారి సమావేశం కావాలి. డైట్ అత్యవసర సమావేశాలకు చక్రవర్తి పిలుపునివ్వాలి. ప్రజాప్రతినిధుల సభను రద్దు చేయడానికి కూడా, అందులో ఏర్పాటు ఉంది. బడ్జెట్‌ను అజమాయిషీ చేయడంతోపాటు, శాసనపరమైన బాధ్యతలన్నింటిని, డైట్ నిర్వర్తిస్తుంది. రెండు సభల ఆమోదం పొందనిదే, ఏ బిల్లు చట్టం కాదు.

### 28.6.4 కార్యనిర్వాహక శాఖ

కార్యనిర్వాహకాధికారాలు కాబినెట్ కివ్వబడ్డాయి. ఇందులో ప్రధానమంత్రి, పద్దెనిమిది మందికి మించకుండ, మంత్రులుంటారు. వారు డైట్‌కు సమిష్టి బాధ్యత వహిస్తారు. డైట్‌లో సభ్యుడైన వ్యక్తిని, డైట్ ప్రధానమంత్రిగా నిర్ణయిస్తుంది. అతనిని చక్రవర్తి నియమిస్తాడు. కాబినెట్ మంత్రులను, ప్రధానమంత్రి నియమిస్తాడు. వారు దేశ పౌరులై ఉండాలి.

BRAOU

శాసన నిర్మాణం, ఒడంబడికలు చేసుకోవడం, ఉన్నతోద్యోగుల నియామకం, బడ్జెట్‌ను తయారు చేయడం, సాధారణ క్షమాపణలను నిర్ణయించడం, కాబినెట్ ముఖ్య అధికారాలు.

### 28.6.5 హక్కుల బిల్లు

హక్కుల బిల్లును గురించి రాజ్యాంగంలో, 31 నిబంధనలతో వివరంగా ఇవ్వబడింది. ప్రజాసంక్షేమం కోసమే, హక్కులను వినియోగించుకోవాలి. చట్టం ముందు ప్రజలందరూ సమానులని ప్రకటించబడింది. ప్రభుత్వోద్యోగుల నియామకపు హక్కు, విజ్ఞాపనహక్కు, స్వేచ్ఛా సమావేశపు హక్కు, వాక్, మత స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం, కార్మిక సంఘాలు ఏర్పరచుకొనే హక్కు, రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. రాజ్యమతం, షింటో రద్దుచేయబడింది. "సాధ్యమైనంత వరకు, ఆరోగ్యకరమైన సాంస్కృతిక జీవన ప్రమాణాలను పోషించుకొనే హక్కును, ప్రజలకు రాజ్యాంగం ప్రకటించింది.

### 28.6.6 న్యాయశాఖ

ప్రభుత్వ కార్యనిర్వాహక, శాసనశాఖలనుండి, న్యాయశాఖకు పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వబడింది. ఒక పరమోన్నత న్యాయస్థానం, ఎనిమిది ఉన్నత న్యాయస్థానాలు ప్రతి ప్రిఫెక్చర్‌కు ఒక జిల్లా న్యాయస్థానం, ఏర్పరచబడ్డాయి. కుటుంబ ఫిర్యాదుల పరిష్కారానికి, కుటుంబ న్యాయస్థానాలను ఏర్పరిచారు.

కాబినెట్ సలహాపై, చక్రవర్తి ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తాడు. మహాభియోగం ద్వారా తప్ప, న్యాయమూర్తిని పదవినుండి తొలగించరాదు.

### 28.6.7 యుద్ధ పరిత్యాగం

ఆత్మరక్షణకు తప్ప, శాశ్వత యుద్ధ పరిత్యాగాన్ని జపాన్ ప్రజలు తెలియజేసారని, రాజ్యాంగం ప్రకటించింది. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి బలప్రయోగం చేయరాదని, జపాన్ ప్రజలు తీర్మానించడాన్ని, రాజ్యాంగం పేర్కొన్నది.

### 28.6.8 స్థానిక స్వపరిపాలన

దేశ ప్రజాస్వామ్య పునాదిని బలపరచడానికి, స్థానిక స్వపరిపాలనకు తగినంత ప్రాధాన్యత ఇవ్వబడింది. జిల్లా మునిసిపల్ ప్రభుత్వాలకు వాస్తవమైన శాసనాధికారాలను బదిలీ చేసారు.

### 28.6.9 ఆర్థిక వ్యవస్థ

జాతీయ ఆర్థిక వ్యవస్థపై అధికారాలను డైట్ నిర్వహిస్తుంది. డైట్ బడ్జెట్‌ను తయారుచేస్తుంది. ఆమోదిస్తుంది. దేశ ఖజానా అంతా, డైట్ ఆమోదంతోనే ఖర్చుపెట్టబడుతుంది. రాజరికపు ఆస్తులన్నీ, రాజ్యానికి చెందుతాయి. మత సంబంధమైన సంస్థల సంక్షేమానికి, ప్రభుత్వధనాన్ని ఉపయోగించరాదు. ప్రభుత్వ జమాఖర్చులను ఒక ఆడిట్ బోర్డ్ తనిఖీ చేసి, తన నివేదికను డైట్‌కు పంపాలి.

### 28.6.10 సవరణ

డైట్, రాజ్యాంగ సవరణకు చొరవ తీసుకొంటుంది. దానిని ప్రజల ఆమోదిస్తారు. ప్రజల పేరుతో చక్రవర్తి సవరణను ప్రకటిస్తాడు. "చాలా వరకు అమెరికా నిపుణుల చేత నిర్మించబడిన ఈ నూతన రాజ్యాంగం, జపాన్ ప్రజలందరికీ ఎంతో ఆమోదయోగ్యమైంది" అని రిచర్డ్ స్టోరి అన్నారు.

"1974 రాజ్యాంగం, జపనీయులకు ఒక విప్లవాత్మక పత్రం, దానిలో సార్వభౌమాధికారం చక్రవర్తికే కాక, ప్రజలకే ఉంటుంది" అని క్లైడ్, బీర్స్ అన్నారు.

# డా: బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం

## చరిత్ర

తృతీయ సంవత్సర బి.ఏ. పాఠ్యప్రణాళిక

## కోర్స్ – IV: ఆధునిక చైనా, జపాన్ చరిత్ర (1840–1964)

ఖండం – I ఆధునిక చైనా– పూర్వరంగం

భాగం – 1 : భౌగోళిక లక్షణాలు– ప్రజలు, సంఘం; సంస్కృతి

భాగం – 2 : మంచూ పాలనా ముఖ్య లక్షణాలు

ఖండం – II పాశ్చాత్యులతో చైనా సంబంధాలు వాటి పరిణామాలు

భాగం – 3 : పాశ్చాత్య వ్యాపారులు

భాగం – 4 : నల్లమందు యుద్ధాలు– కారణాలు, ఫలితాలు

భాగం – 5 : తైపింగ్ తిరుగుబాటు

భాగం – 6 : ఆధునికరణకు ప్రయత్నాలు

భాగం – 7 : చైనా– జపాన్ యుద్ధం

భాగం – 8 : సదుపాయాలు, ప్రభావ మండలాలు

ఖండం – III చైనాలో జాతీయత

భాగం – 9 : వంద రోజుల సంస్కరణ

భాగం – 10 : బాక్సర్ తిరుగుబాటు

భాగం – 11 : 1911 చైనా విప్లవం

ఖండం – IV చైనా రిపబ్లిక్, 1911– 1948

భాగం – 12 : సన్‌యట్‌సేన్ త్రివిధ ప్రజా సూత్రాలు

భాగం – 13 : చైనా రిపబ్లిక్, తొలి సమస్యలు

ఖండం – V కమ్యూనిస్ట్ చైనా

భాగం – 14 : మొదటి ప్రపంచ యుద్ధంలో చైనా– 21 కోర్కెలు

భాగం – 15 : మే 4 ఉద్యమం– చైనా కమ్యూనిస్ట్ పార్టీ

భాగం – 16 : కొమింగ్‌టాంగ్– కమ్యూనిస్టుల ఘర్షణ

భాగం – 17 : అంతర్యుద్ధం, చైనా పీపుల్స్ రిపబ్లిక్ సాధించిన విజయాలు

ఖండం – VI ఆధునిక జపాన్– పూర్వరంగం

భాగం – 18 : భౌగోళిక లక్షణాలు, ప్రజలు, టోకుగావా షోగునేట్

భాగం – 19 : విదేశీ రాయబారాలు– టోకుగావా షోగునేట్ క్షీణత

ఖండం – VII మేజీ యుగం

భాగం – 20 : రాజరిక పునరుద్ధరణ, మేజీ రాజ్యాంగం

భాగం – 21 : మేజీ యుగంలో సామాజిక, ఆర్థిక, సైనిక ప్రగతి

BRAOU

భాగం - 22 : చైనా— జపాన్ యుద్ధానంతర కాలంలో పరిస్థితులు
భాగం - 23 : రష్యా— జపాన్ యుద్ధం
భాగం - 24 : జపాన్— మొదటి ప్రపంచ యుద్ధం

ఖండం - **VIII** రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో జపాన్
భాగం - 25 : పారిశ్రామిక విస్తరణ— సైనిక వాదం
భాగం - 26 : చైనాలో సంఘర్షణ, మంచూరియాపై దాడి
భాగం - 27 : రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్

ఖండం - **IX** యుద్ధానంతర జపాన్
భాగం - 28 : అమెరికా ఆక్రమణ— యుద్ధానంతర పునర్నిర్మాణం

BRAOU

# డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
## హైదరాబాదు

**1994**

## B A THIRD YEAR (3 YEAR DEGREE COURSE) EXAMINATION
## MODEL QUESTION PAPER
## HISTORY
## COURSE IV: HISTORY OF MODERN CHINA AND JAPAN

Time: 3 hours | Max.Marks: 100

### SECTION – A

Answer any four of the following eight questions
క్రింది ఎనిమిదింటిలో ఏ నాలుగింటికైనా జవాబులు రాయండి

Each question carries 15 marks | 4 × 15 = 60
ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

Answers the following in about 30 lines
ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. Discuss the causes and results of the Opium war
మొదటి నల్లమందు యుద్ధం కారణాలు, ఫలితాలు చర్చించుము

2. Explain the causes for the failure of the teiping rebellion
తైపింగ్ తిరుగుబాటు విఫలం కావటానికి కారణాలు తెలుపుము

3. What is meant by the open Door policy? What were its results
'తలుపు తెరిచి వుంచు విధానం' అనగానేమి? ఆ విధానపు పరిణామాలను తెలుపుము

4. Discusss the nature and impact of the 1911 Revolution
1911 విప్లవపు స్వభావం, ప్రభావం గురించి చర్చింపుము

5. Analyse the causes far the success of the communists over the Kuomintong in China
చైనాలో కుమింటాంగ్ పార్టీపై కమ్యూనిస్టు పార్టీ విజయానికి కారణాలు విశ్లేషింపుము

6 Describe the political, economic and social conditions in Japan under the Tokugawa Shogunate
తోకుగవా, షోగునేట్ కాలంలో జపాన్‌లోని రాజకీయ, ఆర్థిక సాంఘిక పరిస్థితులను వర్ణింపుము

7. Describe critically the 21 demands
విమర్శనాత్మకంగా 21 కోరికలను వర్ణింపుము

8. What were the effects of the II world war on Japan?
జపాన్‌పై రెండవ ప్రపంచ యుద్ధం పరిణామాలను తెలుపుము

BRAOU

## SECTION - G

Answer any five of the following questions in about 15 lines each.
ఈ క్రింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు, ఒక్కొక్క ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి

Each question carries 8 marks $5 \times 8 = 40$
ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

9. Write short notes on the 1830 Revolution
   1830 విప్లవం గురించి క్లుప్తంగా రాయుము

10. Give an account of the role of Garibaldi in Italian unificatian
    ఇటలీ ఏకీకరణలో గారిబాల్డి పాత్రను గురించి రాయుము

11. Explain the causes and results of the Belkan wars
    బాల్కన్ యుద్ధాల కారణాలను, ఫలితాలు వివరింపుము

12. Explain how the alliances among nations were responsible for wars.
    రాజ్యాల మధ్య ఏర్పడిన ఒప్పందాలు, యుద్ధాలకు ఎలా కారణమైనాయో వివరింపుము

13. What is meant by neoimperialism Explain its features with examples
    నవీన సామ్రాజ్యతత్వం అనగానేమి? దాని లక్షణాలను ఉదాహరణలతో వివరింపుము

14. How was Japan europearised?
    జపాన్‌లో పాశ్చాత్య ప్రభావం ఎలా ఏర్పడింది

15. What were the Important defects in the treaty of varscilles?
    వర్సేల్స్ సంధిలోని ముఖ్యమయిన లోపాలేవి

16. How did Mustafha Kemal Pasha westernise Turky?
    ముస్తాఫా కమాల్ పాషా టర్కీలో పాశ్చాత్య సంస్కృతి ఎలా ప్రవేశపెట్టాడు

17. What is meant by Facism? How did Mussolini establish Fascism in Italy?
    ఫాసిజం అనగానేమి? ఇటలీలో ముస్సోలినీ ఫాసిజం ఎలా నెలకొల్పాడు

18. Explain the significances of the Washington disarnament confernce
    వాషింగ్టన్ నిరాయుధీకరణ సమావేశపు ప్రాముఖ్యత వివరింపుము

B R A O U

# డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
# హైదరాబాదు

**1994**

## UNDERGRADUATE COURSE - III YEAR

### SUBJECT: HISTORY

## COURSE - IV HISTORY OF MODERN CHINA AND JAPAN

### ASSIGNMENT - 1

***NOTE:***

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible, try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source give the correct reference
4. Use your own footscape pages for wiriting the assignment
5. Leave sufficient margine for the comments of the evaluators
6. Completion of this assignment normally should not take more than 2 hours' time.

---

### PART A

I. Answer the following questions in about 30 lines each
క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. Describe the salient features of Manehu administration.
మంచూ పరిపాలన ముఖ్యలక్షణాలు వివరింపుము

2. Explain the causes and effects of the Taiping Rebellion.
తైపింగ్ తిరుగుబాటు కారణాలు, ఫలితాలు వివరింపుము.

3. What were the important hundred days reforms? Why did they fail.
వందరోజుల సంస్కరణలలో ముఖ్యమయినవేవి? అవి ఎందుకు విఫలమయినాయి?

BRAOU

### PART B

II. Answer the following questions in about 15 lines each.
క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. What were the important ideas of confucius?
కన్ఫ్యూసియస్ ముఖ్య భావాలేవి?

2. Explain the important provisions of the Tereaty of Nonking.
నాన్‌కింగ్ సంధిలోని ముఖ్య షరతులు వివరింపుము.

3. Write about Hung-Hsiu-Chuan.
హంగ్— సియు— చువాన్ గురించి రాయుము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

BRAOU